Barcode : 2040100047338
Title - Tatsama Chandrika
Author - Suryanarayana Sastry, S. Siromani
Language - telugu
Pages - 465
Publication Year - 1954
Barcode EAN.UCC-13

# తత్సమచంద్రిక

(ఉపబృంహితము)

గ్రంథకర్త
శిరోమణి సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి P. O. L.,
తెలుగు పండితుఁడు, మహబూబు కాలేజీ
సికిందరాబాదు

ది ఓరియంటు పబ్లిషింగ్ కంపెనీ (రిజిష్టర్డు)
మద్రాసు :: తెనాలి :: హైదరాబాదు

కాపీరైటు | 1954 [ వెల : రు. 5—0—0

*3 rd Edition*
Printed at the Orient Power Press, Tenali.
Copies 2000

# పీఠిక

శ్రీ శిరోమణి సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగా రాంధ్రలోకమున బహుకావ్య రచనమున సుపరిచితులు. వారి యాకృతియుఁ దెలుఁగునకు నూతనము కాదు. పదునెనిమిదిసంవత్సరములుగా దేశమున వ్యాపించియున్న వారి సంక్షేపతత్సమచంద్రిక యే సర్వాంగసౌష్ఠవముగా నిట్లు వికసించిన దనుట పాఠకులకుఁ దెలియనిది కాదు. "ప్రయోగశరణం వ్యాకరణ"మ్మను నాచార్యోక్తిని విశ్వసించిన శాస్త్రిగారి సారస్వత ప్రయోగానుభవమును లక్షణవిజ్ఞానము నిందు పుంజీభవించిన వనుటకంటె వారీ చంద్రిక సమకూర్పఁ గావించిన కృషిని వేఱుగాఁ బ్రశంసింపఁబనిలేదు.

లక్షణోక్తమగు విషయము లక్ష్యమం దిమిడియున్నదే కాని వేఱుకాకపోయినను, శబ్దార్థతత్త్వజిజ్ఞాసువుల కుపకరించునట్లాయా శబ్ద ధర్మములను విశదీకరించి పేళ్ళు పెట్టి వర్ణించిచూపు లక్షణగ్రంథ మావశ్యక మనుట నిరాక్షేపము. కావుననే "రక్షోహాగమ లఘ్వ సన్దేహాః ప్రయోజన"మ్మనుచు వ్యాకరణప్రయోజనములను బూర్వాచార్యులు వాక్రుచ్చియున్నారు.

తెలుఁగు తొలుదొల్త మూలద్రవిడమునుండి విడివడిన శుద్ధదేశ్య మైనను, ఆర్యులు తెలుఁగునాటికి వేంచేసిన పిదప వారి సంస్కృతప్రాకృతభాషాపదములు వేలకొలఁదిగా నీదేశ్యమునఁ గలసి తత్తదర్థకము లయిన శబ్దముల నణఁచి లాక్షణికుల చేఁ దెలుఁగు వికృతి యనిపించినది. అనిపించిన నేమి ? మఱి యేయితరదేశభాష కును లేని మార్దవమాధుర్యములను దెలుఁగునకుఁ దీర్చిదిద్దిన దా తత్సమపదజాలమే యని భాషాశాస్త్రజ్ఞులందఱు నంగీకరించుచున్నారుగదా ! అట్లు కలిసిన తత్సమపద జాలము తెనుఁగులో నగ మున్న దన్నను సాహసము కాదు. సంస్కృతశబ్దములను మృదువుగా స్వీకరించునేర్పు తెలుఁగునకు హెచ్చుగానున్న దనుటయుఁ బక్షపాతము గాదు. అందుచేతనే తెనుఁగు తన తోఁబుట్టువు లగుతమిళము మొదలగువాని కంటె మిన్నయై "దేశభాషలందు తెలుఁగు లెస్స" యనుపేరు గాంచినది.

నన్నయభట్టారకునికిఁ బూర్వముగాని యతనినాఁడుగాని తత్సమ భాషకుఁ గాదు కదా యాచ్ఛికభాషకే లక్షణము పుట్టలేదు. అతఁడు తననాఁటికి భాషలోను శిష్టవ్యవ హారములోను స్థిరపడినట్టి శబ్దజాలము నట్లే గ్రహించి తన కవిత్వశంఖమునఁ బోసి పావనము గావించినవాఁడనుట విద్వజ్జనవిశ్వాస్య మగును గాని తీరి కూర్చుండి "అజంతము లిట్లు పలుకవలెను; హలంతము లిట్లు ప్రయోగించవలెను; క్రియ లిట్లుండ వలె"నని సూత్రములు నిర్మించుకొని భారతాంధ్రీకరణ మారంభించెననుట పామరులకైనను విశ్వసనీయమగునా ? కావున బాలసరస్వత్యాదులు తెచ్చిపెట్టిన [illegible] శబ్ద చింతామణి భారతకర్త నన్నయార్యుఁడు నిర్మించిన [illegible]

భ్రాంతిపడరాదు. అది యుక్తమైనది కాదు. చింతామణివిరుద్ధప్రయోగములు నన్నయ భారతమందును, నన్నయప్రయోగ విరుద్ధలక్షణములు చింతామణియందును గనవచ్చుటయే యందుకుఁ బరమప్రమాణము. అతనినాఁ డననేల? తిక్కననాఁడుకూడ తెలుఁగునకు వ్యాకరణము లేదు. అతనిశిష్యుఁడు కేతనార్యుఁడు నిర్మించిన చిన్న లక్షణము దిఙ్మాత్రముగా భాషాసంప్రదాయము చూపునది కాని సవిశేషము కాదు. అందుచే నన్నయభారతమే చిరకాలము తత్సమాచ్ఛికములకు లక్షణము లక్ష్యమునై తరువాతికవుల కుపకరించిన దనుట నిజము. తరువాత నుదయించిన యాథర్వణాది లక్షణములందు తత్సమశబ్దరూపసిద్ధి గనవచ్చినను, దానిమార్గము వేఱు. అందుచే సిద్ధాంతకౌముద్యాదిలక్షణములు పఠింపని యాంధ్రభాషాభిమానులకుఁ దత్సమశబ్ద స్వరూపస్వభావములు చక్కఁగా బోధించు వ్యాకరణ మొకటి ప్రత్యేక ముండుట యావశ్యకమే. ఆ కృత్యమును శ్రీ సూర్యనారాయణశాస్త్రిగారు చక్కఁగా నిర్వహించి కృతార్థు లైరి.

భాష నంతను సమగ్రముగా ననుశాసించు వ్యాకరణ మెందును నుండదు. అందును వ్యావహారికభాష కట్టిది యుదయించుట యసంభవము. గీర్వాణభాష వాడుకలో నున్నకాలమందు ప్రయోగశరణముగా లౌకికశబ్దములకు లక్షణములు పుట్టుచు వచ్చుట యటుండ లౌకికభాష గ్రంథవిశ్రాంతి గాంచినయవుడు గూడ మొన్న మొన్నటివఱకు సంస్కృతవ్యాకరణములు పుట్టుచు వచ్చిన వనుటయే యిందుకు నిదర్శనము. బండ్ల కెత్తఁదగినన్ని వ్యాకరణగ్రంథములు వెలసినను నేలక్షణమునకును లొంగని శబ్దము లింకను సంస్కృతమునఁ గొన్ని మిగిలియుండ నపారమైన యాంధ్ర శబ్దజాలమునఁ బఱకపాలుగూడ ననుశాసింపఁజాలని చిన్నచిన్న కొలఁది లక్షణగ్రంథములతోడ తెలుఁగుమాట చెప్పనేల? అట్లని వ్యాకరణగ్రంథములు మహాభారతములంతటివి పుట్టినను బ్రయోజనము లేదు. అట్టి శాస్త్రము శాస్త్రముకొఱకే చదువఁదగినది యగును. అతి ప్రాచీనాచార్యులును, మునిత్రయమువారును వ్యాకరణమునకుఁ బ్రయోగ విజ్ఞానమే ఫలమని యుద్దేశించినను, రానురాను సంస్కృతవ్యాకరణాధ్యేతల చదువు శాస్త్రచర్చాఫలముగాఁ బరిణమించిన దనుట యనుభవసిద్ధము. నిజముగాఁ బ్రయోగ విజ్ఞాన మున్నచో శాస్త్రము చదువకపోయినను హానిలేదు కాని, అది లేని పట్టి శాస్త్రాధ్యయనము మాత్రము వృథాయనక తప్పదు. కావున శబ్దస్వరూపవిజ్ఞానమును బ్రయోగవిజ్ఞానమును విశదీకరించు లక్షణములె మనభాష కిపు డావశ్యకము లనుట స్పష్టము. ఈ భావముతోనే 'ప్రయోగశరణం వ్యాకరణ'మ్మనుచు నే నాంధ్రభాషానుశాసనము నిర్మించినట్లే యీ శాస్త్రిగారీ తత్సమచంద్రిక నిర్మించినారు. నే నీ పీఠిక వ్రాయవలసివచ్చుట కీభావైక్యమె మూలమని తలంతును.

మాతృభాషాభిమానియైన యాంధ్రుఁడు సంస్కృతవ్యాకరణము చదువ నక్కఱ లేకుండఁగా నాంధ్రసారస్వతమునఁ బ్రయుక్తము లయిన తత్సమశబ్దముల స్వరూప స్వభావము తెలియుఁగాక యనియు, కేవలప్రక్రియతో విసుగు చెందక సులభమార్గమున

రూపనిష్పత్తి తెలియఁగాక యనియు నుద్దేశించి శాస్త్రిగా రీ తత్సమచంద్రికను సమకూర్చిరి. వారియుద్దేశములు రెండును నిందు చరితార్థములైనవి. అందుకు వారు వివిధగ్రంథములనుండి యెత్తి చూపిన ప్రయోగము లెంతయు సహాయపడినవి.

ఈ గ్రంథమందలి ప్రకరణము లన్నియు నాయాజాతి తత్సమపదముల సవిశేష జ్ఞానమునకుఁ దోడ్పడు ననుట పునరుక్తము. అందును గ్రంథమున నీషద్వైషమ్యము సగపా లాక్రమించిన కృదంతప్రకరణ మన్నివిధములఁ గ్రొత్తత్రోవ త్రొక్కి ధాతువివేకము కరతలామలకము గావించుచున్నది. ధాత్వర్థవిజ్ఞానము లేక శబ్దశక్తి గోచరింపదు. ప్రక్రియాంశమునుగూడ కేవలము విడువక వలసినచోట్ల వ్యుత్పత్తులు చూపుచు, ప్రయోగవిశేషముల యర్థభేదము లావిష్కరించుచుఁ బ్రకృతిప్రత్యయవివేకము విస్పష్టము గావించు నీప్రకరణము పదార్థ విజ్ఞానమునకు నిండు చంద్రికయే. అందుకుఁ గారణము శబ్దాధికార తిఙంతప్రకరణములందలి ప్రక్రియాభాగమును జతచేసి యీ భాగము సుబోధ మగునట్లు నిర్మించుటయే. తక్కిన ప్రకరణములందు ప్రక్రియాంశము సూక్ష్మముగా నున్నను లక్ష్యవిజ్ఞానము సరి గోచరించును గాని యీ ప్రకరణ మట్టిది గాదు. అందుచే శాస్త్రిగా రీభాగము విపులము గావించుటయే కాక విశదము గావించి విద్యార్థుల కెంతో మేలుచేసినవారైరి. ఇపు డీ ప్రకరణము సంస్కృత వ్యాకరణ కృదంతప్రకరణముకంటె, సులభముగా నర్థమగుటయే కాదు - గుర్వపేక్షలేకుండఁగాఁ గృదంత విషయము కన్నులకుఁగట్టినట్లగును.

ఆంధ్ర మద్రాసు విశ్వవిద్యాలయములు గావించు ప్రాచ్యపరీక్షలకుఁ జదువు నాంధ్రవిద్యార్థుల కీ గ్రంథ మెంతయు నుపయుక్తమైనది.

ఇట్టి గ్రంథ మే యితరభాషయందును గానరాదు. సంస్కృతభాషా సంబంధ మధికముగాఁగల ప్రతిదేశభాషకును నిట్టి వ్యాకరణ మావశ్యకమే. మొదట దారిఁదీసిన యీ గ్రంథకర్త శ్లాఘాపాత్రుఁడు.

శ్రీ సూర్యనారాయణశాస్త్రిగా రధికపరిశ్రమ చేసి భాషాసేవయే ప్రధానముగా సమకూర్చిన యీ చంద్రిక తత్సమభాషా తత్త్వజిజ్ఞాసువులకుఁ జంద్రికయై యాచంద్ర తారకము పఠనపాఠవ్యవహారమున గుణపక్షపాతుల యాదరము గాంచుఁగాక.

ధవళేశ్వరము,
చిత్రభాను వైశాఖ బహుళ
పంచమి భానువాసరము

ఇట్లు,
మల్లాది సూర్యనారాయణశాస్త్రి

(ఈ పీఠికను రచించిన శ్రీ శాస్త్రులవారి కెంతయుఁ గృతజ్ఞుఁడను.)

గ్రంథకర్త

# ప్రస్తావనము

"ఇదమంధం తమః కృత్స్నం జాయేత భువనత్రయమ్
యది శబ్దాహ్వయం జ్యోతి రాసంసారం న దీప్యతే"—దండి.

పాశ్చాత్యబంధమునుండి భారతదేశమును దప్పింపఁ దలఁచి మన దేశనాయకులు ప్రయత్నించిన చందమున సంస్కృత భాషాబంధమునుండి మన యాంధ్రభాషను దప్పించి స్వతంత్రనుగాఁ జేయుటకై పెక్కండ్రు విద్వాంసులు యత్నించుచున్నారు. అనేకులు శాస్త్రగ్రంథముల ననువదించిరి.

ఆంధ్రవేదము లను పేరితో వినయాశ్రమము వారు చతుర్వేదములను బ్రకటింప బద్ధకంకణులయియున్నారు. ఇదెంతయును శ్లాఘనీయ మగు కార్యము. వావిళ్ళవారు శాస్త్రపారీణులచే వేదాంతాదిశాస్త్రములను, స్మృతులను, ననువదింపఁజేసి ప్రచురించుచున్నారు. కొంద ఱాలంకారికగ్రంథముల నాంధ్రీకరించిరి. ఈ విధముగా శాస్త్రనిష్ణాతులగు పండితు లాంధ్రభాషను సర్వతోముఖముగా స్వతంత్రనుగాఁ జేయ దీక్ష వహించి పనిచేయుచున్నారు. ఇది యభ్యుదయము. మన యాంధ్రభాషకు మంచి రోజులు వచ్చుచున్నట్లున్నవి.

ఇంతవరకుఁ బ్రకటితములయిన గ్రంథములలో సంస్కృత వ్యాకరణశృంఖలల నుండి యాంధ్రసరస్వతిని దప్పించు గ్రంథ మొక్కటియును బ్రకటితము కాలేదు. మన యాంధ్రభాష ముక్కాలుమువ్వీసము సంస్కృతభాషామయమే. ఆంధ్రభాష యందుఁ గూలంకషమగు పాండిత్యమును సంపాదింపవలయునన్న సంస్కృత వ్యాకరణమును జదివి తీరవలయును గానీ గత్యంతరములేదు. సంస్కృతవ్యాకరణ మినుపగుగ్గిళ్ళు గానీ యనుపగుగ్గిళ్ళు గావు. మన దేశమున వైయాకరణ సార్వభౌములు, వ్యాకరణాచార్యులు, వ్యాకరణతీర్థులు, వ్యాకరణశిరోమణులును బహు మంది గలరు. అట్టి పాండిత్యవీరులు తమ దృష్టి నిటు వఱపి యిట్టి గ్రంథమునకుఁ బూనుకొన్నచో నింతకన్న వేయిమడుంగులు ప్రశస్యతరముగా నినుపగుగ్గిళ్ళనుపగుగ్గిళ్ళుగా నిర్వహించి యుందురు. కానీ "అన్నీ వున్నవి. అల్లుని నోట శనియున్నది" అన్నట్లు మనదేశమునకును, మన భాషకును నట్టియదృష్టము గలుగలేదు. గొప్ప విద్వాంసుల కిట్టి కార్యములం దభిమానముండదు. ననుఁబోటి యల్పజ్ఞుల కుత్సాహ మున్నను "భేకోఽపి పాదప్రసారణాయ చేష్టతే" అన్నచందమునఁ బ్రయోజనము కానరాదు. ప్రయోజనము గానరాదని యూరకుండుటకు మనస్కరింపదు. దానివలన,

"మందః కవియశఃప్రార్థీ గమిష్యామ్యుపహాస్యతాం
ప్రాంశులభ్యే ఫలే లోభా దుద్బాహు రివ వామనః"

అని కాళిదాసమహాకవి నొడివిన ట్లుపహాసపాత్రు లగుదురు.

మిగిలిన శాస్త్రము లొకయెత్తు, వ్యాకరణశాస్త్ర మొకయెత్తు. ఇది యెల్ల శాస్త్రము లకును మకుటాయమానము. వ్యాకరణదీప ముపయోగించుకొనని శాస్త్రము లేదు. కావుననే ధ్వనికారుఁడు "ప్రథమే హి విద్వాంసో వైయాకరణాః, వ్యాకరణమూలత్వా త్సర్వవిద్యానాం" అనియు,

భట్టికవి:—"యద్యపి బహు నాధీషే తథాపి పఠ పుత్ర ! వ్యాకరణం
స్వజనః శ్వజనో మాభూత్ సకలం శకలం సకృత్ శకృత్
అవిదితశషసవిశేషా వాసః వక్త్రా ద్వినిర్గతా యేషాం
గుదవదనవిపరభేదో రదనై రే వోపలక్ష్యతే తేషాం."

అనియును వ్యాకరణాధ్యయనావశ్యకత నుద్ఘోషించిరి. మరియు 'నైవవ్యాకర ణజ్ఞమేతి పితరం' అని చెప్పఁబడుటచేఁ గవితాకన్యకు వైయాకరణుఁడు జనకుఁడుగాఁ బేర్కొనఁబడియున్నాఁడు. కానీ కేవల కవితా కన్యకకే కాక సమస్త వాఙ్మయమునకును వ్యాకరణము పితృస్థానీయ మనియే పై ధ్వనికారాదుల యాశయము. కానీ యీ వ్యాకరణము ప్రక్రియాబాహుళ్యముచే విద్యార్థులకుఁ గంటకాయమానమైయున్నది. ఒక్కొక్క లక్ష్యమునకుఁ బెక్కు సూత్రములపరిచయము గావలసియుండును. ఆ సూత్రములు స్మృతిపథమున నుండుట దుర్ఘటము. అద్దాన లక్ష్యజ్ఞాన మలవడుట కష్టము. లక్ష్యజ్ఞానము లేని లక్షణజ్ఞానమును, అనుభవమునకు రాని వేదాంతమును సమానములే. ఆధునికులు ప్రాచీనులవలె గురుకులవాస మొనర్చి శ్రమపడి యాయా శాస్త్రములను సాధింపఁజాలరు. సాధించుట కవకాశములును సన్నగిల్లినవి. చాల పట్టు బుద్ధులు కొడివాఱినవి. గ్రంథసంగ్రహములు గావలసివచ్చినవి. మరియును శుశ్రూషచేసి చదువుకొనుట కవకాశము దప్పి స్వయంకృషిచేసి సాధించుకొనవలసిన యవసరము లేర్పడినవి; కావునఁ బూర్వవిధమున నిప్పుడు విద్యాభ్యాసము గుదురదు. శాస్త్రగ్రంథము లన్నియు గురుశుశ్రూషాపూర్వకముగా నభ్యసింపఁదగినట్లున్నవి. కానీ స్వతంత్రించి నేర్వఁదగినట్లు లేవు; కావున నీ కాలమున నెల్లరును స్వతంత్రముగాఁ గృషిచేసి సులభముగా జ్ఞానమును సాధించుటకు సహకారు లగు గ్రంథములు బయలు దేరవలయును. అట్లయిన నార్యవిజ్ఞాన మెల్లరికిని నందుబాటులోనికి వచ్చును. కావునఁ బూర్వగ్రంథములు సులభమార్గమున బోధపడునట్లు విద్వాంసులు వ్రాయ వలయును. ఎంత సులభముగా వ్రాయవీలగునో యంత సులభముగా వ్రాయ వలయును. అట్లయిన సునాయాసముగా నెల్లరును గ్రమక్రమముగా నార్యవిజ్ఞాన మంతయును సంగ్రహింపఁ గలుగుదురు. ఇట్టి యభిప్రాయముతోనే నే నీ గ్రంథ రచనకుఁ బూనితిని.

ఇందుఁ బ్రక్రియాంశమును దొంబదివంతులు తీసివేసితిని. విషయమును సాధ్య మయినంత సులభముగాఁ బ్రదర్శించితిని. లక్ష్యములను బెక్కింటినిఁ జూపితిని. సాధారణముగాఁ గౌముదినిఁ బఠించినవారును గణపాఠమును జదువరు. నేనా గణ పాఠమునుండి వ్యవహారోపయోగ్యములైన శబ్దములను గ్రహించి లక్ష్యములనుగాఁ

జూపితిని. మరియు వామనుని కావ్యాలంకారసూత్రవృత్తియందలి పంచమాధ్యాయ మంతయు నీ గ్రంథమున సంపూర్ణముగాఁ జెప్పుకొంటిని. ఇవికాక లోకవ్యవహరస్థము లగు వైదికపదములను వైదిక ప్రకరణము నుండి గ్రహించి యిందుఁ జేర్చితిని. ఇంతేకాక సంస్కృతాంధ్రవాఙ్మయములందు నాకుఁ గనబడిన మరికొన్ని యపాణినీయములైన ప్రయోగములను జూపితిని. మరియు సారస్వతవ్యాకరణ ముగ్ధబోధ వ్యాకరణ చాంద్రవ్యాకరణముల ననుసరించియున్న శిష్టప్రయోగములను గూడ నిందుఁ జేర్చితిని. ఏలన నవి యపాణినీయములైనను బండితాదృతములై గ్రంథములం దెక్కినవి. దీనివలన విద్యార్థులకును శబ్దజ్ఞానము క్షుణ్ణముగా నలవడును. నేను వ్రాసిన సంధి కృత్తద్ధితస్త్రీప్రత్యయావ్యయసమాసప్రకరణములందు సిద్ధాంతకౌముదీ ప్రకరణములందుకన్న ననేకవిశేషాంశములు గలవు. ఏలన నీ క్రింద నుదాహృతము లగు పెక్కు గ్రంథము లందలి విషయములను సందర్భోచితముగా నిందుఁ జేర్చితిని. రెండు గ్రంథములను దగ్గఱఁబెట్టుకొని చూచువారి కా భేదము తెలియఁగలదు. కావున గ్రంథవిస్తరభీతిచే నా విషయముల నుద్ధరించి చూపఁజాలను. కానీ కృత్తద్ధిత స్త్రీ ప్రత్యయములందుఁ బ్రక్రియాలాఘవమునకై నా చేసిన మార్పులను దెలుపవలసి యున్నది.

కృత్ప్రత్యయములను జూపుటకు ముందు ధాతువులను జూపవలసి యున్నది. ధాతువు లజంతములు, హలంతములు నని రెండు తరగతులు; అవియు, అనిట్టులు, సేట్టులు, అని ద్వివిధము. మరియుఁ బరస్మైపదములు ఆత్మనేపదములు, ఉభయ పదములు, అని ధాతువులెల్ల మువ్విధములు. ఇవన్నియును సంస్కృతవ్యాకరణమున దశగణములుగా విభజింపఁబడి యున్నవి. గణభేదముచేఁ గ్రియలయందు రూపభేదము గలుగును. ఈ గ్రంథమునఁ గృత్ప్రత్యయములు మాత్రమే చూపఁబడును. కావున నవి పరమగునపుడు గణభేదముయొక్క యావశ్యకత లేమిఁ గౌముదియందుఁ జెప్పబడిన దశగణీభేదము నిందుఁ జూపనైతిని. కానీ మరొక విభాగ మాశ్రయించితిని. దశగణము లందున్న అజంతహలంతధాతువుల నీ క్రింది విధమున విభజించితిని. అజంతధాతువులను విభజించి ఆకారాంతధాతుప్రకరణము, ఇకారాంత ధాతుప్రకరణము, ఉకారాంత ధాతుప్రకరణము అని యివ్విధమునఁ బ్రత్యేక ప్రకరణములనుగా గూర్చితిని. హలంతధాతువులను విభజించి కవర్గాంత ధాతుప్రకరణము; చవర్గాంత ధాతుప్రకరణము, అని యివ్విధమునఁ దత్తద్వర్గాంతధాతు ప్రకరణములనుగాఁ గూర్చితిని. కృత్ప్రత్యయములందుఁగూడ శతృ, శానజాది శిత్ప్రత్యయములు పరమగునేని తత్తద్గణప్రత్యయములు వచ్చును. నా యేర్పఱచిన యొక్కొక్క గణమునందును దశగణము లందలి ధాతువులును గలవు; కనుక వానికి ఖశ్, శతృ, శానచ్చులు వచ్చినపుడు తత్తద్గణప్రత్యయప్రక్రియాదులు చూపవలసియున్నవి. అయినను బ్రక్రియాలాఘవమునకై తత్తత్ప్రక్రియలను జూపక సిద్ధరూపములను మాత్రమే చూపితిని. కానీ కుండలీకరణమునఁ దత్తత్ప్రత్యయములు పరమగునపుడు సంభవించు తుది మార్పును మాత్రము చూపితిని. ప్రథమమునఁ గర్త్రర్థక వర్తమానకాలిక సామాన్య విశేష ప్రత్యయములును, బిమ్మటఁ దాచ్ఛీల్యార్థక, సామాన్య విశేష ప్రత్యయములును

దరువాతఁ గర్త్రర్థక భూతకాలిక ప్రత్యయములును, దదుపరిఁ గర్త్రర్థక భవిష్యత్కాలిక ప్రత్యయములును,దదనంతరమునఁ గర్మార్థక పర్తమాన భూత భవిష్యత్కాలిక ప్రత్యయములును, ఆపైని సర్వశక్యాద్యర్థక ప్రత్యయములును, ఆవెనుక భావార్థక సామాన్యవిశేషప్రత్యయములును జూపితిని. మరియును ప్రేరణార్థ, సన్నంత, యఙంత యఙ్లుగంతములపైఁ గూడఁ గృత్ప్రత్యయములను జేర్చి చూపితిని. ఈ క్రమమున నా యేర్పఱచుకొన్న ప్రకరణములం దెల్లఁ బ్రత్యయములను జూపితిని. ఇట్లాంధ్రభాషా వ్యవహారస్థము లగు రమారమి ౭౦౦ ధాతువుల కృదంతరూపముల కనుశాసనమును జూపితిని. ఇంతేకాక నామధాతు ప్రకరణమును, ఉణాదిప్రకరణమునుగూడఁ జేర్చితిని. కౌముదిలో నొకె ధాతువు భిన్నభిన్న గణములలో నున్నచో నొక గణములోని దానిని గ్రహించి మిగిలిన గణములందున్న యా ధాతు కృదంతరూపములను మొదటి దానికి రూపాంతరములనుగాఁ జూపితిని. సామాన్యముగా శతృ, శానచ్చులు పరమైనపుడే యిట్టి భేద మగపడును. కానీ యితరప్రత్యయములు పర మగునపుడు కాదు. ఒక ధాతు వొక గణమునఁ బరస్మైపదముగను, మరొక గణమున నాత్మనేపదముగను నున్నచో దాని నుభయపదముగా నుదాహరించితిని. మరియు సంస్కృత వ్యాకరణము నందలి ప్రత్యయముల స్వరూపమును బొత్తిగా లోపింపఁజేయక అక (ణ్వుల్), ఇక (ఠక్), ఇవ్విధమునఁ జూపితిని. హలంతధాతువు లన్నియు "అ" కారాంతములుగాఁ జేసితిని. ఏ, ఐ, ఓ, అంతధాతువులను ఆకారాంతములనుగా మార్చితిని. కానీ కుండలీకరణమునఁ గౌముదీగత ధాతుస్వరూపమును జూపితిని.

ఇఁకఁ దద్ధితభాగమునకు వత్తము. అం దాదివృద్ధికొఱకై ప్రత్యయములు కిత్తులు, ణిత్తులు, ఞిత్తులు అని విభక్తములై యున్నవి. ప్రక్రియాలాఘవమునకై తద్ధితప్రత్యయము లజంతములు, 'న' కారాంతములు అని ద్వివిధముగా విభజించి నకారాంతప్రత్యయములు పరమగునేని 'ఆదివృద్ధి' వచ్చునని చెప్పితిని. కిత్తులు, ణిత్తులు, ఞిత్తులు నగు ప్రత్యయములను 'న' కారాంతములుగా (అనఁగా 'అణ్' 'అకణ్' 'ఇకణ్' విధమున) మార్చితిని. తుదిని భిన్నభిన్న మత్వర్థీయ ప్రత్యయాంతముల నెల్లను నొక పట్టికలోఁ జేర్చితిని.

ఇఁక స్త్రీప్రత్యయ ప్రకరణమునకుఁ బోవుదము. కౌముదిలో టిత్, షిత్, ష్వనిప్, క్వనిప్, వనిప్, ఉగిదంతములకు ఙీప్పు వచ్చునని చెప్పఁబడినది. ఇందు నేను ఇత్తులను దీసివేసితిని గాన టిదంత షిదంతాదుల నన్నింటి నొకచోటఁ బట్టికగాఁ గూర్చితిని. ఉగిదంతములను గొన్ని టిదంతములను బ్రత్యేక ప్రత్యేకముగా విభజించి సూత్రీకరించితిని. దశగణీభేదమును దత్తద్గణ ప్రత్యయములను జెప్పకపోవుటవలన 'శప్శ్యనోర్నిత్యం' 'ఆచ్ఛీనద్యోర్నుమ్' మొదలగు సూత్రములచే ఙీప్పు పరమగుచో నుమాగమ మెచ్చట నిత్యముగా వచ్చునో యెచ్చట వికల్పముగా వచ్చునో తెలిసికొనుట కష్టము. అట్టిచో విద్యార్థులకుఁ గ్లేశము గలుగకుండ నా చూపిన ౭౦౦ ధాతువులలో వేనికి నుమాగమము రాదో, వేనికి వికల్పమో వాని నేఱి చూపి మిగిలినవానికి నిత్యమని చెప్పితిని. స్త్రీత్వవివక్షయందు రాజాదిశబ్దములకు 'రాజ్ఞీ' ఇత్యాదిరూపము లగును.

ఇట్టిచో వ్యక్తిభేదము గానవచ్చుచున్నది. కానీ తట, తటీ, భుజ, భుజా, ప్రభృతు లందు వ్యక్తిభేదము గానరాదు. కావున నిట్టిచో ఈ (జీప్) ఆ (టాప్) ప్రత్యయములు వికల్పమని చెప్పబడినది.

ఈ గ్రంథమునం దంతటను లక్ష్యములం జూపునపుడు అ, ఈ ఊ, కారాంత స్త్రీలింగ శబ్దములను, 'ఋ'కారాంతాదులగు మరికొన్ని శబ్దములను దత్సమములను జేయక సంస్కృతరూపములనే స్పష్టప్రతీతికై యుదాహరించితిని.

ఇందు సిద్ధాంతకౌముదియందు లేని మూఁడుప్రకరణము లధికముగాఁ గలవు. మొదటిది యుపసర్గప్రకరణము. ఏ యే యుపసర్గ కే యే యర్థములు గలవో యవి యిందు విస్పష్టముగాఁ జూపఁబడెను. రెండవది రూపభేదప్రకరణము. దీని యందుఁ బూర్వప్రకరణములం దిచ్చిన రూపభేదములతోపాటు శబ్దభేదప్రకాశము, శబ్దరూప రహస్యాదర్శమను గ్రంథములనుండి కొన్నిరూపభేదముల నుదాహరించితిని. ఈ శబ్ద రూప రహస్యాదర్శ మను గ్రంథము ద్విరూపకోశ, సరస్వతీవిలాస, విశేషామృత, విశ్వ, విశ్వప్రకాశ, నామలింగానుశాసన, అమరశేష, నానార్థరత్నమాలా, గ్రంథములయొక్క సంగ్రహము. ఈ ప్రకరణము కవుల కెక్కువ ప్రయోజనకారి. మూఁడవది లౌకిక న్యాయ ప్రకరణము. లోకోక్తులను గూర్చి వ్రాయఁబడిన "భువనేశ లౌకికన్యాయ సాహస్రి"యను గ్రంథము సంస్కృతమునఁ గలదు. దానినుండి రమారమి యేనూఱు మాత్రము గ్రహించి మిగిలిన పన్నియుఁ గ్రొత్తగాఁ గావ్యసారస్వతమునుండి యుద్ధ రించితిని. ఆ గ్రంథమునందు కన్నఁ బెక్కు నూతనములైన లోకోక్తు లిందుఁ గలవు. ఈమూఁడు ప్రకరణములను జేర్చుటవలన గ్రంథమునకుఁ బూర్ణత కలుగునని యుద్దే శించితిని. విశేషించి లక్ష్యముల నిచ్చుటచేతను, ఈ ప్రకరణములను జేర్చుటచేతను గ్రంథము పెరిగినది.

ఈ గ్రంథమున నుదాహరణప్రత్యుదాహరణములకై చూపఁబడిన ప్రయోగముల కాకరగ్రంథములయొక్క ప్రకరణాదులు కొన్నింటికిఁ జూపఁబడలేదు. ఏలనఁ బూర్వ గ్రంథములం దవి యట్లేయున్నవి. ఈ గ్రంథమున వ్రాసిన విషయమెల్లయుఁ బూర్వగ్రంథసముద్ధృతమే కానీ స్వకపోలకల్పితము గాదు. అపాణినీయములయిన కాలీనాది పెక్కు శబ్దములను 'కాళే' ప్రభృతులు పృషోదరాది పాఠమునఁ జేర్చి సాధుత్వ మంగీకరించుటచే నేనును శిష్టవ్యవహారమున నున్న రాష్ట్రీయాది పెక్కు పదములను బృషోదరాదిపాఠమునఁ జేర్చి సాధుత్వ మంగీకరించితిని.

ఈ గ్రంథమును వ్రాయునపుడు నాకుఁ గలిగిన సందిగ్ధాంశములను "కళాప్రపూర్ణ' 'మహామహోపాధ్యాయ,' తాతా సుబ్బరాయశాస్త్రిగారికిని, "వ్యాకరణాచార్య" జయంతి సూర్యనారాయణశాస్త్రిగారికిని, "వ్యాకరణాచార్య" కంభంపాటి రామమూర్తి శాస్త్రిగారి కిని, "వ్యాకరణశిరోమణి" ఖండవల్లి నరసింహశాస్త్రిగారికినిఁ దెలిపి సిద్ధాంతములను దెలిసికొని యిందుఁ జేర్చితిని. నేను వ్రాయుటయే తడవుగా వారు నాయందు వాత్స

ల్యముతో నా సంశయములను దీర్చుచు జాబులు వ్రాసి నా కమూల్యసాహాయ్య మొన ర్చిరి. వారి ఋణము దీర్పఁదగినది కాదు. వారికి నా కృతజ్ఞతాపూర్వకవందనములు.

ఇప్పటికిని నా గ్రంథమునందుఁ బెక్కు దొసఁగు లుండవచ్చును. నేను గించిజ్జ్ఞుఁడను.

శ్లో॥ "దృష్టం కిమపి లోకేఽస్మిన్ న నిర్దోషం న నిర్గుణం
అవృణుధ్వ మతో దోషాన్ వివృణుధ్వం గుణాన్ బుధాః"

అనికదా యభియుక్తి. సుహృద్భావముతోఁ దెలిపినచోఁ దప్పక సంస్కరించు కొందును. ఇట్లు మనవిచేసినను దెలుపక యపండితుఁడని యల్లరిపెట్టఁదలఁచి పత్రిక లను బాడుచేయు పెద్దలకు సమస్కారములు.

పండితులు దీని నాదరించినను, ఆదరింపక యింతకన్న శ్రేష్ఠతరగ్రంథమును రచించి బాషోపకారము గావించినను, ఉభయథా నా ప్రయత్నము సఫలమే యగునని తలఁచుచున్నాను.

గ్రాంథికభాషావశ్యకత తగ్గిన యీ కాలమున నిట్టి గ్రంథ మవసరమా యనియు నొక శంక గలుగును. అవసరమే యని నాకుఁ దోఁచుచున్నది. గ్రాంథికభాష యెన్న టికిని నశింపదు. నశింపవలెనని ప్రాజ్ఞు లెవ్వరును గోరుకొనరు. దానిని నేర్చుకొనువా రుండకపోరు. కవులు పెక్కండ్రు గ్రాంథికభాషయందే వ్రాయుచున్నారు.

ఈ గ్రంథమును మద్రాసు విశ్వవిద్యాలయాధికారులు విద్వత్పరీక్షకుఁ బాఠ్య ముగా నిర్ణయించి నా కృషిని సఫల మొనర్చిరి. వారికి నా కృతజ్ఞతను దెలుపు చున్నాను. ఈ ద్వితీయముద్రణమున మరికొన్ని యంశములను జేర్చి యుపబృంహిత మొనర్చితిని. ఎప్పటివలెనే విశ్వవిద్యాలయములవారును విద్యార్థులును నా గ్రంథము నభిమానింపవలెనని ప్రార్థన.

నా యీ గ్రంథ ప్రథమముద్రణమును "శ్రీమంతు మహారాజరాజశ్రీ గద్వాల సంస్థాన మహారాణీ ఆదిలక్ష్మీదేవమ్మ అమ్మయ్యగారు" వహించి యనూచానమైన వారి సంస్థానమునకుఁ గల ప్రాచ్యవిద్యాభిమానమును వెల్లడించిరి. మరియు నేతద్గ్రంథమును గీర్తిశేషులయిన తమ భర్తృపాదులు శ్రీ సీతారామ భూపాలువారి కంకితము సేయించి తమ గాఢపతిభక్తిని, యుత్తమసాధ్వీత్వమును వెనోళ్ళఁ జాటిరి.

ఈ గ్రంథముద్రణకాలమున నేను దూరముగా నుండుటచే ముద్రాలోపములు పెక్కులు పడినవి. విద్యార్థులు సాధుపత్త్రమూలమున ముందు వానిని సంస్కరించు కొని పిమ్మట చదువుకొనవలయును.

భాషాసేవకుఁడు,

శిరోమణి, సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి

## ఈ గ్రంథరచనకు నాకుఁ దోడ్పడిన గ్రంథములు

౧. సిద్ధాంతకౌముది (బాలమనోరమా తత్త్వబోధినీ సహితము)
౨. ప్రౌఢమనోరమ
౩. పరిభాషేందుశేఖరము
౪. శబ్దేందుశేఖరము
౫. మహాభాష్యము
౬. మాధవీయ ధాతువృత్తి
౭. గణరత్నమహోదధి
౮. ముగ్ధబోధవ్యాకరణము
౯. సారస్వతవ్యాకరణము
౧౦. చాంద్రవ్యాకరణము
౧౧. కాశికావృత్తి
౧౨. ధాతురూప ప్రకాశిక
౧౩. వామనుని కావ్యాలంకార సూత్రవృత్తి
౧౪. Apte's Sanskrit Dictionary
౧౫. Higher Grammar (Kale)
౧౬. Bhandarkar II Parts
౧౭. Trivedi's Sanskrit Teacher II Parts
౧౮. లౌకిక న్యాయసాహస్రి
౧౯. వాచస్పత్యము
౨౦. శబ్దభేద ప్రకాశము
౨౧. శబ్దభేద రహస్యాదర్శము
౨౨. సంస్కృత కావ్యనాటకములు
౨౩. ఆంధ్రకావ్యములు

ఈ గ్రంథకర్తల కెంతయుఁ గృతజ్ఞుఁడను.

# ప్రకరణసూచిక


| | | |
|---|---|---|
| ౧. సంధిప్రకరణము | ... | పుట |
| ౧. అచ్సంధి | ... | ౧ |
| ౨. హల్సంధి | .. | ౮ |
| ౨. కృదంతప్రకరణము | ... | ,, |
| ౧. 'ఆ' కారాంత ధాతుప్రకరణము | | ౧౮ |
| ౨. 'ఇ' ,, ,, | .. | ౩౬ |
| ౩. 'ఈ' ,, ,, | . | ౪౩ |
| ౪. 'ఉ' ,, ,, | ... | ౪౯ |
| ౫. 'ఊ' ,, ,, | .. | ౫౪ |
| ౬. 'ఋ' ,, ,, | .... | ౫౯ |
| ౭. 'ౠ' ,, ,, | | ౬౯ |
| ౮. కవర్గాంత ,, ,, | ... | ౭౩ |
| ౯. చ ,, ,, (౧ వ భాగము) | | ౭౯ |
| ,, ,, ,, (౨ వ ,, ) | | ౯౧ |
| ౧౦. ట వర్గాంత ,, | ... | ౯౯ |
| ౧౧. త వర్గాంత ,, (౧ వ భాగము) | | ౧౦౬ |
| ,, ,, (౨ వ ,, ) | .. | ౧౧౮ |
| ౧౨. ప వర్గాంత ,, (౧ వ భాగము) | ... | ౧౨౯ |
| ,, ,, (౨ వ ,, ) | . | ౧౩౮ |
| ౧౩. అంతస్థాంత ,, | ... | ౧౪౫ |
| ౧౪. ఊష్మాంత ,, (౧ వ భాగము) | .. | ౧౫౩ |
| ,, ,, (౨ వ ,, ) | .. | ౧౬౧ |
| ౧౫. క్షకారాంత ,, | .. | ౧౮౬ |
| ౧౬. నామధాతు ,, | ... | ౧౮౯ |
| ౧౭. ఉణాది ,, | ... | ౧౯౫ |

3. ఉపసర్గ ప్రకరణము ... ౧౯౧

౪. తద్ధిత ప్రకరణము . ౧౯౫

౧. అపత్యప్రత్యయప్రకరణము ... ,,

౨. రాగాద్యర్థక ,, .... ౨౦౨

౩. అభూత తద్భావప్రకరణము ... ౨౩౪

౪. విశేషణ ,, .... ౨౩౫

౫. సంఖ్యావాచక ,, .. ౨౪౮

౬. భావ ప్రత్యయ ,, .... ౨౬౪

౭. మతుప్ప్రత్యయ ,, ... ౨౭౨

౫. స్త్రీప్రత్యయ ప్రకరణము .. ౨౮౬

౬. అవ్యయ ప్రకరణము ... ౩౧౦

౭. సమాస ప్రకరణము ... ౩౧౧

౧. అవ్యయీభావసమాసము .. ౩౧౩

౨. తత్పురుష సమాసము ౩౧౯

౩. ద్వంద్వ ,, .. ౩౨౦

౪. బహువ్రీహి ,, .... ౩౬౪

౫. బహుపద ,, .... ౩౭౭

౬. సర్వసమాసాంతములు ... ౩౭౮

౭. సమాసాశ్రయవిధులు ... ౩౮౫

౮. రూపభేదప్రకరణము ... ౩౯౪

౯. లౌకికన్యాయప్రకరణము ... ౪౦౫

# కృతిపతి ప్రశంస

సీ. పొనరించె నే రాజు తన బాహుయుగ్మంబు ♦ గవనివాఁకిటికి నర్గళలు గాఁగఁ
దనరించె నే ఱేఁడు తన వాఁడియడిదంబు ♦ రాజ్యేందిరకు సంగరక్ష గాఁగ
నొనరించె నే దిట్ట తన భుజాదండంబు ♦ వసుమతీదేవి కుపాశ్రయముగఁ
గావించెఁ దన ప్రజకాయంబు నె పతి ♦ వీర్యలక్ష్మికి బెద్దవిడిఁది గాఁగ
గీ. ప్రాతినిధ్యంబు వహియించి భవ్య చెన్న ♦ కేశవస్వామికిం దాను క్షితిని నేలెఁ
బుణ్యమూర్తి సీతారామ భూమివర్యుఁ ♦ డప్రమేయగుణుండు మహామహుండు.

కం. ఆ పతి "నా విష్ణుః పృథి ♦ వీపతి" యను సూక్తి సెసె బెను సత్యముగన్
ప్రాపించి యాదిలక్ష్మ ♦ శ్రీపాదౌకృతిని నెల్ల జెజె ల్బొగడన్.

స. చాలవు నీకు హస్తములు నాల్గున్న ని ♦ క్కంబుగా నొక వేయి కావలయును
జాలదు నీ భూమి స్వర్ణంబు పండిన ♦ గౌబెరసభ లన్ని గావలయును
జాలదు నీ కింత సామ్రాజ్య మున్న లో ♦ కంబులు పదునాల్గుఁ గావలయును
జాలదు రోహణాచలము నీ గృహమైనఁ ♦ గల్పవృక్షాదులుఁ గావలయును
గీ. దాసము లొసంగువేళల ధాత నీకుఁ ♦ గొఱఁత గల్పించి కవులకుఁ గూడరాని
నష్టమొసరించె, నంచు ననారతంబుఁ ♦ బొగడుచుండ్రు సీతారామభూపు కవులు.

చ. మనిచెను గన్నబిడ్డల సమానముగాఁ బ్రజలన్ నిరంతరం
బును విని వారి కష్టసుఖముల్; నడిపించెను రాజ్యమందు శో
భనముగ నాల్గు పాదములు వర్తిల ధర్మము; రామరాజ్యమే
యనఁ "గదవాల రాజ్యము" మహామతి యా పతి సేసె నేర్పడన్.

కం. మన నమృతము, మా టమృతము ♦ పని యమృతము; వేయునేల పార్థివచంద్రున్
మనమునఁ దలఁపఁగఁ జతురా ♦ ననుఁ డమృతముతోడ సర్వసం బొసరించెన్.

శా. సాయంప్రాతలఁ దత్సభాంగణమునన్ సత్యంబుగా నిల్చి భా
షాయోషామణి వివె మిటుమను లాస్యంబాడుచున్ నెటకన్
ఆయుశ్శ్రీలఁ దదన్వయంబు భువిపై నాచంద్రతారంబుగా
భూయిష్ఠం బగు కీర్తి వర్ధిలఁగ నల్పుం బెక్కు లాశీస్సులన్.

కం. ఆ యుపనిషన్మౌళిక ♦ నా యీ గ్రంథంబు భక్తి నంకితముసుగాఁ
జేయుదు నాతని కరితి ♦ యీ యాంధ్రం బనిఁ జెలఁగునంచాఁకఁ దగన్.

# తత్సమ చంద్రిక

## ౧. సంధి ప్రకరణము

### ౧. అచ్సంధి

౧. సంస్కృతభాష యందలి యచ్చులు అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ఏ, ఐ, ఓ, ఔ, ౡ.

(క) ఈ యచ్చులమీఁద ననుస్వారవిసర్గలు వచ్చును.

అం, అః.

(ఖ) ఎ, ఒ, వర్ణములు శుద్ధాంధ్రభాషలోనివి. ఌ వర్ణమునకు దీర్ఘములేదు.

#### ౧ సవర్ణదీర్ఘ సంధి

౨. సంహిత యున్నపుడు అ, ఇ, ఉ, ఋ, కారములకుఁ గ్రమముగా అ, ఇ, ఉ, ఋ, వర్ణములు పరమగునేని దీర్ఘ మేకాదేశముగా వచ్చును.

(క) ఉచ్చారణమునఁ దత్తద్వర్ణములకు "కార" ప్రత్యయము వచ్చును.

అకారము, ఇకారము మొ.

కొన్ని యెడల అవర్ణము, ఇవర్ణము, అనియు వ్యవహారము గలదు.

(ఖ) 'ర' వర్ణమునకు 'ఇఫ' ప్రత్యయము వచ్చును.

ర + ఇఫ=రేఫము.

రకార మునరాదు, కానీ రామాయణమున "రకారాదీని నామాని" అని ప్రయుక్తమై యున్నది.

(గ) ఈ ప్రకరణమున హ్రస్వాచ్చులకుఁ జెప్పిన కార్యము దీర్ఘాచ్చులకును వచ్చును.

(ఘ) ఏకాదేశ మనఁగా బూర్వాపరస్థానము లందలి రెండు వర్ణములును బోయి యొకవర్ణము వచ్చుట.

(ఙ) సంహిత యనఁగా ఉచ్చారణమున వర్ణము లవ్యవహితముగా నుండును. ఇట్లు వర్ణము లవ్యవహితముగా నుండవలె నన్న నియమము ఏకపదము నందును, ధాతూపసర్గలయందును, సమాసము నందును, నిత్యముగా నుండును. వాక్యమున వక్తృవివక్షాధీనమై యుండును. దీని యాకర మిట్లున్నది.

"సంహితైకపదే నిత్యా, నిత్యా ధాతూపసర్గయోః
నిత్యా సమాసే, వాక్యేతు, సా వివక్షా మపేక్షతే"

ఏకపదమున సంహిత :- రా, ము, డు, అని వర్ణముల నొకొక్కటియు వ్యవధానముతోఁ బలుకరాదు, 'రాముఁడు' అని యవ్యవధానముగానే యుచ్చరింప వలయును.

ధాతూపసర్గల సంహిత :— 'వ్యవహరించు' అన్నపుడు వి, అవ, అనునవి యుపసర్గలు. ధాతువునుండి వానినిఁ బృథక్కరించి వి, అవ, హరించు అని సవ్యవధానముగాఁ బలుకరాదు అవ్యవధానముగానే యుచ్చరింపవలయును.

సమాసమున సంహిత :— 'కవి+ఈశ్వరుఁడు' అన్నసమాసమును 'కవి, ఈశ్వరుఁడు, అని సవ్యవధానముగాఁ బలుకరాదు. అవ్యవధానముగా 'కవీశ్వరుఁడు' అనియే యుచ్చరింపవలయును.

ఈ మూఁడు స్థలములందును సంహిత నిత్యము.

వాక్యమున సంహిత :— 'తస్య ఇదం గృహమ్' అన్న వాక్యమును వక్తృవివక్షానుసారముగా "తస్యేదం గృహమ్" అనికానీ, "తస్య ఇదం గృహమ్"అని కానీ యుచ్చరింపవచ్చును. కావున నిట సంహిత వికల్పము.

## ౧ అకారసంధి

అ, ఇ, ఉ, వర్ణములకుఁ గ్రమముగా అ, ఇ, ఉ, వర్ణములు పరమగుచో దీర్ఘమేకాదేశ మగును. దీనిని సవర్ణదీర్ఘసంధి యందురు. (మా. ౨. ౫.)

అ+అ=ఆ; దేవ+అగారము=దేవాగారము

అ+ఆ ఆ; దేవ+ఆలయము=దేవాలయము

ఆ+అ=ఆ; లతా+అంతము =లతాంతము

ఆ+ఆ=ఆ; మహా+ఆనందము=మహానందము

3. ఈ క్రింది శబ్దములందుమాత్రము 'అ'కారమునకు 'అ'కారము పరమగునేని 'అ'కారమే యేకాదేశముగా వచ్చును. దీనికి శకంధ్వాదిగణ మని పేరు. ఇది యాకృతిగణము. (పోలికచే నూహింపఁదగిన పదసముదాయము. సవర్ణదీర్ఘము రాని పదముల నీగణమునఁ జేర్పవలెనని భావము.)

శక + అంధువు=శకంధువు　　సీమ+అంతము = సీమంతము (కేశవేశము)

కర్క + ,, =కర్కంధువు　　సార+అంగము సారంగము (లేడి లేక తుమ్మెద)

పృష + ,, =పృషంధువు　　మార్త+అండుఁడు=మార్తండుడు

కుల + అట=కులట　　వేద+అండ=వేదండము (వేదము=సామవేదము జనన కారణము ౧౦౯.౪౮)

అల+అక్త=అలక్తము　　పర్క+అటి=పర్కటి

(క) 'ఎల్ల' లేక హద్దు అను నర్థమున సీమాంతము (౨ చే దీర్ఘము.)

(ఖ) 'బలిష్ఠమైన' అను నర్థమున సారాంగము ( " )

(గ) 'మార్తాండుఁడు' అనియు లోకవ్యవహారము గలదు.

### ౨ ఇకారసంధి

ఇ+ఇ=ఈ; హరి+ఇందిర=హరీందిర

ఇ+ఈ=ఈ; కవి+ఈశ్వరుఁడు=కవీశ్వరుఁడు

ఈ+ఇ=ఈ; మహీ+ఇంద్రుఁడు=మహీంద్రుఁడు

ఈ+ఈ=ఈ; గౌరీ+ఈశుఁడు=గౌరీశుఁడు

### ౩ ఉకారసంధి

ఉ+ఉ=ఊ; భాను+ఉదయము=భానూదయము

ఉ+ఊ=ఊ; ధేను+ఊధస్యము=ధేనూధస్యము

ఊ+ఉ=ఊ; వధూ+ఉత్తమ=వధూత్తమ

ఊ+ఊ=ఊ; వధూ+ఊరీకారము=వధూరీకారము

ఈ క్రింది యుదాహరణములలో దీర్ఘము రాదు. పూర్వపద 'ఉ' కారమే యేకాదేశమగును.

కు+ఉద్దాల=కుద్దాలము

,, + ఉత్కీల=కుత్కీలము.

### ౪ ఋకారసంధి

౪. 'ఋ'కారాంతశబ్దములకు 'ఋ'కారము పరమగునేని ఏకాదేశముగా దీర్ఘమును, ప్రకృతిభావమును (అనఁగా సంధ్యభావమును) ఏకాదేశముగా 'ఋ'కారమును వచ్చును.

ఋ+ఋ=ౠ; ఋ, ఋ; ఋ;

పితృ+ఋణము = పితౄణము (సవర్ణదీర్ఘము)

,, ,, = పితృఋణము (ప్రకృతి భావము)

,, ,, = పితృణము (ఋకారైకాదేశము)

సవర్ణదీర్ఘసంధి సమాప్తము.

### ౨. గుణసంధి

౫. 'అ' కారమునకు ఇ, ఉ, ఋ, వర్ణములు పరమగునేని క్రమముగా ఏ, ఓ, అర్, వర్ణము లేకాదేశము లగును.

(ఏ, ఓ, అర్, వర్ణములకు గుణమని సంజ్ఞ. కావున నీ సంధికి గుణసంధి యని పేరు)

(క) అ+ఇ=ఏ; దేవ+ఇంద్రుఁడు=దేవేంద్రుఁడు

అ+ఈ=ఏ; దేవ+ఈశుఁడు+దేవేశుఁడు

ఆ+ఇ ఏ; మహా+ఇంద్రుఁడు=మహేంద్రుఁడు

ఆ+ఈ ఏ; మహా+ఈశ్వరుఁడు=మహేశ్వరుఁడు

(ఖ) ఈ క్రింది తత్తత్పదములకుఁ దత్తత్పదములు పరమగునేని అంత్య 'అ'కారము లోపించును.

హల+ఈషా=హలీషా లాంగల+ఈషా=లాంగలీషా

ఉష్ణ+ఈషము=ఉష్ణీషము మస్త+ఇష్కము=మస్తిష్కము

(హల - హల్+ఈషా=హలీషా; ఇట్లు మిగిలినవి గ్రహింపవలెను.)

(గ) అ+ఉ=ఓ; ఇంద్ర+ఉదయము=ఇంద్రోదయము

అ+ఊ=ఓ; దేవ+ఊర్జితము=దేవోర్జితము

ఆ+ఉ=ఓ; మహా+ఉదయము=మహోదయము

ఆ+ఊ=ఓ; రమా+ఊరీకారము=రమోరీకారము

(ఘ) 'అ'కారమునకు 'ఋ'కారము పరమగునేని వచ్చు 'అర్' ఆదేశమునకు లక్ష్యము ౧౧ వ సూత్రమునఁ జూడఁదగును.

గుణసంధిసమాప్తము.

## ౩. వృద్ధిసంధి

౧. 'అ'కారమునకు ఏ, ఐ, వర్ణములును, ఓ, ఔ, వర్ణములును బరమగునేని ఐ, ఔ, వర్ణములు క్రమముగా నేకాదేశముగా వచ్చును.

(ఆ, ఐ, ఔ, ఆర్, వర్ణములకు వృద్ధియని సంజ్ఞ. ఇది వృద్ధిసంధి.)

(క) అ+ఏ=ఐ; కృష్ణ+ఏకత్వము=కృష్ణైకత్వము

ఆ+ఏ=ఐ; ప్రజా+ఏకీభావము=ప్రజైకీభావము

అ+ఐ=ఐ; సర్వ+ఐశ్వర్యము=సర్వైశ్వర్యము

ఆ+ఐ=ఐ; మహా+ఐశ్వర్యము=మహైశ్వర్యము

మమ+ఏకము=మమైకము కావలయును కానీ మమేకము అని వ్యవహారము; ఇది యసాధువు.

(ఖ) అ+ఓ=ఔ; దేవ+ఓకస్సు=దేవౌకస్సు

ఆ+ఓ=ఔ; మహా+ఓఘము=మహౌఘము

అ+ఔ=ఔ; కృష్ణ+ఔత్సుక్యము=కృష్ణౌత్సుక్యము

ఆ+ఔ=ఔ; మహా+ఔత్కంఠ్యము=మహౌత్కంఠ్యము

౨. 'అ'కారమునకు ఓతువు, ఓష్ఠము, అను శబ్దములు పరమగునేని 'ఔ'కారము వికల్పముగా నేకాదేశముగా వచ్చును. పక్షమున 'ఓ'కారమే యేకాదేశ మగును.

బింబ+ఓష్ఠము - బింబౌష్ఠము, బింబోష్ఠము

రమా+ఓష్ఠము రమౌష్ఠము, రమోష్ఠము

స్థూల+ఓతువు=స్థూలౌతువు, స్థూలోతువు

మహా+ఓతువు=మహౌతువు, మహోతువు

౩. 'అ'కారమునకు 'ఓం' యొక్క 'ఓ'కారము పరమగునేని 'ఓ'కారమే యేకాదేశ మగును. వృద్ధిరాదు.

శివాయ+ఓం నమః=శివాయోం నమః

(క) 'అ'కారాంతమగు నుపసర్గకు 'ఏ' కార, 'ఓ' కారము లాదియందుఁగల ధాతువుల కృదంతరూపములు పరమగునేని ఏ, ఓ, కారములే యేకాదేశములగును. వృద్ధిరాదు.

ప్ర+ఏజనము=ప్రేజనము (ఏజధాతు కృదంతరూపము)
ఉప+ఓషణము=ఉపోషణము (ఉష్ధాతు కృదంతరూపము)
ఉప+ఓష్యము=ఉపోష్యము ,,
ఉప+ఓసము=ఉపోసము ,,

౯. 'ప్ర' అను నుపసర్గకుఁ బరమైన ఊహా, ఊఢ, ఊఢి, శబ్దముల అచ్చునకును, 'స్వ' శబ్దమునకుఁ బరమైన ఈర, ఈరిణ్, ఈరిణీ, శబ్దముల అచ్చునకును, 'అక్ష' శబ్దమునకుఁ బరమైన 'ఊహినీ' శబ్దముయొక్క అచ్చునకును వృద్ధి ఏకాదేశమగును.

(క) 'ఈ'కి ఐకారమును, 'ఊ'కు 'ఔ' కారమును వృద్ధివర్ణములు.

ప్ర+ఊహా=ప్రౌహాము స్వ+ఈర=స్వైరము
ప్ర+ఊఢుఁడు=ప్రౌఢుఁడు స్వ+ఈరిణ్=స్వైరిణ్
ప్ర+ఊఢి=ప్రౌఢి స్వ+ఈరిణీ=స్వైరిణీ

అక్ష+ఊహినీ=అక్షౌహిణీ (మా. సూ. ౬-౨౭)

వృద్ధిసంధి సమాప్తము.

## ౪. యణాదేశ సంధి

౧౦. ఇ, ఉ, ఋ, ౡ, వర్ణములకు అచ్చులు పరమైన యెడల య, వ, ర, ల, వర్ణములు క్రమముగా వచ్చును. దీనిని సంస్కృత వ్యాకరణజ్ఞులు యణాదేశసంధి యందురు.

ఇ+అ=య; అతి+అధికము=అత్యధికము
ఉ+అ=వ; తరు+అగ్రము=తర్వగ్రము
ఋ+అ=ర; పితృ+ఆజ్ఞ=పిత్రాజ్ఞ
ౡ+ఆ=లా; ౡ+ఆకారము=లాకారము

(క) త్రి+అంబక='త్ర్యంబకుఁడు' అని యీ సూత్రానుసారముగాఁ గావలసి యున్నను "త్రియంబకం సంయమినం దదర్శ" అని కాళిదాస మహాకవి ప్రయోగించెను. ఇది వైదికపదము. వైదికపదములును గొన్ని లౌకికభాషలో వ్యవహరింపఁబడుచున్నవి.

(ఖ) 'మంజు+ఈర'=మంజీరము. ఇట పూర్వపదాంత్య 'ఉ'కారము లోపించును.

(గ) ఇ, ఉ, ఋ, ౡ, వర్ణములకు మిగిలిన అజాదిపదములను జేర్చి చూచుకొనవలెను. ౡ వర్ణాంతము లగు పదములు లేవు. సంస్కృత ధాతువులలో శక్ౢ, గమ్ౢ, సృప్ౢ మొదలగు ధాతువులు మాత్రము గలవు.

యణాదేశ సంధి సమాప్తము.

## ౫. ఋకారాదిపదసంధి

**౧౧. అకారాద్యచ్చులకు 'ఋ'కారము పరమగునేని సంధి వికల్పము.**

అ+ఋ=అర్; బ్రహ్మ+ఋషి=బ్రహ్మర్షి; బ్రహ్మఋషి.
ఆ+ఋ=అర్; మహా+ఋణము=మహర్ణము; మహాఋణము.
ఇ+ఋ=యృ; గిరి+ఋషి; గిర్యృషి; గిరిఋషి.
ఈ+ఋ=యృ; దేవీ+ఋతము=దేవ్యృతము; దేవీఋతము.
ఉ+ఋ=వృ; ధేను+ఋషభము=ధేన్వృషభములు; ధేనుఋషభములు.
ఊ+ఋ=వృ; వధూ+ఋణము=వధ్వృణము; వధూఋణము.

**౧౨. ప్ర, ఋణ, దశ, శబ్దములకు 'ఋణ' శబ్దము పరమగునేని వృద్ధివచ్చును. 'ఋ'కారమునకు వృద్ధి 'ఆర్' వర్ణము.**

ప్ర+ఋణము=ప్రార్ణము.
ఋణ+ఋణము=ఋణార్ణము
దశ+ఋణము=దశార్ణము.

ఋకారాది పదసంధి సమాప్తము.

## ౬. ఓకారాంతపదసంధి

**౧౩. 'గో' శబ్దమునకు 'అ'కారాదిపదము పరమగునేని 'గవ' ఆదేశము బహుళముగా వచ్చును.**

(క) బహుళమనఁగా విధింపఁబడిన కార్యము కొన్నిచోట్ల నిత్యముగా వచ్చుట, కొన్నిచోట్ల వికల్పముగా వచ్చుట, కొన్నిచోట్ల రాకుండుట, కొన్నిచోట్లఁ జెప్పఁబడిన కార్యమేకాక మరొక కార్యమును మరికొన్ని కార్యములును వచ్చుట. ఇందుఁ జెప్పఁబడిన నాల్గు పక్షములును లక్ష్యము ననుసరించి యుండును. మన యిష్టానుసారముగాఁ గూర్పరాదు. దీని కాకర మిట్లున్నది.

(ఖ) క్వచిత్ప్రవృత్తిః క్వచిదప్రవృత్తిః, క్వచిద్విభాషా క్వచి దన్యదేవ
విధేర్విధానం బహుధా సమీక్ష్య, చాతుర్విధం బాహుళకం వదంతి.

(గ) సూత్రమున బహుళగ్రహణముచే నొకమారు 'ప్రకృతిభావమును', ఒకమారు పరమైన 'అ'కారమునకు లోపమును, లోపసూచకముగా నడిమిని అవగ్రహము 'ఽ'ను వచ్చును.

గో+అశ్వములు=గవ+అశ్వములు=గవాశ్వములు ('గవ' ఆదేశము)
గో అశ్వములు (ప్రకృతిభావము) గోఽశ్వములు (అకారలోపము).

**౧౪. 'గో' శబ్దమునకు 'ఆ'కారాద్యచ్చులు పరమగునేని గవ, గవ్, గ, ఆదేశములు వచ్చును. 'గ' ఆదేశమున సంధిరాదు.**

గో+ఆలయము=గవాలయము. (గవ, గవ్, ఆదేశముల నేకరూపము;) గ ఆలయము.
గో+ఇందువు=గవేందువు (గవ+ఇందువు. గుణము) గవిందువు; గ ఇందువు

గో+ఈశుఁడు=గవేశుఁడు; గవీశుఁడు; గఈశుఁడు
గో+ఉత్కారము=గవోత్కారము; గవుత్కారము; గఉత్కారము
గో+ఊధస్యము=గవోధస్యము; గవూధస్యము; గఊధస్యము
గో+ఋషభములు=గవర్షభములు; గవృషభములు; గఋషభములు
గో+ఏధితము=గవైధితము; గవేధితము; గఏధితము
గో+ఐశ్వర్యము=గవైశ్వర్యము; గఐశ్వర్యము
గో+ఓఘము=గవౌఘము; గవోఘము; గఓఘము
గో+ఔషధము=గవౌషధము; గఔషధము

౧౫. 'గో' శబ్దమునకు అక్షి, ఇంద్ర, శబ్దములు పరమగునేని 'గవ' ఆదేశము మాత్ర మగును.

గో+అక్షి=గవాక్షము (మా. నా. ౬౬౯)
గో+ఇంద్రుఁడు గవేంద్రుఁడు

ఓకారాంత పదసంధి సమాప్తము.

## ౭. ఐ, ఔ కారాంత పదసంధి

౧౬. ఐ, ఔ, కారాంత శబ్దముల ఐ, ఔ, కారములకు అచ్చులు పరమైన యెడలఁ క్రమముగా ఆయ్, ఆవ్, ఆదేశములు వచ్చును.

రై+ఆశ=రాయాశ గ్లౌ+ఉదయము=గ్లావుదయము
నౌ+అభిలాష=నావభిలాష

ఐ, ఔ కారాంతపదసంధి సమాప్తము.
అచ్సంధి సంపూర్ణము.

---

## ౨. హల్సంధి

(క) క, ఖ, గ, ఘ, ఙ, చ, ఛ, జ, ఝ, ఞ, ట, ఠ, డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ, బ, భ, మ, య, ర, ల, వ, శ, ష, స, హ, ఇవి హల్లు లని వ్యవహరింపఁ బడును.

(ఖ) 'క' కారాదులందలి 'అ'కార ముచ్చారణార్థము.

(గ) సంస్కృతభాషయందు 'ళ' వర్ణములేదు. కాని కొన్ని పదములందు 'ళ'కార ముచ్చరింపఁబడుచున్నది.

కళ, వేళ, దళము. మొ.

(ఘ) వర్ణోత్పత్తి స్థానములు.

అ, ఆ, క, ఖ, గ, ఘ, ఙ, హ, ః, లు కంఠ్యములు (కంఠమునఁబుట్టినవి)
ఇ, ఈ, చ, ఛ, జ, ఝ, ఞ, శ, లు తాలవ్యములు (తాలువులఁ ,, )

| | |
|---|---|
| ఋ,ౠ,ట,ఠ,డ,ఢ,ణ,ర,ష,లు | మూర్ధన్యములు (మూర్ధమునఁ బుట్టినవి) |
| ఌ,త,థ,ద,ధ,న,ల,స,లు | దంత్యములు (దంతముల ,, ) |
| ఉ,ఊ,ప,ఫ,బ,భ,మ,లు | ఓష్ఠ్యములు (ఓష్ఠముల ,, ) |
| ఏ,ఐ,లు | కంఠతాలవ్యములు (కంఠతాలువుల ,, ) |
| ఓ,ఔ,లు | కంఠోష్ఠ్యములు (కంఠోష్ఠముల ,, ) |
| వ | దంతోష్ఠ్యము (దంతోష్ఠముల ,, ) |

ఙ, ఞ, ణ, న, మ, లు అనునాసికములు (నాసికఁబుట్టినవి) మఱియు నీవర్ణములే యే వర్గమునఁ జేరినవో యా యుచ్చారణమును గలిగియుండును.

| | | |
|---|---|---|
| క, ఖ, గ, ఘ, ఙ | కవర్గము. | ఈ పంచవర్గాక్షరములకు స్పర్శము లనియుఁ బేరు. |
| చ, ఛ, జ, ఝ, ఞ | చవర్గము. | |
| ట, ఠ, డ, ఢ, ణ | టవర్గము. | |
| త, థ, ద, ధ, న | తవర్గము. | |
| ప, ఫ, బ, భ, మ | పవర్గము | |
| య, ర, ల, వ, లు | అంతస్థములు. | |
| శ, ష, స, హ, లు | ఊష్మములు. | |

(చ). అకారాది ఔకారాంతము లగు వర్ణములకు అచ్చులు, స్వరములు అనియు, కకారాది హకారాంతము లగు వర్ణములకు హల్లులు, వ్యంజనములు ననియు వ్యవహారము.

౧౭. క, చ, ట, త, ప, లకు అచ్చులును (క, ఖ, చ, ఛ, ట, ఠ, త, థ, ప, ఫ, శ, ష, స, వర్ణములకన్న భిన్నములైన) హల్లులును బరమైనయెడల గ, జ, డ, ద, బ, లు క్రమముగా వచ్చును.

| | |
|---|---|
| వాక్ + ఈశుఁడు - వాగీశుఁడు | దిక్ + దంతి = దిగ్దంతి |
| అచ్ + అంతము = అజంతము | అచ్ + లోపము = అజ్లోపము |
| రాట్ + ఆదులు రాడాదులు | రాట్ + గణము రాడ్గణము |
| మరుత్ + ఈశుఁడు = మరుదీశుఁడు | తత్ + దినము = తద్దినము |
| కకుప్ + అధిపతి = కకుబధిపతి | అప్ + రాశి = అబ్రాశి |

(క) పతత్ + అంజలి 'ఇట' 'అత్' లోపించి 'పత్' అని యగును. ఈ సూత్రముచే 'త' వర్ణము దవర్ణముగాదు. పతంజలి

౧౮. 'ద' వర్ణమునకు జ, ఝ వర్ణములు పరమగునేని 'జ' కారము వచ్చును.
తత్ + జాతి; తద్ + జాతి = తజ్ + జాతి = తజ్జాతి.

౧౯. 'ద' వర్ణమునకు డ, ఢ వర్ణములు పరమగునేని 'డ' కారము వచ్చును.
తత్ + డమరువు; తద్ + డమరువు = తడ్ + డమరువు - తడ్డమరువు.
తత్ + ఢాలము; తద్ + ఢాలము = తడ్ + ఢాలము = తడ్ఢాలము.

౨౦. 'ద'వర్ణమునకు లకారము పరమగునేని 'ల'కారము వచ్చును.

సత్ + లలితము; సద్ + లలితము = సల్ + లలితము = సల్లలితము.

(క) ౧౮, ౧౯, ౨౦ సూత్రలక్ష్యములందుఁ బ్రప్రథమమున ౧౭ వ సూత్రముచే 'త'కారము 'ద'కారమగును.

౨౧. గ, జ, డ, ద, బ, వర్ణములకుఁ బరమైన 'హ'కారమునకు ఘ, ఝ, ఢ, ధ, భ, వర్ణములు క్రమముగా వికల్పముగా వచ్చును.

వాగ్ + హరి = వాగ్ఘరి; వాగ్హరి రాడ్ + హంత = రాడ్ఢంత; రాడ్హంత

అజ్ + హల్లులు = అజ్ఝల్లులు; అజ్హల్లులు తద్ + హితము = తద్ధితము; తద్హితము

కకుబ్ + హస్తి = కకుబ్భస్తి; కకుబ్హస్తి

(క) ఇట ౧౭ వ సూత్రముచే క, చ, ట, త, ప, లకు గ, జ, డ, ద, బ, లు వచ్చెను.

౨౨. గ, జ, డ, ద, బ, లకు న, మ వర్ణములు పరమగునేని ఙ, ఞ, ణ, న, మ, లు క్రమముగా వికల్పముగా వచ్చును.

వాగ్ + నైపుణ్యము = వాఙ్నైపుణ్యము; వాగ్నైపుణ్యము

వాగ్ + మాధుర్యము = వాఙ్మాధుర్యము; వాగ్మాధుర్యము

అజ్ + నవకము = అఞ్నవకము; అజ్నవకము

అజ్ + మయము = అఞ్మయము; అజ్మయము

రాడ్ + నిలయము = రాణ్ణిలయము; రాడ్నిలయము

జగద్ + నాథుడు = జగన్నాథుడు; జగద్నాథుడు

జగద్ + మాత = జగన్మాత; జగద్మాత

అబ్ + నాథుడు = అమ్నాథుడు; అబ్నాథుడు

కకుబ్ + మహిళ = కకుమ్మహిళ; కకుబ్మహిళ

(క) ౧౭ వ సూత్రముచే క, చ, ట, త, ప, లకు గ, జ, డ, ద, బ, లు వచ్చెను.

(ఖ) 'స్వారాణ్ణముచిసూదనః' అని అమరప్రయోగమును 'కకుబంత నిఖిలరాణ్ణికరంబు' అను మనుచరిత్ర ప్రయోగమును దీనిచేఁ జింత్యములు. 'స్వారాణ్ణముచిసూదనః; కకుబంతనిఖిలరాణ్ణికరంబు' అనియే యుండవలయును. కానీ 'ణ్ణ'త్వమే శ్రావ్యము.

౨౩. 'డ' కారమునకు 'నవతి' శబ్దము పరమగునేని నిత్యముగా 'డ' కారమునకును 'న' కారమునకును 'ణ'త్వము వచ్చును.

షడ్ + నవతి = షణ్ + ణవతి = షణ్ణవతి

౨౪. గ, జ, డ, ద, బ వర్ణములకు మయము, మాత్రము మొదలయిన 'మ'కారాది ప్రత్యయములు పరమగునేని క్రమముగా నిత్యముగా ఙ, ఞ, ణ, న, మ, వర్ణములగును.

వాక్ + మాత్రము = వాఙ్మాత్రము
అచ్ + ,, = అఞ్మాత్రము
రాట్ + మాత్రుండు = రాణ్మాత్రుండు
ఈషత్ + మాత్రము = ఈషన్మాత్రము (ఈషన్మాత్రము, ఏతన్మాత్రశబ్దములు సాధువులు. కొందఱు పృషోదరాదిపాఠమునచే ఏత్వమును జేసి సాధింపుదురు)
వాక్ + మయము = వాఙ్మయము
మృద్ + ,, = మృన్మయము
అప్ + మయము = అమ్మయము

౨౫. క, చ, ట, త, ప, లకుఁ బరముగానున్న 'శ'వర్ణమునకు 'ఛ'కారము వికల్పముగా వచ్చును.

వాక్ + శరము = వాక్ఛరము, వాక్శరము
అచ్ + శతము అచ్ఛతము; అచ్శతము
రాట్ + శాసనము = రాట్ఛాసనము; రాట్శాసనము
తత్ + శాస్త్రము = తచ్ఛాస్త్రము; తచ్శాస్త్రము
అప్ + శీకరము = అప్ఛీకరము; అప్శీకరము

(క) ఇట తచ్ఛాస్త్రము, తచ్శాస్త్రము అను స్థలములందు 'శ' వర్ణమునకు ఛకారము వచ్చుటయేకాక 'త'కారమునకు 'చ'కారము వచ్చినది. అది యీ క్రింది సూత్రముచే వచ్చును.

౨౬. 'త' వర్ణమునకు చ, ఛ, శ వర్ణములు పరమైనచో 'చ' వర్ణము వచ్చును.

మహత్ + చలనము = మహచ్చలనము
చలత్ + ఛదము = చలచ్ఛదము
లసత్ + శాంతి = లసచ్ఛాంతి; లసచ్శాంతి (పైసూత్రముచే రెండును)

౨౭. 'త'వర్ణమునకు ట, ఠ, వర్ణములు పరమగుచో 'ట'వర్ణము వచ్చును.

తత్ + టీక = తట్టీక      తత్ + ఠక్కురులు = తట్ఠక్కురులు

౨౮. సకారాంతములయిన (మనస్ మొదలగు) శబ్దములకు చ, ఛ వర్ణములు పరమగునేని సకారమునకు శవర్ణము వచ్చును.

మనస్ + చలనము = మనశ్చలనము      మనస్ + చిత్రము = మనశ్చిత్రము

౨౯. సకారాంతపదముల సకారమునకు శవర్ణము పరమైనయెడలఁ బర్యాయముగా శవర్ణమును విసర్గమును వచ్చును.

మనస్ + శాంతి = మనశ్శాంతి; మనఃశాంతి      గోస్ + శక్తి = గోశ్శక్తి; గోఃశక్తి

౩౦. సకారాంతపదముల సకారమునకు క, ఖ, ప, ఫ, వర్ణములు పరమగునేని విసర్గము వచ్చును.

మనస్ + కమలము = మనఃకమలము      మనస్ + ఖేదము = మనఃఖేదము
మనస్ + క్షోభము = మనఃక్షోభము      తపస్ + ఫలము = తపఃఫలము
పయస్ + పానము = పయఃపానము

(క) 'మనఃక్షోభము' మొదలగు పదములందు విసర్గానంతరమున 'క్ష' కారము నుచ్చరించునపుడు విసర్గము లేనట్లుచ్చరింపరాదు. విసర్గము స్ఫుటముగా వినఁబడునట్లుచ్చరింపవలయును.

౩౧. అవ్యయముకాని సకారాంతపదముయొక్క సకారమునకు పాశ, కల్ప, క, కామ్య, (కామ్యచ్) ప్రత్యయములు పరమగునేని విసర్గము రాదు.

పయస్ + పాశము = పయస్పాశము    యశస్ + కల్పము = యశస్కల్పము
సుయశస్ + క = సుయశస్కుడు    యశస్ + కామ్య = యశస్కామ్య

(క) అవ్యయ సకారమునకు విసర్గము వచ్చును.

ప్రాతఃకల్పము

(ఖ) అవ్యయమైనను సద్యస్ యొక్క సకారమునకు విసర్గమురాదు. సద్యస్కము.

౩౨. అవ్యయముకాని 'అస్' అంతపదముయొక్క సకారమునకు 'కృ' ధాతు కృదంతరూపములును, 'కమ' ధాతు కృదంతరూపములును, కంస, కుంభ, పాత్ర, కుశ, కర్ణీ, శబ్దములును బరమగునేని విసర్గమురాదు.

అయస్ + కారుడు = అయస్కారుడు    పయస్ + కుంభము = పయస్కుంభము
శ్రేయస్ + కాముడు = శ్రేయస్కాముడు    అయస్ + పాత్రము = అయస్పాత్రము
అయస్ + కాంతము = అయస్కాంతము    పయస్ + కుశలు = పయస్కుశలు
అయస్ + కర్ణి = అయస్కర్ణి

(క) 'అస్' అంతమగు అవ్యయ సకారమునకు విసర్గము వచ్చును.

స్వస్ + కాముడు = స్వఃకాముడు

౩౩. ఈక్రింది భాస్, అహస్, మొదలగు శబ్దముల సకారమునకు 'కర' ప్రభృతి తచ్ఛబ్దములు పర మగునేని విసర్గమురాదు. దీనిని కస్కాదిగణ మండ్రు. ఇది యాకృతిగణము.

భాస్కరుడు, అహస్కరుడు, సద్యస్కాలము, అయస్కాండము, కౌతస్కుతుడు (వా., సూ. ౩౭౭.) తమస్కాండము, మేదస్పిండము, దివస్పతి, ధనుస్కర్ణము మొ.

౩౪. సమాస ప్రథమపదములైన అధస్, శిరస్, శబ్దముల సకారమునకు విసర్గమురాదు.

అధస్పదము, శిరస్పదము

(క) సమాస ప్రథమపదములు గానిచో విసర్గము వచ్చును.

పరమపరఃపదము

౩౫. శిరస్, నమస్, శబ్దములకు 'కృ' ధాతు కృదంతరూపములు పర మగునేని సకారమునకు వికల్పముగా విసర్గము వచ్చును.

శిరస్ + కారము = శిరఃకారము; శిరస్కారము
నమస్ + కారము = నమఃకారము; నమస్కారము

౩౬. 'పురస్' శబ్దమునకు 'కృ' ధాతు కృదంతరూపములు పరమైన విసర్గము రాదు.

పురస్+కారము=పురస్కారము

౩౭. ఇస్, ఉస్, అంత ఉపసర్గలయు శబ్దములయు సకారమునకు క, ఖ, ప, ఫ, వర్ణములు పరమైనయెడల షకారము వచ్చును.

నిస్+కారణము=నిష్కారణము　　ధనుస్+ఖండము=ధనుష్ఖండము

బహిస్+కారము=బహిష్కారము　　ధనుస్+ఫలకము=ధనుష్ఫలకము

దుస్+కరము=దుష్కరము　　చతుస్+సంధ్యాకాలత్=చతుస్సంధ్యాకాలత్

ప్రాదుస్+కారము=ప్రాదుష్కారము　　చతుస్+పదము=చతుష్పదము.

సర్పిస్+కుండిక=సర్పిష్కుండిక　　సర్పిస్+పాశము=సర్పిష్పాశము

సర్పిస్+పాత్రము=సర్పిష్పాత్రము　　సర్పిస్+కల్పము=సర్పిష్కల్పము

ధనుస్+కోటి=ధనుష్కోటి　　(కు) సర్పిస్+క=సర్పిష్కము

సర్పిస్+కామ్యా=సర్పిష్కామ్య

(క) 'ముహుస్' శబ్ద సకారమునకు షత్వము రాదు.

ముహుఃకాముకు

(ఖ) అవ్యయములుగాని సర్పిస్, ధనుస్, మొదలగు ఇస్, ఉస్, అంత పదములు సమాసాదియందున్నపుడే సకారమునకు షత్వము వచ్చును. పూర్వపదమును గలిగియున్నయెడల విసర్గమే వచ్చును.

పరమసర్పిఃకుండిక　　సుమధనుఃఖండము

౩౮. 'దోస్'యొక్క సకారమునకు పాశ, కల్ప, క, కామ్య, ప్రత్యయములు పరమగునేని షత్వము వచ్చును.

దోష్కల్పము మొ.

౩౯. సకారమునకు ట, వర్ణము పరమగునేని షత్వము వచ్చును. షకారము పరమగునేని షత్వ విసర్గములు వచ్చును.

అయస్+టంకము=అయష్టంకము

మనస్+షట్పదము=మనష్షట్పదము; మనఃషట్పదము

చతుస్+షష్టి=చతుష్షష్టి; చతుఃషష్టి

(క) బహిస్+స్థా=బహిఃస్థా అనియే యగును. కాని బహిస్థా యని వ్యవహరింతురు. ఇది అసాధువు.

౪౦. 'అస్' అంతపదమునకు 'అ'కారము పరమైనపుడు పూర్వపరస్థానములందలి 'అస్+అ'వర్ణములు లోపించి ఓకారము వచ్చును.

(క) ఇచ్చట అకారలోపసూచకముగా అవగ్రహము వచ్చును.

మనస్+అభిలాషము=మన్+ఓ+భిలాషము=మనోఽభిలాషము

౪౧ 'అస్' అంతపదమునకు 'ఆ'కారాద్యచ్చులు పరమైనపుడు సకారమునకుఁ బర్యాయముగా లోప యకారములు వచ్చును. లోప పక్షమున సంధి రాదు.

మనస్ + ఆనందము = మన ఆనందము; మన యానందము.

మనస్ + ఉల్లాసము = మన ఉల్లాసము; మన యుల్లాసము (మనోల్లాసము అనరాదు.)

పయస్ + ఓఘము = పయ ఓఘము; పయయోఘము.

(క) మనస్ + ఈషా. ఇట 'అస్' లోపించును.

మనీషా

వెనుక నాయాచార్యోక్తి సుదాహృతములయిన కుద్దాల, కుత్కల, శకంధు, కర్కంధు, వృకంధు, కులటా, సీమంత, సారంగ, మార్తాండ, వేదండ, అలక్త, పర్కటీ, హలీషా, లాంగలీషా, ఉష్ణీష, మస్తిష్క, మంజీర, పతంజలి, మనీషా, శబ్దములందు ధ్యయుయతివచ్చునని అప్పకవీయమునఁ జెప్పఁబడినది.

(ఖ) వాసస్ + ఉదకము = వాసఉదకము కావలసి యుండఁగా వాసోదకమని వ్యవహారము గలదు. కానీ ఉదకార్థమున దకశబ్దము గలదు. చూ. (రూపభేద ప్రకరణము.)

౪౨. 'అస్' అంతపదమునకు (క, ఖ, చ, ఛ, ట, ఠ, త, థ, ప, ఫ, శ, ష, స వర్ణములు దక్క) మిగిలిన హల్లులు పరమైనపుడు 'అస్' స్థానమున 'ఓ'కారము వచ్చును.

మనస్ + గతి = మనోగతి

అయస్ + ఘంట = అయోఘంట

మనస్ + జవము = మనోజవము

సర్వతస్ + ఝంకృతి = సర్వతోఝంకృతి

పయస్ + డంబరము = పయోడంబరము

యశస్ + ఢక్క = యశోఢక్క

మనస్ + దయితుఁడు = మనోదయితుఁడు

తపస్ + ధనము = తపోధనము

మనస్ + నేత్రము = మనోనేత్రము

తపస్ + బలము = తపోబలము

శిరస్ + భారము = శిరోభారము

తేజస్ + మూర్తి = తేజోమూర్తి

మనస్ + యంత్ర = మనోయంత్ర

మనస్ + రథము = మనోరథము

శ్రేయస్ + లాభము = శ్రేయోలాభము

మనస్ + వేగము = మనోవేగము

తపస్ + హోమములు = తపోహోమములు

(క) 'ఉషస్' శబ్దమునకు 'బుధ'శబ్దము పరమగునేని 'స'కారమునకు రేఫమువచ్చును.

ఉషర్బుధుఁడు.

(ఖ) దుర్వాసస్ + మహాముని = దుర్వాసోమహాముని యని కావలసియున్నది; కానీ దుర్వాస మహాముని యని ప్రయోగములు గలవు. ఇట్లే శ్వఃశ్వః పాపీయదివసా అనుచో పాపీయస్ + దివసా = పాపీయోదివసా అనియుండవలసినను పాపీయదివసా అని ప్రయుక్తమైయున్నది.

"విసర్జకర్త శిరాన్ ద్రోణిరథఃపాదరజోపమాన్" అనుచోట శిరాన్, రజోపమాన్ అను ప్రయోగములు గానవచ్చుచున్నవి. ఇట్టివి "కేచిత్సకారాంతాః అకారాంతా అపి భవంతి" అను న్యాయముచే అకారాంతత్వ మంగీకరించినచో సిద్ధములగును. అట్టియెడ మనోల్లాసము, జపతపాదులు (తపస్ + ఆదులు - ౪౧వ సూత్రముచే తపఆదులు గావలెను) మొదలగునవి సాధువులగును. లేక పృషోదరాది పాఠముచేఁగూడ సిద్ధింపఁజేయవచ్చును.

(గ) వత్, విన్, వల, ప్రత్యయముల 'వ'కారము పరమగునపుడు 'అస్'నకు ఓత్వము రాదు.

యశస్+వత్ = యశస్వంతుఁడు
తేజస్+విన్=తేజస్విన్
ఊర్జస్+వల=ఊర్జస్వలుఁడు
తేజోవంతుఁడు, యశోవతి మొదలగునవి ప్రయోగములు.

౪౩. ఇకారాద్యచ్చులు పూర్వమందుఁగల సకారముసకు (క, ఖ, చ, ఛ, ట, ఠ, త, థ, ప, ఫ, శ, ష, స వర్ణములుగాక మిగిలిన) హల్లులును, అచ్చులును పరమగునేని రేఫము వచ్చును.

బహిస్+అంగము=బహిరంగము
బహిస్+గమనము=బహిర్గమనము
ఆశిస్+ఆనందము=ఆశీరానందము
జ్యోతిస్+గణములు=జ్యోతిర్గణములు
దుస్+అంతము=దురంతము
ఆశిస్+వాదము=ఆశీర్వాదము
ఉచ్చైస్+ఆక్రందనము=ఉచ్చైరాక్రందనము
చతుస్+ముఖుఁడు=చతుర్ముఖుఁడు
దోస్+అంతరము=దోరంతరము
ఆయుస్+వేదము=ఆయుర్వేదము
దోస్+దండము=దోర్దండము
ఉచ్చైస్+ధ్వని=ఉచ్చైర్ధ్వని
ధనుస్+బాణములు=ధనుర్బాణములు

౪౪. స్వస్, అంతస్, ప్రాతస్, పునస్, అహస్, శబ్దముల సకారముసకు (క, ఖ, చ, ఛ, ట, ఠ, త, థ, ప, ఫ, శ, ష, స, వర్ణములకంటె భిన్నములైన) హల్లులును, అచ్చులును పరమగునేని రేఫము వచ్చును.

స్వస్+ఆనందము=స్వరానందము
అహస్+అహస్=అహరహము
అంతస్+అంగము=అంతరంగము
అహస్+గణము=అహర్గణము
ప్రాతస్+ఆశనము=ప్రాతరాశనము
స్వస్+గంగ=స్వర్గంగ
పునస్+ఆగమనము=పునరాగమనము
అంతస్+భాగము=అంతర్భాగము

(క) 'అహస్' శబ్దమునకు పతి, పుత్ర, శబ్దములు పరమైనచో సకారముసకు రేఫము వికల్పముగా వచ్చును. వికల్పపక్షమున విసర్గము వచ్చును.

అహర్పతి; అహఃపతి
అహర్పుత్రుఁడు; అహఃపుత్రుఁడు

౪౫. పైశబ్దములయు ఇకారాద్యచ్చులు పూర్వమందుఁగల సకారాంత శబ్దములయు సకారమునకు రేఫము పరమగునపుడు 'స'కార లోపమును పూర్వాచ్చునకు దీర్ఘమును వచ్చును.

స్వస్+రాజ్యము=స్వారాజ్యము
అర్చిస్+రక్తము=అర్చీరక్తము
అంతస్+రోగము=అంతారోగము
ఆశిస్+రవము=ఆశీరవము
ప్రాతస్+రాగము=ప్రాతారాగము
ధనుస్+రావము=ధనూరావము
పునస్+రతి=పునారతి
చక్షుస్+రాగము=చక్షూరాగము
అహస్+రాజు=అహారాజు
ఉచ్చైస్+రావము=ఉచ్చైరావము

(క) 'ఆశీస్' మొదలగు దీర్ఘాచ్చు ముందు గల సకారాంతశబ్దములకు సకారలోపము మాత్రమే కానఁబడును.

(ఖ) 'అహస్' శబ్దమునకు రూప, రాత్ర, రథంతర శబ్దములు పరమగునేని 'అస్' స్థానమున 'ఓ' కారము వచ్చును.

అహస్+రూపము=అహోరూపము

,, +రాత్రము=అహోరాత్రములు

,, +రథంతరము=అహోరథంతరములు

(గ) స్వర్, అంతర్, ప్రాతర్, పునర్, అని సంస్కృత వ్యాకరణమున నీ నాలుగును రేఫాంతములుగాను, అహస్ అనునది నకారాంతముగాను (అహన్) జెప్పఁబడినను సౌకర్యార్థ మిందు నన్నింటికిని 'స' కారాంతత్వ మాశ్రయింపఁబడినది.

౪౬. అచ్చులును, య, ర, ల, వ లును బరమందుఁగల క, ఖ, చ, ఛ, ట, ఠ, త, థ, ప, ఫ వర్ణములు పరమైనపుడు 'పుం' శబ్దమునకుఁ దుదిని సకారాగమము వచ్చును. ఈ సకారమునకు విసర్గము రాదు.

పుం+కోకిలము=పుంస్కోకిలము

పుం+త్వము=పుంస్త్వము

పుం+పికము=పుంస్పికము

౪౭. హ్రస్వాక్షరమునకు ఛకారము పరముగానుండ 'చ'కార మంతాగమముగా వచ్చును.

శివ+ఛాయ=(శివ+చ్+ఛాయ) శివచ్ఛాయ

తరు+ ,, =(తరు+చ్+ఛాయ) తరుచ్ఛాయ

౪౮. దీర్ఘాక్షరమునకు ఛకారము పరముగా నున్న చకారము వికల్పముగా అంతాగమముగా వచ్చును.

లక్ష్మీ+ఛాయ=లక్ష్మీచ్ఛాయ; లక్ష్మీఛాయ

శాఖా+ ,, =శాఖాచ్ఛాయ; శాఖాఛాయ

౪౯. గిర్, ధూర్, శబ్దములకు పతి, పుత్ర, శబ్దములు పరమైనయెడల వికల్పముగా రేఫమునకు విసర్గము వచ్చును.

గిర్+పతి=గీఃపతి; గిష్పతి

గిర్+పుత్రుఁడు=గీఃపుత్రుఁడు; గిష్పుత్రుఁడు

ధూర్+పతి=ధూఃపతి; ధూర్పతి

ధూర్+పుత్రుఁడు=ధూఃపుత్రుఁడు; ధూర్పుత్రుఁడు

(క) గీష్పతి యనియు వ్యవహారము గలదు.

౫౦. 'దివ్' శబ్దము హ్రస్వాచ్చులుపరమగునపుడు అకారాంతమగును (దివ).

దివ్+అంగన=దివ+అంగన=దివాంగన

దివ్+అధిశుఁడు=దివ+అధీశుఁడు=దివాధీశుఁడు

(అ) దీర్ఘాచ్చులు పరమగుచో 'అ'కారాంతత్వము వికల్పముగా నగును.

దివ్ + ఈశ్వరుఁడు = దివ + ఈశ్వరుఁడు = దివేశ్వరుఁడు

,, ,, = దివీశ్వరుఁడు

దివ్ + ఊర్ష = దివ + ఊర్ష = దివోర్ష

,, ,, = దివూర్ష మొ.

(ఆ) 'ఓకస్' శబ్దముయొక్క 'ఓ'కారము పరమగుచో నిత్యముగా అకారాంతమగును.

దివ్ + ఓకస్ = దివ + ఓకస్ = దివౌకసులు.

(ఇ) 'దివ్' శబ్దార్థకమగు 'ద్యు' శబ్దమును గలదు.

ద్యు + ఉద్యానము = ద్యూద్యానము మొ.

(ఈ) 'దివ్' శబ్దము హల్లులు పరమగుచో సమాసమున 'ద్యు' అని యగును.

ద్యులోకము, ద్యుమణి, ద్యుపతులు మొ.

(ఉ) 'దివ్' శబ్దార్థకమగు 'ద్యో' శబ్దమును గలదు. అప్పుడు ద్యోలోకము, ద్యోమణి, ద్యోచరులు అనియు నుండును.

హల్సంధి సంపూర్ణము

సంధిప్రకరణము సమాప్తము.

# ౨. కృదంత ప్రకరణము

అజంతములనియు హలంతములనియు ధాతువులు రెండు విధములు.

## ౧. ఆకారాంత ధాతుప్రకరణము

౧. ఖ్యా = ప్రవచించు
౨. గా = గానముచేయు (గై)
౩. గ్లా = అలసటగొను (గ్లై)
౪. ఘ్రా = మూర్కొను
౫. ఛా = ఛేదించు (ఛో)
౬. జ్ఞా = తెలిసికొను
౭. త్రా = రక్షించు (త్రైజ్)
౮. దరిద్రా = బీదపడు
౯. దా = ఇచ్చు (దాణ్)
౧౦. దా = ,, (డుదాఞ్)
౧౧. దా = కోయు (దో)
౧౨. దా = రక్షించు (దేజ్)
౧౩. దా = శోధించు (దైప్)
౧౪. దా = కోయు (దాప్)
౧౫. (ని) ద్రా = నిద్రించు
౧౬. ధా = త్రాగు (ధేట్)
౧౭. ధా = ధరించు, పోషించు (డుధాఞ్)
౧౮. ధ్మా = ఊదు
౧౯. ధ్యా = ధ్యానించు (ధ్యై)
౨౦. పా = రక్షించు
౨౧. పా = త్రాగు
౨౨. భా = వెలుఁగు
౨౩. మా = కొలుచు
౨౪. మ్నా = మననముచేయు; చెప్పు
౨౫. మ్లా = వాడు (మ్లై)
౨౬. యా = పోవు
౨౭. లా = గ్రహించు
౨౮. వా = వీచు
౨౯. వా = నేయు (వేఞ్)
౩౦. శా = పదునుచేయు (శో)
౩౧. శ్యా = ముడుచుకొను, గడ్డకట్టు (శ్యైజ్)
౩౨. సా = ముగించు (షో)
౩౩. స్థా = ఉండు (ష్ఠా)
౩౪. స్త్యా = ప్రోగుపడు (ష్ట్యై)
౩౫. స్నా = స్నానమాడు (ష్ణా)
౩౬. హా = విడుచు (ఓహాక్)
౩౭. హా = వెళ్ళు (ఓహాఙ్)
౩౮. హ్వా = పిలుచు (హ్వేఞ్)
౩౯. క్షా = క్షీణించు (క్షై)

(క) విపులమైన యర్థమును లఘుమార్గమునఁ దెలుపువిధమునకు వృత్తి యని పేరు. సంస్కృత వ్యాకరణమున నీవృత్తు లయిదు. కృద్వృత్తి, తద్ధితవృత్తి, సమాసవృత్తి, ఏకశేషవృత్తి, సనాద్యంతధాతువృత్తి.

(౧) కృద్వృత్తి:—కర్త (కరోతీతి, కరోషీతి, కరోమీతి ఇత్యాది విపులార్థమును ఈ పదము బోధించుచున్నది.)

(౨) తద్ధితవృత్తి:—దాశరథి (దశరథస్య అపత్యం పుమాన్; ఇంత యర్థము నీపదము బోధించుచున్నది.)

(౩) సమాసవృత్తి:—మృగనేత్రా (మృగస్య నేత్రే ఇవ నేత్రే యస్యాః సా) ఇంతయర్థమును ఈ సమాసము తెలుపుచున్నది.)

(౮) ఏకశేషవృత్తి:—పితరులు (మాతాచ పితాచ – ఇంత యర్థమును ఈ పదము తెలుపుచున్నది.)

(౯) సనాద్యంత ధాతువృత్తి:—తితీర్షువు (తరీతుం యః ఇచ్ఛతి సః – ఇంత యర్థము నీ పదము బోధించుచున్నది.)

జేగీయమానుఁడు (పునఃపునః గాయతి; ఇంత యర్థము నీ పదము బోధించుచున్నది.) కృష్ణత్ (కృష్ణ ఇవ ఆచరన్; ఇంత అర్థము నీ పదము బోధించుచున్నది.)

(౧) ఈ ప్రకరణమున ధాతువులకుఁ గర్త్రర్థాదులందు విధింపఁబడు ప్రత్యయములు కృత్తు లనఁబడును. కృత్ప్రత్యయాంతములు కృదంతములు.

(౨) ధాతువులు పరస్మైపదములు; ఆత్మనేపదములు; ఉభయపదములు అని మూఁడు విధములుగా నున్నవి.

(౩) 'శతృ' ప్రత్యయాంతములు పరస్మైపదములు; 'శానచ్' ప్రత్యయాంతములు ఆత్మనేపదములు; ఈ ప్రత్యయద్వయాంతము లుభయపదము లనియు గ్రహింపవలయును. సిద్ధాంతకౌముదియందు "అనుదాత్తేత్త్వలక్షణ మాత్మనేపద మనిత్యం" అని యుంటచేఁ గొన్ని యాత్మనేపదములకును శతృప్రత్యయము గాన వచ్చుచున్నది. స్యందత్, స్థాయత్ మొ॥

(౪) ఉభయపద ధాతువులకుఁ గ్రియాఫలము గర్తను బొందునేని 'శానచ్' ప్రత్యయమును అట్లు పొందదేని 'శతృ' ప్రత్యయమును వచ్చును. కానీ గణరత్నమహోదధిలో వర్ధమానుఁడు పెక్కెడల వ్యభిచారమును గానవచ్చుచున్నదని ఇట్లు చెప్పెను.

"అకరోదచిరేశ్వరః క్షితౌ ద్విషదారంభఫలాని భస్మసాత్" రఘువంశము. "తనోతి శుభ్రం గుణసంపదాం యశః" ఇత్యాదౌ ఫలవత్కర్తరి పరస్మైపదమ్. "ఫలం విశ్వోపకారాయ దత్తే పర్వణిపర్వణి" కమల వనోద్ఘాటనం కుర్వతే గో (యే = సూర్యరశ్మయః) ఇత్యాదౌ అఫలవత్కర్త్ర్యాత్మనేపదమ్."

(౫) ఎల్ల అజంత హలంత ధాతువులకును గర్త్రర్థమున వర్తమానకాలమున శతృ (అత్) ప్రత్యయమును శానచ్ (ఆన) ప్రత్యయమును వచ్చును. అవి వచ్చినపుడు ధాతువులు నానావిధములగు మార్పులను బొందును.

(౬) అత్, ఆన, ప్రత్యయములు చేరిన 'ఆ'కారాంత ధాతువుల రూపములు యథా ప్రయుక్తముగా గ్రాహ్యములు.

## ౧. పరస్మైపదములు

గా (గాయ్) + అత్ = గాయత్

గ్లా (గ్లాయ్) + ,, = గ్లాయత్

| | | | | | |
|---|---|---|---|---|---|
| దా | (దాయ్) | + | అత్ | = | దాయత్ (దైప్) |
| ధ్యా | (ధ్యాయ్) | + | ,, | = | ధ్యాయత్ |
| గ్లా | (గ్లాయ్) | + | ,, | = | గ్లాయత్ |
| క్షా | (క్షాయ్) | + | ,, | = | క్షాయత్ |
| స్త్యా | (స్త్యాయ్) | + | ,, | = | స్త్యాయత్ |
| ధా | (ధయ్) | + | ,, | = | ధయత్ (ధేట్) |
| పా | (పిబ్) | + | ,, | = | పిబత్ (త్రాగు) |
| స్థా | (తిష్ఠ్) | + | ,, | = | తిష్ఠత్ |
| ధ్మా | (ధమ్) | + | ,, | = | ధమత్ |
| మ్నా | (మన్) | + | ,, | = | మనత్ |
| హా | (జహ్) | + | ,, | = | జహత్ (హాక్) |
| ఘ్రా | (జిఘ్ర్) | + | ,, | = | జిఘ్రత్ |
| దా | (యచ్ఛ్) | + | ,, | = | యచ్ఛత్ (దాణ్) |
| దరిద్రా | (దరిద్ర్) | + | ,, | = | దరిద్రత్ |
| దా | (ద్య్) | + | ,, | = | ద్యత్ (దో) |
| శా | (శ్య్) | + | ,, | = | శ్యత్ |
| ఛా | (ఛ్య్) | + | ,, | = | ఛ్యత్ |
| సా | (స్య్) | + | ,, | = | స్యత్ |
| వా | | + | ,, | = | వాత్ (వీచు) |
| పా | | + | ,, | = | పాత్ (కాపాడు) |
| భా | | + | ,, | = | భాత్ |
| లా | | + | ,, | = | లాత్ |
| స్నా | | + | ,, | = | స్నాత్ |
| ఖ్యా | | + | ,, | = | ఖ్యాత్ |
| యా | | + | ,, | = | యాత్ |
| దా | | + | ,, | = | దాత్ (దాప్) |
| నిద్రా | | + | ,, | = | నిద్రాత్ |

## ౨. ఆత్మనేపదములు

| | | | | |
|---|---|---|---|---|
| దా (దయమ్) | + | ఆన | = | దయమానుఁడు (దేఙ్) |
| మా (మిమ్) | + | ,, | = | మిమానుఁడు; నిర్మిమాణుఁడు (చూ. ౫౩. సూ) |
| త్రా (త్రాయమ్) | | ,, | = | త్రాయమాణుఁడు (చూ. ౫౧. సూ) |
| శ్యా (శ్యాయమ్) | + | ,, | = | శ్యాయమానము |
| హా (జిహ్) | + | ,, | = | జిహానుఁడు; ఉజ్జిహానుఁడు (హాఙ్) |

## ౩. ఉభయపదములు

ధా (దధ్) అత్ ; ఆన = దధత్, దధానుఁడు; శ్రద్ధధానుఁడు (డుధాఞ్)
దా (దద్) ,, ,, = దదత్, దదానుఁడు, ఆదదానుఁడు. (దాఞ్)
వా (వయ్, వయమ్) అత్ ; ఆన = వయత్, వయమానుఁడు (వేఞ్)
హ్వా (హ్వాయ్, హ్వాయమ్) ,, ,, = హ్వాయత్, హ్వాయమానుఁడు
జ్ఞా (జాన్) ,, ,, = జానత్, జానానుఁడు

౫౧. అచ్చులు, కవర్గము, పవర్గము, య, వ, ర, వర్ణములు వీని యన్నింటితోఁగాని కొన్నింటితోఁగాని వ్యవధానమున్నను బొత్తుగా లేకున్నను, ఏకపదము నందలి ఋ, ర, ష, వర్ణములకుఁ బరమైన నకారమునకు ణత్వము వచ్చును.

త్రాయమాన—త్రాయమాణుఁడు.

౫౨. ప్ర, పరా, అప, సం, అను, అవ, నిస్, నిర్, దుస్, దుర్, వి, ఆఙ్, ని, అధి, అపి, అతి, సు, ఉత్, అభి, ప్రతి, పరి, ఉప, ఈ యిరువదిరెంటును ఉపసర్గ లని వ్యవహరింపఁబడును. 'ఆఙ్' యొక్క ఙకారము లోపించును.

(క) ఈ యుపసర్గలు ధాతువులకు ముందుఁ జేర్చినచోఁ గొన్ని యెడల నర్థము హెచ్చును. కొన్ని యెడలఁ దగ్గును. కొన్ని యెడల నున్నదున్నట్లుండును. దీని నీ క్రింది శ్లోకమునఁ గననగును.

శ్లో॥ ధాత్వర్థం బాధతే కశ్చి త్కశ్చి త్త మనువర్తతే
తమేవ విశినష్ట్యన్య ఉపసర్గగతి స్త్రిధా.

ఏతద్విశేషమును నుపసర్గ ప్రకరణమునఁ జూడఁదగును.

దానము = ఇచ్చుట, ఆదానము = గ్రహించుట
స్థానము = ఉనికి, ప్రస్థానము = ప్రయాణము
మానము = కొలఁత, ప్రమాణము = కొలఁత
ఉపమానము = సాటి, అవమానము = తిరస్కారము

(ఖ) లోకవ్యవహారమున నేయేధాతువులకు ముందేయే యుపసర్గలుండునో వానినిఁ దెలిసికొని ప్రయోగింపవలయును. కానీ యెల్ల ధాతువులకు నెల్లయుపసర్గలను దగిలింపరాదు.

(గ) అవ, అపి ఉపసర్గల 'అ' కారమున కొక్కొక్కయెడ లోపమగును.

అవధానము - వధానము; అపిధానము - పిధానము - అవలగ్నము - వలగ్నము; (శతావధానము - శతవధానము మొ.)

'అవధరించు' పదమునందలి 'అవ' యొక్క 'అ' కారమునకు తిరుపతి వేంకట కవులు లోపము చెప్పిరి.

(ఉ) ........................................................మునీ!
ద్రా! వధరించి మాహృదయతామరసమ్ము వలర్పఁ జేయవే!

దేవీభాగవతము -

౫౩. ప్ర, పరా, నిర్, పరి, ఈ యుపసర్గలకుఁ బరమైన మా, యా, హా, పా, వా, ధాతువుల ప్రత్యయ నకారమునకు ణత్వము వచ్చును.

ప్ర - యానము = ప్రయాణము　　నిర్ - వానము = నిర్వాణము
నిర్ - ,, = నిర్యాణము　　నిర్ - ముమూర్షుఁడు = నిర్ముమూర్షుఁడు
నిర్ - మానము = నిర్మాణము　　ప్ర - హీనము = ప్రహీణము
ప్ర - పానక = ప్రపాణకము　　పరి - ,, = పరిహీణము
పరి - మానము = పరిమాణము

౫౪. దా, (దాణ్, దాఞ్, దేఙ్, దో) ధా, ధాతువుల కృదంతరూపములు పరమగునేని 'ప్ర' కుఁ బరమైన 'ని' యొక్క నకారమునకు ణత్వము వచ్చును.

ప్ర - ని - హితము = ప్రణిహితము
ప్ర - ని - ధానము = ప్రణిధానము
ప్ర - ని - దానము = ప్రణిదానము

౫౫. అజంత హలంత ధాతువులకుఁ బరముగాఁ గర్త్రర్థమున 'అక' (ణ్వుల్) తృ (తృచ్) ప్రత్యయములు వచ్చును.

౫౬. ఆకారాంత ధాతువులకుఁ బరమైన అక, ఇన్ (ణిని) అ (ణ, ఘఞ్) అమ్ (ణముల్) ఇకాం, ప్రత్యయములకుముందు యకారము (యుక్) ఆగమముగా వచ్చును.

దా + అక = దాయకుఁడు　　దరిద్రా + అక = దరిద్రాయకుఁడు
సం, ధా + అక = సంధాయకుఁడు　　దా + తృ = దాతృ

౫౭. తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'దరిద్రా' యొక్క 'ఆ' కారమునకు 'ఇ'త్వము వచ్చును.

దరిద్రితృ

౫౮. ఇ, ఉ, కారాంతోపసర్గలమీఁది 'స్థా' ధాతు 'స' కారమునకు షత్వము వచ్చును.

౫౯. 'ష' కారమునకుఁ బరమైన త, థ, న, వర్ణములు క్రమముగా ట, ఠ, ణ, వర్ణము లగును.

ప్రతి — స్థాతృ = ప్రతిష్ఠాతృ　　అను — స్థాతృ = అనుష్ఠాతృ

(క) 'ఉత్' కుఁ బరమైన 'స్థా' ధాతు సకారము లోపించును.

ఉత్ + స్థాతృ = ఉత్థాతృ.

౬౦. కర్త్రర్థమున సోపసర్గ మగు 'ఆ'కారాంత ధాతువుయొక్క 'ఆ' కారమునకు 'అ' (క) ప్రత్యయము వచ్చును

పరి — దా = పరిద — పరిదుఁడు    ని — ధా — నిధ — నిధము

పరి — జ్ఞా = పరిజ్ఞ — పరిజ్ఞుఁడు    ఆ — హ్వా — ఆహ్వ — ఆహ్వము

వి — ఆ — ఘ్రా = వ్యాఘ్ర — వ్యాఘ్రము; పరి — హ్వా — పరిహ్వ — పరిహ్వము

౬౧. జ్ఞా, దరిద్రా, ప్రభృతులగు కొన్ని ధాతువులకు నిరుపసర్గకములైనను అ (క) ప్రత్యయము వచ్చును.

జ్ఞా — జ్ఞ — జ్ఞుఁడు    దరిద్రా — దరిద్ర — దరిద్రుఁడు

౬౨. ఎల్లధాతువులకును కర్తృ, కర్మ, కరణ, భావార్థాదులందు "క్విప్" ప్రత్యయము వచ్చును.

(క) క్విప్ప్రత్యయము వచ్చుననుకొనుటయే కానీ యది యంతయును లోపించును. ముందుముందెచ్చటఁ గర్త్రర్థాదులందు 'క్విప్' ప్రత్యయము వచ్చునని చెప్పనను అది వచ్చి లోపించునని గ్రహింపవలెను. ఈ ప్రత్యయము గానరాకున్నను ఈ రూపములను క్విబంతము లందురు. 'ధ్యా' తక్క మిగిలిన 'ఆ'కారాంత ధాతువు లీ ప్రత్యయము వచ్చి లోపింపఁగా 'ఆ'కారాంతములుగానే యుండును. సోమపా, విశ్వపా, స్తనపా, శంఖధ్మా, మొ.

(ఖ) 'ధ్యా' ధాతువునకుఁ గరణార్థమున క్విప్ప్రత్యయము వచ్చును. అది వచ్చినపుడు 'ధ్యా' యొక్క 'యా'కారము 'ఈ'కార మగును.

ధ్యా — క్విప్ — ధీ (ధ్యాయత్యనేన)

(గ) క్విప్ప్రత్యయమువలెనే క్విన్, విట్, ఙ్వ, ప్రభృతి ప్రత్యయములును యథాసంభవముగా నాయా ధాతువులకుఁ గర్త్రర్థమున వచ్చును. అవియుఁ గ్విప్ప్రత్యయమువలెనే సర్వలోపి ప్రత్యయములు. కావున సౌలభ్యార్థ మెల్లధాతువులకును క్విప్ప్రత్యయమే వచ్చునని యీ గ్రంథమునఁ జెప్పఁబడినది.

౬౩. 'గా'ధాతువునకుఁ గర్త్రర్థమున థక (థకన్) యన (యుక్ + ల్యుట్) ప్రత్యయములు వచ్చును.

గాథకుఁడు; గాయనుఁడు

౬౪. కర్మవాచక ముపపదముగాఁ గల నిరుపసర్గకమైన 'ఆ' కారాంత ధాతువుల 'ఆ' కారమునకు 'అ' (క) ప్రత్యయము వచ్చును.

గో — దా — గోద — గోదుఁడు

వర — దా — వరద — వరదుఁడు

సామ — గా — సామగ — సామగుఁడు

మధు — పా — మధుప — మధుపము (పా = త్రాగు)

మహీ — ,, — మహీప — మహీపుఁడు (పా = రక్షించు)

ముఖ — రా — ముఖర — ముఖరము (ముఖమును అనఁగా ముఖవ్యాపార మగు వాగుడును గ్రహించునది.)

మధు — ,, = మధురము

సర్వ — జ్ఞా — సర్వజ్ఞ — సర్వజ్ఞుఁడు.

కృత ,, కృతజ్ఞ — కృతజ్ఞుఁడు

మనస్ ,, మనోజ్ఞ — మనోజ్ఞము

నదీ — స్నా — నదీష్ణ — నదీష్ణుఁడు (చూ. ౭౬ సూ.)

పార్ష్ణి — త్రా — పార్ష్ణిత్ర — పార్ష్ణిత్రము

(క) కర్మవాచక ముపపదముగాఁ గల 'ప్ర' పూర్వక 'దా' 'జ్ఞా' ధాతువుల 'ఆ' కారమునకు అ (క) ప్రత్యయము వచ్చును.

సర్వ — ప్ర — దా=సర్వప్రద — సర్వప్రదుఁడు

శాస్త్ర — ప్ర — జ్ఞా=శాస్త్రప్రజ్ఞ — శాస్త్రప్రజ్ఞుఁడు.

(ఖ) కర్మవాచకోపపదకము లగు హ్వే, వే, మా, ధాతువులకుఁ బరముగా అ (ణ) ప్రత్యయము వచ్చును. (చూ. ౫౬ సూ)

స్వర్గ హ్వే - అ=స్వర్గహ్వాయుఁడు

తంతు - వే — అ=తంతువాయుఁడు

తంత్ర — ,, ,, =తంత్రవాయుఁడు. (సాలెగాఁడని భాషా సార్థము)

ధాన్య — మా - ,, =ధాన్యమాయుఁడు

౭౫. ద్వితీయాది విభక్త్యంతోపపదక మగు ఆకారాంత ధాతువుల 'ఆ' కారమునకు 'అ' ప్రత్యయము వచ్చును.

శిరస్ — త్రా = శిరస్త్రము

ద్వి — పా=ద్విపము. (ద్వాభ్యాం పిబతి = రెంటితో ననఁగా ముఖతుండములతో నీరు త్రాగు నది — ఏనుఁగు)

ఆతప — త్రా=ఆతపత్రము (ఆతపాత్ త్రాయతే=ఎండనుండి కాచునది.)

పుత్ — ,, =పుత్త్రుఁడు (పుతః = పుంనామ్నో నరకాత్) త్రాయతే పున్నామనరకమునుండి కాచువాఁడు.

గృహ — స్థా = గృహస్థుఁడు (గృహే తిష్ఠతి=ఇంటియందున్నవాఁడు)

వానప్రస్థా=వానప్రస్థుడు (వానే వనసమూహే ప్రతిష్ఠతే)

సమ — స్థా=సమస్థుఁడు

విషమ — స్థా=విషమస్థుఁడు

(క) శిరస్త్రము, అనుచోట శిరః త్రాయతే అని కాక శిరః త్రాయితే అనేన అని యొని చెప్పఁగొనవచ్చును.

(ఘ) 'పుత్త్రుఁడు' అనుపదమునఁ పై విగ్రహానుసారముగా తకారద్వయమును వ్రాయ వలయును. కానీ వ్యవహారమున నొక్క 'త'కారమే కానఁబడుచున్నది. ఇది యును 'పూ' ధాతువునకుఁ గర్త్రర్థమున 'త్ర' ప్రత్యయము వచ్చినచో 'పుత్రుఁడు' (పూయతే, అనెన) అనురూపమేర్పడి సాధువుకావచ్చును. అర్థము మాత్రము భిన్నము.

౧౬ 'అగ్రగామి' యను నర్థమున 'ప్ర' ఉపసర్గనుఁ బరమైనస్థాకు, గో, భూమి, సవ్య, పరమే, కుశే, దివి, అగ్ని, ద్వి, త్రి, శబ్దములకుఁ బరమైనస్థయొక్క 'స్థ' యొక్క సకారమునకు షత్వము వచ్చును.

ప్ర – స్థ – ప్రష్ఠము (అగ్రగామి) (వా. గా. సూ.)
గో ,, = గోష్ఠము ,,
భూమి – ,, = భూమిష్ఠము ,,
దివి – ,, = దివిష్ఠము సు. ,,

౧౭ కర్మవాచకములగు స్తన, ముష్టి, శబ్దములకుఁ బరమైనధా (ధేట్) ధాతువునకు, సర్వాదేశముగా 'ధయ' ప్రత్యయమును స్తన, ముష్టి, శబ్దములకు మకారాగమమును వచ్చును. (ఖశ్)

స్తనమ్ – ధయః; ముష్టిమ్ ధయః;

౧౮. క, చ, ట, త, ప, వర్గాక్షరములకు ముందున్న పదమధ్యస్థమగు మకారమును, అనుస్వారమును, ఆయావర్గానునాసికముగా మారును

స్తనన్ధయుఁడు, ముష్టిన్ధయుఁడు (పిడికిలిని గుడుచువాఁడు శిశువు)

(క) లోకవ్యవహారమున నిట్టియెడలఁ బూర్ణబిందువే కానవచ్చుచున్నది.

అఙ్కము = అంకము స్తనన్ధయుఁడు = స్తనంధయుఁడు
పఞ్చము = పంచము ముష్టిన్ధయుఁడు = ముష్టింధయుఁడు
సన్త్రి = సంత్రి కమ్పము = కంపము

(ఖ) పుష్పంధయ మని వ్యవహారము గలదు.

మత్తపుష్పంధయవేణి నిత్తు శశిపాలున కిందుఁ బోంట సంధుల్రెం.
ఆంధ్రమహాభాగవతము; రుక్మిణీకల్యాణము.

౧౯. కర్తృకరణార్థములుగల పాణిశబ్దమునకుఁ బరమైన 'ధ్మా' ధాతువునకు 'ధమ' ప్రత్యయమును, పాణి శబ్దమునకు మకారాగమమును వచ్చును.

పాణి – ధ్మా – పాణింధమము = (పాణయః ధ్మాయంతే అగ్ని అంగారా వృత్రాన్ = చీకటిగా నుండుటచేత నిప్పుకు చేతులు చెఱతురు)
,, ,, పాణింధమము = కొలిమితిత్తి (పాణిభ్యాం ధ్మాయతే)

౨౦. అధికరణార్థమునఁ గొన్ని ఆకారాంత ధాతువుల 'ఆ'కారమునకు అ (క) ప్రత్యయము వచ్చును.

ప్ర – స్నా – ప్రస్నము (ప్రస్నాంత్యస్మిన్)

ప్ర – స్థా – ప్రస్థము (ప్రతిష్ఠంతే ధాన్యాని అస్మిన్)

ప్ర – పా – ప్రపా (ప్రపిబంతి అస్యామ్)

(క) శబ్దస్వాభావ్యమును బట్టి ప్రపాశబ్దము స్త్రీలింగము.

౨౧. అధికరణార్థమున దా (దాణ్, దాఞ్, దేఙ్, దో) ధా, ధాతువుల ఆకారమునకు ఇ (కి) ప్రత్యయము వచ్చును.

ఉదా -- ధా = జలధిః (జలాని ధీయంతే అత్ర) అంబుధిః, శరధిః, నిధిః, విధిః, సమాధిః, సంధిః, ఉపాధిః, ఆధిః, వ్యాధిః, పరిధిః, ప్రణిధిః, ఆదిః, మొ.

౨౨. తాచ్ఛీల్యార్థమున నుపసర్గపూర్వకమును, ఉపపదపూర్వకమును నగు నెల్ల ధాతువులకును బరముగా ఇన్ (ణిని) ప్రత్యయము వచ్చును. తాచ్ఛీల్యమనఁగా ఆ స్వభావము గలిగియుండుట.

అను – యా – ఇన్ = అనుయాయిన్ (దా. సూ. ౧౯)

ఆ – శ్లిష్ – ,, = ఆశ్లేషిన్ ,,

క్షీర – పా – ,, = క్షీరపాయిన్ ,,

సామ – గా ,, = సామగాయిన్ ,,

(క) 'స్థా' ధాతువునకుఁ గర్త్రర్థముననే 'ఇన్' ప్రత్యయము వచ్చును.

స్థాయిన్.

(ఖ) తాచ్ఛీల్యార్థమున నీ క్రింది ధాతువులకు యథాసంభవముగాఁ దత్తత్ప్రత్యయములును యథాప్రయుక్తముగా రూపవిశేషములును గ్రాహ్యములు.

శ్రత్ – ధా – ఆలు (ఆలుచ్) = శ్రద్ధాలువు

ని – ద్రా ,, = నిద్రాలువు

స్థా -- వర (వరచ్) = స్థావరము

,, యుక (యుక్ + ఉకఞ్) = స్థాయుకము

,, స్ను (గ్స్ను) = స్థాస్నువు

గ్లా – స్ను ( ,, ) = గ్లాస్నువు

(గ) 'ద్రా' ధాతువునకు 'తం' పూర్వకత్వమును నిపతితము.

తంద్రాళువు

(ఘ) 'లా' ధాతువుయొక్క 'ఆ'కారమునకుఁ దాచ్ఛీల్యార్థమున ఉ(డు) ప్రత్యయము వచ్చును. ఇట్టియెడ 'ల' కారము 'ళ' కారముగా నుచ్చరింపబడుచున్నది.

కరుణా – లా – ఉ = కరుణాళువు; కృపాళువు; మాయాళువు, ఈర్ష్యాళువు, స్పర్ధాళువు; తృష్ణాళువు మొ.

౨౩. ఇన్, అనీయ, య, ప్రత్యయములు పరమగునేని 'దరిద్రా' యొక్క 'ఆ' కారమునకు లోపమగును.

దరిద్రా – ఇన్ = దరిద్రిన్.

౭౮. ఇచ్ఛార్థమందు అజంతహలంత ధాతువుల కన్నింటికిని 'తుకామ', 'తుమనః' ప్రత్యయములు వచ్చును.

దాతుకాముఁడు, దాతుమనసుఁడు; స్నాతుకాముఁడు, స్నాతుమనసుఁడు;

దరిద్రితుకాముఁడు, దరిద్రితుమనసుఁడు (చూ. [illegible] సూ.)

(క) సంస్కృతభాషలో "దాతుం కామః యస్య సః దాతుకామః; దాతుం మనః యస్య సః దాతుమనాః" అని 'దాతుం' ప్రభృతి తుమున్నంతములతో 'కామ' 'మనస్'శ్శబ్దములు సమసించును. అట్టి యెడ 'తుం'లోని మకారమునకు లోపము వచ్చును. తత్సమభాషలో తుమున్నంతములు ప్రచారమున లేమి సౌలభ్యార్థము 'తుకామ', 'తుమనః' ప్రత్యయములు కల్పింపఁబడినవి.

౭౯. అకర్మకధాతువులకుఁ గర్త్రర్థమున భూతకాలమున త (క్త) ప్రత్యయము వచ్చును.

యా+త=యాతము; సంభూ+త=సంభూతము

స్నా+త=స్నాతుఁడు; [illegible]+త=[illegible] (చూ. [illegible] సూ.)

(క) ఈ క్రింది యకర్మక ధాతువులకు త (క్త) ప్రత్యయము పరమగునేని రూపములు యథాప్రయుక్తముగా గ్రాహ్యములు.

గ్లా+త = గ్లానము.
మ్లా+,, = మ్లానము.
శీ ,, + = శయితము, అతిశయితము, వ్యతిశయితము, పర్యశయితము.
శ్యై+ ,, = శ్యానము (ముడుఁగుకొన్న)
,, + ,, = శీనము (గడ్డకట్టిన)
,, + ,, = శీతము (చల్లని)
ద్రా+ ,, — ద్రాణము, నిద్రాణము, (నిద్రాణించు [illegible])
హా+ ,, = హానము (హాని)
క్షా+ ,, = క్షామము.
స్త్యై+,, = స్త్యానము.

'ప్ర'పూర్వక, స్త్యై+త = ప్రస్తీనము, ప్రస్తీతము.
స్థా +,, = స్థితము, ఉత్థితము (చూ. [illegible])
ప్రతిష్ఠితము, అనుష్ఠితము (చూ. [illegible], [illegible], సూ.)

(ఖ) పూజార్థకమగు 'సు' కుఁ బరమైన 'స్థా' ధాతుసకారమునకు షత్వము రాదు.

సు-స్థితము = సుస్థితము; సుస్థుఁడు

(గ) పరిహాసార్థకమగు 'సు' కుఁ బరమగుచో షత్వము వచ్చును.

సు = స్థితము -- సుష్ఠితము.

(ఘ) ఈ కర్త్రర్థక 'త' ప్రత్యయాంతము 'ప్ర' పూర్వక మగుచో "ప్రారంభించుచున్న" అనునర్థము వచ్చును.

(ఙ) 'ప్ర' పూర్వక 'స్థిత'కు మాత్రము రాదు.

ప్రస్థితుఁడు = ప్రయాణమగుచున్న

౨౬. 'నేర్పరి' యను నర్థమున ని, నదీ, పూర్వకమగు స్నాత, స్న శబ్దముల 'స' కారమునకు షత్వము వచ్చును.

ని - స్నాత = నిష్ణాతుఁడు (చా. గీ. సూ.)

ని - ,, = నిష్ణుఁడు.

నదీ - స్న = నదీష్ణుఁడు (మా. ౬౪, ౫౯, సూ) నదీ - స్నాత = నదీష్ణాతుఁడు.

౨౭. వాయువాచకము కర్తగా లేని 'నిర్' పూర్వక వా (వీచు) ధాతువుయొక్క 'త' ప్రత్యయ తకారమునకు ణత్వము వచ్చును.

నిర్వా - త = నిర్వాణము అగ్ని (ఉపశమించినది; అగ్ని కర్త)

నిర్వాతము వాతము ( ,, ; వాయువు కర్త)

౨౮. దా (దాప్) పా, (త్రాగు) ధాతువులకుఁ గరణార్థమున 'త్ర' ప్రత్యయము వచ్చును.

దాత్రము (కోయు సాధనము) కొడవలి, పాత్రము (త్రాగు సాధనము)

౨౯. కర్తరిక భవిష్యత్కాలమున నెల్ల పరస్మైపద ధాతువులకు స్యత్ (స్య + శతృ) ప్రత్యయమును, ఎల్ల ఆత్మనేపద ధాతువులకును 'స్యమాన' (స్య + ముక్ + శానచ్) ప్రత్యయమును, ఉభయపదములకు నుభయమును వచ్చును.

పరస్మైపదములు:—గాస్యత్, స్థాస్యత్.

ఆత్మనేపదములు:—త్రాస్యమానము, దాస్యమానము.

ఉభయపదములు:—జ్ఞాస్యత్, జ్ఞాస్యమానము.

౩౦. ఇకారాద్యచ్చులకును, కకారమునకును పరమైన స్యత్, స్యమాన, ప్రత్యయముల 'స' కారమునకు షత్వము వచ్చును.

పఠిష్యత్ - స్యత్ = పఠిష్యత్ (చూ. ౨౭. సూ)

౩౧. కర్మార్థక వర్తమానకాలమునందు అజంతహలంత సకర్మక ధాతువులకు యమాన (యక్ + ముక్ + శానచ్) ప్రత్యయము వచ్చును.

జ్ఞాయమానము; త్రాయమానము; దాయమానము (దాప్, దైప్)

పాయమానము (పా = రక్షించు.)

(క) 'యమాన' ప్రత్యయము పరమగునేని ఈ క్రింది ధాతువుల రూపములు యథాప్రయుక్తములుగా గ్రాహ్యములు.

దా + యమాన = దీయమానము (దాణ్, దాప్, దో, దే, ధాతువుల రూపము)

ధా + ,, = ధీయమానము (ఎల్ల 'ధా' ధాతువులకు రూపము)

మా + ,, = మీయమానము (అనుమీయమానము)

గా + ,, = గీయమానము

పా + ,, = పీయమానము (త్రాగబడుచున్నది)

[illegible] (తె [illegible])
[illegible] ,, [illegible] ము ([illegible])
[illegible] + ,, [illegible] ము
[illegible] + ,, [illegible] ము ([illegible])

(ఖ) అను, ఉప, ప్రభృత్యుపసర్గపూర్వక మగు 'స్థా' ధాతువు సకర్మకమగును. దాని రూపము యథాప్రయోగముగ గ్రాహ్యము.

అను - స్థా - [illegible] = అనుష్ఠి[illegible]ము
ఉప - ,, ,, = ఉపస్థి[illegible]ము

౮౨. కర్మార్థకము లగు నెల్ల ధాతువులకును భూతకాలమున త ( క్త) ప్రత్యయము వచ్చును.

జ్ఞాతము, అర[illegible]తము ([illegible]) [illegible]తము ([illegible])

(క) త ప్రత్యయము పరమగునేని ఈ క్రింది ధాతువుల రూపములు యథాప్రయుక్తముగా గ్రాహ్యములు.

గా + త = గీతము
[illegible] + త = [illegible] (తాగ్రియుండినది)
శా + త = [illegible]తము, శాతము
ఘ్రా + త = ఘ్రితము, [illegible]తము
మ + త = మితము
హ్వే + త = హూతము
వా (వేఞ్) + త = ఉతము
ఆ + ఉతము = ఓతము, ప్రు + ఉతము, ప్రోతము;
ధా + ,, = హితము, నిహితము, [illegible]హితము ([illegible]) [illegible]ము, అభిహితము, అంతర్హితము, సంహితము, [illegible]హితము. ([illegible])
ఓ[illegible]తము = [illegible]
తా[illegible] + ,, = [illegible]తము, తా[illegible]ము
సా + ,, = [illegible]నము
ఘ్రా + ,, = ఘ్రాతము, ఘ్రా[illegible]ము
దా + ,, = [illegible]తము (దో)
దా + ,, = దత్తము (దాణ్. దాఞ్, దేణ్
[illegible] + ,, = [illegible]తము ([illegible])

(క) 'హిత' పదము పరమగునేని 'సమ్' యొక్క 'మ' కారమునకు లోపము వికల్పము.

సంహితము — సహితము

౮౩. కర్మార్థక భవిష్యత్కాలమున నెల్ల ధాతువులకును 'స్యమాన' ప్రత్యయము వచ్చును.

దాస్యమానము - (ఈయబడునది) జ్ఞాస్యమానము (తెలియబడునది)

(క) ఆత్మనేపదధాతువులకును, 'ఆన' ప్రత్యయము వచ్చు ఉభయపద ధాతువులకును [illegible]ర్థక కర్మార్థక భవిష్యత్కాలరూపము [illegible]విధముగనే యుండును. ప్రకరణానుసారముగా రూపనిర్ణయము గావించుకొనవలెను.

౮౪. అర్హా శక్త్యర్థములందును, విధ్యర్థమునందును, అజంత హలంత ధాతువులకు య (యత్, ణ్యత్) తవ్య, అనీయ (అనీయర్) ప్రత్యయములు వచ్చును.

౮౫. 'య' ప్రత్యయము పరమగునేని 'ఆ'కారాంత ధాతువుల ఆకారమునకు ఏత్వము వచ్చును.

యః:—దా + య = దేయము. స్థా + య = స్థేయము, అనుష్ఠేయము.

గా + ,, = గేయము. దరిద్రా + ,, = దరిద్ర్యము (మా. ౩౩ సూ.)

(క) 'దేవ' పద ముపపదము గాఁగల 'హ్వే' ధాతువునకు భావార్థమున 'య' ప్రత్యయమును 'హ్వే' కు 'హూ' భావమును వచ్చును.

ఉదా. దేవహూయము.

తవ్య:—పా - తవ్య - పాతవ్యము

జ్ఞా - ,, = జ్ఞాతవ్యము

దరిద్రా ,, = దరిద్రితవ్యము (మా. ౩౩. సూ.)

అనీయ:—దా + అనీయ = దానీయము

పా + ,, = పానీయము

దరిద్రా + ,, = దరిద్రణీయము. (మా. ౩౩. సూ.)

౮౬. ఈషత్, సు, దుస్, అనునవి పూర్వమునఁగల 'ఆ' కారాంత ధాతువులకుఁ గృచ్ఛ్రాకృచ్ఛ్రార్థములందు అన (యుచ్) ప్రత్యయము వచ్చును.

(క) కృచ్ఛ్రము = కష్టము; అకృచ్ఛ్రము = తేలిక.

ఈషత్ - ధ్యా - అన = ఈషద్ధ్యానము (కొంచెము తేలికగా ధ్యానము చేయఁదగినది.)

సు - ధ్యా ,, = సుధ్యానము (మిక్కిలి సుఖముగా ధ్యానము చేయఁదగినది.)

దుస్ - ధ్యా ,, = దుర్ధ్యానము (మిక్కిలి కష్టముగా ధ్యానము చేయఁదగినది.)

(ఖ) 'దుర్జ్ఞానము, సుజ్ఞానము' అని కావలసియున్నను దుర్జ్ఞేయము సుజ్ఞేయము అని వ్యవహారము గలదు.

(గ) ఈషదాదులకుఁ బరముగా నేధాతువునకును య, తవ్య, అనీయ ప్రత్యయములు రావు.

(ఘ) య, తవ్య, అనీయ ప్రత్యయాంతము లగు పదములు పరమగునేని 'అవశ్యమ్' యొక్క మకారమునకు లోపము వచ్చును.

అవశ్యస్థేయము, అవశ్యస్థాతవ్యము, అవశ్యస్థానీయము.

౮౭. భావార్థమున అజంత హలంత ధాతువులకు త (క్త) తి (క్తిన్) అన (ల్యుట్) అ (ఘఞ్) అ (అచ్) ఇకా (ణ్వుల్), ప్రత్యయములు బహుళముగా వచ్చును.

(క) బహుళ గ్రహణముచే నీప్రత్యయములలోఁ గొన్ని కొన్ని ధాతువులకు మాత్రమే వచ్చును. కొన్నింటికి రావు. లోకవ్యవహారమునుబట్టి గ్రహింపవలయును.

త:- గా - త = గీతము (మా. సూ. ౧౬. క).

పా - ,, = పీతము (సోమస్య పీతం అస్య అస్తీతి సోమపీతిః)

(ఖ) వేదమున 'థ' ప్రత్యయమును ధాతువుయొక్క 'ఆ' కారమునకు 'ఈ' త్వమును వచ్చును.

గా - థ = గీథము (ఉద్గీథము)

పా - ,, = పీథము (సోమస్య పీథం అస్య అస్తీతి సోమపీథిన్ = సోమపాయి (చూ. ... ...)

తి:—ఖ్యా - తి = ఖ్యాతిః; ప్రీతి. మొ.

(గ) తి, ప్రత్యయము పరమైనపు డీ క్రింది ధాతువుల రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

స్థా - తి = స్థితి
గా - ,, = గీతి
పా - ,, = పీతి, పాంతి (త్రాగుట)
హ్వే - ,, = హూతి
... - ,, = ...
హా - ,, = హాని

గ్లా - ,, = గ్లాని
మ్లా - ,, = మ్లాని
సా - ,, = సితి, వ్యవసితి
దో - ,, = దితి
... - ,, = ...
మా - ,, = మితి (...)
దా - ,, = దత్తి (...)

(ఘ) పరి, పూర్వకమగు 'స్థితి' శబ్ద సకారమునకు షత్వమురాదు.
పరిస్థితులు.

౨౨. సోపసర్గములగు 'ఆ' కారాంత ధాతువులకు అ (అఙ్) ప్రత్యయము వచ్చును.

పరి - ధా + అ = పరిధా, అభిధా, ప్రపా, నిష్ఠా, ఆఖ్యా, సంఖ్యా.

ప్రభా, విభా, ఆహ్వా, విధా, ప్రజ్ఞా, సంజ్ఞా, ఆజ్ఞా. మొ.

(క) శ్రత్, అంతస్, వీనికిఁ బరమైన ధా (డుధాఞ్) ధాతువునకు 'అ' ప్రత్యయము వచ్చును.

శ్రత్ - ధా - అ = శ్రద్ధా      అంతస్ - ధా - అ = అంతర్ధా

(ఖ) 'అంతస్' కుఁ బరమైన 'ధా' ధాతువుయొక్క 'ఆ' కారమునకు ఇ(కి) ప్రత్యయమును వచ్చును.

అంతస్ - ధా - ఇ = అంతర్ధి

(గ) సోపసర్గము లగు ఆకారాంతధాతువులకు 'తి' ప్రత్యయమును జూపట్టుచున్నది

పరిఖ్యాతి, విభాతి, ప్రమితి. మొ.

అన:—దా + అన = దానము ప్రణిదానము (చూ. ౫౮. సూ)

ధా + ,, = ధానము, ప్రణిధానము, తిరోధానము.

గా + ,, = గానము

త్రా + ,, = త్రాణము

స్థా + ,, = స్థానము, ఉత్థానము. (చూ. సూ. ౫౯ క

దరిద్రా + ,, = దరిద్రాణము

(క) వా (వేఞ్) ధా (ధేట్) ధాతువులకు 'అన' ప్రత్యయము పరమగునెడల నీ క్రింది విధముగా రూపద్వయ మేర్పడును.

వా + అన = వానము; వాయనము.

ధా + ,, = ధానము; ధాయనము

(ఖ) కొన్నియెడలఁ కరణార్థమునను "అన" ప్రత్యయము వచ్చును.

శిరస్ + త్రా + అన = శిరస్త్రాణము (శిరః త్రాయతే అనేన)

పరి - మా + ,, పరిమాణము (పరిమీయతే అనేన)

ఆ (హ్వేఞ్):- ఆ + హ్వే + అ = ఆహ్వాయము (పా. ౫౯౬ సూ)

వి, అవ + సా + ,, = వ్యవసాయము

ఆ + దా + ,, = ఆదాయము

సం, ప్ర + ,, + ,, = సంప్రదాయము

ఆ + మ్నా + ,, = ఆమ్నాయము

ఆహ్వాయ మనునది శిష్టవ్యవహారమునఁ లేదు.

(గ) ని, అభి, ఉప, వి, ఆ, పూర్వకమగు హ్వేధాతువునకు అ (అప్) ప్రత్యయము పరమగునేని "హువ్" సర్వాదేశ మగును.

ని-హ్వే-అ = నిహవము. అభిహవము, ఉపహవము, విహవము, ఆహవము (ఆహూయంతే అస్మిన్)

ఇకా - సా + ఇకా = సాయికా (పా. సూ. ౫౯)

౪౯. ఈ కృత్ప్రత్యయము లన్నియును బైనిఁ దెలుపఁబడిన యర్థములందే కాక యరుదుగా భిన్నార్థములందును వచ్చుచున్నవి.

స్నా - అనీయ = స్నానీయము (స్నానము సేయుటకు సాధనమగు నలుగుఁబిండి. కరణార్థమున 'అనీయ' ప్రత్యయము)

పాద - హృ - అక = పాదహారకము (పాదములచే హరింపఁబడు (ధరింపఁబడు) నూపురము. కర్మార్థమున 'అక' ప్రత్యయము)

## ప్రేరణము (ణిజంతము)

౫౦. ఆకారాంత ధాతువులకుఁ బ్రేరణమున కృత్తులైన అజాది యకారాది ప్రత్యయములు పరమగునేని 'ప' (ప్) కారాగమమును ('త' ప్రత్యయము తప్ప మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'పయి' ఆగమమును, 'త' ప్రత్యయము పరమగునేని 'పి' ఆగమమును వచ్చును.

ఎల్లప్రేరణార్థక ధాతువులును ఉభయపదులును సకర్మములును అగును.

### (క) 'ఖ్యా' ధాతువు.

| ప్రత్యయము | స్వార్థము | ప్రేరణము |
|---|---|---|
| తృ | ఖ్యాతృ | ఖ్యాపయితృ |
| అక | ఖ్యాయకుఁడు | ఖ్యాపకుఁడు (ఖ్యా + ప్ + అక) |
| ఇన్ | ఖ్యాయిన్ | ఖ్యాపిన్ (ఖ్యా + ప్ + ఇన్) |
| తుకామ | ఖ్యాతుకాముఁడు | ఖ్యాపయితుకాముఁడు |
| తుమనః | ఖ్యాతుమనస్కుఁడు | ఖ్యాపయితుమనస్కుఁడు |
| స్యత్, స్యమాన | ఖ్యాస్యత్ | ఖ్యాపయిష్యత్, ఖ్యాపయిష్యమాణము |
| యమాన | ఖ్యాయమానము | ఖ్యాప్యమానము |
| త | ఖ్యాతము | ఖ్యాపితము |
| స్యమాన | ఖ్యాస్యమానము | ఖ్యాపయిష్యమాణము |
| య | ఖ్యేయము | ఖ్యాప్యము (ఖ్యా+ప్+య) |
| తవ్య | ఖ్యాతవ్యము | ఖ్యాపయితవ్యము |
| అనీయ | ఖ్యానీయము | ఖ్యాపనీయము |
| అన | ఖ్యానము | ఖ్యాపనము (ఖ్యా+ప్+అన) |

### (ఖ) 'దా' (ఎల్ల 'ధా' ధాతువులు)

| ప్రత్యయము | స్వార్థము | ప్రేరణము |
|---|---|---|
| తృ | దాతృ | దాపయితృ |
| అక | దాయకుఁడు | దాపకుఁడు |
| ఇన్ | దాయిన్ | దాపిన్ |
| తుకామ | దాతుకాముఁడు | దాపయితుకాముఁడు |
| తుమనః | దాతుమనస్కుఁడు | దాపయితుమనస్కుఁడు |
| స్యత్, స్యమాన | దాస్యత్, దాస్యమానము | దాపయిష్యత్, దాపయిష్యమాణము |
| యమాన | దీయమానము (దాణ్, దాఞ్, దేఙ్, దో) | దాప్యమానము |
| | | ,, |
| ,, | దాయమానము (దాప్, దైప్) | ,, |
| త | దత్తము (దాణ్, దాఞ్, దేఙ్) | దాపితము. |
| ,, | దితము (దో) | ,, |
| ,, | దాతము (దాప్ - దైప్) | ,, |
| స్యమాన | దాస్యమానము | దాపయిష్యమాణము. |
| య | దేయము | దాప్యము. |
| తవ్య | దాతవ్యము | దాపయితవ్యము. |
| అనీయ | దానీయము | దాపనీయము |
| అన | దానము | దాపనము. |

### (గ) (ధా) (ధేట్; డుధాఞ్) ధాతువు.

| | | |
|---|---|---|
| | ధీతము (ధేట్) | ధాపితము |
| త | హితము (డుధాఞ్) | ,, |
| | సన్నిహితము ,, | ,, |

మిగిలినరూపములు 'దా' ధాతువునకువలెనే యూహింపవలెను.

(ఖ) 'స్థా' ధాతువు.

| స్వార్థము | ప్రేరణము. |
|---|---|
| స్థాతృ | స్థాపయితృ; ప్రతిష్ఠాపయితృ. |
| స్థాయకుఁడు | స్థాపకుఁడు. |
| స్థాయిక్ | స్థాపిక్. |
| స్థాతుకాముఁడు | స్థాపయితుకాముఁడు. |
| స్థాతుమనసుఁడు | స్థాపయితుమనసుఁడు. |
| స్థాస్యత్ | స్థాపయిష్యత్; స్థాపయిష్యమాణము. |
| (అను)ష్ఠీయమానము | (అను)ష్ఠాప్యమానము. |
| స్థితము | స్థాపితము. |
| (అను)ష్ఠాస్యమానము | (అను)ష్ఠాపయిష్యమాణము. |
| స్థేయము | స్థాప్యము. |
| స్థాతవ్యము | స్థాపయితవ్యము. |
| స్థానీయము | స్థాపనీయము. |
| స్థానము | స్థాపనము. |

(క) కేవల 'స్థా' ధాతు వకర్మక మగుటచే 'యమాన', 'స్యమాన', ప్రత్యయములు రావు. కావున సకర్మకత్వసిద్ధికై ఉపసర్గపూర్వకత్వము చూపఁబడినది.

౯౧. అనుపసర్గకములగు గ్లా, స్నా, ధాతువులకుఁ బ్రేరణమున వికల్పముగా హ్రస్వము వచ్చును.

గ్లాపయితృ — గ్లపయితృ.

స్నాపయితృ — స్నపయితృ.

(క) సోపసర్గకములకు హ్రస్వము గాదు.

పరిగ్లాపయితృ - పరిస్నాపయితృ; పరిగ్లాపితము - పరిస్నాపితము
విగ్లాపనము - పరిస్నాపనము.

వా-చో 'విగ్లాపనం'హి తత్ అని పంచదశి.

(ఖ) 'జ్ఞా' ధాతువునకు నిత్యముగాఁ బ్రేరణమున హ్రస్వము వచ్చును.

జ్ఞపయితృ; జ్ఞపితము; మొ.

(గ) ప్రేరణమున 'దరిద్రా' ధాతువునకుఁ దత్తత్ప్రత్యయములు పరమగునేని రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

దరిద్రయితృ, దరిద్రకుఁడు, దరిద్రిక్, దరిద్రయితుకాముఁడు.
దరిద్రయితుమనసుఁడు, దరిద్రయిష్యత్, దరిద్రయిష్యమాణుఁడు.
దరిద్ర్యమాణము, దరిద్రితము, దరిద్రయిష్యమాణము, దరిద్రయితవ్యము.
దరిద్రణీయము, దరిద్ర్యము, దరిద్రణము. మొ.

సూ. ౨. శా, ఛా, సా, హ్వా, వా (వేఞ్) పా (త్రాగు) ధాతువులకుఁ బ్రేరణమున అజాది, యకారాది ప్రత్యయములు పరమగునేని 'య' (య్) కారాగమమును ('త' ప్రత్యయముతక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయము పరమగునేని 'యయి' ఆగమమును, 'త' ప్రత్యయము పరమగునేని 'యి' ఆగమమును వచ్చును.

తృ - శాయయితృ | త - శాయితము
అక - శాయకుఁడు | య - శాయ్యము

మిగిలినరూపము లూహ్యములు.

సూ. ౩. వా (వీచు) ధాతువునకుఁ బై ప్రత్యయములు పరమగునేని క్రమముగా జ్, జయి, జి, ఆగమములు వచ్చును.

తృ - వాజయితృ | త - వాజితము
అక - వాజకుఁడు | య - వాజ్యము

సూ. ౪. 'లా' ధాతువునకు ('గరగించు' వను నర్థమున) ప్రేరణమునఁ బై ప్రత్యయములు పరమగునేని ల్, లయి, లి, ఆగమములును, ప్, పయి, పి, ఆగమములును బర్యాయమున వచ్చును. 'పా' (రక్షించు) ధాతువునకు ల్, లయి, లి, ఆగమములు వచ్చును.

తృ - విలాలయితృ; విలాపయితృ
అక - విలాలకుఁడు; విలాపకుఁడు
త - విలాలితము; విలాపితము
య - విలాల్యము; విలాప్యము
తృ, అక - తృ - పాలయితృ; పాలకుఁడు
త, య - పాలితము; పాల్యము

(క) ఆజ్యం 'విలాప్య' = కరగించి ప్రభృతులను గ్రహింపవలెను.

క్రియాసమభిహారార్థకము (యజ్ఞంతము)

సూ. ౫. క్రియాసమభిహారమున (మరలమరల లేక మిక్కిలి అను నర్థమున) ఏకాచ్చుగల హలాది ధాతువులకు 'యజ్' ప్రత్యయము వచ్చును. కావున నీరూపములకు యజ్ఞంతములని వ్యవహారము. ఈ ప్రత్యయమువచ్చినపుడు ధాతువు పెక్కు మార్పులను వహించును. కర్త్రర్థమున ఆమార్పువహించిన ధాతువునకు 'అమాన' ప్రత్యయమును కర్మార్థమున 'యమాన' ప్రత్యయమునువచ్చును. సామాన్యముగా సంస్కృత వాఙ్మయమున నీయజ్ఞంతధాతువులు వర్తమానార్థమున మాత్రమే ప్రయోగింపఁబడియున్నవి మిగిలిన లకారములలోఁ బ్రయోగములు గానరావు. కావున నేనును ఇందుఁ గర్త్రర్థకకర్మార్థకవర్తమానకాలరూపములను మాత్రమేచూపుచున్నాను.

గా-యఙ్-(జేగీయ్)+అమాన=జేగీయమానము (కర్త్రర్థము - మరలమరల గానము సేయుచున్న)
,, ,, ,, +యమాన=జేగీయ్యమానము (కర్మార్థకము - మరలమరల గానము చేయఁబడుచున్న)

యా (యాయాయ్)+అమాన=యాయాయమానుఁడు.

(క) ప్రత్యయ మాత్రము పరమైనచో 'యఙ్'నకు లోపము వచ్చును. అట్టి రూపములు యఙ్లుగంతము లనఁబడును. యఙ్గంతమైన 'యా' ధాతువునకు తాచ్ఛీల్యార్థమున వర(వరచ్) ప్రత్యయము వచ్చును.

యాయాయ్ - వర=యాయాయావరుఁడు.

## ఇచ్ఛార్థకము (సన్నంతము)

౯౬. ఇచ్ఛార్థమున నెల్ల ధాతువులకును 'సన్' ప్రత్యయము వచ్చును. కావున నీ రూపములను సన్నంతము లందురు. 'సన్' ప్రత్యయము వచ్చినపుడు ధాతువు పెక్కుమార్పులు వహించును.

౯౭. సన్నంతములకుఁ బరమైన తకారాది సకారాది ప్రత్యయములకు ముందు 'ఇ' కారాగమము వచ్చును.

౯౮. సన్నంతములకుఁ గర్త్రర్థమున 'ఉ' ప్రత్యయమును భావార్థమున అన, ఆ, ప్రత్యయములును వచ్చును.

(క) జ్ఞా, శ్రు, స్మృ, దృశ్, ధాతువులకుఁ గర్త్రర్థమున 'అమాన' ప్రత్యయమును వచ్చును.

### (క) జ్ఞా ధాతువు.

జ్ఞా— సన్=(జిజ్ఞాస్)+ఉ=జిజ్ఞాసువు.
,, +అమాన జిజ్ఞాసమానుఁడు
,, +యమాన=జిజ్ఞాస్యమానము
,, + త=జిజ్ఞాసితము
,, + య=జిజ్ఞాస్యము
,, + అన, ఆ=జిజ్ఞాసనము, జిజ్ఞాసా.

### (ఖ) 'హా' ధాతువు

హా — సన్=(జిహాస్)+ఉ=జిహాసువు
,, +యమాన=జిహాస్యమానము
,, + త =జిహాసితము
,, = య =జిహాస్యము
,, =అన, ఆ=జిహాసనము, జిహాసా.

### (గ) 'ని' 'ధ్యా' ధాతువు

ని, ధ్యై - సన్ = (ని, దిధ్యాస్) + ఉ = నిదిధ్యాసువు.
,, + యమాన = నిదిధ్యాస్యమానము
,, + త = నిదిధ్యాసితము
,, + య = నిదిధ్యాస్యము
,, + అన, ఆ = నిదిధ్యాసనము, నిదిధ్యాసా

### (ఘ) 'పా' ధాతువు.

పా - సన్ = (పిపాస్) + ఉ = పిపాసువు
,, + యమాన = పిపాస్యమానము
,, + త = పిపాసితము
,, + య = పిపాస్యము
,, + అన, ఆ = పిపాసనము, పిపాసా

### (జ) 'యా' ధాతువు

యా - సన్ = (యియాస్) + ఉ = యియాసువు.
స్నా - ,, (సిస్నాస్) ,, ,, సిస్నాసువు.
దా ,, (దిత్స్) ,, ,, దిత్సువు.
స్థా ,, (తిష్ఠాస్) ,, ,, తిష్ఠాసువు
ఖ్యా ,, (చిఖ్యాస్) ,, ,, చిఖ్యాసువు.

మిగిలిన రూపము లూహ్యములు

(చ) యఙ్ఙంత సన్నంతరూపములు సామాన్యముగ నెల్ల ధాతువులకు గలవు. కానీ యీ గ్రంథమున నాంధ్రభాషావ్యవహారస్థములగు ధాతురూపములు మాత్రమే చూపఁబడును.

అకారాంత ధాతుప్రకరణము సమాప్తము.

---

## ౨. ఇకారాంత ధాతుప్రకరణము

౧. అధి + ఇ = అధ్యయముసేయు (ఇఙ్)
౨. ఇ = పొందు
౩. ఇ = పోవు (ఇణ్)
౪. చి = కోయు (చిఞ్)
౫. జి = జయించు
౬. శ్రి = ఆశ్రయించు (శ్రిఞ్)
౭. శ్వి = ఉబ్బు (టు, ఓ, శ్వి)
౮. సి = బంధించు (షిఞ్)
౯. స్మి = నవ్వు
౧౦. హి = పోవు.
౧౧. క్షి = క్షయించు.

## ప ర స్మై ప ద ము లు

కర్త్రర్థమున 'అత్' ప్రత్యయము

ఇ – (య్) + అత్ = యత్; ఉద్యత్; ప్రోద్యత్ (ఇణ్)

ఇ – (అయ్) అత్ = అయత్, ఉదయత్

జి – (జయ్) అత్ = జయత్

శ్వి– (శ్వయ్) అత్ = శ్వయత్

క్షి – (క్షయ్) అత్ = క్షయత్

హి – (హిన్వ్) అత్ = హిన్వత్

౯౯. ప్ర, పరి, పరా, నిర్, అను నుపసర్గలకుఁ బరమైన 'హి' ధాతు 'న' కారము నకు ణత్వము వచ్చును.

ప్ర – హిన్వత్ = ప్రహిణ్వత్

## ఆ త్మ నే ప ద ము లు

కర్త్రర్థమున 'ఆన' ప్రత్యయము.

అధి + ఇ – (అధి + ఇయ్) + ఆన = అధీయానుఁడు

స్మి (స్మయమ్) ,, = స్మయమానుఁడు

## ఉ భ య ప ద ము లు

కర్త్రర్థమున అత్, ఆన, ప్రత్యయములు.

చి (చిన్వ్) + అత్, ఆన = చిన్వత్, చిన్వానుఁడు, నిశ్చిన్వానుఁడు.

సి (సిన్వ్) + ,, ,, = సిన్వత్, సిన్వానుఁడు.

శ్రి (శ్రయ్, శ్రయమ్) ,, = శ్రయత్, శ్రయమాణము.

(క) వి, పరా, పూర్వకమగు 'జి' ధాతు వాత్మనేపద మగును.

వి, జి (జయమ్) ఆన = విజయమానుఁడు.

పరా, జి( ,, ) ,, = పరాజయమానుఁడు.

కర్త్రర్థమున అక, తృ ప్రత్యయములు (చూ. సూ. ౫౫)

౧౦౦. అక, ఇణ్, అమ్, ఇకా, ప్రత్యయములు పరమగునేని ఇ, ఈ, కారాంత ధాతువుల ఇ, ఈ కారములకు 'ఆయ్' ఆదేశమగును.

చి + అక = చాయక – నిశ్చాయకుఁడు.

౧౦౧. తృ, తుకామ, తుమనః, తవ్య, త్ర, య, స్యత్, స్యమాన, ప్రత్యయములు పరమగునేని ఇ, ఈ, కారాంత ధాతువుల ఇ, ఈ, కారములకు 'ఏ' త్వము వచ్చును.

జి + తృ = జేతృ; అధి + ఇ + తృ = అధ్యేతృ.

౧౦౨. శ్వి, శ్రి, ధాతువుల 'ఇ' కారమునకు 'య' ప్రత్యయముదక్క 'తృ' మొదలైన పై ప్రత్యయములు పరమగునేని 'అయి' ఆదేశము వచ్చును.

శ్వి – తృ = శ్వయితృ; శ్రి – తృ = శ్రయితృ.

౧౦౩. 'శ్రి' ధాతువునకుఁ గర్త్రర్థమున 'క్విప్' ప్రత్యయమును, ఇకారమునకు దీర్ఘమును వచ్చును. (చూ.సూ.౬౨ క)

శ్రీ — (శ్రయతి హరిం)

౧౦౪. సంజ్ఞ వాచ్యమగునపుడు కర్త్రర్థమున 'జి' ధాతువునకుఁ బరముగా 'అ' ప్రత్యయమును (ఖచ్), ఉపపదమునకు మకారాగమమును వచ్చును.

౧౦౫. అ, అనీయ, అన, ప్రత్యయములు పరమగునేని ఇ, ఈ, కారాంతధాతువుల ఇ, ఈ, కారములకు 'అయ్' ఆదేశమగును.

మృత్యు — జి - అ = మృత్యుంజయుఁడు; ధనంజయుఁడు; పురంజయుఁడు; శత్రుంజయుఁడు.

(క౦) సంజ్ఞకానపుడును నొక్కెడఁ గానవచ్చుచున్నది.

భూమింజయుఁడు (రాజు)

తాచ్ఛీల్యార్థమున 'ఇష్ణు' ప్రత్యయము. (చూ.సూ.౭౨)

నిస్ + చి + ఇష్ణు = నిశ్చాయిష్ణు (చూ. సూ. ౧౨౧)

సహ — అధి + ఇ + ,, = సహాధ్యాయిష్ణు.

(క) తాచ్ఛీల్యార్థమున నీ క్రింది 'ఇ' కారాంతధాతువులకు యథాసంభవముగా నా యా ప్రత్యయములు పరమగునేని రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

జి + ఇష్ణు = జయిష్ణు — అతి + ఇ + ఇష్ణు = అత్యయిష్ణు

,, + ష్ణు (గ్స్ను) = జిష్ణువు — క్షి + ఇష్ణు = క్షయిష్ణు

,, + త్వర (క్వరప్) = జిత్వరుఁడు — క్షి + ఇష్ణు (ఇష్ణుచ్) = క్షయిష్ణువు.

వి, శ్రి + ఇష్ణు = విశ్రయిష్ణు — స్మి + ర = స్మేరము.

తుకామ, తుమనః ప్రత్యయములు:— (చూ.సూ.౭౪)

జి + తుకామ = జేతుకాముఁడు. (చూ. సూ. ౧౦౧)

,, + తుమనః = జేతుమనసుఁడు.

శ్వి + ,, = శ్వయితుకాముఁడు. (చూ. సూ. ౧౦౨)

శ్రి + ,, = శ్రయితుకాముఁడు.

కర్త్రర్థమున 'త' ప్రత్యయము (చూ.సూ.౭౫)

వి — స్మి — త = విస్మితుఁడు.

వి — ఇ — ,, = వీతము, వీతరాగుఁడు. (ఇణ్)

వి, పరి ,, ,, = విపరీతము. ,,

అను, ఇ,, ,, = అన్వితము

ప్ర వి — త = ప్రేతము.

ఆ, శ్రి — ,, = ఆశ్రితుఁడు.

హి, — ,, = హితుఁడు, సన్నిహితుఁడు.

(క) ఈ క్రింది ధాతువుల విశేషముఁ బరికించునది.

క్షి – త = క్షీణము;

శ్వి = శూనము; ఉచ్ఛూనము.

ప్రక్షీణము = క్షీణించుటకు మొదలు పెట్టుచున్న (౭౪ సూ. ఘ)

భవిష్యదర్థమున స్యత్, స్యమాన ప్రత్యయములు:— (చూ.సూ.౭౯)

జి - స్యత్ = జేష్యత్, (చూ. సూ. ౧౦౧; ౧౦)

శ్వి – ,, = శ్వయిష్యత్.

శ్రి – ,, = స్యమాన = శ్రయిష్యత్, శ్రయిష్యమాణము. (చూ, సూ ౧౦౭)

౧౦౬. 'సి' ధాతువునకుఁ గరణార్థమున 'త్ర' ప్రత్యయము వచ్చును.

సి – త్ర = సేత్రము (చూ. సూ. ౧౦౧)

(క) జైత్రయాత్ర మొదలగుచోట్ల జైతృ పదమునకు స్వార్థసంబంధార్థములందు 'తద్ధిత అణ్' ప్రత్యయము కానీ 'త్ర' ప్రత్యయము గాదు.

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము (చూ,సూ.౮౧.)

౧౦౭. 'యమాన' ప్రత్యయము పరమగునేని ఇ, ఉ, కారాంతధాతువుల ఇ, ఉ, కారములకు దీర్ఘమువచ్చును.

జి – యమాన = జీయమానము.

అధి +ఇ+ ,, = అధీయమానము

(క) 'క్షి'ధాతు వకర్మకమైనను 'యమాన' ప్రత్యయము వచ్చును.

క్షి – యమాన = క్షీయమాణము (స్వయముగా క్షీణించునది. ఇది కర్మకర్తృ ప్రయోగము)

కర్మార్థమున 'త' ప్రత్యయము (చూ.సూ.౮౨)

ఉద్ + ఇ + త = ఉదితము, నిశ్చితము, అధీతము, విజితుఁడు,

అభి + ప్ర + ఇ + త = అభిప్రేతము,

(క) 'సి' ధాతువుయొక్క 'త' ప్రత్యయమునకు వికల్పముగా 'న'త్వము వచ్చును.

సి – త – సితము, సినము.

౧౦౮. భూతార్థమున 'ఇ' కారాంతధాతువులకు 'క్విప్' ప్రత్యయము వచ్చును.

౧౦౯. హ్రస్వాజంత ధాతువులకు క్విప్ప్రత్యయము వచ్చినపుడు త(తుక్) కారాగమము అంతమున వచ్చును.

ఇంద్ర-జి + క్విప్ = ఇంద్రజిత్ (ఇంద్రం జితవాన్ - ఇంద్రుని జయించినవాఁడు)

అగ్ని - చి ,, = అగ్నిచిత్ (అగ్నిం చితవాన్)

కర్మార్థమున 'స్యమాన' ప్రత్యయము.

జి - స్యమాన = జేష్యమాణము.

ఆ, శ్రి ,, = ఆశ్రయిష్యమాణము.

నిస్, చి ,, = నిశ్చేష్యమాణము,

అర్హాశక్యాద్యర్థములందు య, తవ్య, అనీయ, ప్రత్యయములు :-

య :- జి + య = జేయము. (జయింపఁదగినది)

నిస్, చి + ,, = నిశ్చేయము.

అధి + ఇ + ,, = అధ్యేయము.

(క) ఇ (ఇణ్) ధాతువునకు య (క్యప్) ప్రత్యయము పరమగునేని త (తుక్) కారాగమము వచ్చును.

ఇ - య = ఇ - త్ - య = ఇత్యుఁడు; ప్రేత్యుఁడు.

(ఖ) శక్యార్థమున క్షి, జి, ధాతువులకు 'య' ప్రత్యయము పరమగునేని రూపము లీ క్రిందివిధమున నిపతితములు.

క్షి - య = క్షయ్యము (తప్పక నశింప శక్యమైనది)

జి - ,, = జయ్యము (తప్పక జయింప ,, )

తవ్య :- జి + తవ్య = జేతవ్యము

నిస్ + చి + ,, = నిశ్చేతవ్యము.

కాని "ప్రామాణికోఽయమితి చేతసి నిశ్చితవ్యః" అని శ్రీశంకరభగవత్పాదులవారు సర్వవేదాంత సిద్ధాంతసారసంగ్రహమునఁ బ్రయోగించిరి.

అధ్యేతవ్యము, ఆశ్రయితవ్యము.

అజయ్యుఁడు = ఎప్పుడును జయింపరానివాఁడు.

అజేయుఁడు సామాన్యముగా జయింపరాని వాఁడే కాని యొకప్పు డెవరిచేనైన జయింపఁబడవచ్చును.

అనీయ :- జి + అనీయ = జయనీయము (చూ. సూ. ౧౧౫)

స్మి + ,, = స్మయనీయము ,,

ఆ, శ్రి + ,, = ఆశ్రయణీయము.

౧౧౦. ఈషత్, సు, దుస్, వీనికిఁ బరమైన ఇకారాది సర్వాజంత, హలంత, ధాతువులకును కృచ్ఛ్రాకృచ్ఛ్రార్థములందు 'అ' (ఖల్) ప్రత్యయము వచ్చును.

ఈషత్ + జి + అ = ఈషజ్జయుఁడు (చూ. సూ. ౧౦౯).

సు + ,, ,, = సుజయుఁడు ,,

దుర్ + ,, ,, = దుర్జయుఁడు ,,

'అవశ్యం' శబ్దమునకు 'మ' కార లోపము.

అవశ్యజేయము, అవశ్యజేతవ్యము, అవశ్యజయనీయము.

భావార్థమున త, తి, అన, అ, ఇకా, ప్రత్యయములు.

త :- స్మితము.

తి :- స్మితి, నిశ్చితి, అధీతి.

అన :- అధి + ఇ + అన = అధ్యయనము (చూ. సూ. ౧౦౯)

ఇ + ,, = అయనము, ఉదగయనము

ఆ + శ్రి + ,, = ఆశ్రయణము.

(క) కర్త్రర్థమున 'ఇ' (ఇణ్, ఇ) ధాతువులకు 'అన' ప్రత్యయము వచ్చును.

(ఖ) ప్ర, పరా, ఉపసర్గలకుఁ బరమైన అయనశబ్ద నకారమునకు ణత్వము వచ్చును.

ప్ర + అయనము = ప్రాయణము.
పరా + ,, పరాయణము (పరా = అత్యంతం ఏతి లేక అయతి)
అః - స్మి + అ= స్మయము ఉప, చి + అ = ఉపచయము
ఆ, శ్రి - ,, =ఆశ్రయము అప, ,, ,, = అపచయము.
ఉప, ఇ + అ = ఉపాయము.

(క) 'అప' యొక్క 'ప'కార మొక్కొక్కెడ 'వ'కారముగాఁగూడ నుచ్చరింపఁబడుచున్నది.

అవచయము మొ॥

(ఖ) 'అ' ప్రత్యయము పరమగునేని కేవలమును 'ఉత్' పూర్వకమునగు 'శ్రి' ధాతువుయొక్కయు, 'ఉచితము' అను నర్థమున 'ని' పూర్వక ఇ (ఇణ్) ధాతువుయొక్కయు, హస్తాదానార్థమున 'చి' ధాతువుయొక్కయు, 'తడవ' యను నర్థమున పరిపూర్వక 'ఇ' ధాతువుయొక్కయు, 'ఇ' కారమునకు 'ఆయ్' ఆదేశము వచ్చును. భిన్నార్థములందును, భిన్నోపసర్గము పూర్వము నందున్నను 'అయ్' ఆదేశమే యగును.

కేవలమగు 'శ్రి' ధాతువు :- శ్రి + అ = శ్రాయము
'ఉత్' పూర్వకము :-- ఉచ్ఛ్రాయము, (ఉచ్ఛ్రాయసౌందర్యగుణామృషోగ్యాః)
భిన్నోపసర్గ పూర్వకము :- ఆశ్రయము, సంశ్రయము.

(గ) "అత్యుచ్ఛ్రియః పతనహేతుః;" అనునెడ ఉచ్ఛ్రియ మనియుఁ బ్రయుక్తము.

ని + ఇ + అ = న్యాయము (ఉచితము)
భిన్నార్థమున ,, ,, ,, = నయము (నాశము)
భిన్నోపసర్గకము; అతి ,, ,, = అత్యయము ,,
,, ప్రతి ,, ,, = ప్రత్యయము (ప్రతీయతే అర్థః అనేన; కరణార్థకము.)
చి + అ ,, ,, = చాయము; పుష్పప్రచాయము.
పుష్పాపచాయము (పువ్వులను జేతితోఁ గోయుట)
పుష్పాపచయము కిఱ్ఱి మొ. వానితోఁ బూలుగోయుట)

"అన్యతో యూయం కుసుమాపచాయం కురుధ్వ మత్రాస్మి కరోమి సఖ్యః" సాహిత్యదర్పణము.

(ఘ) హస్తాదానార్థముననే పుష్పాపచయపదము వ్యవహృతమైయున్నది.

పరి + ఇ + అ = పర్యాయము. (తడవ.)
వి,పరి + ,, ,, = విపర్యయము = తలక్రిందు.

(జ) అపాదానార్థమునను, అధికరణార్థమునను, కర్త్రర్థమున 'సహ' ఉపపదముగాఁ గలట్టియు 'అధి' + 'ఇ' ధాతువునకును 'అ' ప్రత్యయమును 'ఆయ్' ఆదేశమును నగును.

ఉప + అధి + 'ఇ' = ఉపాధ్యాయుఁడు (ఉపేత్య అధీయతే అస్మాత్)
అధి + ఇ + ,, = అధ్యాయము (అధీయతే అస్మిన్)

సహ + అధి + ఇ + అ = సహాధ్యాయుఁడు
ఇకా:— స్మి + ఇకా = స్మాయికః (చూ. సూ. ౧౦౫)

## ప్రేరణము

౧౧౧. ఇ, ఈ, కారాంతధాతువుల ఇ, ఈ, కారములకుఁ బ్రేరణమున అజాది, యకారాది ప్రత్యయములు పరమగునేని 'ఆయ్' ఆదేశమును ('త' ప్రత్యయము తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని "ఆయయి" ఆదేశమును 'త' ప్రత్యయము పరమగునేని 'అయి' ఆదేశమును వచ్చును.

| | |
|---|---|
| తృ — శ్రి:— శ్రాయయితృ | త — శ్రి:— శ్రాయితము |
| అక — ,, — శ్రాయకుఁడు | య — ,, :— శ్రాయ్యము మొ. |

౧౧౨. అధి...ఇ (ఇజ్); జి, స్మి, ధాతువుల ఇకారమునకుఁ బ్రేరణమునఁ బై ప్రత్యయములు పరమగునేని ఆప్, ఆపయి, ఆపి, ఆదేశములు వచ్చును.

| | |
|---|---|
| తృ - అధ్యాపయితృ | యమాన - అధ్యాప్యమానము |
| అక - అధ్యాపకుఁడు | త - అధ్యాపితము |
| ఇక - అధ్యాపిక | స్యమాన - అధ్యాపయిష్యమాణము |
| తుకామ - అధ్యాపయితుకాముఁడు | తవ్య - అధ్యాపయితవ్యము |
| తుమనః - అధ్యాపయితుమనస్కుఁడు | య - అధ్యాప్యము |
| స్యత్ - అధ్యాపయిష్యత్ | అనీయ - అధ్యాపనీయము |

అన - అధ్యాపనము

'జి' ధాతువునకు — జాపయితృ మొ.

'స్మి' ధాతువునకు — విస్మాపయితృ మొ.

౧౧౩. 'చి' ధాతువునకుఁ బై ప్రత్యయములు పరమగునేని క్రమముగా ఆప్, ఆపయి, ఆపి, ఆదేశములును, ఆయ్, ఆయయి, ఆయి, ఆదేశములును పర్యాయముగా వచ్చును.

చాపయితృ, చాయయితృ మొ॥

## యఙంతము

జి — యఙ్ (జేజీయ్ + అమాన = జేజీయమానము (కర్త్రర్థకము)
,, ,, (,,) + యమాన = జేజీయ్యమానము (కర్మార్థకము)

## సన్నంతము (చూ. సూ. ౯౯)

జి — సన్ (జిగీష్) ఉ = జిగీషువు
యమాన = జిగీష్యమాణము
త = జిగీషితము
య = జిగీష్యము
అన, అ, = జిగీషణము, జిగీషా.

ఇకారాంత ధాతు ప్రకరణము సమాప్తము.

# ౩. ఈకారాంత ధాతు ప్రకరణము

౧. ఈ = పొందు
౨. క్రీ = కొను (క్రీఞ్)
౩. డీ = ఎగురు (డీఙ్)
౪. దీ = చిన్నబుచ్చుకొను (దీఙ్)
౫. నీ = పొందు, కొనివచ్చు (ణీఞ్)
౬. ప్రీ = ప్రేమించు (ప్రీ; ఙ్; ప్రీఞ్)
౭. ప్రీ = తృప్తిపఱచు
౮. భీ = భయపడు (ఞి భీ)
౯. లీ = కరగు (లీఙ్)
౧౦. వ్రీ = సిగ్గుపడు (వ్రీఙ్)
౧౧. శీ = శయనించు (శీఙ్)
౧౨. హ్రీ = సిగ్గుపడు

## ౧. పరస్మైపదములు

ఈ (అయ్) + అత్ = అయత్
హ్రీ (జిహ్రీ) ,, = జిహ్ర్యత్

## ౨. ఆత్మనేపదములు

డీ (డయమ్, డీయమ్) + ఆన = డయమానము, డీయమానము
దీ (దీయమ్) ,, = దీయమానము
వ్రీ (వ్రీయమ్) ,, = వ్రీయమాణము
లీ (లీయమ్) ,, = లీయమానము, విలీయమానము
శీ (శయ్) ,, = శయానుఁడు, సంశయానుఁడు.

## ౩. ఉభయపదములు

ప్రీ (౭) (ప్రీణాయ్, ప్రీణయమ్) + అత్, ఆన = ప్రీణయత్, ప్రీణయమానుఁడు
ప్రీ (౬) (ప్రీణ్, ప్రీణ్, ప్రీయమ్) ,, ,, = ప్రీణత్, ప్రీణానుఁడు, ప్రీయమాణుఁడు
నీ (నయ్, నయమ్) ,, ,, = నయత్, నయమానుఁడు
భీ (బిభీ) ,, ,, = బిభ్యత్, బిభ్యానుఁడు
క్రీ (క్రీణ్) ,, ,, = క్రీణత్, క్రీణానుఁడు

(క) పరి, వి, అవ, ఉపసర్గలకుఁ బరమైన 'క్రీ' ధాతు వాత్మనేపదమగును.
పరిక్రీణానుఁడు, విక్రీణానుఁడు; అవక్రీణానుఁడు.

కర్త్రర్థమున అక, తృ ప్రత్యయములు.
నీ + అక = నాయకుఁడు (చూ. సూ. ౧౦౦)
నీ + తృ = నేతృ (చూ. సూ. ౧౦౧)

౧౧౪. ప్రీ (౭) ధాతువునకు అజాది యకారాది ప్రత్యయములు పరమగునేని నకారాగమమును, (త ప్రత్యయముతక్క మిగిలిన) తకారాది సకారాదిప్రత్యయములు

పరమగునేని 'నయి' ఆగమమును, 'త' ప్రత్యయము పరమగునేని 'ని' కారాగమమును వచ్చును.

ప్రీ — న్ + అక = ప్రీణకుఁడు   ప్రీ — నయి — తృ = ప్రీణయితృ

౧౧౫. డీ, శీ, ధాతువులకు తృ, తుకామ, తుమనః, త, స్యత్, స్యమాన, తవ్య ప్రత్యయములు పరమగునేని 'ఈ' కారమునకు 'అయి' ఆదేశము వచ్చును.

(క) 'డీ' ధాతువునకు 'త' ప్రత్యయము పరమగునేని 'అయి' ఆదేశము వికల్పము.

శీ — తృ = శయితృ   డీ — తృ = డయితృ

౧౧౬. కరణాది వాచకము లుపపదముగానున్న 'శీ' ధాతువునకుఁ బరముగాఁ గర్త్రర్థమున అ (అచ్) ప్రత్యయము వచ్చును. (చూ. సూ. ౧౦౫)

ఉదర — శీ — అ = ఉదరశయుఁడు (పొట్టతోఁ బండుకొనువాఁడు)
పార్శ్వ ,, ,, పార్శ్వశయుఁడు (పార్శ్వముతో ,, )
పృష్ఠ ,, ,, పృష్ఠశయుఁడు (పృష్ఠముతో ,, )
ఖ ,, ,, ఖశయుఁడు (ఖము=ఆకాశమునందు ,, )

(క) కర్తృవాచకములగు ఉత్తానాదిశబ్దము లుపపదముగా నున్నను బరముగా 'అ' ప్రత్యయము వచ్చును.

ఉత్తాన — శీ — అ = ఉత్తానశయుఁడు
అవమూర్ధ ,, ,, = అవమూర్ధశయుఁడు

(ఖ) గిరి శబ్ద ముపపదముగాఁగల 'శీ' ధాతు 'ఈ' కారమునకు 'అ' ప్రత్యయము ఆదేశమగును.

గిరి — శీ — అ = గిరిశ్ + అ = గిరిశుఁడు (గిరియందుఁ బరున్నవాఁడు)

(గ) 'భీ' ధాతువునకు అపాదానార్థమున మ, ష్మ, ప్రత్యయములు వచ్చును

భీమము, భీష్మము (దేనివలన భయము గలుగునో అది, అనఁగా భయంకరము)

౧౧౭. కర్త్రర్థమున 'ప్రీ' ధాతు 'ఈ'కారమునకు 'ఇయ'(క) ప్రత్యయము వచ్చును.

ప్రీ — ఇయ = ప్రియుఁడు (ప్రీణాతీతి వా ప్రీణయతీతి వా)

౧౧౮. అగ్ర, గ్రామ, సేనాది శబ్దము లుపపదముగాఁగల 'నీ' ధాతువునకుఁ గర్త్రర్థమున 'క్విప్' ప్రత్యయము వచ్చును. అగ్ర, గ్రామ శబ్దములకుఁ బరమైన 'నీ' యొక్క నకారమునకు ణత్వము వచ్చును.

అగ్ర — నీ — అగ్రణీ; గ్రామ — నీ — గ్రామణీ; సేనా — నీ — సేనానీ

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము.

రంగ — శీ — ఇన్ = రంగశాయిన్ (చూ. సూ. ౧౦౦)
శేష — ,, ,, శేషశాయిన్
సం — ప్రీ ,, సంప్రీణిన్ (చూ. ౧౧౪. సూ)

(క) తాచ్ఛీల్యార్థమున నీక్రిందిధాతువులకు యథాసంభవముగాఁ దత్తత్ప్రత్యయములును రూపములును యథాప్రయుక్తముగా గ్రాహ్యములు.

శీ – ఆలు = శయాళువు; సంశయాళువు.

వి, ,, – ఇన్ = విశయిన్ (రూ) విషయిన్.

భీ – ఏ, (క్రు)రుక, (క్రుకన్)లుక, (క్లుకన్)=భీరువు: భీరుకుఁడు, భీలుకుఁడు.

ఘృత – వి – క్రీ – ఇన్ = ఘృతవిక్రయిన్ (నింద్యార్థము)

తుకామ, తుమనః ప్రత్యయములు :—

క్రీ – తుకామ = క్రేతుకాముఁడు; (విక్రేతుకామా కిల గోపకన్యా)

,, తుమనః = క్రేతుమనసుఁడు

డీ – తుకామ = డయితుకాముఁడు (చూ. ౧౧౪. సూ)

,, – తుమనః = డయితుమనసుఁడు ,,

శీ – తుకామ = శయితుకాముఁడు ,,

,, తుమనః = శయితుమనసుఁడు ,,

(౭) ప్రీ – తుకామ = ప్రీణయితుకాముఁడు

,, తుమనః = ప్రీణయితుమనసుఁడు (చూ. సూ. ౧౧౪)

కర్త్రర్థమున అకర్మక ధాతువులకు 'త' ప్రత్యయము.

భీ + త = భీతము (భీతహరిణేక్షణ).

అను + ఈతము = అన్వీతము.

(ఖ) ఈక్రిందిధాతువులకు 'త' ప్రత్యయము పరమగునో రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

డీ – త = { డీనము, ప్రడీనము, ఉడ్డీనము, సండీనము.
డయితము (చూ, సూ. ౧౧౪. క) }

శీ – త = శయితుఁడు, సంశయితుఁడు.

హ్రీ-,, = హ్రీణము, హ్రీతము.

వ్రీ ,, = వ్రీణము, వ్రీతము.

లీ ,, = లీనము.

దీ ,, = దీనము.

ప్రలీనము (౭౫ సూ. ఘ)

కర్త్రర్థమున భవిష్యత్కాలమున స్యత్, స్యమాన, ప్రత్యయములు.

హ్రీ – స్యత్ = హ్రేష్యత్.

నీ – ,, స్యమాన = నేష్యత్, నేష్యమాణము.

డీ – స్యమాన = డయిష్యమాణము.

శీ – ,, = శయిష్యమాణుఁడు.

ప్రీ (౭) ,, స్యత్, స్యమాన = ప్రీణయిష్యత్, ప్రీణయిష్యమాణము.

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము.

ప్రియమాణము, నీయమానము, ప్రీయమానుఁడు (చూ. సూ. ౧౧౪)

కర్మార్థకభూతమున 'త' ప్రత్యయము.

నీతము, అపనీతము, క్రీతము, ప్రీతము (౬) ప్రీణితము (౭)

కర్మార్థక భవిష్యత్కాలమున 'స్యమాన' ప్రత్యయము.

విక్రేష్యమాణము, అన్వేష్యమాణము, ప్రీణయిష్యమాణము (౭)

౧౧౯. కరణార్థమున 'నీ' ధాతువునకు 'త్ర' ప్రత్యయము వచ్చును.

నీ – త్ర – నేత్రము

అర్హా శక్త్యాద్యర్థములందు య, తవ్య, అనీయ, ప్రత్యయములు.

య:— నీ – య = నేయము ప్రీ – య = ప్రేయము (౬)

శీ – ,, = శేయము ప్రీ – ,, = ప్రీణ్యము (౭)

(క) శక్యార్థంబున 'క్రీ' ధాతు 'ఈ'కారమునకు 'అయ్' ఆదేశమగును.

క్రీ – య = క్రయ్యము (కొన శక్యమైనది) క్రేయము (కొనఁదగినది.)

(ఖ) 'శీ' ధాతువున కధికరణార్థమందు 'య' ప్రత్యయమును 'ఈ'కారమునకు 'అయ్' ఆదేశమును వచ్చును.

శీ – య = శయ్యా (శేరతే అస్యాం = దీనిపైఁ బండుకొందురు.)

తవ్య:— నీ – తవ్య = నేతవ్యము డీ – తవ్య = డయితవ్యము

శీ – ,, = శయితవ్యము ప్రీ – ,, = ప్రీణయితవ్యము (౭)

(క) 'శీ' కి భావార్థమందును 'తవ్య' ప్రత్యయము కనఁబడుచున్నది.

రాత్రౌ నికామం శయితవ్యమపి నాస్తి – శాకుంతలము.

అనీయ:— నీ – అనీయ = నయనీయము

శీ ,, = శయనీయము

ప్రీ ,, = ప్రీణనీయము (౭)

(క) 'శీ' కి ఆధారార్థమునను 'అనీయ' ప్రత్యయము వచ్చును.

కుసుమ శయనీయము. మె.

ఈషత్, సు, దుస్, వీనికిఁ బరముగా అ (ఖల్) ప్రత్యయము (చూ. సూ. ౧౧౦).

సు – క్రీ – అ = సుక్రయము

దుస్ – శీ – అ = దుశ్శయము

'అవశ్యం' శబ్దమునకు:— అవశ్యక్రేయము, అవశ్యక్రేతవ్యము, అవశ్యక్రయణీయము.

భావార్థమున త, తి, అన, అ, ఇకా, ప్రత్యయములు.

త :— శీ - త = శయితము. (చూ. సూ. ౧౧౫)

శీ - తి = శీతి, సంశీతి     తి :— భీ - తి - భీతి

నీ - తి = నీతి     ప్రీ - తి - ప్రీతి

అన :— శీ + అన - శయనము; క్రయణము; ప్రీణనము మొ.

అ :— భీ + అ = భయము

లీ + అ = లయము, విలయము, ప్రళయము. (ఇట 'ల'కారము 'ళ'కారముగా వ్యవహరింపఁబడుచున్నది.)

అను + ఈ + అ = అన్వయము.

క్రీ + అ = క్రయము, విక్రయము.

ఇకా :— శీ + ఇకా = శాయికా (చూ. సూ. ౧౦౨)

౧౨౦. వి, ఉప, పూర్వక 'శీ' ధాతువునకుఁ బర్యాయార్థమున 'అ' (ఘఞ్) ప్రత్యయమును 'ఈ' కారమునకు 'ఆయ్' ఆదేశమును వచ్చును.

వి - శీ - అ = విశాయము. (పండుకొనువంతు)

ఉప - ,, - ,, = ఉపశాయము ,,

భిన్నార్థమున విశయము (రూ) విషయము.

(క) భీ, హ్రీ ధాతువులకు భావార్థమున 'క్విప్' వచ్చును.

భీ, హ్రీ.

౧౨౧. ప్ర, పరి, నిర్, ఉపసర్గలకుఁ బరమైన 'నీ' ధాతు 'న' కారమునకు ణత్వము వచ్చును.

ప్ర - నయ = ప్రణయము     ప్ర - నేతృ = ప్రణేతృ

పరి - ,, = పరిణయము     పరి - ,, = పరిణేతృ

నిర్ - నీత - నిర్ణీతము

(క) దుర్ + నయము = దుర్నయము (దుర్ణయము, దుర్ణయుఁడు, ఇత్యాదులసాధువులు).

## ప్రేరణము

శీ - శాయయితృ మొ. (చూ. సూ. ౧౧౧)

౧౨౨. 'క్రీ' ధాతువునకు అజాది, యకారాది ప్రత్యయములు పరమగునేని 'ఈ'కారమునకు 'ఆప్' ఆదేశమును, (త ప్రత్యయముదక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'ఆపయి' ఆదేశమును, 'త' ప్రత్యయమునకు ముందు 'ఆపి' ఆదేశమును వచ్చును.

క్రీ - క్రాపయితృ, క్రాపకుఁడు, క్రాపితము, క్రాప్యము, మొ.

(క) హ్రీ ధాతువునకుఁ గ్రమముగా ణై ప్రత్యయములు పరమగునేని ఏప్, ఏపయి, ఏపి, ఆదేశములు వచ్చును.

హ్రీ - హ్రేపయితృ, హ్రేపితము, హ్రేపణము మొ.

(ఖ) 'భీ' ధాతువునకుఁ గ్రమముగాఁ ణై ప్రత్యయములు పరమగునేని ష్, షయి, షి, ఆగమములు వచ్చును.

భీ - భీషయితృ, భీషకుఁడు, భీషికా, (భావార్థమున ఇకా.)

(గ) ప్రేరణార్థక 'భీ' ధాతువునకుఁ గర్త్రర్థమున 'అన' ప్రత్యయము.

భీషణుఁడు.

(ఘ) 'వబయో రభేదః' అను న్యాయముచే విభీషికాదులందలి 'వి' వర్ణము 'బి' వర్ణముగా మాఱును.

బిభీషికా

(ఙ) ప్రీ(ఞ) ధాతువునకు స్వార్థప్రేరణార్థకరూపము లొక్క విధముగనే యుండును.

ప్రీణయితృ, ప్రీణితము, ప్రీణనము మొ.

### యఙంతము

శీ - యఙ్ (శాశయ్య) + అమాన = శాశయ్యమానుఁడు.

సన్నంతములు వ్యవహారమునఁ గానరావు.

ఈకారాంత ధాతుప్రకరణము సమాప్తము

---

## ౪. ఉకారాంతధాతు ప్రకరణము

| | | | | | |
|---|---|---|---|---|---|
| ౧. | కు | = గానముసేయు (కుఙ్; కు) | | | |
| ౨. | చ్యు | = జాఱు (చ్యుఙ్) | ౧౦. | శ్రు | = విను |
| ౩. | జు | = పరుగెత్తు | ౧౧. | సు | = పీడించు, కలిగించు(షుఞ్) |
| ౪. | ద్రు | = ద్రవించు | ౧౨. | స్తు | = పొగడు (ష్టుఞ్) |
| ౫. | ధు | = కంపించు (ధుఞ్) | ౧౩. | స్ను | = జాఱు (ష్ణు) |
| ౬. | ను | = పొగడు (ణు) | ౧౪. | స్రు | = స్రవించు |
| ౭. | ప్లు | = గంతువేయు (ప్లుఙ్) | ౧౫. | హు | = హోమము చేయు |
| ౮. | యు | = కలియు | ౧౬. | అపహ్ను | = దాఁచు (హ్నుఙ్) |
| ౯. | రు | = ధ్వనించు | ౧౭. | క్షు | = తుమ్ము |

## ౧. పరస్మైపదములు

జు (జవ్) + అత్ = జవత్
ద్రు (ద్రవ్) + ,, = ద్రవత్
ను (నువ్) + ,, = నువత్
యు (యువ్) + అత్ = యువత్
రు (రువ్) + ,, = రువత్
శ్రు (శృణ్వ్) + అత్ = శృణ్వత్
స్రు (స్రవ్) + అత్ = స్రవత్
హు (జుహు) + ,, = జుహ్వత్
స్ను (స్నువ్) + ,, = స్నువత్
క్షు (క్షువ్) + ,, = క్షువత్.

౧౨౩. ప్ర, పరా, పరి, నిర్, ఈయుపసర్గలకుఁ బరమైన 'ను' ధాతునకారమునకు ణత్వము వచ్చును.

ప్ర – నువత్ = ప్రణువత్

## ౨. ఆత్మనేపదములు

చ్యు (చ్యవమ్) + ఆన = చ్యవమానము.
ప్లు (ప్లవమ్) ,, = ప్లవమానము.
అప, హ్ను (హ్నువ్) ,, = అపహ్నువానుఁడు.

## ౩. ఉభయపదములు

కు (కువ్, కవమ్) + అత్ + ఆన = కువత్, కవమానము
ధు (ధున్వ్) + అత్, ఆన = ధున్వత్, ధున్వానము.
స్తు (స్తువ్) ,, ,, = స్తువత్, స్తువానుఁడు.
సు (సున్వ్) ,, ,, = సున్వత్, సున్వానుఁడు.

౧౨४. ఇ, ఉ, కారాంతోపసర్గలకుఁ బరమైన స్తు, సు, స్ను, ధాతువుల సకారమునకు షత్వము వచ్చును.

అభిస్తువానుఁడు = అభిష్టువానుఁడు (చూ. సూ. ౨౯)
,, స్తున్వానుఁడు = అభిషుణ్వానుఁడు. ,, ,, ; ౨౧
,, స్నువత్ = అభిష్ణువత్. ,, ,, ; ,,

కర్త్రర్థమున అక, తృ, ప్రత్యయములు.

౧౨౫. ఉ, ఊ, కారాంత ధాతువుల ఉ, ఊ, కారములకు అక, ఇన్, య (ణ్యత్ అవశ్యంభావార్థకము) అమ్, ఇకా, ప్రత్యయములు పరమగునేని 'ఆవ్' ఆదేశమగును.

స్తు + అక = స్తావకము    శ్రు + అక = శ్రావకుఁడు

౧౨౬. ఉకారాంతధాతువుల 'ఉ'కారమునకు తృ, తుకామ, తుమనః, తవ్య, త్ర, స్యత్, స్యమాన, ప్రత్యయములు పరమగునేని ఓత్వము వచ్చును.

శ్రు – తృ = శ్రోతృ; హోతృ, స్తోతృ, అభిష్టోతృ (చూ. సూ. ౧౨४)

౧౨౭. రు, ను, క్షు, యు, స్ను, ధాతువులకు 'తృ' మొదలైన పై ప్రత్యయములు పరమగునేని 'ఉ'కారమునకు 'అవి' ఆదేశము వచ్చును.

రు - తృ = రవితృ; ప్ర + ను - తృ = ప్రనవితృ; క్షు - తృ = క్షవితృ

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము.

ఆ - సృ - ఇన్ - అనాస్రిన్ (మూ. సూ. ౧౩)

సం - సృ - ,, = సంసారిన్

(క) 'ప్ర' పూర్వక 'జు' ధాతువునకు 'అవ' ఆదేశము వచ్చును.

ప్ర - జు - ఇన్ = ప్రజవిన్

(ఖ) జు, రు, ధాతువులకుఁ దాచ్ఛీల్యార్థమున 'అన' ప్రత్యయము.

జు + అన

౧౨౮. అన, అ, అనీయ, య, (అర్హాశక్యాద్యర్థకము) ప్రత్యయములు పరమగునేని ఉ, ఊ, కారాంత ధాతువుల ఉ, ఊ, కారములకు 'అవ్' ఆదేశము వచ్చును.

జు + అన = జవనము (వేగశీలము గలది)

రు + ,, = రవణము (ధ్వనించు శీలముగలది)

తుకామ, తుమనస్, ప్రత్యయములు

స్తోతుకాముఁడు ; అభిష్టోతుకాముఁడు.
స్తోతుమనసుఁడు ; అభిష్టోతుమనసుఁడు
సవితుకాముఁడు ; సవితుమనసుఁడు

కర్త్రర్థకమగు 'త' ప్రత్యయము.

స్రుతము, ద్రుతము, ప్రస్నుతము.

ప్రద్రుతము (౭౧. సూ. ఖ)

౧౨౯. కర్మార్థకమగు 'సోమ'పదముపపదముగాగల 'సు' ధాతువునకు భూతమునఁ గర్త్రర్థమున 'క్విప్' ప్రత్యయము వచ్చును.

సోమసుత్ -(సోమం సుతవాన్.) మూ. సూ. ౧౨౯.

(క) మిగిలిన ధాతువులకు వర్తమానార్థమునఁ గర్త్రర్థమున 'క్విప్' వచ్చును.

స్తుత్, అభిష్టుత్, (మూ. సూ. ౧౬౪ అగ్నిష్టుత్ మూ. ౭౮౭) పురాణకృత్. (సూ. ౧౦౯)

(ఖ) 'సు' ధాతువునకు భూతమునఁ గర్త్రర్థమున 'త్వన్' (క్వనిప్) ప్రత్యయమును వచ్చును.

సుత్వన్

భవిష్యదర్థమున స్యత్, స్యమాన, ప్రత్యయములు.

శ్రు - స్యత్ = శ్రోష్యత్

స్తు - స్యత్ - స్యమాన = స్తోష్యత్, స్తోష్యమాణుఁడు

,, ,, ,, అభిష్టోష్యత్, అభిష్టోష్యమాణుఁడు

సు ,, సవిష్యత్, ప్రిణవిష్యత్

కర్మార్థకవర్తమానమున 'యమాన' ప్రత్యయము.

శ్రు - యమాన = శ్రూయమాణము (చూ. సూ. ౧౦౭)

అభి - స్తు , = అభిష్టూయమానము

కర్మార్థకభూతమున 'త' ప్రత్యయము.

(శ్రుతము, ప్రిణుతము, అభిష్టుతము సుతుఁడు, అభిసుతము.)

(క) పూజార్థక 'సు'కుఁ బరమైనచో షత్వమురాదు.

సుస్తుతము.

పరిహాసార్థక 'సు'కుఁ బరమైన షత్వము వచ్చును.

సుష్టుతము.

కర్మార్థకభవిష్యత్కాలమున 'స్యమాన' ప్రత్యయము.

శ్రోష్యమాణము. అభిష్టోష్యమాణము.

అర్హాశక్త్యాద్యర్థములందు య, తవ్య, అనీయ, ప్రత్యయములు.

య :- శ్రు - య = శ్రవ్యము.

కర్మార్థకమందును గొన్నియెడల 'య' ప్రత్యయమును 'ఉ' కారమునకు 'అవ్' ఆదేశమును వచ్చును.

హు + య = హావ్యము (హూయతే)

(క) 'స్తు' ధాతువునకు 'య' (క్యప్) ప్రత్యయము పరమగునేని 'త' (తుక్) కారాగమము వచ్చును.

స్తు - య = స్తు - త్ - య = స్తుత్యుఁడు. అభిష్టుత్యుఁడు.
స్తవ్యపద మసాధువు.

(ఖ) అధికరణార్థమున 'రాజ'పద పూర్వకమగు 'సు' ధాతువునకు 'య' (క్యప్) ప్రత్యయమును ధాతువునకు దీర్ఘమును వచ్చును.

రాజ - సు - య = రాజసూయము (రాజా సోమలతా అత్ర పీడ్యతే) లేక (రాజ్ఞా సూయతే) అని కర్మార్థమును జెప్పవచ్చును.

(గ) 'ఉ' ఊకారాంతధాతువులకు అవశ్యంభావార్థమందును య(ణ్యత్) ప్రత్యయము వచ్చును.

శ్రు-య = శ్రావ్యము. (చూ. సూ. ౧౨౫.)

శ్రవ్యము = వినఁదగినది.

శ్రావ్యము = అవశ్యముగా నవఁగాఁ దప్పక వినఁదగినది

ఈషత్, సు, దుస్, వీనికిఁ బరమైన ధాతువునకు 'అ' ప్రత్యయము.
దుశ్శ్రవము, సుశ్రవము, గుప్తస్నానము.

'అవశ్యం' శబ్దమునకు.
అవశ్య శ్రోతవ్యము, అవశ్య శ్రవణీయము, అవశ్య శ్రావ్యము.

భావార్థమున త, తి, అన, అ, ఇకా, ప్రత్యయములు.
త :— రుతము, క్షుతము.
తి :— శ్రుతి, స్తుతి. అభిష్టుతి, నుతి, ప్రణుతి, చ్యుతి, అపహ్నుతి.

(క) కర్మార్థమునను గొన్నియెడల 'తి' ప్రత్యయము వచ్చును.
శ్రుతీ (శ్రూయతే ఇతి) = వేదము.

(ఖ) 'తి' ప్రత్యయము పరమగునేని యు, జు, ధాతువులకు దీర్ఘము వచ్చును.
యూతి, జూతి.
అన :— శ్రు + అన = శ్రవణము, స్రవణము, అభిషవణము.

(క) 'త్రి' పూర్వక 'సవన' పదసకారము షత్వమగును.
త్రి - సవనము = త్రిషవణము.
అ :— స్రు + అ = స్రవము = స్తవము, ద్రవము అపహ్నవము, అభిషవము, ప్రసవము.

(క) ఉత్సవము (ఉత్సూతే హర్షం) ఇటఁ గర్త్రర్థమున 'అ' ప్రత్యయము.

(ఖ) కరణార్థమునను 'అ' ప్రత్యయము వచ్చును.
శ్రవము (శ్రూయతే అనేన) చెవి.
ఇకా :— స్తు + ఇకా = స్తావికా, శ్రావికా: మొ. (మో. సూ. ౧౨౪)

౧౩౦. యు, స్తు, శ్రు, ధాతువులకుఁ గరణార్థమందు త్ర, తి, ప్రత్యయములు వచ్చును.
'హు' ధాతువునకు భావ, కరణార్థములందు 'త్ర' ప్రత్యయము వచ్చును.

యు - త్ర = యోత్రము (చూ. ౧౨౮ సూ.)
శ్రు ,, - తి = శ్రోత్రము, శ్రుతి.
స్తు ,, - ,, స్తోత్రము, స్తుతి.
హు ,, = హోత్రము.

(క) "అగ్నయే హోత్రం హోమః అస్మిన్ కర్మణీతి అగ్నిహోత్రమితి కర్మనామ" అనుటచే అగ్నిహోత్రపదము మొదటఁ గర్మమునే బోధించుచు నుపచారముచే నగ్నివాచకమైనది.

౧౩౧. తత్తదుపసర్గలఁ గూడిన యథోనిర్దిష్ట తత్తద్ధాతువుల 'ఉ'కారమునకు (ఘఞ్) ప్రత్యయము పరమగునేని 'ఆవ్' ఆదేశము వచ్చును.

(క) భిన్నోపసర్గకములకును కేవలములకును 'అ' (అప్) ప్రత్యయము వచ్చును. అపుడు ౧౨౮ సూత్రముచే 'అవ్' ఆదేశము వచ్చును.

(ఖ) 'ఆ' పూర్వక 'ప్లు' 'రు' ధాతువులకు ఆవ్ ఆన్ ఆదేశములు రెండును వచ్చును.

ఉత్, సం, ప్రి - ద్రు - అ = ఉద్ద్రావము, సంద్రావము, ప్రిద్రావము - ఉపద్రవము. ద్రవము.

| | | | | |
|---|---|---|---|---|
| ఆ - ప్లు | - ,, = | ఆప్లావము, ఆప్లవము ; - విప్లవము, ఉపప్లవము. | | |
| వి - క్షు | - ,, = | విక్షావము. | - | క్షవము. |
| వి - శ్రు | ,, = | విశ్రావము. | - | శ్రవము. |
| ప్రి - స్రు | ,, = | ప్రిస్రావము. | - | స్రవము. |
| ప్రి - స్తు | ,, = | ప్రిస్తావము | - | స్తవము. |
| సం. వి, - రు | ,, = | సంరావము, విరావము | - | రవము. |
| ఆ - ,, | ,, = | ఆరావము, ఆరవము ; | - | - |
| ఉత్ - ఆ - యు | ,, = | ఉద్యావము, ఆయావము- | | యవము |

కం. అనఘా ! నీ ప్రస్తవమున! అని భారతమున ప్రస్తవశబ్దము ప్రయుక్తమైయున్నది.

(గ) అనుపసర్గకమగు 'రు' ధాతువునకు (ఆవ్) ఆదేశము ప్రయోగములం దగపడును.

రావే రావే మన్మథః పంచబాణః.

## ప్రేరణము

౧౩౨. ఉ, ఊ, కారాంత ధాతువుల ఉ, ఊకారములకుఁ బ్రేరణమున అజాది, య, కారాది ప్రత్యయములు పరమగునేని 'ఆవ్, ఆదేశమును (త ప్రత్యయము దక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'ఆవయి' ఆదేశమును, 'త' ప్రత్యయమునకు ముందు 'ఆవి' ఆదేశమును వచ్చును.

శ్రు - తృ - శ్రావయితృ, శ్రావితము, శ్రావణము.
ప్రి స్తు ,, - ప్రిస్తావయితృ, ప్రిస్తావితము, ప్రిస్తావనా మొ.

## యఙంతము

కు - యఙ్ (కోకూయ్) + అమాన = కోకూయమానము
(చోకూయ్) + ,, = చోకూయమానము
(ఇది అకర్మకధాతువగుటచే కర్మార్థమున యమాన ప్రత్యయము రాదు.)
శ్రు - యఙ్ (శోశ్రూయ్ + అమాన - శోశ్రూయమాణము. (కర్త్రర్థకము)
యమాన - శోశ్రూయ్యమాణము. (కర్మార్థకము)
స్తు - ,, (తోష్టూయ్ + అమాన - తోష్టూయమానము. (కర్త్రర్థకము)
యమాన తోష్టూయ్యమానము. (కర్మార్థకము)

### సన్నంతము

శ్రు - సన్ (శుశ్రూష్) + ఉ = శుశ్రూషువు.
" " " అమాన = శుశ్రూషమాణుడు (చూ. సూ. ౯౭. ౬)
" " " యమాన = శుశ్రూష్యమాణము.
" " " త = శుశ్రూషితము.
" " " య = శుశ్రూష్యము.
" " " అన, అ = శుశ్రూషణము, శుశ్రూష.

ఉకారాంత ధాతుప్రకరణము సమాప్తము.

## ౫. ఊకారాంత ధాతుప్రకరణము

౧. దూ = పరితపించు (దూజ్)
౨. ధూ = కదుపు (ధూఞ్)
౩. పూ = పవిత్రముసేయు (పూఞ్)
౪. బ్రూ = భాషించు (బ్రూఞ్)
౫. భూ = అగు
౬. లూ = క్రోయు (లూఞ్)
౭. సూ = ప్రసవించు (షూజ్)
౮. సూ = ప్రేరించు (షూ)

### ౧. పరస్మైపదములు

భూ (భవ్) + అత్ = భవత్
సూ (సువ్) ,, = సువత్ (షూ)

### ౨. ఆత్మనేపదములు

సూ (సువ్, సూయమ్) ఆన = సువానము, సూయమానము (షూజ్)
దూ (దూయమ్) ,, = దూయమానము
పూ (పవమ్) + ఆన (శానజ్) = పవమానము

### ౩. ఉభయపదములు

ధూ (ధున్) అత్, ఆన = ధునత్, ధునానము
లూ (లున్) ,, ,, = లునత్, లునానము
బ్రూ (బ్రువ్) ,, ,, = బ్రువత్, బ్రువాణము
కర్త్రర్థమున అక, తృ, ప్రత్యములు.
పూ + అక = పావకుడు (చూ. సూ. ౧౨౫)
లూ + ,, = లావకుడు (పుష్పలావికా).

(౪) 'బ్రూ' ధాతువునకు అక, ప్రభృతి ప్రత్యయములు పరమగునేని 'వచ్' ధాతు వాదేశమగును. కావున నారూపము లాధాతువు నొద్దనే తెలిసికొనవలెను.

(ఖ) 'బ్రూ' ధాతువునకుఁ గుత్సితార్థమున 'అ' ప్రత్యయమును 'బ్రూ'కు 'బ్రువ్' అను నాదేశమును వచ్చును.

పండితబ్రువుఁడు, (కుత్సితుఁడగు పండితుఁడు, అనఁగా నామమాత్రపండితుఁడు)

బ్రాహ్మణబ్రువుఁడు, (కుత్సితుఁడగు బ్రాహ్మణుఁడు)

విదుషీబ్రువా. (స్త్రీలింగము)

౧౩౩. 'ఊ' కారాంత ధాతువుల 'ఊ'కారమునకు తృ, తు కామ,| తుమనః, స్యత్, స్యమాన, తవ్య, ప్రత్యయములు పరమగునేని 'అవి' ఆదేశమగును.

భూ + తృ = భవితృ; పూ + తృ = పవితృ; సూ + తృ = సవితృ (షూ)

౧౩౪. సూ (షూఙ్) ధూ ధాతువులకు వికల్పముగా 'అవి' ఆదేశము వచ్చును. వికల్పపక్షమున 'ఊ'కారమునకు 'ఓ'త్వము వచ్చును.

సూ + తృ = సవితృ, సోతృ. ధూ + తృ = ధవితృ, ధోతృ.

(క) సూ (షూఙ్) ధాతువునకుఁ గర్త్రర్థమున 'ను' (నుక్) ప్రత్యయము వచ్చును.

సూనుఁడు

(ఖ) సూ (షూ) ధాతువునకుఁ గర్త్రర్థమున 'రి' (రిక్) ప్రత్యయము వచ్చును.

సూరి (సూర్యుఁడు లేక పండితుఁడు.)

(గ) కర్త్రర్థమునఁ గొన్ని 'ఊ'కారాంత ధాతువులకు 'క్విప్' ప్రత్యయము వచ్చును.

| | |
|---|---|
| పద్మ - భూ + క్విప్ = పద్మభువు. | వీర - ప్రసూ + క్విప్ = వీరప్రసువు. |
| అగ్ని - ,, ,, = అగ్నిభువు. | ప్ర - సూ ,, = ప్రసువు. |
| ఖల - పూ ,, = ఖలపువు, | అండ - ,, ,, = అండసువు. |

౧౩౫. కర్తృవాచకములైన ఆఢ్య, సుభగ, స్థూల, పలిత, నగ్న, అంధ, ప్రియ, పదము లుపపదములుగాఁగల 'భూ' ధాతువునకు అభూతతద్భావార్థము ఇష్ణు (ఖిష్ణుచ్) ఊక (ఖుకఞ్) ప్రత్యయములును క్రమముగా నా ప్రత్యయములు పరమైనపుడు అవ్, ఆవ్, ఆదేశములును ఆఢ్యాదులకు మకారాగమమును వచ్చును.

(క) అభూత తద్భావ మనఁగా గాని దయినట్లు భావించుట.

ఆఢ్య - భూ - ఇష్ణు = ఆఢ్యంభవిష్ణువు (అనాఢ్యః ఆఢ్యో భవతి.)

,, ,, ఊక = ఆఢ్యంభావుకుఁ ఃడు.

సుభగ ,, ,, = సుభగంభవిష్ణువు, సుభగంభావుకుఁడు.

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము.

పుష్ప - లూ + ఇన్ = పుష్పలావిన్.

ఆవశ్యం - భూ + ,, = అవశ్యంభావిన్

(క) తాచ్ఛీల్యార్థమున నధోనిర్దిష్టములగు ధాతువులకు యథాసంభవముగా దత్త ప్రత్యయములును రూపములును యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

భూ + ఊక = భావుకము, భావుకుఁడు వి, భూ + ఉ (డు) = విభువు
భూ + స్ను (గ్స్నుచ్) = భూష్ణువు ప్రి, భూ + ఉ ( ,,) = ప్రిభువు
భూ + ఇష్ణు = భవిష్ణువు, ప్రిభవిష్ణువు పరి, భూ + ఇన్ = పరిభవిన్
ప్రి, సూ (షూ) ఇన్ = ప్రిసవిన్

(ఖ) కర్త్రర్థమునను 'పరి' పూర్వక 'భూ' ధాతువునకు 'ఇన్' ప్రత్యయమును 'ఊ'కారమునకు వికల్పముగా అవ్, ఆవ్, ఆదేశములును వచ్చును.

పరి - భూ - ఇన్ = పరిభవిన్, పరిభావిన్

(గ) భవిష్యదర్థమునను 'భూ'ధాతువునకు 'ఇన్' ప్రత్యయము వచ్చును.

భూ + ఇన్=భావిన్ (రాఁబోవు)

## తుకామ, తుమనః ప్రత్యయములు.

పూ - తుకామ - తుమనః = పవితుకాముఁడు = పవితుమనసుఁడు
సూ (సూఙ్) = సవితుకాముఁడు, సోతుకాముఁడు; సవితుమనసుఁడు, సోతుమనసుఁడు

## అకర్మక ధాతువులకుఁ గర్త్రర్థమున 'త' ప్రత్యయము.

భూతము

(క) 'దూ' ధాతువునకుఁ బరమైన 'త' కారము నకారమగును.

దూనము ప్రిదూనము (౭౪. సూ. ఘ)

## కర్త్రర్థమున భవిష్యత్కాలమున స్యత్, స్యమాన, ప్రత్యయములు.

భూ - స్యత్ = భవిష్యత్
లూ - స్యత్ - స్యమాన = లవిష్యత్, లవిష్యమాణము
సూ - (షూఙ్) ,, = సవిష్యమాణము, సోష్యమాణము
సూ - (షూ) ,, స్యత్ = సవిష్యత్

(ఖ) 'భవిష్యత్' యొక్క 'త' కారమునకుఁ గొన్ని ప్రయోగములందు లోపము గనవచ్చుచున్నది. పృషోదరాది పాఠముచే నిది సమర్థనీయము.

యద్భవిష్య - యద్భవిష్యుఁడు (యత్ యథా భవిష్యతి తత్ తథాభవతు ఇతి య శ్చింతయతి)
భవిష్యపురాణము. భవిష్యోత్తరపురాణ ల. మొ.

౧౩౮. కరణార్థమున లూ, ధూ, సూ, (షూ) పూ, ధాతువులకు ఇత్ర (ఇత్రచ్) ప్రత్యయమును, 'ఊ' కారమునకు 'అవ్' ఆదేశమును వచ్చును.

పూ - ఇత్ర = పవిత్రము (పూయతే అనేన)
ధూ ,, = ధవిత్రము (ధవిత్రం తాళవృంతం స్యాత్)
లూ ,, = లవిత్రము మొ.

(క) 'పూ' ధాతువునకుఁ గరణార్థమున 'త' ప్రత్యయమును 'పూ' యొక్క 'ఊ'కారమునకు హ్రస్వమును వచ్చును.

పూ + త్ర = పుత్రుఁడు (పూయతే అనేన)

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము

లూయమానము, ధూయమానము

(క) అను, పరి, పరా, ప్రభృత్యుపసర్గపూర్వకమగు 'భూ' ధాతువు సకర్మకమగును.

పరిభూయమానము, అనుభూయమానము

కర్మార్థభూతమున 'త' ప్రత్యయము.

అనుభూతము

(క) ఈ క్రింది ధాతువులకు రూపవిశేషములు గ్రహించునది.

పూ - త = పూతము, పవితము, (పునీతము అనియు వ్యవహారము గలదు
'పునీతా తనుభిః పద్మై స్తవ' - భాగవతము.)

ధూ ,, = ధూనము, ధూతము

సూ ,, = సూతుఁడు, సూనుఁడు (షూజ్)

సూ ,, = సూతుఁడు షూ)

లూ ,, = లూనము

(ఖ) 'ప్రసూత' పదము కర్మార్థక 'త' ప్రత్యయాంతమైనను కర్త్రర్థమున లోక వ్యవహారము గలదు.

ప్రసూతా = ప్రసవించిన

కర్మార్థక భవిష్యత్తున 'స్యమాన' ప్రత్యయము.

లూ - స్యమాన = లవిష్యమాణము

సూ - ,, = సవిష్యమాణము, సోష్యమాణము (షూజ్)

సూ - ,, = సవిష్యమాణము (షూ)

అను భూ ,, = అనుభవిష్యమాణము

అర్హాశక్యార్థములందు య, తవ్య, అనీయ, ప్రత్యయములు.

య :— భూ + య = భవ్యము (కాఁదగిన చూ. సూ ౧-౨౭)

,, ,, = ణ్యత్, భావ్యము (తప్పక కాఁదగిన; చూ. సూ. ౧-౨౫)

(క) సుబంత ముపపదముగా 'భూ' ధాతువునకు భావార్థమునకు య (క్యప్) ప్రత్యయము వచ్చును భావార్థక 'య' ప్రత్యయమగుట 'అవ్' ఆదేశము రాదు.

బ్రహ్మ - భూయ = బ్రహ్మభూయము (బ్రహ్మయగుట)

విష్ణు ,, ,, = విష్ణుభూయము (విష్ణువు ,, )

దేవ ,, ,, = దేవభూయము (దేవుఁడు ,, )

మిత్ర ,, ,, = మిత్రభూయము (మిత్రుఁడు,, )

బ్రహ్మభూయాదిపదములు భావప్రత్యయాంతములే యగుటచే వీనిమీఁద నురల 'త్వ' ప్రభృతి భావప్రత్యయములు రావు. అనఁగా 'బ్రహ్మభూయత్వము'

ఇత్యాదికమగు విధమున రూపములుండవు. కాన నాంధ్రభాగవతమునఁ బరీక్షిచ్చరిత్రమున నున్న

'బ్రహ్మభూయత్వసంప్రాప్తిఁ బవిత్రుఁడైన యతిదీర్ఘజటులు దన్నాదరింప'.

బ్రహ్మభూయత్వసదమసాధువు.

(ఖ) సూ (షూ) ధాతువునకుఁ గర్త్రర్థమునను య (క్యప్) ప్రత్యయమును దానికి ముందు రేఫాగమమును వచ్చును.

సూ - ర్ - య = సూర్యుఁడు (కర్మకై లోకమును బ్రేరించువాఁడు,

తవ్య :— లూ + తవ్య = లవితవ్యము, సూ + తవ్య = సవితవ్యము, సోతవ్యము (హలన్)

సూ + ,, = సవితవ్యము, భూ + ,, = భవితవ్యము

అనీయ :— భూ + అనీయ = భవనీయము, లూ + ,, = లవనీయము

ఈషత్, సు, దుస్, వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము.

దుస్ - లూ - అ = దుర్లవము, సులవము, ఈషల్లవము

అవశ్యం శబ్దమునకు

అవశ్యలావ్యము (చూ. సూ. ౧-౨౫) అవశ్యలవితవ్యము, అవశ్యలవనీయము.

భావార్థమున. త, తి, అన, అ, ఇ కా ప్రత్యయములు.

త :— భూతము. తి :— భూతి, సూతి, ప్రసూతి.

(క) ఈక్రింది ధాతువుల 'తి' ప్రత్యయ 'త' కారము న కారమగును.

లూ - తి = లూని. ధూ - తి = ధూని.

పూ ,, = పూని.

అన :— భూ + అన = భవనము. (చూ. సూ. ౧౬౨)

లూ ,, = లవనము.

పూ ,, = పవనము.

(క) 'పూ' ధాతువునకుఁ గరణార్థమున 'అన' ప్రత్యయము వచ్చును.

(పూ - అన = పవనము, (పవిత్రము చేయునది; గాలి-పూయతే అనేన)

అ :— లూ + అ = లవము పూ + అ = పవము.

(క) నిరుపసర్గకమగు 'భూ' ధాతువునకు 'అ' (ఘఞ్) ప్రత్యయము పరమగునేని 'ఆవ్' ఆదేశమగును.

భూ - అ = భావము. (అగుట)

(ఖ) సోపసర్గకమునకు 'అవ్' మాత్రమే వచ్చును.

ప్రభవము, సంభవము, విభవము, పరాభవము.

ప్రభావము అనియు వ్యవహారము గలదు.

(గ) అపాదానార్థమున 'భూ' ధాతువునకు అ (అప్) ప్రత్యయము వచ్చును.

భూ - అః భవుడు, భవము; (భవతి అస్మాత్) చూ. సూ. ౧౨౮.

ఇకా :— లూ + ఇకా = లావికా (చూ. సూ. ౧౨౫)

౧౩౭. యథాసంభవముగాఁ దత్తదుపసర్గలంగూడిన యథోనిర్దిష్ట తత్తద్ధాతువుల 'ఊ' కారమునకు అ (ఘఞ్, అప్) ప్రత్యయము పరమగునేని యథాసంభవముగా ఆవ్, అవ్, ఆదేశములు వచ్చును.

నిస్, ఉత్ : పూ - అ = నిష్పావము, ఉత్పావము.

అభి, లూ ,, = అభిలావము.

పరి, భూ ,, = పరిభావము, పరిభవము.

ప్రేరణము

పూ - పావయితృ (చూ. సూ. ౧౩౨) మొ.

(క) స్వార్థమందును 'పూ' ధాతు ప్రేరణరూప ముపయుక్తమగును.

పావనము. (పవిత్రము సేయునది)

యఙంతము

ధూ - యఙ్ (దోధూయ్) + అమాన = దోధూయమానము. (అకర్మకము.)

సన్నంతము

అను - భూ - సన్ (బుభూష్) + ఉ = అనుబుభూషువు.

యమాన = అనుబుభూష్యమాణము.

త = అనుబుభూషితము.

య = అనుబుభూష్యము.

అన, ఆ = అనుబుభూషణము, అనుబుభూషా.

ఊకారాంత ధాతుప్రకరణము సమాప్తము.

---

## ఋకారాంత ధాతుప్రకరణము

౧. ఋ = పొందు

౨. కృ = చేయు (డుకృఞ్)

౩. అభి. ఘృ = అభిఘరించు

౪. జాగృ = మేలుకొను

౫. ఆ, దృ = ఆదరించు (దృఙ్)

౬. ధృ = ధరించు (ధృఞ్)

౭. వి, ఆ; పృ = పనివడు (పృఙ్)

౮. భృ = భరించు (భృఞ్)

౯. మృ = మరణించు (మృఙ్)

౧౦. వృ = వరించు (వృఞ్)

౧౧. సృ = చరించు

౧౨. స్తృ = పఱచు, (స్తృఞ్)

౧౩. స్మృ = స్మరించు

౧౪. హృ = హరించు (హృఞ్)

### ౧ పరస్మైపదములు

ఋ (ఋచ్ఛ్) + అత్ = ఋచ్ఛత్
అభి, ఘృ (జిఘృ) + ,, = అభిజిఘ్రత్
జాగృ + ,, = జాగ్రత్
సృ + ,, = సరత్
స్మృ (స్మర్) + ,, = స్మరత్

### ౨ ఆత్మనేపదములు

మృ (మ్రియమ్) + ఆన = మ్రియమాణుఁడు
ఆ, దృ (ద్రియమ్) + ,, = ఆద్రియమాణుఁడు
వ్యా, పృ (ప్రియమ్) + ,, = వ్యాప్రియమాణుఁడు

### ౩ ఉభయపదములు

భృ (భర్, భరమ్, బిభృ) అత్, ఆన = భరత్, భరమాణము, బిభ్రత్, బిభ్రాణము
ధృ (ధర్, ధరమ్) ,, ,, = ధరత్, ధరమాణము
కృ (కుర్వ్) ,, ,, = కుర్వత్, కుర్వాణము
వృ (వృణ్వ్) ,, ,, = వృణ్వత్, వృణ్వానుఁడు
స్తృ (స్తృణ్వ్) ,, ,, = స్తృణ్వత్, స్తృణ్వానుఁడు
హృ (హర్, హరమ్) ,, ,, = హరత్, హరమాణము

### కర్త్రర్థమున అక, తృ, ప్రత్యయములు.

కృ + అక

౧౩౮. అక, ఇణ్ (తాచ్ఛీల్యము,) య (ణ్యత్) అమ్, ఇకా, ప్రత్యయములు పరమగునేని ఋ, ౠ, కారాంతధాతువుల ఋ, ౠ, కారములకు 'ఆర్' ఆదేశము వచ్చును.

కృ + అక = కారకుఁడు. స్మృ + అక = స్మారకము.

౧౩౯. 'జాగృ' ధాతువునకు అజాది, యకారాది ప్రత్యయములు పరమగునేని ఋ, కారమునకు అర్, ఆదేశమును తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'అరి' ఆదేశమును వచ్చును.

జాగృ + అక = జాగరకుఁడు, జాగరితృ.

౧౪౦. 'ఋ' కారాంత ధాతువుల 'ఋ'కారమునకు తృ, తుకామ, తుమనః, తవ్య, అ (ట, అచ్, ఘచ్, ఖల్) ఇ (ఇణ్ కర్త్రర్థకము) ఇష్ణు (ఇష్ణుచ్) ఇత్ర, య (భావార్థకము)అన, అనీయ ప్రత్యయములుపరమగునేని 'అర్' ఆదేశము వచ్చును.

కృ + తృ = కర్తృ హృ + తృ = హర్తృ.

౧౪౧. గుణాధానాలంకారార్థములందు 'కృ' ధాతువునకుఁ బూర్వస్థములగు సం, పరి, ఉప, అను నుపసర్గలకు స (సుట్) కారాగమము వచ్చును. ఈ సకారమునకు విసర్గము రాదు.

(క) 'పరి' కిఁ బరమైన ఈ సకారమునకు షత్వము వచ్చును.

సం - కర్తృ = సంస్కర్తృ  ఉప - కర్తృ = ఉపస్కర్తృ
పరి ,, = పరిష్కర్తృ.

(ఖ) భిన్నార్థమున ఉపకర్తృ (మేలుచేయువాఁడు).

౧౪౨. 'వృ' ధాతువునకును, ౠకారాంత ధాతువులకును, తృ, తుకామ, తుమనః, తవ్య, స్యత్, స్యమాన ప్రత్యయములు పరమగునేని 'ఋ, ౠ' లకు అరి, అరీ, ఆదేశములు పర్యాయముగ నగును.

వృ - తృ = వరితృ, వరీతృ.

౧౪౩. అధోనిర్దిష్టము లగు తత్తత్పదము లుపపదములుగాఁ గల తత్తద్ధాతువులకుఁ గర్త్రర్థమున యథాసంభవముగా ఇ (ఇన్) అ (ట, అచ్, ఖచ్) ప్రత్యయములును యథాసంభవముగా ఉపపదాంతమునకు 'మ' కారాగమమును వచ్చును. 'ఆత్మన్' యొక్క నకారము లోపించును. 'ధూర్' శబ్దమునకు 'ధురం' భావము వచ్చును.

కుక్షి - భృ - ఇ = కుక్షింభరి (చూ. సూ. ౧౪౧)
ఆత్మన్ ,, ,, = ఆత్మంభరి.
ఉదర ,, ,, = ఉదరంభరి
స్తంబ - కృ - ,, = స్తంబకరి (వరి).
శకృత్ - ,, ,, = శకృత్కరి (శిశువు).
పురస్ - సృ అ(ట) = పురస్సరుఁడు.
అగ్రతస్ - ,, ,, = అగ్రతస్సరుఁడు.
అగ్రే - సృ - ,, = అగ్రేసరుఁడు.
అగ్ర - ,, ,, = అగ్రసరుఁడు, ప్రాగ్రసరుఁడు.
దివా - కృ - ,, = దివాకరుఁడు.
విభా - ,, ,, = విభాకరుఁడు.
నిశా ,, ,, = నిశాకరుఁడు.
భాస్ ,, ,, = భాస్కరుఁడు.
అంత ,, ,, = అంతకరుఁడు.
అనంత ,, ,, = అనంతకరుఁడు

అహస్ కృ అ(ట) = అహస్కరుఁడు.
,, ధనుస్ ,, ,, = ధనుష్కరుఁడు.
,, అరుస్ ,, ,, = అరుష్కరుఁడు.
,, నాందీ ,, ,, = నాందీకరుఁడు.
,, కర్మ ,, ,, = కర్మకరుఁడు (కూలివాఁడు)
,, మేఘ (అ ఖచ్) = మేఘంకరము
భయ ,, ,, = భయంకరము.
ఋత ,, ,, = ఋతంకరము.
ధూర్ ,, ,, = ధురంధరుఁడు
క్షేమ (అ(ఖచ్, అణ్, అచ్) = క్షేమంకరము, క్షేమకారము, క్షేమకరము.
ప్రియ ,, ,, = ప్రియంకరము, ప్రియకారము, ప్రియకరము.
భద్ర ,, ,, = భద్రంకరము, భద్రకారము, భద్రకరము.
మద్ర ,, ,, = మద్రంకరము, మద్రకారము, మద్రకరము.

ఆది ,, ,, = ఆదికరుఁడు
బహు ,, ,, = బహుకరుఁడు.
లిపి ,, ,, = లిపికరుఁడు.
బలి ,, ,, = బలికరుఁడు
చిత్ర ,, ,, = చిత్రకరుఁడు.
కిం ,, (అచ్) = కింకరుఁడు.
యత్ ,, ,, = యత్కరుఁడు.
తత్ ,, ,, = తత్కరుఁడు.

(క) చిత్రకారధూర్ధర పదముల వ్యవహారమునఁ గలవు. 'కులంధరుఁడు' అని ఆక్షీ నిఘంటువునఁ బదము గలదు.

"యాదృశాకార శ్చిత్రకార స్తాదృశాకారో మయా చిత్రిత:" (కావ్యమీమాంస)

ధూర్ధరతాదులం దగిలి.

ఆముక్తమాల్యద. ౩. ఆ. ౨౯౪.

(ఖ) కర్మకారపదము 'కమ్మరి' అను నర్థము గలది (చూ. సూ. ౧౪౪)

(గ) శుభంకర, శివంకర, వశంకర, నాశంకర, ప్రళయంకరము (స్త్రీలింగమందు ప్రళయంకరీ) శబ్దములు వ్యవహారమునఁ గలవు. ఇవి శాస్త్రముచే సాధువులు గాఁజాలవు. ఇందలి 'శివంకర' పదము వైదికము. పెక్కు వైదికపదములు లౌకిక భాషయందు వ్యవహరింపఁబడుచున్నవని చెప్పఁబడెను.

(ఘ) శివ, శం, అరిష్ట శబ్దములకుఁ బరముగాఁ 'జేయుచున్న' (కరోతి) అను నర్థమున తాతి (తాతిల్) ప్రత్యయము వచ్చును.

శివతాతి, శంతాతి, అరిష్టతాతి.

౧౪౪. పూర్వోక్తోపపదములకన్న భిన్నమగు కర్మవాచక ముపపదముగాఁ గల 'ఋ' కారాంత ధాతువులకుఁ గర్త్రర్థమున 'అ' (అణ్) ప్రత్యయమును 'ఋ'కారము నకు 'ఆర్' ఆదేశమును వచ్చును.

కుంభ - కృ - అ = కుంభకారుఁడు, సూత్రకారుఁడు, శాస్త్రకారుఁడు,
భార - హృ ,, = భారహారుఁడు (భారమును హరించు = వహించువాఁడు)

(క) అనుద్యమనార్థమున 'హృ' ధాతువు 'ఋ' కారమునకు 'అర్' వచ్చును.

అంశ - హృ - అ (అచ్) అంశహారము.

౧౪౫. కొన్ని కేవల 'ఋ'కారాంత ధాతువులకుఁ గర్త్రర్థమున అ (అచ్) ప్రత్యయము వచ్చును. దీనినే 'పచాద్యచ్' అని వ్యవహరింతురు

వృ - అ = వరుఁడు (వరించువాఁడు - వృణోతీతి)
ధృ - ,, = ధరము (ధరించునది - ధరతీతి)
స్మృ - ,, = స్మరుఁడు

(క) భూధరము, జాతిస్మరుఁడు మొదలగు స్థలములందు ధరతీతి ధరః, భువోధరః భూధరః; స్మరతీతిస్మరః జాతేః స్మరః జాతిస్మరః అని విగ్రహములు చెప్పికొన వలయును. ఇట్లే గంగాధర, లక్ష్మీధర, ప్రభృతులు.

౧౮౬. హేతు, తాచ్ఛీల్య, ఆనులోమ్యములు తోఁచునేని 'కృ' ధాతువునకు అ (ట) ప్రత్యయము వచ్చును (చూ. సూ. ౧౮౨)

యశస్ + కృ + అ = యశస్కరము విద్య (ఇట విద్య యశమునకు హేతువు)
శ్రాద్ధ + ,, + ,, = శ్రాద్ధకరుఁడు (తాచ్ఛీల్యము)
మధు + కృ + ,, = మధుకరము
కంఠిత్ + ,, + ,, = కంఠితృకరము
వచన + ,, + ,, = వచనకరుఁడు (ఆనులోమ్యము అనఁగా ఆరాధ్యచిత్తానుసరణము)

(క) కర్మవాచకములైన ఆఢ్య, సుభగ, స్థూల, పలిత, నగ్న అంధ, ప్రియశబ్దము లుపపదములుగాఁ గల 'కృ' ధాతువునకు అభూత తద్భావార్థమునఁ గరణార్థమున 'అన' (ఖ్యున్) ప్రత్యయమును ఉపపదమునకు మకారాగమమును వచ్చును.
(చూ సూ. ౧౮౦)

ఆఢ్య - కృ - అన =ఆఢ్యంకరణము, (అనాఢ్య మాఢ్యం కుర్వం త్యనేన)
అంధ - ,, = అంధంకరణము, (అనంధం అంధం కుర్వం త్యనేన.)

౧౮౭. విశ్వ, పతి, పదము లుపపదములుగాఁగల భృ, వృ, ధాతువులకుఁ గర్త్రర్థమున అ (ఖచ్) ప్రత్యయమును, ఉపపదమునకు మకారాగమమును వచ్చును. (ఘు. ౧౮౦.)

విశ్వ - భృ - అ = విశ్వంభరుఁడు
పతి - వృ - అ - పతింవర (కన్య).

౧౮౮. ఉపపదపూర్వకము లగు కొన్ని 'ఋ' కారాంత ధాతువులకుఁ బరముగాఁ గర్త్రర్థమున అ (క) ప్రత్యయము వచ్చును. దీనిని మూలవిభుజాదిగణ మందురు. ఇది యాకృతిగుణము.

మహీ - ధృ - అ=మహీధ్రము (యణాదేశ సంధి)
కు - ,, - ,,=కుధ్రము
భూ - ,, - ,,=భూధ్రము.

౧౮౯. సు, కర్మ, పాప, మంత్ర, పుణ్య, శబ్దములకుఁ బరమైన 'కృ' ధాతువునకుఁ గర్త్రర్థమున భూతకాలమున క్విప్ప్రత్యయము వచ్చును.
మంత్రకృత్, పుణ్యకృత్ (పుణ్యం కృతవాన్)

(క) మిగిలిన 'ఋ' కారాంత ధాతువులకు వర్తమానకాలముననే క్విప్ప్రత్యయము వచ్చును,
భూభృత్, రూపభృత్, అపహృత్.

(ఖ) సహా, రాజన్ పదము లుపపదములుగాఁ గల 'కృ' ధాతువునకు భూతార్థమున 'త్వన్' (క్వనిప్) ప్రత్యయము వచ్చును.

సహాకృత్వన్ (సహాకృతవాన్) రాజకృత్వన్ (రాజానం కృతవాన్)

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము.

అను - కృ - ఇన్=అనుకారిన్

సం ,, ,, =సంస్కారిన్

మనో - హృ - ఇన్ =మనోహారిన్

(క) సమీక్ష్య, అసమీక్ష్య, విమృశ్య, అవిమృశ్య, ప్రసహ్య, ప్రభృతి ల్యబంతా వ్యయములకుఁ బరముగా 'కృ' ధాతువునకు 'ఇన్' ప్రత్యయము గనవచ్చు చున్నది.

సమీక్ష్యకారిన్, అసమీక్ష్యకారిన్ ప్రసహ్యకారిన్

విమృశ్యకారిన్, అవిమృశ్యకారిన్

(ఖ) ఈ క్రింది తత్తదుపసర్గపూర్వక, కేవల, ధాతువులకు యథాసంభవముగాఁ దాచ్ఛీల్యార్థమునఁ బ్రత్యయములును రూపములును దెలియునది.

పుష్ప - ఆ - హృ - అ (అచ్)పుష్పాహారుఁడు (పుష్పములను దెచ్చు స్వభావము గలవాఁడు.)=

సృ - త్వర (క్వరప్)=సృత్వరము

సృ - మర (క్మరచ్)=సృమరము

,, - అన (యుచ్)=సరణము

జాగృ - ఊక (ఊకఞ్) = జాగరూకుఁడు

అలం - కృ - ఇష్ణు = అలంకరిష్ణువు

నిర్, ఆ - కృ - ఇష్ణు,,=నిరాకరిష్ణువు

వృ - ఆక (షాకన్)=వరాకుఁడు

ఇచ్ఛార్థమున తుకామ, తుమనః ప్రత్యయములు.

కృ - తుకామ, తుమనః=కర్తుకాముఁడు; కర్తుమనసుఁడు

వృ ,, =వరీతుకాముఁడు, వరితుకాముఁడు, వరీతుమనసుఁడు, వరితుమనసుఁడు

జాగృ ,, =జాగరితుకాముఁడు, జాగరితుమనసుఁడు

కర్త్రర్థమున 'త' ప్రత్యయము.

మృతుఁడు, జాగరితుఁడు, వ్యాపృతుఁడు.

ప్రజాగరితుఁడు (౭౦౯ సూ. ఘ)

కర్త్రర్థక భవిష్యత్కాలమున స్యత్, స్యమాన, ప్రత్యయములు.

౧౫౦. 'ఋ'కారాంత ధాతువుల 'ఋ' కారమునకు స్యత్, స్యమాన ప్రత్యయములు పరమగునేని 'అరి' ఆదేశ మగును.

కృ - స్యత్ = కరిష్యత్, కరిష్యమాణము

జాగృ ,, = జాగరిష్యత్ (చూ. సూ. ౧౩౯)

వృ ,, స్యమాన=వరీష్యత్, వరిష్యత్, వరీష్యమాణము, వరిష్యమాణము (చూ.సూ.౧౪౭)

౧౫౧. 'ఋ' ధాతువునకుఁ గరణార్థమున 'ఇత్ర' ప్రత్యయము వచ్చును.

ఋ+ఇత్ర=అరిత్రము (చూ. సూ. ౧౫౦)

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము.

౧౫౨. 'యమాన' ప్రత్యయము పరమగునేని 'ఋ'కారాంతముల 'ఋ'కారమునకు 'రి' వర్ణమాదేశమగును.

కృ – యమాన =క్రియమాణము. హృ – యమాన =హ్రియమాణము.

ఆ+దృ+యమాన : ఆద్రియమాణము. [illegible] "నిర్వర్త్యం [illegible]

[illegible]

(క) 'ఋ' స్మృ, స్తృ, జాగృ, ధాతువులకు 'యమాన' ప్రత్యయము పరమగునేని 'ఋ' కారమునకు గుణము వచ్చును.

ఋ+యమాన=అర్యమాణము స్తృ+యమాన=స్తర్యమాణము

స్మృ ,, =స్మర్యమాణము జాగృ ,, =జాగర్యమాణము

కర్మార్థభూతమున 'త' ప్రత్యయము.

కృతము, హృతము, స్మృతము, విస్తృతము, వృతము. ([illegible])

'ఋ' ధాతువునకు వర్ణవిశేషమున విశేషము గమనించునది.

ఋ – త=ఋణము (అప్పు)

,, ,,=ఋతము (సత్యము)

౧౫౩. అకారాంతోపసర్గకుఁ బరమైన ఋత, ఋతి, శబ్దముల 'ఋ' కారమునకు వృద్ధి ఏకాదేశముగా వచ్చును.

ప్ర+ఋత = ప్రార్తుఁడు. ఆ+ఋత=ఆర్తుఁడు.

౧౫౪. తృతీయాతత్పురుష సమాసమున 'అ' కారాంత పదమునకుఁ బరమైన 'ఋత' శబ్ద ఋకారమునకు ఏకాదేశముగా వృద్ధి వచ్చును.

సుఖ+ఋత సుఖార్తుఁడు (సుఖేన ఋతః)

(క) తృతీయాసమాసము గానప్పుడు వృద్ధిరాదు.

పరమ+ఋత=పరమర్తుఁడు (పరమశ్చ అసౌ ఋతశ్చ)

కర్మార్థక తప్రత్యయ విశిష్టమగు 'విస్మృత' శబ్దము కర్త్రర్థమున మహాకవి ప్రయుక్తమై యున్నది.

మధుకర! విస్మృతోఽస్యేనాం కథం!

అహో! విస్మృతం మే హృదయమ్.

అన్యసంగాత్ పూర్వవృత్తం విస్మృతో భవాన్ – శాకుం.

కర్మార్థమున భవిష్యత్కాలమున 'స్యమాన' ప్రత్యయము.

కృ - స్యమాన=కరిష్యమాణము. హృ - స్యమాన=హరిష్యమాణము.

అర్హాశక్యార్థములందు య(ణ్యత్) తవ్య, అనీయ, ప్రత్యయములు.

య:—ధృ+య=ధార్యము, (చూ. సూ. ౧౩౭) హార్యము, అభిసార్యము. అనుసార్యము, జాగర్యము, (చూ. సూ. ౧౩౯)

(క) 'య' ప్రత్యయము పరమగునెడల నీ క్రింది ధాతువుల రూపవిశేషములు యథాప్రయుక్తముగా గ్రాహ్యములు.

కృ - య =కార్యము, కృత్యము.
ఆ, దృ ,, =ఆదృత్యుఁడు.
ఉప,సృ,, =ఉపసర్యా (గర్భగ్రహణమునకుఁ దగినది-ఆవు)
వృ - య=వర్యము (వరింపఁదగినది)
ఆ, వృ - ,, =ఆవృత్యము (ఆవరింపఁదగినది)
ఋ - ,, =అర్యుఁడు (వైశ్యుఁడు)
,, - ,, =ఆర్యుఁడు (పూజ్యుఁడు)
భృ - ,, =భృత్యుఁడు
సం,భృ- ,, =భృత్యుఁడు, సంభార్యుఁడు

(ఖ) కొన్నియెడల భావార్థమునను 'య' ప్రత్యయము గనఁబడుచున్నది.

పరి - సృ - య=పరిసర్యా (పరిసరణము) చూ. సూ. ౧౪౦.
జాగృ ,, - య=జాగర్యా (మేలుకొనుట) ౧౩౯ సూ.
శబ్దస్వాభావ్యముచే నివి రెండును స్త్రీలింగములు.

తవ్య:—హర్తవ్యము, కర్తవ్యము, స్మర్తవ్యము, జాగరితవ్యము, వరితవ్యము, వరీతవ్యము
అనీయ:—ఆ, దృ+అనీయ=ఆదరణీయము, స్మరణీయము, కరణీయము.

ఈషత్, సు, దుస్, లకుఁ బరముగా 'అ' ప్రత్యయము.

ఈషత్+కృ+అ=ఈషత్కరము. సు+కృ+అ=సుకరము.
దుస్+కృ+అ=దుష్కరము, దుర్భరము, దుర్ధరము.

'అవశ్యం' శబ్దమునకు :

అవశ్యకార్యము, అవశ్యకరణీయము, అవశ్యకర్తవ్యము.

భావార్థమున త, తి, అన, అ, ఇకా ప్రత్యయములు.

తి:—కృతి, హృతి, వృతి, వ్యాపృతి, జాగృతి, విస్తృతి.
ఆ+ఋతి=ఆర్తి (చూ. సూ. ౧౪౩)
అన:—కృ+అన=కరణము, హరణము, ఆదరణము, జాగరణము, విస్తరణము.
ఉదాహరణము : (ఉదాహరించు) ఉదహరించు (అసాధువు)

(క) 'కృ' ధాతు కృదంతరూపములు పరమగునేని యథోనిర్దిష్ట తత్తత్పదములకు యథాసంభవముగాఁ దత్తదర్థములందు అంత దీర్ఘము వచ్చును.

సమయ - కరణము=సమయాకరణము (కాలమును గడపుట)
సుఖ - ,, =సుఖాకరణము (సుఖమును గూర్చుట)
ప్రియ - ,, =ప్రియాకరణము (ప్రియమును గూర్చుట)
దుఃఖ - ,, =దుఃఖాకరణము (దుఃఖమును గూర్చుట)
సత్య - ,, =సత్యాకరణము (ప్రతిజ్ఞాతమైన దానినిఁ జెప్పుట.)
భద్ర - ,, =భద్రాకరణము (ముండనము)
మద్ర - ,, =మద్రాకరణము ,,
ద్వితీయ+కృతము=ద్వితీయాకృతము (రెండవచాలు దున్నిన)
తృతీయ+ ,, =తృతీయాకృతము (మూఁడవ ,, )
శంబ+ ,, =శంబాకృతము (దిగదున్ని యెగదున్నిన)
బీజ+ ,, =బీజాకృతము (గూలముతో వంగిన)

(ఖ) గుణశబ్దమంతమందుఁగల సంఖ్యావాచకములకు 'కృ' ధాతు యోగమున గర్షణార్థమున దీర్ఘము వచ్చును.

ద్విగుణ - కృతము=ద్విగుణాకృతము (రెండుసారులు దున్నిన)
త్రిగుణ - ,, =త్రిగుణాకృతము (మూఁడు ,, ,, )

ఈ యెల్లయుదాహరణములందును కరణ, కృత, శబ్దములే చూపఁబడినను ఎల్ల 'కృ' ధాతు కృదంతరూపములు పరమైనను దీర్ఘమువచ్చునని యే యూహింపవలెను.

(ఖ) కరణాధికరణార్థములందును 'అన'(ల్యుట్)ప్రత్యయము వచ్చును.

కృ+అన=కరణము (సాధనము లేక ఇంద్రియము; క్రియతే అనేన) అలంకరణము మొ.
ఆ, స్తృ+అన=ఆస్తరణము (ఆస్తృణ్వంతి అస్మిన్)

౧౫౫. 'అ' ప్రత్యయము (భావఘఞ్) పరమగునేని 'ఋ' కారాంతధాతువుల 'ఋ' కారమునకు బహుళముగా 'ఆర్' ఆదేశము వచ్చును.

ప్ర+కృ+అ=ప్రకారము, వికారము, సంస్కారము (పురుష) కారము, (మనుష్య)కారము, విహారము, విస్తారము, (గులా)గారము, (హారా)తిగారము, (అహం)కారము, వ్యాపారము, జాగరము, (రూ) ఆగరా. (చూ. సూ. ౧౩౯)

(క) బహుళగ్రహణముచేఁ గొన్నియెడల 'అర్' ఆదేశమును, గొన్నియెడల నుభయమును గానవచ్చుచున్నవి.

ఆ - దృ+అ=ఆదరము అవ - సృ+అ=అవసరము
వృ+,,=వరము ప్ర - ,, ,, =ప్రసరము
భృ+,,=భరము, భారము పరి - ,, ,, =పరిసరము
ఉప, సృ+,,=ఉపసరము

(ఖ) 'కృ' ధాతువునకు అ (శ) ప్రత్యయము పరమగునేని 'ఋ'కారమునకు 'రియ్' ఆదేశమును వచ్చును.

కృ+అ=క్రియా (క్రియస్వాధ్యాయులచే స్త్రీ. ౧౦. సూ.)

(గ) కర్మకరణాధికరణార్థములందును అ(ఘఞ్) ప్రత్యయమును 'హార్' ఆదేశమును వచ్చును.

అగ్ర - హృ - అ=అగ్రహారము. (అగ్రం బ్రాహ్మణేభ్యః ... హ్రియతే రాజ... పృథక్క్రియతే (క్షేత్రం) (చూ. సూ. ౬౦౮ క.)

సం - హృ-అ=సంహారము (సంహ్రియంతే ...)

అలం - కృ - ,,=అలంకారము (అలంక్రియతే ...)

అవ - హృ, ,,=అవహారము. (అవహ్రియతే ...)

ఆ - హృ, ,,=ఆహారము. (ఆహ్రియతే ,, )

(ఘ) 'ఆఙ్' పూర్వక 'స్తృ' ధాతువునకు కర్త్రర్థమునను అ(ఘఞ్) ప్రత్యయమును 'ఆర్' ఆదేశమును వచ్చును.

సభాస్తారులు. (సభాం ఆస్తృణ్వంతి)

ఇకా - కృ+ఇకా - కారికా (చూ. సూ. ౧౩౮)

పేరణము

౧౫౬. ఋ, ౠ, కారాంత ధాతువుల ఋ, ౠకారములకు అజాది యకారాది ప్రత్యయములు పరమగునేని 'అర్' ఆదేశమును, (త ప్రత్యయము దక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'అరయి' ఆదేశమును, 'త' ప్రత్యయమునకు ముందు 'అరి' ఆదేశమును వచ్చును.

కృ - కారయిత్వ, కార్యమాణము, కారితము మొ.

(క) 'జాగృ' ధాతువునకు జై ప్రత్యయములు పరమగునేని 'ఋ'కారమునకు అర్, అరయి, అరి, ఆదేశములు వచ్చును.

జాగరయిత్వ, జాగర్యమాణము, జాగరితుండు మొ.

(ఖ) 'ఋ' ధాతువునకు జై ప్రత్యయములు పరమగునేని అర్ప్, అర్పయి, అర్పి, ఆదేశములు వచ్చును.

అర్పయిత్వ, అర్ప్యమాణము, అర్పితము, అర్పణము మొ.

యఙ్జంతములు వ్యవహారమున రావు.

సన్నంతము

హృ - సన్(జిహీర్ష్)+ఉ=జిహీర్షువు

యమాన=జిహీర్ష్యమాణము

,, త=జిహీర్షితము.

అన, ఆ=జిహీర్షణము, జిహీర్షా.

కృ - సన్ (చికీర్ష్ + ఉ=చికీర్షువు.
యమాన=చికీర్ష్యమాణము
త=చికీర్షితము.
అన, అ=చికీర్షణము, చికీర్షా.

స్మృ-సన్ (సుస్మూర్ష్) + ఉ=సుస్మూర్షువు + అమాన సుస్మూర్షమాణుఁడు (చూ. సూ. ౯౦. క) మొ.

(క) కొన్నియెడల ఇచ్ఛార్థమునఁగాక ఆశంకార్థమున 'సన్' ప్రత్యయము వచ్చును.

మృ - సన్ (ముమూర్ష్) + ఉ=ముమూర్షువు (చచ్చునట్లున్నవాఁడు.)

ఋకారాంత ధాతుప్రకరణము సమాప్తము.

---

# ౠకారాంత ధాతు ప్రకరణము

౧. కౄ = చిమ్ము
౨. గౄ = మ్రింగు
౩. జౄ = జీర్ణించు (జ్నా; జ్యాష్) వయోహానిఁ యగు
౪. తౄ = దాఁటు
౫. దౄ = విదళించు
౬. పౄ = నించు
౭. శౄ = హింసించు
౮. స్తౄ = కప్పు (స్త్రాఞ్)

## ౧. పరస్మైపదములు

కౄ (కిర్) + అత్ = కిరత్
గౄ (గిర్) + ,, = గిరత్
జౄ (జీర్య్, జర్, జౄణ్) అత్ = జీర్యత్, జరత్, జౄణత్
తౄ (తర్) ,, = తరత్
శౄ (శౄణ్) ,, = శౄణత్
పౄ (పిపౄ) ,, = పిప్రత్

## ౨. ఆత్మనేపదములు

(క) 'అప' పూర్వక 'కౄ' ధాతు వాత్మనేపద మగును. 'అప' కు స(సుట్) కారాగమము వచ్చును.

అప - కౄ (అపస్కిరమ్) + ఆన=అపస్కిరమాణము.

## ౩. ఉభయపదములు

దౄ (దౄణ్) అత్, ఆన = దౄణత్, దౄణానము
స్తౄ (స్తౄణ్) ,, ,, = స్తౄణత్, స్తౄణానము
కర్త్రర్థమున అక, తృ, ప్రత్యయములు.

తౄ + అక=తారకము. (చూ. సూ. ౧౩౮)
వి, దౄ + ,, =విదారకము.
తౄ + తృ =తరీతృ, తరితృ (చూ. సూ. ౧౮౭)
జౄ + ,, =జరీతృ, జరితృ.

(క) కర్త్రర్థమున కృ, గృ, ధాతువుల 'ఋ'కారమునకు 'ఇర్', 'ఇల్', ప్రత్యయములు వచ్చును.

కృ - కిరము. గృ - గిలము, తిమింగిలము.

(ఖ) కర్మవాచకము లగు పుర, భగ, పదము లుపపదములుగాఁగల ప్రసిద్ధార్థక దృ (దార్) ధాతువునకు అ(ఖచ్) ప్రత్యయమును, ఉపధాహ్రస్వమును, ఉపపదము నకు మకారాగమమును వచ్చును. ఉపధ యనఁగాఁ జివరియక్షరమునకుఁ బూర్వాక్షరము.

పుర - దార్ - అ = పురందరుఁడు (పురము లను నాశము చే)

భగ - ,, - ,, = భగందరము (భగము నాశము చేయు రోగము)

తాచ్ఛీల్యార్థమున ఇక్ ప్రత్యయము.

ఉత్ + తృ + ఇక్ = ఉత్తారిక్

వి - స్తృ ,, - విస్తారిక్

ఉత్ - గృ ,, = ఉద్గారిక్

(క) 'శృ' ధాతువునకు విశేషమును బరికింపునది.

శృ+ఆరు=శరారువు.

తుకామ, తుమనస్, ప్రత్యయములు.

తృ - తుకామ = తరీతుకాముఁడు, తరితుకాముఁడు

,, - తుమనః - తరీతుమనస్కుఁడు, తరితుమనస్కుఁడు

(క) 'సాగరం తర్తుకామస్య' అ, అరి, అరీ, ఆదేశములు లేకయుఁ బ్రయుక్తమై యున్నది.

కర్త్రర్థమున 'త' ప్రత్యయము.

౧౫౭. 'ౠ'కారాంత ధాతువుల 'ౠ'కారమునకు త, తి, యమాన, ప్రత్యయములు పరమగునేని 'ఈర్' ఆదేశమగును.

౧౫౮. 'ౠ'కారాంతములకుఁ బరమైన త, తి, ప్రత్యయముల 'త'కారము నకార మగును.

జౄ - త - జీర్ - న - జీర్ణము, ప్రదీర్ణము (చూ. సూ. ౧౫.

కర్త్రర్థక భవిష్యత్కాలమున స్యత్, స్యమాన, ప్రత్యయములు.

తరీష్యత్, తరిష్యత్; తరీష్యమాణము, తరిష్యమాణము

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము.

తౄ - యమాన = తీర్యమాణము (చూ. సూ. ౧౫౭)

ఉత్ - గౄ - యమాన = ఉద్గీర్యమాణము.

౧౫౯. 'పౄ' ధాతువునకు త, తి, యమాన, ప్రత్యయములు పరమగునేని 'ౠ' కారమునకు 'ఊర్' ఆదేశము వచ్చును. 'త' కారము నకారము గాదు.

పౄ - యమాన=పూర్యమాణము

కర్మార్థక 'త' ప్రత్యయము.

తౄ - త = తీర్ణము, అవతీర్ణము, సంతీర్ణము, ఉత్తీర్ణము
దౄ - ,, = దీర్ణము, విదీర్ణము
స్తౄ - ,, = స్తీర్ణము, విస్తీర్ణము
కౄ - ,, = కీర్ణము, సంకీర్ణము, ఉత్కీర్ణము, ప్రకీర్ణము
గౄ - ,, = గీర్ణము, ఉద్గీర్ణము, నిగీర్ణము
శౄ - ,, = శీర్ణము, విశీర్ణము
పౄ - ,, = పూర్తము (ఇష్టాపూర్తములు)

(క) ఉత్తీర్ణాదిపదములకుఁ గర్త్రర్థమునందును వ్యవహారము గలదు.

కర్మార్థక భవిష్యత్కాలమున స్యమాన ప్రత్యయము.

తౄ — , స్యమాన = తరీష్యమాణము, తరిష్యమాణము

అర్హాశక్యాద్యర్థములందు య (ణ్యత్) తవ్య, అనీయ, ప్రత్యయములు.

య: - తౄ - య=తార్యము (చూ. సూ. ౧౩౭); దౄ - య=దార్యము

(క) య (క్యప్) ప్రత్యయము పరమగునేని నఞ్ పూర్వక 'జౄ' ధాతువునకు 'సంగతము' అనునర్థమున 'అర్' ఆదేశము వచ్చును.

అ - జౄ - య - అజర్యమగు, సంగతము (జీర్ణింపని అనఁగా నశింపని స్నేహము)
తవ్య: తౄ - తవ్య=తరీతవ్యము, తరితవ్యము.

౧౬౦. 'ౠ'కారాంతముల 'ౠ'కారమునకు అన, అ (అప్, ఖల్) అనీయ, ఆ, ప్రత్యయములు పరమగునేని 'అర్' ఆదేశమగును.

తౄ - అనీయ=తరణీయము, నిగరణీయము

ఈషత్, సు, దుస్, వీనికి బరముగా 'అ' (ఖల్) ప్రత్యయము.

దుస్ - తౄ - అ = దుస్తరము. సు - తౄ - అ=సుతరము.

'అవశ్యం' శబ్దమునకు:

అవశ్యతార్యము, అవశ్యతరణీయము, అవశ్యతరీతవ్యము, అవశ్యతరితవ్యము.

భావార్థమున త, తి, అన, అ (అప్), ఆ(అజ్), ఇకా, ప్రత్యయములు.

తి: తౄ - తి=తీర్ణి (చూ. సూ. ౧౫౪ - ౧౫౮)
దౄ - ,, = దీర్ణి
గౄ - తి = గీర్ణి
జౄ - ,, = జీర్ణి
పౄ - ,, = పూర్తి

ఉజ్జీగ్రియ యును వ్యవహారము గలదు.

అ:-త్రైా+అ=[illegible]ము. అ, స్త్రా+అ [illegible]

అ:-ద్రా+అ=ద[illegible]ము క్రా+అ=కరము. [illegible], క్రా+అ=[illegible]

(క) అనాక్రోశ నిర్దిష్టార్థములందు ఉత్, [illegible], పూర్వక 'క్రా' 'గ్రా' ధాతువులకు అ(ఘఞ్) ప్రత్యయము పరమగునే 'ఆర్' ఆదేశము వచ్చును.

ఉత్+క్రా - అ=ఉత్కారము ([illegible])

ని ,, ,, =నిగారము ,,

ఉత్ - గ్రా ,, =ఉద్గారము ,, ([illegible])

ని ,, ,, =నిగారము ,,

'[illegible]' అను స్థలమున [illegible] [illegible] ఘంటువునం గలదు.

(ఖ) భిన్నార్థములందు ఉత్కారము, [illegible] మొదలగు [illegible].

(గ) 'వి' పూర్వక 'స్త్రా' ధాతువునకు అశబ్దవిషయము 'ఆర్' ఆదేశము వచ్చును.

వి - స్త్రా - అ=విస్తారము ([illegible])

ప్రం, వి - స్త్రా ,,=ప్రవిస్తరము ([illegible])

అతి ,, ,, ,,=అతివిస్తరము.

గుణవిస్తరపద మసాధువు - గుణవిస్తారము సాధువు.

కం. మదిలో (1) దపలి [illegible] ప్రమోదప స్తరము. [illegible]సభాపా[illegible]. ఇవియు నసాధువే.

(ఘ) 'అవ' పూర్వక త్రా, స్త్రా, ధాతువులకుం [illegible]ర్థమునను అ (ఘఞ్) ప్రత్యయమును [illegible] 'ఆర్' ఆదేశమును వచ్చును.

అవ = త్రా అ = అవతారము ([illegible])

,, - స్త్రా అ - అవస్తారము ([illegible] ,, )

భిన్నార్థమున అవతరము, (దిగుట) అవస్తరము అని యుండవలెను; కానీ లోకమున 'కృష్ణావతరము, రామావతరము' అని యీవిధముగా నుండవలసి యుండంగా అవతారము అని వ్యవహరించుచున్నారు. ప్రభావతీ ప్రద్యుమ్నమున 'గంగావతరాదినాటకములాడె ననేకము లచ్చలంబుగన్' అవతరశబ్దమే ప్రయుక్తమై యున్నది.

అ:— జ్రా + అ = [illegible] ([illegible])

[illegible]: — త్రా + [illegible] ([illegible])

## ప్రేరణము

త్రా -- [illegible]యిత్వ. [illegible], [illegible], [illegible]. ([illegible])

(క) 'జ్రా' కు విశేషము

జారయిత్వ, జరయిత్వ [illegible].

(ఖ) ప్రేరణార్థక ద్రా (పారి), జ్రా (జాఱ్), ధాతువులకు స్త్ర్యర్థమున 'అ' (ఘఞ్) ప్రత్యయమును 'ణిచ్' కు 'ఆప' ఆదేశమును వచ్చును.

ద్రా — దాపః (పారదరింపుట)

జ్రా అ = జాపః (జాగ్రత్తగా నడిపించుట)

ఘఞ్జంతములు స్త్రీలింగములు గావు.

సన్నంతము

తృ్రా సన్ (తితిక్ష) ! అ = తితిక్షావు

మాసఃది = తితీర్షయామా ము

తి + తితీర్షితము

అః, ఆ, = తితీర్ష ము; తితిక్షా

(క) 'ధేట్' ప్రభృతి 'ఏ'కారాంత ధాతువులును, 'గై' ప్రభృతి 'ఐ'కారాంత ధాతువులును, 'దో' ప్రభృతి 'ఓ'కారాంత ధాతువులును, కృత్ప్రత్యయములు చేరినపుడు 'ఆ'కారాంతము లగును. కాన నవి 'ఆ'కారాంత ధాతుప్రకరణముననే చూపఁబడినవి.

ఆకారాంత ధాతుప్రకరణము సమాప్తము.

---

## 8. కవర్గాంత ధాతుప్రకరణము (సేట్ధాతువులు)

౧. అంక — మచ్చవేయు (అకి)

౨. చక — భయపడు

3. టంక = అంటించు (టకి)

౪. టీక = పోవు (టీకృ)

౫. ఆ, ఢౌక = సంచరించు (ఢౌకృ)

౬. తర్క — ఊహించు

౭ లోక = చూచు (లోకృ)

౮. శక = సమర్థమగు (శ్కౄ)

౯. శంక = శంకించు (శకి)

౧౦. శ్లోక = కూర్చు (శ్లోకృ)

౧౧. బుక్క — మొఱుగు

౧౨. ప్ర, ఇంఖ = ఊఁగు (ఇఖి)

౧3. రింఖ = దుముకు (రిఖి)

౧౪. లిఖ = (వ్రాయు, గీయు)

౧౫. అంగ = పోవు (అగి)

౧౬. రంగ ప్రకాశించు (రగి)

౧౭. రింగ = ప్రాఁకు (రిగి)

౧౮. లగ = తగులుకొను

౧౯. మార్గ = వెదకు

౨౦. మృగ = ,,

౨౧. ఆ, లింగ = కౌగిలించు (లిగి)

౨౨. వల్గ = దూఁకు

౨3 స్థగ = కప్పు

౨౪. లంఘు — దూఁకు; లంఘనముచేయు (లఘి)

౨౫. శ్లాఘు = పొగడు

౨౬. ఉత్, లాఘు = తేఱుకొను (వ్యాధినుండి) (లాఘృ)

(క) ఎల్లహలంత ధాతువులమీఁది తుది 'అ'కారము ఉచ్చారణార్థము. ప్రత్యయములు చేరునపు డది లోపించును.

## ౧. పరస్మైపదములు

అంగ్ + అత్ = అంగత్ లగ్ + అత్ = లగత్
ప్రేంఖ్ ,, = ప్రేంఖత్ లిఖ్ ,, = లిఖత్
రింఖ్ ,, = రింఖత్ ఆ, లింగ్ ,, = ఆ, లింగత్
రంగ్ ,, = రంగత్ వల్గ్ ,, = వల్గత్
రింగ్ ,, = రింగత్ శక్ (శక్నువ్) ,, = శక్నువత్
బుక్క్ + అత్ = బుక్కత్
స్థగ ,, = స్థగత్ (గూ. స్థగయత్)

## ౨. ఆత్మనేపదములు

చక్ (చకమ్) + ఆన = చకమానుఁడు.
ఆ, టీక్ (టీకమ్) ,, ఆ, టీకమానము.
ఆ, ఢౌక్ (ఢౌకమ్),, ఆ ఢౌకమానము.
వికటకూటకోటివిటంకశృంగాటకాఢౌకమానజరదిందుబింబ (మను)
మృగ్ (మృగయమ్) ,, = మృగయమాణుఁడు.
శంక్ (శంకమ్) ,, = శంకమానుఁడు.
శ్లాఘ్ (శ్లాఘమ్) ,, = శ్లాఘమానుఁడు.
ఉల్లాఘ్, (లాఘమ్) ,, = ఉల్లాఘమానుఁడు.
శ్లోక్ (శ్లోకమ్) ,, = శ్లోకమానుఁడు.

## ౩. ఉభయపదములు

తర్క్ (తర్కయ్, తర్కయమ్) అత్, ఆన = తర్కయత్, తర్కయమాణుఁడు.
మార్గ్ (మార్గ-మార్గయ్, మార్గయమ్) ,, ,, = మార్గత్, మార్గయత్, మార్గయమాణము.
టంక్ (టంక్, టంకయ్, టంకయమ్) ,, = టంకత్, టంకయత్, టంకయమానము.
లోక్ (లోకయ్, లోకయమ్, లోకమ్) ,, = లోకయత్, లోకయమానము. లోకమానము.
లంఘ్ (లంఘయ్, లంఘయమ్, లంఘమ్) ,, = లంఘయత్, లంఘయమానుఁడు, లంఘమానుఁడు.
అంక్ (అంకయ్, అంకయమ్) ,, = అంకయత్, అంకయమానుఁడు, అంకమానుఁడు.

అక, తృ, ప్రత్యయములు.

మార్గ్ +అక = మార్గకుఁడు; శ్లాఘ్ + అక = శ్లాఘకుఁడు

౧౬౧. అక, ఇన్, య (ణ్యత్) అమ్, ఇకా, ప్రత్యయములు వరమగునేని ఉపధా 'అ' కారమునకు దీర్ఘము వచ్చును.

శక్ +అక = శాకకుఁడు; చక్ +అక = చాకకుఁడు.

(క) లోకవ్యవహారమున నిట్టివిలేకున్నను సంప్రదాయానుసారముగా వ్రాయఁబడెను.

౧౬౨. ఇ, ఉ, ఋకారము లుపధలుగాఁ గల ధాతువులకు అక, అన, అనా, అయ్, అయి, అమ్, ఇన్, ఇకా, అనీయ, య, త్ర, ప్రత్యయములును, కేవలములును ఇకారాగమ పూర్వకములును నగు తృ, తుకామ, తుమనః, స్యత్, స్యమాన, తవ్య, ప్రత్యయములును, భావార్థక అ (ఘఞ్) ప్రత్యయమును, కృచ్ఛ్రా కృచ్ఛ్రార్థక అ (ఖల్) ప్రత్యయమును బరమగునేని ఉపధకు గుణము వచ్చును.

(క) ఇ, ఉ, ఋ, వర్ణములకుఁ గ్రమముగా ఏ, ఓ, అర్, వర్ణములు వచ్చుట గుణ మనఁబడును.

లిఖ్ +అక = లేఖకుఁడు

(ఖ) లేఖరి, విలేఖరి, ఇత్యాదు లసాధువులు. ఆంధ్రపదమైన 'లేకరి' శబ్దమున కివి యపభ్రంశరూపములై యుండును.

౧౬౩. 'శక' ధాతువునకుఁ దప్ప 'క' వర్గాంతధాతువుల కన్నింటికిని, టవర్గాంత, అంతస్థాంత, క్షవర్ణాంత ధాతువులకును, ద్వితీయ భాగస్థములగు (సేట్ ధాతువులు) చవర్గాంత, తవర్గాంత, పవర్గాంత, ఊష్మాంత ధాతువులకును బరమైన తృ, తుకామ, తుమనః, త, తవ్య, స్యత్, స్యమాన, ప్రత్యయములకు ముందు 'ఇ' కారాగమము వచ్చును.

శంక్+ఇ+తృ - శంకితృ

లిఖ్ +,,+తృ- లేఖితృ (చూ. పై సూత్రము)

శక్ + తృ - శక్తృ

౧౬౪. త, తి తప్ప మిగిలిన తకారాది సకారాది ప్రత్యములు వరమగునేని 'తర్క్' ధాతువునకు నిత్యముగను, మార్గ, లోక, లంఘ, అంక, టంక, స్థగ ధాతువులకు వికల్పముగను 'అయ్' ఆగమము వచ్చును.

(క) పై సూత్రముచే 'ఇ' కారాగమము వచ్చును.

తర్క్ +అయ్+ఇ+తృ=తర్కయితృ

మార్గ్ + ,, +,,+,,=మార్గయితృ

,, ,, ,,=మార్గితృ

లోకయితృ - లోకితృ. అంకయితృ అంకితృ

లంఘయితృ - లంఘితృ. టంకయితృ - టంకితృ

స్థగయితృ - స్థగితృ

౧౬౫. 'మృగ' ధాతువునకు త, తి తప్ప మిగిలిన తకారాది సకారాది ప్రత్యయములును, ఆ, ప్రత్యయమును బరమగునేని 'అయ్' అంతాగమమగును.

౧౬౬. 'మృగ' ధాతువునకు అజాది ప్రత్యయములు పరమగుచో గుణము రాదు. (౧౬౩.) సూత్రముచే ప్రాప్తమగు గుణము దీనిచే నిషేధింపఁబడినది.

మృగ్+అయ్+ఇ+తృ=మృగయితృ; మృగ్+అక - మృగకుఁడు

౧౬౭. కర్త్రర్థమున 'లిఖ' ధాతువునకు అ, (క) అన ప్రత్యయములు వచ్చును.

లిఖ్+అ=లిఖుఁడు=వ్రాయువాఁడు లిఖ్+అన=లేఖనుఁడు

౧౬౮. కర్మవాచక మువపదముగాఁ గల 'లిఖ' ధాతువునకుఁ గర్త్రర్థమున అ(కర్మణ్యణ్) ప్రత్యయమును, 'లిఖ'కు గుణమును వచ్చును.

హృత్ - లిఖ్ - అ - హృల్లేఖము (హృదయమును గీఱునది)

తాచ్ఛీల్యార్థమున ఇక ప్రత్యయము :

ఆశంకిక, ఉల్లంఘిక, విలేఖిక, గుణశ్లాఘిక

తుకామ, తుమనః ప్రత్యయములు

ఉల్లంఘయితుకాముఁడు, ఉల్లంఘితుకాముఁడు

ఆలింగితుకాముఁడు, ఆలింగితుమనసుఁడు

లేఖితుకాముఁడు, లేఖితుమనసుఁడు

కర్త్రర్థమున 'త' ప్రత్యయము

శక్+త=శక్తుఁడు చక్+ఇ+త=చకితుఁడు

(క) 'ఉత్' పూర్వక 'లాఘ' ధాతురూపము యథాప్రయుక్తముగ గ్రాహ్యము.

ఉల్లాఘ్+త=ఉల్లాఘుఁడు (వ్యాధినుండి తేఱుకొన్నవాఁడు)

భిన్నోపసర్గక మగుచో ప్రోల్లాఘితుఁడు మొ.

కర్త్రర్థక భవిష్యత్కాలమున స్యత్, స్యమాన, ప్రత్యయములు.

లిఖ్+ఇ+స్యత్=లేఖిష్యత్

శ్లాఘ్+,,+స్యమాన=శ్లాఘిష్యమాణుఁడు

మార్గ్ ,, స్యత్, స్యమాన = మార్గిష్యత్, మార్గయిష్యత్ (చూ. సూ. ౧౬౪)

మార్గిష్యమాణము, మార్గయిష్యమాణము ( ,, )

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము.

లిఖ్+యమాన=లిఖ్యమానము, మార్గ్యమాణము, మృగ్యమాణము

తర్క్యమాణము, శ్లాఘ్యమానుఁడు

కర్మార్థమున 'త' ప్రత్యయము.

లిఖితము, అంకితము, శంకితము, మార్గితము, మృగితము, స్థగితము, ప్రలిగితము (౭౫ సూ. ఘ.)

(క) 'లగ' ధాతువునకు విశేషము గమనించునది.

లగ్+త=లగ్నము, లగితము

కర్మార్థక భవిష్యత్కాలమున 'స్యమాన' ప్రత్యయము.

లంఘయిష్యమాణము, లంఘిష్యమాణము, స్పృహయిష్యమాణము, శ్లాఘిష్యమాణము.

అర్హ, శక్యాద్యర్థములందు తవ్య, అనీయ, ప్రత్యయములు :

య:—శంక్యము, తర్క్యము, శ్లాఘ్యము, లేఖ్యము

౧౬౯. 'ఋ' కారోపధ గల ధాతువులకు య (క్యప్) ప్రత్యయము పరమగునేని గుణము రాదు.

స్పృహ్యము

(క) కొన్నియెడల భావార్థమునను 'య' ప్రత్యయము

లేఖ్యము (వ్రాత); ఆలేఖ్యము; లేఖ్యపత్రము

తవ్య:—స్పృహయితవ్యము, మార్గితవ్యము, మార్గయితవ్యము, లేఖితవ్యము

అనీయ.=శ్లాఘనీయము, స్పృహణీయము, మార్గణీయము; ఆలింగనీయము

ఈషత్, సు, దుస్, వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము

దుస్—లిఖ్+అ=దుర్లేఖము (చూ. సూ. ౧౬౭)

సు ,, ,, సులేఖము

దుస్—శక్ ,, దుశ్శకము

సు ,, ,, సుశకము

దుర్లంఘ్యము, దుశ్శక్యము ఇత్యాదు లసాధువులు.

అవశ్యం శబ్దమునకు:—

అవశ్యశంక్యము, అవశ్యశంకితవ్యము, అవశ్యశంకనీయము

భావార్థమున త, తి, అన, అ, ఆ, ఇకా, ప్రత్యయములు

త:—ఆలోకితము, బుద్బుదము

తి:—శక్తి

అన:—అంకనము, స్ఫురణము, నర్తనము, బుక్కనము, ప్రేంఖణము, స్థగనము.

(క) 'లిఖ' కు 'అన' ప్రత్యయము పరమగునపుడు గుణము వికల్పము.
లేఖనము, లిఖనము.

(క) కరణాధికరణార్థములందును 'అన' ప్రత్యయము

అంగనము = ముంగిలి. అంగంతి అస్మిన్ లోక అనేన।

(ఖ) 'ప్ర' కు బరమైన 'అంగన' శబ్ద నకారము ణత్వమును బొందును.

ప్రాంగణము.

అ:— తర్కము; అంకము, లేఖము

(క) కరణాధికరణార్థములందును 'అ' ప్రత్యయము.

అంగ్ + అ = అంగము (అంగతి అనేన)

రంగ్ ,, ,, = రంగము (రంగంతి అస్మిన్ ప్రేక్షకాణాం మనాంసి)

ఆ: — శంకా, శ్లాఘా, చర్చా, టీకా, రింఖా, లంఘా, ప్రేంఖా

మృగ్ — అ = మృగయా (చూ. సూ. ౧౭౫)

ఇకా:— లంఘ్ + ఇకా = లంఘికా, శిఖికా (చూ. సూ. ౧౭౬)

## ప్రేరణము

౧౭౦. ప్రేరణము విషయ మగుచుండఁగా ధాతువుల ఉపధా 'అ' కారమునకు దీర్ఘమును, ఉపధా ఇ, ఉ, ఋ, వర్ణములకు గుణమును వచ్చును. మిగిలిన ఉపధా వర్ణములకు మార్పు రాదు.

లిఖ్ - లేఖ్

౧౭౧. ప్రేరణమున నెల్ల హలంతధాతువులకును (త, దక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'అయి' ఆగమమును, 'త' ప్రత్యయమునకు ముందు 'ఇ' కారాగమమును వచ్చును.

లేఖ్ - అయి + త్వా = లేఖయిత్వా

,, అక = లేఖకుఁడు

,, ఇత = లేఖిత

,, తుకామ, తుమనః :— లేఖయితుకాముఁడు, లేఖయితుమనస్కుఁడు

,, స్యత్, స్యమాన = లేఖయిష్యత్, లేఖయిష్యమాణుఁడు

,, యమాన = లేఖ్యమానము

,, న = లేఖనము

,, స్యమాన = లేఖయిష్యమాణము

,, య = లేఖ్యము

,, తవ్య = లేఖయితవ్యము

,, అనీయ = లేఖనీయము

,, అన = లేఖనము

(క) ఇందుఁ గొన్ని రూపములు (లేఖకుఁడు. మొ.) స్వార్థ ప్రేరణార్థములందు సమానముగా నుండును. ప్రకరణానుసారముగా నర్థమును నిర్ణయించుకొనవలయును.

౧౭౨. 'అయ్' ఆగమమువచ్చు (మృగ, తర్క, ప్రభృతి; చూ-సూ. ౧౬౪) ఉక్త వక్ష్యమాణ ధాతువులకు స్వార్థ ప్రేరణరూపము లొక్క విధముననే యుండును.

| స్వార్థము | | ప్రేరణార్థము |
|---|---|---|
| మృగయిత్వా | — | మృగయిత్వా |
| తర్కయిత్వా | — | తర్కయిత్వా |
| లంఘయిత్వా | | లంఘయిత్వా |

(క) ఇట్టియెడలఁ బ్రకరణానుసారముగా నర్థనిర్ణయము గావించుకొనవలెను. యఙ్జంత ములు వ్యవహారస్థములు గానరావు.

### సన్నంతము

ఆ, లిగి - సన్ (లిలింగిష్) + ఉ = ఆలిలింగిషువు

శానచ్ = ఆలిలింగిషమాణః

ఐ = ఆలిలింగిషితః

క్త, ఆ, = ఆలిలింగిషణము; ఆలిలింగిషా

కవర్గాంత ధాతు ప్రకరణము సమాప్తము.

---

## ౬. చవర్గాంతధాతు ప్రకరణము

### ౧ భాగము. (అనిట్ ధాతువులు)

౧. ముచ = విడుచు (ముచ్)
౨. పచ = వండు (డుపచష్)
౩. వచ = వచించు
౪. అతి, రిచ = అతిశయించు (రిచిర్)
౫. వి, విచ్ = పృథక్కరించు (విచిర్)
౬. సిచ్ = తడుపు (షిచ)
౭. వ్రశ్చ = చెఱచు (వ్రశ్చూ)
౮. ప్రచ్ఛ = అడుగు
౯. వి, అంజ=సూచించు (అంజూ)
౧౦. భంజ = విఱుచు (భంజో)
౧౧. భుజ = భుజించు
౧౨. భుజ = వంకరయగు (భుజో)
౧౩. భజ = సేవించు
౧౪. నిజ = కడుగు (ణిజర్)
౧౫. త్యజ = వదలు
౧౬. మజ్జ = స్నానముసేయు (టుమస్జో)
౧౭. మృజ = తుడుచు (మృజూ)
౧౮. యజ = యజించు
౧౯. యుజ=కూడు (యుజిర్)
౨౦. రంజ =రంజిల్లు
౨౧. రుజ = జబ్బుపడు (రుజో)
౨౨. సంజ = కలియు (షంజ)
౨౩. సృజ = సృజించు
౨౪. స్వంజ=కౌఁగిలించు (షంజ)

### ౧. పరస్మైపదములు

వచ్ + అత్ = వచత్
వ్రశ్చ్(వృశ్చ్) ,, = వృశ్చత్
ప్రచ్ఛ్(పృచ్ఛ్) ,, = పృచ్ఛత్
వి, అంజ్ ,, = వ్యంజత్
భంజ్ ,, = భంజత్
భుజ్ ,, = భుజత్
(వంకరయగుచున్న)
మృజ్ ,, = మృజత్

త్యజ్ + అత్ = త్యజత్
సృజ్ ,, = సృజత్
మజ్జ ,, = మజ్జత్
(మజ్జమానమనిప్రయోగముగలదు)
(మజ్జమానస్య సంసారే (మహాభారతము)
రుజ్ ,, రుజత్.
సంజ్ (సజ్) ,, సజత్

## ౨. ఆత్మనేపదములు

యజ్ (యజమ్) ఆన (శానచ్) = యజమానుఁడు.

స్వంజ్ (స్వజమ్) ,, = స్వజమానుఁడు.

(క) యజధాతు వుభయపదమైనను ఆన (శానచ్) ప్రత్యయము మాత్రమే వచ్చును. కావున నాత్మనేపదములలో నుదాహృతమైనది. భవిష్యదర్థమున దీనికి స్యత్, స్యమాన ప్రత్యయములు రెండును వచ్చును.

## ౩. ఉభయపదములు

| | |
|---|---|
| రంజ్ (రజ్, రజమ్, రజ్య, రజ్యమ్) | అత్, ఆన = రజత్, రజమానము. |
| ,, | ,, ,, రజ్యత్, రజ్యమానము |
| ముచ్ (ముంచ్, ముంచమ్) | ,, ,, = ముంచత్, ముంచమానము |
| పచ్ (పచ్, పచమ్) | అత్, ఆన = పచత్, పచమానము |
| సిచ్ (సించ్, సించమ్) | ,, ,, = సించత్, సించమానము |
| రిచ్ (రించ్) | ,, ,, = రించత్, రించానము |
| విచ్ (వించ్) | ,, ,, = వించత్, వించానము |
| భజ్ (భజ్, భజమ్) | ,, ,, = భజత్, భజమానము |
| భుజ (భుంజ్) | ,, ,, = భుంజత్, భుంజానుఁడు (తినుచున్న) |
| యుజ్ (యుంజ్) | ,, ,, = యుంజత్, యుంజానుఁడు |
| (యుజ్యమ్) | ఆన = యుజ్యమానము |
| (యోజ్, యోజయ్, యోజయమ్) | ,, ,, = యోజత్, యోజయత్, |
| | ,, ,, = యోజయమానుఁడు |
| నిజ్ (నేనిజ్) | ,, ,, = నేనిజత్, నేనిజానుఁడు |

౧౭౩. ఇ, ఉ, కారాంతోపసర్గలకుఁ బరమైన సిచ, స్వంజ, సంజ, ధాతువుల సకారమునకు షత్వము వచ్చును.

అభి – సించత్ = అభిషించత్

పరి స్వజమా = పరిష్వజమానుఁడు

వ్యతి– సజత్ = వ్యతిషజత్

అను ,, = అనుషజత్

౧౭౪. ప్ర, పరా, నిర్, పరి, యీ యుపసర్గలకుఁ బరమైన 'నిజ' ధాతువుయొక్క ప్రథమ 'న' కారమునకు ణత్వము వచ్చును.

నిర్ + నేనిజత్ = నిర్ణేనిజత్; నిర్ణేనిజానుఁడు

అక, తృ, ప్రత్యయములు.

పచ్ + అక = పాచకుఁడు | వచ్ + ,, = వాచకము
సిచ్ + ,, = సేచకుఁడు, పరిషేచకుఁడు | ముచ్ ,, = మోచకము
వి, సృజ్ + ,, = విసర్జకుఁడు | పరిస్వంజ్ + ,, = పరిష్వంజకుఁడు
అభి – సంజ్ + ,, = అభిషంజకుఁడు | నిర్ – నిజ్ + ,, = నిర్ణేజకుఁడు

ప్రచ్ఛ్ + అక = ప్రచ్ఛకుఁడు

(క) పృచ్ఛకపదము పృషోదరాదిపాఠముచే సిద్ధము కావచ్చును.

(ఖ) 'రంజ' ధాతువునకుఁ గ్రియా కుశలార్థమున అక (ష్వుణ్) ప్రత్యయము పరమగు నేని బిందులోపము అగును.

రంజ్ – అక = రజకుఁడు (చాఁకలి): రంజకుఁడు (సంతోషిల్లువాఁడు)

౧౭౫. 'మృజ' ధాతువునకుఁ (కర్త్రర్థక 'అ' (క) ప్రత్యయమును, త, తి, ఆ (ఆఙ్), యును దక్క మిగిలిన) ప్రత్యయములు పరమగు నేని ఉపధా 'ఋ' కారమునకు 'ఆర్' ఆదేశమగును.

(క) 'ఆర్' ఆదేశమునకుఁ బరమైన జకారము య (ణ్యత్) ప్రత్యయము పరమగు నేని 'గ'కార మగును.

మృజ్ – అక = మార్జకుఁడు

౧౭౬. తృ, తుకామ, తుమనః, తవ్య, త, తి, త్ర, స్యత్, స్యమాన ప్రత్యయములు పరమగునేని ఇందలి ధాతువుల చ, జ లకు 'క' వర్ణ మాదేశమగును.

పచ్ + తృ = పక్తృ | సిచ్ + తృ = సేక్తృ, అభిషేక్తృ
త్యజ్ + తృ = త్యక్తృ | భంజ్ + తృ = భంక్తృ
స్వంజ్ + ,, = స్వంక్తృ, పరిష్వంక్తృ | సంజ్ + తృ = సంక్తృ; అభిషంక్తృ

౧౭౭. ప్రచ్ఛ, వ్రశ్చ, యజ, మృజ, సృజ, ధాతువుల చ్ఛ, శ్చ, జ, వర్ణములకు తృ, తుకామ, తుమనః, త, తి, తవ్య, ప్రత్యయములు పరమగు నేని 'ష'కార మాదేశమగును. (స్యత్, స్యమాన, లు పరమగునేని పైసూత్రముచే 'క'కారమే వచ్చును.

(క) 'సృజ' ధాతువునకు (త, తి తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'ఋ'కారమునకు రేఫము వచ్చును.

(ఖ) 'మజ్జ' ధాతువునకు (త, తి తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగు నేని 'జ్జ' కారమునకు అనుస్వారపూర్వక కకారము (ంక్) ఆదేశమగును.

ప్రచ్ఛ్-త్వ = ప్రష్ + త్వ = ప్రష్ట్వ (చూ. సూ. ౫౯)
యజ్ ,, = యష్ ,, = యష్ట్వ ,,
సృజ్ ,, = స్రష్ ,, = స్రష్ట్వ ,,
మజ్జ్ ,, = మంక్ ,, = మంక్త్వ ,,

౧౭౮. వ్రశ్చ, మృజ, అంజ, ధాతువులకుఁ బరమైన (త, తి, తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములకు ముందు 'ఇ' కారాగమము వికల్పముగా వచ్చును.

వ్రశ్చ్ – ఇ + త్వ = వ్రశ్చిత్వ, వ్రష్ట్వ (చూ. సూ. ౧౭౭)
మృజ్ – ,, ,, = మార్జిత్వ, మార్ష్ట్వ (చూ. సూ. ౧౭౬-౧౭౭)
వి, అంజ్ ,, ,, = వ్యంజిత్వ, వ్యంక్త్వ (చూ. సూ. ౧౭౬)

౧౭౯. 'యుజ' ధాతువునకు (త, తి తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'అయ్' ఆగమము వికల్పముగా వచ్చును. ఆగమపక్షమున తకారాది సకారాది ప్రత్యయములకు ముందు 'ఇ' కారాగమము వచ్చును.

యుజ్ - అయ్ + ఇ + త్వ = యోజయిత్వ, యోక్త్వ

౧౮౦. పచాదులకుఁ కర్త్రర్థమున అ (అచ్) ప్రత్యయము వచ్చును. ఇది యాకృతి గణము. దీనికి 'పచాద్యచ్' అని వ్యవహారము.

పచ్ - అ = పచము (పచతీతి)

(క) ఈవిధముగా చర (చరతీతి) చల (చలతీతి) ధర (ధరతీతి) (చూ. సూ. ౧౭౪) ప్రభృతులన్నియు నీగణములోనివే.

౧౮౧. కర్మ కర్త్రర్థమున 'పచ' ధాతువునకు ఏళిమ (కేళిమర్) ప్రత్యయము వచ్చును

పచ్ – ఏళిమ = పచేళిమము (స్వయముగాఁబండిన)
"దదర్శ మాలూరఫలం పచేళిమమ్" (నైషధము)

౧౮౨. కర్మవాచక ముపపదముగాఁ గల 'పచ' ధాతువునకుఁ గర్త్రర్థమున అ(అణ్) ప్రత్యయమును, వికల్పముగా నుపధాదీర్ఘమును, దీర్ఘపక్షమున 'చ' కారమునకు కకారాదేశమును వచ్చును.

శ్వ – పచ్ – అ = శ్వపాకుఁడు, శ్వపచుఁడు
మాంస ,, ,, = మాంసపాకుఁడు, మాంసపచుఁడు

(క) పరిమాణవాచకములగు ప్రస్థ, ముష్టి, ఖారి, మొదలగు పదములును మిత, నఖ, పదములును నుపపదములుగాఁ గల 'పచ' ధాతువునకుఁ గర్త్రర్థమున అ(ఖశ్) ప్రత్యయమును, ఉపపదమునకు మకారాగమమును వచ్చును.

ప్రస్థ – పచ్ – అ = ప్రస్థంపచము, ముష్టింపచుఁడు, (నీవారముష్టింపచుల్) ఖారింపచము, మితంపచము, నఖంపచము (గోరువెచ్చని), అల్పంపచుఁడు (లోభి) మొ.

పచధాతువున కిచ్చట 'కాల్చునది' అని యర్థము.

(ఖ) కర్మవాచక ముపపదముగాఁగల 'ఉత్' పూర్వక 'రుజ' ధాతువునకు అ (ఖశ్) ప్రత్యయమును, ఉపపదమునకు మకారాగమమును వచ్చును.

కూల - ఉత్ - రుజ్ - అ = కూలముద్రుజము (కూలమును బీడించునది)

(గ) 'తుంద' శబ్ద ముపపదముగాఁగల పరిపూర్వక 'మృజ' ధాతువునకు అ (క) ప్రత్యయము వచ్చును.

తుంద-పరిమృజ్ - అ=తుందపరిమృజుఁడు (పొట్టదువ్వుకొనువాఁడు - సోమరి)

౧౮౩. కర్మవాచక ముపపదముగాఁగల 'భజ' ధాతువునకు (కర్త్రర్థమున) క్విప్ప్రత్యయమును ఉపధాదీర్ఘమును వచ్చును.

(క) క్విప్ప్రత్యయము వచ్చినపుడు ధాత్వంత చ, జ, లకు క, కారము వచ్చును.

అంశ - భజ్=అంశభాక్.

(ఖ) ముచ, భుజ, యుజ, ధాతువులకుఁ కర్త్రర్థమునఁ గ్విప్ప్రత్యయము వచ్చును.

జలముక్, మాంసభుక్, భాగ్యయుక్.

(గ) కర్మార్థమునను కర్త్రర్థమునను 'వచ' కుఁ గ్విప్ప్రత్యయమును ఉపధయొక్క 'అ'కారమునకు దీర్ఘమును వచ్చును.

వాక్ (ఉచ్యతే ఇతివాక్), సువాక్ (సుష్ఠు వక్తీతి సువాక్)

(ఘ) 'సృజ, మృజ, వ్రశ్చ' ధాతువులకుఁ గ్విప్ప్రత్యయమును 'జ,శ్చ' వర్ణములకు 'ట' కారమును వచ్చును. 'వ్రశ్చ' యొక్క రేఫమునకు 'ఋ' కారము వచ్చును.

విశ్వసృట్, పరిమృట్, సువృట్

(ఙ) 'సృజ'కుఁ గర్మార్థమునను గ్విప్ప్రత్యయమును 'ఋ' కు రేఫమును వచ్చును.

స్రక్ (సృజతే ఇతి)

(చ) 'ఋతు' పదపూర్వక 'యజ'కుఁ గ్విప్ప్రత్యయమును 'య'కారమునకు ఇకారమును వచ్చును.

ఋతు - యజ్=ఋతు - ఇక్=ఋత్విక్

(ఛ) 'ఋతు' భిన్నోపపదకమును, కేవలము నగు 'యజ'కు క్విప్ప్రత్యయము వచ్చునేని 'య'కారమునకు 'ఇ' కారమును 'జ' కారమునకు 'ట' కారమును వచ్చును.

యజ్ - ఇట్; దేవేట్ (దేవుని యజించువాఁడు).

(జ) ఇందలి స్రక్, ఋత్విక్, యుక్, పదములు 'క్విన్' ప్రత్యయాంతము లనియును, అంశభాక్ పదము 'ణ్వి' ప్రత్యయాంతమనియును సిద్ధాంతకౌముది. కానీ సౌలభ్యమునకై యన్నింటికిని క్విప్ప్రత్యయమే యిటఁ జెప్పఁబడినది.

(మూ. సూ. ౬-౨. ౫)

౧౮౪. 'అను'పూర్వక 'వచ'ధాతువునకుఁ గర్త్రర్థమున భూతార్థమున ఆన (కానచ్) ప్రత్యయమును, వకారమునకు 'ఉ' కారమును వచ్చును.

అను - వచ్ - ఆన = అను - ఉచ్ - ఆన = అనూచానుఁడు (వేదముయొక్క అనువచనము జేసినవాఁడు)

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము.

గుణ - వచ్ - ఇన్ = గుణవాచిన్ ఉష్ణ - భుజ్ ,, =ఉష్ణభోజిన్

అభి - సిచ్ - ,, = అభిషేచిన్ స్పృహా - స్పృజ్ ,, =స్పృహాస్పర్శిన్ (దా. సూ. ౧౭౫)

౧౮౫. 'ఇన్' ప్రత్యయము పరమగునేని త్యజ, యుజ, భజ, సృజ, విచ, రంజ ధాతువుల చ, జ, లకుఁ గ్రమముగా క, గ,లు వచ్చును. వీనిని 'ఘినుణ్ణంతము' లందురు.

త్యజ్+ఇన్=త్యాగిన్, యోగిన్, భాగిన్, సంసర్గిన్, వివేకిన్.

(క) 'రంజ'ధాతువునకు భావార్థక, కరణార్థక 'అ' (ఘఞ్) ప్రత్యయమును 'ఇన్' ప్రత్యయమును బరమగునేని అనుస్వారలోప మగును.

రంజ్ - ఇన్ = రాగిన్, (ఉపధాదీర్ఘము)

(ఖ) భోగిన్, వ్యాసంగిన్ మొదలగునవి తద్ధితమైన మత్వర్థక 'ఇన్' ప్రత్యయాంతములు.

(గ) తాచ్ఛీల్యార్థమున నీక్రింది ధాతువుల రూపవిశేషములు గాంచునది.

ఉత్ - పచ్ - ఇష్ణు = ఉత్పచిష్ణువు.

భంజ్ - ఉర (ఘురచ్) భంగురము.

(ఘ) కర్మకర్తృ, కర్త్రర్థములందును భంగురశబ్దము ప్రయుక్తమై యున్నది.

భంగుర మగు ప్రీతి (స్వయముగా భగ్నమగుప్రీతి - కర్మకర్త్రర్థకము)

మానభంగురము (మానమును భగ్నముఁజేయునది - కర్త్రర్థకము)

(ఙ) కరణవాచక ముపపదముగాఁగల 'యజ' ధాతువునకు భూతార్థమున 'ఇన్' ప్రత్యయము వచ్చును. కేవల యజధాతువునకు 'వన్' (జ్వనిప్) ప్రత్యయము వచ్చును.

సోమ - యజ్ - ఇన్=సోమయాజిన్ (సోమేన ఇష్టవాన్)

యజ్ +వన్ - యజ్వన్ (తిక్కయజ్వ)

**తుకామ, తుమనః ప్రత్యయములు**

పచ్ - తుకామ, తుమనః =పక్తుకాముఁడు; పక్తుమనసుఁడు.

త్యజ్ ,, త్యక్తుకాముఁడు, త్యక్తుమనసుఁడు

రంజ్ ,, రంక్తుకాముఁడు, రంక్తుమనసుఁడు

ప్రచ్ఛ్ ,, ప్రష్టుకాముఁడు, ప్రష్టుమనసుఁడు

సృజ్ - తుం మ్, తుమనః - స్రష్టుకాముఁడు, స్రష్టుమనసుఁడు
యుజ్ ,, యోజయితుకాముఁడు, యోక్తుకాముఁడు,
యోజయితుమనసుఁడు, యోక్తుమనసుఁడు
మజ్జ్ ,, మంక్తుకాముఁడు, మంక్తుమనసుఁడు
వి,అంజ్ ,, వ్యంజితుకాముఁడు, వ్యంక్తుకాముఁడు,
వ్యంజితుమనసుఁడు, వ్యంక్తుమనసుఁడు

అకర్మక ధాతువులకు, కర్త్రర్థమున 'త' ప్రత్యయము.

(క) 'త' ప్రత్యయము పరమగునెడల నీ క్రింది ధాతువుల రూపములు యథా ప్రయుక్తముగ గ్రాహ్యములు.

రుజ్ + త = రుగ్ణము మజ్జ్ + త = మగ్నము, ఉన్మగ్నము, నిర్మగ్నము
భంజ్ + త = భగ్నము భుజ్ + ,, - భుగ్నము (వంకరతిరిగిన)
ప్రమగ్నము (౭౧. సూ. ఘ.)

(ఖ) 'రుగ్నత' యనరాదు. రుగ్ణత యనవలెను.

భవిష్యదర్థమున స్యత్, స్యమాన, ప్రత్యయములు

ముచ్ - స్యత్ - స్యమాన = మోక్ష్యత్ - మోక్ష్యమాణము
వ్రశ్చ - ,, = వ్రశ్చిష్యత్, వ్రక్ష్యత్
మృజ్ - ,, = మార్జిష్యత్, మార్క్ష్యత్
సృజ్ - ,, = స్రక్ష్యత్
యజ్ - ,, = యక్ష్యత్, యక్ష్యమాణము
మజ్జ్ - ,, = మంక్ష్యత్
ప్రచ్ఛ - ,, = ప్రక్ష్యత్

౧౮౬. యుజ, సిచ, వచ, ధాతువులకుఁ గరణార్థమున 'త్ర' ప్రత్యయము వచ్చును.

యుజ్ - త్ర = యోక్త్రము. (కొరడా) (చూ. సూ. ౧౬౨)
సిచ్ - ,, = సేక్త్రము. వచ - ,, = వక్త్రము.

యమాన ప్రత్యయము.

పచ్యమానము, త్యజ్యమానము, భుజ్యమానము

(క) ఈ క్రింది ధాతువులకు 'యమాన' ప్రత్యయము పరమగునేని విశేషముఁ బరికించునది.

ప్రచ్ఛ + యమాన = పృచ్ఛ్యమానము. వ్రశ్చ ,, = వృశ్చ్యమానము.
వచ్ + యమాన = ఉచ్యమానము. యజ్ ,, = ఇజ్యమానము.

౧౮౭. యమాన, త, తి, ప్రత్యయములు పరమగునేని రంజ, స్వంజ, సంజ, అంజ, భంజ, ధాతువుల యనుస్వారమునకు లోపము వచ్చును.

రంజ్ + యమాన = రజ్యమానము, స్వజ్యమానము (పరిష్వజ్యమానము)

ఆసజ్యమానము, వ్యజ్యమానము, భజ్యమానము

కర్మార్థమున 'త' ప్రత్యయము.

సిచ్ - త = సిక్తము, అభిషిక్తము, భుక్తము, ముక్తము.

(క) పూజార్థక 'సు'కుఁ బరమైనచో షత్వము రాదు. నింద్యార్థక 'సు'కుఁ బరమైన షత్వము వచ్చును.

సుసిక్తము; సుషిక్తము.

రంజ్ + తి = రక్తము.

స్వంజ్ ,, = స్వక్తము, పరిష్వక్తము.

సంజ్ ,, = సక్తము, విషక్తము.

వి, అంజ్ ,, = వ్యక్తము.

అభి – అంజ్ ,, = అభ్యక్తము.

మృజ ,, = మృష్టము. (మృజితమనియు, ఆస్తినిఘంటువు)

సృజ్ ,, = సృష్టము

నిజ్ ,, = నిక్తము, నిర్ణిక్తము.

భజ్ ,, = భక్తము.

(ఖ) ఈ క్రింది ధాతువులకు 'త' ప్రత్యయము పరమగునేని రూపములు యథా ప్రయుక్తముగ గ్రాహ్యములు.

ప్రిచ్ఛ - త = పృష్టము. యజ్ - త = ఇష్టము.

వ్రిశ్చ ,, = వృక్ణము. పచ్ ,, = పక్వము.

వచ్ ,, = ఉక్తము. యుజ్ ,, = యుక్తము, యోజితము.

కర్మార్థక భవిష్యత్కాలమున 'స్యమాన' ప్రత్యయము.

పచ్ స్యమాన = పక్ష్యమాణము.

సిచ్ ,, సేక్ష్యమాణము, అభిషేక్ష్యమాణము.

భుజ్ ,, భోక్ష్యమాణము.

స్వజ్ ,, స్వంక్ష్యమాణము, పరిష్వంక్ష్యమాణము.

ప్రిచ్ఛ్ ,, ప్రక్ష్యమాణము.

యజ్ ,, యక్ష్యమాణము.

సృజ్ ,, స్రక్ష్యమాణము.

మృజ్ ,, మార్జిష్యమాణము, మార్క్ష్యమాణము.

వ్రశ్చ్ ,, వ్రశ్చిష్యమాణము, వ్రక్ష్యమాణము.

యుజ్ ,, యోజయిష్యమాణము, యోక్ష్యమాణము.

అర్హాశక్యార్థములందు య, తవ్య, అనీయ, ప్రత్యయములు.

య;— త్యజ్ - య = త్యాజ్యము. (చూ. ౧౬౧. సూ.)

యజ్ - ,, యాజ్యము.

ప్రచ్ఛ ,, ప్రచ్ఛ్యము.

సృజ ,, సృజ్యము, (చూ. సూ. ౧౬౯)

(క) 'మృజ' ధాతువునకు య (ణ్యత్, క్యప్) ప్రత్యయము పరమగునేని వికల్పముగా ఉపధకు 'ఆర్' ఆదేశము వచ్చును.

మృజ్ - య = మార్గ్యము. (చూ. సూ. ౧౭౪ (క) మృజ్యము.

(ఖ) అధోదర్శితధాతువులకు య (ణ్యత్) ప్రత్యయము పరమగునేని నిర్దిష్టార్థములందు చ, జ, లకు క, గ, లు వచ్చుటయు భిన్నార్థమున రాకుంటయు గమనించునది.

వచ్ - య = వాక్యము (శబ్దసమూహమునకు సంజ్ఞ)

,, ,, వాచ్యము (చెప్పఁదగినది)

భుజ్ ,, భోగ్యము (అనుభవింపఁదగినది.)

,, ,, భోజ్యము = (భక్ష్యము)

యుంజ్-య యోగ్యము (అనుకూలమైనది.)

ప్ర ,, ,, ప్రయోజ్యుఁడు (భృత్యుఁడు.)

ని, ,, ,, నియోజ్యుఁడు, ,,

,, ,, యుగ్యము. (వాహనము, ఇట గుణమును రాదు.)

(గ) ఈ క్రింది ధాతువులకు 'య' ప్రత్యయము పరమగునేని అర్హాశక్యార్థములందు చ, జ, లు, క, గ, లగును. ఆవశ్యకార్థమునఁ గావు.

| ధాతువు | అర్హాశక్యములు | | అవశ్య మర్హాశక్యములు |
|---|---|---|---|
| పచ్ | + య = పాక్యము | — | పాచ్యము |
| సిచ్ | ,, = సేక్యము | — | సేచ్యము |
| ముచ్ | ,, = మోక్యము | — | మోచ్యము |
| అతి, రిచ్ | ,, = అతిరేక్యము | — | అతిరేచ్యము |
| వి, విచ్ | ,, = వివేక్యము | — | వివేచ్యము |
| నిర్, నిజ్ | ,, = నిర్ణేగ్యము | — | నిర్ణేజ్యము |
| అను, రంజ్ | ,, = అనురంగ్యము | — | అనురంజ్యము |
| పరి, స్వంజ్ | ,, = పరిష్వంగ్యము | — | పరిష్వంజ్యము |
| వ్యతి, సంజ్ | ,, = వ్యతిషంగ్యము | — | వ్యతిషంజ్యము |
| వి, అంజ్ | ,, = వ్యంగ్యము | — | వ్యంజ్యము |
| అభి, యుంజ్ | ,, = అభియుంగ్యము | — | అభియుంజ్యము |
| భంజ్ | ,, = భంగ్యము | — | భంజ్యము |
| రుజ్ | ,, = రోగ్యము | — | రోజ్యము |
| భజ్ | ,, = భాగ్యము | — | భాజ్యము |

(ఘ) అర్హాశక్యార్థములందు వ్రశ్చ, మజ్జ, ధాతువులకును క, గ, లు వచ్చును. వచ్చినపుడు శ, జ, లు, స, ది లుగా మారును.

వ్రశ్చ్ - య - వ్రస్క్యము (గా) వ్రశ్చ్యము
మజ్జ - ,, మద్గ్యము మజ్జ్యము

(జ) 'యజ' ధాతువునకు భావార్థమునందును య (క్యప్) ప్రత్యయమును 'యజ' యొక్క 'య'కారమునకు 'ఇ'కారమును వచ్చును

యజ్ - య = ఇజ్యా

(చ) 'కృష్ట' (దున్నిన నేల) శబ్దపూర్వకమగు 'పచ' ధాతువునకు కర్మణి అర్థమున 'య' (క్యప్) ప్రత్యయము వచ్చును.

కృష్టపచ్యములు = దున్నిన నేలలో స్వయముగా పండినవి. ధాన్యములు మొ.

తవ్య:—త్యజ్ - తవ్య = త్యక్తవ్యము
సిచ ,, = సేక్తవ్యము
ముచ్ ,, = మోక్తవ్యము
యుజ్ ,, = యోజయితవ్యము, యోక్తవ్యము
పరి, ష్వంజ్ ,, = పరిష్వంక్తవ్యము
రంజ్ ,, = రంక్తవ్యము
ప్రిచ్ఛ ,, = ప్రష్టవ్యము
వ్రిశ్చ ,, = వ్రిశ్చితవ్యము, వ్రిష్టవ్యము
స్పృశ్ ,, = స్పేష్టవ్యము
మృజ్ ,, = మార్జితవ్యము, మార్ష్టవ్యము
వ్యంజ్ ,, = వ్యంజితవ్యము, వ్యంక్తవ్యము
మజ్ ,, = మంక్తవ్యము
యజ్ ,, = యష్టవ్యము

అనీయ:— వచనీయము, అభిషేచనీయము, భోజనీయము, విసర్జనీయము, రంజనీయము, భంజనీయము, మజ్జనీయము.

ఈషత్, సు, దుస్, వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము.

దుస్ + ముచ్ + అ = దుర్మోచము (చూ. సూ. ౧౬-౨)
దుర్వచము, సువచము, దుస్త్యజము, సుత్యజము మొ.

భావార్థమున త, తి, అన, అనా, అ, ఆ, న, (నజ్) ఇకా, ప్రత్యయములు.

త:—రంజ్ - త = రక్తము. (చూ. సూ. ౧౭-౭. క)
యజ్ - ,, = ఇష్టము ,, ,, ఖ)
వచ్ - ,, = ఉక్తము సు + ఉక్తము = సూక్తము.

(క) కర్మార్థక 'త' ప్రత్యయ, కర్త్రర్థక 'త' ప్రత్యయ, భావార్థక 'త' ప్రత్యయ రూపము లౌకవిధముగానే యుండును.

ఉ:—పచ్ - తి = పక్తి, ముక్తి, భుక్తి, వివిక్తి, సృష్టి, మృష్టి.
రంజ్ - ,, = రక్తి. (చూ. సూ. ౧౮౩)
స్వంజ్ ,, = స్వక్తి ,, భంజ్ ,, = భక్తి, ,,
ఆ, సంజ్ ,, = ఆసక్తి. ,, వి, అంజ్ ,, = వ్యక్తి, ,,

(క) ఈ క్రింది ధాతువులరూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు
యజ్ + తి = ఇష్టి   వ్రశ్చ్ ,, = వృష్టి
ప్రచ్ఛ్ ,, = పృష్టి   మజ్ ,, = మక్తి
వచ్ ,, = ఉక్తి   సూక్తి (సు + ఉక్తి).

అన:—సిచ్ + అన = సేచనము, అభిషేచనము
(సించన మనియుఁ గలదు. "యథా శిరో ర్మూలనిషించనేన...)
నిర్, నిజ + అన = నిర్ణేజనము
యుజ ,, = యోజనము. (యోచనపద మసాధువు)
సృజ్ ,, = విసర్జనము. సృజనమనియు స్రజనమనియుఁ బ్రయోగములు గలవు. సృజనఁజేసి గౌతముని కౌసంగె (కుమారకుమారవిజయము) సంక్షేపశంకరజయస్రజనం కరోమి (శంకర విజయము.)
ఆ, సంజ్ ,, = ఆసంజనము. అభి, అంజ్ ,, = అభ్యంజనము. (అభ్యంగనపద మసాధువు)
మృజ్ ,, = మార్జనము. భంజ్ ,, = భంజనము.

(క) కొన్ని ధాతువులకుఁ గరణార్థమందును 'అన' ప్రత్యయము.
వ్రశ్చ్ + అన = వ్రశ్చనము (వృశ్చ్యతే అనేన) = గొడ్డలి.
అనా:-యుజ్ + అనా = యోజనా.

౧౮౮. భావార్థక 'అ' (ఘఞ్) ప్రత్యయము పరమగునేని ఇందలి ధాతువుల చ, జ లకుఁ గ్రమముగా క, గ, లు వచ్చును.

అ:— అభి - సిచ్ - అ = అభిషేకము. (చూ. సూ. ౧౬౨)
వి - విచ్ ,, = వివేకము.
వి, అతి, రిచ్ ,, = వ్యతిరేకము.
నిర్ - ముచ్ ,, = నిర్మోకము.
రుచ్ ,, = రోగము.
భుజ్ ,, = భోగము (వైభోగము:— విశిష్టః భోగః, విభోగః; స్వార్థమున తద్ధిత 'అన్' (అణ్) ప్రత్యయము)
యుజ్ ,, = యోగము.
సంజ్ ,, = సంగము, అభిషంగము, నిషంగము. అనుషంగము.
అభి, అంజ్ ,, = అభ్యంగము (అభ్యంగనపద మసాధువు)
పరి, స్వంజ్ ,, = పరిష్వంగము.

సం, సృజ్ ,, = సంసర్గము
మృజ్ ,, = మార్గము (చూ. సూ. ౧౩౫)
భంజ్ ,, = భంగము
మజ్జ్ ,, = మద్గము
వ్రశ్చ్ ,, = ప్రస్కము

౧౮౯. భావార్థక అ (ఘఞ్) ప్రత్యయము పరమగునేని 'అ' కారోపధక ధాతువులకు బహుళముగా ఉపధాదీర్ఘము వచ్చును.

(క) బహుళగ్రహణముచే కొన్నియెడల దీర్ఘము వికల్పముగను, కొన్నియెడల నిత్యముగను, కొన్నియెడల నితరాగమములును యథాసంభవముగా వచ్చును.

పచ్ - అ = పాకము
అనువచ్ - ,, = అనువాకము
యజ్ - అ = యాగము
భజ్ - ,, = భాగము
రంజ్ - ,, = రాగము, అనురాగము
రంగము (చూ. సూ. ౧౮౫. క) (రజ్యంతే అస్మిన్ ప్రేక్షకాణాం మనాంసీతి, అధికరణార్థమున అ (ఘఞ్) ప్రత్యయము)

(క) భావార్థకము లగు పాక, పచన శబ్దములు పరమగునేని 'మాంస' శబ్దమునకు 'మాస్' ఆదేశము వికల్పముగా వచ్చును.

మాస్పాకము, మాంసపాకము     మాస్పచనము, మాంసపచనము.

౧౯౦. చ, జ, కారములకుం బరమైన 'న' కారము 'ఞ' కార మగును.

యజ్ - న = యజ్ఞము.
ఇకా — పచ్ + ఇకా = పాచికా (చూ. సూ. ౧౬౧) మొ.

౧౯౧. న (నఙ్) ప్రత్యయము పరమగు నేని 'ప్రచ్ఛ' యొక్క 'చ్ఛ' కారము 'శ' కార మగును. ఆ (అఙ్) ప్రత్యయము పరమగునేని 'ప్ర' యొక్క రేఫమునకు 'ఋ' కారము వచ్చును.

న:— ప్రచ్ఛ్ - న = ప్రశ్నము     రుజ్ - ఆ = రుజా
అ:— ప్రచ్ఛ్ - అ = పృచ్ఛా     మృజ్ - ఆ = మృజా (చూ. సూ. ౧౩౫)

(క) కొన్ని ధాతువులకు భావార్థమునను 'క్విప్' ప్రత్యయము వచ్చును. ఇవి భావార్థక క్విబంతములు. వీనినే సంపదాది క్విబంత మందురు. (చూ. సూ. ౧౮౪)

రుజ్ - రుక్

## ప్రేరణము

పచ్ - పాచయితృ
వచ్ - వాచయితృ
సిచ్ - సేచయితృ
ముచ్ - మోచయితృ
వి, సృజ్ - విసర్జయితృ
రంజ్ - రంజయితృ
యజ్ - యాజయితృ; యాజనము
మజ్జ - మజ్జయితృ

## యఙ్ంతము

పచ్ - యఙ్ (పాపచ్య్) + అమాన - పాపచ్యమానుఁడు (కర్త్రర్థకము)
,, ,, యమాన పాపచ్యమానము. (కర్మార్థకము)
మృజ్ ,, (మరీమృజ్య్)+అమాన - మరీమృజ్యమానము. (కర్త్రర్థకము)
,, ,, యమాన ,, (కర్మార్థకము)

(క) కర్మార్థకపదము నందలి యొక 'య' కారము లోపించును.

(ఖ) కర్త్రర్థమున అ (అచ్) ప్రత్యయము.
మరీమృజ్ - అ = మరీమృజము.
యజ్ - యఙ్ (యాయజ్య్) + అమాన = యాయజ్యమానుఁడు. (కర్త్రర్థకము)

(గ) తాచ్ఛీల్యార్థమున 'ఊక' ప్రత్యయము.
యాయజూకుఁడు.

(ఘ) యఙ్ంతములైన కర్త్రర్థక కర్మార్థక రూపము లొక్కవిధముననే యుండెనేని ప్రకరణానుసారముగా నర్థనిర్ణయము చేసికొనవలయును.

## సన్నంతము

వచ్ - సన్ (వివక్ష్) + ఉ = వివక్షువు.
,, ,, ,, యమాన = వివక్ష్యమాణము.
,, ,, ,, త = వివక్షితము.
,, ,, ,, అన, అ = వివక్షణము, వివక్షా.
ప్రచ్ఛ - సన్ (పిపృచ్ఛిష్) + ఉ = పిపృచ్ఛిషువు. మొ.
భుజ్ - ,, (బుభుక్ష్) ,, బుభుక్షువు; బుభుక్షా. మొ.
ముచ్ - ,, (ముముక్ష్) ,, = ముముక్షువు. మొ.
మోక్షు, మోక్షణ పదములు 'మోక్ష'ధాతు నిష్పన్నములు.

## ౧వ భాగము సమాప్తము

## ౨వ భాగము (సేట్ధాతువులు)

౧. అంచ = ఒప్పు
౨. అర్చ = పూజించు
౩. సం, కుచ = ముడుచు
౪. చంచ = దూఁకు, కదలు.
౫. చర్చ = పూయు, చర్చించు
౬. యాచ = అడుగు (యాచృ)
౭. రుచ = వెలుఁగు
౮. ఉత్ + లుంచ = లాఁగు
౯. లోచ = చూచు (లోచృ)
౧౦. వంచ = మోసగించు
౧౧. ప్ర,పంచ = విస్తరించు (పచి)
౧౨. సం, పృచ = కలియు (పృచీ)
౧౩. శుచ = దుఃఖించు
౧౪. రచ = రచించు
౧౫. సూచ = సూచించు
౧౬. త్వచ = కప్పు
౧౭. (వి) కచ = వికసించు
౧౮. ఖచ = గుచ్చు; చెక్కు

౧౯. వాచ = చదువు
౨౦. మూర్ఛ = మోహముగొను (మూర్ఛా)
౨౧. లాంఛ = మచ్చవేయు (లాఛి)
౨౨. వాంఛ = కోరు (వాఛి)
౨౩. ఆ, అర్జ = ఆర్జించు
౨౪. తర్జ = బెదరించు
౨౫. భృజ = వేంచు (భృజీ)
౨౬. వృజ = వర్జించు (వృజీ)
౨౭. గర్జ = గర్జించు
౨౮. ఊర్జ = బలపడు
౨౯. రాజ = ప్రకాశించు (రాజృ)
౩౦. భ్రాజ = ,, (భ్రాజృ)
౩౧. తేజ = పదునుసేయు
౩౨. పూజ = పూజించు
౩౩ వీజ = వీచు
౩౪. నింజ = కడుగు (ణిజి)
౩౫. కూజ = ధ్వనించు
౩౬. వ్రజ = పోవు
౩౭. ఉత్ + విజ = భయపడు (విజీ)
౩౮. తిజ = సహించు
౩౯. సజ్జ = సన్నద్ధమగు (షస్జ)
౪౦. లజ్జ = లజ్జించు (లస్జీ)
౪౧. గుంజ = మ్రోగు
౪౨. శింజ = ,,
౪౩. ఏజ = కంపిల్లు (ఏజృ)
౪౪. స్ఫూర్జ = ఒప్పు (స్ఫుర్జా)
౪౫. మూర్జ = తుడుచు
౪౬. అజ = నడచు, పోవు
౪౭. ఉజ్ఝ = వదలు

(క) ౧౬౩. సూత్రముచే నీ ద్వితీయభాగస్థము లగు ధాతువులకు ఇకారాగమము వచ్చును. మొదటిభాగపు ధాతువులకు రాదు. ఇకారాగమము వచ్చినవి 'సేట్' ధాతువులు. రానివి 'అనిట్' ధాతువులు. ముందును నీ విధముగనే తెలియవలెను.

## ౧. పరస్మైపదములు

అంచ్ + అత్ = అంచత్
సం, కుచ్ (కుచ్, కోచ్) + అత్ = సం, కుచత్, సంకోచత్
చంచ్ + ,, = చంచత్
చర్ఛ్ + ,, = చర్ఛత్
ఉల్లుంచ్ + ,, = ఉల్లుంచత్
త్వచ్ + ,, = త్వచత్
ఖచ్ (ఖష్) + ,, = ఖషత్
గుంజ్ + ,, = గుంజత్
అజ్ + ,, = అజత్
మూర్ఛ్ + ,, = మూర్ఛత్
వాంఛ్ + ,, = వాంఛత్
లాంఛ్ + ,, = లాంఛత్
గర్జ్ + ,, = గర్జత్
కూజ్ + ,, = కూజత్
వ్రజ్ + ,, = వ్రజత్
వీజ్ (వీజయ్) + ,, = వీజయత్
స్ఫూర్జ్ + ,, = స్ఫూర్జత్
ఉజ్ఝ్ + ,, = ఉజ్ఝత్

## ౨. ఆత్మనేపదములు

తిజ్ (తితిక్షమ్) ఆన = తితిక్షమాణుఁడు
రుచ్ (రోచమ్) ,, = రోచమానము
సం, పృచ్ ,, = సంపృచానుఁడు
వి, కచ్ (కచమ్) ,, = వికచమానము
భృజ్ (భర్జమ్) ,, = భర్జమానుఁడు
శింజ్ ,, = శింజానము
నింజ్ ,, = నింజానము
ఉద్, విజ్ (విజమ్) ,, = ఉద్విజమానము
వంచ్ (వంచయమ్) ,, = వంచయమానుఁడు

## ౩. ఉభయపదములు

ఏజ్ (ఏజ్ – ఏజం) అత్, ఆన = ఏజత్, ఏజమానము
సజ్జ్ (సజ్జ్, సజ్జమ్) ,, ,, = సజ్జత్, సజ్జమానము
యాచ్ (యాచ్, యాచమ్) ,, ,, = యాచత్, యాచమానుఁడు
రాజ్ (రాజ్, రాజమ్) ,, ,, = రాజత్, రాజమానము
భ్రాజ్ (భ్రాజ్, భ్రాజమ్) ,, ,, = భ్రాజత్, భ్రాజమానము

(వ్యవహారమున "బభ్రాజమానము" అను పదము కొఱగానివాఁడు, లేక చేతకాని వాఁడు అను నర్థమునఁ గానవచ్చుచున్నది. విభ్రాజమానపదము 'వబయో రభేదః' అను న్యాయముచే బిభ్రాజమానమై పృషోదరాదిపాఠముచే బభ్రాజమానమై విపరీతార్థమును బొందియుండవచ్చును.)

శుచ్, (శోచ్, శుచ్య, శుచ్యమ్) ,, ,, = శోచత్, శుచ్యత్, శుచ్యమానము
అర్చ్ (అర్చ్, అర్చయ్, అర్చయమ్) ,, ,, = అర్చత్, అర్చయత్, అర్చయమానుఁడు
వృజ్ (వర్జ్, వర్జయ్, వర్జయమ్, వృజ్) ,, ,, = వర్జత్, వర్జయత్, వర్జయమానుఁడు, వృజానుఁడు
ప్ర,పంచ్ (పంచ్, పంచమ్, పంచయ్, పంచయమ్) అత్, ఆన = ప్రపంచత్, ప్రపంచమానము, ప్రపంచయత్, ప్రపంచయమానము

ఊర్జ్ (ఊర్జయ్, ఊర్జయన్) అత్, ఆన = ఊర్జయత్, ఊర్జయమానము
ఆ, అర్జ్ (అర్జ్, అర్జయ్, అర్జయమ్) ,, ,, = ఆర్జిత్, ఆర్జయత్, ఆర్జయమానము
పూజ్ (పూజయ్, పూజయమ్) ,, ,, = పూజయత్, పూజయమానుఁడు
తర్జ్ (తర్జ్, తర్జయ్, తర్జయమ్) ,, ,, = తర్జత్, తర్జయత్, తర్జయమానము
తేజ్ (తేజ్, తేజయ్, తేజయన్) ,, ,, = తేజత్, తేజయత్, తేజయ ,,
మార్జ్ (మార్జయ్, మార్జయమ్) ,, ,, = మార్జయత్, మార్జయమానుఁడు
రచ్ (రచయ్, రచయన్) ,, ,, = రచయత్, రచయమానము
సూచ్ (సూచయ్, సూచయమ్) ,, ,, = సూచయత్, సూచయ ,,
లోచ్ (లోచయ్, లోచయమ్, లోచమ్) అత్, ఆన = లోచయత్, లోచయమానము, లోచమానము
వాచ్ (వాచయ్, వాచయన్) అత్, ఆన = వాచయత్, వాచయమానుఁడు

కర్త్రర్థమున అక, తృ ప్రత్యయములు.

అర్చ్ + అక - అర్చకుఁడు
పరి, వ్రజ్ + ,, - పరివ్రాజకుఁడు
ఉద్విజ్ + ,, - ఉద్వేజకము
వృజ్ + ,, - వర్జకము
వాచ్ + ,, - వాచకము

(క) వ్యవహారమున 'వాచక' పదము భావార్థమునను, పాఠ్యగ్రంథ పర్యాయముగాఁ కర్మార్థమునను గానవచ్చుచున్నది.

వానిది మంచివాచకము (వాచకము = చదువు రీతి) మొదటివాచకము, రెండవవాచకము
(వాచ్యతే ఇతి వాచకం) (చూ. సూ, ౮౯.)

(ఖ) పాఠ్యగ్రంథ పర్యాయముగా నాంధ్రేతరులు 'పాఠావళి' పదము వాడుదురు.

ప్రథమ పాఠావళి, (మొదటివాచకము)
ద్వితీయ పాఠావళి (రెండవవాచకము)

౧౯౨. 'తిజ్' ధాతువునకు నెల్ల ప్రత్యయములును బరమగునపుడు 'తితిక్ష్' ఆదేశము వచ్చును.

తితిక్ష్ + అక - తితిక్షకుఁడు.

౧౯౩. 'రచ' ధాతువునకు అక, ఇన్, య, ఇకా, అమ్, ప్రత్యయములు పరమగునేని ఉపధాదీర్ఘము రాదు.

వి, రచ్ + అక = విరచకుఁడు.

తృ — అంచితృ, యాచితృ, గర్జితృ, భర్జితృ, తితిక్షితృ.

౧౯౪. ఉద్ + విజ్ ధాతువునకు 'ఇ'కారాది ప్రత్యయములు పరమగుచో ఉపధాగుణము రాదు.

ఉద్విజితృ.

౧౯౫. 'కుచ' ధాతువునకు ('త' ప్రత్యయము దక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని గుణము వికల్పముగా వచ్చును.

సంకుచితృ, సంకోచితృ.

౧౯౬. ఊర్జ, మార్జ, పూజ, వీజ, రచ, వంచ, సూచ, వాచ, ధాతువులకు (త, తి, తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'అయ్' అంతాగమ మగును.

ఊర్జ్ + అయ్ + ఇ + తృ = ఊర్జయితృ, వీజయితృ. మొ.

౧౯౭. అర్జ, వృజ, తర్జ, తేజ, పంచ, అర్చ, ధాతువులకు (త,తి తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'అయ్' ఆగమము వికల్పముగా వచ్చును.

అర్జయితృ, అర్జితృ వర్జయితృ, వర్జితృ. మొ.

౧౯౮. ప్ర, పరా, అవ, ప్రతి, ఉద్, అవర, సం, సహ, తిరస్, అనువానికిఁ బరమైన 'అంచ' ధాతువునకుఁ గర్త్రర్థమున క్విప్ప్రత్యయమును అనుస్వార లోపమును వచ్చును. (చూ. సూ. ౧౭౩ క)

ప్ర - అంచ్ - ప్రాక్, పరాక్, అవాక్, ప్రత్యక్, ఉదక్,

అవర + అక్ = అర్వాక్ (చూ. సూ. ៩౯౨.)

(క) ఇట 'క్విన్' ప్రత్యయమని సిద్ధాంతకౌముది.

౧౯౯. క్వి ప్రత్యయాంతమగు 'అక్' (అంచ ధాతురూపము) పరమైనపుడు సమ్, సహ, తిరస్, లకుఁ గ్రమముగా సమి, సధ్రి, తిరి, ఆదేశములు వచ్చును.

సమి + అక్ = సమ్యక్ (లెస్సగా నొప్పుచున్న) యణాదేశసంధి.
సధ్రి ,, సధ్ర్యక్ (కూడ నొప్పుచున్న) ,,
తిరి ,, తిర్యక్ (అడ్డముగాఁ బోవుచున్న) ,,

(క) 'అక్' పరమగుచో 'విష్వక్' శబ్దముయొక్క 'అక్'నకు 'అద్రి' ఆదేశమగును. విష్వద్రి + అక్ = విష్వద్ర్యక్.

౨౦౦. రాజ్, (వి) భ్రాజ్, వ్రజ్, ధాతువులకుఁ గర్త్రర్థమునఁ గ్విప్ప్రత్యయమును 'జ'కారమునకు 'ట' వర్ణమును వచ్చును. 'వ్రజ'కు ఉపధా దీర్ఘమును వచ్చును.

రాట్; విభ్రాట్; పరివ్రాట్ (పరిత్యజ్య సర్వం వ్రజతీతి)

౨౦౧ కర్మార్థక 'జన'పద ముపపదముగాఁ గల ప్రేరణార్థక 'ఏజ్' ధాతువునకు (ఏజయి) కర్త్రర్థమున 'అ' (ఖశ్) ప్రత్యయ మంతాదేశ మగును. ఉపపదమునకు ముకారాగమము వచ్చును.

జన - ఏజయి + అ = జనమేజయుఁడు.

కర్త్రర్థమున 'అ' ప్రత్యయము.

వి - కచ్ + అ = వికచము. (చూ. సూ. ౧౯౧)

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము.

మధుర - కూజ్ + ఇన్ = మధురకూజిన్
అను, శుచ్ ,, అనుశోచిన్
ఉద్, విజ్ ,, ఉద్వేజిన్

(క) తాచ్ఛీల్యార్థమున ఈ క్రింది ధాతువులకు యథాసంభవముగా నా యా ప్రత్యయములు పరమగునేని రూపములు యథాప్రయుక్తముగా గ్రాహ్యములు.

సం - పృచ్ - ఇన్ = సంపర్కిన్ శుచ్ - అన = శోచనుఁడు
రుచ్ - ఇష్ణు = రోచిష్ణువు వి, రుచ్ - అన = విరోచనుఁడు
భ్రాజ్ - ఇష్ణు = భ్రాజిష్ణువు తిజ్ - ఉ = తితిక్షువు (చూ. సూ. ౧౯౨.)

(ఖ) లజ్జాళువు (చూ. సూ. ౭౨. ఖ)

తుకామ, తుమనః ప్రత్యయములు.

గర్జితుకామము, గర్జితుమనసము
ఉద్విజితుకాముఁడు - ఉద్విజితుమనసుఁడు
రచయితుకాముఁడు - రచయితుమనసుఁడు
సంకుచితుకాముఁడు - సంకోచితుకాముఁడు మొ.

కర్త్రర్థమున 'త' ప్రత్యయము :

రుచితము, సజ్జితుఁడు, సంకుచితము, పరివ్రజితుఁడు, ప్రవ్రజితుఁడు (చూ. ౭౫. ఖ.)

(క) ఈ క్రింది ధాతువులకు 'త' ప్రత్యయము పరమగునేని రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

ఉద్ - విజ్ + త = ఉద్విగ్నము మూర్ఛ్ + త = మూర్తము స్ఫూర్జ్ + త = స్ఫూర్ణము

(ఖ) సంకోచిత మూర్ఛితపదములు తారకాద్యంతర్గతములు.

(గ) స్ఫూర్జితమనియు వ్యవహారము గలదు.

భవిష్యదర్థమున స్యత్, స్యమాన ప్రత్యయములు :

అంచిష్యత్, రచయిష్యత్ - రచయిష్యమాణము, ఉద్విజిష్యమాణము

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము

అర్చ్యమానము, రచ్యమానము

౨౦౨. 'వృజ' ధాతువునకు యమాన, య (క్యప్) ప్రత్యయములు పరమగునేని వికల్పముగా ఉపధాగుణము వచ్చును.

వృజ్ - యమాన = వర్జ్యమానము, వృజ్యమానము

కర్మార్థమున 'త' ప్రత్యయము :

అంచితము, అర్చితము, ఉత్తేజితము

(క) ఈ క్రింది ధాతువులకు 'త' ప్రత్యయము పరమగునేని రూపములు యథానిర్దిష్టముగా గ్రాహ్యములు.

సం - పృచ్ - త = సంపృక్తము

ఉద్ - అంచ్ - ,, = ఉదక్తము (చేదఁబడినది, ఉదక్త ముదకం కూపాత్ - భిన్నార్థమున ఉదంచితము)

భృజ్ - త = భృక్తము.

వృజ్ ,, = వృక్తము, వర్జితము.

కర్మార్థమున భవిష్యత్కాలమున 'స్యమాన' ప్రత్యయము.

అర్చిష్యమాణము, ఉత్తేజయిష్యమాణము, ఉత్తేజిష్యమాణము.

అర్హాశక్యాద్యర్థములందు య, తవ్య, అనీయ ప్రత్యయములు :

య:— గర్జ్యము, శోచ్యము, మార్జ్యము, అర్చ్యము, విరచ్యము.

సంపృచ్యము, భృజ్యము (చూ. సూ. ౧౬౯.)

వృజ్యము - వర్జ్యము (చూ. సూ. ౨౦౨.)

(క) ఉద్, విజ, ధాతువునకు య (ణ్యత్) ప్రత్యయము పరమగునేని జకారము గకారమగును. ఆవశ్యకార్థమునఁ గాదు.

| అర్హాశక్యములు. | అవశ్యమర్హాశక్యములు. |
|---|---|
| ఉద్విజ్ - య - ఉద్వేగ్యము. | ఉద్వేజ్యము. |

(ఖ) రుచ ధాతువునకుఁ గర్త్రర్థమునందును య (క్యప్) ప్రత్యయము.

రుచ్యము (రుచిదైనది) రోచ్యము (రుచింపఁదగినది. అర్హాశక్యాద్యర్థములందు.)

(గ) వ్రజ ధాతువునకు భావార్థమందును య (క్యప్) ప్రత్యయము.

వ్రజ్ + య = వ్రజ్యా

తవ్య :—అర్చితవ్యము, అర్చయితవ్యము, గర్జితవ్యము, ఉద్విజితవ్యము, విరచయితవ్యము.

అనీయ :—యాచనీయము, విరచనీయము, మార్జనీయము.

ఈషత్, సు, దుస్, వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము.

దుస్ - వృజ్ - అ =దుర్వర్జము.

'అవశ్యం' శబ్దమునకు :—

అవశ్యరచ్యము, అవశ్యరచయితవ్యము, అవశ్యరచనీయము.

భావార్థమున త, తి, అన, అనా, న, అ, ఆ, అథు (అథుచ్) ఇ (ఇక్) ఇకా, ప్రత్యయములు.

త :— శింజితము, వాంఛితము, కూజితము, గర్జితము.

(క) 'తి' ప్రత్యయము పరమగునేని స్ఫూర్జ, మూర్ఛ, పృచ, ధాతువులకు రూపములు యథానిర్దిష్టములు గ్రాహ్యములు.

స్ఫూర్జ్ - తి = స్ఫూర్తి; మూర్ఛ్ - తి = మూర్తి; పృచ్ - తి = పృక్తి;

అన :— వృజ్ + అన = వర్జనము, గర్జనము, కూజనము, తీజనము.

(ఖ) కొన్నియెడలఁ గరణార్థమునను 'అన' ప్రత్యయము,

లోచనము, (లోచ్యతే అనేన) ఉదంచనము (ఉదస్యతే ఉదకమనేన; చేద.)

వీజనము (వీజ్యతే అనేన) విసనకఱ్ఱ.

౨౦౩. 'అయ్' ఆగమము వచ్చు ధాతువులకును ప్రేరణార్థక ధాతువులకును భావార్థమున అనా (యుచ్) ప్రత్యయమును వచ్చును.

రచనా, వాచనా, పూజనా, మార్జనా, సూచనా.

రచనము, పూజనము, వాచనము ఇత్యాదిరూపములును నుండును.

(క) 'పఠనమందిరము' అనుటకు బదులుగా 'వాచనాలయము' అని యాంధ్రేతరులు వాడుదురు.

(ఖ) ఇతరములకును గొన్నింటికి వచ్చును.

యాచనా

న :— యాచ్ + న = యాచ్ఞా (చూ. సూ. ౧౯౦.)

అ :— సం, ఉద్, పూర్వకమగు 'అజ' ధాతువునకు పశువిషయమున 'అ' ప్రత్యయము వచ్చును.

సమ్ + అజ్ + అ = సమజము (పశుసంఘము.)

ఉద్ + అజ్ + అ = ఉదజము (పశువులను దోలుట.)

పశువిషయముగానిచో 'అజ' ధాతువుయొక్క 'అ' కారమునకు దీర్ఘము వచ్చును.

సమ్ + ఆజ్ + అ = సమాజము (జనసమాజము వెం.)

ఉద్ + ,, ,, = ఉదాజము (శాత్రవోదాజము = శత్రువులను దఱుముట.)

౨౦౪. కర్మ, అధికరణ, భావార్థక అ (ఘఞ్) ప్రత్యయము పరమగునేని పృచ, వృజ, విజ, భృజ, శుచ, అంచ, అర్చ, ధాతువుల చ, జ, లు క, గ, లగును.

సం - పృచ్ - అ = సంపర్కము

వృజ్ - అ = వర్గము

ఉద్విజ్ - ,, = ఉద్వేగము

భృజ్ - ,, = భర్గము

శుచ్ - ,, = శోకము

ఉద్ - అంచ్ - ,, = ఉదంకము (తోలుతిత్తి)

అర్చ్ - అ = అర్కుఁడు (అర్చ్యతే అయం)

(క) మిగిలిన ధాతువులకుఁ గాదు.

ప్రపంచము, సంకోచము

(ఖ) వ్రజ ధాతువున కధికరణార్థమున 'అ' ప్రత్యయము.

వ్రజము (వ్రజంతి అస్మిక్)

(గ) కొన్ని ధాతువులకు భావార్థమున క్విప్ప్రత్యయము.

శుక్, రుక్, త్వక్ (వీనికిఁ గర్త్రర్థము జెప్పవచ్చును.)

ఆ :— వాంఛా, అర్చా, శింజా, చర్చా, లజ్జా, పూజా, తితిక్షా

అథు :— స్ఫూర్జ్ + అథు = స్ఫూర్జథువు

ఇ :— రుచి, శుచి

ఇకా :— ఉద్విజ్ + ఇకా = ఉద్వేజికా

ప్రేరణము

వ్రజ్ - వ్రాజయిత్వా
శుచ్ - శోచయిత్వా
ఉద్విజ్ - ఉద్వేజయిత్వా
భృజ్ - భర్జయిత్వా
పూజ్ - పూజయిత్వా

సన్నంతరూపములు వ్యవహారమునఁ గానరావు.

యఙంతము

రాజ్ + యఙ్ (రారాజ్య) + అమాన = రారాజ్యమానము

యఙ్లుగంతము

రారాజ్య + అత్ = రారాజత్ (మా. ౯౫. క.)

చవర్గాంత ధాతుప్రకరణము సమాప్తము

౨ వ భాగము సమాప్తము

## ౧౦. టవర్గాంత ధాతుప్రకరణము (సేట్ ధాతువులు)

౧. అట = తిరుగు
౨. ఘుట = పొసఁగించు
౩. ఘూట = ప్రోఁగుసేయు (ఘుట)
౪. రట = శబ్దించు
౫. పట = చినుఁగు
౬. నట = నటించు
౭. త్రుట = తెగు
౮. స్ఫుట = వికసించు
౯. లుంట = దొంగిలు (లుటి)
౧౦. ఘుట్ట = ఎదుర్కొను
౧౧. కుట్ట = కోయు
౧౨. వేష్ట = చుట్టుకొను
౧౩. చేష్ట = చేష్టించు
౧౪. లుఠ = దొరలు
౧౫. లుంఠ = దొరలు(లుఠి)
౧౬. కుంఠ = మొక్కవోవు
౧౭. అవ, గుంఠ = కప్పు
౧౮. ,, కుంఠ = ,,

౧౯. పఠ = చదువు
౨౦. ఉత్ - కంఠ = వేడ్కపడు
౨౧. ఈడ = స్తుతించు
౨౨. పీడ = బాధించు
౨౩. ఆ, లుడ = గాలించు
౨౪. ఖండ = ఖండించు (ఖడి)
౨౫. మండ = భూషించు (మడి)
౨౬. పిండ = పిసుకు (పిడి)
౨౭. ముండ = గొరుగు (ముడి)
౨౮. దండ = దండించు
౨౯. ఆ, హిండ = చెడఁదిరుగు (హిడి)
౩౦. క్రీడ = ఆడు (క్రీడృ)
౩౧. తాడ = కొట్టు
౩౨. ఆ, కర్ణ = విను
౩౩. ఘూర్ణ = తిరుగుడుపడు
౩౪. వర్ణ = వర్ణించు
౩౫. చూర్ణ = పిండిచేయు
౩౬. క్వణ = శబ్దించు
౩౭. గణ = లెక్కించు
౩౮. గుణ = గుణించు
౩౯. రణ = శబ్దించు
౪౦. పణ = అమ్ము
౪౧. పణ = పొగడు
(గూ - పన = పొగడు)
౪౨ భణ = పలుకు
౪౩. వి, శ్రాణ = ఇచ్చు (శ్రణ్)

## ౧. పరస్మైపదములు

అట్ + అత్ = అటత్
రట్ + ,, = రటత్
పట్ + ,, = పటత్
నట్ + ,, = నటత్
త్రుట్ (త్రుట్, త్రుట్య్)
= త్రుటత్, త్రుట్యత్
లుంట ,, = లుంటత్
లుంఠ ,, = లుంఠత్
పఠ్ + అత్ = పఠత్
కుంఠ్ ,, = కుంఠత్
క్రడ్ ,, = క్రీడత్ (క్రీడమానము అనియుఁ బ్రయోగముగలదు)
క్వణ్ ,, = క్వణత్
రణ్ ,, = రణత్
పణ్ (పణాయ్) ,, = పణాయత్ (గూ పనాయత్ (పొగడుచున్న)
భణ + అత్ = భణత్

## ౨. ఆత్మనేపదములు

ఘుట్ (ఘుటమ్) ఆన = ఘుటమానము
వేష్ట్ (వేష్టమ్) ,, = వేష్టమానము
చేష్ట్ (చేష్టమ్) ,, = చేష్టమానము
ఈడ్ ,, = ఈడానుఁడు
ఆ, లుడ్ (లోడమ్) ,, = ఆలోడమానము
పిండ్ (పిండమ్) ,, = పిండమానము
ముండ్ (ముండమ్) ,, = ముండమానము
ఆ, హిండ్ (హిండమ్) ,, = ఆహిండమానము
పణ్ (పణమ్) ,, = పణమానము (అమ్ముచున్న)

## 3. ఉభయపదములు

లుఠ్, (లుఠ్, లోఠ్, లోఠమ్) అత్, ఆన = లుఠత్, లోఠత్, లోఠమానము

ఉత్, కంఠ్ (కంఠ్, కంఠయ్, కంఠయమ్) ,, ,, ఉత్కంఠత్, ఉత్కంఠయత్, ఉత్కంఠయమానుఁడు

స్ఫుట్ (స్ఫుట్, స్ఫోటమ్) ,, ,, స్ఫుటత్, స్ఫోటమానము

ఘట్ట్ (ఘట్టయ్, ఘట్టయమ్) ,, ,, ఘట్టయత్, ఘట్టయమానుఁడు

కుట్ట్ (కుట్టయ్, కుట్టయమ్) ,, ,, కుట్టయత్, కుట్టయమానుఁడు

ఖండ్ (ఖండయ్, ఖండయమ్, ఖండమ్) ,, ,, ఖండయత్, ఖండయమానుఁడు, ఖండమానుఁడు

దండ్ (దండయ్, దండయమ్) ,, ,, దండయత్, దండయమానుఁడు

పీడ్ (పీడయ్, పీడయమ్, పీడమ్) ,, ,, పీడయత్, పీడయమానుఁడు, పీడమానుఁడు

తాడ్ (తాడయ్, తాడయమ్) ,, ,, తాడయత్, తాడయమానుఁడు

వర్ణ్ (వర్ణయ్, వర్ణయమ్) ,, ,, వర్ణయత్, వర్ణయ ,,

ఆ, కర్ణ్, (కర్ణయ్, కర్ణయమ్) ,, ,, ఆకర్ణయత్, ఆకర్ణయ ,,

చూర్ణ్ (చూర్ణయ్, చూర్ణయమ్) ,, ,, చూర్ణయత్, చూర్ణయ ,,

గుణ్ (గుణయ్, గుణయమ్) ,, ,, గుణయత్, గుణయ ,,

గణ్ (గణయ్, గణయమ్) ,, ,, గణయత్, గణయ ,,

వి, శ్రాణ (శ్రాణయ్, శ్రాణయమ్) ,, ,, విశ్రాణయత్, విశ్రాణయ ,,

మండ్ (మండ్, మండయ్, మండయమ్) ,, ,, మండత్, మండయత్, మండయమానము.

ఘూట్ (ఘూటయ్, ఘూటయమ్) ,, ,, ఘూటయత్, ఘూటయమానుఁడు

అవకుంఠ్, (కుంఠయ్, కుంఠయమ్) ,, ,, అవకుంఠయత్, అవకుంఠయమానుఁడు.

అవగుంఠ్ (గుంఠయ్, గుంఠయమ్) ,, ,, అవగుంఠయత్, అవగుంఠయ ,,

ఘూర్ణ్ (ఘూర్ణ్, ఘూర్ణమ్) ,, ,, ఘూర్ణత్, ఘూర్ణమానము.

**అక, తృ ప్రత్యయములు :—**

పఠ్ + అక = పాఠకుఁడు; స్ఫుట్ + అక = స్ఫోటకము.

(క) 'నట' శబ్దముపై స్వార్థమున వచ్చిన 'క' ప్రత్యయమువలన 'నటక' శబ్దము నిష్పన్నము.

౨౦౫. అక, ఇక, య, ఇకా, అన్ ప్రత్యయములు పరమగునేని 'గణ'కు ఉపధా దీర్ఘము రాదు.

గణకుఁడు.

౨౦౬. ఏ ప్రత్యయము పరమైనను 'గుణ'కు గుణము రాదు.

గుణకుఁడు.

(క) 'పణ' (పొగడు) కు నే ప్రత్యయములు పరమైనను 'ఆయ్' ప్రత్యయము వికల్పముగా నంతాగమముగా వచ్చును.

పణ్ + ఆయ్ + అక = పణా(నా)యకుఁడు, పాణ(న)కుఁడు, (ఉపధాదీర్ఘము).

,, ,, + ఇ + తృ = పణా(నా)యితృ, పణి(ని)తృ.

(ఖ) 'అమ్ము' అను నర్థమున 'ఆయ్' రాదు.

పణితృ, పాణకుఁడు.

౧౬౩ సూత్రముచే 'ఇ'కారాగమము :

ఘటితృ, పతితృ, క్రీడితృ, ఆలోడితృ.

౨౦౭. అక, ఇక, య, ఇకా, అ (ఘఞ్) అన్ ప్రత్యయములు దక్క మిగిలిన యే ప్రత్యయము పరమైనను 'త్రుట'కు గుణము రాదు. స్ఫుట, లుఠ, లగ కు గుణము వికల్పము.

త్రుటితృ, స్ఫుటితృ, స్ఫోటితృ, లుఠితృ, లోగితృ.

౨౦౮. త, తి తక్క మిగిలిన తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని ఘాట, ఘట్ట, దండ, తాడ, ఘూర్ణ, చూర్ణ, (ఆ,) కర్ణ, వర్ణ, (అవ)కుంఠ, (అవ)గుంఠ, గణ, గుణ, (వి,)శ్రాణ, ధాతువులకు నిత్యముగను, మండ, ఖండ, పీడ, కంఠ, ధాతువులకు వికల్పముగను 'అయ్' ఆగమము వచ్చును.

ఉద్ఘాట్ + అయ్ + ఇ + తృ = ఉద్ఘాటయితృ. మొ.

గణయితృ, తాడయితృ, గుణయితృ, (చూ. ౨౦౬. సూ.)

మండయితృ, మండితృ, ఉత్కంఠయితృ, ఉత్కంఠితృ. మొ.

౧౮౦ సూత్రముచే (కర్త్ర)ర్థమున అ (అచ్) ప్రత్యయము :

నట్ + అ = నటుఁడు (నటించువాడు), స్ఫుట్ + అ = స్ఫుటము

స్ఫోటము (చూ. సూ. ౨౦౭) (వికసించునది)

తాచ్ఛీల్యార్థమున 'ఇక' ప్రత్యయము :

ఆక్రీడిక, గుణపాఠిక, ఉద్ఘాటిక, పణాయిక, పాణిక.

క) కుట్ట, లుంట, ధాతువులకు ఆక(షాకన్) ప్రత్యయమును, 'మండ'కు 'అన' ప్రత్యయమును వచ్చును.

కుట్టాకుఁడు, లుంటాకుఁడు, మండనుఁడు.

**తుకామ, తుమనః ప్రత్యయములు :**

పరితుకాముఁడు, పరితుమనసుఁడు.

త్రుటితుకాముఁడు, త్రుటితుమనసుఁడు, గణయితుకాముఁడు, గణయితుమనసుఁడు.

పణా (నా) యితుకాముఁడు, పణి (ని) తుకాముఁడు, (పొగడు.)

**కర్త్రర్థమున 'త' ప్రత్యయము :**

ఘటితము.

(క) లుఠ కు 'త' ప్రత్యయము పరమగునెడ గుణము రాదు.

లుఠితము, స్ఫుటితము, స్ఫోటితము (చూ. సూ. ౨౦౩) ప్రస్ఫుటితము

**కర్త్రర్థక భవిష్యత్కాలమున స్యత్, స్యమాన ప్రత్యయములు.**

పరిష్యత్, ఘటిష్యమాణము. పణా (నా) యిష్యత్, పణి (ని) ష్యత్ (పొగడు)
పణిష్యమాణము (అమ్ము)

**కర్మార్థమున 'యమాన' ప్రత్యయము.**

త్రుట్యమానము, ఉద్ఘాట్యమానము, ఈడ్యమానుఁడు.

పణ్యమానము, (అమ్ము) పణా (నా) య్యమానము, పణ్య (న్య) మానము (పొగడు)

**కర్మార్థమున 'త' ప్రత్యయము.**

త్రుటితము, ఉత్కంఠితము, అవగుంఠితము, గణితము,

గుణితము, విశ్రాణితము. (అశ్రాంత విశ్రాణిత కోశజాతం. రఘువంశము.)

ప్రపఠితము (చూ. సూ. ౩౫.)

పణా(నా)యితము, పణి(ని)తము. (పొగడఁబడిన) (చూ. సూ. ౨౦౬. క.)

పణితము, (అమ్మబడిన)

**కర్మార్థకభవిష్యత్తునందు 'స్యమాన' ప్రత్యయము :**

త్రుటిష్యమాణము, పీడిష్యమాణము, పీడయిష్యమాణము

పణిష్యమాణము (అమ్ము) పణా (నా) యిష్యమాణము పణి (ని) ష్యమాణము (పొగడు.)

**అర్హాద్యర్థములందు య, తవ్య, అనీయ ప్రత్యయములు.**

య :— పాఠ్యము, త్రోట్యము, (చూ. సూ. ౨౦౩) పీడ్యము, గణ్యము (చూ. సూ. ౨౦౫.)
(రూ) గణేయము (గణేయరుచాంగణః) గుణ్యము (చూ. సూ. ౨౦౬).

(క) 'పణ' ధాతువునకు విక్రేయార్థమున దీర్ఘము రాదు.

పణ్యము (అమ్మఁదగినది. పణ్యాంగన) పాణ్యము (స్తుత్యము)

తవ్య :— క్రీడితవ్యము, గణయితవ్యము, పీడితవ్యము, పీడయితవ్యము

త్రుటితవ్యము (చూ. సూ. ౨౦౩; పణితవ్యము (అమ్ము); పణా (నా) యితవ్యము, పణి (ని) తవ్యము (పొగడు.)

అనీయ :— వేష్టనీయము, పణా (నా) యనీయము, పణ (న) నీయము, (పొగడు) పణనీయము (అమ్ము) గణనీయము, పఠనీయము, త్రుటనీయము.

(క) కరణార్థమునను 'అనీయ' ప్రత్యయము వచ్చును. క్రీడనీయము (క్రీడ్యతే అనేన) 'క్రీడనీయక మిచ్ఛామి' ఇట స్వార్థమున 'క' ప్రత్యయము.

ఈషత్, సు, దుస్, వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము.

దుస్ - పఠ్, - అ = దుష్పఠము సు - పఠ్ - అ = సుపఠము

దుర్ఘుటము, సుఘుటము మొ.

'అవశ్యం' శబ్దమునకు :

అవశ్యపాఠ్యము, అవశ్యపఠితవ్యము, అవశ్యపఠనీయము.

భావార్థమున త, తి, అన, అనా, అ, ఇకా, ప్రత్యయములు :

త :— చేష్టితము, గణితము, క్వణితము

తి :—

(క) భణ, పఠ, గణ ధాతువులకు 'తి' ప్రత్యయము పరమగునేని 'ఇ'కారాగమము వచ్చును.

భణ్ + ఇ + తి = భణితి, (గూ) ఫణితి, పఠితి, గణితి (దీని వికృతి గణతి)

అన :— స్ఫుటనము, స్ఫోటనము, త్రుటనము (గూ) త్రోటనము, గణనము, గుణనము, మండనము, నిశ్శాణనము, పణనము (అమ్మ) పణా (నా) యనము, పణన (న) ము, (పొగడు.)

(క) కరణార్థమునను 'అన' ప్రత్యయమువచ్చును.

క్రీడనము = బొమ్మ (క్రీడ్యతే అనేన). స్వార్థమున 'క' ప్రత్యయము. క్రీడనకము.

అనా :— ఘట్టనా, గణనా, ఘటనా, పీడనా, గుణనా (గుణనికా - స్వార్థమున 'క' ప్రత్యయము.)

అ : – క్రీడా, పీడా, ఉత్కంఠా

(క) 'అట'కు 'అ' ప్రత్యయము పరమగుచో 'అట్య' ప్రత్యయ మంతాగమముగా వచ్చును.

అట్ + అట్య + అ = అటాట్యా = తిరుగుడు.

అ :— ఘట్టము, ఖండము, వర్ణము, చూర్ణము, పిండము, స్ఫోటము (మూ. సూ. ౨౦౭.)

(క) ౧౮౯ సూత్రమున బహుళగ్రహణముచే నిట నుపధాదీర్ఘము రాదు.

గణము, రణము, పణము.

(ఖ) 'ఆఙ్' పూర్వక 'పణ' ధాతువునకు అధికరణార్థమున అ (అప్) ప్రత్యయము.

ఆపణము (ఆపణంతే అస్మిన్)

(గ) కేవలమును, ప్ర, ని, పూర్వకమును, నగు క్వణ ధాతువునకు అ (ఘఞ్, అప్) ప్రత్యయము పరమగునేని ఉపధాదీర్ఘము వికల్పము.

క్వణము - క్వాణము ప్రక్వణము - ప్రక్వాణము

నిక్వణము - నిక్వాణము

భిన్నోపసర్గక మగునెడ నిత్యముగా దీర్ఘము.
పరిత్రాణము.

(ఘ) నిపూర్వక 'పత' ధాతువునకు ఉపధాదీర్ఘము వికల్పము.
నిపతము - నిపాతము

(ఙ) 'ఆఙ్' పూర్వక 'క్రీడ' ధాతువునకు అధికరణార్థమున 'అ' ప్రత్యయమువచ్చును.
ఆక్రీడము. (ఆక్రీడంతి అస్మిన్) 'ఆక్రీడపర్వతాస్తేన కల్పితాః స్వేషు వేశ్మసు' కుమారసంభవము.
ఇతా :— స్ఫోటికా, గణికా.

## ప్రే ర ణ ము

పట్ - పాటయితృ, పాటితము, పాటనము మొ.
పఠ్ - పాఠయితృ మొ.

(క) ఘట, నట, రణ, ధాతువులకుఁ బ్రేరణమున నుపధాదీర్ఘము రాదు.
ఘట్ - ఘటయితృ, ఘటకుఁడు, ఘటనా. మొ.
నట్ - నటయితృ. మొ
రణ్ - రణయితృ. మొ.

(ఖ) సంస్కృతనాటకములలో నాటయతి, నాటితకేన ఇత్యాది రూపములు స్వార్థము నందే కానవచ్చుచున్నవి. కావున నిది స్వార్థమునందే ప్రేరణరూపమని గ్రహింపవలెను. మరియుఁ బ్రేరణమున 'నటయతి' అనియే యుండవలసి యున్నను 'నాటయతి' యనియే రూపము కానఁబడుచున్నది.

నాటయతి విచిత్రం రంజనా ప్రవేశేన సభ్యానాం హృదయం నర్తయతీతి 'నాటకం' అని నాటక శబ్ద వ్యుత్పత్తి.

## యఙంతములు

నట్ - యఙ్ (నానట్య) + అమాన = నానట్యమానము.
(సంధ్యానానట్యమానత్రిపురహర.)

| | | | | | |
|---|---|---|---|---|---|
| పఠ్ | ,, | (పాపఠ్య) + అమాన | = | పాపఠ్యమానము. | (కర్త్రర్థకము) |
| ,, | ,, | యమాన | = | ,, | (కర్మార్థకము) |
| పీడ్ | ,, | (పేపీడ్య) + అమాన | = | పేపీడ్యమానము. | (కర్త్రర్థకము) |
| ,, | ,, | ,, యమాన | = | ,, | (కర్మార్థకము) |

## యఙ్లుగంతము

నానట్య + అత్ = నానటత్ (౯౫. క. చూ.)

### సన్నంతము

పఠ్ - సన్ (పిపఠిష్) + ఉ = పిపఠిషువు.

యమాన = పిపఠిష్యమాణము.

త = పిపఠిషితము.

అన, అ = పిపఠిషణము, పిపఠిషా.

టవర్గాంత ధాతుప్రకరణము, సమాప్తము.

## ౧౧. తవర్గాంత ధాతు ప్రకరణము

### ౧ వ భాగము (అనిట్ ధాతువులు)

౧. అద = భక్షించు
౨. క్షుద = చూర్ణము చేయు. (క్షుదిర్)
౩. ఖిద = ఖేదపడు
౪. ఛిద = ఛేదించు (ఛిదిర్)
౫. తుద = బాధించు
౬. నుద = ప్రేరించు (ణుద)
౭. పద = పోవు
౮. విద = పొందు (విద్ల్)
౯. భిద = భేదించు (భిదిర్)
౧౦. సద = పొందు (షద్ల్)
౧౧. స్విద = చెమర్చు (ఞిష్విదా)
౧౨. స్కంద = కొల్లగొట్టు
౧౩. క్రుధ = కోపించు
౧౪. క్షుధ = ఆకలిగొను
౧౫. బుధ = తెలిసికొను
౧౬. వ్యధ = పొడుచు
౧౭. బంధ = బంధించు
౧౮. యుధ = యుద్ధము సేయు
౧౯. రుధ = నిరోధించు (రుధిర్)
౨౦. అప, రాధ = అపరాధము సేయు
౨౧. ప్రసాధ = అలంకరించు
౨౨. శుధ = కడుగు, శుభ్రము సేయు
౨౩. సిధ = సిద్ధించు
౨౪. ని, సిధ్ = నిషేధించు (షిధూ)
౨౫. మన = తలంచు
౨౬. హన = చంపు

### ౧ పరస్మైపదములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అద్ | + అత్ | = అదత్ | ప్ర, సాధ్ (సాధ్నువ్) | అత్ | = ప్రసాధ్నువత్ |
| నుద్ | ,, | = నుదత్ | | | |
| సద్ (సీద్) | ,, | = సీదత్ | శుధ్ (శుధ్య) | ,, | = శుధ్యత్ |
| స్విద్ (స్విద్య) | ,, | = స్విద్యత్ | సిధ్ (సిధ్య) | ,, | = సిధ్యత్ (సిద్ధించుచున్న) |
| స్కంద్ | ,, | = స్కందత్ | | | |
| క్షుధ్ (క్షుధ్య) | ,, | = క్షుధ్యత్ | సిధ్ (సేధ్) | ,, | = సేధత్ (షిధూ) |
| క్రుధ్ (క్రుధ్య) | ,, | = క్రుధ్యత్ | వ్యధ్ (విధ్య) | ,, | = విధ్యత్ |
| అపరాధ్ (రాధ్య) | ,, | = అపరాధ్యత్ | హన్ (ఘ్న) | ,, | = ఘ్నత్ |

౨౦౯. ప్ర, పరి, పరా, నిర్, ఈ యుపసర్గలకుఁ బరమైన 'నుద'యొక్క నకారమునకు ణత్వము వచ్చును.

ప్ర - నుదత్ = ప్రణుదత్

౨౧౦. ని, ప్రతి, ఈ యుపసర్గలకుఁ బరమైన సిధ (షిధూ) ధాతు సకారమునకు షత్వము వచ్చును.

ని - సేధత్ = నిషేధత్ ప్రతి - సేధత్ = ప్రతిషేధత్

౨౧౧. ని, వి, పరిపూర్వక 'సద' ధాతు సకారమునకు షత్వము వచ్చును.

ని - సీదత్ = నిషీదత్ వి - సీదత్ = విషీదత్

౨౧౨. 'పరి' కిఁ బరమైన 'స్కంద' ధాతు సకారమునకు షత్వము వికల్పముగా వచ్చును.

పరి - స్కందత్ = పరిష్కందత్; పరిస్కందత్

౨౧౩. 'వి' కిఁ బరమైన 'స్కంద' ధాతువునకు 'త' ప్రత్యయముదక్క మిగిలిన ప్రత్యయములు పరమగునేని సకారమునకు షత్వము వికల్పముగా నగును.

వి - స్కంద్ + అత్ = విష్కందత్, విస్కందత్

## ౨ ఆత్మనేపదములు

| | | | |
|---|---|---|---|
| వి - పద్ (పద్యమ్) | ఆన | = | విపద్యమానము |
| మన్ (మన్యమ్) | ,, | = | మన్యమానము |
| యుధ్ (యుధ్యమ్) | ,, | = | యుధ్యమానుఁడు. |

## ౩ ఉభయపదములు

| | | | |
|---|---|---|---|
| క్షుద్ (క్షుంద్) | అత్, | ఆన | = క్షుందత్, క్షుందానము |
| ఛిద్ (ఛింద్) | ,, | ,, | ఛిందత్, ఛిందానము |
| భిద్ (భింద్) | ,, | ,, | భిందత్, భిందానము |
| రుధ్ (రుంధ్) | ,, | ,, | రుంధత్, రుంధానము |
| విద్ (వింద్, విందమ్, వింద్) | ,, | ,, | విందత్, విందమానము, విందానము |
| ఖిద్ (ఖింద్, ఖిద్యమ్, ఖింద్) | ,, | ,, | ఖిందత్, ఖిద్యమానము, ఖిందానము |
| బుధ్ (బోధ్, బోధమ్, బుధ్యమ్) | ,, | ,, | బోధత్, బోధమానుఁడు, బుధ్యమానుఁడు |
| బంధ్ (బధ్న్, బంధయ్, బంధయమ్) | ,, | ,, | బధ్నత్, బంధయత్, బంధయమానుఁడు |
| తుద్ (తుద్, తుదమ్) | ,, | ,, | తుదత్, తుదమానుఁడు |

అక, తృ ప్రత్యయములు :

ఛిద్ + అక = ఛేదకము　　　　బంధ్ + అక = బంధకము

భిద్ + ,, = భేదకము　　　　అవ, మన్ + ,, = అవమానకము

౨౧౪. 'హన' ధాతువునకు అక, ఇన్, య, అ (ఘఞ్) అన్, ఇకా, ప్రత్యయములు పరమగునేని 'ఘత్' ఆదేశమగును.

ఘత్ + అక = ఘాతకుడు

(క) వ్యవహారస్థకమగు 'హంతక' శబ్దమసాధువు; బహుశః 'అంతిక' పదమే 'హంతక' పదముగా వ్యవహారమునకు వచ్చియుండును. ఆశ్చర్యము అనుటకుఁ గొందఱు వ్యవహారమున హాశ్చర్యమని పలుకుట గలదుగదా !

హన్ + తృ = హంతృ, మన్ + తృ = మంతృ, అవమంతృ.

౨౧౫. తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని ధాత్వంతస్థ 'ద'కారము 'త'కారమగును.

పరిష్కంద్ + తృ = పరిష్కంత్తృ, పరిస్కంత్తృ

విష్కంద్ + ,, = విష్కంత్తృ, విస్కంత్తృ

అద్ + ,, = అత్తృ;　　　　ఛిద్ + తృ = ఛేత్తృ

భిద్ + ,, = భేత్తృ,　　　　తుద్ + ,, = తోత్తృ

౨౧౬. 'ధ'కారాంత ధాతువులకుఁ బరమైన ప్రత్యయతకారమునకు 'ధ'త్వము వచ్చును. ధాత్వంత 'ధ'కారము దకారమగును.

యుధ్ - తృ = యోద్ధృ　　　　ని - రుధ్ - తృ = నిరోద్ధృ

౨౧౭. బుధ, సిధ (షిధూ) విద ధాతువులకు (త, తి, తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'ఇ'కారాగమము వికల్పముగా వచ్చును.

బుధ్ - తృ = బోధితృ, బోద్ధృ

ని, సిధ్ - తృ = నిషేధితృ, నిషేద్ధృ

విద్ - ,, = వేదితృ, వేత్తృ, పరివేత్తృ (అన్నగు నవలి పెండ్లాడినవాఁడు.)

౨౧౮. 'బంధ' ధాతువునకు (త, తి తప్ప మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'అయ్' ఆగమము వికల్పముగా వచ్చును. 'అయ్' ఆగమము వచ్చినపుడెల్ల తకారాది సకారాది ప్రత్యయములకును ముందు 'ఇ'కారాగమము వచ్చును.

బంధయితృ, బంద్ధృ

౧౮౧. సూత్రముచే 'అ' ప్రత్యయము.

బుధ్ + అ = బుధుఁడు, హా + అ = హానము

(క) 'అ' ప్రత్యయము పరమగునెడ 'వ్యధ'కు ఉపధాదీర్ఘము వచ్చును.

వ్యధ్ + అ = వ్యాధుఁడు (విద్యతీతి)

౨౧౯. కర్మవాచక ముపపదముగాఁగల 'హన' ధాతువునకుఁ బరముగా అ (అణ్) ప్రత్యయమును, 'హన'కు 'ఘాత్' ఆదేశమును వచ్చును.

నగర - హన్ - అ = నగరఘాతుఁడు (నగరమును బాడుచేయువాఁడు)

ఆఖు ,, ,, = ఆఖుఘాతుఁడు (ఎలుకలను జంపువాఁడు)

(క) క్లేశ, తమః, పదము లుపపదములుగాఁగల 'అప' పూర్వక 'హన' ధాతువునకుఁ గర్త్రర్థమున అ (డ) ప్రత్యయమును 'హన్' యొక్క 'అన్' నకు లోపమును వచ్చును.

క్లేశ - అప - హన్ + అ = క్లేశాపహము

తమః ,, ,, ,, = తమోఽపహము

పాపాపహ ప్రభృతి పదములును వ్యవహారమునఁ గలవు.

(ఖ) 'రాజ' పద ముపపదముగాఁ గల 'హన' ధాతువునకుఁ గర్త్రర్థమున 'ఘ' ప్రత్యయము సర్వాదేశ మగును.

రాజఘుఁడు = రాజును జంపువాఁడు.

(గ) జాయా, పతి, శబ్దము లుపపదములుగాఁగల 'హన' ధాతువునకు దుర్లక్షణము గమ్యమానమగుచో 'ఘ్న' (హన్ + టక్) ప్రత్యయము సర్వాదేశముగా వచ్చును.

జాయాఘ్నము (పుట్టుమచ్చ) పతిఘ్నీ - (పాణిరేఖ)

ఇటఁ బుట్టుమచ్చయుఁ బాణిరేఖయు దుర్లక్షణములుగదా!

(ఘ) మనుష్యకర్తృకముకాని 'హన' ధాతువునకు 'ఘ్న' (హన్ + టక్) ప్రత్యయము ఆదేశము వచ్చును.

ఘృతము పిత్తఘ్నము (పిత్తమును జంపునది)

మనుష్యకర్తృకమైనను గొన్నియెడల 'ఘ్న' ఆదేశము గనఁబడుచున్నది.

కృతఘ్నుఁడు, శత్రుఘ్నుఁడు, ప్రలంబఘ్నుఁడు, బ్రహ్మఘ్నుఁడు. మొ.

ఏతే తే బ్రహ్మఘ్నా! కళావిలాసము.

(ఙ) హస్తి, కవాట, పదము లుపపదములుగాఁ గల 'హన' ధాతువునకు సామర్థ్యము వ్యజ్యమాన మగునేని 'ఘ్న' ఆదేశము వచ్చును.

హస్తిఘ్నుఁడు = పురుషుఁడు; కవాటఘ్నుఁడు = చోరుఁడు.

౨౨౦. భిద, ధాతువునకు కర్మకర్త్రర్థమున ఏళిమ (కేళిమర్) ప్రత్యయము వచ్చును.

భిదేళిమము (స్వయముగా భేదిల్లునది)

౨౨౧. కర్త్రర్థమున భిద, ఛిద, అద, వ్యథ, ధాతువులకు క్విప్ప్రత్యయము వచ్చును.

(క) క్విప్ప్రత్యయము వచ్చినపుడు ధాతువులతుది ద, ధ, లకు 'త' కారా మాదేశ మగును.

కరి - ఖిద్ - కరిఖిత్, పాపచ్ఛిత్, క్రవ్యాత్ ('అద'కు 'విట్' ప్రత్యయ[illegible])

(ఖ) 'వ్యధ'యొక్క 'వ్య' కు 'వి' ఆదేశ మగును.

మర్మ - వ్యధ్ = మర్మావిత్ (మా. సూ. ౭౨౨)
మృగ - ,, = మృగావిత్ ,,

(గ) క్రవ్య, మాంస, అన్న ప్రభృతి కర్మవాచకశబ్దములకుఁ బరమైన 'అద' ధాతువునకు 'అ' (అణ్) ప్రత్యయమును వచ్చును.

క్రవ్యాదుఁడు, మాంసాదుఁడు, అన్నాదుఁడు.

(ఘ) సం, సభా, ఉప, ని, దివ్, పరి, పదము లుపపదములుగాఁగల 'సద' ధాతువునకుఁ గ్విప్పగును.

సంసత్, సభాసత్, ఉపనిషత్ (మా. సూ. ౭౧౧) దివిషత్ ([illegible]) పరిషత్, (మా) ద్యుసత్, 'దివ్'యొక్క ('వ' కు 'ఉ' వచ్చును. [illegible])

(చ) బ్రహ్మ, భ్రూణ, వృత్ర, పదములకుఁ బరమైన 'హన' కు భూతార్థమున క్విప్ప్రత్యయము వచ్చును.

బ్రహ్మహా, భ్రూణహా, వృత్రహా.

ప్రలంబహా, అరిహా, రిపుహా, పాపహా ప్రభృతులు శిష్టప్రయోగములు గలవు.

(ఛ) సహ, కర్మవాచకమగు రాజపదమును, నుపపదముగాఁ గల 'యుధ' ధాతువునకు వన్ (క్వనిప్) ప్రత్యయము భూతార్థమున వచ్చును.

సహ - యుధ్ + వన్ = సహయుధ్వా = కూడ యుద్ధము చేసినవాఁడు.
రాజయుధ్ - వన్ = రాజయుధ్వా (రాజును యుద్ధము సేయించినవాడు.)

ఇచ్చట 'యుధ' ధాతు వంతర్భావితప్రేరణార్థకము. (రాజానం యోధితవాన్)

౨౨౨. 'శోక' పద ముపపదముగాఁగల 'నుద' ధాతువునకుఁ గర్త్రర్థమున అ (క) ప్రత్యయ మగును.

శోకాపనుదము (శోక మపనుదతీతి).

౨౨౩. విధు, అరుస్, పదము లుపపదములుగాఁ గల 'తుద' ధాతువునకు అ (ఖశ్) ప్రత్యయమును, ఉపపదమునకు మకారాగమమును సకారలోపమును వచ్చును.

విధుంతుదుఁడు - అరుంతుదము.

౨౨౪. కర్మవాచక ముపపదముగాఁగల 'మన' ధాతువునకుఁ ''నా సమానుఁడు లేఁడని దన్నుఁ గూర్చి తలంచుచున్న" అను నర్థమున 'ఇన్' ప్రత్యయమును 'య' ప్రత్యయమును (ఖశ్) బర్యాయమున నగును. 'య' ప్రత్యయము వచ్చినపుడు అజంతమగు నుపపదమునకు మకారాగమమును వచ్చును.

(క) ఇది కర్త్రర్థక 'య' ప్రత్యయ మగుట నుపధాదీర్ఘము రాదు.

అకారాంతము :— పండిత - మన్ - ఇన్ = పండితమానిన్ (తన్నుఁబండితునిగాఁదలచువాఁడు.)

,, ,, య = పండితమ్మన్యుఁడు ,,

దీర్ఘాంతములకు 'మన్య' పదము పరమగుచో హ్రస్వము :—

ఆకారాంతములు :— రమా - మన్ = రమమ్మన్యా, రమామానినీ.

ఇందిరా - ,, = ఇందిరమ్మన్యా, ఇందిరామానినీ.

ఇకారాంతములు :— కవి - మన్ = కవిమ్మన్యుఁడు, కవిమానిన్.

హరి - ,, = హరిమ్మన్యుఁడు, హరిమానిన్.

ఈకారాంతములు :— గౌరీ - మన్ = గౌరిమ్మన్యా, గౌరీమానినీ.

కాళీ - ,, = కాళిమ్మన్యా, కాళీమానినీ.

శ్రీ, స్త్రీ శబ్దములకు వాని ద్వితీయావిభక్తి వచ్చును.

శ్రీ - మన్ = శ్రియమ్మన్యా, శ్రీమ్మన్యా, శ్రీమానిన్.

స్త్రీ - ,, = స్త్రియమ్మన్యుఁడు, స్త్రీమ్మన్యుఁడు, స్త్రీమానిన్.

ఋకారాంతములకు 'మన్య' పదము పరమగుచో వాని ద్వితీయావిభక్తి వచ్చును.

పితృ - మన్ = పితరమ్మన్యుఁడు, పితృమానిన్.

మాతృ - ,, = భ్రాతరమ్మన్యుఁడు, భ్రాతృమానిన్.

ఓకారాంతములకును ద్వితీయ వచ్చును.

గో - మన్ = గామ్మన్యుఁడు, గోమానిన్.

అజంతము కాని పదమునకు మార్పులేదు. సంధి వచ్చును.

విద్వత్ - మన్ = విద్వన్మన్యుఁడు, విద్వన్మానిన్.

శ్రీమత్ - ,, = శ్రీమన్మానిన్, శ్రీమన్మన్యుఁడు.

(ఇట మకారాగమము రాదు.)

(ఖ) ఆత్మమానీ మత్సమః అన్యో నాస్తీతి శ్లాఘమానః

(నాతోసమానుఁ డింకొకఁడు లేఁడనుకొని తన్నుఁ బొగడుకొనువాఁడు. అని యర్థము.)

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము.

అపరాధిన్, విరోధిన్, నిర్బంధిన్, అభ్యాఘాతిన్ (చూ. సూ. ౨౧౪.)

(క) తాచ్ఛీల్యార్థమున నీ క్రిందిధాతువులకుఁ దత్తత్ప్రత్యయములును రూపములును యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

హన్ - ఊక (ఊకఞ్) = ఘాతుకుఁడు.

భిద్ - ఊర (ఘురచ్) = భిదురము    క్రుధ్ - అన (యుచ్) = క్రోధనుఁడు

ఛిద్ - ఊర ( ,, ) = ఛిదురము    పత్ - ఊక, (ఊక, ఞ్) అవ = పాతుకము - పతనము

అద్ - మర (క్మరచ్) = అద్మరుఁడు    అ, వ్యథ్ - ఇన్ = అవ్యథిన్

(ఖ) ఈ ధాతువులకు 'ఇన్' ప్రత్యయమును వచ్చును.

తమోభేదిన్, పాపచ్ఛేదిన్ మొ.

(గ) కుమార, శీర్ష,పదము లుపపదములుగాఁ గల 'హన' ధాతువునకుఁ గర్త్రర్థమున 'ఇన్' ప్రత్యయము వచ్చును.

కుమారఘాతిన్, శీర్షఘాతిన్ ('శిరస్' నకు శీర్షభావము నిపతితము)

(ఘ) కర్మవాచక ముపపదముగాఁగల 'హన' ధాతువునకు భూతార్థమున 'ఇన్' ప్రత్యయము వచ్చును. (చూ. సూ. ౨౧౪)

పితృవ్యఘాతిన్ (పితృవ్యం హతవాన్), భార్యాఘాతిన్ (భార్యాం హతవాన్.)

(ఙ) భిదుర, ఛిదుర శబ్దములు తాచ్ఛీల్యమునందే కాక కర్మకర్తృ, కర్త్రర్థము లందును ప్రయుక్తములై యున్నవి.

భిదురకాష్ఠము-(స్వయముగాఁ బగులునది, కర్మకర్త్రర్థకము)

తిమిరభిదురము-(చీఁకటిని భేదించునది - కర్త్రర్థకము)

ఛిదురాతపము - (స్వయముగా ఛిన్నమగు ఆతపము - కర్మకర్త్రర్థకము)

మత్సరచ్ఛిదురము-(మాత్సర్యమును ఛేదించునది - కర్త్రర్థకము)

తుకామ, తుమనః ప్రత్యయములు.

అత్తుకాముఁడు - ఛేత్తుకాముఁడు, హంతుకాముఁడు

బోధితుకాముఁడు - బోద్ధుకాముఁడు    నిషేధితుకాముఁడు - నిషేద్ధుకాముఁడు

వేదితుకాముఁడు - వేత్తుకాముఁడు    బంధయితుకాముఁడు - బంద్ధుకాముఁడు

అకర్మకములకుఁ గర్త్రర్థమున 'త' ప్రత్యయము.

(క) 'త' ప్రత్యయము పరమగునేని ఈ క్రింది ధాతువుల రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

పద్ + త = పన్నము, సంపన్నము, విపన్నము, నిష్పన్నము, ఆపన్నుఁడు, ప్రపన్నుఁడు

సద్ + ,, = సన్నము, ఆసన్నము, ప్రసన్నము, అవసన్నము, విషణ్ణుఁడు, నిషణ్ణుఁడు

క్షుద్ + ,, = క్షుణ్ణము (చూ. సూ. ౨౧౧.)

విద్ + ,, = విత్తము, విన్నము నిర్విణ్ణము, (నకారమునకు ణత్వము వచ్చును.)

స్విద్ + ,, = స్విన్నము

ఖిద్ + ,, = ఖిన్నము

క్షుధ్ + ,, = క్షుధితుఁడు

క్రుధ్ + త=క్రుద్ధుఁడు, క్రుధితపదము తారకాద్యంతర్గతము
అపరాద్ + ,, అపరాద్ధము (అపరాద్ధోఽస్మి తత్ర భవతః కణ్వస్య)
యుధ్ + ,, యుద్ధుఁడు
సిద్ + ,, సిద్ధము
ప్రజ్విన్నము (౨౫. సూ. ఘ)

భవిష్యత్కాలమున స్యత్, స్యమాన ప్రత్యయములు.

అత్స్యత్, ఛేత్స్యత్, ఛేత్స్యమానము (చా. సూ. ౨౧౫)

(క) స్యత్, స్యమాన ప్రత్యయములు పరమగునేని ధాత్వంత 'ధ'కారము తకారమగును.

ని, సిద్ - స్యత్ = నిషేత్స్యత్, నిషేధిష్యత్
యుధ్ - స్యమాన = యోత్స్యమానుఁడు

(ఖ) బుధ, బంధ, ధాతువులకుఁ గేవలము లగు స్యత్, స్యమాన ప్రత్యయములు పరమగునేని 'బ' కారము భకార మగును.

(కేవలము లు = ఇకారాగమ, అయ్, ఆగమములు ముందురానివి)
బుధ్ - స్యత్ - స్యమాన = భోత్స్యత్, భోత్స్యమానము (బోధిష్యత్ - బోధిష్యమాణము)
బంధ్ ,, ,, = భంత్స్యత్, (బంధయిష్యత్, బంధయిష్యమాణుఁడు)

(గ) 'హన' ధాతువునకుఁ బరమైన స్యత్, స్యమాన, ప్రత్యయములకు ముందు 'ఇ'కారాగమము వచ్చును.

హనిష్యత్

౨౨౫. తుద, పద, ధాతువులకుఁ గరణార్థమున 'త్ర' ప్రత్యయము వచ్చును.

తుద్ + త్ర = తోత్త్రము; పద్ + త్ర = పత్త్రము

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము.

ఛిద్యమానము, భిద్యమానము, హన్యమానము మొ.

(క) 'యమాన' ప్రత్యయము పరమగునేని 'స్కంద'కు నిత్యముగను 'బంధ'కు వికల్పముగను అనుస్వారలోప మగును.

స్కంద్ + యమాన = స్కద్యమానము
బంధ్ + ,, = బధ్యమానము, బంధ్యమానము

(ఖ) 'యమాన' ప్రత్యయము పరమగునెడ 'వ్యధ' యొక్క 'వ్య'కు (వి) ఆదేశ మగును.

విధ్యమానము.

కర్మార్థమున 'త' ప్రత్యయము.

౨౨౬. మన, హన, ధాతువులకు త, తి, ప్రత్యయములు పరమగునేని నకార లోపము వచ్చును.

మతము, హతము.

(క) ఈ క్రిందిధాతువుల రూపములు యథానిర్దిష్టములుగా గ్రాహ్యములు.

అద్ + త=జగ్ధము (సంజ్ఞావాచక మగునేని అన్నము)
ఛిద్ ,, ఛిన్నము
భిద్ ,, భిన్నము
తుద్ ,, తున్నము
నుద్ ,, నుత్తము, నున్నము, ప్రణున్నము
ఆ, స్కంద్ ,, ఆస్కన్నము, పరిష్కన్నము, పరిస్కన్నము (చూ. సూ. ౨౧౭)
విస్కన్నము (చూ. సూ. ౨౧౩)
బుధ్ ,, బుద్ధము, బుధితము
రుధ్ ,, రుద్ధము
వ్యధ్ ,, విద్ధము
శుధ్ ,, శుద్ధము
సాధ్ ,, సాద్ధము
ని, సిధ్ ,, నిషిద్ధము, ప్రతిషిద్ధము చూ. సూ. ౨౧౧)
బంధ్ ,, బద్ధము, బంధితము

కర్మార్థమున 'స్యమాన' ప్రత్యయము.

భేత్స్యమానము
నిషేత్స్యమానము - నిషేధిష్యమాణము భంత్స్యమానము - బంధయిష్యమాణము
భోత్స్యమానము - బోధిష్యమాణము హనిష్యమాణము

అర్హాశక్యాద్యర్థములందు య, తవ్య, అనీయ, ప్రత్యయములు.

య :— అద్ + య = అద్యము, వ్యాధ్యము, ఛేద్యము, నిషేధ్యము, బంధ్యము, మాన్యుఁడు, ఆస్కంద్యము
హన్ + య = ఘాత్యుఁడు (చూ. సూ. ౨౧౪)
బంధ్ ,, ,, = బంధ్యుఁడు

వబయోః రభేదః' అను న్యాయముచే 'బంధ్య' పదమే 'వంధ్య' పదమైనది. 'వధ్య' పదము బధ్యపదమైనది. ఇట్టియెడ నర్థభేదమును గానవచ్చుచున్నది. ఇది శబ్దశక్తిస్వభావము. బధ్యపదము బంధధాతునిష్పన్నము గాదు. కొందఱు పృషోదరాదిపాఠముచే బంధ్యపదము అనుస్వారలోపమునుబొంది బధ్యపదమైన దనియుఁ జెప్పుదురు.

(క) కర్మవాచక ముపపదముగాఁ గల 'హన' ధాతువునకు భావార్థమున య (క్యప్) ప్రత్యయమును 'న' కారమునకు 'త' కారాదేశమును వచ్చును.

బ్రహ్మ - హన - య = బ్రహ్మహత్యా

(ఖ) కేవల 'హన'కును 'య' ప్రత్యయమును 'న'కు తకారాదేశమును గానఁబడుచున్నది.

హత్యా

(గ) 'ని' పూర్వక 'సద' ధాతువునకు అధికరణార్థమున 'య' ప్రత్యయము.

ని - సద్యా = నిషద్యా (చూ. సూ. ౨౧౧) అంగడి (నిషీదంతి అస్మిన్)

(ఘ) నఞ్ పూర్వక 'వ్యథ' ధాతువునకును, కేవల 'భిద' ధాతువునకును కర్త్రర్థమున య (క్యప్) ప్రత్యయము వచ్చును. కర్త్రర్థక 'య'కార మగుట నుపధాదీర్ఘ గుణములు రావు.

అవ్యథ్ - య్ = అవ్యథ్యము (వ్యథింపనిది)

భిద్ ,, భిద్యము (భేదించునది) భేద్యము (అర్హాద్యర్థకము)

తవ్య:— ఛేత్తవ్యము, భేత్తవ్యము, అనుబోద్ధవ్యుఁడు, బోధితవ్యము, బోద్ధవ్యము, బంధయితవ్యము, బంద్ధవ్యము, హంతవ్యము మొ.

అనీయ:— ఛేదనీయము, భేదనీయము, మననీయము.

ఈషత్, సు, దుస్, వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము.

దుర్భేదము, సుభేదము దుర్బోధము - సుబోధము

(క) దుర్భేద్యము, దుర్బోధ్యము మొదలగునవి యసాధువులు.

(ఖ) ఈషదాదులకుఁ బరమైన 'యుధ'కు అన (యుచ్) ప్రత్యయము వచ్చును.

దుర్యోధనుఁడు, సుయోధనుఁడు.

అవశ్యంశబ్దమునకు:

అవశ్యభేత్తవ్యము, అవశ్యభేదనీయము, అవశ్యభేద్యము.

భావార్థమున త, తి, అన, అ, ఆ, ప్రత్యయములు.

త:—యుద్ధము, అపరాద్ధము (నతు గ్రీష్మస్యైవం సుభగ మపరాద్ధం యువతిషు)

తి:—భిత్తి, విచ్ఛిత్తి, శుద్ధి, సిద్ధి, నిషిద్ధి (శార్వరస్య తమసో నిషిద్ధయే) చూ. సూ. ౨౧౦. బుద్ధి, విపత్తి, సంపత్తి, నిష్పత్తి, మతి, హతి (చూ. సూ. ౨౧౬).

(క) 'అద్'నకు విశేషము.

అద్+తి = జగ్ధి.

(ఖ) 'హన'కుఁ గరణార్థమున 'తి' ప్రత్యయమును 'అన్'కు ఏకారమును వచ్చును.

హన్+తి = హేతి.

అన:—ఛేదనము, భేదనము, బంధనము, హననము

అ:—క్రుధ్+అ: క్రోధము, భేదము, బోధము (చూ. సూ. ౧౬౨).

బంధము, ఘాతము (చూ. సూ. ౨౧౪) ఛేదము.

(క) 'ఛిద'కుఁ గరణార్థమునందును 'అ' ప్రత్యయము వచ్చును.
పరిచ్ఛేదము. (పరిచ్ఛిద్యతే అనేన)

(ఖ) 'హన' ధాతువున కర్త్రేతరనిర్దిష్టార్థములందు అ (అప్) ప్రత్యయమును 'హ' కారమునకు బహుళముగా 'ఘ' కారమును వచ్చును. బహుళగ్రహణముచే నొక్కొక్కెడ వికల్పముగా నుపధాదీర్ఘమును, నొక్కొక్కెడ 'హన్' యొక్క 'అ' కారమునకు లోపమును వచ్చును.

రూపములు యథానిర్దిష్టముగ గ్రాహ్యములు.

హన్ + అ = ఘనము (కఠినము)
ప్ర ,, + ,, = ప్రఘణము, ప్రఘాణము (ప్రహన్యతే జనైః-కర్మార్థకము; ముంగిలి)
ఉద్ ,, + ,, = ఉద్ఘనము (ఉద్ధన్యతే అస్మిన్ - అధికరణార్థకము; దాఁగలి)
అప ,, + ,, = అపఘనము, (అపహన్యతే అనేన-కరణార్థకము; శరీరావయవము)
అయస్ + ,, = అయోఘనము (అయో హన్యతే అనేన ,, కు-కారము)
వి + ,, = విఘనము (విహన్యతే ,, ,, ,, )
ద్రు + ,, = ద్రుఘణము (ద్రుః హన్యతే ,, ,, ,, )
స్తంబ + ,, = స్తంబఘ్నము, స్తంబఘనము (స్తంబ హన్యతే అనేన,, )
పరి + ,, = పరిఘము, పలిఘము (పరిహన్యతే అనేన ,, )
ఉప + ,, = ఉపఘ్నము (ఉపహన్యతే సామీప్యేన గమ్యతే అత్ర-ఆశ్రయము)
సం + ,, = సంఘము (భావార్థము) = సమూహము
ఉద్ + ,, = ఉద్ఘము (ఉద్ధన్యతే ఉత్కృష్టేన జ్ఞాయతే - కర్మార్థకము)
ని + ,, = నిఘము (వృక్షము)
వి + ,, = విఘ్నము (విహంతి అస్మిన్ మనాంసి - అధికరణార్థము)

భావార్థమున క్విప్ప్రత్యయము.
యుత్, క్షుత్, విపత్, ఆపత్, సంపత్, (చూ. సూ. ౨౨౧ క.)
ఆ :— ఛిదా, భిదా, క్రుధా, వ్యథా
ఇకా :— ఛేదికా, ఘాతికా (చూ. సూ. ౨౧౪)

## ప్రేరణము

పత్ - పాతయితృ, పాతకము, పాతితము, మొ.
అద్ - ఆదయితృ

(క) 'హన'కుఁ బ్రేరణమున 'ఘత్' ఆదేశము వచ్చును.
హన్ - ఘాతయితృ; భిద్ - భేదయితృ; ని - సిధ్ - నిషేధయితృ

(ఖ) సిధ్ (షిధూ) ధాతు 'ఇ'కారము ప్రేరణమున 'ఆ' కార మగును.
సిధ్ - సాధయితృ - సాధకుఁడు, సాధితము, సాధనము
బుధ్ - బోధయితృ మొ.

## యఙ్ఙంతము

బుధ్ - యఙ్ - (బోబుధ్య) + అమాన = బోబుధ్యమానము. (కర్త్రర్థకము)
,, ,, యమాన = ,, (కర్మార్థకము)
హన ,, (జంఘన్య) + అమాన = జంఘన్యమానము (కర్త్రర్థకము)
,, ,, యమాన = ,, (కర్మార్థకము)

'హన'కు యఙ్ఙంతమునకుఁ గర్త్రర్థమున 'అ' ప్రత్యయ మగును, అది పరమైనపుడు రూప మీ క్రిందివిధమున నుండును.

హన + యఙ్ = (ఘనాఘన) + అ=ఘనాఘనము.

## సన్నంతము

హన - సన్ - (జిఘాంస్) + ఉ = జిఘాంసువు
,, ,, యమాన = జిఘాంస్యమానము
,, ,, త = జిఘాంసితము
,, ,, అన, ఆ = జిఘాంసనము, జిఘాంసా
బుధ్ - సన్ (బుభుత్స) + ఉ = బుభుత్సువు, బుభుత్సా మొ.
యుధ్ - ,, (యుయుత్స) + ఉ = యుయుత్సువు, యుయుత్సా మొ.
అద్ - ,, (జిఘత్స) + ఉ = జిఘత్సువు, జిఘత్సా మొ.

## ౧౧. ౨వ భాగము (సేట్ ధాతువులు)

౧. నృత = నాట్యమాడు (నృతి)
౨. కృత = చంపు (కృతీ)
౩. యత = యత్నించు (యతీ)
౪. చిత = చేతనముగలదగు (చితీ)
౫. వృత = వర్తించు (వృతు)
౬. శ్చ్యుత = పిండు (శ్చ్యుతిర్)
౭. పత = పడు (పత్ల్)
౮. కీర్త = పొగడు (కౄత్)
౯. చింత = చింతించు (చితి)
౧౦. కిత = చికిత్సచేయు
౧౧. ద్యుత = వెలుఁగు
౧౨. వి, కత్థ = బడాయికొట్టు
౧౩. ప్రథ = ప్రసిద్ధిగాను
౧౪. గ్రంథ = కూర్చు
౧౫. కథ = చెప్పు
౧౬. శ్లథ = వదులగు
౧౭. విధ = పొడుచు
౧౮. ఆ,క్రంద = ఏడ్చు (క్రది)
౧౯. క్లిద = తడియు (క్లిదూ)
౨౦. గద = పలుకు
౨౧. ఆ,చ్ఛాద = కప్పు (ఛద)
౨౨. నద = ధ్వనించు (ణద)
౨౩. ఉంద = తడియు (ఉందీ)
౨౪. నింద = నిందించు (ణిది)
౨౫. అర్ద = పీడించు
౨౬. సూద = హింసించు (షూద)
౨౭. స్పంద = చలించు (స్పది)
౨౮. స్యంద = స్రవించు (స్యందూ)
౨౯. హ్లాద = సంతోషించు (హ్లాదీ)
౩౦. స్వద = రుచిచూచు
౩౧. స్వాద = ,,
౩౨. చోద = ప్రేరించు (చుద)

౩౩. వద = భాషించు

౩౪. వాద = ప్రయోగించు

౩౫. వంద = నమస్కరించు (వది)

౩౬. రుద = ఏడ్చు (రుదిర్)

౩౭. ఛేద = ఛేదించు

౩౮. విద = తెలిసికొను

౩౯. ఆ,నంద = తెలిసికొను

౪౦. మద = మదించు (మదీ)

౪౧. నర్ద = అంకె వేయు

౪౨. ముద = మోదించు

౪౩. మృద = చూర్ణము చేయు

౪౪. మ్రిద = ,,

౪౫. శబ్ద = శబ్దించు

౪౬. ఖద = మేయు

౪౭. ఖాద = ,,

౪౮. బాధ = బాధించు

౪౯. వృధ = వర్ధిల్లు (వృధు)

౫౦. బుధ = ,, (బుధు)

౫౧. గృధ = లోభించు (గృధు)

౫౨. మథ = మథించు

౫౩. మంథ = ,,

౫౪. వధ = హింసించు

౫౫. వ్యధ = విసుగువడు

౫౬. ఇంధ = వెలుఁగు (ఇంధీ)

౫౭. ఏధ = వర్ధిల్లు

౫౮. స్పర్ధ = స్పర్ధించు

౫౯. అర్ధ = యాచించు

౬౦. బధ = విసిగించు; రోఁతపుట్టించు

౬౧. స్తన = శబ్దించు

౬౨. ధ్వన = ,,

౬౩. ఖన = త్రవ్వు

౬౪. జన = పుట్టు (జనీ)

౬౫. ప్ర, అన = జీవించు

౬౬. తన = విస్తరిల్లు (తను)

౬౭. మన = తెలిసికొను (మను)

౬౮. మాన = పూజించు

౬౯. మాన = లెస్సగా విచారించు

## ౧. పరస్మైపదములు

నృత్ (నృత్య్) + అత్ = నృత్యత్

కృత్ (కృంత్) ,, = కృంతత్

శ్చ్యుత్ (శ్చ్యోత్) ,, = శ్చ్యోతత్

పత్ ,, = పతత్

ఆ,క్రంద్ ,, = ఆక్రందత్

విధ్ ,, = విధత్

క్లిద్ (క్లిద్య్) ,, = క్లిద్యత్

గద్ ,, = గదత్

నద్ ,, = నదత్

నర్ద్ ,, = నర్దత్

ఉంద్ ,, = ఉందత్

నింద్ ,, = నిందత్

వద్ ,, = వదత్

రుద్ ,, = రుదత్

విద్ + అత్ = విదత్

ఆ,నంద్ ,, = ఆనందత్

మద (మాద్య్) ,, = మాద్యత్

మృద్ (మృద్న్) ,, = మృద్నత్

ఖద్ ,, = ఖదత్

ఖాద్ ,, = ఖాదత్

సం,బుధ్ (బుధ్య్) ,, = సమ్బుధ్యత్

మథ్ ,, = మథత్

మంథ్ ,, = మంథత్

గృధ్ (గృధ్య్) ,, = గృధ్యత్

స్తన్ ,, = స్తనత్

ధ్వన్ ,, = ధ్వనత్

ప్ర-అన్ ,, = ప్రాణత్

(క) 'వధ' ధాతువునకు 'అత్' ప్రత్యయాంతరూపము లేదు. దీనికి అక, య, అ, (భావార్థకము) ప్రత్యయములు మాత్రమే వచ్చును.

౨౨౭. 'ప్ర' పూర్వక 'ని' యొక్క 'న' కారమునకు గద, నద, పత, ధాతువులు పరమగునేని ణత్వము వచ్చును.

ప్ర - ని - గదత్ = ప్రణిగదత్
,, ,, నదత్ = ప్రణినదత్
,, ,, పతత్ = ప్రణిపతత్ (ప్రణిపాతము)

## ౨. ఆత్మనేపదములు

యత్ (యతమ్) + ఆన = యతమానుఁడు
వృత్ (వర్తమ్) ,, = వర్తిమానము
ద్యుత్ (ద్యోతమ్) ,, = ద్యోతమానము
స్పంద్ (స్పందమ్) ,, = స్పందమానము
స్యంద్ (స్యందమ్) ,, = స్యందమానము (స్యందన్మరందధారలు అని పరస్మైపదముగా ప్రయోగము గలదు)
హ్లాద్ (హ్లాదమ్) ,, = హ్లాదమానుఁడు
స్వద్ (స్వదమ్) ,, = స్వదమానము
స్వాద్ (స్వాదమ్) ,, = స్వాదమానము
వంద్ (వందమ్) ,, = వందమానుఁడు
ముద్ (మోదమ్) ,, = మోదమానుఁడు
మ్రిద్ (మ్రదమ్) ,, = మ్రదమానము
బాధ్ (బాధమ్) ఆన ,, = బాధమానము
వృధ్ (వర్ధమ్) ,, = వర్ధమానుఁడు
వ్యథ్ (వ్యథమ్) ,, = వ్యథమానము
ఇంధ్ ,, = ఇంధానము
ఏధ్ (ఏధమ్) ,, = ఏధమానము, స మేధమానము
స్పర్ధ్ (స్పర్ధమ్) ,, = స్పర్ధమానుఁడు
జన్ (జాయమ్) ,, = జాయమానము
ప్ర, అర్థ్ (అర్థయమ్) ,, = ప్రార్థయమానుఁడు
తన్ (తన్వ్) ,, = తన్వానుఁడు
మన్ (మన్వ్) ,, = మన్వానుఁడు
కిత్ (చికిత్సమ్) ,, = చికిత్సమానుఁడు, (చికిత్స చేయువాఁడు)
బధ్ (బీభత్సమ్) ,, = బీభత్సమానుఁడు (విసిగించువాఁడు)
మాన్ (మీమాంసమ్) ,, = మీమాంసమానుఁడు (విచారించు)

(క) 'వి' పూర్వక 'పద' ధాతు వాత్మనేపద మగును.

వి, పద్ (పదమ్) ఆన = వివదమానుఁడు. (వివాహ సంసువాఁడు)

## 3. ఉభయపదములు

ఖన్ (ఖన్, ఖనమ్) అత్, ఆన = ఖనత్, ఖనమానుఁడు

ప్రథ్ (ప్రథయ్, ప్రథయమ్, ప్రథమ్) ,, ,, ప్రథయత్, ప్రథయమానుఁడు, ప్రథమానము

చింత్ (చింతయ్, చింతయమ్) ,, ,, చింతయత్, చింతయమానుఁడు

చిత్ (చేత్, చేతయమ్) ,, ,, చేతత్, చేతయమానుఁడు

వి, కత్థ్ (కత్థయ్, కత్థయమ్, కత్థమ్) ,, ,, వికత్థయత్, వికత్థయమానుఁడు, వికత్థమానుఁడు

కథ్ (కథయ్, కథయమ్) ,, ,, కథయత్, కథయమానుఁడు

శ్లథ్ (శ్లథయ్, శ్లథయమ్) ,, ,, శ్లథయత్, శ్లథయమానుఁడు

ఆ, చ్ఛాద్ (ఛాదయ్, ఛాదయమ్) ,, ,, ఆచ్ఛాదయత్, ఆచ్ఛాదయమానము

ఛేద్ (ఛేదయ్, ఛేదయమ్) ,, ,, ఛేదయత్, ఛేదయమానము

చోద్ (చోదయ్, చోదయమ్) ,, ,, చోదయత్, చోదయమానుఁడు

గ్రంథ్ (గ్రథ్న, గ్రంథయ్, గ్రంథయమ్) ,, ,, గ్రథ్నత్, గ్రంథయత్, గ్రంథయమానము

శబ్ద్ (శబ్దయ్, శబ్దయమ్) ,, ,, శబ్దయత్, శబ్దయమానుఁడు

అర్ద్ (అర్దయ్, అర్దయమ్) ,, ,, అర్దయత్, అర్దయమానుఁడు

మాన్ (మానయ్, మానయమ్) ,, ,, మానయత్, మానయమానుఁడు (పూజించు)

వాద్ (వాదయ్, వాదయమ్) ,, ,, వాదయత్, వాదయమానుఁడు

సూద్ (సూదయ్, సూదయమ్) ,, ,, సూదయత్, సూదయమానుఁడు

కీర్త్ (కీర్తయ్, కీర్తయమ్) ,, ,, కీర్తయత్, కీర్తయమానుఁడు

### అక, తృ, ప్రత్యయములు

నద్ + అక, నాదకుఁడు, మాదకము, వేధకుఁడు, సర్తకుఁడు, వర్ధకము, మొ.

౨౨౮. కథ, శ్లథ, వధ, జన ధాతువులకు అక, ఇన్, య, ఇకా, అమ్ ప్రత్యయములు పరమగునేని ఉపధాదీర్ఘము రాదు.

కథకుఁడు, శ్లథకుఁడు, వధకుఁడు, జనకుఁడు.

(క) 'ఖన' కు 'అక' ప్రత్యయమునం దుపధాదీర్ఘము రాదు. 'ప్రథ' కు వికల్పము.

ఖనకుఁడు, ప్రాథకుఁడు, ప్రథకుఁడు

౨౨౯. ఏ ప్రత్యయము పరమైనను కిత, బధ, మాన (విచారించు) ధాతువులకుఁ గ్రమముగా చికిత్స్, బీభత్స్, మీమాంస్ ఆదేశములు వచ్చును.

చికిత్సకుఁడు, బీభత్సకుఁడు, మీమాంసకుఁడు

౧౬౩ సూత్రముచే 'ఇ'కారాగమము

వృధ్+ఇ+తృ=వర్ధితృ, చికిత్సితృ, బీభత్సితృ, మీమాంసితృ, వేదితృ

వేదమున 'విద' ధాతువునకు 'ఇ'కారాగములేని రూపమును గానఁబడుచున్నది. అది లోకమునను వ్యవహరింపఁబడుచున్నది.

వేత్తృ

౨౩౦. క్లిద, స్యంద, ధాతువులకుఁ దకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'ఇ'కారాగము వికల్పముగా వచ్చును.

క్లేదితృ - క్లేత్తృ స్యందితృ - స్యంత్తృ

౨౩౧. ఛేద, చింత, కథ, ఛాద, చోద, శబ్ద, అర్ద, అర్థ, కీర్త, సూద, మాన (పూజించు), వాద, ధాతువులకు (త, తి, తవ్య మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని నిత్యముగా 'అయ్' ఆదేశము వచ్చును.

చింతయితృ, కీర్తయితృ, మానయితృ

(క) ప్రథ, గ్రంధ, కత్థ, చిత ధాతువులకుఁ బై ప్రత్యయములు పరమగునేని వికల్పముగా 'అయ్' ఆదేశము వచ్చును.

ప్రథయితృ, ప్రథితృ వి, కత్థయితృ, వి, కత్థితృ
గ్రంథయితృ, గ్రథితృ చేతయితృ, చేతితృ

కర్త్రర్థమున 'అ' ప్రత్యయము :

శ్లథ్+అ=శ్లథము, విశ్లథము.

అన్-,,=అనము, పురా+అనము=పురాణము(పురా అనితి జీవతీతి) 'పురాపి నవం పురాణం'అని నిరుక్తమున వ్యుత్పత్తి గలదని గణరత్నమహోదధిలోఁ గలదు.

బధ్+,,=బీభత్సము. (రసము) చూ. సూ. ౨౨౯.

౨౩౨. అర్ద, సూద ధాతువులకుఁ గర్త్రర్థమున అన (ల్యు) ప్రత్యయము వచ్చును.

జనార్దనుఁడు, మధుసూదనుఁడు

(క) 'ని' కిఁ బరమైన 'సూద'యొక్క 'స'కారము 'ష'కార మగును.

ని - సూదన=నిషూదనుఁడు

౨౩౩. ప్రియ, వశ, పదము లుపపదములుగాఁ గల 'వద' ధాతువునకు కర్త్రర్థమున అ (ఖశ్) ప్రత్యయమును ఉపపదమునకు 'మ' కారాగమమును వచ్చును.

ప్రియంవదుఁడు, వశంవదుఁడు

౨౩౪. 'విద' ధాతువునకుఁ గర్త్రర్థమున వత్ (క్వసు) ప్రత్యయము వచ్చును.

విద్వత్ (విద్వస్)

౨౩౫. కర్మవాచకోపపదక మగు 'విద' ధాతువునకుఁ గర్త్రర్థమున క్విప్ప్రత్యయ మగును.

మంత్రవిత్, బ్రహ్మవిత్, వేదవిత్, మొ.

(క) 'వి' పూర్వక 'ద్యుత' ధాతువునకుఁ గర్త్రర్థమున క్విప్ప్రత్యయము వచ్చును.

విద్యుత్ (విద్యోతతే ఇతి)

(ఖ) కర్మార్థమున 'మృద'కు క్విప్ప్రత్యయము వచ్చును.

మృత్ (మృద్యతే ఇతి)

(గ) కరణార్థమున సం,పూర్వకమగు 'ఇంధ' కు క్విప్ప్రత్యమును అనుస్వార లోపమును వచ్చును. కర్త్రర్థమందుఁ గేవలమగు 'ఇంధ' కును గ్విప్ప్రత్యయమును అనుస్వారలోపమును వచ్చును.

సం+ఇంధ్-సమిత్ = కాష్ఠము (చూ. సూ. ౨౨౧ క) (సమిధ్యతే అగ్నిః అనేన)

అగ్ని-ఇత్=అగ్నిత్ (అగ్నిని రగిలించువాఁడు.) దీనినుండియే, అగ్నిగ్రపదము నిష్పన్నము.

(ఘ) 'ని' పూర్వక 'వృత్'నకు అధికరణార్థమున క్విప్ప్రత్యయము వచ్చును.

ని-వృత్=నీవృత్ దేశము. (నితరాం వర్తంతే జనాః అత్ర.) చూ. సూ. ౯౦. క.

౨౩౬. సుబంతోపపదక మగు 'జన'ధాతువునకుఁ గర్త్రర్థమున అ (డ) ప్రత్యయ మును 'అన్' కు లోపమును నగును.

పంక - జన్ - అ=పంకజము (పంకే జాయతే), జలజము, మొ.

ద్వి - జన్ - ,,=ద్విజము (ద్వాభ్యాం జాయతే)

ఉద్+భిద్+,, ,,=ఉద్భిజ్జము (ఉద్భిత్ సన్ జాయతే) ఉద్భిద్య జాయతే అనియుఁ గొందఱు విగ్రహింతురు.

## తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము :

సంవాదిన్ - ప్రణాదిన్ (చూ. సూ. ౨౨౭) అభ్యర్థిన్, మర్మవేదిన్, శాస్త్రవేదిన్, ద్వివేదిన్ (రెండు అనఁగా రెండు వేదములో శాస్త్రములోఁ దెలిసినవాఁడు) త్రివేదిన్, చతుర్వేదిన్: మొ.

(క) తాచ్ఛీల్యార్థమున నీక్రింది ధాతువులకుఁ బ్రత్యయములును రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు :

| | |
|---|---|
| గృధ్ + అన = గర్ధనుఁడు | వంద్+ఆరు = వందారువు. |
| వి, కత్థ్ ,, = వికత్థనుఁడు | ఉన్మద్,,ఇష్ణు = ఉన్మదిష్ణువు. |
| స్యంద్ ,, = స్యందనము | ప్ర, జన్ ,, = ప్రజనిష్ణువు |
| వి, కృత్ ,, = వికర్తనుఁడు | ఉత్పత్ ,, = ఉత్పతిష్ణువు |
| ప్ర, ద్యుత్ ,, = ప్రద్యోతనుఁడు | వృధ్ ,,అన= వర్ధిష్ణువు, వర్ధనుఁడు. |

నింద్ + అక = నిందకుఁడు　　వృత్ ఇష్ణు-అన= వర్తిష్ణువు, వర్తనుఁడు.
పత్ ,, ఉక (ఉకఞ్)=పాతుకము　శబ్ద్ ,, ,, = శబ్దనము.
పత్ ఆలు, అన=పతయాళువు, పతనము; విద్ (ఉ) = విందువు.
బధ్ - ఉ =బీభత్సువు (చూ. సూ. ౨౭౯)
కిత్ ,, =చికిత్సువు.　　మాన్+ఉ=మీమాంసువు.

(ఖ) ఈ ధాతువులకు 'ఇన్' ప్రత్యయమును వచ్చును.
అంతర్వర్తిన్, ఉన్మాదిన్ మొ.

(గ) 'బ్రహ్మ'-పదపూర్వకమగు 'వద' ధాతువునకుఁ గర్త్రర్థమున 'ఇన్' ప్రత్యయము వచ్చును.
బ్రహ్మ - వద్ - ఇన్ = బ్రహ్మవాదిన్. (బ్రహ్మ వదతీతి)

తుకామ, తుమనః ప్రత్యయములు.

వర్తితుకాముఁడు - వర్తితుమనసుఁడు,　స్యందితుకాముఁడు - స్యంత్తుకాముఁడు.
క్లేదితుకాముఁడు - క్లేత్తుకాముఁడు,　కథయితుకాముఁడు-కథయితుమనసుఁడు.

కర్త్రర్థమున 'త' ప్రత్యయము :

పతితము, ముదితుఁడు, రుదితుఁడు, ధ్వనితము, ప్రాణితుఁడు, ప్రథతము, శబ్దితము, ద్యుతితము,
ప్రరుదితా తాంచ ప్రరుదితాం మహాశ్వేతాం దృష్ట్వా (కాదంబరీ)

(క) ఈ క్రిందిధాతువుల రూపవిశేషములు గమనించునది.

| | |
|---|---|
| ఉంద్ + త = ఉన్నము, ఉత్తము | నృత్ ,, = నృత్తము |
| ఆ, హ్లాద్ ,, = ఆహ్లాన్నము | ఇంధ్ ,, = ఇద్ధము |
| చిత - ,, = చిత్తము, చేతితము | మద్ ,, = మత్తము |
| వృధ్ ,, = వృద్ధము | జన్ ,, = జాతము |
| వృత్ ,, = వృత్తము | స్యంద్ ,, = స్యన్నము |
| సమృధ్ ,, = సమృద్ధము | తన్ ,, = తతము |

(ఖ) 'తత' శబ్దము పరమగునేని 'సం' యొక్క మకారమునకు వికల్పముగా లోపము వచ్చును.
సంతతము = సతతము, సంతతము.

(గ) 'జాత'శబ్దము తత్తదుపసర్గలఁగూడినపుడు గలుగు నర్థభేదమును గమనించునది.
శ్లో. మాతృతుల్యగుణో జాత స్త్వనుజాతః పితుస్సమః
అతిజాతోఽధిక స్తస్మా దపజాతోఽధమాధమః.

భవిష్యత్కాలమున స్యత్, స్యమాన ప్రత్యయములు.

వర్తిష్యత్, జనిష్యమాణము, వర్ధిష్యమాణము, క్లేదిష్యమాణము, క్లేత్స్యమానము, స్యందిష్యమాణము,
స్యంత్స్యమానము. (చూ. సూ. ౨౩౦).

౦౩౭. 'ఖన'కుఁ గరణార్థమున 'ఇత్ర' ప్రత్యయము వచ్చును.

ఖనిత్రము

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము :

ఆస్వాద్యమానము, ప్రార్థ్యమానము, కథ్యమానము.

(క) 'యమాన' ప్రత్యయము పరమగునేని 'గ్రంథ'కు వికల్పముగా ననుస్వారలోపమును, 'వద'యొక్క 'వ'కారమునకు నిత్యముగా 'ఉ'కారమును వచ్చును.

గ్రంథ్ + యమాన = గ్రథ్యమానము, గ్రంథ్యమానము

వద్ ,, ,, = ఉద్యమానము

కర్మార్థమున 'త' ప్రత్యయము :

చింతితము, కథితము, ఆస్వాదితము, విదితము, విధిలము వ్యుదితము, ప్రమదితము, వ్యథితుఁడు, ప్రార్థితుఁడు, కీర్తితము, వాదితము, ఖేదితము, మానితము (పూజ), మీమాంసితము (విచారించు)

(క) ఈ క్రింది ధాతువులకు 'త'ప్రత్యయము పరమగునెడ రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

గృధ్ + త = గృద్ధము కృత్ + త = కృత్తము

గ్రంథ్ + ,, = గ్రంథితము, గ్రథితము వద్ + ,, = ఉదితము (యదితము)

మణ్ + ,, = మతము యత్ + ,, = యత్తము, (ఆయత్తము)

కర్మార్థమున 'స్యమాన' ప్రత్యయము :

కథయిష్యమాణము, ప్రార్థయిష్యమాణము, క్లేదిష్యమాణము, క్లేత్స్యమానము.

అర్హాశక్యాద్యర్థములందు య, తవ్య, అనీయ ప్రత్యయములు :

య :— స్వాద్యము, ఆచ్ఛాద్యము, బాధ్యము, అనుమోద్యము, చింత్యము, కథ్యము, జన్యము, వధ్యుఁడు (చూ. సూ. ౭౨౭) వృద్యము, గృధ్యము, (చూ. సూ. ౧౬౯)

(క) మద, గద, యత, ధాతువులకు య (క్యప్) ప్రత్యయము పరమగునేని నుపధాదీర్ఘము రాదు.

మద్యము, గద్యము, యత్యము, ప్రయత్యము.

సోపసర్గకములగు మద, గద ధాతువుల కుపధాదీర్ఘము రావచ్చును.

ప్రమాద్యము, ప్రగాద్యము.

(ఖ) 'నఞ్' పూర్వక 'వద' ధాతువునకు 'య' ప్రత్యయము పరమగునేని నింద్యార్థమున నుపధాదీర్ఘము రాదు.

న - వద్ - య = అవద్యము = నింద్యము, అనవద్యము = అనింద్యము.

(గ) 'య' ప్రత్యయము పరమగునేని 'ఖన'కు 'న'కారలోపమును 'ఖ'యొక్క 'అ'కారమునకు ఏత్వమును వచ్చును.

ఖన్ - య = ఖేయము.

(ఘ) కరణార్థమున 'విద'కు 'య' ప్రత్యయము :

విద్ + య = విద్యా (తెలివిడికి సాధనము) వేద్యము (అర్థాద్యర్థకము)

(ఙ) 'ని' పూర్వక 'పత' ధాతువునకు అధికరణార్థమున 'య' ప్రత్యయము.

నిపత్యా = నిమ్నోన్నతభూమి (నిపతంత్యస్యాం)

(చ) కొన్నియెడల భావార్థమునను 'య' ప్రత్యయము :

నృత్యము.

(ఛ) 'బ్రహ్మ' పద ముపపదముగాఁగల 'వద' ధాతువునకు భావార్థమున య (క్యప్) ప్రత్యయమును 'వ' కారమునకు వికల్పముగా 'ఉ'కారమును వచ్చును.

బ్రహ్మ - వద్ + య = బ్రహ్మ + ఉద్య = బ్రహ్మోద్యము, బ్రహ్మవద్యము.

(జ) 'మృషా,అనృత' పదము లుపపదములుగాఁగల 'వద' ధాతువునకుఁ గర్మార్థమున య (క్యప్) ప్రత్యయమును నిత్యముగా 'వ' కారమునకు 'ఉ' కారమును వచ్చును.

మృషా+వద్+య=మృషా+ఉద్య = మృషోద్యము (అసత్యము గాఁ బలుకఁబడిన)

"ఉచ్ఛ్రియ సౌందర్యగుణా మృషోద్యాః"

అనృత + వద్+య=అనృతోద్యము.

(ఝ) ఈ 'వద' ధాతువునకు భావార్థమునను 'య (క్యప్) ప్రత్యయము వచ్చును.

అనృతోద్యము = అనృతవచనము

మృషోద్యము = మృషావచనము

తవ్య:—చింతయితవ్యము, కీర్తయితవ్యము, జనితవ్యము, క్లేదిత్యము, క్లేత్తవ్యము.

అనీయ: —వందనీయము, కీర్తనీయము, ఆనందనీయము.

ఈషత్, సు, దుస్, వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము.

దుర్వదము - సువదము దుష్కథము - సుకథము.

'అవశ్యం' శబ్దమునకు :

అవశ్యకథ్యము, అవశ్యకథయితవ్యము, అవశ్యకథనీయము.

భావార్థమున త, తి, అన, అనా, అ, ఆ, న (నజ్) అథు, ఇ, ఇకా, ప్రత్యయములు.

త: — నృత్తము, వృత్తము, రుదితము.

తి: — సమృద్ధి, కృత్తి, వృద్ధి, ఆయత్తి, కృత్తి, ఉత్తి, విక్లిత్తి, సంవిత్తి.

(క) ఈ క్రింది ధాతువులకు 'తి' ప్రత్యయము పరమగునేని రూపములు యథా ప్రయుక్తముగా గ్రాహ్యములు.

కీర్త్ + తి = కీర్తి జన్ — తి=జాతి మన్ - తి = మతి

ఆ, హ్లాద్,,= ఆహ్లత్తి తన్ ,, = తతి

అన:—మథనము, మంథనము,కీర్తనము, స్యందనము,కర్తనము,భీభత్సనము,చికిత్సనము, మీమాంసనము

(క) 'కృత' కు కర్తనము అని కావలసియున్నది. కృంతన మనియు ప్రయోగము గలదు.

"విరహినికృంతనకుంతముఖాకృతి కేతకిదంతురితాశే" గీతగోవిందము.

"యథా సౌమ్య! ఏకేన నఖనికృంతనేన" (ఛాందోగ్యము ౬ అధ్యాయము)

ఈస్థలములందు 'కృంతన' పదము కరణార్థమునఁ బ్రయుక్తము.

(ఖ) కర్త్రర్థమునను, కరణార్థమునను 'అన' ప్రత్యయము వచ్చును.

చేతనము - (చేతయతే ఇతి); వదనము- (ఉద్యతే అనేన.)

అనా:—చోదనా, చింతనా, చేతనా.

అ:—గ్రంథము, మాథము, (చూ. సూ. ౧౮౯) మంథము, సమ్మర్దము, ద్యోతము, ఖాదము, ఆహ్లాదము, వేధము, ప్రాణము, స్పందము (నిస్పందము), స్యందము (నిస్యందము), (వేగార్థమున అనుస్వారలోపము - స్యదము) వధము (చూ. సూ. ౨౨౦)

(క) నిష్పందము, నిష్యందము నని వ్యవహారము గలదు. ఇది చింత్యము. 'నిస్పందము' నిస్యందము, అనియే యుండవలెను.

(ఖ) ౧౮౯ సూత్రముచే నుపధాదీర్ఘము బహుళము గావున నీ క్రింది ధాతువులకు వికల్పము.

నినదము - నినాదము; నిగదము - నిగాదము; నిస్వనము - నిస్వానము.

(గ) సోపసర్గక 'మద' ధాతువునకు అ (అప్) ప్రత్యయము పరమగు నేని నిత్యముగా నుపధాదీర్ఘము వచ్చును. కేవలమునకు రాదు.

ఉన్మాదము, ప్రమాదము, మదము.

(ఘ) హర్షార్థమున సోపసర్గమైనను దీర్ఘము రాదు.

ప్రమదము - సమ్మదము.

(ఙ) 'ఆఙ్' పూర్వక 'ఖన' ధాతువునకుఁ గరణార్థమున అ, (ఘఞ్,అప్) అ (డ) అర (డర) ఇక, ఇకవక, ప్రత్యయములు వచ్చును. అ,(ఘఞ్,అప్) ప్రత్యయము పరమగుచో వికల్పముగా నుపధాదీర్ఘము వచ్చును.

ఆ — ఖన్ - అ=ఆఖానము, ఆఖనము (పాణి)

,, ,, ఇక=ఆఖనికము ,,

,, ,, ఇకవక=ఆఖనికవకము ,,

(చ) అ (డ) అర (డర) ప్రత్యయములు పరమగునేని 'ఖన' యొక్క 'అన్' నకు లోపము వచ్చును.

ఆ - ఖన్ - అ(డ)=ఆఖము. ఆ ఖన్ అర(డర) = ఆఖరము (పాణి).

(ఛ) ఉపపదపూర్వకమును, ఏకోపసర్గపూర్వకమును నగు 'ఛాద' ధాతువునకు కరణార్థమున 'అ' (ఘఞ్, అప్) ప్రత్యయమును నది పరమగునేని ధాతువున కుపధాహ్రస్వమును వచ్చును.

దంత - ఛాద్+అ=దంతచ్ఛదము. (దంతాః ఛాద్యంతే అనేన)

ప్ర ,, ,, =ప్రచ్ఛదము. (ప్రచ్ఛాద్యతే అనేన)

సం. ఉప,, ,, సముపచ్ఛాదము (ఇట నుపసర్గద్వయము గలదు కావున హ్రస్వము రాదు.)

(జ) కర్మార్థమునందును ఈ 'అ' ప్రత్యయము గొన్నియెడల వచ్చును.

అర్థము - (అర్థ్యతే ఇతి) పురుషార్థములు మొ. చోట్ల నిట్లే.

ఆ:—స్పర్థా, కథా, చింతా, నిందా, ప్రథా, వ్యథా, బీభత్సా, చికిత్సా, మీమాంసా.

న: —న(నఙ్)యత్+న = యత్నము, (ఇట సంధిరాదు)

అథు:—(అథుచ్) ఆనందథువు. ఇ(ఇక్):—జని, ద్యుతి, చితి

ఇకా:—జనికా మొ.

(ఝ) భావార్థమునఁ గొన్ని ధాతువులకుఁ గ్విప్రత్యయము వచ్చును.

ముత్, చిత్.

## ప్రేరణము.

వద్ - వాదయితృ. అభివాదయితృ.

(క) వ్యథ, జన, ధ్వన ధాతువులకుఁ బ్రేరణమున నుపధాదీర్ఘము రాదు.

వ్యథ్ - వ్యథయితృ మొ. ధ్వన్ - ధ్వనయితృ మొ.

జన్ - జనయితృ, జనకుఁడు. జనితము.

(ఖ) 'స్వన' కుపధాదీర్ఘము వికల్పము.

స్వనయితృ - స్వానయితృ మొ.

(గ) 'మద' ధాతువునకు హర్షార్థమున నుపధాదీర్ఘము రాదు.

మద్ - మదయితృ (హర్షింపఁజేయువాఁడు)

,, మాదయితృ (మదింపఁజేయువాఁడు)

విధ్ - వేధయితృ, రుద్ - రోదయితృ, నృత్ - నర్తయితృ

(ఘ) ప్రేరణార్థక నంద, మద, ధాతువులకుఁ గర్త్రర్థకరణార్థముల అన, (ల్యు) ప్రత్యయము వచ్చును.

నందనుఁడు (నందయతీతి); మదనుఁడు (మదయతీతి లేక మాద్యత్యనేన ఇతి)

ఆప్తనిఘంటువున 'వృధ'కుఁ బ్రేరణమున 'వర్ధయతి'వలె 'వర్ధాపయతి' అనియు రూపముండుననియు 'యది కోపి త్వాం మదయంతికాలాభేన వర్ధాపయతి కిం తస్య పారితోషికం కరోమి' 'అను మాలతీమాధవము'నందలి వాక్యము నుదాహరించెను. అట్టియెడ నీవిధమునఁ గృదంతరూపము లుండును.

(ఛ) 'వృధ'కుఁ బ్రేరణమున అజాదియకారాది ప్రత్యయములు పరమగునేని 'వర్ధాప్' అనియు 'త' ప్రత్యయము తప్ప మిగిలిన తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'వర్ధాపయ్' అనియు 'త' ప్రత్యయము పరమగునేని 'వర్ధాపి' అనియు వికల్పముగా నాదేశములగును.

వృధ్:– వర్ధాపయిత్రు, హార్దాపకుఁడు, వర్ధాప్యమానము, వర్ధాపితము, వర్ధాపనము మొ.

(జ) 'వర్ధాపక' శబ్దమునకు ఆప్టేనిఘంటువున నీ క్రింది విధమున నర్థము వ్రాయఁబడి యున్నవి.

వర్ధాపకం యదానందా దలంకారాదికం పునః
ఆకృష్య గృహ్యతే పూర్ణపాత్రం పూర్ణానకంచ తత్
హార్షాన్యుత్సవకాలే యదలంకారాంశుకాదికం
ఆకృష్య గృహ్యతే పూర్ణపాత్రం స్యాత్పూర్ణకంచ తత్.

అనఁగా వర్ధాపక, పూర్ణపాత్ర, పూర్ణానక, పూర్ణికశబ్దములు పర్యాయపదములు. సంతోషసమయమందు నమూల్యములయిన వస్త్రాలంకారములతో నింపి పరిజనుల అహమహమికతో గ్రహింపనొసఁగినపాత్రము వర్ధాపకాది నామములతో వ్యవహరింపబడుచున్నది. 'వర్ధాపన' శబ్దమునకు(కర్త్రర్థక 'అన' ప్రత్యయాంతము) 'జన్మదినోత్సవము' అను నర్థము వ్రాయఁబడినది. ఈ కాలమున నీ యర్థమున 'వర్ధంతీ' పదమును వాడుచున్నారు. (చూ. పుట. 303-చ)

(ఝ) వృధ్, వర్ధయిత్రు, వర్ధకుఁడు, వర్ధ్యమానము, వర్ధితము, వర్ధనము.

(ఞ) 'వృధకుఁ బ్రేరణార్థమునకుఁ గర్త్రర్థమున' అన, ప్రత్యయమగును.
వర్ధనుఁడు (వర్ధయతీతి) ఆనందవర్ధనుఁడు – మర్దనం గుణవర్ధనం మొ.

## యఙంతములు

నృత్ – యఙ్ నరీనృత్య్+అమాన = నరీనృత్యమానము
వద్ – ,, వావద్య్+ ,, = వావద్యమానము.
రుద్ – ,, రోరుద్య్+ ,, = రోరుద్యమానము
పత్ – ,, పనీపత్య్+ ,, = పనీపత్యమానము
తఞ్ – ,, తంతన్య్+ ,, = తంతన్యమానము

(ట) పత్‌నకు యఙ్జంతమునకుఁ గర్త్రర్థమున 'అ' ప్రత్యయము వచ్చును. 'వద్'నకు, ఆ, ఊ, క ప్రత్యయము వచ్చును.

అవి వచ్చునపుడు రూపము లీ క్రిందివిధమున నుండును.
పత్ – యఙ్ (పతాపత్)+అ = పతాపతుఁడు
వత్ – ,, (వదావత్)+ ,, = వదావదుఁడు (వదరుఁబోతు)
,, ,, (వావద్) +ఊక= వావదూకుఁడు ,,

## సన్నంతములు.

విద్ - సన్ (వివిదిష్)+ఉ = వివిదిషువు.
„ యమాన = వివిదిష్యమాణము.
„ త = వివిదిషితము.
„ అన, ఆ = వివిదిషణము, వివిదిషా.

తవర్గాంత ధాతుప్రకరణము సమాప్తము.

# ౧౨. పవర్గాంత ధాతుప్రకరణము

## ౧. వ భాగము (అనిట్ ధాతువులు)

౧. ఆప్ = పొందు (ఆప్లృ)
౨. క్షిప = విసరు
౩. తప = తపించు
౪. తృప = తృప్తిపడు
౫. దృప = గర్వించు
౬. లిప = పూయు
౭. లుప = లోపించు
౮. వప = విత్తు
౯. శప = శపించు
౧౦. స్వప = నిద్రించు (ఞిష్వప్)
౧౧. సృప = జరుగు (సృప్లృ)
౧౨. యభ = రతిసేయు
౧౩. ఆ,రభ = ఆరంభించు
౧౪. లభ = పొందు (డులభష్)
౧౫. గమ = పోవు (గమ్లృ)
౧౬. నమ = నమస్కరించు (ణమ)
౧౭. యమ = నియమించు
౧౮. రమ = క్రీడించు (రము)

## ౧. పరస్మైపదములు

ఆప్ (ఆప్నువ్) అత్ = ఆప్నువత్
క్షిప్ „ = క్షిపత్
తప్ „ = తపత్
స్వప్ „ = స్వపత్
సృప్ (సర్ప్) అత్ = సర్పత్
యభ్ „ = యభత్
గమ్ (గచ్ఛ్) „ = గచ్ఛత్
నమ్ „ = నమత్

ని, యమ్ (యచ్ఛ్)అత్ = ని, యచ్ఛత్

౨౩౮. 'తప' ధాతువు పరమగునేని 'నిస్' యొక్క 'స' కారమునకు షత్వము వచ్చును.

నిస్+తపత్ = నిష్+తపత్ = నిష్టపత్ (చూ. సూ. ౫౯)

౨౩౯. ప్ర, పరి, పరా, నిర్, ఉపసర్గలకుఁ బరమైన 'నమ' యొక్క నకారమునకు ణత్వము వచ్చును.

ప్ర - నమత్ = ప్రణమత్, పరిణమత్

(క) 'పరి' పూర్వక 'నమ' ధాతువునకు ఆత్మనేపదరూపమును గానవచ్చుచున్నది. 'పరిణమమాణము' (బుద్ధిరూపేణ పరిణమమాణం- పంచదశీ. ౬ ప్రకరణము. ౧౫౪ శ్లోకవ్యాఖ్య.) పృషోదరాదిపాఠముచే 'మాన' యొక్క నకారమునకు ణత్వము.

## ౨. ఆత్మనేపదములు

ఆ, రభ్ (రభస్) ఆన = ఆరభమాణము

లభ్ లభస్) ,, = లభమానము గాహ్ (గాహస్) ఆన = గాహమానము

(క) 'వి' పూర్వక 'రమ' ధాతువు పరస్మైపదమగును.

విరమ్ + అత్ = విరమత్

## ౩. ఉభయపదములు

లిప్ (లింప్, లింపమ్) అత్, ఆన = లింపత్, లింపమానుఁడు

లుప్ (లుప్య్, లుంప్, లుంపమ్) = లుప్యత్, లుంపత్, లుంపమానము

వప్ (వప్, వపమ్) = వపత్, వపమానము

తృప్ (తృప్య్, తర్ప్, తర్పయ్, తర్పయమ్) = తృప్యత్, తర్పత్, తర్పయత్, తర్పయమాణుఁడు

దృప్ (దృప్య్, దర్ప్, దృప్, దర్పయ్, దర్పయమ్) = దృప్యత్, దర్పత్, దృపత్, దర్పయత్, దర్పయమాణుఁడు

శప్ (శప్, శపమ్) = శపత్, శపమానుఁడు

### అక, తృ, ప్రత్యయములు

ప్ర, ఆప్ + అక = ప్రాపకము తృప్ + అక = తర్పకము

ఆ, క్షిప్ + అక = ఆక్షేపకము ని, యమ్ + అక = నియామకుఁడు

౨౮౦. అజాదిప్రత్యయములు పరమగునేని రభ, లభ ధాతువుల 'భ'కారమునకు ముందనుస్వారము వచ్చును.

ఆ - రభ్+అక = ఆరంభకుఁడు గమ్ + తృ = గంతృ

ప్ర - లభ్+అక = ప్రలంభకుఁడు నమ్ ,, = నంతృ; ప్రణంతృ

శప్ + తృ = శప్తృ రమ్ ,, = రంతృ

యమ్ + తృ = యంతృ, నియంతృ

౨౮౧. 'భ'కారమునకుఁ బరమైన ప్రత్యయ 'త'కారమునకు 'ధ'త్వమును 'భ'కారమునకు 'బ'త్వమును వచ్చును.

ఆరభ్ + తృ= ఆరభ్ + ధృ = ఆరబ్ధృ

లభ్ + ,, = లభ్ + ,, = లబ్ధృ

యభ్ + ,, = యభ్ + ,, = యబ్ధృ

౨౭౨. తృప, దృప ధాతువులకు (త, తి తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'అయి' ఆగమము వికల్పముగా వచ్చును. (చూ. సూ. ౧౬౨.)

తృప్ + అయి + తృ = తర్పయితృ   దృప్ + అయి + తృ = దర్పయితృ.

౨౭౩. తృప, దృప, సృప, ధాతువులకు (త. తి తప్ప మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'ఋ'కారమునకు వికల్పముగా రేఫము వచ్చును.

తృప్ + తృ = త్రప్తృ   దృప్ + తృ = ద్రప్తృ

సృప్ + తృ = స్రప్తృ, సర్ప్తృ (చూ. సూ. ౧౬౨)

౨౭౪. గుణవిశిష్టమగు తృప్, దృప్, ధాతువులకుఁ బరమైన (త, తి, తప్ప మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములకు ముందు 'ఇ'కారాగమము వికల్పముగా వచ్చును.

తర్ప + ఇ + తృ = తర్పితృ, తర్ప్తృ;   దర్ప + ఇ + తృ = దర్పితృ, దర్ప్తృ

(క) మొత్తము తర్పయతృ, త్రప్తృ, తర్పితృ, తర్ప్తృ అని నాలుగు రూపము లుండును. ఇట్లే 'దృప'కును గలవు.

౨౭౫. 'లలాట' పద ముపపదముగాఁగల స్వార్థ 'తప'ధాతువునకును, ద్విషత్, పర, శబ్దము లుపపదములుగాఁగల ప్రేరణార్థక తప్ (తాప్) ధాతువునకును గర్త్రర్థమున అ (ఖశ్) ప్రత్యయము వచ్చును. ప్రేరణధాతువుయొక్క యుపధకు హ్రస్వమును ఉభయత్ర ఉపపదములకు 'మ'కారాగమమును వచ్చును. 'ద్విషత్' యొక్క తకారమునకు లోపము వచ్చును.

లలాట - తప్ - అ = లలాటంతపుఁడు (లలాటం తపతీతి)

ద్విషత్ - తాప్ - ,, = ద్విషంతపుఁడు (ద్విషతః తాపయతీతి)

పర - ,, - ,, = పరంతపుఁడు (పరాన్ ,, )

౨౭౬. ఉపపద పూర్వకమగు 'గమ' ధాతువునకుఁ గర్త్రర్థమున 'అ' (ఖచ్) ప్రత్యయమును, ఉపపదమునకు 'మ'కారాగమమును వచ్చును.

మిత - గమ్ - అ = మితంగమము (మితముగా నడచునది. ఏనుఁగు)

హృదయ ,, ,, = హృదయంగమము పూర్వం-గమ్-అ = పూర్వంగమము మొ.

౨౭౭. అంత, అత్యంత, అధ్వ, దూర, పార, సర్వ, అనంత, సర్వత్రి, పన్న, సు, దుర్, ఉరస్, విహాయస్, ప్రభృతి శబ్దములకుఁ బరమైన 'గమ' యొక్క 'అమ్' స్థానమున అ (డ) ప్రత్యయము వచ్చును.

అంత - గమ్ + అ = అంతగము   అధ్వ - గమ్ + అ = అధ్వగుఁడు

దుర్ - గమ్ + అ = దుర్గము

(క) 'ఉరస్' యొక్క సకారము లోపించును.

ఉరస్ - గమ్ - అ = ఉరగము

(ఖ) 'విహాయస్' నకు 'విహ' ఆదేశము వచ్చును.

విహాయస్ - గమ్ - అ - విహగము

(గ) ప్రభృతిశబ్దముచే గ్రామగము, తురగము, భుజగము, ప్లవగము, అతిగము, మొదలగునవి గ్రాహ్యములు.

(ఘ) తుర, భుజ, విహ, ప్లవ, శబ్దములకుఁ బరమైన 'గమ' యొక్క 'అమ్' నకు వికల్పముగా అ (డ) ప్రత్యయమును, ఉపపదమునకు మకారాగమమును వచ్చును. వికల్పముపక్షమున ౨౮౫ సూత్రముచే అ (ఖచ్) ప్రత్యయమగును.

తుర - గమ్ + అ = తురంగము, తురంగమము.

భుజ ,, ,, = భుజంగము, భుజంగమము.

విహ ,, ,, = విహంగము, విహంగమము.

ప్లవ ,, ,, = ప్లవంగము, ప్లవంగమము.

౨౮౬. 'వాచ్' శబ్దపూర్వకమగు 'యమ' ధాతువునకు అ (ఖశ్) ప్రత్యయమును, 'వాచ్'నకు అంతాగమముగా 'అమ్' ప్రత్యయమును వచ్చును.

వాచ్ + అమ్ + యమ్ + అ = వాచంయముఁడు.

౧౬౦ సూత్రముచే అ (అచ్) ప్రత్యయము.

రమ్ + అ = రమము, స్తంబేరమము.

(క) 'అ' ప్రత్యయము పరమగునేని 'సృప' యొక్క ఉపధకు గుణమగును.

సృప్ + అ = సర్పము. (సర్పతీతి)

(ఖ) 'గమ' ధాతువునకుఁ గర్త్రర్థమునఁ గ్విప్పగును. రూపము యథానిర్దిష్టముగా గ్రాహ్యము.

గమ్ - క్విప్ = జగత్. (గచ్ఛతీతి)

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము.

శీఘ్ర - గమ్ + ఇన్ = శీఘ్రగామిన్

సం - తృప్ ,, = సంతర్పిన్

ఆ - రభ్ ,, = ఆరంభిన్ (చూ. సూ. ౨౮౧)

ప్ర - లభ్ ,, = ప్రలంభిన్ ,,

సర్వ - లుప్ ,, = సర్వలోపిన్

ఆ - యమ్ ,, = ఆయామిన్

అంతస్ - ,, = అంతర్యామిన్

ప్ర - నమ్ ,, = ప్రణామిన్ (చూ. సూ. ౨౩౯)

(క) 'యమిన్' శబ్దము తద్ధిత మత్వర్థక 'ఇన్' ప్రత్యయాంతము.

(ఖ) ఈ క్రింది ధాతువులకు విశేషరూపములు గమనించునది.

క్షిప్ + ను = క్షిప్నువు    నమ్ - ర = నమ్రము

పరి ,,  ఆక = పరిక్షేపకుఁడు.    గమ్ - త్వర (క్వరప్) = గత్వరుఁడు.

(గ) భవిష్యదర్థమున 'ఆఙ్'పూర్వక 'గమ' ధాతువునకు 'ఇన్' ప్రత్యయము వచ్చును.
ఆగామిన్ (ఆగమిష్యన్)

(ఘ) భవిష్యదర్థమునఁ గేవలమగు (అనుపసర్గకమగు) 'గమ' ధాతువున కుపధా దీర్ఘము రాదు.

గమిన్, గ్రామగమిన్ (గ్రామంగమిష్యన్)

తుకామ, తుమనః, ప్రత్యయములు:

ఆప్తుకాముఁడు, ఆప్తుమనసుఁడు.

తర్పయితుకాముఁడు, తృప్తుకాముఁడు, తర్పితుకాముఁడు, తర్ప్తుకాముఁడు.

గంతుకాముఁడు, రంతుమనసుఁడు, నంతుకాముఁడు, ప్రణంతుకాముఁడు.

ఆరబ్ధుకాముఁడు, లబ్ధుకాముఁడు మొ.

కర్త్రర్థమున 'త' ప్రత్యయము:

ఆప్తము, వ్యాప్తము, తప్తము, నిష్టప్తము (చూ. సూ. ౨౩౭)

ప్రతప్తము. (౭౫-సూ. ఘ.)

౨౭౯. స్వప, గమ, రమ, నమ, యమ, ధాతువులకు త, తి, ప్రత్యయములు పరమగునేని 'మ'కార లోపమును 'స్వప' యొక్క వకారమునకు ఉకారమును వచ్చును.

స్వప్ - త = సుప్తుఁడు    నమ్ - త = నతుఁడు, ప్రణతుఁడు, పరిణతము.

గమ్ ,, = గతము.    వి, రమ్ ,, = విరతుఁడు.

౨౮౦. సు, వి, నిస్, దుస్, వీనికిఁ బరమైన సుప్త, సుప్తి శబ్దముల 'స' కారమునకు షత్వము వచ్చును.

సుషుప్తుఁడు.

(క) తృప్, దృప్, ధాతువులకు 'త' ప్రత్యయమున రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

తృప్ - త - తృప్తుఁడు, తృపితుఁడు, తర్పితుఁడు.

దృప్ ,, దృప్తుఁడు, దృపితుఁడు, దర్పితుఁడు.

కర్త్రర్థమున భవిష్యత్కాలమున స్యత్, స్యమాన ప్రత్యయములు:

శప్ - స్యత్ - స్యమాన = శప్స్యత్ : శప్స్యమానము.

నమ్ - ,, ,, నంస్యత్, ప్రణంస్యత్

రమ్ - స్యమాన = రంస్యమానుఁడు.

తృప్ - స్యత్, = తర్పయిష్యత్, త్రప్స్యత్, తర్పిష్యత్, తర్ప్స్యత్.

౨౪౧. 'స'కారాది ప్రత్యయము పరమగునేని యభ, రభ, లభ, ధాతువుల 'భ'కారము 'ప'కారమగును.

ఆ - రభ్ - స్యమానము = ఆరప్స్యమానము.
లభ్ ,, = లప్స్యమానము.
యభ్ ,, = యప్స్యత్.

(క) 'గమ' ధాతువునకు 'స్యత్' ప్రత్యయము పరమగునేని 'ఇ'కారాగమము వచ్చును.

గమిష్యత్, అనుగమిష్యత్.

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము :

ఆప్యమానము, ప్రాప్యమాణము, ఆరభ్యమాణము, ప్రణమ్యమానుఁడు, రమ్యమాణము.

౨౪౨. 'వప' ధాతువునకు యమాన, త, తి, త్రిమ, ప్రత్యయములు పరమగునేని 'వ'కారమునకు ఉత్వము వచ్చును.

వప్ - యమాన = ఉప్యమానము.

కర్మార్థమున 'త' ప్రత్యయము.

ప్రాప్తము, ఆగబ్ధము, లబ్ధము, (చూ. సూ. ౨౮౧.) ఉప్తము, లిప్తము, శప్తుఁడు, నిమతము (చూ. సూ. ౨౮౯) నతుఁడు ప్రణతుఁడు.

కర్మార్థక 'స్యమాన' ప్రత్యయము :

ఆరప్స్యమానము; ప్రణంస్యమానుఁడు; రంస్యమానము.
తర్పయిష్యమాణుఁడు; త్రప్స్యమానుఁడు; తర్పిష్యమాణుఁడు: తర్ప్స్యమానుఁడు.

అర్హాశక్యాద్యర్థములందు య, తవ్య, అనీయ, ప్రత్యయములు.

౨౪౩. అకారోపధ గల పవర్గాంతధాతువులకు 'య' ప్రత్యయము పరమగునేని ఉపధాదీర్ఘము రాదు.

య:—తప్యము, శప్యము, లభ్యము, గమ్యము, తృప్యము, దృప్యము, అనులేప్యము, గమ్యము, శమ్యము (శమ్యా = దీపము సెమ్మె). మొ.

(క) 'గమ'కు భవిష్యదర్థమునను 'య' ప్రత్యయము గానవచ్చుచున్నది.

"గతాగమ్యేష్వనేకధా" పంచదశీ ప్రథమప్రకరణము ౬. శ్లోకము.
గతాగమ్యేషు = అతీతాగామిషు. (వ్యాఖ్య)

(ఖ) 'ని' భిన్నోపసర్గపూర్వక మగు 'యమ' ధాతువునకు 'య' ప్రత్యయము పరమగునేని ఉపధాదీర్ఘము వచ్చును.

నియమ్యము - ప్రయామ్యము.
తవ్య:—ఆప్తవ్యము, లబ్ధవ్యము, గంతవ్యము, రంతవ్యము, ప్రణంతవ్యుఁడు.
అనీయ:— ప్రాపణీయము, ఆరంభణీయము. ప్రలంభనీయము (చూ. సూ. ౨౮౦)
గమనీయము, రమణీయము, ఆక్షేపణీయము.

ఈషత్, సు, దుస్, వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము :

దుర్గమము, సుగమము, దురాపము, దుష్ప్రాపము మొ.

౨౫౪. నిరుపసర్గకమైన 'లభ' ధాతువునకుఁ గృచ్ఛ్రాకృచ్ఛ్రార్థక అ (ఖల్) ప్రత్యయమును, భావార్థక అ(ఘఞ్) ప్రత్యయమును బరమగునేని అనుస్వారము రాదు.

దుస్ - లభ్+అ = దుర్లభము, సు - లభ్+అ = సులభము.

(క) సోపసర్గకమునకు అనుస్వారము వచ్చును.

సు - ప్ర - లభ్+అ = సుప్రలంభము - ఇట్లే దుష్ప్రలంభము.

(ఖ) అతిసులభము, అతిదుర్లభము అని నిరనుస్వారరూపములు వ్యవహారమునఁ గలవు

'అవశ్యం' శబ్దమునకు :

అవశ్యలబ్ధవ్యము, అవశ్యలభ్యము, అవశ్యలంభనీయము.

భావార్థమున త, తి, అన, అ, న, ఇకా, ప్రత్యయములు :

త: — రతము (చూ. సూ. ౨౪౯) గతము.

తి: — రతి, గతి, పరిణతి, ప్రణతి, నియతి, ఉప్తి, లబ్ధి, తృప్తి, సుప్తి, సుషుప్తి (చూ. సూ. ౨౫౦)

(క) కర్మార్థకమునను 'తి' ప్రత్యయము వచ్చును.

యతి (యమ్యంతే ఇంద్రియాణి యేన)

అన: — ప్రాపణము, శపనము, ఆరంభణము, ప్రలంభనము, తర్పణము.

(క) రమ, తృప, దృప, ధాతువులకుఁ గర్త్రర్థమునను 'అన' ప్రత్యయము వచ్చును.

రమణుఁడు (రమించువాఁడు) తపనుఁడు (తపించువాఁడు) దర్పనుఁడు (దర్పించువాఁడు). ఇట 'న' కారమునకు నిపాతనముచే ణత్వమురాదు.

భావార్థమున, రమణము, తపనము, దర్పణము మొ.

కరణార్థమునను 'అన' ప్రత్యయమగును.

దర్పణము (దృప్యతి అనేన) = అద్దము - (ప్రతివాఁడును అద్దమునఁ దన్నుఁ జూచుకొని తానందగాఁడ ననుకొని దర్పించును.)

అ: — క్షేపము, దర్పము, శాపము, ఆరంభము, నిష్టాపము, స్వాపము, లాభము, (చూ. సూ. ౨౫౪) ఉపాలంభము, ప్రలంభము, (సోపసర్గకము) ప్రణామము, ఆయామము.

(క) కేవలమును, సం, ఉప, ని, వి, ఉపసర్గపూర్వకమును నగు 'యమ' ధాతువునకును, 'వి' పూర్వక 'రమ' ధాతువునకును అ(ఘఞ్) ప్రత్యయము పరమగుచో నుపధాదీర్ఘము వికల్పము.

| | |
|---|---|
| యమము - యామము | నియమము - నియామము |
| సంయమము - సంయామము | వియమము - వియామము |
| ఉపయమము - ఉపయామము | విరమము - విరామము |

(ఖ) ౧౮౯ సూత్రమున బహుళగ్రహణముచేఁ గొన్నియెడల నుపధాదీర్ఘము రాదు.
సంగమము, గమాగమములు (రాకపోకలు), అభ్యుపగమము, ఆతపము మొ.

(గ) కరణాధికరణార్థములందును 'అ' ప్రత్యయము :
నిగమ్+అ = నిగమము (నిగచ్ఛంతి అనేన)
రమ్+అ = రాముఁడు (రమంతే యోగినః అస్మిన్)
ఆరమ్+అ = ఆరామము (ఆరమంతే అత్ర)
న:—స్వప్+న=స్వప్నము (ఇట సంధిరాదు.)
ఇకా:—స్వాపికా మొ.

## ప్రేరణము

శప్ - శాపయితృ

(క) రమ, గమ, యమ, ధాతువులకుఁ బ్రేరణమున నుపధాదీర్ఘము రాదు.
రమయితృ, గమయితృ - గమకము; యమయితృ మొ.

(ఖ) కేవల 'నమ' ధాతువున కుపధాదీర్ఘము వికల్పము.
నామయితృ, నమయితృ

(గ) సోపసర్గమున కుపధాదీర్ఘము రాదు.
ఉన్నమయితృ, ప్రణమయితృ,
ఆరంభయితృ, ప్రలంభయితృ, ఆక్షేపయితృ మొ.

## యఙంతము

| | | | | | |
|---|---|---|---|---|---|
| సృప్ | - యఙ్ | (సరీసృప్య) | +అమాన | = సరీసృప్యమాణము. | (కర్త్రర్థకము) |
| రమ్ | ,, | (రంరమ్య) | ,, | = రంరమ్యమాణుఁడు. | (కర్త్రర్థకము) |
| ,, | ,, | ,, | యమాన | = రంరమ్యమాణా. | (కర్మార్థకము) |
| గమ్ | ,, | (జంగమ్య) | +అమాన | =జంగమ్యమానము. | (కర్త్రర్థకము) |

(క) కర్త్రర్థమున 'అ' ప్రత్యయమును నది వచ్చినపుడు 'యఙ్' నకు లోపమును వచ్చును.
సరీసృప్య - అ = సరీసృపము.  జంగమ్య - అ = జంగమము.

(ఖ) 'గమ' ధాతువునకు యఙ్ ప్రత్యయము కౌటిల్యార్థమున వచ్చునని సిద్ధాంత కౌముదిలోఁగలదు. "జంగమ్యమానుఁడు = కుటిలముగాఁ నడచువాఁడు" అని యర్థము చెప్పవలయును. కానీ 'స్థావరజంగమములు' అన్నపుడు జంగమ పదము స్థావరపదమునకుఁ బ్రతిద్వంద్విగాఁ బ్రయుక్తమైయున్నది. కావునఁ గుటిలార్థముగాక సామాన్యార్థమునే యిచ్చును. ఈ విషయము శబ్దేందుశేఖర మున స్పష్టము.

మరియు మల్లినాథసూరి కుమారసంభవమునఁ బ్రథమసర్గమున 'శరీరిణాం స్థావరజంగమానాం' అనునెడ 'జంగమ్యంతే భృశం గచ్ఛంతి జంగమాః' అని వ్యాఖ్యానించెను.

## సన్నంతము

ఆప్ - సన్ - (ఈప్స్)+ఉ = ఈప్సువు
యమాన = ఈప్స్యమానము
త = ఈప్సితము
అన, ఆ = ఈప్సనము; ఈప్సా
లభ్ - సన్ - (లిప్స్)+ఉ = లిప్సువు
యమాన = లిప్స్యమానము
త = లిప్సితము
అన, ఆ = లిప్సనము, లిప్సా
రభ్ - సన్ - (రిప్స్) + ఉ = రిప్సువు, ప్రారిప్సితము, మొ.
గమ్ - ,, - (జిగమిష్)+ఉ = జిగమిషువు, మొ.

## ౨ వ భాగము (సేట్ ధాతువులు)

౧. కంప = కంపిల్లు
౨. క్లృప్ = కల్పించు (కృపూ)
౩. గుప = రక్షించు (గుపూ)
౪. గుప = ఏవగించు
౫. త్రప = లజ్జించు (త్రపూష్)
౬. పుష్ప = వికసించు
౭. లప = భాషించు
౮. జప = జపించు
౯. దీప = ప్రకాశించు (దీపీ)
౧౦ వేప = కంపించు (వేపృ)
౧౧. జల్ప = ప్రేలు
౧౨. ని, రూప = నిరూపించు
౧౩. కుప = కోపించు
౧౪. క్షుప = కడపు
౧౫. ఆ,జ్ఞాప=ఆజ్ఞాపించు (జ్ఞప)
౧౬. ధూప = ధూపము వేయు
౧౭. గుంఫ = కూర్చు
౧౮. ఆ,లంబ=వ్రేలాడు (లబి)
౧౯. వి,డంబ=అనుకరించు
౨౦. చుంబ = ముద్దాడు (చుబి)
౨౧. క్లబ = భయవశమగు
౨౨. క్షీబ = మత్తిల్లు
౨౩. క్లీబ = అసమర్థమగు
౨౪. క్షుభ = క్షోభిల్లు
౨౫. జృంభ = విజృంభించు
౨౬. లుభ = లోభించు
౨౭. ప్ర, గల్భ=బడాయికొట్టు
౨౮. శుంభ = శోభిల్లు
౨౯. శోభ = ప్రకాశించు
౩౦. స్తంభ = స్తంభించు
౩౧. వి,స్రంభ=నమ్ము (స్రంభు)
౩౨ వి,శ్రంభు=నమ్ము (శ్రంభు)
౩౩. క్రమ=అడుగుపెట్టు (క్రము)
౩౪. క్లమ = అలయు (క్లము)
౩౫. ఆ,చమ=ఆచమించు (చము)
౩౬. ఉత్, తమ=పరితపించు (తము)
౩౭. దమ=అడఁగు (దము)
౩౮. భ్రమ=తిరుగు (భ్రము)
౩౯. వమ=క్రక్కు (వము)
౪౦. శమ=శాంతించు (శము)
౪౧. శ్రమ=అలసటగొను (శ్రము)
౪౨. క్షమ=సహించు (క్షమూష్, క్షము)
౪౩. కమ=కోరు (కము)
౪౪. స్తిమ=తడియు

## ౧. పరస్మైపదములు

గుప్ (గోపాయ్) + అత్ = గోపాయత్;
(రక్షించుచున్న)
పుష్ప్ ,, పుష్పత్;
ని, రూప్ (రూపయ్) ,, ని, రూపయత్;
కుప్ (కుప్య్) ,, కుప్యత్ ;
క్షుప్ (క్షుపయ్) ,, క్షుపయత్ ;
ఆ,జ్ఞాప్ (జ్ఞాపయ్) ,, ఆ,జ్ఞాపయత్ ;
ధూప్ (ధూపాయ్) ,, ధూపాయత్ ;
గుంఫ్ ,, గుంఫత్ ;
విడంబ్ (విడంబయ్) ,, విడంబయత్ ;
చుంబ్ ,, చుంబత్ ;
లుభ్ (లుభ్య్,లుభ్) ,, లుభ్యత్ ;
లుభత్ ;
శుంభ్ ,, శుంభత్ ;

లప్ + అత్ = లపత్ ;
జప్ ,, ,, జపత్ ;
జల్ప్ ,, ,, జల్పత్
క్లమ (క్లామ్య్,క్లామ్),, క్లామ్యత్ ;
క్లామత్
ఆ, చమ్ (చామ్) ,, ఆచామత్
ఉత్, తమ్ (తామ్య్),, ఉత్తామ్యత్
దమ్ (దామ్య్) ,, దామ్యత్
భ్రమ్ (భ్రామ్య్, భ్రమ్య్, భ్రమ్) అత్
భ్రామ్యత్, భ్రమ్యత్, భ్రమత్
నమ్ ,, అత్, నమత్
శమ్, (శామ్య్) ,, శామ్యత్
శ్రమ్ (శ్రామ్య్) ,, శ్రామ్యత్
స్తిమ్ (స్తిమ్య్) ,, స్తిమ్యత్

క్రమ (క్రామ్య్, క్రామ్) ,, క్రామ్యత్ ; క్రామత్.

## ౧. ఆత్మనేపదములు

గుప్ (జుగుప్సమ్) ఆన = జుగుప్సమానము (ఏవగించుచున్న)
కంప్ (కంపమ్) ,, = కంపమానము
క్లృప్ (కల్పమ్) ,, = కల్పమానము
జృంభ్ (జృంభమ్) ,, = జృంభమాణము
క్లీబ్ (క్లీబమ్) ,, = క్లీబమానుఁడు
ఆ,లంబ్ (లంబమ్) ,, = ఆలంబమానము
క్లబ్ (క్లబమ్,క్లబ్యమ్),, = క్లబమానుఁడు, క్లబ్యమానుఁడు
ప్ర,గల్భ (గల్భమ్),, = ప్రగల్భమానుఁడు
వేప్, (వేపమ్) ,, = వేపమానము
దీప్ (దీపమ్) ,, = దీపమానము
వి, స్రంభ్ (స్రంభమ్) ,, = విస్రంభమాణము
వి, శ్రంభ్ (శ్రంభమ్) ,, = విశ్రంభమాణము
త్రప్ (త్రపమ్) ,, = త్రపమాణుఁడు
శోభ్ (శోభమ్) ,, = శోభమానము

క్లీబ్ (క్లీబమ్) ,, = క్లీబమాణము

కమ్(కామయమ్) ,, = కామయమానము

(క) 'కామయానము' అనియుఁ బ్రయోగము గలదు.

(కామయానావస్థాం నాటయన్ - శకుంతల)

## ౩. ఉభయపదములు

స్తంభ్ (స్తభ్ను, స్తభ్నున్, స్తంభమ్) అత్, ఆన = స్తభ్నుత్, స్తభ్నువత్, స్తంభమానము

క్షమ్, (క్షామ్య, క్షమమ్) ,, ,, క్షామ్యత్, క్షమమాణము

క్షుభ్ (క్షుభ్య. క్షోభమ్) ,, ,, క్షుభ్యత్, క్షోభమాణము

౨౫౫. ప్ర, ఉప, ఆఙ్, పూర్వకమగు 'క్రమ'ధాతు వాత్మనేపదమగును. దాన 'ఆన' ప్రత్యయము వచ్చును.

ప్ర - క్రమ్ (క్రమమ్) ఆన = ప్రక్రమమాణము.

ఉప ,, ,, ,, = ఉపక్రమమాణము.

ఆ ,, ,, ,, = ఆక్రమమాణము.

౨౫౬. 'అవ,'కును ఇ, ఉ,కారాంతోపసర్గలకును బరమైన 'స్తంభ' యొక్క సకారమునకు షత్వము వచ్చును.

అవ - స్తంభమానము=అవష్టంభమానము. ప్రతి - స్తంభమానము=ప్రతిష్టంభమానము.

(క) 'ఉత్'కుఁ బరమైన 'స్తంభ'యొక్క సకారమునకు లోపమువచ్చును.

ఉత్ + స్తంభమానము = ఉత్తంభమానము. మొ.

అక, తృ, ప్రత్యయములు :

| | | | |
|---|---|---|---|
| ఆ, చమ్+అక = ఆచామకుఁడు | | ప్రతి, స్తంభ్+అక = ప్రతిష్టంభకము | |
| కమ్ ,, = కామకుఁడు | | గుప్ ,, = గోపకుఁడు గోపాయకుఁడు | |
| జృంభ్ ,, = జృంభకము | | (చూ. సూ. ౨౬౧) | |
| అవ, స్తంభ్,, = అవష్టంభకము | | ధూప్ ,, = ధూపకుఁడు, ధూపాయకుఁడు. | |

ఉపస్తంభకమనవలెను. ఉపష్టంభకపద మసాధువు. కాని కొందఱు పృషోదరాదిపాఠముచే సాధుత్వ మంగీకరింతురు.

౨౫౭. గుప (ఏవగించు) ధాతువునకు నెల్ల ప్రత్యయములును బరమగునపుడు 'జుగుప్స' ఆదేశమగును.

జుగుప్స+అక=జుగుప్సకుఁడు.

౨౫౭. అక, ఇళ్, ఇకా ప్రత్యయములు పరమగునేని అఘో॰నిర్దిష్టధాతువుల కుపధా దీర్ఘము రాదు.

శమ్+అక = శమకము    క్షమ్+అక = క్షమకము
దమ్ ,, = దమకము    భ్రమ్ ,, = భ్రమకము
క్లమ్ ,, = క్లమకము    క్షప్ ,, = క్షపకము
శ్రమ్ ,, = శ్రమకము    తమ్ ,, = తమకము

౧౯౩ సూత్రముచే 'ఇ'కారాగమము.

కంపిత్వ, శమిత్వ, క్షోభిత్వ, జుగుప్సిత్వ, జపిత్వా.

౨౫౮. త్రప, క్లృప, క్షమ, గుప (రక్షించు) ధాతువులకు (త, తి, తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'ఇ'కారాగమము వికల్పముగా వచ్చును.

(క) క్లృప ధాతువునకు త, తి, యమాన ప్రత్యయములు దక్క నితరప్రత్యయములు పరమగునేని 'ఌ'కారమునకు 'అల్' ఆదేశమగును.

౨౬౦. 'లుభ' ధాతువునకు (త, తి, తక్క మిగిలిన) తకారాది ప్రత్యయములు పరమగునేని 'ఇ'కారాగమము వికల్పము.

త్రప్+ఇ+త్వ = త్రపిత్వ, త్రప్త్వ    క్షమ్+ఇ+త్వ=క్షమిత్వ, క్షంత్వ
క్లృప్ ,, ,, = కల్పిత్వ, కల్ప్త్వ    లుభ్ ,, ,, =లోభిత్వ, లోబ్ధ్వ (చూ. సూ. ౨౪౧)

౨౬౧. గుప (రక్షించు), ధూప, ధాతువులకు బరమైన యెల్ల ప్రత్యయములకు ముందు వికల్పముగా 'ఆయ్' ఆదేశము వచ్చును. 'గుప'కు గుణమును వచ్చును. 'ఆయ్' వచ్చినపుడు తకారాది సకారాది ప్రత్యయములు పరమగుచో 'ఇ'కారాగమము నిత్యము.

గుప్+ఆయ్+ఇ+త్వ = గోపాయిత్వ, గోపిత్వ, గోప్త్వ
ధూప్ ,, ,, ,, = ధూపాయిత్వ, ధూపిత్వ.

(క) త, తి తక్క మిగిలిన యెల్ల తకారాది సకారాది ప్రత్యయములు పరమగుచో 'కమ'కు 'కామయ్' ఆదేశమును, యమాన, అనీయ, య, అన, అనా, ప్రత్యయములు పరమగుచో ఉపధాదీర్ఘమును వికల్పముగా వచ్చును.

కామయిత్వ - కమిత్వ.

౨౬౨. ప్ర, ఉప, పూర్వకమగు 'క్రమ' ధాతువునకుఁ గర్తర్థకమగు త్వ, తుకామ, తుమనః, త, స్యమాన, ప్రత్యయములు పరమగునేని 'ఇ'కారాగమమురాదు.

ప్ర, క్రమ్+త్వ=ప్రక్రంత్వ    ఉప,క్రమ్+త్వ=ఉపక్రంత్వ.

(క) కేవలమునకును భిన్నోపసర్గకమునకును 'ఇ'కారాగమము వచ్చును.

క్రమిత్వ, సంక్రమిత్వ.

౨౬౩. 'ఆ' జ్ఞాప 'ని' రూప, క్షప, విడంబ, ధాతువులకు (త, తి, తప్ప మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములకు ముందు 'అయ్' ఆదేశము వచ్చును.

ఆజ్ఞాపయితృ, నిరూపయితృ, క్షపయితృ, విడంబయితృ.

౧౪౦ సూత్రముచే 'అ' ప్రత్యయము.

ప్ర, గల్భ్+అ=ప్రగల్భుఁడు, (బడాయికొట్టువాఁడు)
జప్ +,,=జపుఁడు, (జపము చేయువాఁడు.) కర్ణేజపుఁడు మొ.
పుష్ప్ +,,=పుష్పము, (పుష్పించునది)
వి, క్లబ్ +,,=విక్లబుఁడు, క్లీబ్+అ=క్లీబుఁడు.

౨౬౪. కర్మవాచక ముపపదముగాఁగల కమ, క్షమ, ధాతువులకు కర్త్రర్థమున అ 'ణ' ప్రత్యయమును 'కమ'కు ఉపధాదీర్ఘమును వచ్చును.

మాంస - కమ్+అ = మాంసకాముఁడు, (మాంసం కామయతే)
యశస్ ,, ,, = యశస్కాముఁడు.
వృద్ధి ,, ,, = వృద్ధికాముఁడు.
బహు - క్షమ్ ,, = బహుక్షముఁడు.

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము

ప్రకోపిన్, యశస్కామిన్, గుణశోభిన్, ఉద్యామిన్, గోపిన్, గోపాయిన్, ధూపిన్, ధూపాయిన్.
౨౪౫ సూత్రముచే శమిన్, తమిన్, దమిన్, శ్రమిన్, భ్రమిన్, క్లమిన్, క్షమిన్, క్షపిన్.

(క) ఈ క్రింది ధాతువులకుఁ బ్రత్యయములును రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

కంప్+అన, ర = కంపనము; కంప్రము.
దీప్ ,, = దీప్రము.
కమ్, ఉక, అన, ర = కాముకుఁడు, కామనుఁడు, (రూ)కమనుఁడు, కమ్రము.
అప, త్రప్+ఇష్ణు = అపత్రపిష్ణువు.
జల్ప్ ,, ఆక = జల్పాకుఁడు, (కర్త్రర్థమున 'అక' చేర్చిన జల్పకుఁడు.)
కుప్ ,, అన = కోపనుఁడు.

తుకామ, తుమనః ప్రత్యయములు :-

శమితుకాముఁడు, విజృంభితుకాముఁడు, జుగుప్సితుకాముఁడు.
గోపాయితుకాముఁడు, గోపితుకాముఁడు, గోప్తుకాముఁడు.
ధూపాయితుకాముఁడు, ధూపితుకాముఁడు, (చూ. సూ. ౨౬౧)
కామయితుకాముఁడు, కమితుకాముఁడు, (చూ. సూ. ౨౬౧.)
లోభితుకాముఁడు, లోబ్ధుకాముఁడు, (చూ. సూ. ౨౬౦)
క్షమితుకాముఁడు, క్షంతుకాముఁడు, (చూ. సూ. ౨౪౯)

కర్త్రర్థమున అకర్మక ధాతువులకు 'త' ప్రత్యయము.

పుష్పితము, దీపితము, కంపితము, స్తిమితము, విజృంభితము, క్లీబితుఁడు, కుపితుఁడు, (కోపితపదము తారకాద్యంతర్గతము)

(క) ఈక్రిందిధాతువుల రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

క్లమ్ - త = క్లాంతము
దమ్ ,, = దాంతుడు, దమితుడు
భ్రమ్ ,, = భ్రాంతుడు
శమ్ ,, = శాంతుడు, శమితుడు
శ్రమ్ ,, = శ్రాంతుడు
తమ్ ,, = తాంతము
క్షమ్ ,, = క్షాంతుడు
క్షుభ్ ,, = క్షుబ్ధము, క్షుభితము (సంక్షోభిత పదము తాలవ్యాంతర్గతము)
క్లిశ్ ,, = క్లిష్టము ప్రక్లిశితము (౧౭౬ సూ. ౧౦)

[illegible] - త = [illegible]
[illegible] ,, = [illegible] (ప్రత్యేకార్థము)
వి, [illegible] ,, = వి, [illegible]
ని, [illegible] ,, = ని, [illegible]
గ్రస్ ,, = గ్రస్తము
స్తంభ్ ,, = స్తబ్ధము, విష్టబ్ధము, ఉత్తబ్ధము ([illegible])

(ఖ) ప్రతి, ని, పూర్వకమగు 'స్తబ్ధ' శబ్దముయొక్క 'స'కారమునకు షత్వము రాదు. ప్రతిస్తబ్ధము, నిస్తబ్ధము.

కర్త్రర్థక భవిష్యత్కాలమున స్యత్, స్యమాన ప్రత్యయములు.

శమ్ - శమిష్యత్, కంపిష్యమాణము, జుగుప్సిష్యమాణము, గోపాయిష్యత్, గోపిష్యత్, గోప్స్యత్, ధూపాయిష్యత్, ధూపిష్యత్, కామయిష్యమాణము, కమిష్యమాణము, త్రపిష్యమాణము, త్రప్స్యమానము, లోభిష్యత్.

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము.

ఆజ్ఞాప్యమానము, నిరూప్యమాణము, క్లిశ్యమానము, ఆక్రమ్యమాణము, కామ్యమానము, కమ్యమానము. (చూ. సూ. ౨౬౧) ధూపాయ్యమానము, ధూప్యమానము.

(గ) 'గుప'కు 'ఆయ్' రానిపక్షమున త, తి, యమాన, ప్రత్యయములు పరమైనపుడు గుణము రాదు. గోపాయ్యమానము, గుప్యమానము. కర్మార్థమున 'త' ప్రత్యయము:

విడంబితము, చుంబితము, నిరూపితము, జుగుప్సితము, క్షపితము.

(ఘ) 'జప'కు 'ఇ' కారాగమము రాదు. జప్తము.

(ఙ) 'త' ప్రత్యయమున నీక్రింది ధాతువుల రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

క్రమ్ + త = క్రాంతము.
కమ్ ,, = కాంతము, కామితము.
వమ్ ,, = వాంతము.
గుప్ ,, = గుప్తము, గోపాయితము, (గుపూ)
ధూప్ ,, = ధూపితము, ధూపాయితము.
ఆ, చమ్ ,, = ఆచాంతము.
ఆజ్ఞాప ,, = ఆజ్ఞప్తము, ఆజ్ఞాపితము.

### కర్మార్థక భవిష్యత్కాలమున 'స్యమాన' ప్రత్యయము.

విడంబయిష్యమాణము, నిరూపయిష్యమాణము.
ధూపాయిష్యమాణము, ధూపిష్యమాణము.
గోపాయిష్యమాణము, గోపిష్యమాణము, గోప్స్యమానము.
కామయిష్యమాణము, కమిష్యమాణము.

### అర్హాశక్త్యాద్యర్థములందు య, తవ్య, అనీయ, ప్రత్యయములు.

య :— ఆక్రమ్యము, ప్రలప్యము, (చూ. సూ. ౨౫౩) గోప్యము, లోభ్యము.

(క) చమ, వమ, ధాతువుల కుపధాదీర్ఘము వచ్చును.

ఆచామ్యము, వామ్యము, కామ్యము, కమ్యము (చూ. సూ. ౨౬౧ క)

(ఖ) కౢప్ + య = కల్ప్యము. (చూ సూ. ౨౫౯ క.)

తవ్య :— శమితవ్యము, విజృంభితవ్యము, అవలంబితవ్యము
క్షమితవ్యము, క్షంతవ్యము, క్షపయితవ్యము (క్షపితవ్యమనియు ప్రయోగము గలదు.)
లోభితవ్యము - లోబ్ధవ్యము
కల్పితవ్యము - కౢప్తవ్యము
త్రపితవ్యము - త్రప్తవ్యము
గోపాయితవ్యము - గోపితవ్యము, గోప్తవ్యము
ధూపాయితవ్యము - ధూపితవ్యము
కామయితవ్యము - కమితవ్యము

అనీయ :— ఆలంబనీయము, విజృంభణీయము, కామనీయము, కమనీయము, గోపాయనీయము, గోపనీయము, ధూపాయనీయము, ధూపనీయము.

### ఈషత్, సు, దుస్ వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము.

దుస్ - భ్రమ్ + అ = దుర్భ్రమము, దుర్దముఁడు మొ.

### అవశ్యం శబ్దమునకు :—

అవశ్యగోప్తవ్యము, అవశ్యగోపనీయము, అవశ్యగోపాయనీయము, అవశ్యగోప్యము.

### భావార్థమున త, తి, అన, అనా, అ, ఆ, అథు, ఇ, ఇకా ప్రత్యయములు.

త :— లపితము, జల్పితము, విజృంభితము, కామితము, కాంతము (చూ. సూ. ౨౬౧ క)

తి :— కౢప్తి, దీప్తి, గుప్తి. (రక్షణము) తృప్తి.

(క) 'తి' ప్రత్యయమున నీ క్రింది ధాతువుల రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

| | | |
|---|---|---|
| క్లమ్ - తి = క్లాంతి | తమ్ - తి = తాంతి | దమ్ - తి = దాంతి |
| కమ్ - ,, = కాంతి | వమ్ - ,, = వాంతి | ఆక్రమ్ - ,, = ఆక్రాంతి |
| భ్రమ్ - ,, = భ్రాంతి | క్షమ్ - ,, = క్షాంతి | శమ్ - ,, = శాంతి |
| ఆజ్ఞాప్ - ,, = ఆజ్ఞప్తి | శ్రమ్ - ,, = శ్రాంతి | |

అన :— శమనము, కంపనము, కామనము, కమనము (చూ. ౨౬౧ క), ఆలంబనము, గోపనము, గోపాయనము, గోపాయనోపాయజ్ఞుల్ (వసు), ధూపనము, ధూపాయనము, విజృంభణము, చుంబనము, కల్పనము (చూ. సూ. ౨౫౯ క)

(క) జల్ప, దమ, కంప, ధాతువులకుఁ గర్త్రర్థమునను 'అన' ప్రత్యయము వచ్చును. 'లప'కుఁ గరణార్థమున 'అన' వచ్చును.

జల్పనుఁడు, దమనుఁడు, లపనము (లప్యతే అనేన-ముఖము), అనుకంపనుఁడు (జాలిపడువాడు), శ్రమణుఁడు (శ్రామ్యతీతి), శ్రమణకుఁడు (స్వార్థమున 'క' ప్రత్యయము).

అనా :— విడంబనా, ఆజ్ఞాపనా, నిరూపణా, కామనా, కథనా మొ. (చూ. సూ. ౨౭౧. క.)

అ:— కామము (చూ. సూ. ౧౮౯) లోభము, సంకల్పము, (చూ. సూ. ౨౪౯ క), ఆలాపము, అంతర్లాపము, ఆచామము, వామము.

(క) ౧౮౯ సూత్రమున బహుళగ్రహణముచే నీ క్రింది ధాతువుల కుపధాదీర్ఘము రాదు.

క్లమము, దమము, భ్రమము, శమము, శ్రమము, తమము, క్రమము.

(ఖ) సోపసర్గమగు 'జప' ధాతువున కుపధాదీర్ఘము నిత్యము, నిరుపసర్గమునకు రాదు.
ఉపజాపము - జపము.

(గ) వి,పూర్వక 'శ్రమ'కు వికల్పము.
విశ్రామము; విశ్రమము
ఆ:— జృంభా, క్షమా, త్రపా, శోభా, జుగుప్సా, అనుకంపా, శోభా. మొ.

(క) 'క్లృప' యొక్క 'ఌ'కారము 'ఋ'కారమగును.
క్లృప్ - కృప్+అ = కృపా.
వేప్ - అథు=వేపథువు.
ఇ - భ్రమి.
ఇకా - జృంభికా, శమికా (చూ. సూ. ౨౪౮) మొ.

## ప్రేరణము

ఆ, లప్ - ఆలాపయితృ
క్లృప్ - కల్పయితృ - కల్ప్యమానము - కల్పితము - కల్పనా మొ.
ఆ, చమ్ - ఆచామయితృ
కమ్ - కామయితృ

(క) మిగిలిన 'అమ్' అంతధాతువుల కుపధాదీర్ఘము రాదు.

| | |
|---|---|
| శమ్ - శమయితృ | క్షమ్ - క్షమయితృ |
| భ్రమ్ - భ్రమయితృ | ఆక్రమ్ - ఆక్రమయితృ |
| శ్రమ్ - శ్రమయితృ | ఉత్తమ్ - ఉత్తమయితృ |
| క్లమ్ - క్లమయితృ | దమ్ - దమయితృ |

(ఖ) 'వమ'కు ఉపధాదీర్ఘము వికల్పము.
వామయితృ - వమయితృ

(గ) 'త్రప' కుపధాదీర్ఘము రాదు.
త్రపయితృ

(క) ప్రేరణార్థక 'శోభ' ధాతువునకుఁ గర్త్రర్థమున 'అన' ప్రత్యయము వచ్చును.
శోభనము (శోభయతీతి)

### యఙంతము

దీప్ - యఙ్ (దేదీప్య)+అమాన = దేదీప్యమానము
భ్రమ్- ,, (బంభ్రమ్య) ,, = బంభ్రమ్యమాణము
సంధ్యానానట్యమాన త్రిపురహర జటాజూట బంభ్రమ్యమాణ
(క) బంభ్రమ్య+అ, అన=బంభ్రమము, (కర్త్రర్థకము) బంభ్రమణము (భావార్థకము)
కం. కీటకముఁదెచ్చి భ్రమరము, పాటవమున బంభ్రమింప; భాగవతము ౭ స్కంధము.
క్రమ్ - యఙ్ (చంక్రమ్య)+అమాన=చంక్రమ్యమాణము
చంక్రమ్య+అ, అన=చంక్రమము, చంక్రమణము (కర్త్రర్థక భావార్థకములు)
శాఖాచంక్రమణము మొ.

తాచ్ఛీల్యమునందును "చంక్రమణము" అనవచ్చును.

లుభ్ - యఙ్ (లోలుభ్య)+అమాన=లోలుభ్యమానము
లోలుభ్య+అ=లోలుభము (కర్త్రర్థకము) (రూ) లోలుపము

పృషోదరాదిగత మగుట 'భ'కారము 'ప'కార మగును.

(ఘ) 'జప'కు గర్హార్థమున 'యఙ్' ప్రత్యయము వచ్చును.
జప్ - యఙ్ (జంజప్య)+అమాన = జంజప్యమానుఁడు (కపటముగా జపించువాఁడు)

తాచ్ఛీల్యార్థమున 'ఊక' ప్రత్యయము వచ్చును.

జంజప్య+ఊక = జంజపూకుఁడు

### సన్నంతము

జ్ఞాప్ - సన్ (జ్ఞీప్స)+ఉ = జ్ఞీప్సువు
,, ,, ,, యమాన = జ్ఞీప్స్యమానుఁడు
,, ,, ,, త = జ్ఞీప్సితము
,, ,, ,, అన, అ = జ్ఞీప్సనము, జ్ఞీప్సా.

పవర్గాంతధాతు ప్రకరణము సమాప్తము.

---

## ౧౩. అంతస్థాంత ధాతుప్రకరణము

౧. అయ = పోవు
౨. దయ = కనికరించు
౩. స్ఫాయ = పెరుగు (స్ఫాయీ)
౪. ప్యాయ = ,, (ప్యాయీ)
౫. అసూయ = అసూయపడు
౬. కండూయ = గోఁకు
౭. ఈర్ష్య = ఈసుగొను
౮. వ్యయ = వ్యయించు
౯. ఈర = కంపించు
౧౦. క్షర = జాఱు, నశించు
౧౧. క్షుర = గొరుగు
౧౨. చర = జ్వరపడు
౧౩. త్వర = త్వరపడు (త్వరా)
౧౪. చోర = దొంగిలించు (చుర)
౧౫. పార = సమర్థమగు
౧౬. వి,చార = విచారించు
౧౭. పూర = నించు (పూరీ)
౧౮. స్ఫుర = అదురు (స్ఫురయని కొందఱు)
౧౯. మంత్ర = ఆలోచించు
౨౦. తంత్ర = పాలించు
౨౧. యంత్ర = అఁపు

౨౨. సూత్ర = బంధించు
౨౩. మూత్ర = మూత్రించు
౨౪. చిత్ర = చిత్రించు
౨౫. (అవ) ధీర = నిర్లక్ష్యముసేయు
౨౬. ధార = పట్టుకొను, ఋణపడు
౨౭. వార = అడ్డగించు
౨౮. మిశ్ర = కలియు
౨౯. కల = ఒప్పు, ఉండు(కవీనాం కలిః కామధేనుః—కవులకు కలిధాతువు కామధేనువు)
౩౦. స్ఖల = తొట్రుపడు
౩౧. కీల = బంధించు
౩౨. ఖేల = ఆడు
౩౩. క్షాళ = కడుగు (క్షళ)
౩౪. గల = జాఱు
౩౫. చల = చలించు
౩౬. జ్వల = మండు
౩౭. దల (ళ) = పగులు
౩౮. పాల = పాలించు
౩౯. తోల = తూఁచు (తుల)
౪౦. ఫల = ఫలించు (ఞిఫలా)
౪౧. మిల = కలియు
౪౨. మీల = వికసించు
౪౩. మూల = పాఁతు
౪౪. శీల = చూచు
౪౫. ఆందోళ = ఊఁగు
౪౬. లల = విలసిల్లు
౪౭. లుల = కదలు
౪౮. ప్రేంఖోల = ఊఁగు
౪౯. వల = తిరుగు
౫౦. హ్వాల = చలించు
౫౧. శాల = ఒప్పు
౫౨. ఫుల్ల = వికసించు
౫౩. వేల్ల = చుట్టుకొను
౫౪. జీవ = బ్రదుకు
౫౫. సివ = కుట్టు (షివు)
౫౬. దివ = వెలుఁగు, జూదమాడు (దివు)
౫౭. ధావ = పరుగిడు, ఉదుకు (ధావు)
౫౮. ని,ష్ఠివ = ఉమ్మివేయు (ష్ఠివు)
౫౯. సేవ = సేవించు (సేవృ)
౬౦. అవ = రక్షించు
౬౧. కవ = కావ్యము రచించు (కవయామి వయామి యామి)
౬౨. సాంత్వ = బతిమాలు (షాంత్వ)
౬౩. గర్వ = గర్వించు
౬౪. చర్వ = భక్షించు, ఆస్వాదించు

## ౧. పరస్మైపదములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అసూయ్ + అత్ | = | అసూయత్ | స్ఖల్ + అత్ | = | స్ఖలత్ |
| ఈర్ష్య్ ,, | = | ఈర్ష్యత్ | కీల్ ,, | = | కీలత్ |
| కండూయ్ ,, | = | కండూయత్ | ఖేల్ ,, | = | ఖేలత్ |
| క్షర్ ,, | = | క్షరత్ | గల్ ,, | = | గలత్ |
| క్షుర్ ,, | = | క్షురత్ | చల్ ,, | = | చలత్ |
| చర్ ,, | = | చరత్ | జ్వల్ ,, | = | జ్వలత్ |
| స్ఫుర్ ,, | = | స్ఫురత్ | దళ్ ,, | = | దళత్ |
| (అవ)ధీర్ (ధీరయ్),, | = | అవధీరయత్ | ఫల్ ,, | = | ఫలత్ |
| జ్వర్ ,, | = | జ్వరత్ | మిల్ ,, | = | మిలత్ |
| | | | మీల్ ,, | = | మీలత్ |

ఆందోళ్ (అందోళయ్) అత్ = అందోళయత్
ప్రేంఖోల్ (ప్రేంఖోలయ్) ,, = ప్రేంఖోలయత్
లల్ ,, అత్ = లలత్
లుల్ ,, = లోలత్ (లోలమాన మనియుఁ గలదు.)
ఫుల్ల్ ,, = ఫుల్లత్
వేల్ల్ ,, = వేల్లత్ (వేల్లమాన మనియును గలదు.)
హ్వాల్ ,, = హ్వాలత్
జీవ్ ,, = జీవత్ (జీవమానము, అనియుఁ గలదు.)

"తృణం న ఖాదన్నపి జీవమానః" భర్తృహరి సుభాషితములు. మరియు "నిశ్వసనానిలాశ్రుకణ జీవంజీవదారామ భూజాతః" అను భాగవత నవమస్కంధమునందలి ३౧౨ పద్యమునందలి జీవంజీవత్ పదము చింత్యము)

దివ్ (దీవ్య) అత్ = దీవ్యత్
సివ్ (సీవ్య) ,, = సీవ్యత్
ధావ్ ,, = ధావత్ (ధావమానము అనియును బ్రయోగము గలదు.)
ని,ష్ఠివ్ (ష్ఠీవ్య),, = ని,ష్ఠీవ్యత్
అవ్ ,, = అవత్
చర్వ్ ,, = చర్వత్

## ౨. ఆత్మనేపదములు

స్ఫాయ్ (స్ఫాయమ్) ఆన = స్ఫాయమానము (స్ఫాయత్ అనియును బ్రయోగము గలదు. స్ఫాయన్నిర్మోకసంధి – మురారి)
ఆ,ప్యాయ్ (ప్యాయమ్),, = ఆప్యాయమానము
సేవ్ (సేవమ్) ,, = సేవమానుఁడు
అయ్ (అయమ్) ,, = అయమానుఁడు (వ్యయమానుఁడు, ఉపాయమానుడు, అపాయమానుఁడు)
త్వర్ (త్వరమ్) ,, = త్వరమాణుఁడు
దయ్ (దయమ్) ,, = దయమానుఁడు
శాల్ (శాలమ్) ,, = శాలమానము

## ౩. ఉభయపదములు

వ్యయ్ (వ్యయయ్, వ్యయయమ్) అత్ ఆన = వ్యయయత్, వ్యయయమానుఁడు
ఈర్ (ఈరయ్, ఈరయమ్, ఈర్) ,, ,, = ఈరయత్, ఈరయమాణము, ఈరత్, ఈరాణము
చోర్ (చోరయ్, చోరయమ్) ,, ,, = చోరయత్, చోరయమాణుఁడు
పార్ (పారయ్, పారయమ్) ,, ,, = పారయత్, పారయ ,,
పూర్ (పూరయ్, పూరయమ్) ,, ,, = పూరయత్, పూరయ ,,
ధార్ (ధారయ్, ధారయమ్) ,, ,, = ధారయత్, ధారయ ,,
వార్ (వారయ్, వారయమ్) ,, ,, = వారయత్, వారయ ,,
యంత్ర్ (యంత్రయ్, యంత్రయమ్) ,, ,, = యంత్రయత్, యంత్రయ ,,
మంత్ర్ (మంత్రయ్, మంత్రయమ్) ,, ,, = మంత్రయత్, మంత్రయ ,,
తంత్ర్ (తంత్రయ్, తంత్రయమ్) ,, ,, = తంత్రయత్, తంత్రయ ,,
మూత్ర్ (మూత్రయ్, మూత్రయమ్) ,, ,, = మూత్రయత్, మూత్రయ ,,
సూత్ర్ (సూత్రమ్, సూత్రయమ్) ,, ,, = సూత్రయత్, సూత్రయ ,,
చిత్ర్ (చిత్రయ్, చిత్రయమ్) ,, ,, = చిత్రయత్, చిత్రయ ,,
మిశ్ర్ (మిశ్రయ్, మిశ్రయమ్) ,, ,, = మిశ్రయత్, మిశ్రయ ,,
తోల్ (తోలయ్, తోలయమ్) ,, ,, = తోలయత్, తోలయ ,,
కల్ (కలయ్, కలయమ్) ,, ,, = కలయత్, కలయమానుఁడు
వల్ (వల్, వలమ్) ,, ,, = వలత్, వలమానము ,,
గర్వ్ (గర్వ్, గర్వయమ్) ,, ,, = గర్వత్, గర్వయమాణుఁడు
వి,చార్ (చారయ్, చారయమ్) ,, ,, = విచారయత్, విచారయ ,,
క్షాళ్ (క్షాళయ్, క్షాళయమ్) ,, ,, = క్షాళయత్, క్షాళయ ,,
పాల్ (పాలయ్, పాలయమ్) ,, ,, = పాలయత్, పాలయ ,,
శీల్ (శీలయ్, శీలయమ్) ,, ,, = శీలయత్, శీలయ ,,
మూల్ (మూలయ్, మూలయమ్) ,, ,, = మూలయత్, మూలయమానుఁడు, ఉన్మూలయమానుఁడు
కవ్ (కవయ్, కవయమ్) ,, ,, = కవయత్, కవయమానుఁడు
సాంత్వ్ (సాంత్వయ్, సాంత్వయమ్) ,, ,, = సాంత్వయత్, సాంత్వయమానుఁడు

౨౬౫. 'అయ' ధాతువు పరమగుచేని 'పరా' యొక్క రేఫమునకు లత్వము వచ్చును.

పరా+అయమాన = పలాయమానుఁడు

౨౬౬. పరి, ని, వి, ఉపసర్గలకుఁ బరమైన 'సేవ' 'సివ' ధాతువులయొక్క 'స' కారమునకు షత్వము వచ్చును.

పరి - సేవమానుఁడు = పరిషేవమాణుఁడు; ని - సీవ్యత్ = నిషీవ్యత్.

అక, తృ, ప్రత్యయములు :

ప్ర + ఈర్ + అక = ప్రేరకుఁడు - పరిశీల్ + అక = పరిశీలకుఁడు

స్ఫుర్ + ,, = స్ఫోరకము

(క) 'కవ'కు అక, ఇణ్, య, ఇకా, ప్రత్యయములు పరమగునేని ఉపధాదీర్ఘము రాదు.

కవకుడు.

౧౬౩. సూత్రముచే 'ఇ' కారాగమము.

అసూయితృ, జ్వలితృ, నిష్షేవితృ, (చూ.సూ. ౨౬౬) సేవితృ, మొ.

౨౬౭. త, తి, తప్ప మిగిలిన తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని వ్యయ, సూత్రి, మూత్రి, (అవ) ధీర, ఆందోళ, ధార, వార, క్షాళ, పార, పాల, మూల, మిశ్ర, (వి) చార, పూర, చోర, కల, చిత్రి, యంత్రి, తంత్రి, మంత్ర, తోల, ప్రేంఖోల, శీల, కవ, సాంత్వ, ధాతువులకు 'అయ్'ఆగమము నిత్యముగను, ఈర, గర్వ ధాతువులకు వికల్పముగను వచ్చును.

వ్యయయితృ, క్షాళయితృ, పాలయితృ, కవయితృ, మొ.

ఈరయితృ, ఈరితృ, మొ.

గర్వయితృ, గర్వితృ, మొ.

౨౬౮. అధికరణవాచకములును, కర్మవాచకము లగు భిక్షా, సేనా, శబ్దములును, కొన్ని యవ్యయములును, ఉపపదములుగాఁగల 'చర' ధాతువునకుఁ గర్త్రర్థమున అ (ట) ప్రత్యయము వచ్చును.

కురు - చర్ - అ = కురుచరుఁడు (కురుషు చరతీతి. అధికరణార్థము)

సేనా ,, ,, = సేనాచరుఁడు సహ - చర్ - అ = సహచరుఁడు

భిక్షా ,, ,, = భిక్షాచరుఁడు అను ,, ,, = అనుచరుఁడు

౨౬౯. కర్మవాచక ముపపదముగాఁ గల 'శీల' ధాతువునకుఁ గర్త్రర్థమున అ (ణ) ప్రత్యయము వచ్చును.

మాంసశీలుఁడు

(క) కర్మవాచక ముపపదముగాఁగల ఆఙ్ పూర్వక 'చర' ధాతువునకు అ (ణ) ప్రత్యయమును ఉపధాదీర్ఘమును వచ్చును.

కల్యాణ - ఆ-చర్ - అ = కల్యాణాచారుఁడు = కల్యాణమును ఆచరించువాఁడు

౧౮౦. సూత్రముచే అ (అచ్) ప్రత్యయము.

వరుఁడు, పాలుఁడు (మహీపాలుఁడు) ఫల్లము, క్షరము, క్షురము, గ్రహుఁడు, కలము (గోకలము = సుదముతో నొప్పుచున్నది.) మిశ్రము, మిశ్రవర్గము, ఇత్యాదులందలి 'మిశ్రవ'అను రూపము తప్పు. 'మిశ్రవర్గ'మనియే యుండవలెను.)

(క) "లుల'కు ఉపధాగుణము వచ్చును.

లోలము.

తాచ్ఛీల్యార్థమున 'ఇక' ప్రత్యయము

ఉన్మీలిక, పరిశీలిక, కృపాశాలిక, జీవిక, సంచారిక, ప్రేరిక.

(క) ఈ క్రింది ధాతువులకుఁ దాచ్ఛీల్యార్థమునఁ దత్తత్ప్రత్యయములును. రూపములును యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

దయ్+ఆలు = దయాళువు          చర్+ఇష్ణు = చరిష్ణువు
జ్వల్+అన = జ్వలనుఁడు          చల్+అన = చలనము

(ఖ) ఈర్ష్యాళు వనియుఁ బ్రయోగముగలదు. (చూ. సూ. ౭౨ ఖ)

తుకామ, తుమనః ప్రత్యయములు :

అవధీరయితుకాముఁడు, సంచరితుకాముఁడు

కర్త్రర్థమున 'త' ప్రత్యయము:

పలాయితుఁడు, చలితము, గలితము, స్ఫురితము, క్షరితము, క్షురితము, పయితుఁడు, ఫల్లితము, గర్వితుఁడు, స్ఖలితము, లలితము, లులితము, ఈర్ష్యితుఁడు. ధావితము (పరుగెత్తినది), ప్రధావితుఁడు (౭౫. సూ. ఘ)

(క) ఈక్రింది ధాతువులకు రూపములు యథాప్రయుక్తముగా గ్రాహ్యములు.

ఫల్ ,, = ఫల్లము, (సోపసర్గమగునేని ప్ర-ఫల్+త = ప్రఫుల్లము)
స్ఫాయ్ + త = స్ఫీతము          ష్ఠివ్ + త = ష్ఠ్యూతము, నిష్ఠ్యూతము
ప్యాయ్ ,, = పీనము          జ్వర్ ,, = జూర్ణము
దివ్ ,, = ద్యూతము          త్వర్ ,, = తూర్ణము

(ఖ) త్వరితుఁడు, జ్వరితుఁడు, ఫలితము ఇత్యాదులు తారకాద్యంతర్గతములు.

కర్త్రర్థమున భవిష్యత్కాలమున స్యత్, స్యమాన ప్రత్యయములు:

పాలయిష్యత్, పాలయిష్యమాణుఁడు

౨౭౦. 'చర' ధాతువునకుఁ గరణార్థమున 'ఇత్ర' ప్రత్యయము వచ్చును.

చరిత్రము; ఉణాది 'ణిత్రచ్'ప్రత్యయముచే 'చారిత్రము' (రూ) చారిత్ర్యము అనియుఁ గలదు.

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము:

ప్రేర్యమాణము, శ్లాఘ్యమానము, పరిశీల్యమానము
సేవ్యమానుఁడు (సేవ), సివ్యమానము (సివ), అవధీర్యమాణుఁడు

కర్మార్థమున 'త' ప్రత్యయము.

కండూయితము, నిర్మీలితము, తోలితము, ఆచరితము, మిశ్రితము.
అవధీరితుఁడు, నియంత్రితుఁడు, సూత్రితము మొ.
ప్రకండూయితము (౭౫. సూ. ఘ)

(క) ఈ క్రింది ధాతువులకు విశేషము గమనించునది.

పూర్ - త = పూర్ణము, పూరితము
సివ్ ,, స్యూతము; ధావ్ - త=ధౌతము (ఉదకిఁబడినది)

(ఖ) 'ధావ' ధాతువునకుఁ 'బరుగిడు'సను నర్థమునఁ గర్త్రర్థకముగ 'త' ప్రత్యయము సేసినచో 'ధావితము' అనియు, 'ఉదుకు' అను నర్థమునఁ గర్మార్థక 'త' ప్రత్యయము సేసినచో 'ధౌతము' అనియు రూపము లేర్పడును.

అర్హా శక్యాద్యర్థములందు య, తవ్య, అనీయ, ప్రత్యయములు :

య :— ప్రేర్యము, ఉజ్జీవ్యము, జ్వాల్యము, ప్రచార్యము

(క) 'చర'కు భావార్థమునందును 'య' ప్రత్యయము వచ్చును. ఉపధాదీర్ఘము రాదు.

బ్రహ్మచర్యము - పరిచర్యా
తవ్య :- ఆచరితవ్యము, జీవితవ్యము, సేవితవ్యుఁడు, సేవితవ్యము, (సివ) శ్లాఘయితవ్యము

(క) భావార్థమందును 'జీవితవ్య' శబ్దము గలదు. "జీవితవ్యం కథంనువా?"

అనీయ :— ఆచరణీయము, ప్రేరణీయము, పాలనీయము

ఈషత్, సు, దుస్ వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము :

దుశ్చరము, సుచరము, మొ.

'అవశ్యం' శబ్దమునకు :

అవశ్యప్రేర్యము, అవశ్యప్రేరితవ్యము, అవశ్యప్రేరణీయము

భావార్థమున త, తి, అన, అ, ఆ, ఇకా, ప్రత్యయములు.

త :— చరితము, జీవితము మొ. తి :— పూర్తి మొ.

(క) ఈ క్రింది ధాతువులకు 'తి' ప్రత్యయము పరమగుచో రూపములు యథానిర్దిష్టముగ గ్రాహ్యములు.

కండూయ్ + తి = కండూతి
సివ్ + తి = స్యూతి
ధావ్ ,, ధౌతి
చర్ ,, చూర్తి
అవ్ + తి = ఊతి
ఫుల్ ,, ఫుల్తి
స్ఫాయ్ ,, స్ఫాతి
జ్వర్ ,, జూర్తి
ష్ఠివ్ + తి = ష్ఠ్యూతి

(ఖ) స్ఫీతికాముఁడనుట ప్రమాదము, స్ఫాతికాముఁ డనవలెను.

అన :— జీవనము, ఆప్యాయనము, పలాయనము, నిష్ఠీవనము, (స్టా) నిష్ఠ్యవనము (ష్ఠేవనం ష్ఠీవనం తథా - శబ్దభేదప్రకాశము) సాంత్వనము, శవనము, శ్వయనము సేవనము (సేవధాతువు) సేవనము (స్టా) సీవనము (షివధాతువు)

(క) స్ఫుర, స్ఫుల, లకు ఉపధాగుణము రాదు.

స్ఫురణము, స్ఫులనము

(ఖ) 'మిల'కు ఉపధాగుణము వికల్పము.

మేళనము - మిళనము (ప్రియతమాం పునర్మిళనే; కళావిలాసము, (౧వ సర్గ ౨౫ శ్లోకము)

(గ) 'మిల'కు భావార్థమున 'అక' ప్రత్యయము వచ్చును.

మేలకము, (మేళనము).

అ :— మూలము, శీలము, జీవము, మిశ్రము, కలము, జ్వాలము, మేళము.

(క) 'స్ఫుర'కు 'అ' ప్రత్యయము పరమగునేని ఉపధా ఉకారము ఆకారమగును.

స్ఫుర్ + అ = స్ఫారము (ఉపధాదీర్ఘము)

(ఖ) స్ఫారయశుండు మొ. చోట్ల ఉణాదిగత స్ఫారశబ్దము (స్ఫాయ్ ధాతు నిష్పన్నము) గ్రహింపవలెను.

(గ) గో, సం, పూర్వక 'చర' ధాతువునకు అధికరణార్థమున అ (అప్) ప్రత్యయము వచ్చును.

గో - చర్ - అ = గోచరము = శాద్వలము (గావ శ్చరం త్యస్మిన్)

సం ,, ,, = సంచరము = మార్గము (సంచరం త్యస్మిన్)

(ఘ) భిన్నార్థమున ననఁగా భావార్థమున, గోచారము, సంచారము.

౧౮౯ సూత్రమున బహుళగ్రహణముచే నుపధాదీర్ఘము రాదు.

జ్వరము, వ్యయము మొ.

ఆ :— ప్రమీలా, దయా, సేవా, అసూయా, ఈర్ష్యా, త్వరా, కండూయా

(క) శాలకు అధికరణార్థమున 'ఆ' ప్రత్యయము వచ్చును.

శాలా, (శాలంతే అస్యామితి.)

ఇకా :— జీవికా

(క) కొందఱు 'ప్రేరేఁపు' ఆంధ్రధాతువని యెఱుఁగక ప్రేరేపకుఁడు, ప్రేరేపితము ఇత్యాదులు ప్రయోగింతురు. ఇవి యసాధువులు.

## ప్రేరణము

లల్ - లాలయిత్వ, లాలితము, లాలనము; మొ.

చర్ - చారయిత్వ మొ.

(౪) చల, జ్వల, హ్వల ధాతువులకు నుపధాదీర్ఘమున నర్థమునుబట్టియు, నుపసర్గ సంబంధమునుబట్టియు విశేషముఁ బరికించునది.

చల్ - చలయిత్వ (కంపనార్థకము)

చల్ - చాలయిత్వ (అన్యథాకరించు)

జ్వల్ - జ్వలయిత్వ, జ్వాలయిత్వ, (అనుపసర్గకము)

జ్వల్ - ప్రజ్వలయిత్వ (సోపసర్గకము)

హ్వల్ - హ్వలయిత్వ, హ్వాలయిత్వ (అనుపసర్గకము)

,, - విహ్వలయిత్వ (సోపసర్గకము)

(౫) దల, స్ఖల, త్వర, ల కుపధాదీర్ఘము రాదు.

దల్ - దలయిత్వ

స్ఖల్ - స్ఖలయిత్వ

త్వర్ - త్వరయిత్వ

మిల్ - మేలయిత్వ

(౬) ప్రేరణమున 'స్ఫుర' యొక్క 'ఉ' కారమునకు వికల్పముగా 'అ' కారము వచ్చును. 'స్ఫాయ్' యొక్క 'య' కారము నిత్యముగా 'వ' కారమగును.

స్ఫుర - స్ఫోరయిత్వ, స్ఫారయిత్వ, (రలల కభేదమగుట ఆస్ఫాలయిత్వ, ఆస్ఫాలనము మొ.

స్ఫాయ్ - స్ఫావయిత్వ మొ.

### యఙంతము.

జ్వల్ - యఙ్ - (జాజ్వల్య) + అమాన = జాజ్వల్యమానము (అకర్మకము, కర్త్రర్థకము)

(౭) చర, చల, లకు యఙంతములకుఁ గర్త్రర్థమున 'అ' ప్రత్యయము వచ్చును. అది వచ్చినపుడు రూపము లధోనిర్దిష్టవిధమున నుండును.

చర్ + యఙ్ (చరాచర్) + అ = చరాచరము (మిక్కిలి చరించునది)

చల + ,, (చలాచల్) + ,, = చలాచలము (మిక్కిలి చలించునది).

సన్నంతములు వ్యవహారమునఁ గానరావు.

అంతస్థాంతధాతుప్రకరణము సమాప్తము.

---

## ౧౪. ఊష్మాంతధాతుప్రకరణము

### ౧ వ భాగము (అనిట్ ధాతువులు)

౧. క్రుశ = ఆక్రోశించు

౨. దృశ = చూచు (దృశిర్)

౩. ఉప,దిశ = ఉపదేశించు

౪. ప్ర,విశ = ప్రవేశించు

౫. వి, మృశ = విమర్శించు

౬. స్పృశ = స్పృశించు

౭. కృష = దున్ను

౮. తుష = సంతసించు

| | |
|---|---|
| ౯. ద్విష = ద్వేషించు | ౧౭. వస = నివసించు |
| ౧౦. దుష = చెడు | ౧౮. దహ = కాలు |
| ౧౧. పుష = బలియు | ౧౯. సం, దిహ = సందేహించు |
| ౧౨. పిష = పిండియగు (పిష్) | ౨౦. దుహ = పిదుకు |
| ౧౩. శిష = మిగులు (శిష్య) | ౨౧. ఆ, సిహ = ఎక్కు |
| ౧౪. శుష = ఎండు | ౨౨. లిహ = నాకు |
| ౧౫. శ్లిష = కౌఁగిలించు | ౨౩. వహ = వహించు |
| ౧౬. ఘస = తిను (ఘస్ల) | ౨౪. సం, నహ = సిద్ధపడు |

## ౧. పరస్మైపదములు

| | | |
|---|---|---|
| ఆ, క్రుశ్ + అత్ = ఆక్రోశత్. | పుష్ (పుష్య, పోష్) అత్ | = పుష్యత్, పోషత్ |
| దృశ్ (పశ్య) ,, = పశ్యత్ | పిష్ (పింష్) ,, | = పింషత్ |
| ఉప, దిశ్ ,, = ఉపదిశత్ | శిష్ (శింష్) ,, | = శింషత్ |
| వి, మృశ్ ,, = విమృశత్ | శుష్ (శుష్య) ,, | = శుష్యత్ |
| ప్ర, విశ్ ,, = ప్రవిశత్ | శ్లిష్ (శ్లిష్య) ,, | = శ్లిష్యత్ |
| స్పృశ్ ,, = స్పృశత్ | ఘస్ ,, | = ఘసత్ |
| కృష్ (కర్ష్, కృష్) ,, = కర్షత్, కృషత్, | వస్ ,, | = వసత్ |
| తుష్ (తుష్య) ,, = తుష్యత్ | దహ్ ,, | = దహత్ |
| ద్విష్ ,, = ద్విషత్ | వహ్ ,, | = వహత్ |
| దుష్ (దుష్య) ,, = దుష్యత్ | రుహ్ (రోహ్) ,, | = రోహత |

## ౨. ఆత్మనేపదములు లేవు

## ౩. ఉభయపదములు

సం, దిహ్ + అత్, ఆన = సందిహత్, సందిహానుఁడు

సం, దుహ్ ,, ,, సందుహత్, సందుహానుఁడు

లిహ్ ,, ,, లిహత్, లిహానుఁడు

సం, నహ్ (నహ్య, నహ్యామ్) ,, సన్నహ్యత్, సన్నహ్యామానుఁడు

అక, తృ ప్రత్యయములు :

ఉప - దిశ్ + అక = ఉపదేశకుఁడు — వి, మృశ్ + అక = విమర్శకుఁడు

పుష్ ,, = పోషకుఁడు — ని, ర్వహ్ ,, = నిర్వాహకుఁడు

కృష్ + అక = కర్షకుఁడు

౨౭౧. ధాత్వంతమందలి 'శ' వర్ణము తకారాది ప్రత్యయము పరమగునేని షకారము గను, సకారాది ప్రత్యయము పరమగునేని కకారముగను మాఱును.

ఆ, క్రుశ్ = ఆక్రుష్ - తృ, ఆక్రోష్ + తృ = ఆక్రోష్టృ, ఉపదేష్టృ, ప్రవేష్టృ.

౨౭౨. త, తి, తప్ప మిగిలిన తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'దృశ' యొక్క 'ఋ' కారమునకు నిత్యముగను స్పృశ్, మృశ, కృష, ల 'ఋ'కారమునకు వికల్పముగను రేఫము వచ్చును. పక్షమున నుపధాగుణము.

దృశ్ + తృ = ద్రష్ + తృ = ద్రష్టృ   వి, మృశ్+తృ = విమ్రష్టృ,విమర్ష్టృ

స్పృశ్ ,, = స్ప్రష్టృ, స్పర్ష్టృ   కృష్ ,, = క్రష్టృ, కర్ష్టృ

౨౭౩. 'పుష' ధాతువునకు 'త'కారాది సకారాది ప్రత్యయములు పరమగునేని వికల్పముగా 'ఇ'కారాగమము వచ్చును.

పోషితృ, పోష్టృ.

౨౭౪. దహ, దుహ, దిహ, ధాతువులకు 'త'కారాది ప్రత్యయములు పరమగునేని హకారము గకారముగను, ప్రత్యయ 'త'కారము ధకారముగను మాఱును.

దహ్ + తృ = దగ్ - ధృ = దగ్ధృ

దుహ్ ,, = దోగ్ - ధృ = దోగ్ధృ

సందిహ్ ,, = దేగ్ - ధృ = సందేగ్ధృ

౨౭౫. 'త'కారాది ప్రత్యయము పరమగునేని 'నహ'యొక్క హకారము 'ద'కారము గను, ప్రత్యయ తకారము 'ధ'కారముగను మాఱును.

నహ్ + తృ = నద్ - ధృ = నద్ధృ.

౨౭౬. లిహ, రుహ, ధాతువులకుఁ బరమైన ప్రత్యయ తకారమునకు ఢత్వమును, ధాతు 'హ'కారమునకు లోపమును వచ్చును.

(క) త, తి, ప్రత్యయములు పరమగు నేని ఈ ధాతువుల ఇ, ఉ, లకు దీర్ఘము వచ్చును.

లిహ్ + తృ = లేఢృ; ఆ, రుహ్ + తృ = ఆరోఢృ (ఉపధాగుణము)

౨౭౭ 'వహ' ధాతువునకుఁ బరమైన ప్రత్యయ 'త'కారమునకు 'ఢ'కారమును, ధాతు 'హ'కారమునకు లోపమును 'వ'కారోపరి 'అకారమునకు ఓత్వమును వచ్చును.

(క) త, తి, ప్రత్యయములు పరమగునేని 'వ'కారమును 'ఊ'కారాదేశము వచ్చును.

వహ్ + తృ = వోఢృ

౨౭౮. వర్తమానకాలమున •సూనిర్దిష్టములగు నా యా పదము లుపపదములుగాఁ గల యా యా ధాతువులకు అ (ఖశ్) ప్రత్యయమును, ఉపపదమునకు మకారాగమమును వచ్చును. 'అ' ప్రత్యయము పరమగునెడ 'దృశ్' నకు 'పశ్య' ఆదేశ మగును.

ఉగ్ర - దృశ్ - అ = పశ్య + అ = ఉగ్రంపశ్యుఁడు
అసూర్య ,, ,, ,, అసూర్యంపశ్యుఁడు (అసూర్యంపశ్యా రాజదారాః)
వహ - లిహ ,, వహంలిహము
కూల - ఉద్ + వహ ,, = కూలముద్వహము

౨౭౯. కర్మవాచక ముపపదముగాఁ గల 'దృశ' ధాతువునకు భూతార్థమున వన్ (క్వనిప్) ప్రత్యయము వచ్చును.

పార - దృశ్వన్ (పారం దృష్టవాన్)
బహు - దృశ్వన్ (బహు ,, )
అల్ప - ,, (అల్పం ,, )

౨౮౦. ద్విష, లిహ, నహ, ప్రభృతిధాతువులకుఁ గర్త్రర్థమున క్విప్ప్రత్యయ మగును.

(క) క్విప్ప్రత్యయము పరమగునేని ష, హ, లకు టకారము వచ్చును.
ద్విట్, లిట్ - మధులిట్

(ఖ) క్విప్ప్రత్యయము పరమగునేని 'నహ' యొక్క 'హ' కారము 'త' కారమగును.
ఉప + నహ - ఉపానత్ (చూ. సూ. ౧౭౭ క.)

౨౮౧. సప్తమ్యంతోపపదకమగు 'రుహ'కు కర్త్రర్థమున 'అ' ప్రత్యయమును క్విప్ప్రత్యయమును వచ్చును.
సరోరుహము, భూరుహము, సరోరుట్, భూరుట్ (చూ. సూ. ౨౮౧ క)

౨౮౨. స్పృశ, దిశ, దృశ, దుహ, ధాతువులకుఁ గర్త్రర్థమునఁ గ్విప్ప్రత్యయమును శ, హ, లకు 'క' వర్ణమును వచ్చును. 'దుహ' యొక్క 'ద'కారము 'ధ'కార మగును. ('దిశ'కు 'క్విన్' అని కౌముది)
హృదయస్పృక్, దిక్, దృక్, కామధుక్ - గోధుక్ మొ.

(క) 'విశ'కుఁ గ్విప్ప్రత్యయమును 'శ' కారమునకు 'ట'కారమును వచ్చును.
విట్.

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము:
ఉపదేశిన్, సంతోషిన్, ప్రద్వేషిన్, నిర్దోషిన్, విద్రోహిన్.

(క) ఈ క్రింది ధాతువుల విశేషముఁ బరికించునది.
ఘస్ - మర (క్మరచ్) = ఘస్మరుఁడు
ఆ, క్రుశ్ - అక = ఆక్రోశకుఁడు
కామ - దుహ - ఘ (కప్ + ఘ) = కామదుఘము, కామదుఘా

తుకామ తుమనః ప్రత్యయములు :

ఉప - దిశ్ - తుకామ, తుమనః = ఉపదేష్టుకాముఁడు, ఉపదేష్టుమనసుఁడు
దృశ్ ,, ద్రష్టుకాముఁడు మొ.
వి - మృశ్ ,, విమ్రష్టుకాముఁడు, విమర్ష్టుకాముఁడు మొ.
స్పృశ్ ,, స్ప్రష్టుకాముఁడు, స్పర్ష్టుకాముఁడు ,,
కృష్ ,, క్రష్టుకాముఁడు, కర్ష్టుకాముఁడు ,,
పుష్ ,, పోషితుకాముఁడు, పోష్టుకాముఁడు ,,
దహ్ ,, దగ్ధుకాముఁడు మొ.
సం, దిహ్ ,, సందేగ్ధుకాముఁడు ,,
దుహ్ ,, దోగ్ధుకాముఁడు ,,
సం, నహ్ ,, సన్నద్ధుకాముఁడు ,,
ఆ, రుహ్ ,, ఆరోఢుకాముఁడు ,,
లిహ్ ,, లేఢుకాముఁడు ,,
వహ్ ,, వోఢుకాముఁడు ,,
ద్విష్ ,, ద్వేష్టుకాముఁడు ,,
ఆ, శ్లిష్ ,, ఆశ్లేష్టుకాముఁడు ,,

కర్త్రర్థమున 'త' ప్రత్యయము :

ఆ, క్రుశ్ + త = ఆక్రుష్టుఁడు, ప్రవిష్టుఁడు, దుష్టుఁడు, సన్నద్ధుఁడు,
సంతుష్టుఁడు, పుష్టుఁడు, పుషితుఁడు, శిష్టుఁడు, ఉచ్ఛిష్టుఁడు, శ్లిష్టుఁడు
(ఇది సకర్మకమైనను కర్త్రర్థమున 'త' ప్రత్యయము)

(క) శుష, వస, ధాతువులకు రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

శుష్ + త = శుష్కము (ప్రశుష్కము ౭౫. సూ. ఘ.)
వస్ ,, ఉషితుఁడు, ప్రోషితుఁడు, ఉపోషితుఁడు మొ.
ఆ, రుహ్ + త = ఆరూఢము (చూ. సూ. ౨౭౬ క.)

కర్త్రర్థక భవిష్యత్కాలమున స్యత్, స్యమాన ప్రత్యయములు.

ఉప - దిశ్ - స్యత్ = ఉపదేక్ + స్యత్ = ఉపదేక్ష్యత్ (చూ. సూ. ౨౭౧)
దృశ్ ,, ద్రక్ష్యత్ (చూ. సూ. ౨౭౨)
స్పృశ్ ,, స్ప్రక్ష్యత్, స్పర్క్ష్యత్ ,,

౨౮౩. స్యత్, స్యమాన ప్రత్యయములు పరమగునేని 'ష' కారాంత ధాతువుల 'ష' కారము 'క' కారమగును.

సం - తుష్ - స్యత్ = సంతోక్ష్యత్
ఆ, శ్లిష్ ,, ఆశ్లేక్ష్యత్

(క) స్యత్, స్యమాన ప్రత్యయములు పరమగునేని ఘస, వస, సహ ధాతువుల సకార, హకారములకు 'త' కార మాదేశ మగును.

ఘస్ - స్యత్ = ఘత్స్యత్, వస్ - స్యత్ = వత్స్యత్, సహ్ - స్యత్ = సత్స్యత్

(ఖ) స్యత్, స్యమాన ప్రత్యయములు పరమగునేని దహ, దిహ, దుహ ధాతువులకు క్రమముగా ధక్, ధిక్, ధుక్ భావము వచ్చును.

దహ్ - స్యత్ = ధక్ష్యత్
దిహ్ ,, స్యమాన = ధేక్ష్యత్, ధేక్ష్యమాణము
దుహ్ ,, ధోక్ష్యత్, ధోక్ష్యమాణము

(గ) రుహ, లిహ, వహ, ధాతువుల 'హ' కారమునకు స్యత్, స్యమాన ప్రత్యయములు పరమగునేని 'క' కారము వచ్చును.

ఆరుహ్ - స్యత్ = ఆరోక్ష్యత్
లిహ్ ,, స్యమాన = లేక్ష్యత్; లేక్ష్యమాణము
వహ్ ,, వక్ష్యత్

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము.

దృశ్యమానము, విస్పృశ్యమానము, ఆరుహ్యమాణము లిహ్యమానము, ఆక్రుశ్యమాణము, సందిహ్యమానము.

(ఘ) 'వహ' ధాతువునకు 'యమాన' ప్రత్యయము పరమగునేని 'వ' కారమునకు 'ఉ' కారము వచ్చును.

వహ్ + యమాన = ఉహ్యమానము

కర్మార్థమున 'త' ప్రత్యయము:

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉప - దిశ్ + త | = | ఉపదిష్టము | సం, దిహ్ + త | = | సందిగ్ధము |
| దృశ్ | ,, | దృష్టము | దుహ్ | ,, | దుగ్ధము |
| వి - మృశ్ | ,, | విమృష్టము | నహ్ | ,, | నద్ధము, సన్నద్ధము, సంనద్ధము (చూ. సూ. ౫౨ గ) |
| స్పృశ్ | ,, | స్పృష్టము | | | |
| ఆ, క్రుశ్ | ,, | ఆక్రుష్టము | లిహ్ | ,, | లీఢము (చూ. సూ. ౨౭౭ క) |
| దహ్ + | ,, | దగ్ధము | రుహ్ | ,, | రూఢము మొ. |

వహ్ + త = ఊఢము (చూ. సూ. ౨౭౭. క.) నవోఢా
ఉత్ + శిష్ + త = ఉచ్ఛిష్టము.

కర్మార్థక భవిష్యత్కాలమున 'స్యమాన' ప్రత్యయము:

ఉపదేక్ష్యమాణము, ద్రక్ష్యమాణము (చూ. సూ. ౨౭౨.)
ధోక్ష్యమాణము (చూ. సూ. ౨౭౬ ఖ.)

అర్హాశక్త్యాద్యర్థములందు య, తవ్య, అనీయ, ప్రత్యయములు :

య :— ద్వేష్యుఁడు, ఉపదేశ్యము, ఆరోహ్యము, లేహ్యము, స్పృశ్యము

విమృశ్యము, ఆకృష్యము, దృశ్యము, వాస్యము, సన్నాహ్యము

(క) 'దుహ'కు ఉపధాగుణము వికల్పము.

దుహ్యము - దోహ్యము.

(ఖ) 'వహ'కుఁ గరణార్థమున, య, (క్యప్) ప్రత్యయము వచ్చును.

వహ్యము = శకటము (వహంతి అనేన)

వాహ్యము (వహింపఁదగినది - అర్హాద్యర్థకము)

తవ్య :— ఉపదేష్టవ్యుఁడు, ప్రవేష్టవ్యుఁడు, ద్రష్టవ్యము

విమ్రష్టవ్యము, విమర్ష్టవ్యము, స్ప్రష్టవ్యము, స్పర్ష్టవ్యము

ఆక్రష్టవ్యము, ఆకర్ష్టవ్యము. (చూ. సూ. ౨౭౨)

దోగ్ధవ్యము, ఆరోఢవ్యము, వోఢవ్యము, సన్నద్ధవ్యము

(క) 'వస' ధాతువునకుఁ గర్త్రర్థమున 'తవ్య' ప్రత్యయమును ఉపధాదీర్ఘమును వచ్చును.

వస్ - తవ్య - వాస్తవ్యుఁడు (వసించువాఁడు)

వస్తవ్యము = (వసింపఁదగినది)

అనీయ :— ఆరోహణీయము, దర్శనీయము, స్పర్శనీయము, విమర్శనీయము, సన్నహనీయము.

ఈషత్, సు, దుస్, వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము.

దుర్వహము, సువహము, దురారోహము, దుర్దోహము, సుదోహము

(క) ఈషదాదులకుఁ బరమైన 'దృశ' ధాతువునకు, అన (యుచ్) ప్రత్యయము వచ్చును.

దుస్ - దృశ్ + అన = దుర్దర్శనుఁడు     సు - దృశ్+అన = సుదర్శనుఁడు

'అవశ్యం' శబ్దమునకు :

అవశ్యద్రష్టవ్యము, అవశ్యదృశ్యము, అవశ్యదర్శనీయము

భావార్థమున తి, అన, అ, ఇ, ఇకా ప్రత్యయములు :

తి :— దృష్టి, స్పృష్టి, తుష్టి, పుష్టి, శిష్టి, పిష్టి, ఆకృష్టి, ఆరూఢి, లీఢి. (చూ. సూ. ౨౭౮ క.)

ఊఢి (చూ. సూ. ౨౭౭) ప్ర + ఊఢి : ప్రౌఢి (చూ. సూ. ౯)

(క) 'వస'కు భావార్థమున 'అతి' ప్రత్యయము వచ్చును.

వసతి (రూ.) వస్తి     ఇ - కృషి

అన :— స్పర్శనము, దర్శనము, ఆశ్లేషణము, సంతోషణము, ద్వేషణము

లేహనము, సన్నహనము, కర్షణము, వహనము, దహనము

(క) ప్ర, పరా, నిర్, పరి, ఈ యుపసర్గలకుఁ బరమైన 'వహ' ధాతువుయొక్క 'న'కారమునకు 'ణ'త్వము వచ్చును.

ప్ర - వహనము = ప్రవహణము  నిర్ - వహనము = నిర్వహణము

(ఖ) 'కరషణము' అని బమ్మెర పోతరాజుగారు సమాసమునఁ బ్రాసస్థానమున నుపయోగించిరి. ఇది పాణినీయముచేఁ జింత్యము. కానీ ముగ్ధబోధ వ్యాకరణమున కర్షణ, సర్షప, పదములకు కరషణ, సరషప పదములు రూపాంతరములుగా నీయఁబడినవఁట. శబ్దభేద ప్రకాశమున, 'సర్షపకు' 'సరిషప' అనియు 'కర్ష'కు 'కరిష' అనియు రూపాంతరములు చూపఁబడినవి. 'కర్ష'కు వలెనే 'కర్షణము'నకు కరిషణము అని యుండవలెను. 'కరషణము'కాక కరిషణ మనియే పాఠమేమో!

ఉ. సరసమ్ముదాస్తుంబుం గుసుమసాయకుఁ జీయు చాటికాతెగా, కరషణానుకూల నఖరాంకములు. (ఆంధ్ర మహాభాగవతము దశమస్కంధము ఉత్తరభాగము 380 వ పద్యము.)

(గ) కర్త్రర్థమునఁ గొన్నింటికి 'అన' ప్రత్యయము వచ్చును.

దహనము = (అగ్ని - దహతీతి) స్పర్శనము = (వాయువు - స్పృశతీతి)

అ :— ఆక్రోశము, స్పర్శము, ద్వేషము, తోషము, హాసము, శేషము, రోషము, నిఘర్షము, ఆకర్షము, వాహము.

(క) 'వహ' ధాతువునకుఁ గరణార్థమున 'అ' ప్రత్యయమును ౧౮౯ చే ఉపధా దీర్ఘాభావమును వచ్చును.

వహము = స్కంధము (వహతి అనేన)

ఇతృ :— స్పర్శితృ, మొ.

## ప్రేరణము

దహ్ - దాహయితృ  ఆ, శ్లిష్ - ఆశ్లేషయితృ

తుష్ - తోషయితృ  దృశ్ - దర్శయితృ, దర్శయమానము, దర్శితము మొ.

(క) ప్రేరణమున 'రుహ'యొక్క 'హ' కారము వికల్పముగా ప కారమగును.

ఆరోపయితృ, ఆరోహయితృ

(ఖ) ప్రేరణమున 'దుష' యొక్క 'ఉ' కారమునకు దీర్ఘము వచ్చును.

దూషయితృ, దూషకుఁడు, దూషితము, దూష్యము మొ.

(గ) కర్త్రర్థమున 'దూష'కు 'అన' ప్రత్యయమును 'వాహ'కు 'అ' 'అన' ప్రత్యయములును వచ్చును.

దూషణుఁడు

(ఘ) స్వార్థమునందును 'వహ' యొక్క ప్రేరణరూపము వాడఁబడును.

గంధవాహనుఁడు, వాహనము, అంబువాహము మొ.

### యఙంతము

దృశ్ - యఙ్ (దరీదృశ్య) + అమాన = దరీదృశ్యమానము, (కర్త్రర్థకము)
,, ,, యమాన = ,, (కర్మార్థకము)
దహ్ ,, (దందహ్య) +అమాన = దందహ్యమానము ,,
లిహ్ ,, (లేలిహ్య)+ అమాన = లేలిహ్యమానము(రూ)లేలిహానము (కర్త్రర్థకము)
,, ,, యమాన = లేలిహ్యమానము (కర్మార్థకము)

(క) సిద్ధాంతకౌముది 'దహ' ధాతువునకు గర్హార్థమున 'యఙ్' ప్రత్యయమును విధించుచున్నను భృశార్థమునందే లోకవ్యవహారము గనఁబడుచున్నది. జంగమ శబ్దమునకు వలెనే 'శాస్త్రీ దృష్టి ర్బలీయసీ' అను న్యాయముచే వ్యవహార సిద్ధార్థమునే, గ్రహించుట యుచితము.

### సన్నంతము

దృశ్ - సఙ (దిదృక్ష) + ఉ = దిదృక్షువు
అమాన = దిదృక్షమాణుఁడు (చూ. సూ. ౬౦. క)
యమాన = దిదృక్ష్యమాణము
త = దిదృక్షితము
అన, ఆ = దిదృక్షణము, దిదృక్షా
ఆ, రుహ - సఙ (రురుక్ష)+ఉ = ఆరురుక్షువు
యమాన = ఆరురుక్ష్యమాణము
త = ఆరురుక్షితను
అన, ఆ = ఆరురుక్షణము, ఆరురుక్షా

౧-వ భాగము సమాప్తము.

## ౧౪. ౨-వ భాగము (సేట్ ధాతువులు)

౧. అశ = భుజించు
౨. అశ = వ్యాపించు (అశూ)
౩. ప్ర,కాశ = ప్రకాశించు (కాశృ)
౪. కృశ = కృశించు
౫. క్లిశ = క్లేశపడు
౬. స్పృశ = ఆమర్శించు
౭. ఈశ = సమర్థమగు
౮. నశ = నశించు (ణశ)
౯. భ్రంశ = జాఱు
౧౦. దంశ = కొఱుకు
౧౧. ఇష = ఇష్టపడు
౧౨. అను - ఇష = వెదకు
౧౩. కష = నూఱు
౧౪. జుష = తృప్తిపడు (జుషీ)
౧౫. ఘుష = ఘోషించు (ఘుషిర్)
౧౬. ఘృష = ఘర్షించు
౧౭. ధృష = గండ్రయగు (ఞిధృషా)
౧౮. భూష = భూషించు
౧౯. మిష = ఱెప్పవేయు
౨౦. ముష = దొంగిలించు
౨౧. మృష = సహించు
౨౨. వృష = వర్షించు

౨౩. త్రుష దప్పిగొను
౨౪. భాష - భాషించు
౨౫. భష = మొఱుగు
౨౬. హేష - సకిలించు (గుఱ్ఱ) హ్రేషు
౨౭. అభి,లష అభిలషించు
౨౮. ఘూష పూయు
౨౯. హృష - - హర్షించు
౩౦. ప్లుష కాలు (ప్లుషు)
౩౧. ఉష = కాలు
౩౨. రుష = రోషించు
౩౩. గవేష - వెదకు
౩౪. ప్రేష్ = పంపు
౩౫. నిర్, అస = త్రోయు (అసు)
౩౬. అస - అగు, ఉండు
౩౭. ఆస = ఉండు
౩౮. వి,కస = వికసించు
౩౯. వి,కాస ,, (కాసృ)
౪౦. కుత్స -- నిందించు
౪౧. జాస = బాధించు, కొట్టు (జస)
౪౨. త్రస -- భయపడు (త్రసు)
౪౩. ధ్వంస = పాడగు (ధ్వంసు)
౪౪. స్రంస = జాఱు (స్రంసు)
౪౫. ఆ, యస=ఆయాసించు (యసు)
౪౬. రస = రసించు
౪౭. లస = విలసిల్లు
౪౮. ఆ, శంస = ఇచ్ఛయించు (ఈ యర్థమున నిత్యముగా (ఆఙ్ పూర్వకము)
౪౯. శంస ప్రశంసించు; చంపు; (శంసు)
౫౦. శస = చంపు (శసు)
౫౧. [illegible] [illegible]చు [illegible] (సత్య ము [illegible] ప్రత్య[illegible])
౫౨. శాస శాసించు (శాసు)
౫౩. గస తిను (గసు)
౫౪. [illegible] [illegible]
౫౫. భాస [illegible]
౫౬. శ్వస ఉచ్ఛ్వసించు
౫౭. [illegible] [illegible]సించు
౫౮. అవ, తంస - అలంకరించు
౫౯. హాస నవ్వు
౬౦. వస వస్త్రములు ధరించు
౬౧. వాస పరిమళించు
౬౨. అర్హ పూజించు
౬౩. ఊహ ఊహించు
౬౪. గర్హ నిందించు
౬౫. గాహ మునుగు (గాహు)
౬౬. గుహ - దాగు (గూహయతి)
౬౭. గ్రహ గ్రహించు
౬౮. రహ - వదలు
౬౯. సహ సహించు
౭౦. స్నిహ స్నేహించు (ష్ణిహ)
౭౧. స్పృహ -- కోరు
౭౨. మహ -- పూజించు
౭౩. ద్రుహ -- ద్రోహము చేయు
౭౪. ముహ -- మోహపడు
౭౫. ఈహ = ఇష్టపడు
౭౬. బృంహ=వర్థిల్లు, గర్జించు (బృహి)
౭౭. బృహ -- ,, ఉద్యమించు
౭౮. కుహ = వంచించు
౭౯. దృహ = వర్థిల్లు
౮౦. మిహ = తడుపు

## ౧. పరస్మైపదములు

అశ్న (అశ్న) + అత్ = అశ్నత్ (౧)
కృశ్ (కృశ్య) ,, కృశ్యత్
స్పృశ్ ,, స్పృశత్
నశ్ (నశ్య) ,, నశ్యత్
ఇష్ (ఇచ్ఛ) ,, ఇచ్ఛత్
అను-ఇష్ (ఇష్య) ,, అన్విష్యత్
కష్ ,, కషత్
ఘృష్ (ఘర్ష) ,, ఘర్షత్
మిష్ ,, మిషత్
ముష్ (ముష్ణ) ,, ముష్ణత్
వృష్ (వర్ష) ,, వర్షత్
తృష్ (తృష్య) ,, తృష్యత్
అభి, లష్ (లష్య, లష) ,, అభిలష్యత్ అభిలషత్
ఉష్ (ఓష) ,, ఓషత్
లస్ ,, లసత్ (లసమాన మని
శస్ ,, శసత్ యును గలదు)
శంస్ ,, శంసత్
శాస్ ,, శాసత్
శ్వస్ ,, శ్వసత్
హస్ ,, హసత్
ఊహ్ ,, ఊహత్
రహ్ ,, రహత్

రూష్ + అత్ రూషత్
హృష్ (హృష్య) ,, హృష్యత్
(హర్షమాణుఁడనియు నమరకోశము)
ప్లుష్ (ప్లుష్య, ప్లోష) ,, ప్లుష్యత్, ప్లోషత్
రుష్ (రుష్య) ,, రుష్యత్
భష్ ,, భషత్
నిర్, అస్ (అస్య) ,, నిరస్యత్
అస్ + ,, సత్
వి, కస్ ,, వికసత్
త్రస్ (త్రస్య, త్రస) ,, త్రస్యత్; త్రసత్
ఆ, యస్ (యస్య) ,, ఆయస్యత్
రస్ ,, రసత్
గ్రస్ ,, గ్రసత్
స్నిహ్ (స్నిహ్య) ,, స్నిహ్యత్
మహ్ ,, మహత్
ద్రుహ్ (ద్రుహ్య) ,, ద్రుహ్యత్
ముహ్ (ముహ్య) ,, ముహ్యత్
బృంహ్,, బృంహత్ [బృహత్
బృహ్, (బర్హ, బృహ) ,, బర్హత్,
దృహ్ (దర్హ) ,, దర్హత్
మిహ (మేహ),, మేహత్

౨౮౪. ప్ర, పరా, పరి, నిర్ - ఈ యుపసర్గలకుఁ బరమైన శవర్ణవిశిష్టమగు 'నశ' ధాతు నకారమునకు ణత్వము వచ్చును.

ప్ర - నశ్యత్ = ప్రణశ్యత్

## ౨. ఆత్మనేపదములు

అశ్ (అశ్నువ్) ఆన = అశ్నువానము (అశూ. ౨)
ప్ర, కాశ్ (కాశమ్) ,, = ప్రకాశమానము
ఈశ్ ,, = ఈశానుఁడు
ప్రేష్ (ప్రేషమ్) ,, = ప్రేషమాణము

హేష్ (హేషమ్) ,, హేషమాణము, (గా, [illegible])
జుష్ (జుషమ్) ,, జుషమాణుఁడు
భాష్ (భాషమ్) ,, భాషమాణుఁడు
వి, కాస్ (కాసమ్) ,, వికాసమానము
కుత్స (కుత్సయమ్) ,, కుత్సయమానుఁడు
ధ్వంస్ (ధ్వంసమ్) ,, ధ్వంసమానము
స్రంస్ (స్రంసమ్) ,, స్రంసమానము
ఆ,శంస్ (శంసమ్) ,, ఆశంసమానుఁడు
ఆ, శాస్ ,, = ఆశాసానుఁడు
భాస్ (భాసమ్) ,, భాసమానము
వస్ ,, వసానుఁడు (చాసొ వాసో వసానా)
అవ,గాహ్(గాహమ్) ,, అవగాహమానము
ఈహ్ (ఈహమ్) ,, = ఈహమానుఁడు
కుహ్ (కుహయమ్) ,, = కుహయమానుఁడు

(క) 'ఆస'కు 'ఈన' ప్రత్యయము వచ్చును.

ఆస్ + ఈన = ఆసీనుఁడు.

(ఖ) ఈహధాతు వాత్మనేపదముగుట 'ఈహమానము' అని రూపము.
కానీ మనుచరిత్రమున ;

"కం. ఉల్లల దలకాజలకణ, పల్లవిత కదంబముకుపరినుఫలవాహి
హాల్లోహాల"...అనునెడ, ఈహాత్ + లోహాల అని వ్యాఖ్యానము చేయఁ
బడినది. 'ఈహాత్' పదము చింత్యము.

## ౩. ఉభయపదములు

భ్రంశ్ (భ్రశ్య, భ్రంశమ్) అత్, ఆన = భ్రశ్యత్, భ్రంశమానము
గర్హ్ (గర్హయ్, గర్హయమ్, గర్హమ్) ,, = గర్హయత్, గర్హయమాణుఁడు, గర్హమాణుఁడు
మృష్ (మర్ష్, మర్షయ్, మృష్య, మర్షమ్, మర్షయమ్, మృష్యమ్) ,, మర్షత్, మర్షయత్, మృష్యత్, మర్షమాణుఁడు, మర్షయమాణుఁడు, మృష్యమాణుఁడు
సహ్ (సహ్య, సహమ్) ,, ,, సహ్యత్, సహమానుఁడు
ధృష్ (ధర్ష్, ధృష్ణువ్, ధరష్య్, ధర్షయత్) ,, ,, ధర్షత్, ధృష్ణువత్, ధర్షయత్, ధర్షయమాణుఁడు
భూష్ (భూష్, భూషయ్, భూషయత్) ,, ,, భూషత్, భూషయత్, భూషయమాణుఁడు

హింస్ (హింస్, హింసయ్, హింసయమ్) ,, = హింసత్, హింసయత్ హింసయమానుఁడు

ఘుష్ (ఘోష్, ఘోషయ్, ఘోష్యత్) ,, = ఘోషత్, ఘోషయత్, ఘోషయమాణుఁడు

దంశ్ (దశ్, దంశయ్, దంశయత్) ,, = దంశత్) ,, = దశత్, దంశయత్, దంశయమానుఁడు

గుహ్ (గూహ్, గూహమ్) ,, ,, = గూహత్, గూహమానుఁడు

స్పృహ్ (స్పృహయ్, స్పృహయమ్) ,, ,, = స్పృహయత్, స్పృహయమాణుఁడు

భర్త్స (భర్త్సయ్, భర్త్సయమ్) ,, = భర్త్సయత్, భర్త్సయమానుఁడు

గ్రహ్ (గృహ్ణా) ,, ,, గృహ్ణత్, గృహ్ణానుఁడు

జాస్ (జాసయ్, జాసయమ్) ,, ,, జాసయత్, జాసయమానుఁడు

వాస్ (వాసయ్, వాసయమ్) ,, ,, వాసయత్, వాసయమానము

అవ, తంస్ (తంస్, తంసయ్, తంసయమ్) ,, ,, అవతంసత్, అవతంసయత్, అవతంసయమానుఁడు

క్లిశ్ (క్లిశ్న, క్లిశ్యమ్) ,, ,, క్లిశ్నత్, క్లిశ్యమానుఁడు

గవేష్ (గవేషయ్, గవేషయమ్, గవేషమ్) ,, ,, గవేషయత్, గవేషయమాణుఁడు, గవేషమాణుఁడు (గవేషమాణం మహిషీకులం జలమ్)

అర్హ్ (అర్హ్, అర్హయ్, అర్హయమ్) ,, ,, అర్హత్, అర్హయత్, అర్హయమాణుఁడు

అక, తృ, ప్రత్యయములు :

నిర్ + ఆస్ + అక = నిరాసకుఁడు; గ్రాహకము, నాశకము, ప్రణాశకము (చూ. సూ. ౨౦౪) వర్షకము, హర్షకము

(క) 'భష'కు ఉపధాదీర్ఘము రాదు.

భషకము

(గ) 'అస' ధాతువునకు కెల్ల కృత్ప్రత్యయములు పరమైనపుడును భూధాతుకృతరూపములు యేర్పడును. కాన వానిని దెలుపనక్కఱలేదు.

౨౫౫. స్పృహ, కుహ, లకు అక, అయ్, అన, అనా, అనీయ, ఇక్, ఇకా, అయ్, ప్రత్యయములు పరమగుచో గుణము రాదు.

స్పృహకుఁడు; కుహకుఁడు

౨౫౬. ఇ, ఇక్, అ, అన, అక, అనీయ, ప్రత్యయములు పరమగునేని 'గుహ' యొక్క 'ఉ'కారమునకు దీర్ఘము వచ్చును.

ఉప - గుహ్ + అక = ఉపగూహకుఁడు

౧౬౩. సూత్రముచే 'ఇ'కారాగమము

ఈశ్విత, హర్షిత్వ, ఈహిత్వా, శాసిత్వా, వసిత్వా, నిబర్హిత్వా.

(క) "మునీంద్ర శ్రీశ్రీనున శ్నాస్త్వా" అను చోట శాస్త్వ శబ్దమును గలదు. ఇది వైదిక పదము. వేదమున 'ఇ'కారాగమము రాదు. కొన్ని వైదిక ప్రయోగములును లోకమున వ్యవహరింపఁబడుచున్నవి.

౨౮౭. 'గ్రహ' ధాతువునకు తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'ఈ'కారాగమము వచ్చును.

గ్రహ్ + ఈ + త్వ = గ్రహీత్వా, సంగ్రహీ-త్వా

౨౮౮. గాహ, (అను) ఇష, రుష, గుహ, సహ, ద్రుహ, ముహ, స్నిహ, అశ (అశూ) క్లిశ, నశ, ధాతువులకు త,తి తక్క మిగిలిన తకారాది ప్రత్యయములు పరమగునేని వికల్పముగా 'ఇ'కారాగమము వచ్చును.

గాహ్ + ఇ + త్వ = గాహిత్వా
గుహ్ ,, ,, - గూహిత్వా (చూ. సూ. ౨౭౩)

౨౮౯. గాహ, గుహ, ల ధాతుహకార, ప్రత్యయతకారములకు 'ఢ'కారమేకాదేశమగును.

గాహ్ + త్వా = గాఢ్వా   గుహ్ - త్వా = గూఢ్వా
క్లేశిత్వ; క్లిష్ట్వా   అశిత్వా; అష్ట్వా
అన్వేషిత్వ: అన్విష్ట్వా (అను + ఇష)   రోషిత్వా; రుష్ట్వా

౨౯౦. 'సహ'కుఁ బరమైన ప్రత్యయ 'త'కారమునకు ఢకారమును, ధాతు 'హ'కారమునకు లోపమును; 'స'కారముయొక్క 'అ'కారమునకు ఓత్వమును వచ్చును.

సోఢ్వ - సహిత్వ

౨౯౧. ద్రుహ, ముహ, స్నిహ, ధాతువుల 'హ'కార ప్రత్యయ తకారములకు వికల్పముగా 'ఢ'కారమేకాదేశమగును. పక్షమున ధాతు 'హ'కారము 'గ'కారముగను, ప్రత్యయ తకారము 'ధ'కారముగను మారును.

ద్రుహ్ + ఇ + త్వ = ద్రోహిత్వ (౨౯౦. చూ. సూ.) ద్రోఢ్వ, ద్రుగ్ధ్వ
ముహ్ ,, ,, మోహిత్వ, మోఢ్వ, ముగ్ధ్వ
స్నిహ్ ,, ,, స్నేహిత్వ, స్నేఢ్వ, స్నిగ్ధ్వ

౨౯౨. 'నశ' ధాతువునకు త, తి, తప్ప మిగిలిన తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'శ' వర్ణమునకు ముందనుస్వారము వచ్చును.

నశిత్వ - నంష్ట్వ, ప్రణశిత్వ - ప్రణంష్ట్వ (చూ. సూ. ౨౮౪)

౭౯౩. త, తి, తప్ప మిగిలిన తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని జాస, వాస, స్పృహ, గవేష, భర్త్స, కుహ, ధాతువులకు నిత్యముగను, మృష, ధృష, భూష, ఘుష, తంస, అర్హ, గర్హ, దంశ, ధాతువులకు వికల్పముగను 'అయ్' ఆగమము వచ్చును.

ఉజ్జాసయితృ, వాసయితృ, స్పృహయితృ, గవేషయితృ

భూష్ - భూషయితృ, భూషితృ

౭౯౪. 'అయ్' ఆగమము రానియెడల 'దంశ'కు 'ఇ' కారాగమము రాదు.

దంశ్ - దంశయితృ - దంష్టృ

౭౯౫. కర్మవాచకములగు శక్తి, లాంగల, అంకుశ, తోమర, యష్టి, ఘట, ఘటీ, ధనుస్, శబ్దము లుపపదములుగాఁ గల 'గ్రహ' ధాతువునకుఁ గర్త్రర్థమున అ (అచ్) ప్రత్యయము వచ్చును.

శక్తిగ్రహము, లాంగలగ్రహము మొ.

(క) ఫలగ్రాహ్యర్థమున 'ఫలేగ్రహి' శబ్దము నిపతితము.

ఫలేగ్రహి = ఫలగ్రాహి (ఫలాని గృహ్ణాతీతి)

౭౯౬. కర్మవాచక 'సూత్ర'పద ముపపదముగాఁ గల 'గ్రహ' ధాతువునకు ధారణార్థమున అ (అచ్) ప్రత్యయము వచ్చును.

సూత్ర - గ్రహ్ + అ = సూత్రగ్రహుఁడు (సూత్రమును గ్రహించి ధరించువాఁడు)

(క) కేవల గ్రహణమేకాని ధారణ మర్థము గానపు డుపధాదీర్ఘము వచ్చును.

సూత్ర - గ్రహ్ + అ (అణ్) = సూత్రగ్రాహుఁడు - సూత్రమును గ్రహించువాఁడు.

## ౧౮౦. సూత్రముచే 'అ' (అచ్) ప్రత్యయము

అర్హ్ + అ = అర్హుఁడు, పూజార్హుఁడు; మొ.

మిష్ + ,, మిషులు, అనిమిషులు.

(క) ౭౮౦. సూత్రమునఁ బ్రభృతి గ్రహణముచే, కర్త్రర్థమునఁ గొన్ని ధాతువులకుఁ గ్విప్ప్రత్యయము వచ్చును.

రత్న - ముష్ = రత్నముట్ (రత్నాని ముష్ణాతీతి)

ప్ర + వృష్ = ప్రావృట్ (చూ. సూ. ౭౮౫ క.) (ప్రకర్షం వర్షతీతి)

(ఖ) ధృష్, స్నిహ్, ధాతువుల క్విబంతరూపము లీ క్రిందివిధమున నిపతితములు. (వీనికి 'క్విన్' అని కౌముది)

దృష్ - క్విప్ = దధృక్ స్నిహ్ - క్విప్ - ఉష్ణిక్

(గ) 'ద్రుహ'కుఁ గర్త్రర్థమునఁ గ్విప్ప్రత్యయమును, 'హ' కారమునకు 'క' కారమును, 'ద' కారమునకు ధత్వమును వచ్చును.

మిత్రధ్రుక్ = మిత్రద్రోహి

౨౯౭. 'నృ' పద ముపపదముగాఁ గల శంస (చంపు) ధాతువునకు 'అ' ప్రత్యయము వచ్చును.

నృ - శంస్ - అ = నృశంసుఁడు (కూరుఁడు)

(క) కర్త్రర్థమునఁ గొన్ని ధాతువులకు 'అన' ప్రత్యయము వచ్చును. కొన్నింటికి 'అ' ప్రత్యయమును బహుళముగా ఉపధాదీర్ఘమును వచ్చును.

సహ్ + అన = సహనుఁడు, కుత్స్ + అన = కుత్సనుఁడు

గ్రిహ్ + అ = గ్రాహము (సత్త్రము), గ్రహ్ + అ = గ్రాహము (మొసలి)

స్వయంగ్రాహము = స్వయముగా గ్రహింపుట.

౨౯౮. సర్వ, కూల, అభ్ర, కరీష, శర్ధము లుపపదములుగాఁగల 'కష' ధాతువునకు అ(ఖచ్) ప్రత్యయమును, ఉపపదమునకు 'మ' కారాగమమును వచ్చును.

సర్వంకషము, కూలంకషము, అభ్రంకషము, కరీషంకషము

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము :

మాంసాశిన్, నిష్కాసిన్, వినాశిన్, ప్రణాశిన్ (మా. సూ. ౨౯౪)

విలాసిన్, ఆశాసిన్, ఉపగూహిన్ (మా. సూ. ౨౯౭)

(క) ఈ క్రింది ధాతువుల రూపవిశేషములను బరికించునది :

గ్రహ్ + ఆలు = గృహయాలువు (గ్రహయాలువు అనరాదు.)

స్పృహ్ + ,, = స్పృహయాలువు

గ్రస్ + ఇష్ణు = గ్రసిష్ణువు

సహ్ + ఇష్ణు = సహిష్ణువు

అభి, లష్ - ఉక, అన = అభిలాషుకము, అభిలషణము

భాస్ - వర, ఉర = భాస్వరము, భాసురము

వి, కస్ - వర = వికస్వరము

నశ్ - వర = నశ్వరము

ఆ, శంస్ - ఉ = ఆశంసువు

హింస్ - ర, అక = హింస్రము, హింసకము

ఈశ్ - వర = ఈశ్వరుఁడు

భూష్ - అన = భూషణుఁడు

రుష్ - ,, = రోషణుఁడు

ఇష్ (ఇష్టపడు) చు = ఇచ్ఛువు

వృష్ ఉక = వార్షుకము

ధృష్ ను (క్ను) = ధృష్ణువు

(ఖ) గ్రహధాతువునకుఁ గర్త్రర్థమున 'ఇన్' ప్రత్యయము వచ్చును.

గ్రాహిన్ (పల్లవగ్రాహిపాండిత్యమ్ మొ)

తుకామ, తుమనః ప్రత్యయములు :

గర్హ్ - గర్హయితుకాముఁడు, గర్హితుకాముఁడు
స్పృహ్ - స్పృహయితుకాముఁడు
గ్రహ్ - గ్రహీతుకాముఁడు (చూ. సూ. ౫౯౭)
గాహ్ - గాహితుకాముఁడు, గాఢుకాముఁడు
గుహ్ - గూహితుకాముఁడు; గోఢుకాముఁడు (చూ. సూ. ౫౩౩)
సహ్ = సహితుకాముఁడు, సోఢుకాముఁడు
ద్రుహ్ = ద్రోహితుకాముఁడు, ద్రోగ్ధుకాముఁడు, ద్రోఢుకాముఁడు (చూ. సూ. ౫౯౧)
నశ్ = నశితుకాముఁడు, నంష్టుకాముఁడు

అకర్మక ధాతువులకు 'త' ప్రత్యయము :

ఆసితుఁడు అన్విషితము (అను+ఇష్) వికసితము, విలసితము, కుత్సితుఁడు, ఉచ్ఛ్వసితుఁడు, వాసితము.

(క) 'శ్వస'కు ఇకారాగమములేకయుఁ బ్రయోగము గాన వచ్చుచున్నది.
నవిశ్వసే దవిశ్వస్తం

(ఖ) ఈ క్రింది ధాతువుల రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

ఇష్ - త = ఇష్టము
కష్ - ,, = కష్టము
కృశ్ ,, = కృశుఁడు (సోపసర్గ మేని ప్రకృశితుఁడు, ము)
క్లిశ్ ,, = క్లిష్టుఁడు, క్లిశితుఁడు
గాహ్ - త = గాఢము
త్రస్ ,, = త్రస్తము
ధృష్ ,, = ధృష్టుఁడు (అవినీతుఁడు) ధర్షితుఁడు (బలాత్కృతుఁడు)
ఆ, యస్ ,, = ఆయస్తుఁడు
ముహ్ ,, = ముగ్ధుఁడు, మూఢుఁడు
హృష్ ,, = హృష్టుఁడు, హృషితుఁడు
నశ్ ,, = నష్టము, ప్రనష్టము (చూ. సూ. ౫౯౪)
వృష్ ,, = వృష్టము
తృష్ ,, = తృష్టుఁడు; (తృషితుఁడు తారకాద్యంతర్గతము)
జుష్ ,, = జుష్టము
స్నిహ్ ,, = స్నిగ్ధుఁడు, స్నీఢుఁడు (స్నేహితపదము తారకాద్యంతర్గతము)
ప్లుష్ ,, = ప్లుష్టము, ప్లుషితము
రుష్ ,, = రుష్టుఁడు, రుషితుఁడు
భ్రంశ్ ,, = భ్రష్టుఁడు
ధ్వంస్ ,, = ధ్వస్తము
అశ్ ,, = అష్టము (వ్యాప్తము; అశూ)
ప్రధ్వస్తము (౨౫౯ సూ. ఘ)

కర్త్రర్థమున భవిష్యత్కాలమున స్యత్, స్యమాన, ప్రత్యయములు

అశ్ (భుజించు) = అశిష్యత్
శాస్ = శాసిష్యత్
భాష్ = భాషిష్యమాణుఁడు
గ్రహ్ = గ్రహీష్యత్ (చూ. సూ. ౨౦౭)
సహ్ = సహిష్యమాణము

(క) స్యత్, స్యమాన ప్రత్యయములు పరమగునేని గాహ, గుహ, ద్రుహ, ముహ, స్నిహ, నశ, క్లిశ, అశ, (అశూ) ధాతువులకు 'ఇ' కారాగమము వికల్పముగా వచ్చును.

(ఖ) స్యత్, స్యమాన, ప్రత్యయములు పరమగునేని 'ఇ' కారాగమము రానిపక్షమున గాహ, గుహ, ద్రుహ, ముహ, స్నిహ, ధాతువుల 'హ' కారమునకు 'క్ష' కారమును, 'గ' కారమునకు 'ఘ' కారమును, దకారమునకు 'ధ' కారమును వచ్చును.

గాహ్ - స్యమాన = గాహిష్యమాణుఁడు, ఘాక్ష్యమాణుఁడు
గుహ్ - స్యత్, స్యమాన = గూహిష్యత్, ఘోక్ష్యత్, గూహిష్యమాణుఁడు, ఘోక్ష్యమాణుఁడు,
ద్రుహ్ ,, = ద్రోహిష్యత్, ధ్రోక్ష్యత్
ముహ్ స్యత్ = మోహిష్యత్, మోక్ష్యత్
స్నిహ్ ,, = స్నేహిష్యత్, స్నేక్ష్యత్
నశ్ ,, = నశిష్యత్, నంక్ష్యత్
క్లిశ్ ,, = క్లేశిష్యత్, క్లేక్ష్యత్
అశ్ ,, = అశిష్యమాణము, అక్ష్యమాణము

౨౮౮. దంశ, అస, వస, శస, శాస, మిహ ధాతువులకుఁ గరణార్థమున 'త్ర' ప్రత్యయము వచ్చును. అప్పుడు 'ఇ' కారాగమము రాదు. 'మిహ' కు 'త్ర' ప్రత్యయము పరమగునేని గుణమును 'హ+త్ర' లకు 'ఢ్ర' వర్ణమును వచ్చును.

దంశ్ + త్ర = దంష్ట్రా (దశ్యతే అనయా)
అస్ ,, అస్త్రము   శస్ ,, శస్త్రము
వస్ ,, వస్త్రము   శాస్ ,, శాస్త్రము
మిహ్ + త్ర = మేఢ్రము, (మిహ్యతే అనేన)

(క) దంష్ట్రాశబ్దము స్వభావముచే స్త్రీలింగము.

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము.

అశ్యమానము, ముష్యమాణము, హింస్యమానుఁడు, వస్యమానము, గర్హ్యమాణము, కుత్స్యమానము.

౩౦౦. 'గ్రహ' ధాతువునకు యమాన, త, తి, ప్రత్యయములు పరమగు నేని రేఫము నకు 'ఋ' కారము వచ్చును.

గ్రహ్ + యమాన = గృహ్యమాణము

౩౦౧. 'దంశ' ధాతువునకు 'యమాన'ప్రత్యయము పరమగునేని వికల్పముగా అనుస్వారమునకు లోపమగును.

(క) 'శంస'కు 'యమాన' త, తి, ప్రత్యయములు పరమగు నేని నిత్యముగా ననుస్వార లోప మగును.

దంశ్ + యమాన = దశ్యమానము; దంశ్యమానము

శంస్ ,, ,, = శస్యమానము - ప్రశస్యమానము

౩౦౨. "శాస' ధాతువునకు యమాన, త, తి, య, ప్రత్యయములు పరమగునేని 'శాస్' యొక్క 'ఆస్' నకు 'ఇష్' ఆదేశ మగును.

శాస్ + యమాన - శిష్యమాణుఁడు

కర్మార్థక 'త' ప్రత్యయము;

గర్హితము, ఆశాసితము, హింసితుఁడు, వసితము, స్పృహితము, గవేషితము, ప్రేషితము, ఆశంసితుఁడు, కుహితుఁడు, గృహీతము (చూ. సూ. ౩౦౦-౨౭౭) శిష్టము (చూ. సూ. ౩౦౨)

శాసిత మనియును గలదు. 'సుశాసితా స్త్రీ' హితోపదేశము.

(క) ఈ క్రింది ధాతువులకు 'త' ప్రత్యయము పరమగునేని రూపములు యథా ప్రయుక్తముగ గ్రాహ్యములు.

గ్రస్ - త = గ్రస్తము
ఘుష్ ,, = ఘుష్టము, ఘుషితము
ఘృష్ ,, = ఘృష్టము
ముష్ ,, = ముష్టము, ముషితము
దంశ్ ,, = దష్టము, దంశితము
సహ్ ,, = సోఢము, సహితము
అస్ ,, = అస్తము, నిరస్తము, అసాస్తము, వ్యత్యస్తము, అభ్యస్తము.
గుహ్ ,, = గూఢము
మిహ్ ,, = మీఢము
మృష్ ,, = మృషితుఁడు, మర్షితుఁడు
స్పృశ్ ,, = స్పృష్టము, స్పాశిపము
పరి, బృహ్ ,, = పరిబృఢుఁడు (రూ) పరివృఢుఁడు (వబయోరభేదః)
దృహ్ ,, = దృఢము
ద్రుహ్ ,, = ద్రుగ్ధము, ద్రూఢము

ప్ర, శంస్ ,, = ప్రశస్తము; ప్రశస్తుఁడు (చూ. సూ. ౩౦౧ క.) ప్రశంసితుఁడు అనియుఁ గలదు. "వేదాది సమస్త వాఙ్మయములయందుఁ బ్రశంసితుఁడైన వాఁడు" (భారతము)

వి, శస్ ,, = విశస్తుఁడు, (అవినీతుఁడు), విశసితుఁడు (హింసితుఁడు)

కర్మార్థక భవిష్యత్కాలమున 'స్యమాన' ప్రత్యయము.

గ్రహ్ - స్యమాన = గ్రహీష్యమాణము (చూ. సూ. ౩౦౦)

ఆ, శాస్ ,, ఆశాసిష్యమాణము

స్పృహ్ ,, స్పృహయిష్యమాణము

సహ్ ,, సహిష్యమాణము

అర్హాశక్త్యాద్యర్థములందు య, తవ్య, అనీయ ప్రత్యయములు.

య :— ఆశ్యము, దంశ్యము, భ్రంశ్యము, గవేష్యము, వాస్యము, నాశ్యము (నశ్యము అసాధువు కానీ "యద్ద్రశ్యం తన్నశ్యం" అనుచో 'నశ్య' పదము వ్యవహృతమై యున్నది.) శిష్యుఁడు (చూ. సూ. ౩౦౨) మృష్యము (చూ. సూ. ౧౬౧) స్పృహ్యము ప్రైష్యుఁడు (ప్ర + (ఇష్+య) = ఏష్య) ప్రేష్యుఁడు (ప్రేష్ + య) అన్వేష్యుఁడు (అను + ఇష్).

(క) 'జుష'కు ఉపధాగుణము రాదు.

జుష్యము.

(ఖ) వృష, గుహ, ధాతువులకు 'య' ప్రత్యయము పరమగునేని, ఉపధాగుణము వికల్పము.

వర్ష్యము, వృష్యము, గోహ్యము, గుహ్యము.

(గ) 'శంస'కు 'య' ప్రత్యయము పరమగునేని వికల్పముగా అనుస్వారము లోపించును.

ప్రశస్యము - ప్రశంస్యము.

(ఘ) 'సహ'కు ఉపధాదీర్ఘము రాదు.

సహ్యము.

(ఙ) భావార్థమునను గొన్ని యెడల 'య' ప్రత్యయము గన్పట్టును.

హాస్యము = లాస్యము

తవ్య :— భాషితవ్యము, ప్రశంసితవ్యుఁడు.

దంశ్ - దంశయితవ్యము, దంష్టవ్యము.

గ్రహ్ - గ్రహీతవ్యము.

గాహ్ - గాహితవ్యము, గాఢవ్యము.

గుహ్ - గూహితవ్యము, గోఢవ్యము.

సహ్ - సహితవ్యము, సోఢవ్యము.

క్లిశ్ - క్లేశితవ్యము, క్లేష్టవ్యము.

రుష్ - రోషితవ్యము, రోష్టవ్యము.

అను + ఇష్ - అన్వేషితవ్యము, అన్వేష్టవ్యము.
ద్రుహ్ - ద్రోహితవ్యము, ద్రోగ్ధవ్యము, ద్రోఢవ్యము.
ముహ్ - మోహితవ్యము, మోగ్ధవ్యము, మోఢవ్యము.
స్నిహ్ - స్నేహితవ్యము, స్నేగ్ధవ్యము, స్నేఢవ్యము.
అశ్ - అశితవ్యము, అష్టవ్యము.
నశ్ - నశితవ్యము, నంష్టవ్యము.

అనీయ:— ఆశంసనీయము, ప్రశంసనీయము, దంశనీయము, గర్హణీయము, గూహనీయము, ప్రధర్షణీయుఁడు, మహనీయము, స్పృహణీయము (చూ. సూ. ౨౧౧) మొ.

ఈషత్, 'సు, దుస్' వీనికిఁ బరమైన ధాతువులకు 'అ' ప్రత్యయము.

దుర్గ్రహము, సుగ్రహము. దుర్గ్రసము, సుగ్రసము. మొ.

కాని "అంతఃపురంబుల్ సుదుర్గ్రాహంబుల్" అని ప్రభావతీ ప్రద్యుమ్నమునఁ ప్రయోగము గలదు.

(క) దుర్గ్రాహ్యము, సుగ్రాహ్యము, ఇత్యాదులసాధువులు. కాని "దుర్గ్రాహ్యత్వాన్నృపతి మనసాం నైకభావాశ్రయాణాం" అని హితోపదేశమునఁ బ్రయుక్తమై యున్నది.

(ఖ) ఈషదాదులకుఁ బరమైన శాస, ధృష, మృష ధాతువులకు అన (యుచ్) ప్రత్యయము వచ్చును.

దుశ్శాసనుఁడు - సుశాసనుఁడు; దుర్ధర్షణుఁడు - సుధర్షణుఁడు.
దుర్మర్షణుఁడు - సుమర్షణుఁడు.

'అవశ్యం' శబ్దమునకు:

అవశ్యగ్రాహ్యము, అవశ్యగ్రహీతవ్యము, అవశ్యగ్రహణీయము.

భావార్థమున త, తి, అన, అ, ఆ, ఇకా ప్రత్యయములు.

త:— సమీహితము, భషితము, హేషితము, (రూ), హ్రేషితము, బృంహితము.

తి:— ఇష్టి, నష్టి, వృష్టి, శిష్టి (చూ. సూ. ౩౦౨) ప్రశస్తి (చూ. సూ. ౩౦౧) ప్రకాన్తి, మృష్టి, హృష్టి, ఘృష్టి, ప్లుష్టి, రుష్టి, ఆస్తి, ఉపాస్తి, గృహీతి, (చూ. సూ ౩౦౦-౨౦౭) నిగృహీతి, విగృహీతి, అష్టి, వ్యష్టి, సమిష్టి.

(క) 'అను' పూర్వకమగు 'ఇష'కు ఇచ్ఛార్థముకన్న భిన్నార్థమున 'అనా' ప్రత్యయము వచ్చును. 'తి' ప్రత్యయము రాదు.

అను - ఇష్ + అనా = అన్వేషణా.

(ఖ) 'పరి'పూర్వకమగు 'ఇష' ధాతువునకు 'అనా' ప్రత్యయము వికల్పము.

పర్యేషణా, వికల్పపక్షమున 'తి' ప్రత్యయము పరీష్టి.

అన:— దంశనము (రూ) దశనము (పృషోదరాది ఆకృతిగణమగుట దీని నందుఁ జేర్చి బిందు లోపమును జెప్పిరి) భ్రంశనము, విశసనము, ప్రేషణము, ఉపగూహనము. (చూ. సూ. ౨౦౬)

నిష్కాసనము, నిబర్హణము, బృంహణము, హేషణము (రూ) హ్రేషణము, ఓషణము (ఉపోష ణము), భషణము, శ్వసనము, శాసనము, నశనము, ప్రణశనము, మొ.

(క) కొన్నింటికిఁ గరణాధికరణార్థములందును అన ప్రత్యయము :

భూషణము (భూష్యతే అనేన), శ్వసనము, (శ్వసిత్యనేన), మేహనము (మిహ్యతే అనేన), ఆస నము (ఆసీదంత్యత్రేతి)

అనా:— గవేషణా, ఈహనా (చూ. సూ. ౭౫౫) ఆసనా

అ:—అశ్ + అ = ఆశము, ప్రాశము

శ్వస్ ,, = శ్వాసము, ఉచ్ఛ్వాసము

నశ్ ,, = నాశము, ప్రణాశము

లస్ ,, = లాసము, ఉల్లాసము, విలాసము

నిర్, ఆస్ + ,, = నిరాసము, అభ్యాసము

ప్రేష్, - ,, ప్రేషము

ప్ర + (ఇష్+అ) ఏష = ,, ప్రైషము

మిష్ ,, ,, మేషము, నిమేషము, ఉన్మేషము.

సం, ఘృష్ ,, సంఘర్షము

వృష్ ,, వర్షము

ఉప, గుహ్ ,, ఉపగూహము (చూ. సూ. ౭౭౬)

ద్రుహ్ ,, ద్రోహము మొ.

(క) ౧౮౫ సూత్రమున బహుళగ్రహణముచే నీక్రింది ధాతువుల కుపధాదీర్ఘము రాదు.

విరహము, ఆగ్రహము, విగ్రహము, గ్రహము మొ.

(ఖ) అధోనిర్దిష్టార్థములందుఁ దత్తదుపసర్గపూర్వక మగు 'గ్రహ' ధాతువునకు అ (ఘఞ్) ప్రత్యయము పరమగుచో నిత్యముగా దీర్ఘమువచ్చును.

ఉద్గ్రాహము (ఉద్గమము) అవగ్రాహము (అభిభవము)

నిగ్రాహము (బాధ) (పరాభవార్థమున దీర్ఘమురాదు; నిగ్రహము)

(గ) 'ని' పూర్వక 'కష' ధాతువునకుఁ గరణార్థమున అ (ఘఞ్), (అప్) ప్రత్యయమును, వికల్పముగా నుపధాదీర్ఘమును వచ్చును.

నికాషము - నికషము = సానరాయి.

(ఘ) కొన్నియెడల కర్త్రర్థమునను, కర్మార్థమునను, 'అ' ప్రత్యయమగును.

స్నేహకోటి = స్నేహితకోటి. (ఇట స్నేహపదము కర్త్రర్థకము)

శేషము = మిగిలినది (మందాకిన్యాః పయశ్శేషం = శిష్యతే ఇతిశేషః)

అని మల్లినాథసూరి (కర్మార్థకము)

ఆ:— కుత్సా, గర్హా, భూషా, హేషా (రూ. హ్రేషా) ఆశంసా, ప్రశంసా, ఈహా, స్పృహా.

(క) 'ఇషను' 'అ' ప్రత్యయము పరమగుచో 'ష' కారమునకు 'చ్ఛ' ప్రత్యయమాదేశమగును.

ఇష్ + అ = ఇచ్ఛ + అ = ఇచ్ఛా

(ఖ) తృష, రుష, ధాతువులకు భావార్థమున క్విప్ప్రత్యయము వచ్చును.

తృట్, రుట్ (చూ. సూ. ౭౨౦౫.)

ఇకా :— ఆసికా, గ్రాహికా

ప్రేరణము

హాస్ - హాసయితృ

నశ్ - నాశయితృ, వినాశకుఁడు, నాశనము, ప్రణాశనము, మొ.

(క) కర్త్రర్థమున 'అన' ప్రత్యయము.

వి, నాశనుఁడు

(ఖ) నశ్, శాస్, ధాతువుల ప్రేరణారూపములు స్వార్థమందును ప్రయోగములందుఁ గనవచ్చును.

శ్లో॥ ధనేన మదవృద్ధిః స్యా న్మదేనస్మృతినాశనమ్
స్మృతినాశా ద్బుద్ధినాశో బుద్ధినాశాత్ ప్రణశ్యతి.
సర్వవేదాంతసిద్ధాంతసారసంగ్రహము. ౩౬ శ్లో.

ఇట నాశనపదము నాశ పర్యాయము.

పాకశాసనుఁడు (పాకం శాస్తిఇతి) సుశాసితా సుశాసితాస్త్రీ మొ.

క్లిశ్ - క్లేశయితృ        ముహ్ - మోహయితృ

(ఖ) గుహ'కు ఉపధాదీర్ఘము వచ్చును.

గుహ్ - గూహయితృ

యఙంతము

ముహ్ - యఙ్ - (మోముహ్య) + అమాన = మోముహ్యమానము

లస్ - యఙ్ - (లాలస్య) + ,, లాలస్యమానము

(క) యఙ్లుగంతము.

లాలస్ + అ = లాలసము, (కర్త్రర్థకము)

భావార్థమున 'అ' ప్రత్యయము, లాలస్య + అ = లాలసా

(క) 'దంశ'కు గర్హార్థమున 'యఙ్' ప్రత్యయము వచ్చును.

దంశ్ - యఙ్ - (దందశ్య) + అమాన = దందశ్యమానము

(గర్హితముగాఁ గొఱుకునది)

(ఖ) యఙంతమగు 'దంశ'కుఁ దాచ్ఛీల్యార్థమున 'ఊక' ప్రత్యయము వచ్చును.

దందశ్య + ఊక = దందశూకము

### సన్నంతము

గ్రహ్ - సన్ (జిఘృక్ష్) + ఉ = జిఘృక్షువు
స్యమాన = జిఘృక్ష్యమాణము
త = జిఘృక్షితము
అన, ఆ = జిఘృక్షణము, జిఘృక్షా

ఊష్మాంతధాతుప్రకరణము సమాప్తము

## ౧౫. క్షకారాంత ధాతుప్రకరణము

౧. ఈక్ష = చూచు
౨. ఉక్ష = తడుపు
3. ఆ, చక్ష = చెప్పు (చక్షిఙ్)
౪. జక్ష = భక్షించు
౫. తక్ష = చెక్కు (తక్షూ)
౬. దీక్ష = దీక్షవహించు
౭. భక్ష = భక్షించు
౮. భిక్ష = భిక్ష మెత్తు
౯. రక్ష = పాలించు
౧౦. రూక్ష = కోపించు
౧౧. లక్ష = చూచు
౧౨. శిక్ష = నేర్చు
౧౩. కాంక్ష = కోరు (కాక్షి)
౧౪. మోక్ష = వదలు

### ౧౬. ధుక్ష = రాఁజవేయు.

### ౧. పరస్మైపదములు

ఉక్ష్ + అత్ = ఉక్షత్
తక్ష్ (తక్ష్, తక్ష్ణువ్) ,, తక్షత్, తక్ష్ణువత్
కాంక్ష్ ,, కాంక్షత్
రక్ష్ ,, రక్షత్
జక్ష్ ,, జక్షత్

### ౨. ఆత్మనేపదములు

ఈక్ష్ (ఈక్షమ్) ఆన = ఈక్షమాణుఁడు; ప్రేక్షమాణుఁడు
చక్ష్ ,, = చక్షాణుఁడు, వ్యాచక్షాణుఁడు
దీక్ష్ (దీక్షమ్) ,, = దీక్షమాణుఁడు
భిక్ష్ (భిక్షమ్) ,, = భిక్షమాణుఁడు
శిక్ష్ (శిక్షమ్) ,, = శిక్షమాణుఁడు
ధుక్ష్ (ధుక్షమ్) ,, = ధుక్షమాణము

## ౩. ఉభయపదములు

మోక్ష్ (మోక్ష్, మోక్షయ్, మోక్షయమ్) అత్, ఆన = మోక్షత్,
మోక్షయత్, మోక్షయమాణుఁడు

భక్ష్ (భక్షయ్, భక్షయమ్) ,, ,, = భక్షయత్, భక్షయమాణుఁడు

రూక్ష్ (రూక్షయ్, రూక్షయమ్) ,, ,, = రూక్షయత్, రూక్షయమాణుఁడు

లక్ష్ (లక్షయ్, లక్షయమ్,లక్షమ్),, ,, = లక్షయత్, లక్షయ మాణుఁడు,
లక్షమాణుఁడు.

అక, తృ, ప్రత్యయములు

తక్షకుఁడు, రక్షకుఁడు, శిక్షకుఁడు, భక్షకుఁడు, మొ.

(క) 'చక్షు' ధాతువునకు ఆన, అన (తాచ్ఛీలికము) ప్రత్యయములు దక్క నన్య ప్రత్యయములు పరమగునేని 'ఖ్యా' ధాతు వాదేశమగును. ఆ రూపములును, "ఖ్యా"ధాతురూపములును, దుల్యము లగుట నుదాహరింపఁబడవు.

౧౯౩ సూత్రముచే 'ఇ' కారాగమము.

శిక్షితృ, రక్షితృ, ఈక్షితృ.

(క) 'తక్షకు' ఇకారాగమము వికల్పము.

303. తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'తక్ష'యొక్క కకారమునకు లోపము వచ్చును.

తక్షితృ - తష్టృ.

30౪. త, తి, తప్ప మిగిలిన తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని రూక్ష, భక్ష, ధాతువులకు నిత్యముగా, లక్ష, మోక్ష, ధాతువులకు వికల్పముగా 'అయ్' ఆగమము వచ్చును.

రూక్షయితృ; భక్షయితృ; లక్షయితృ - లక్షితృ; మోక్షయితృ; మోక్షితృ

౧౮౦ సూత్రముచే 'అ' ప్రత్యయము.

రూక్షము, (రూక్షయతీతి) మొ. రూక్షవీక్షణములు.

భక్షము (భక్షయతీతి) బ్రాహ్మః సర్వభక్షః మొ.

దంశము (దశతీతి)

(క) కర్మార్థమునందును 'అ' ప్రత్యయము వచ్చును.

భక్షము (భక్ష్యతే ఇతి) = భక్ష్యము. (సంస్కృతం భక్షాః అని పాణినిసూత్రము)

తాచ్ఛీల్యార్థమున 'ఇన్' ప్రత్యయము.

ఆకాంక్షిన్, ప్రతీక్షిన్, సర్వభక్షిన్..

(క) ఈ క్రింది ధాతువులకు విశేషముఁ బరికించునది.

భిక్ష్ - ఉ - అక (పాకణ్) = భిక్షువు, భిక్షాకుఁడు
వి, చక్ష్ - అన = విచక్షణుఁడు

తుకామ, తుమనః ప్రత్యయములు.

ఈక్షితుకాముఁడు, ఈక్షితుమనసుఁడు
తక్షితుకాముఁడు, తష్టుకాముఁడు (చూ. సూ. 303)
భక్షయితుకాముఁడు, భక్షయితుమనసుఁడు
లక్షయితుకాముఁడు, లక్షితుకాముఁడు

కర్త్రర్థమున 'త' ప్రత్యయము.

దీక్షితుఁడు, రూక్షితము మొ.
ప్రదీక్షితుఁడు (౭౫. సూ. ప్ర.)

కర్త్రర్థమున భవిష్యత్కాలమున స్యత్, స్యమాన, ప్రత్యయములు.

భక్షయిష్యత్, భక్షయిష్యమాణము, తక్షిష్యత్, తక్ష్యత్.
శిక్షిష్యమాణుఁడు

కర్మార్థమున 'యమాన' ప్రత్యయము.

పరీక్ష్యమాణము, భక్ష్యమాణము, క్షత్యమాణము, మోక్ష్యమాణము

కర్మార్థమున 'త' ప్రత్యయము.

ఈక్షితము, శిక్షితము, ఉక్షితము, ప్రోక్షితము ధుక్షితము.

(క) 'తక్ష'కు త, తి, ప్రత్యయములు పరమగునేని 'ఇ'కారాగమము రాదు.

తష్టము (చూ. సూ. 303)

అర్హా, శక్త్యాద్యర్థములందు య, తవ్య, అనీయ, ప్రత్యయములు.

య :— భక్ష్యము, వీక్ష్యము, ఆకాంక్ష్యము, రక్ష్యము.

(క) భావార్థమునను గొన్నియెడల 'య' ప్రత్యయ మగపడును.

రక్ష్యము (కృషిగోరక్ష్యవాణిజ్యం వైశ్యం కర్మ స్వభావజమ్)
తవ్య :— శిక్షతవ్యము, భక్షితవ్యము, లక్షయితవ్యము, లక్షితవ్యము
అనీయ :— శిక్షణీయుఁడు, రక్షణీయుఁడు, తక్షణీయము

ఈషత్, సు, దుస్ వీనికిఁ బరముగా 'అ' ప్రత్యయము.

దుర్లక్షము, దుర్నిరీక్షము, దుశ్శిక్షము

(క) దుర్నిరీక్ష్యుఁడు, దుష్ప్రేక్ష్యుఁడు మొదలగునవి యసాధువులు.

'అవశ్యం' శబ్దమున :

అవశ్యభక్ష్యము, అవశ్యభక్షణీయము, అవశ్యభక్షయితవ్యము

భావార్థమున త, తి, అన, అనా, అ, ఆ, న, ఇకా ప్రత్యయములు.

త:— వీక్షితము; కాంక్షితము

తి:— లక్షి (చూ. సూ. ౩౧౩)

అన:— లక్షణము, భక్షణము, జక్షణము, వీక్షణము, ప్రోక్షణము, సంధుక్షణము

అనా:— లక్షణా

అ:— రూక్షము, పోక్షము, మొ.

ఆ:— ఈక్షా, శిక్షా, కాంక్షా, దీక్షా, భిక్షా మొ.

న:— రక్ష్ణము.

ఇకా:— భక్షికా మొ.

ప్రేరణము

ఈక్ష్ - ఈక్షయిత్వ

(క) ఈ విధముగానే యిందలి ధాతువులకు 'అయ్' ఆగమము వచ్చును. యఙ్ఙంత సన్నంతములు వ్యవహారస్థములు గానరావు.

క్షకారాంత ధాతుప్రకరణము సమాప్తము.

## ౧౬. నామధాతు ప్రకరణము

౩౦౫. 'అది తనకుఁ గావలయును'అను నర్థమునఁ గర్త్రర్థమున సుబంతమునకు 'కామ్యత్' (కామ్యచ్ + శతృ) ప్రత్యయము వికల్పముగా వచ్చును.

పుత్రకామ్యత్ (పుత్రుఁడు తనకుఁగావలె ననుకొనుచున్న)

యశస్కామ్యత్ (యశస్సు తనకుఁ గావలె ననుకొనుచున్న)

హితకామ్యత్ (హితము ,, )

(క) వికల్ప పక్షమునఁ బైయర్థమునఁ బైవిధమున వాక్యముండును.

(ఖ) భావార్థమున 'కామ్యా' ప్రత్యయ మగును.

పుత్రకామ్యా, యశస్కామ్యా (చూ. సూ. ౩౧) హితకామ్యా

పుత్రకామేష్టి; అనుట దుష్టముగాదు; కాని పుత్రకామ్యేష్టి అనుట యుక్తతరము.

౩౦౬. ఉపమానములైన అజంత, హలంత కర్తృవాచక పదములకుఁ గర్త్రర్థమున వర్తమాన, భూత, భవిష్యత్కాల, భావార్థములందు ఆచారార్థమునఁ గ్రమముగా యమాన, యిత, యిష్యమాణ, యిత ప్రత్యయములు వికల్పముగా వచ్చును. ఈ ప్రత్యయములు పరమగునేని పూర్వాచ్చునకు దీర్ఘమును, 'ఋ'కారాంతముల 'ఋ'కారమునకు 'రీ' ఆదేశమును "స" కారాంతముల "స" కారమునకు వికల్పముగా లోపమును వచ్చును. ఇవి క్యఙంతము లందురు.

వర్తమానము:— మూర్ఖ+యమాన=మూర్ఖాయమాణుఁడు (మూర్ఖ ఇవాచరతి)

భూతము:— మూర్ఖ+యిత=మూర్ఖాయితుఁడు

భవిష్యత్:— మూర్ఛ+యిష్యమాణ = మూర్ఛాయిష్యమాణుఁడు

భావార్థము: — మూర్ఛ + యిత = మూర్ఛాయితము

శ్లోకాయమాన మానసుఁడు మొదలగునవి యిట్లే గ్రహింపవలెను.

| | | |
|---|---|---|
| ,, | కపి + యమాన | = కపీయమానుఁడు |
| ,, | ,, యిత | = కపీయితుఁడు |
| ,, | ,, యిష్యమాణ | = కపీయిష్యమాణుఁడు |
| ,, | ,, యిత | = కపీయితము |
| ,, | గురు + యమాన | = గురూయమాణుఁడు |
| ,, | ,, యిత | = గురూయితుఁడు |
| ,, | ,, యిష్యమాణ | = గురూయిష్యమాణుఁడు |
| ,, | ,, యిత | = గురూయితము |
| ,, | పితృ + యమాన | = పిత్రీయమాణుఁడు |
| ,, | ,, యిత | = పిత్రీయితుఁడు |
| ,, | ,, యిష్యమాణ | = పిత్రీయిష్యమాణుఁడు |
| ,, | ,, యిత | = పిత్రీయితము |
| ,, | విద్వస్ + యమాన | = విద్వాయమానుఁడు, విద్వస్యమానుఁడు మొ. |
| ,, | యశస్ ,, | యశాయమానుఁడు, యశస్యమానుఁడు ,, |

(క) ఓజస్, అప్సరస్, శబ్దముల సకారమునకు నిత్యముగా లోపమువచ్చును.

| | | | |
|---|---|---|---|
| ఓజస్ + యమాన | = | ఓజాయమానుఁడు | మొ. |
| అప్సరస్ | ,, | అప్సరాయమాణా | ,, |
| లోహిత | ,, | లోహితాయమానము | ,, |
| శ్యామ | ,, | శ్యామాయమానము | ,, |
| దుఃఖ | ,, | దుఃఖాయమానుఁడు | ,, |
| సుఖ | ,, | సుఖాయమానుఁడు | ,, |
| హర్ష | ,, | హర్షాయమాణుఁడు | ,, |
| గర్వ | ,, | గర్వాయమాణుఁడు | ,, |
| మూర్ఛ | ,, | మూర్ఛాయమాణుఁడు | ,, |
| నిద్రా | యమాన | నిద్రాయమాణుఁడు | మొ. |
| కృపా | ,, | కృపాయమాణుఁడు | ,, |
| ధూమ | ,, | ధూమాయమానుఁడు | ,, |
| కరుణా | ,, | కరుణాయమానుఁడు | ,, |

(ఖ) యశస్, ఓజస్ మొదలగు శబ్దములకు యశస్వీ, ఓజస్వీ అను మతు బర్థములను జెప్పుకొనవలెను. మూర్ఛాదిశబ్దములు 'అ' కారాంతములేకావున దీర్ఘప్రసక్తిలేదు. మతుబర్థముకొఱకిందుదాహృతములు.

(గ) ఆ, ఈ, ఊకారాంత శబ్దములందు మార్ష్వేమియును రాదు.

అ :— కాంతాయమానుఁడు (కాంతా ఇవ ఆచరణ్)

ఈ : – తరుణీయమానుఁడు (తరుణీ ఇవ ఆచరణ్)

ఊ :— వధూయమానుఁడు (వధూరి వాచరణ్)

(ఘ) కుమారాయిత శక్తిశాలి, భద్రాయితమూర్తి, పురుషాయితము,లీలాయితము, వీరాయితము మొదలగునవి దీని వలననే సిద్ధములు.

(ఙ) వికల్ప పక్షమున మూర్ఖ ఇవ ఆచరణ్ లేక మూర్ఖునివలె నాచరించువాఁడు, అను విధమున వాక్యముండును.

(చ) ఈ ప్రకరణమున వర్తమాన.భూత, భవిష్యద్భావ ప్రత్యయములు మాత్రమే చూపఁబడినవి. మిగిలిన ప్రత్యయములు ప్రయోగములఁ గానరావు.

౩౦౭. అజంత ప్రాతిపదికములకు ఆచారార్థమునఁ గర్త్రర్థమున వర్తమాన, భూత, భవిష్యత్కాల, భావార్థములందుఁ గ్రమముగా అత్, ఇత, ఇష్యత్, ఇత ప్రత్యయములు వికల్పముగా వచ్చును. ఈ ప్రత్యయములు పరమగునేని ప్రాతిపదికాంతస్థమగు 'అ' కారమునకు లోపమును ఇ, ఈ, లకును ఉ, ఊ, లకును ఋ, కారమునకును గ్రమముగా అయ్, అవ్, అర్, ఆదేశములును వచ్చును. ఇత, ఇష్యత్, ప్రత్యయములు పరమగునేని 'ఆ' కారాంతముల 'ఆ' కారమునకు లోపమగును. వీని నాచారక్విబంతము లందురు.

అకారాంతములు :— కృష్ణ+అత్ = కృష్ణత్ (కృష్ణ ఇవ ఆచరణ్)

,, ఇత = కృష్ణితుఁడు

,, ఇష్యత్ = కృష్ణిష్యత్

,, ఇత = కృష్ణితము

ఆకారాంతములు :— మాలా + అత్ = మాలాత్ (సంధి) (మాలా ఇవ ఆచరణ్)

మ. యమునాద్గంగము కృష్ణభూమదిలము (భాస్కర రామాయణము)

మాలా+ఇత = మాలితము

,, ఇష్యత్ = మాలిష్యత్

,, ఇత = మాలితము

ఇకారాంతములు :— హరి + అత్ = హరయత్ (హరి రివ ఆచరణ్)

,, ఇత = హరయితుఁడు

,, ఇష్యత్ = హరయిష్యత్

,, ఇత = హరయితము

ఈకారాంతములు :— శ్రీ + అత్ = శ్రయత్ (శ్రీరివ ఆచరణ్)

,, ఇత = శ్రయితుఁడు

,, ఇష్యత్ = శ్రయిష్యత్

,, ఇత = శ్రయితము

ఉకారాంతములు :— గురు + అత్ = గురవత్ (గురురివ ఆచరతి)

,, ఇత = గురవితుఁడు

,, ఇష్యత్ = గురవిష్యత్

,, ఇత = గురవితము

ఊకారాంతములు :— వధూ + అత్ = వధవత్ (వధూ రివ ఆచరతి)

,, ఇత = వధవితుఁడు

,, ఇష్యత్ = వధవిష్యత్

,, ఇత = వధవితము

ఋకారాంతములు :— పితృ + అత్ = పితరత్ (పితేవ ఆచరతి)

,, ఇత = పితరితుఁడు

,, ఇష్యత్ = పితరిష్యత్

,, ఇత = పితరితము

(క) వికల్పపక్షమున కృష్ణ ఇవ ఆచరతి ఇత్యాదు లూహ్యములు.

౩౦౮. అభూత, తద్భావార్థమున (చ్విప్రత్యయార్థము) వర్తమాన, భూత, భవిష్యత్కాల, భావార్థములందు భృశాదులకుఁ గ్రమముగా వికల్పముగా యమాన, యిత, యిష్యమాణ, యిత, ప్రత్యయములును, బూర్వహల్లునకు లోపమును, బూర్వాచ్చునకు దీర్ఘమును వచ్చును. వీనిని క్యఙంతము లందురు.

భృశ - యమాన = భృశాయమానము (అభృశో భృశో భవతి)

,, యిత = భృశాయితము

,, యిష్యమాణ = భృశాయిష్యమాణము

,, యిత = భృశాయితము

పండిత - యమాన = పండితాయమానుఁడు

,, యిత = పండితాయితుఁడు

,, యిష్యమాణ = పండితాయిష్యమాణుఁడు

,, యిత = పండితాయితము

సుమనస్ - యమాన = సుమనాయమానుఁడు

,, యిత = సుమనాయితుఁడు

,, యిష్యమాణ = సుమనాయిష్యమాణుఁడు

,, యిత = సుమనాయితము

దుర్మనస్ - యమాన = దుర్మనాయమానుఁడు

,, యిత = దుర్మనాయితుఁడు

,, యిష్యమాణ = దుర్మనాయిష్యమాణుఁడు

,, యిత = దుర్మనాయితము

ఉన్మనస్ - యమాన = ఉన్మనాయమానుఁడు

,, యిత = ఉన్మనాయితుఁడు

,, యిష్యమాణ = ఉన్మనాయిష్యమాణుఁడు

,, యిత = ఉన్మనాయితము

(క) వికల్పపక్షమున అభృశో భృశో భవన్ ఇత్యాదు లూహ్యాములు.

౩౦౯. ఈ క్రింది శబ్దముల కర్థోనిర్దిష్టార్థములందుఁ ద్రికాలములందును భావార్థము నందును క్రమముగా యమాన, యిత, యిష్యమాణయిత, ప్రత్యయములు వికల్పముగా వచ్చును. ఇవియును కృజ్జంతములే.

కష్ట + యమాన = కష్టాయమానుఁడు (కష్టముఁగా పాపము. దానిఁజేయ నుత్సహించువాఁడు)
సత్త్ర ,, = సత్త్రాయమాణుఁడు ,,
కక్ష ,, = కక్షాయమాణుఁడు ,,
గహన ,, = గహనాయమానుఁడు ,,
కృచ్ఛ్ర ,, = కృచ్ఛ్రాయమాణుఁడు ,,
రోమంథ ,, = రోమంథాయమానము (నెమరువేయుచున్న)
బాష్ప ,, = బాష్పాయమానము (బాష్పములు విడుచుచున్న)
ఊష్మ ,, = ఊష్మాయమాణము (ఊష్మము ,, )
ఫేన ,, = ఫేనాయమానము (నురుగుల గ్రక్కుచున్న)
లాలా ,, = లాలాయమానము (లాలలు గ్రక్కుచున్న; వక్త్రించలాలాయతే)
శబ్ద ,, = శబ్దాయమానము (శబ్దము సేయుచున్న)
వైర ,, = వైరాయమాణము (వైరము సేయుచున్న)
కలహ ,, = కలహాయమానుఁడు (కలహమాడుచున్న)
అభ్ర ,, = అభ్రాయమాణము (అభ్రమును జేయుచున్న)
కణ్వ ,, = కణ్వాయమానుఁడు (కణ్వము = పాపము; దానిఁజేయుచున్న)
మేఘ ,, = మేఘాయమానము (మేఘమును జేయుచున్న)
సుదిన ,, = సుదినాయమానము (సుదినమును జేయుచున్న)
దుర్దిన ,, = దుర్దినాయమానము (దుర్దినమును ,, )
నీహార ,, = నీహారాయమాణము (నీహారమును ,, )

(క) వికల్పపక్షమున కష్టమును జేయువాఁడు, మొదలగు వాక్యము లూహ్యాములు.

౩౧౦. 'చిత్ర' శబ్దమునకు యమానాది ప్రత్యయములు పరమగునేని 'ఈ' కార మంతాదేశ మగును.

చిత్రీయమాణము (ఆశ్చర్యపడుచున్న) చిత్రీయితము మొ.

౩౧౧. తపస్, నమస్, వరివస్, శబ్దములకుఁ గర్త్రర్థమున 'యత్' (క్యచ్) ప్రత్యయము వికల్పముగా వచ్చును.

తపస్యత్, (తపస్సును జేయుచున్న) నమస్యత్, (నమస్సును జేయుచున్న)
వరివస్యత్, (శుశ్రూషను జేయుచున్న)

(క) వికల్పపక్షమున 'తపశ్చరన్ = తపస్సును జేయుచున్న' ఇత్యాది వాక్యము లూహ్యాములు.

(ఖ) భావార్థమున 'యా' ప్రత్యయము వచ్చును.

తపస్యా, నమస్యా, వరివస్యా

౩౧౨. బుభుక్షా, పిపాసా, గర్ధార్థములందు అశనాయా, ఉదన్యా, ధనాయా, శబ్దములు నిపతితములు.

అశనాయా (బుభుక్షా = ఆఁకలి) ఉదన్యా (పిపాసా = దప్పి)

ధనాయా (గర్ధము - ఆశ)

౩౧౩. దానిని జేయుచున్నాఁడు (తత్కరోతి) అను నర్థమున వికల్పముగాఁ బ్రాతిపదికములకు (త, తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగు నేని 'అయి' ఆగమమును, 'అత్' ప్రత్యయము పరమగునేని 'అయ్' ఆగమమును, త, ప్రత్యయమునకు ముందు 'ఇ' కారాగమమును వచ్చును.

౩౧౪. పై యర్థమున నెల్ల ప్రత్యయములకును ముందు అ, ఆ, కారాంత నామధాతువుల అ, ఆ, కారములకు లోపము వచ్చును.

కర్త్రర్థమున అత్, అక, తృ, ప్రత్యయములు

అత్ :— ప్రకట+అత్ = ప్రకట+అయ్+అత్ = ప్రకట్+అయ్+అత్ = ప్రకటయత్

అక :— ప్రకటకము

తృ :— ప్రకటయితృ

ఇన్ :— ప్రకటిన్

స్యత్, స్యమాన :— ప్రకటయిష్యత్, ప్రకటయిష్యమాణము

యమాన :— ప్రకట+యమాన - ప్రకట్యమానము

త :— ప్రకటితము

స్యమాన :— ప్రకటయిష్యమాణము

య :— ప్రకట్యము

తవ్య :— ప్రకటయితవ్యము

అనీయ :— ప్రకటనీయము

అన, అనా :— ప్రకటనము, ప్రకటనా

ముఖర - ముఖరయత్, ముఖరితము ఆకుల - ఆకులయత్, ఆకులితము మొ.

ప్రచుర - ప్రచురయత్, ప్రచురితము ముద్రా - ముద్రయత్, ముద్రితము ,,

శిథిల - శిథిలయత్, శిథిలితము తులా - తులయత్, తులితము, తులనా మొ.

కదర్థ = కదర్థయత్, కదర్థితము, కదర్థనా మొ.

(క) వికల్పపక్షమున ప్రకటంకుర్వన్ ఇత్యాది వాక్యము లూహ్యములు.

౩౧౫. దానిని (జేయుచున్నాఁడు) (తత్కరోతి) అను నర్థమున సత్యశబ్దమునకు (త, తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'ఆపయి' ఆదేశమును, 'అత్' ప్రత్యయము పరమగునేని 'ఆపయ్' ఆదేశమును, మిగిలిన

అజాది యకారాది ప్రత్యయములు పరమగునేని 'ఆప్' ఆదేశమును, త, ప్రత్యయము పరమగునేని 'ఆపి' ఆదేశమును వచ్చును.

అత్ :— సత్యాపయత్ తృ :— సత్యాపయితృ

అక :— సత్యాపకుఁడు త్రి :— సత్యాపితము

౩౧౬. ప్రేరణార్థమున 'ఆ' కారాంత నామధాతువులకు ('త' తక్క మిగిలిన) తకారాది సకారాది ప్రత్యయములు పరమగునేని 'పయి' ఆగమమును, 'త' ప్రత్యయము పరమగునేని 'పి' ఆగమమును, 'అత్' ప్రత్యయము పరమగునేని 'పయ్' ఆగమమును, మిగిలిన అజాది యకారాది ప్రత్యయములకు ముందు 'ప' కారాగమమును వచ్చును.

అత్ :— ముద్రాపయత్ స్యమాన :— ముద్రాపయిష్యమాణము

అక :— ముద్రాపకుఁడు య :— ముద్రాప్యము

తృ :— ముద్రాపయితృ తవ్య :— ముద్రాపయితవ్యము

ఇన్ :— ముద్రాపిన్ అనీయ :— ముద్రాపణీయము

స్యత్, స్యమాన :— ముద్రాపయిష్యత్

ముద్రాపయిష్యమాణము

యమాన :— ముద్రాప్యమాణము అన :— ముద్రాపణము

త :— ముద్రాపితము అనా :— ముద్రాపణా

క్షమాపయితృ, క్షమాపణము, క్షమాపణా మొ.

నామధాతు ప్రకరణము సమాప్తము.

## ౧౭. ఉణాదిప్రకరణము

ఇందు దాయా ధాతువులకు విధింపఁబడు ప్రత్యయములు కొన్ని వర్తమానమునఁ, కొన్ని భూతమునఁ, కొన్ని భవిష్యత్కాలమునను వచ్చును. అవి తఱచుగాఁ గర్త్రర్థమునందు వచ్చును. తఱచుగా ననుటచేఁ గొన్నియెడలఁ గర్మాద్యర్థములందును రావచ్చును. అవి వచ్చునపుడు ధాతువుల కాగమాదేశాదులు యథాసంభవముగా వచ్చును. ఇచ్చట సిద్ధరూపములు మాత్రము చూపఁబడెను. ఈ ప్రకరణమున మొదట 'ఉణ్' ప్రత్యయము విధింపఁబడును. కాన ఉణాది ప్రకరణ మని పేరు.

వా (వాయ్) ఉ (ఉణ్) = వాయువు (వాతీతి)

స్వద్ (స్వాద్) ,, ,, = స్వాదువు (స్వదతే)

సాధ్ ,, ,, = సాధువు (సాధ్నోతీతి)

పట్ ,, ,, = పటువు (పాటయతీతి)

దౄ (దార్) ,, ,, = దారువు (దీర్యతే ఇతి)

ఉంద్ (ఇంద్) ,, ,, = ఇందువు (ఉనత్తీతి)

స్కంద్ (కంద్) ,, ,, = కందువు (స్కందతీతి)
శ్రూ (శర్) ,, ,, = శరువు (శృణాతీతి)
బంధ్ ,, ,, = బంధువు (బధ్నాతీతి)
మన్ ,, ,, = మనువు (మన్యతే ఇతి)
వ్యధ్ (విధ్) ,, ,, = విధువు (విధ్యతీతి)
గ్రూ (గుర్) ,, ,, = గురువు (గృణాతి ఉపదిశతి ధర్మమితి)
కమ్ తు (తున్) = కంతువు (కామ్యతే ఇతి)
ప్రథ్ (పృథ్) ఉ (-కు) = పృథువు (ప్రథతే ఇతి)
మ్రద్ (మృద్) ,, ,, = మృదువు (మృద్యతే ఇతి)
ఆ, ఖన్ (ఆఖ్) ,, ,, = ఆఖువు (ఆసమంతాత్ ఖనతీతి)
పర-శ్రూ(శ్) ,, ,, = పరశువు (రూ) పర్శువు
మృగ-యా(య్) , (కున్) = మృగయువు (మృగం యాతీతి)
అంక్-ఉర (కురచ్) = అంకురము (రూ) అంకూరము
వ్యధ్ (విధ్) ,, ,, = విధురము
బంధ్ ,, = బంధురము (రూ) బంధూరము
అస్ ,, = అసురుడు
ని - ష్ఠా (ష్ఠ్) ,, = నిష్ఠురము
మద్-ఇర (కిరచ్) = మదిరా (మాదయతీతి మాద్యత్యనేన ఇతివా)
ముద్ ,, ,, = ముదిరము (మోదయతీతి)
చంద్ ,, ,, = చందిరుడు (చందయతి ఆహ్లాదయతీతి)
రుచ్ ,, ,, = రుచిరము (రోచతే ఇతి)
బంధ్ (బధ్) ,, = బధిరుడు
ష్ఠా (స్థ్) ,, = స్థిరము (తిష్ఠతీతి)
స్థా-(స్థవ్-) ,, = స్థవిరుడు
స్ఫాయ్-(స్ఫ) ,, = స్ఫిరము (స్ఫాయతేఇతి)
గమ్ - తు (తున్) = గంతువు, (గచ్ఛతీతి) ఆగంతువు
ఆగంతుకుడు (స్వార్థమున "కన్" ప్రత్యయము)
తన్ ,, = తంతువు (తనోతీతి)
మన్ ,, = మంతువు (అపరాధము)
జన్ ,, = జంతువు (జాయతే ఇతి)
హి(హే),, = హేతువు (హినోతీతి)
జీవ్ - ఆతు = జీవాతు (వు) (జీవనౌషధము)
జీవ్ (జైవ్) ఆతృక = జైవాతృకుడు
కృ (క్ర) తు = క్రతువు (కరోతి స్వర్గాదికం)

| | |
|---|---|
| సృ (సర్) ఇత్ | = సరిత్ (సరతీతి) |
| తడ్ ,, | = తాడిత్ (తాడయతీతి) |
| జౄ (జర్) అర | = జరఠము (జీర్యతీతి) |
| చడ్ – ఆల | = చండాలుఁడు (చండతే ఇతి) |
| పత్ – అంగ (అంగచ్) | = పతంగము (పతతీతి) |
| తౄ (తర్) ,, | = తరంగము (తరతీతి) |
| మ్రద్ (మృద్) ,, | = మృదంగము (మృద్యతే ఇతి) |
| క్రౄ (కుర్) ,, | = కురంగము (కిరతీతి) |
| గమ్ – గా (గన్) | = గంగా (గచ్ఛతీతి) |
| భృ – (భృం) ,, | = భృంగము |
| భీ (భి) షక్ | = భిషక్ (బిభేత్యస్మాత్) |
| హు (హో) మ (మన్) | = హోమము |
| వృత్ (వర్త్) ,, ,, | = వర్త్మము |
| ధృ (ధర్) ,, ,, | = ధర్మము (ధారయతీతి) |
| ధూ ,, ,, | = ధూమము |
| క్షి (క్షే) ,, ,, | = క్షేమము |
| క్షు (క్షో) ,, ,, | = క్షోమము (రూ) క్షౌమము |
| పద్ ,, ,, | = పద్మము |
| అవ్ (ఓ) మ్ | = ఓమ్ (అవతీతి) |
| హన్ (హి) మ | = హిమము (హంతీతి) |
| ఘృ (ఘర్) ,, | = ఘర్మము |
| ప్రథ్ (పృథ్) ఇవ (షివన్) అవ (షవన్) | = పృథివీ, పృథవీ |
| శీ (శివ్) అ | = శివుఁడు (శేతే అస్మిన్ సర్వం) |
| హ్రస్–వ (వన్) | = హ్రస్వము |
| ప్ర– హ్వే (హ్వా) వన్ | = ప్రహ్వము (ప్రహూయతే ఇతి) |
| యు ,, | = యువన్ |
| రాజ్ అన్ (కన్),, | = రాజన్ |
| కృ – (కర్) ఏణు | = కరేణువు |
| అవ, భృ (బృ) థ (థన్) | = అవబృథము |
| తౄ (తీర్) ,, | = తీర్థము, (క్షేత్రము) |
| స్ఫాయ్ (స్ఫా) ర (రక్) | = స్ఫారము (స్ఫాయతే ఇతి) |
| చంద్ ,, | = చంద్రుఁడు |
| అర్ద్ (ఆర్ద్) ,, | = ఆర్ద్రము |

కృంత్ (క్రూ) ,, = క్రూరుఁడు
రుద్ ,, = రుద్రుఁడు (రోదయతీతి)
ధా (ధీ) ,, = ధీరుఁడు
గృధ్ ,, = గృధ్రము
శు (శూ) ,, = శూరుఁడు
ఇంద్ ,, = ఇంద్రుఁడు
వప్ (విప్) ,, = విప్రుఁడు (వపతి ధర్మం)
నశ్ (నంశ్) ఉక (క్రుకన్) = నంశుకుఁడు
కృష్-అక (క్రకన్) ఇక (కికన్) కృషకుఁడు, కృషికుఁడు
,, ఆన (ఆనక్) = కృషాణుఁడు
వ్రశ్చ్ (వృశ్చ్) ఇక = వృశ్చికము
ముష్ (మూష్) ,, = మూషికము (రూ) మూషకము
వాహ్ ,, = వాహికము (ధారావాహికము)
క్రీ (క్రయ్) ,, = క్రయికుఁడు
ఆ, పణ్ ,, = ఆపణికుఁడు (ఆపణ్యంతే అత్ర)
ఆ, ఖన్ ,, = ఆఖనికుఁడు
శ్యా-ఇన (ఇనచ్) = శ్యేనము
హృ (హర్) ,, = హరిణము
గర్వ (గుర్వ) ఇన్ = గుర్విణీ (గర్భిణీ)
యత్ ,, = యతి (యతతే మోక్షాయ)
రంజ్ (రజ్) అన (క్యున్) = రజనము
కౄ (కిర్) ,, = కిరణము
ని, ధా (ధ్) ,, = నిధనము
ధృష్ (ధిష్) ,, = ధిషణుఁడు (ధిషణా = బుద్ధి)
శంస్ తృ = శంస్తృ
మాన్ (మా) ,, = మాతృ (మాన్యతే ఇతి-'ఋ'కారాంతమే కాక 'ఆ'కారాంత స్త్రీలింగముగూడఁ గలదు. మాతా.)
పా (పి) ,, = పితృ (పాతీతి)
భ్రాజ్ (భ్రా) ,, = భ్రాతృ
దుహ్ (దుహి) ,, = దుహితృ (దోగ్ధీతి)
దివ్ (దేవ్) ఋ, అర = దేవృ, దేవరుఁడు
ఋ (అర్) అని = అరణి
సృ (సర్) ,, = సరణి

ధృ (ధర్) ,, = ధరణి
అవ్ ,, = అవని
వృత్ (వర్త్) ,, = వర్తని
కృష్ న = కష్ణము (ఒక వర్ణము)
రమ్ (రత్) – న = రత్నము (రమయతీతి)
తిజ్ (తీక్) స్న (క్ష్ణ) = తీక్ష్ణము
కృంత్ ,, = కృత్స్నము
శ్లిష్ (శ్లక్) ,, = శ్లక్ష్ణము
మన్ యు (యుచ్) = మన్యువు (కోపము; క్రతువు)
జన్ ,, = జన్యువు (శరీరి)
మృత్యు (త్యక్) = మృత్యువు
స్తన్ (స్తనయి) త్ను = స్తనయిత్నువు
మద్ (మదయి) ,, = మదయిత్నువు
స్థా ను (నుక్) = స్థాణువు
విష్ ,, ,, = విష్ణువు
వద్ అంతి = వదంతి (కింవదంతీ)
శీ (శయ్) ఆనక (న్) = శయానకుఁడు
భీ (భయ్) ,, = భయానకము
దిశ్ (దేశ్) ఇక = దేశికుఁడు (దిశతి ధర్మం)
ఆ, విశ్ (వేశ్) ,, = ఆవేశికుఁడు
దు (దూ) త (క్త) = దూత
తన్ (తా) ,, = తాత
వృ (వర్) ఏణ్య = వరేణ్యుఁడు
పత్ అత్ర = పతత్రము
కమ్ (కుమ్ ఆర) ఆరన్) = కుమారుఁడు
అంజ్ – అలి (అలిచ్) = అంజలి
అంగ్ – ఉలి = అంగులి
పుష్ – కర (న్) = పుష్కరము
పుష్ – కల = పుష్కలము
కృశ్ – ఆను (క్) = కృశానువు
పరమే – స్థా(స్థి) ఇన్ = పరమేష్ఠిన్
చర్ (చంచర్) ఈక = చంచరీకము
వద్ (వావద్) ఊక = వావదూకుఁడు
భూ – మి = భూమి

అంగ్ (అగ్) ని = అగ్ని
పత్ అత్రి = పతత్రి
శ్లథ్ (శిథ్) ఇల (ఇలచ్) = శిథిలము
మన్ (ముక్) ఇ = ముని
సివ్ (సూ) త్ర = సూత్రము (సివ్యతే ఇతి)
మన్ ,, = మంత్రము (మన్యతే ఇతి)
అన్ త్ర = అంత్రము (రూ) ఆంత్రము
యమ్ ,, = యంత్రము
తన్ ,, = తంత్రము
సద్ (త్) ,, = సత్త్రము
పత్ అత్ర = పతత్రము
యా త్రా = యాత్రా
గమ్ (గా) ,, = గాత్రము
చర్ (చార్) ఇత్ర (ణిత్రచ్) = చారిత్రము (వృత్తి) రూ. చారిత్ర్యము
వాద్ ,, = వాదిత్రము
రుచ్ – ఇష్ణు (కిష్ణుచ్) = రుచిష్ణువు (ఇష్టము)
భుజ్ ,, = భుజిష్యుఁడు (భృత్యుఁడు)
పద్ – తి = పత్తి
రుచ్ – ఇత (కితచ్) = రుచితము (ఇష్టము)
రుచ్ – అక (క్వున్) = రుచకము
వచ్ (ఉచ్) ఇత = ఉచితము
కుచ్ ,, = కుచితము
లక్ష్ మ(ముట్) = లక్ష్మి
ముహ్ (మూర్) ఖ = మూర్ఖుఁడు
హన్ (ఘాత్) అన (యుచ్) = ఘాతనుఁడు (కంసఘాతనుఁడు మొ.)
,, (ఘూ) ఉర (ఘురచ్) = ఘోరము
రమ్ – అన్య = రమణ్యము (రమయతీతి)
ప్యాయ్ (పీ) వర (వరచ్) = పీవరము
ధా (ధీ) ,, = ధీవరుఁడు
రంజ్ (రాజ్) అన్ (కన్) రాజన్ (రంజయతీతి) ఏతదపభ్రంశము 'రాయ' పదము; కృష్ణరాయప్రభృతులు

శాస్ – తి శాస్తి (రాజదండము)
ప్యా (పీ) వన్ (క్వనిప్) = పీవన్

ఉణాదిప్రకరణము సమాప్తము — కృదంతప్రకరణము సమాప్తము

# తత్సమ చంద్రిక

## 3. ఉపసర్గప్రకరణము

(క) ప్ర, పరా, అప, సం, అను, అవ, నిస్, నిర్, దుస్, దుర్, వి, ఆఙ్, ని, అధి, అపి, అతి, సు, ఉత్, అభి, ప్రతి, పరి, ఉప, అనునవి యుపసర్గ లని చెప్పఁబడెను. (చూ. సూ. ౫-౨.)

(ఖ) ధాత్వర్థములు సామాన్యములు. ఉపసర్గలు తత్తదర్థవిశేషద్యోతకములు. ఏయే యర్థము నేయేయుపసర్గ ద్యోత్యము సేయునో యది యిటఁ జూపఁబడుచున్నది.

### ప్ర

| | | | |
|---|---|---|---|
| ప్రయోగము | (ప్రయోగము) | ప్రశక్తుఁడు | (శక్తి) |
| ప్రోషితుఁడు | (వియోగము) | ప్రబలుఁడు | (ఉదీర్ణము) |
| ప్రవాదము | (భృశార్థము) | ప్రభవము | (పుట్టుక) |
| ప్రభుక్తము (అన్నము) | (తృప్తి) | ప్రభువు | (ఈశ్వరత్వము) |
| ప్రసన్నము (జలము) | (శుద్ధి) | ప్రసిద్ధుఁడు | (ప్రసిద్ధి) |

ప్రయాతుఁడు (ప్రయాణము)

### పరా.

| | | | |
|---|---|---|---|
| పరాహతుఁడు | (వధము) | పరాజితుఁడు | (భృశార్థము) |
| పలాయనము | (ధావనము) | పరాధీనుఁడు | (అప్రధానత) |
| పరామృష్టుఁడు | (ఘర్షణము) | పరాకృతుఁడు | (మోక్షము) |
| పరావృత్తుఁడు | (ఆభిముఖ్యము) | పరాక్రాంతుఁడు | (విక్రమము) |

### అప.

| | | | |
|---|---|---|---|
| అపయాతుఁడు | (వియోగము) | అపసారము | (నివారణము) |
| అపహరణము | (చౌర్యము) | అపశబ్దము | (విపర్యయము) |
| అపదేశము | (నిర్దేశము) | అపకారము | (వికృతి) |

### సం.

| | | | |
|---|---|---|---|
| సంసిద్ధి | (సమ్యక్) | సంవాదము | (పోలిక) |
| సంకథ | (సమక్షము) | సంగమము | (యోగము) |
| సంభవము | (పుట్టుక) | సంధానము | (శ్లేషము) |

సంస్కారము (అలంకారము)

అను.

అనుబంధము; అనుగమనము; అనుమరణము (పశ్చాద్భావము)

అవ.

అవకీర్ణము (వ్యాప్తి) 'అవకీర్ణః పాంసుభిః' మొ,
అవగమము (విజ్ఞానము) అవమానము (పరిభవము)

నిస్, నిర్.

నిర్మర్యాదా (పాపము) నిర్ణీతము (భృశార్థము)
నిర్జలము (అత్యయము) నిశ్శల్యము (వియోగము)
నిష్క్రాంతుఁడు (అతిక్రమము)

దుస్, దుర్.

దుర్వర్ణము (వైవర్ణ్యము) దుర్గతుఁడు (అసంపత్తి)
దుష్పురుషుఁడు (కుత్సనము) దుస్థుఁడు (కృశము)

వి.

విచిత్రము (నానార్థము) విక్రాంతుఁడు (శౌర్యము)
విషణ్ణుఁడు (విచారము) విముక్తము (వియోగము)
విరూపము (కుత్సనము) విసంవాదము (వియోగము)
వివాదము (కలహము) విమనస్కుఁడు (మోహము)
విప్రకృష్టుఁడు (దూరము) విభ్రాంతుఁడు (చాంచల్యము)
వికీర్ణము (భృశార్థము) విగలితము (ఈషదర్థము)
విమలము (సంశుద్ధి)

ఆఙ్

ఆవృత్తము (నివృత్తి) ఆలింగము (ఆశ్లేషము)
ఆరోహము (ఊర్ధ్వకర్మ) ఆగమనము (అభిముఖ్యము)
ఆమంత్రితుఁడు (నిమంత్రణము) ఆరంభము (ఆదికర్మ)
ఆజీవము (సాధనము – రూపాజీవా, ఇత్యాదులందు రూతము జీవనసాధనముగాఁ గలది యని యర్థము. ఇట్లే శస్త్రాజీవుఁడు మొ॥

ని

నిగృహీతుఁడు (భృశార్థము) నిసృష్టుఁడు (మోక్షము)
నికృష్టుఁడు (దుష్టకర్మ) నివిష్టుఁడు (సమీపము)
నివృత్తుఁడు (విరామము)

## అధి

అధిపతి (ఐశ్వర్యము) అధికారము (వశీకరణము)

## అపి

అపిధానము – (ఆవరణము)

## అతి

అతితప్తము (భృశార్థము) అతిక్రాంతము (అతిక్రమణము)

## సు

సుసిక్తము, సుస్తుతము (పూజ)

సుదృఢము (భృశార్థము) సుకృతము (అనుమతి)

## ఉత్

ఉద్బలము (ప్రాబల్యము) ఉచ్చారము (ప్రాకాశ్యము)

ఉద్దామము (మోక్షము) ఉద్గ్రాహము (శక్తి)

ఉచ్ఛిష్టము ( ,, ) ఉత్పథము (వియోగము)

ఉత్థానము (ఊర్ధ్వకర్మ) ఉద్బంధనము (బంధము)

ఉత్కృష్టము (ప్రధానము)

## అభి

అభివాదనము (పూజ) అభిలాష (ఇచ్ఛ)

అభిధానము (ఉక్తి) అభినయము (నృత్యము)

అభిరూపము (సారూప్యము)

## ప్రతి

ప్రతికృతి (సాదృశ్యము) ప్రతినివృత్తుఁడు (వారణము)

ప్రతిగ్రహణము (ఆదానము) ప్రతిక్రాంతుఁడు (నివృత్తి)

ప్రతిహతుఁడు (హింస) ప్రతిపీపుఁడు (విరుద్ధము)

ప్రతికీర్ణుఁడు (వ్యాప్తి) 'ప్రతికీర్ణం పాంసుభిః'

పరి

| | | | |
|---|---|---|---|
| పరిహాసము | (దోషోక్తి) | పరిభ్రమణము | (సమంతతోభావము) |
| పరిష్కారము | (అలంకారము) | పరిష్వంగము | (ఆలింగనము) |
| పరిచరణము | (పూజ) | పరిధానము | (వస్త్రము) |

పరిదేవనము (దుఃఖము)

ఉప

| | | | |
|---|---|---|---|
| ఉపచారము | (దాక్షిణ్యము) | ఉపదేశము | (ఆచార్యకృతి) |
| ఉపరతుఁడు | (మృతుఁడు) | ఉపఘాతము | (దోషము) |
| ఉపాసన | (పూజ) | ఉపక్రమణము | (ఆరంభము) |
| ఉపకారము | (మేలు) | ఉపేంద్రుఁడు | (చిన్న) |
| ఉపవనము | (సమీపము) | ఉపపన్నము | (నిశ్చయము) |
| ఉపకీర్ణము | (వ్యాప్తి) | ఉపపతి | (గౌణము) |

(గ) ఒక్కొక్కచో రెండుమూఁడుపసర్గలు గలసి యర్థవిశేషద్యోతకము లగును.
అభి, ని, వేశము, దురాగ్రహము, పర్యవేక్షణము మొ.

ఉపసర్గప్రకరణము సమాప్తము.

# తత్సమ చంద్రిక

## ౪. తద్ధిత ప్రకరణము

౩౧౭. నామవాచకాదులకు నపత్యాద్యర్థములందు విధింపఁబడు ప్రత్యయములు తద్ధితములు.

### ౧. అపత్య ప్రత్యయ ప్రకరణము

౩౧౮. వాని లేక దానిబిడ్డ (తస్య అపత్యమ్) అనునర్థమున 'అ' కారాంత ప్రాతిపదికములకు ఇఞ (ఇఞ్) ప్రత్యయము వచ్చును.

(క) తద్ధిత ప్రత్యయము లన్నియును వికల్పము కావున 'దశరథుని బిడ్డ' అనికానీ 'దాశరథి' అనికానీ యిరుదెఱఁగులను భాషింపవచ్చును. ఇట్లే తక్కినచోట్లను గ్రహింపవలయును.

౩౧౯. ఈ ప్రకరణమున 'న'కారాంత ప్రత్యయములు పరమగునేని ప్రాతిపదికము యొక్క మొదటి యచ్చునకు వృద్ధియగును.

(క) నకారాంతములుగాని య, అ, ఈన, ప్రభృతి ప్రత్యయములు పరమగుచో వృద్ధిరాదు.

(ఖ) అ, ఆకారములకు వృద్ధివర్ణము 'ఆ'కారము
ఇ, ఈ, ఏ, ఐ కారములకు ,, 'ఐ'కారము
ఉ, ఊ, ఓ, ఔ కారములకు ,, 'ఔ'కారము
ఋ, ౠ, కారములకు ,, 'ఆర్' వర్ణము

(గ) వృద్ధి వచ్చిన పిమ్మట నకారపుపొల్లు లోపించును.

(ఘ) దశరథునిబిడ్డ (దశరథస్య అపత్యం పుమాన్) అను నర్థమున 'దశరథ + ఇఞ' యుండఁగా నీ సూత్రముచే 'ద' కారోపరి 'అ' కారమునకు వృద్ధియగు 'ఆ' కారమురాఁగా 'దాశరథ + ఇ' అని యగును.

౩౨౦. అజాది ప్రత్యయములును 'య' కారాది ప్రత్యయములును బరమగుచోఁ బ్రాతిపదికాంతమందలి అ, ఆ, ఇ, ఈ, కారములకు లోపమును, ఉ, ఊ, ఓ, లకు 'అవ్' ఆదేశమును, 'ఔ' కారమునకు 'ఆవ్' ఆదేశమును వచ్చును.

(క) 'య' ప్రత్యయము పరమగునేని 'ఋ' కారము రేఫము (ర్) గా నగును.

(ఖ) ఊర్, ఉల, ఆమహ, ప్రత్యయములు పరమగునేని 'ఋ' కారము లోపించును.

దాశరథ్ + ఇ = దాశరథి దక్ష + ఇఞ్ = దాక్షి

బాదరాయణి, శామని, పావని, మారుతి, శౌద్ధోదని, యాధిష్ఠిరి, కార్ష్ణి, పాకశాసని, రౌపహర్షిణి, ఔత్తానపాది, ఔద్దాలకి, వాల్మీకి మొ.

(క) 'ప్రదీయతాం దాశరథాయ మైథిలీ' అనుచోట దాశరథ శబ్దము ప్రయుక్తమై యున్నది. ౩౭౧ సూత్రముచే 'అఞ్' ప్రత్యయము వచ్చినది. అది అపత్యార్థమున రాకున్నను నౌపచారిక ప్రయోగము.

ఇట్లే బార్హద్రథుఁడు మొదలగు 'అఞ్' ప్రత్యయాంతరూపములు సిద్ధములు.

౩౭౧. 'ఇఞ్' ప్రత్యయము పరమగునేని వ్యాస, చండాల, నిషాద శబ్దములకు క, కారాగమము వచ్చును.

వ్యాస+క్+ఇఞ్ చండాల+క్ + ఇఞ్ నిషాద+క్+ఇఞ్

౩౭౨. నకారాంత ప్రత్యయము పరమగునేని సంయుక్తములగు య, వ, వర్ణములకుఁ బూర్వమందున్న హల్లుపైఁ గ్రమముగా ఐ, ఔలు చేరును.

వ్యా - వైయా స్వ - సౌవ

న్యా - నైయా వ్య - వైయ

ద్వా - దౌవా వ్యాస+క్+ఇఞ్ = వైయాసకి, చాండాలకి, నైషాదకి.

౩౭౩. శివాది శబ్దములకును, ఋషివాచకములకును, వృష్ణివంశ్య వాచకములకును అపత్యార్థమందు అఞ్ (అణ్) ప్రత్యయము వచ్చును.

శివాదులు :— శివ - అఞ్ = శైవుఁడు రవణ ,, = రావణుఁడు

మగధ- ,, = మాగధుఁడు ధృతరాష్ట్ర = ,, ధార్తరాష్ట్రుఁడు మొ.

కకుత్స్థ- ,, = కాకుత్స్థుఁడు

ఋషివాచకములు :— వసిష్ఠ - అఞ్ = వాసిష్ఠుఁడు

విశ్వామిత్ర - ,, = వైశ్వామిత్రుఁడు.

భరద్వాజ - ,, = భారద్వాజుఁడు.

ఆపస్తంబ - ,, = ఆపస్తంబుఁడు

శునక - ,, = శౌనకుఁడు

శరద్వత్ - ,, = శారద్వతుఁడు

(క) అత్రి, మృకండు, జీవ శబ్దములకు విశేషము గలదు.

అత్రి + ఏయఞ్ (ఢక్) = ఆత్రేయుఁడు

మృకండు + ,, ,, = మార్కండేయుఁడు (ఇట మృకం'డు'లోని ఉకారము లోపించును)

జీవ ,, ,, = జైవేయుఁడు.

(ఖ) 'మృకండ' అను 'అ'కారాంత శబ్దముపై 'అణ్' వచ్చి 'వాసిష్ఠుఁడు' అన్నట్లు 'మార్కండుఁడు' అని కావచ్చును.

వృష్ణివంశ్య వాచకములు:— వసుదేవ - అణ్ = వాసుదేవుఁడు

అనిరుద్ధ ,, = ఆనిరుద్ధుఁడు

(క) శూర సత్యక శబ్దములు వృష్ణివంశ్యవాచకములైనను వానికి ౩౧౮ సూత్రముచే 'ఇఞ్' ప్రత్యయమే వచ్చును.

శూర - ఇఞ్ = శౌరి; సత్యక - సాత్యకి.

ఇకారాంతములు:— విరించి + అణ్ = వైరించ (వ) చుఁడు మొ.

ఉకారాంతములు:— భాను ,, = భానవ (వ) వుఁడు (చూ. సూ. ౩-౨౧)

ఊ ,, స్వయంభూ ,, = స్వాయంభ (వ) వుఁడు

(స్వాయంభువుఁడనియు భారతమున వ్యవహారము గలదు.)

ఋకారాంతములు:— దుహితృ + అణ్ = దౌహిత్రుఁడు

౩-౨౮. గోత్రాపత్యార్థమందు (తత్సంతతి) అణ్ (అఞ్) ప్రత్యయము వచ్చును.

ఉత్స + అణ్ = ఔత్సుఁడు. రఘు + ,, = రాఘవుఁడు.

కురు + ,, = కౌరవులు. భరత + ,, = భారతులు.

మధ్యందిన + ,, = మాధ్యందినుఁడు (ఒక వేదశాఖాప్రవర్తకుఁడు)

(క) గణరత్నమహోదధికారుఁడు 'విశ్రవస్' శబ్దములోని 'విశ్' నకు వికల్పముగా లోపమును 'స' కారమునకు 'ణ' కారమును వచ్చునని చెప్పెను.

విశ్రవస్ - రవణుఁడు; విశ్రవణుఁడు.

విశ్రవణ + ,, = వైశ్రవణుఁడు

౩-౨౯. స్త్రీవాచకములకు అపత్యార్థమునందు ఏయణ్ (ఢక్) ప్రత్యయము వచ్చును.

వినతా + ఏయణ్ = వైనతేయుఁడు. అంబికా + ఏయణ్ = ఆంబికేయుఁడు.

కౌంతేయ, మాద్రేయ, నాదేయ, రౌహిణేయ, రౌక్మిణేయ, సారమేయ, రాధేయ, ద్రౌపదేయాదులు గ్రాహ్యములు.

(క) ఈ క్రింది శబ్దములకీ విధి వర్తింపదు. విశేషముఁ బరికించునది.

పృథా + అణ్ (అణ్) = పార్థుఁడు.

సుభద్రా + ,, అణ్ ; ఏయణ్ (ఢక్) = సౌభద్రుఁడు, సౌభద్రేయుఁడు.

శకుంతలా + ,, ,, ,, ,, = శాకుంతలుఁడు, శాకుంతలేయుఁడు.

అశ్వినీ + ,, ,, ,, ,, = ఆశ్వినులు; ఆశ్వినేయులు.

విమాతృ + ,, ,, ,, ,, = వైమాత్రుఁడు, వైమాత్రేయుఁడు.

హిడింబా + ,, ,, ,, ,, = హైడింబుఁడు; హైడింబేయుఁడు.

సుమిత్రా + ఇఞ్ (ఇఞ్) = సౌమిత్రి

జబాలా + ,, ,, = జాబాలి

బలాకా + ,, ,, = బాలాకి.

కన్యా (కనీన) + అణ్ = కానీనుఁడు.

కల్యాణీ + ఇక్ + ఏయణ్ = కాల్యాణినేయుఁడు.
సుభగా + ,, ,, = సౌభాగినేయుఁడు. (ఇట నుభయపదవృద్ధి)
దుర్భగా + ,, ,, = దౌర్భాగినేయుఁడు. (ఇట నుభయపదవృద్ధి)
పరస్త్రీ + ,, ,, = పారస్త్రైణేయుఁడు. ,,
జ్యేష్ఠా + ,, ,, = జ్యైష్ఠినేయుఁడు ,,
కనిష్ఠా + ,, ,, = కానిష్ఠినేయుఁడు. ,,
మధ్యా + ,, ,, = మాధ్యినేయుఁడు. ,,
జారస్త్రీ + ,, ,, = జారస్త్రైణేయుఁడు ,,
జరతీ + ,, ,, = జారతినేయుఁడు.
రేవతీ + ఇకణ్ ,, = రైవతికుఁడు.
తపతీ + యణ్ ,, = తాపత్యుఁడు (కురువు)
మృగా + ,, ,, = మార్గ్యుఁడు.
సమ్రాజ్ + ,, ,, = సామ్రాజ్యుఁడు. (క్షత్రియుఁడగు సమ్రాట్టుయొక్క అపత్యము)
సపత్నీ + అణ్ = సాపత్నుఁడు, సాపత్యుఁడు.

(ఖ) సాపత్నుఁడు = శాస్త్రవిధిని వివాహమాడిన సవతికొడుకు.

సాపత్యుఁడు = వివాహమాడక భోగినిగాఁగొన్న సవతికొడుకు.

౩౨౬. క్షుద్రస్త్రీవాచకములకు అపత్యార్థమున ఏయణ్ (ఢక్) ఏరణ్ (ఢ్రక్) ప్రత్యయములు వచ్చును.

(క) క్షుద్ర స్త్రీలనఁగా శీలహీనలును, అంగహీనలును.

దాసీ + ఏయణ్; ఏరణ్ = దాసేయుఁడు, దాసేరుఁడు.
కాణా ,, ,, = కాణేయుఁడు, కాణేరుఁడు, (కాణా = ఏక నేత్రముగల స్త్రీ.)
కులటా ,, ,, = కౌలటేయుఁడు, కౌలటేరుఁడు.

(ఖ) ఈ క్రింది శబ్దములకు అపత్యార్థమున యథాప్రయుక్తముగాఁ ప్రత్యయములు గ్రహింపవలయును.

విధవా + ఏయణ్ = వైధవేయుఁడు,
కుమారికా + ,, = కౌమారికేయుఁడు.
కిశోరికా + ,, = కైశోరికేయుఁడు.
బంధకీ - ఇణ్ + ఏయణ్ = బాంధకినేయుఁడు.
,, ,, = బాంధవేయుఁడు.
కులటా ,, ,, = కౌలటినేయుఁడు (కులట యనఁగా నిట భిక్షుకి అని అర్థము)

౩౨౭. ఈక్రింది శబ్దములకు నపత్యాద్యర్థములందు (వానిపుత్రుఁడు; వానిసంతతి లేక గోత్రాపత్యము) యథాసంభవముగాఁ దత్తత్ప్రత్యయములు పరమగుచో నాది వృద్ధ్యంతలోపాదుల నూహించునది.

పితృష్వసృ + ఈయణ్ (ఛణ్) ఏయణ్ (ఢక్) = పైతృష్వస్రీయుఁడు, పైతృష్వసేయుఁడు,
(మేనత్తకొడుకు)

మాతృష్వసృ ,, ,, మాతృష్వస్రీయుఁడు, మాతృష్వసేయుఁడు
('ఏయణ్' పరమగుచో నీనిలోని 'యు' కారము లోపించును.)

షణ్మాతృ + ఉర్ + అణ్ = షాణ్మాతురుఁడు (చూ. సూ. ౩-౨౦ ఖ)

ద్విమాతృ ,, ,, = ద్వైమాతురుఁడు

త్రిమాతృ ,, ,, = త్రైమాతురుఁడు (లక్ష్మణుఁడు; కౌసల్యా కైకేయు లిచ్చిన భాగ ద్వయమును సుమిత్ర భక్షించుటచే వారికిని నీతఁడు పుట్టినవాఁడే యగును.)

సమ్మాతృ + ఉర్ + అణ్ = సామ్మాతురుఁడు

శ్వశుర - య + (యత్) = శ్వశుర్యుఁడు

పాండు + అణ్; ఏయణ్ = పాండవులు, పాండవేయులు

కద్రూ ,, = కాద్రవేయులు

భరత + అణ్; ఏయణ్ = భారతులు, భారతేయులు

కౌసల్య + ఆయనిణ్ = కౌసల్యాయని (రాముఁడు).

భ్రాతృ + ఈయ (ఛ) వ్య (వ్యణ్) = భ్రాత్రీయుఁడు, భ్రాతృవ్యుఁడు

స్వసృ ,, ,, = స్వస్రీయుఁడు.

గంగా + అణ్, ఏయణ్, ఆయనిణ్ (ఫిఞ్) = గాంగుఁడు, గాంగేయుఁడు, గాంగాయని.

ద్రోణ + ఇణ్, అయనిణ్ = ద్రౌణి; ద్రౌణాయని

అముష్య + ఆయనణ్ (ఫక్) = ఆముష్యాయణుఁడు (ప్రఖ్యాతుఁడగు తండ్రికిఁ బుట్టినవాఁడు)
(ప్రఖ్యాతాత్పితురుత్పన్న ఆముష్యాయణ ఉచ్యతే)

శకుని + ఏయణ్ = శాకునేయుఁడు.

శక్తి + ,, = శాక్తేయుఁడు.

గాధి + ,, = గాధేయుఁడు.

పర్వత + ఇణ్, ఆయనిణ్ = పార్వతి, పార్వతాయని.

* పణిణ్ + ,, అణ్ = పాణిని, పణినసూనుకణాద పాఠ మసాధువు) పాణినుఁడు.

పరాశర + ఇణ్; అణ్; యణ్ = పారాశరి, పారాశరుఁడు, పారాశర్యుఁడు.

♦ బదర + ఆయనణ్ = బాదరాయణుఁడు (బదరస్య అపత్యం పౌత్రాది.)

దక్ష + ఆయనిణ్ = దాక్షాయణి.

యుగంధర + ఆయనణ్ = యౌగంధరాయణుఁడు.

అశ్వల + ,, = ఆశ్వలాయనుఁడు.

విశంప + ,, = వైశంపాయనుఁడు.

మాతృ + ఉల (డులచ్) = మాతులుఁడు (మాతృభ్రాత) చూ. సూ. ౩-౨౦ (ఖ)

పితృ + ఆమహ (డామహచ్) = పితామహుఁడు (తండ్రి తండ్రి) ,,

పితృ + వ్య = పితృవ్యుఁడు (పితృభ్రాత)

---

* పణీతి కశ్చిన్మునిరస్తి పూర్వం స పాణినం నామ కుమార మాప

♦ బదర్యః బదరీవృక్షాః యస్మిన్ దేశే సంతి స దేశ విశేషో బాదరః స అయనం స్థానం యస్య సః బాదరాయణః అనియు వ్యుత్పత్తి గలదు.

ఋషి+అఞ్, ఏయఞ్, = ఆర్షము, ఆర్షేయము, (త్ర్యార్షేయము, సప్తార్షేయము)
వృష్ణి+ ,, = వార్ష్ణేయుఁడు.
వశిష్ఠ+ అఞ్ = వాసిష్ఠేయుఁడు, వాశిష్ఠుఁడు
లక్ష్మణ+ ,, = లాక్ష్మణేయుఁడు.
మాతుల ,, = మాతులేయుఁడు.
ఇతర ,, = ఐతరేయులు
మిత్రయు ,, = మైత్రేయుఁడు (నడిమి 'అ' కారము ఏకారమైనది. 'యు' వర్ణ 'ఉ' కారము లోపించినది.)

3_౨౭. గర్గాదిశబ్దములకు యఞ్ (యఞ్) ప్రత్యయము వచ్చును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| గర్గ - | యఞ్ | = గార్గ్యుఁడు | పులస్తి / పులస్త్య | యఞ్ | = పౌలస్త్యుఁడు |
| యజ్ఞవల్క | ,, | = యాజ్ఞవల్క్యుఁడు | జమదగ్ని | ,, | = జామదగ్న్యుఁడు |
| కుటిల | ,, | = కౌటిల్యుఁడు | అగస్త్య | ,, | = ఆగస్త్యుఁడు |
| చణక | ,, | = చాణక్యుఁడు | ముద్గల | ,, | = మౌద్గల్యుఁడు |
| వేన | ,, | = వైన్యుఁడు | శండిలా | ,, | = శాండిల్యుఁడు |
| కోసల | ,, | = కౌసల్యా | కృతవీర | ,, | = కార్తవీర్యుఁడు |
| కుండిన | ,, | = కౌండిన్యుఁడు | చేది | ,, | = చైద్యుఁడు |

3_౨౮. దిత్యాదిపదములకు నపత్యాద్యర్థములందు యఞ్ (ణ్యత్) ప్రత్యయము వచ్చును.

(క) ఆదిపదముచేఁ దద్దేవతాకము, తత్సమూహము, తత్సంబంధి మొదలగు నర్థములు యథాసంభవముగా గ్రహింపవలయును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| దితి - | యఞ్ | = దైత్యుఁడు | యమ - | యఞ్ | = యామ్యము (యముఁడు దేవతగాఁగల) |
| అదితి - | ,, | = ఆదిత్యులు | ప్రజాపతి | ,, | = ప్రాజాపత్యుఁడు |

(ఖ) దితి, అదితి, శబ్దములకు 'ఏయఞ్' ప్రత్యయమును జూపట్టుచున్నది.
దితి+ఏయఞ్ = దైతేయుఁడు; - అదితి+ఏయఞ్ = అదితేయులు.

శాస్త్రదృష్టిచే దైతేయ, ఆదితేయ, శాక్తేయాదిపదము లసాధువులే. లోకప్రయోగమును బట్టి వీనినిఁ గొందఱు పృషోదరాది గణమునఁ బఠించి సాధుత్వమంగీకరింతురు.

(గ) పై యర్థములందుఁ బృథివ్యాదుల కథోనిర్దిష్టముల కాయా ప్రత్యయము లగును.
పృథివీ - అఞ్ = పార్థివుఁడు,
స్త్రీ - నఞ్ (నఞ్) = స్త్రైణము, (స్త్రీలసమూహము)
పుంస్ - ,, (స్నఞ్) = పౌంస్నము.
దేవ - యఞ్ (యఞ్) అఞ్ (అఞ్) = దైవ్యము, దైవము.
అగ్ని - ఏయఞ్ (ఢక్) = ఆగ్నేయము (అగ్ని దేవతగాఁగల)

౩౨౯. 'ఆ జాతియందుఁబుట్టిన' అనునర్థమున నీ క్రింది శబ్దములకు నాయా ప్రత్యయములు వచ్చును. 'రాజన్' శబ్దమునకు 'క్షత్రియజాతియందుబుట్టిన' అను నర్థముననే వచ్చును. 'భిన్నార్థమున అణ్' ప్రత్యయమగును.

రాజన్ - య - (యత్) రాజన్యుఁడు (క్షత్రియజాతి రాజుయొక్క సంతానము.)

,, అన్ = రాజనుఁడు = భూపతిమాత్రుని సంతానము.

బ్రహ్మన్ - అన్ = బ్రాహ్మణుఁడు.

క్షత్ర - ఇయ (ఘ) = క్షత్రియుఁడు.

మను - షన్, (అఞ్+షుక్)ష్య, (షుక్+యత్) అన్ = మానుషుఁడు, మనుష్యుఁడు, మానవుఁడు.

(క) జాతివచనము గానిచో 'బ్రహ్మన్' యొక్క 'అణ్' లోపించి 'బ్రాహ్మము' అనియగును. బ్రాహ్మము మంత్రము, మొ॥

(గ) అపత్యము, జాతి అను నర్థమున

బ్రహ్మన్ + అన్ = బ్రాహ్మణుఁడు (బ్రహ్మయొక్క అపత్యము, లేక బ్రాహ్మణజాతీయుఁడు)

౩౩౦ 'అందుఁ బుట్టిన' అను నర్థమున నీ క్రింది శబ్దముల కా యా ప్రత్యయములు వచ్చును.

కుల + ఈన, (ఖ) య, ఏయకన్ (ఢకఞ్) = కులీనుఁడు, కుల్యుఁడు, కౌలేయకుఁడు,

మహాకుల + ,, ఈనన్ (ఖఞ్) అన్ (అఞ్) = మహాకులీనుఁడు, మాహాకులీనుఁడు, మహాకులుఁడు.

దుష్కుల + ఏయన్ (ఢక్) ఈన = దౌష్కులేయుఁడు, దుష్కులీనుఁడు.

(క) 'కౌలీనపదమునకు' అపవాదము. కులీనుఁడనగా సత్కుల ప్రసూతుఁడని యర్థము. కౌలీనపదము దీనివలన నిష్పన్నము కాదు.

౩౩౧. 'ఆ దేశమునకు రాజు' అను నర్థమున నీ క్రింది శబ్దములకు నాయా ప్రత్యయములును రూపములును యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

ఇక్ష్వాకు + అన్ (అఞ్) = ఇక్ష్వాక = ఐక్ష్వాకుఁడు ('కు' యొక్క 'ఉ' కారమునకు లోపము)

పూరు + ,, ,, = పౌరవుఁడు

పంచాల + ,, ,, = పాంచాల = పాంచాలుఁడు.

పాండు + యణ్ (డ్యణ్) = పాండ్యుఁడు (ఉ కారలోపము)

కురు - యన్ (ణ్య) = కౌరవ్యుఁడు

నిషధ- ,, = నైషధ్యుఁడు

కేకయ + అన్ = కేకేయుఁడు. (రూ) కైకయుఁడు (నడిమి 'క' కారముయొక్క 'అ' కార మేకారమగును)

గాంధారి + అన్ = గాంధారుఁడు

మగధ + ,, = మాగధుఁడు

కలింగ + ,, = కాళింగుఁడు

అంగ + ,, = ఆంగుఁడు

వంగ + ,, = వాంగుఁడు

సౌవీర + ఞ్యఙ్ = సౌవీర్యుఁడు
అవంతీ + ,, = ఆవంత్యుఁడు
కంభోజ + అ = కాంభోజుఁడు
చోల + అ = చోలుఁడు
కేరళ + అ = కేరళుఁడు
శక + అ = శకుఁడు
యవన + అ = యవనుఁడు

(క) స నైషధ స్యార్థపతేః మొదలగు నెడ 3౨౧ సూత్రముచే 'అణ్' ప్రత్యయము.

(ఖ) పాండు దేశమునకు రాజు పాండ్యుఁడు; పాండురాజు వేఱు.

(గ) రఘు, జనక, ఇక్ష్వాకు ప్రభృతి తత్తద్రాజవిశేషవాచకములు బహువచనాంతములుగాఁ బ్రయుక్తములై తత్తద్రాజవంశ్యులకు వాచకములగును.

జనకానాం రఘూణాంచ (జనకవంశ్యులయు రఘువంశ్యులయు)

అపత్యప్రత్యయప్రకరణము సమాప్తము.

## ౨. రాగాద్యర్థక ప్రత్యయ ప్రకరణము

33౨ దానిచే రంగువేయఁబడినది '(తేన రక్తం రాగాత్)' అను నర్థమున వర్ణవాచకములకు అణ్ (అణ్) ప్రత్యయము వచ్చును.

కషాయ + అన్ = కాషాయము, (కషాయవర్ణముచే రంజితమగు వస్త్రము మొ.)
మంజిష్ఠా ,, = మాంజిష్ఠము (మంజిష్ఠావర్ణముచే ,, ,, )
హరిద్రా ,, = హారిద్రము (హరిద్రా ,, ,, ,, )

(క) ఈ క్రింది వర్ణవాచకములకు విశేషమును గాంచునది.

నీలీ - అ (అన్) = నీలము.
లాక్షా - ఇకణ్ (ఠక్) = లాక్షికము.
పీత - క (కన్) = పీతకము.

333. దానియందు సంస్కృతమగు భక్ష్యము (సంస్కృతం భక్షాః) అను నర్థమున సప్తమ్యంతమగు సంస్కర్తృపదమునకు 'అణ్' (అణ్) ప్రత్యయము వచ్చును.

(క) సంస్కృతము = మిశ్రితము (వేఁచఁబడిన).

భ్రాష్ట్రి - అన్ = భ్రాష్ట్రిము = (బాణలియందు వేఁచఁబడినది.)

(ఖ) శూల, దధి, క్షీర, శబ్దములకు విశేషమును బరిశీలించునది.

శూల + య (యత్) శూల్యము = శూలమునందు సంస్కృతమైనది. శూల్యమాంసము = ఇనుప కాడలతోఁ గాల్చిన మాంసము.

దధి + ఇకన్ (ఠక్) దాధికము = (దధియందు మిశ్రితమైన భక్ష్యము)

క్షీర + ఏయణ్ (ఢఞ్) క్షైరేయము (క్షీరమునందు మిశ్రితమైన అన్నాదులు: భక్ష్యము గాదు)

33౪. దీనికి దేవత (సా అస్య దేవతా) అను నర్థమున నీ క్రింది శబ్దములకు యథాసంభవముగా నా యా ప్రత్యయములు వచ్చును.

ఇంద్ర - అన్ = ఐంద్రము - హవిస్సు (ఇంద్రుఁడు దేవతగాఁ గల హవిస్సు
పశుపతి ,, = పాశుపతము.
గణపతి ,, = గాణపతము (గాణాపత్య, గాణపత్య శబ్దము లసాధువులు)
= కానీ గాణపత్యమతే రతాః అని పంచదశీ ప్రయోగము గలదు.
బృహస్పతి ,, = బార్హస్పతము
శతరుద్ర + ఇయ (ఘ) ఈయ (ఛ) = శతరుద్రియము, శతరుద్రీయము.
మహేంద్ర ,, ,, ,, అన్ = మహేంద్రియము, మహేంద్రీయము, మాహేంద్రము.
సోమ + యన్ (ట్యణ్) = సౌమ్యము.
వాయు + యన్ (యత్) = వాయవ్యము.
పితృ + య ( ,, ) = పిత్ర్యము (చూ. సూ. ౩౨౨)
ఉషస్ ,, = ఉషస్యము.
అగ్ని + ఏయన్ (ఢక్) = ఆగ్నేయము (ఆగ్నేయాస్త్రము)
ద్యావాపృథివీ - య, ఈయ = ద్యావాపృథివ్యము, ద్యావాపృథివీయము.
శునాసీర ,, ,, = శునాసీర్యము, శునాసీరీయము.
మరుత్వత్ ,, ,, = మరుత్వత్యము, మరుత్వతీయము.
అగ్నిషోమ ,, ,, = అగ్నిషోమ్యము, అగ్నిషోమీయము.
వాస్తోష్పతి ,, ,, = వాస్తోష్పత్యము, వాస్తోష్పతీయము.
గృహమేధ ,, ,, = గృహమేధ్యము, గృహమేధీయము.

౩౩౫. దాని సమూహము (తస్య సమూహః) అను నర్థమున 'అణ్' (అణ్, అఞ్) ప్రత్యయము వచ్చును.

కాక - అన్ (అణ్) = కాకము, (కాకానాం సమూహః)
బక ,, = బాకము.
పిక ,, = పైకము.
శుక ,, = శౌకము
ఉలూక ,, = ఔలూకము.
భిక్షా ,, = భైక్షము.
భిక్షుక ,, = భైక్షుకము.
మయూర - అన్ (అఞ్) = మాయూరము.
కపోత - కాపోతము.
యువతి - యౌవతము, యౌవనము ('త'వర్ణము వికల్పముగా 'న'వర్ణ మగును)
గర్భిణీ - గార్భిణము
పదాతి - పాదాతము
ఖండికా - అన్ = ఖాండికము
క్షేత్ర ,, = క్షైత్రము.
సహస్ర ,, = సాహస్రము.
శ్వన్ ,, = శౌవనము. (రూ) శౌవము
ధర్మిన్ ,, = ధార్మిణము.
చర్మిన్ ,, = చార్మిణము (రూ) చార్మణము.

(క) సమూహార్థమున యథాసంభవముగా నీ క్రింది శబ్దములకుఁ దత్తత్ప్రత్యయములు వచ్చును.

రాజన్య - అకన్ (వుఞ్) = రాజన్యకము (రాజన్యానాం సమూహః)

రాజన్ ,, = రాజకము (రాజ్ఞాం సమూహః) ('అన్' లోపము)

మనుష్య ,, = మానుష్యకము

వత్స ,, = వాత్సకము

వృద్ధ ,, = వార్ధకము

రాజపుత్ర ,, = రాజపుత్రకులు

కేదార - యన్ (యఞ్) అకన్ (వుఞ్) ఇకన్ (ఠఞ్) = కైదార్యము, కైదారకము, కైదారికము.

కఠ ,, = కాఠకము, (కఠేనప్రోక్త మధీయతే కఠాః తేషాం సమూహః)

కలాపిన్ ,, = కాలాపకము (కలాపినాప్రోక్త మధీయతే కలాపినః తేషాం సమూహః)

గణికా - యన్ (యఞ్) = గాణిక్యము

బ్రాహ్మణ ,, = బ్రాహ్మణ్యము

మాణవ ,, = మాణవ్యము

గ్రామ - తా (తల్) = గ్రామతా

జన ,, య = జనతా, జన్యా

బంధు ,, = బంధుతా

గజ ,, = గజతా

సహాయ ,, = సహాయతా

ధేను - కన్ (ఠక్) = ధైనుకము

హస్తిన్ - ఇకన్ = హాస్తికము (ఇన్ లోపము)

అశ్వ - ఈయ (ఛ) అన్ (అణ్) = అశ్వీయము, ఆశ్వము

అవి - కట (కటచ్) = అవికటము

పాశ - యా (యత్) = పాశ్యా

తృణ ,, = తృణ్యా

ధూమ ,, = ధూమ్యా

వన - అన్ = వన్యా

హల ,, = హాల్యా, హాలము.

అంగార ,, = అంగార్యా, అంగారము.

వాత - యా, ఊల = వాత్యా, వాతూలము.

గో - త్రా (త్రల్) య = గోత్రా, గవ్యా (గో. 'గవ్' అగును)

శకట - యా = శకట్యా

రథ - యా (కట్యచ్) = రథ్యా, రథకట్యా

కేశ - యన్ (యఞ్) ఇకన్ (ఠక్) = కైశ్యము, కైశికము

ఖల - ఇనీ (ఇని) య = ఖలినీ (ఖలముల సమూహము) ఖల్యా

కుటుంబ ,, ,, = కుటుంబినీ (కుటుంబముల సమూహము)

(ఖ) కాశికాకారుఁడు సమూహార్థమున (౧) కమలాదిభ్యః ఖండచ్ ప్రత్యయో భవతి, (౨) నరకరితురంగాణాం స్కంధచ్ ప్రత్యయః (౩) పూర్వాదిభ్యః కాండప్రత్యయో భవతి అని మూఁడు వార్తికములను వ్రాసెను. దాని కుదాహరణము లీ క్రిందివిధమున నుండును.

కమలఖండము, పద్మినీఖండము, కుముదఖండము, కైరవిణీఖండము, మొ.

నరస్కంధము, కరిస్కంధము, తురంగస్కంధము, మొ.

పూర్వకాండము, తృణకాండము, కర్మకాండము, మొ.

౩౩౬. అది యీప్రదేశమునఁ గలదు. (తదస్మిన్నస్తీతి దేశే తన్నామ్ని) అను నర్థమున అణ్ (అణ్) ప్రత్యయము వచ్చును.

ఉదుంబర - అన్ = ఔదుంబరము (ఉదుంబరాః సంత్యస్మిన్ దేశే)

బదరీ - ,, = బాదరము (బదర్యః బదరీవృక్షాః సంత్యస్మిన్ దేశే)

౩౩౭. వానిచే నిష్పన్నమైనది. (తేన నిర్వృత్తమ్) అను నర్థమున 'అణ్' (అణ్) ప్రత్యయము వచ్చును.

కుశాంబ - అన్ = కౌశాంబనగరము, (కుశాంబేన నిర్వృత్తమ్) స్త్రీలింగమున కౌశాంబీ నగరీ.

౩౩౮. దానికి నివాసము, (తస్య నివాసః) దానికి సమీపమున నున్న, (తస్య అదూరభవః) అను నర్థములందు అణ్ (అణ్) ప్రత్యయము వచ్చును.

శిబి - అన్ = శైబము దేశము (శిబేః నివాసః)

విదిశా ,, = వైదిశము (విదిశాయాః అదూరభవః)

(క) జనపద వాచకములకుఁ బరమైనయెడల 'అణ్' ప్రత్యయము లోపించును. కావున నాదివృద్ధియు రాదు.

పంచాల - అన్ - పంచాలము (పంచాలుల నివాసమగు జనపదము)

ఆంధ్ర ,, ఆంధ్రము (ఆంధ్రుల నివాసమగు జనపదము)

పాంచాల, ఆంధ్ర, ఆదిపదములు దేశవాచకము లగుచో స్వార్థఅణ్ణంతములు. ఆంధ్రపదమే మొదటిది. ఐతరేయబ్రాహ్మణమున 'ఏతేఽంధ్రాః' అని కలదు.

(ఖ) పైని నుదాహృతము లగు నాలుగర్థములందును (తదస్మిన్నస్తీతి దేశే తన్నామ్ని, తేన నిర్వృత్తమ్, తస్య నివాసః, తస్య అదూరభవః) ఈ క్రింది శబ్దములకు ఈయ (ఛ) ప్రత్యయము వచ్చును.

సువర్ణ-ఈయ = సువర్ణీయము (సువర్ణస్య నివాసః, మొ)

| | | |
|---|---|---|
| అశ్వత్థ ,, = అశ్వత్థీయము. | ఆతప - ఈయ = ఆతపీయము. | అగ్ని - అగ్నీయము. |
| వృక్ష ,, = వృక్షీయము. | ఫల ,, = ఫలీయము. | అర్క - ఆర్కీయము. |
| శాక ,, = శాకీయము. | అరణ్య ,, = అరణ్యీయము. | శాలా - శాలీయము. |
| పలాశ ,, = పలాశీయము. | పర్ణ ,, = పర్ణీయము. | అనేక - అనేకీయము. |
| అశ్మన్ ,, = అశ్మీయము(అశ్మన్ యొక్క 'అన్' నకు లోపము) | గర్త ,, = గర్తీయము. | క్షుద్ర - క్షుద్రీయము. |
| | తృణ ,, = తృణీయము. | కితవ - కితవీయము. |
| | | అణక - అణకీయము. |

(గ) ఈ క్రింది శబ్దములకు ఈయ (ఛ) ప్రత్యయమునకు ముందు కకారాగమము వచ్చును. ప్రాతిపదికాంతనకారము లోపించును.

ఇక్షు + క్ + ఈయ = ఇక్షుకీయము. తక్షన్ + క్ + ఈయ = తక్షకీయము.
వేణు ,, ,, = వేణుకీయము. వేత్ర ,, ,, = వేత్రకీయము.
(రూ) వేత్రీయము.
కపోతి ,, ,, = కపోతికీయము. కాష్ఠ ,, ,, = కాష్ఠకీయము.

(ఘ) తేన నిర్వృత్తం (వానిచే నిష్పన్నమైనది) అను నర్థమున 'త్రి' శబ్దమునకు 'ఈయ' ప్రత్యయమును ముందు 'క'కారాగమమును వచ్చును.

త్రికీయము. (త్రిభిర్నిర్వృత్తం నగరం ఇత్యాది)

(ఙ) ఈ క్రింది శబ్దములకు 'తదస్మిన్ అస్తీతి దేశే తన్నామ్ని' అను నర్థమున నా యా ప్రత్యయములు వచ్చును.

అశ్మన్ - ర,క = అశ్మరము (రాళ్ళుగల ప్రదేశము) (నకారలోపము) అశ్మకము.
దర్భ ,, = దర్భరము.
శిఖా ,, = శిఖరము (ఆకారమునకు హ్రస్వము)
మీన ,, = మీనరము.
కదలీ- ఏయన్ = కాదలేయము.
అశోక ,, = ఆశోకేయము.
తమాల ,, = తామాలేయము.
శర్కరా - ఇకన్, ఇక,ఈయ, అకన్, అక,అన్ = శార్కరికము, శర్కరికము, శర్కరీయము, శార్కరకము, శర్కరకము, శార్కరము.
శిరీష - అకన్, ఇకన్, ఇక, శైరీషకము, శైరీషికము, శిరీషకము.
న్యగ్రోధ + ఇక, అక = న్యగ్రోధకము - న్యగ్రోధికము.
వేణు + క = వేణుకము.
తృణ + ఇల = తృణిలము.
పలాశ ,, అకన్ - పలాశిలము; పాలాశకము.
వన ,, వనిలము.
కాశ ,, కాశిలము.
వాస ,, వాసిలము (వాసము = పక్షి)
కర్దమ ,, కర్దమిలము.
కర్పూర ,, కర్పూరిలము.
కంటక ,, కంటకిలము.
బర్బర ,, బర్బరిలము (బర్బరులు మ్లేచ్ఛజాతీయులు)

(ఝ) ఈ క్రింది శబ్దములకు పై యర్థములందు 'స' ప్రత్యయము వచ్చును.

తృణ - స = తృణసము (గడ్డిగల ప్రదేశము మొ.)
సువర్ణ ,, = సువర్ణసము.
అర్ణస్ ,, = అర్ణసము (అర్ణస్‌యొక్క 'స' కారమునకు లోపము)
వర్ణ ,, = వర్ణసము.
వన ,, = వనసము.
పర్ణ ,, = పర్ణసము.
ఫల ,, = ఫలసము.

౩౨౯. దానినిఁ జదువువాఁడు లేక దాని నెఱుఁగువాఁడు (తదధీతే తద్వేద) అను నర్థమున అణ (అణ్) ప్రత్యయము వచ్చును.

వ్యాకరణ - అణ్ = వైయాకరణుఁడు (చూ. సూ. ౩౬౧)
నిగమ ,, = నైగములు.
ఛందస్ ,, = ఛాందసుఁడు.
త్రివిద్యా ,, = త్రైవిద్యుఁడు. (త్రివిద్యలనఁగా మూఁడు వేదములు; అవి చదివినవాఁడు త్రైవిద్యుఁడు; ఈ పదము 'త్రివేద' అను దానినుండి యేర్పడినదని భ్రమింప రాదు. కొన్నియెడల మూఁడు విద్యలు (వేదములే కాక) చదివిన వాఁడనియు నర్థము గలదు.) త్రివిద్యుఁడనియు రూపాంతరము.

(క) ఈ యర్థమున నీ క్రింది శబ్దములకు విశేషమును బరిశీలించునది.

న్యాయ — ఇకన్ (ఠక్) నైయాయికుఁడు (చూ. సూ. ౩౬౧)
లోకాయత ,, = లౌకాయతికుఁడు (రూ) లోకాయతికుఁడు; లోకాయతుఁడు (లోకాయత : పామరాళ్ళ. పంచదశీ)
పురాణ ,, = పౌరాణికుఁడు
ఇతిహాస ,, = ఐతిహాసికుఁడు
క్రమ అక (వున్) = క్రమకుఁడు
పద ,, = పదకుఁడు
శిక్షా ,, = శిక్షకుఁడు
సామ ,, = సామకుఁడు
మీమాంసా ,, = మీమాంసకుఁడు
ఉపనిషత్ ,, = ఉపనిషదకుఁడు
పునరుక్త ఇకన్ (ఠక్) = పౌనరుక్తికుఁడు
నిరుక్త ,, అణ్ = నైరుక్తికుఁడు; నైరుక్తుఁడు
నిమిత్త ,, ,, = నైమిత్తికుఁడు; నైమిత్తుఁడు.
జ్యోతిష ,, ,, = జ్యౌతిషికుఁడు (చూ. సూ. ౩౪౦ క) (రూ) జ్యోతిషికుఁడు; జ్యౌతిషుఁడు; జ్యోతిషుఁడు; జ్యోతిషుఁడు.
యజ్ఞ (యజ్ఞార్థమగు గ్రంథము) = యాజ్ఞికుఁడు
ధర్మ ,, = ధార్మికుఁడు
సంగ్రహ ,, = సాంగ్రహికుఁడు
పదక్రమ ,, = పాదక్రమికుఁడు
ఆయుర్వేద ,, = ఆయుర్వేదికుఁడు
ఆథర్వణ ,, = ఆథర్వణికుఁడు
ఆలంకార ,, = ఆలంకారికుఁడు
గణిత ,, = గాణితికుఁడు
ముహూర్త ,, అణ్ = మౌహూర్తికుఁడు; మౌహూర్తుఁడు.
తర్క ,, = తార్కికుఁడు

విశేష ,, = వైశేషికులు.
మంత్ర ,, = మాంత్రికుఁడు.
పదంపదం ,, = పదేపదికుఁడు (పద శబ్దమునకు ఏకారము నిపాతితము.)
బ్రాహ్మణ ,, = బ్రాహ్మణకుఁడు.
సంహితా ,, = సాంహితికుఁడు.
న్యాస ,, = నైయాసికుఁడు.
పంచరాత్ర,, అన్ = పాంచరాత్రికులు; పాంచరాత్రులు.
లక్షణ ,, = లాక్షణికుఁడు.
తంత్ర ,, = తాంత్రికుఁడు.
కుల ,, = కౌలికుఁడు (వామాచారుఁడు)
సర్వతంత్ర - అ = సర్వతంత్రుఁడు

(ఖ) సర్వవేద, చతుర్వేద, శబ్దములకు అ, యఞ్ (యఙ్) ప్రత్యయములు వచ్చును. 'యఞ్' ప్రత్యయము పరమగునేని ఉభయపదవృద్ధియగును.

సర్వవేద-అ,యన్ = సర్వవేదుఁడు, సార్వవైద్యుఁడు.
చతుర్వేద,, ,, = చతుర్వేదుఁడు, చాతుర్వైద్యుఁడు.

(గ) ద్వివేదిన్, త్రివేదిన్ ప్రభృతి శబ్దములు రెండు వేదములు చదివినవాఁడు, మూఁడు వేదములు చదివినవాఁడు, అను నర్థమున వాడుచున్నారు. ఈయర్థమున ౩౩౯సూత్రముచే 'అణ్' ప్రత్యయము వచ్చునేని ద్వైవేదుఁడు, త్రైవేదుఁడు మొ. రూపము లేర్పడును. అట్లే చతుర్వేదుఁడు అగునుగానీ చతుర్వేదిన్ కానేకాదు. (చూ. పై.) కావున విద (తెలిసికొను) ధాతువునకు తాచ్ఛీలిక 'ఇన్' ప్రత్యయము చేసి ద్వివేదిన్ అనఁగా రెండు తెలిసినవాఁడు, లక్షణచే రెండుఅనఁగా రెండు వేదములో రెండుశాస్త్రములో అనియర్థమును జెప్పుకొనవలెను. అట్లే త్రివేదిన్. ఈ యర్థమున చతుర్వేదిన్ అనియును నుండవచ్చును. (చూ. పుట ౧౩౬) ద్విశాస్త్రిన్, షట్శాస్త్రిన్ మొదలగు శబ్దములకును ఈ సూత్రముచే 'అణ్' ప్రత్యయమునుగాక ౪౩౭సూత్రముచే మత్వర్థీయమగు 'ఇన్' ప్రత్యయముచేసికొనవలయును.

(ఘ) వసంత, గ్రీష్మ, వర్షా, శరత్, శిశిర, హేమంతశబ్దములకుఁ దత్కాలమున నధ్యయనముసేయువాఁడు అను నర్థమున 'ఇకఞ్' ప్రత్యయము వచ్చును.

వసంత - ఇకన్ - వాసంతికుఁడు (వసంతకాలమునఁ జదువువాఁడు.)
(గ్రైష్మిక, వార్షిక, శారదిక, శైశిరిక, హైమంతిక శబ్దముల యర్థమూహ్యము.)

(ఙ) ఆఖ్యానవాచకములకు చదువుచున్నాఁడు అను నర్థమున 'ఇకఞ్' ప్రత్యయము వచ్చును.

వాసవదత్తా - ఇకన్ = వాసవదత్తికుఁడు (వాసవదత్తను జదువువాఁడు)
కాదంబరీ - ,, = కాదంబరికుఁడు.

౩౪౦. అధోనిర్దిష్టము లగు శబ్దములకుఁ దత్తదర్థములందు (అనఁగాఁ గలిగిన, పుట్టిన మొ) యథాసంభవముగాఁ దత్తత్ప్రత్యయములు వచ్చును.

(౬) ఇన్, ఉస్, అంత ప్రాతిపదికముల 'స' కారము తద్ధిత ప్రత్యయములు పరమగు నేని 'ష' కార మగును. 'మయ' ప్రత్యయము పరమగునేని రాదు. సంధిచే రేఫమగును.

జ్యోతిస్ - అన్ (అణ్) = జ్యౌతిషము (రూ) జ్యోతిషము.
చక్షుస్ - ,, ,, = చాక్షుషము (చక్షుషి భవః)
శ్రవణ ,, ,, = శ్రావణము ,,
ఉపనిషద్ ,, = ఔపనిషదము.
పార - ఈన (ఖ) = పారీణుఁడు, (పారమును బొందిన)
అవారపార ,, = అవారపారీణుఁడు.
అవార ,, = అవారీణుఁడు.
పారావార ,, = పారావారీణుఁడు.
అగ్ర - య, ఇయ, ఈయ = అగ్ర్యము, అగ్రియము, అగ్రీయము.
సముద్ర ,, = సముద్రియము.
అభ్ర ,, = అభ్రియము.
పుర - ఏయఞ్ = పౌరేయము.
వన ,, = వానేయము.
గిరి ,, = గైరేయము.
గ్రామ - య, ఈన, ఏయకఞ్ = గ్రామ్యుఁడు, గ్రామీణుఁడు, గ్రామేయకుఁడు.
గ్రీవా ,, = గ్రైవేయకము.
కుల ,, = కౌలేయకము (కుక్క)
కుక్షి ,, = కౌక్షేయకము (ఖడ్గము) కుక్షి (ఒఱ) యందు బద్ధమైనది.
దక్షిణా - త్యఞ్ (త్యక్) = దాక్షిణాత్యుఁడు (దక్షిణాయాం భవః)
పశ్చాత్ - యఞ్ (త్యక్) = పాశ్చాత్యుఁడు (పశ్చాద్భవః)
,, ఇమ = పశ్చిమము, ('ఆత్'నకు లోపము)
పురస్తాత్ - యఞ్ (త్యక్) = పౌరస్త్యుఁడు. ( ,, )
ఉపరిష్టాత్ - అఞ్ = ఔపరిష్టము. ( ,, )
దివ్ - య = దివ్యము.
శశ్వత్ - ఈయఞ్ (ఛఞ్) = శాశ్వతీయము.
,, - అఞ్ = శాశ్వతము.
,, - ఇకన్ (ఠఞ్) = శాశ్వతికము,
శతకుంభ - అన్ = శాతకౌంభము, (ఉభయపదవృద్ధి యగును. శాతకుంభ మను వ్యవహార మసాధువు)
ఇహ - త్య (త్యప్) = ఇహత్యుఁడు.
అత్ర ,, = అత్రత్యుఁడు.
తత్ర ,, = తత్రత్యులు.
కుత్ర ,, = కుత్రత్యుఁడు.
అరణ్య - అఞ్ (ణ) అకఞ్ (వుఞ్) = ఆరణ్యము, ఆరణ్యకము,
దూర - ఏత్య = దూరేత్యులు.
ఉత్తర - ఆహన్ (ఆహఞ్) = ఔత్తరాహులు.
నగర - అకన్ (వుఞ్) = నాగరకుఁడు, (చోరుఁడు, శిల్పి)
,, ఇకన్ (ఠఞ్) = నాగరికుఁడు, (నగరే భవః)

నగరీ - ఏయకఞ్ (ఢకఞ్) = నాగరేయకుఁడు. (నగరీపదము సంజ్ఞావాచకము)
అర్థ - య = అర్థ్యము.
పూర్వార్థ - ఇకఞ్; య = పౌర్వార్థికము, పూర్వార్థ్యము.
మధ్య - = మధ్యమము, (కాశికాకారుఁడు, మధ్యీయము, మధ్యమీయము, మాధ్యమము, అను రూపత్రయము నుదాహరించెను.)

మధ్యార్థముననే మధ్యమశబ్దము ప్రయుక్తమైయున్నది.
'సీ. మృగనాభి యలఁదను మృగరాజమధ్యమ'.

అగ్ర - ఇమ (డిమచ్) = అగ్రిమము.
ఆది ,, = ఆదిమము.
అంత ,, = అంతిమము.
పర్వత - ఈయ, అణ్ = పర్వతీయము, పార్వతము.

(ఖ) 'బహిస్' శబ్దమునకు అఞ్, యఞ్, ఈకఞ్, ప్రత్యయములు పైయర్థమున వచ్చును. యఞ్, ఈకఞ్ప్రత్యయములు పరమగుచో 'బహిస్'యొక్క 'ఇస్' నకు లోపము వచ్చును.

బహిస్ - అణ్ = బాహిరము (చూ. సూ. ౪౩).
,, యణ్ = బాహ్యము.
ఈకాణ్ = బాహీకము.
'వబయోరభేదః' అను న్యాయముచే బాహీకశబ్దమే వాహీకశబ్దమైనది.

౩౪౧. తన, మిఞ్, విఞ్ ప్రత్యయములు దక్క మిగిలిన తద్ధితప్రత్యయములును, స్త్రీప్రత్యయములును (ఆ, ఈ ప్రత్యయములు) బరమగునేని హలంత క్విబంతముల అంత్యాక్షరము తొల్లింటి ధాత్వంతాక్షరముగాఁ బరిణమించును.

త్వక్ - అణ్ = త్వాచ్ + అ = త్వాచము.
వాక్ ,, వాచ్ + అ = వాచము,
ప్రాక్ + య = ప్రాచ్యము అవాక్ + య = అవాచ్యము

౩౪౨. య, ఈన, ఈ, ప్రత్యయములు పరమగునేని ప్రత్యక్, (ప్రతి + అక్) ఉదక్ (ఉద్ + అక్) సమ్యక్ (సమి + అక్) సధ్ర్యక్ (సధ్రి + అక్) విష్వద్ర్యక్ విష్వద్రి + అక్ పదముల 'అక్' యొక్క 'అ'కారము ఈకారమగును. పై సూత్రముచే 'క'కారము చకార మగును.

ప్రతి + అక్ + య = ప్రతి + ఈచ్ + య = ప్రతీచ్యము
ఉద్ ,, ,, = ఉద్ + ఈచ్ ,, = ఉదీచ్యము

౩౪౩. కలిగిన, పుట్టిన మొదలగు నర్థములందు గహాదులకు ఈయ (ఛ) ప్రత్యయము వచ్చును. కొన్నింటి కంత్య సకారలోపమును, గొన్నింటికి 'ఈయ' ప్రత్యయము నకు ముందు 'క'కారాగమమును వచ్చును. 'వి'పూర్వక 'సమ' శబ్ద సకారము నకు షత్వము వచ్చును.

గహ - ఈయ = గహీయము (గహామనునది గ్రామము)
సమ ,, = సమీయము
వి, సమ ,, = విషమీయము
ఉత్తమ ,, = ఉత్తమీయము
అంగ ,, = అంగీయము.
ముఖతస్ ,, = ముఖతీయము (సకారలోపము)
పార్శ్వతస్ ,, = పార్శ్వతీయము
ఏకతస్ ,, = ఏకతీయము
జన - క్ ,, = జనకీయము
పర - ,, ,, = పరకీయము (రూ. పారక్యము. శ్లో. వరం స్వధర్మో విగుణః నపారక్యః స్వనుష్ఠిత :) మనుస్మృతి.
దేవ ,, ఈయ,అణ్= దేవకీయము, దైవము
మధ్య,, ఈయణ్ = మాధ్యీయము
వేణుకి ,, ,, = వేణుకీయము
వేత్ర ,, ,, = వేత్రకీయము
స్వ ,, ,, = స్వకీయము, స్వీయము (కకారాగమము వికల్పము) సౌవము.
రాజన్,, ,, = రాజకీయము (నకార లోపము)
పూర్వవృక్ష,, ,, = పూర్వవృక్షీయము
శుక్లపక్ష,, ,, = శుక్లపక్షీయము
ఇష్వగ్ర,, ,, = ఇష్వగ్రీయము (వ్రణము మొ)
సౌమిత్రి,, ,, = సౌమిత్రీయము
సమానగ్రామ- క్-ఈయ = సమాన గ్రామీయులు
ఏకవృక్ష ,, ,, = ఏకవృక్షీయము
హంస ,, ,, = హంసీయము
ఏకశాఖ ,, ,, = ఏకశాఖీయులు
అధమశాఖ ,, ,, = అధమశాఖీయులు
ఉత్తమశాఖ ,, ,, = ఉత్తమశాఖీయులు
అనంతర ,, ,, = అనంతరీయులు
ఉత్తర ,, ,, = ఉత్తరీయులు.
వాల్మీకి ,, ,, = వాల్మీకీయము.
మగధ ,, ,, = మగధీయుఁడు.

క) ఈ గహాదిగణ మాకృతిగణము. కావున సంస్కృతీయ, వంగీయ, స్వర్గీయ, నాటకీయ, ఆకాశీయ, సజాతీయ, విజాతీయాది శబ్దములు సిద్ధములు.

౮౮. దానికి హితమైనది (తస్మైహితమ్) అను నర్థమున ఈయ (ఛ) ప్రత్యయము వచ్చును.

వత్సీయము క్షీరము (వత్సాయ హితం)
అశ్వమేధీయము అశ్వము (అశ్వమేధాయ హితం)
గృహమేధీయము (గృహమేధినే హితం)

(ఖ) ఈ క్రింది శబ్దములకుఁ బై యర్థమున యథాసంభవముగాఁ బ్రత్యయములును రూపములును యథాప్రయుక్తముగా గ్రాహ్యములు.

దంత - య = దంత్యము.
కంఠ ,, = కంఠ్యము.
నాసికా ,, = నస్యము, ('నాసికా'కు 'నస్' ఆదేశము)
నాభి ,, = నాభ్యము.
బ్రహ్మన్ ,, = బ్రహ్మణ్యుఁడు.
రథ ,, = రథ్యా. (రథమునడచుటకుఁ దగిన విశాల మార్గము)
ఆత్మన్ - ఈన = ఆత్మనీనము. (ఆత్మకీయమువలె ఆత్మకీనము) అనియు నుండవచ్చును.
(చూ. సూ. ౩౮౫.)
విశ్వజన - ,, = విశ్వజనీనము.
సర్వ - అణ్, ఈయ = సార్వము, సర్వీయము.
సర్వజన - ఇకణ్, ఈన = సార్వజనికము, సర్వజనీనము.
మహాజన - ,, = మహాజనికము.
మాణవ ఈన = మాణవీనము.
గో - య = గవ్యము, (చూ. సూ. ౩౨౦)
హవిస్ - య = హవిష్యము. (చూ. సూ. ౩౮౦ ౯)
పంచజన - ఈన = పంచజనీనము.
శ్వన్ - య = శూన్యము, శున్యము (వకారమునకు ఊ, ఉ, వర్ణములు వచ్చును)
ఊధస్ - య (యత్ + నుక్) = ఊధన్యము (రూ) ఊధస్యము.
మాతృభోగ - ఈన = మాతృభోగీణము.
పితృభోగ ,, = పితృభోగీణము.
రాజభోగ ,, = రాజభోగీణము.
ఆచార్యభోగ ,, = ఆచార్యభోగీణము.
పశు - య = పశవ్యము.
శరు - ,, = శరవ్యము.

౩౮౭. ఆ, ఐ, ఔ, అను నచ్చులు తొలిహల్లులపైఁగానీ తొలి యక్కరములుగాఁగానీ కల ప్రాతిపదికములకుఁ 'గలిగిన, పుట్టిన' మొదలగు నర్థములందు 'ఈయ' ప్రత్యయము వచ్చును. ఇట్టివి వృద్ధప్రాతిపదికము లందురు.

శాలా - ఈయ = శాలీయుఁడు, (శాలాయాం భవః)
మాలా ,, = మాలీయము.
భాషా ,, = భాషీయము.
శాస్త్ర ,, = శాస్త్రీయము.
భారత ,, = భారతీయులు.
స్థాన ,, = స్థానీయులు.
ఆత్మన్ - ,, ఆత్మీయము (నకారలోపము, ఆత్మకీయము అనియుఁ గలదు.)
ఆత్మకీయములైన యా ప్తగణము (పారిజాతాపహరణము) పంచమాశ్వాసము ౬౮.

(క) రాష్ట్ర శబ్దమునకు 'ఇయ' వచ్చును
రాష్ట్రియులు. (రాష్ట్రియపదము పృషోదరాదిపాఠముచే సిద్ధము కావచ్చును.)

(ఖ) 'భరత' దేశస్థులు అను నర్థమున విశాలముగ 'భారతీయులు' అని వ్యవహరించుచున్నాము. 'భారత' (గ్రంథనామము) పదముపై భారతీయమగును. దానికి "భారతగ్రంథమునకు సంబంధించిన" అని యర్థమగును. "భారతీయ భా॥ రత్యము రావగొంఘుము" (భారతపద నిష్పత్తికి చూ. సూ. ౩౬౭ గ) కావున ౪౦౫ సూత్రముచే 'భరత' (దేశ) పదముపై స్వార్థమున 'అణ్' ప్రత్యయమును చేర్చిన 'భారత' పదము నిష్పన్నమగును. అప్పుడు 'భారతీయ' పదమునకు భరత దేశస్థులు అను నర్థము వచ్చును.

౩౮౬. 'కలిగిన, పుట్టిన' మొదలగు నర్థము లందు తదాదులకు 'ఈయ' ప్రత్యయమును, అందు గొన్నింటికి నితర ప్రత్యయములును వచ్చును. ఇతర ప్రత్యయములు పరమగునేని తదాదులకు నా యా యా దేశములును వచ్చును. రూపములీ క్రింది విధమున గ్రాహ్యములు.

(క) తదాదులు: తద్, యద్, ఏతద్, ఇదమ్, అదస్, కిమ్, త్వద్, యుష్మద్, భవద్, మద్, అస్మద్ శబ్దములు.

తద్ + ఈయ = తదీయము.
యద్ ,, = యదీయము.
ఏతద్ ,, = ఏతదీయము.
ఇదమ్ ,, = ఇదమీయము.
అదస్ ,, = అదసీయము.
కిం ,, = కిమీయము.
త్వద్ ,, = త్వదీయము, (రూ) తావకము, (తవక+అణ్) తావకీనము. (తవక + ఖఞ్)
యుష్మద్ ,, = యుష్మదీయము, (రూ) యౌష్మాకము (యుష్మాక+అణ్) యౌష్మాకీణము (యుష్మాక+ఖఞ్)
భవద్ ,, = భవదీయము, (రూ) భావత్కము (భవత్+ఠఞ్) భావతము, (భవత్+అణ్)
మద్ ,, = మదీయము, (రూ) మామకము (మమక+అణ్) మామకీనము, (మమక+ఖఞ్)
అస్మద్ ,, = అస్మదీయము, (రూ) ఆస్మాకము (అస్మాక+అణ్) ఆస్మాకీనము (అస్మాక+ఖఞ్)

(ఖ) తావకీయ మని ప్రయోగము గలదు.

మ॥ ... ... ... ... ... ... ... ... ...తావకీ
'య' గుణస్తోత్ర పరాఙ్ముఖత్వమున మా'యా' సంస్కృతిం గూలుచుక్. భాగవతము.

౩౮౭. నామధేయములకు వృద్ధసంజ్ఞ వికల్పము. వృద్ధప్రాతిపదికమైనపుడు 'ఈయ' (ఛ) ప్రత్యయము వచ్చును. వికల్పపక్షమున 'అణ్' ప్రత్యయము వచ్చును.

కాకతి - కాకతీయులు, కాకతులు.
దేవదత్త - దేవదత్తీయము, దైవదత్తము.
రామకృష్ణ - రామకృష్ణీయము, రామకృష్ణము.

(క) సూర్య, అగస్త్య, శబ్దములకు 'ఈయ' ప్రత్యయము పరమగుచో 'య' కార లోపము వచ్చును.

సూర్య + ఈయ = సూరీయము.

అగస్త్య + ,, = అగస్తీయము.

'అణ్' ప్రత్యయమును జేర్చినచో సౌర్యము, ఆగస్త్యము అను రూపములును నుండును.

(ఖ) ఏ, ఓ, వర్ణములు పదముయొక్క తొలిహల్లులపైఁగానీ తొలియక్కరములుగాఁగానీ కల దేశవాచక శబ్దములకుఁ బైయర్థమున ఈయ, అణ్, ప్రత్యయములు వచ్చును.

| | |
|---|---|
| కేరళ + ఈయ - అణ్ | కేరళీయులు; కైరళులు |
| నేపాళ ,, ,, | నేపాళీయులు; నైపాళులు |
| కోంకణ ,, ,, | కోంకణీయులు; కౌంకణులు |
| కోసల ,, ,, | కోసలీయుఁడు; కౌసలుఁడు |
| గోనర్ద ,, ,, | గోనర్దీయుఁడు; గౌనర్దుఁడు |

౩౮౯. కాలవాచకములకుఁ 'గలిగిన, పుట్టిన' మొదలగు నర్థములందు 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

| | | |
|---|---|---|
| దిన | ఇకణ్ | దైనికము |
| మాస | ,, | మాసికము |
| సంవత్సర | ,, | సాంవత్సరికము |
| షణ్మాస | ,, | షాణ్మాసికము |
| సాయంప్రాతస్ | ,, | సాయంప్రాతికము (సకారలోపము) |
| పునఃపునస్ | ,, | పౌనఃపునికము ,, |
| శర్వరీ | ,, | శార్వరికము |
| ఉషస్ | ,, | ఔషసికము |

కాల - ,, - కాలికము (రూ) కాల్యము, (చూ. సూ. ౩౭౮)

తత్కాల ,, తాత్కాలికము

అహన్ ,, ఆహ్నికము, (అహ్నా నిర్వృత్తం; హన్ యొక్క అకారమునకు లోపము)

అధునా ,, ఆధునికము

(క) శార్వరస్య తమసో నిషిద్ధయే (కాళిదాసు) అనుదితౌషసరాగా (భారవి) ప్రాభాతనీరజబంధుప్రభమైన చేలము, (భాగవతము) మాధ్యందినాయ సవనాయ మహర్షి సేవ్యాం (చంపూ రామాయణము) 'దైనందినము' ఇత్యాది 'ఇకణ్' ప్రత్యయములేని ప్రయోగములును గలవు.

(ఖ) తార్కికులు 'కాలీనపదము' నుపయోగింతురు. కాలికము అని యుండవలయును: కాలీన, శార్వరాది పదములన్నియును దుష్టములనియే ప్రామాణికులు వచింతురు; కొందఱు పృషోదరాదిగణ మాకృతిగణ మగుటచే నా గణమున వీనినిఁ జేర్చి సాధుత్వ మంగీకరింతురు.

(గ) ఈ క్రింది కాలవాచకములకుఁ, 'గలిగిన' 'పుట్టిన' మొదలగు నర్థములందు విశేషరూపములు యథాప్రయుక్తముగా నెఱుఁగునది.

వసంత - అకఞ్ - అఞ్ = వాసంతికము, వాసంతిము
గ్రీష్మ ,, ,, = గ్రైష్మికము, గ్రైష్మము
నిశా - ఇకఞ్ - అన్ = నైసికము, నైశము
ప్రదోష ,, ,, అక = ప్రాదోషికము, ప్రాదోషము, ప్రదోషకము
ప్రావృట్ - ఏణ్య - ఇక (ఠప్) = ప్రావృషేణ్యము, ప్రావృషికము (చూ. సూ. ౩౮౧)
వర్షా - ఉకన్ - వార్షుకము
హేమంత - అన్ = హైమంతము, హైమనము, (వికల్పముగా 'త' కార లోపము)
చిరం - తన (ట్యు+తుట్) = చిరంతనము
సాయం ,, = సాయంతనము
దోషా ,, = దోషాతనము
ఉషా ,, = ఉషాదనము
దివా ,, = దివాతనము
ప్రాక్ ,, = ప్రాక్తనము (౩౮౧ చే 'క' కారము చకారముగాదు)
అధునా ,, = అధునాతనము
అద్య ,, = అద్యతనము
అధస్ ,, = అధస్తనము
ప్రాతస్ ,, = ప్రాతస్తనము
ప్రాహ్ణే ,, = ప్రాహ్ణేతనము
ప్రగే ,, = ప్రగేతనము
ఇదానీం ,, = ఇదానీంతనుఁడు (ఇదంతనుఁడు అనియుఁ గలదు)
తదానీం ,, = తదానీంతనులు
పురా ,, = పురాతనము
సనా ,, = సనాతనము } సనా, సదా=నిత్యము 'సనత్' అని 'త' కారాంతము
సదా ,, = సదాతనము } మును గలదు.
హ్యస్ ,, - త్య (త్యప్) హ్యస్తనము, హ్యస్త్యము
శ్వస్ ,, ,, శ్వస్తనము, శ్వస్త్యము
పూర్వాహ్ణా - తన - ఇకన్, అక = పూర్వాహ్ణాతనము; పౌర్వాహ్ణికము; పూర్వాహ్ణకము
అపరాహ్ణ ,, ,, ,, = అపరాహ్ణతనము, ఆపరాహ్ణికము; అపరాహ్ణకము
చిరకాల - ఇక, ఈన = చిరకాలికము; చిరకాలీనము.
చిరరాత్రి - ,, = చిరరాత్రీణము.
చిర - త్న = చిరత్నము
పరుత్ ,, పరుత్త్నము (క్రిందటి యేటిది)
పరారి ,, పరారిత్నము (మునిి యేటిది)
సంధివేళా - అన్ = సాంధివేళము
సంధ్యా ,, = సాంధ్యము
అమావాస్యా ,, అక, అ = ఆమావాస్యము, అమావాస్యకము, అమావాస్యము
పౌర్ణమాసీ ,, = పౌర్ణమాసము

(క) 'సద్యస్' నకు 'తన, క' ప్రత్యయము వచ్చును. సద్యస్తనము, సద్యస్కము (చూ. సూ. ౩౧ ఖ)

సద్యస్తనము, సద్యస్కము. (చూ. సూ. ౩౧ ఖ)

౩౪౯. ఆ పౌర్ణమాసి యీ మాసమందు గలదు. (సా అస్మిన్ పౌర్ణమాసీ) అను నర్థమున సామాన్యముగా అన్ (అణ్) ప్రత్యయము వచ్చును.

వైశాఖీ - అన్ = వైశాఖము (విశాఖానక్షత్రయుక్త పూర్ణిమ గల మాసము)

పౌషీ - అన్ = పౌషము (పౌషీ పూర్ణిమ గల మాసము)

(క) ఈ క్రింది శబ్దముల విశేషమును గమనించునది.

ఆగ్రహాయణీ - ఇకన్ - ఆగ్రహాయణికము మాసము

ఫాల్గునీ ,, అన్ = ఫాల్గునికము, ఫాల్గునము

శ్రవణా ,, ,, = శ్రావణికము, శ్రావణము

కార్తికీ ,, ,, = కార్తికికము, కార్తికము

చైత్రీ ,, ,, = చైత్రికము, చైత్రము

౩౫౦. ఈకారాంత నక్షత్రవాచకపదములకు 'గలిగిన, పుట్టిన' (తత్ర జాతః, తత్ర భవః) మొదలగు నర్థములందు అ, అన్ ప్రత్యయములు బహుళముగా వచ్చును.

రోహిణీ - అ, అన్ = రోహిణుఁడు, రౌహిణుఁడు

రేవతీ - అ, ,, రేవతుఁడు, రైవతుఁడు

(క) ఫల్గునీ శబ్దమునకు 'అ' ప్రత్యయము

ఫల్గునీ - అ = ఫల్గునుఁడు (ఫాల్గునుఁడు, స్వార్థమున అన్)

౩౫౧. 'దానితోఁ దాఁటుచున్నాఁడు' (తరతి) అను నర్థమునఁ దృతీయాంతములకు ఇకన్ (ఠక్) ప్రత్యయము వచ్చును.

ఉడుప - ఇకన్ = ఔడుపికుఁడు (ఉడుపేన తరతి)

నౌ ,, నావికుఁడు

విమాన ,, వైమానికుఁడు

శకట ,, శాకటికుఁడు.

౩౫౨. దానితోఁ జరించుచున్నాఁడు. 'చరతి' అను నర్థమునఁ దృతీయాంతములకు 'ఇకన్' ప్రత్యయము వచ్చును.

శకట - ఇకన్ = శాకటికుఁడు (శకటేన చరతి)

విమాన ,, = వైమానికుఁడు

యాత్రా ,, = యాత్రికుఁడు-(యాత్రీకులు అసాధువు)

జంఘా ,, = జాంఘికుఁడు.

(క) అశ్వ, రథ, పాద, జాల, పర్ప శబ్దములకు ఇక (ఠన్) ప్రత్యయము వచ్చును.

అశ్వ - ఇక = అశ్వికుఁడు (ఆశ్వికులు. స్వార్థమున అన్)

రథ ,, = రథికుఁడు

పాద ,, = పదికుఁడు ('పాద'కు 'పద్' ఆదేశము)

జాల ,, = జాలికుఁడు

పర్ప ,, = పర్పికుఁడు (పర్పము = కుంటివారెక్కి చరించు సాధనము)

(ఖ) 'శ్వగణ' శబ్దమునకు ఇకణ్, ఇక, ప్రత్యయములు వచ్చును.

శ్వగణ - ఇకణ్, ఇక = శ్వాగణికుఁడు, శ్వగణికుఁడు.

౩౫౩. 'దోస్' శబ్దమునకును, ఇస్, ఉస్, త, కారాంతములకును, (చరతి) అను నర్థమునందు 'ఇకణ్' స్థానమున 'కణ్' ప్రత్యయము వచ్చును.

దోస్ - కణ్ = దౌష్కుఁడు (చూ. సూ. ౩౭) (దోషాచరతి)
సర్పిస్ ,, = సార్పిష్కుఁడు ( ,, ౩౮)
ధనుస్ ,, = ధానుష్కుఁడు ,,

(క) ఆశిస్, శబ్దమునకు 'కణ్' రాదు.

ఆశిషికుఁడు = (ఆశిషా చరతి) చూ. సూ. ౩౪౦. క.

౩౫౪. ద్వితీయాంత శబ్దములకుఁ 'జరించును' (చరతి) అను నర్థమున 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

ధర్మ - ఇకణ్ = ధార్మికుఁడు (ధర్మం చరతి)
అధర్మ ,, = ఆధర్మికుఁడు
కర్మన్ ,, = కార్మికుఁడు (నకారలోపము)

౩౫౫. సుస్నాతాదులకు అడుగుచున్నాఁడు (పృచ్ఛతి), పోవుచున్నాఁడు (గచ్ఛతి) అను నర్థములందు 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

సుస్నాత - ఇకణ్ = సౌస్నాతికుఁడు (నీవు సుస్నాతుఁడవా ? యని యడుగువాఁడు)
స్వాగత - ,, = స్వాగతికుఁడు (స్వాగతమును అడుగువాఁడు)
సుఖశయన- ,, = సౌఖశయనికుఁడు, సౌఖశాయనికుఁడు (సుఖశయనమా ? అని యడుగువాఁడు) (ఇట వికల్పముగా నుభయపదవృద్ధి)
సుఖనిద్రా ,, = సౌఖనిద్రికుఁడు.
సుఖశయ్యా ,, = సౌఖశయ్యికుఁడు
సుఖతపస్ ,, = సౌఖతపసికుఁడు
సుఖరాత్రి ,, = సౌఖరాత్రికుఁడు
సుఖదివస్ ,, = సౌఖదివసికుఁడు
కృతాంత ,, = కార్తాంతికుఁడు (కృతాంతునిఁగూర్చి చెప్పువాఁడు)
విభాషా ,, = వైభాషికులు (బౌద్ధమతస్థులలో నొక తెగవారు)
పరదార ,, = పారదారికుఁడు (పరదారలను గూర్చి పోవువాఁడు)
గురుతల్ప ,, = గౌరుతల్పికుఁడు (గురుతల్పగమనము సేయువాఁడు)
స్వస్తి ,, = సౌవస్తికుఁడు (స్వస్తియా ? యని యడుగువాఁడు)
సూత్రాంత ,, = సౌత్రాంతికుఁడు (సూత్రాంతము = సూత్రతాత్పర్యమును అడిగినవాఁడు; బౌద్ధమతస్థులలో నొక తెగవారు.)

౩౫౬. ఆ విధముగా నున్నాఁడు (వర్తతే) అను నర్థమున నీక్రింది పదములకు 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

ప్రతీప - ఇకన్ = ప్రాతీపికుఁడు (ప్రతీపేన వర్తతే)

ప్రతిలోమన్ ,, = ప్రాతిలోమికుఁడు (నకారలోపము)

అనులోమన్ ,, = ఆనులోమికుఁడు ,,

ప్రతికూల ,, = ప్రాతికూలికుఁడు (ప్రతికూలేన వర్తతే)

అనుకూల ,, = ఆనుకూలికుఁడు (అనుకూలేన ,, )

పరిపార్శ్వ ,, = పారిపార్శ్వికుఁడు (పరిపార్శ్వేన ,, )

పరిముఖ ,, = పారిముఖికుఁడు (పరిముఖేన ,, )

ఓజసా ,, = ఔజసికుఁడు (ఓజసా ,, )

సహసా ,, = సాహసికుఁడు (సహసా ,, )

అంభసా ,, = ఆంభసికము,(మత్స్యము) (అంభసా,, )

౩౫౭. అందు నియుక్తుఁడు (తత్ర నియుక్తః) అనునర్థమున 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

ద్వార - ఇకన్ = దౌవారికుఁడు. (చూ, సూ. ౩౨౧) (ద్వారే నియుక్తః)

నియోగ ,, = నైయోగికుఁడు.

సంధివిగ్రహ ,, = సాంధివిగ్రహికుఁడు.

విబోధ ,, = వైబోధికుఁడు (పహరావాఁడు)

(క) ప్రతిమానాటకమున దేవకులికుఁడు (పూజారి)(దేవకుల-ఇకణ్) అని ఆదివృద్ధిలేని రూపము ప్రయుక్తమైయున్నది. ఇట్లే మృచ్ఛకటికమున అధికరణికుఁడు (officer) (అధికరణ-ఇకణ్) అని ప్రయుక్తమై యున్నది. ఇట్టివి ౪౩౫. సూత్ర మతుబర్థక 'ఇక' ప్రత్యయముచే సాధింపవచ్చును.

౩౫౮. ఇది వీని శీలము (శీలం) అను నర్థమున ఇకణ్ ప్రత్యయము వచ్చును.

అపూప - ఇకన్= ఆపూపికుఁడు, (అపూపభక్షణం శీల మస్య)

వితండా ,, = వైతండికుఁడు (వితండావాదః ,, )

ధర్మ ,, = ధార్మికుఁడు, (ధర్మాచరణ మస్య శీలం)

(క) 'తపస్' శబ్దమునకు 'అణ్' ప్రత్యయము వచ్చును.

తపస్ + అన్ = తాపసుఁడు, (తపః అస్య శీలం)

చురా ,, = చౌరుఁడు (చురా ,, ,, )

బుభుక్షా+ ,, = బౌభుక్షుఁడు.

(ఖ) దానిని అమ్మువాఁడు (తస్యపణ్యాం) అను నర్థమున 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

అపూప - ఇకన్ = ఆపూపికుఁడు (అపూపము లమ్మువాఁడు)

పుస్తక ,, = పౌస్తికుఁడు

గ్రంథ ,, = గ్రాంథికుఁడు

౩౫౯. దానివలన జీవించుచున్నాఁడు. (వేతనాదిభ్యః జీవతి అను నర్థమున 'ఇకక్' ప్రత్యయము వచ్చును.

వేతన - ఇకక్ = వైతనికుఁడు, (వేతనేన జీవతి)

సంయాత్రా - ,, = సాంయాత్రికుఁడు (సంయాత్రయా = సముద్రయానేన జీవతి)

యాచనా ,, = యాచనికుఁడు.

జ్యోతిస్ ,, = జ్యౌతిష్కుఁడు (రూ) జ్యోతిష్కుఁడు. (చూ. సూ. ౭౫౩) జ్యోతిశ్శాస్త్రముచే జీవించువాఁడు.

ఆపణ ,, = ఆపణికుఁడు.

వితాల - ,, = వైతాలికుఁడు (వివిధః తాలః వితాలః, తేన జీవతి)

ప్రశ్న - ,, = ప్రాశ్నికుఁడు (ప్రశ్నలు చెప్పుచు జీవించువాఁడు.)

(క) ప్రశ్నమడుగువాఁడును 'ప్రాశ్నికుఁడు' అని ప్రయుక్తము. "అనువదతి చిరాద్గణకో యుక్త్యా సంచి త్ప్రాశ్నికేనోక్తం" కళావిలాసము.

(ఖ) ఈ క్రింది పదములకు ఇక, ఈయ, ప్రత్యయములు వచ్చును.

క్రయ - ఇక = క్రయికుఁడు, (క్రయేణ జీవతి)

విక్రయ ,, = విక్రయికుఁడు ,,

క్రయవిక్రయ ,, = క్రయవిక్రయికుఁడు ,,

ఆయుధ - ఈయ - ఇక = ఆయుధీయుఁడు, (ఆయుధేన జీవతి) ఆయుధికుఁడు.

౩౬౦. అది వాని శిల్పము (శిల్పం) అను నర్థమున 'ఇకక్' ప్రత్యయ మగును.

మృదంగ - ఇకక్ = మార్దంగికుఁడు.

వీణా - ,, = వైణికుఁడు.

వేణు - ,, = వైణవికుఁడు. (చూ. సూ. ౩౨౦)

వంశ - ,, = వాంశికుఁడు.

మురజ - ,, = మౌరజికుఁడు.

పణవ - ,, = పాణవికుఁడు.

౩౬౧. అది వాని ప్రహరణము (తదస్య ప్రహరణం) అను నర్థమున 'ఇకక్' ప్రత్యయము వచ్చును.

పరశ్వధ - ఇకక్ = పారశ్వధికుఁడు.

ధనుస్ ,, = ధానుష్కుఁడు (చూ. సూ. ౩౫౩)

(క) శక్తి, యష్టి, శబ్దములకు 'ఈకక్' ప్రత్యయము వచ్చును.

శాక్తీకుఁడు, యాష్టీకుఁడు.

(ఖ) జినేంద్రబుద్ధి దండ, ఈషా, పదములకును 'ఈకక్' ప్రత్యయమును జెప్పెనని గణరత్నమహోదధి.

దాండీకుఁడు, ఐషీకుఁడు.

(గ) ఏయాటయందు దేది ప్రహరణమో యా ప్రహరణవాచకమునకు 'అణ్' ప్రత్యయమును ఆదివృద్ధియు వచ్చును.

దండ - దాండము (దండః ప్రహరణ మస్యాం క్రీడాయాం)
ముష్టి - మౌష్టము (ముష్టిః ప్రహరణ మస్యాం క్రీడాయాం)
దాండక్రీడ = Hockey మొ.
మౌష్టక్రీడ = Boxing ,,

౩౮౨. తృతీయాంతములైన అక్షద్యూతాదులకు నిర్వృత్తము (నిష్పన్నము) అను నర్థమున 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

అక్షద్యూత - ఇకణ్ = ఆక్షద్యూతికము వైరము, (అక్షద్యూతేన నిష్పన్నం)
గతాగత ,, = గాతాగతికము.
యాతోపయాత ,, = యాతోపయాతికము.
అనుగత ,, = ఆనుగతికము.
గతానుగత ,, = గాతానుగతికము. సత్త్వ - ఇకణ్ = సాత్త్వికము.
వాచా ,, = వాచికము; అంగ ,, ఆంగికము.

(క) "గతానుగతికో లోకః న లోకః పరమార్థికః" అను నెడ "గతస్య అనుగతిః యస్య సః" అని వ్యధికరణబహువ్రీహి సెప్పుకొనవలెను.

(ఖ) భావప్రత్యయాంతశబ్దముల తుది 'అ'కారమునకు నిర్వృత్తార్థమున 'ఇమ' ప్రత్యయము వచ్చును.

పాక - ఇమ = పాకిమము (పాకేన నిర్వృత్తం)
త్యాగ ,, = త్యాగిమము (త్యాగేన ,, )

(గ) కృ, పచ, ధాతువులకు నిర్వృత్తార్థమున 'త్రిమ' ప్రత్యయము వచ్చును. 'త్రిమ' పరమగుచో 'పచ' యొక్క 'చ' కారము క కారమగును.

కృత్రిమము (కృత్వా నిర్వృత్తం)
పక్త్రిమము (పాకేన నిర్వృత్తం)
ఉప్త్రిమము (వాపేన నిర్వృత్తం) (చూ. సూ. ౨౪౨)

(ఘ) 'మధు' శబ్దమున కీయర్థమున 'ఈకణ్, ఈణ్, అకణ్' ప్రత్యయములు వచ్చును.

మధు + ఈకణ్ = మాధ్వీకము = మధునా నిర్వృత్తం (ఇప్పకల్లు)
,, ,, ఈణ్ = మాధ్వీ ,, ,,
,, ,, అకణ్ = మాధ్వకము. ,, ,,

౩౮౩. దానితో నాడుచున్నాఁడు, త్రవ్వుచున్నాఁడు, జయించుచున్నాఁడు, (తేన దీవ్యతి, ఖనతి, జితం) అను నర్థములందుఁ గరణవాచకమునకు 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

అక్ష - ఇకణ్ = ఆక్షికుఁడు (అక్షై ర్దీవ్యతి)
కుద్దాల ,, = కౌద్దాలికుఁడు (కుద్దాలేన ఖనతి)
(కందమూల కౌద్దాలికులైన నేమి ? పోతన్నగారు)

౩౬౪. అది దాని పరిమాణము (తదస్య పరిమాణం) అను నర్థమున 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

ప్రస్థ - ఇకణ్ = ప్రాస్థికము రాశి (ప్రస్థపరిమాణ మస్య)

౩౬౫. దానిచేఁ గొనఁబడినది. (తేన క్రీతం) అను నర్థమున 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

గోపుచ్ఛ - ఇకణ్ = గౌపుచ్ఛికము (గోపుచ్ఛేన క్రీతం)

౩౬౬. సంఖ్యావాచకములకుఁ గొనఁబడినది (తేన క్రీతం) అనునర్థమున 'క' ప్రత్యయము వచ్చును. నకారలోపమును వచ్చును.

పంచన్ - క = పంచకము (పంచభిః క్రీతం)
బహు - ,, = బహుకము (బహునా ,, )

(క) తి, శత్, వర్ణాంతములగు సంఖ్యావాచకములకు 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

సప్తతి - ఇకణ్ = సాప్తతికము (సప్తత్యా క్రీతం)
అశీతి - ,, = ఆశీతికము (అశీత్యా క్రీతం)
నవతి - ,, = నావతికము (నవత్యా క్రీతం)
చత్వారింశత్ - ఇకణ్ = చాత్వారింశత్కము
పంచాశత్ - ,, = పాంచాశత్కము
వింశతి, త్రింశత్ శబ్దముల అతి, అత్ లకు 'అక' ప్రత్యయము వచ్చును.
వింశకము, త్రింశకము.

(ఖ) శత శబ్దమునకు ఇక, య, ప్రత్యయములు వచ్చును.

శత - ఇక = శతికము (శతేన క్రీతం)
శత - య = శత్యము ,,

౩౬౭. దాని కిది ఫలము, లేక కారణము (ప్రయోజనం) అను నర్థమున 'ఇకణ్' ప్రత్యయ మగును.

అర్థ - ఇకణ్ = ఆర్థికము (అర్థము కారణముగా లేక ఫలముగాఁ గలది)
శాంతి - ,, = శాంతికము
పుష్టి - ,, = పౌష్టికము
మంగళ - ,, = మాంగళికము
సన్నిపాత - ,, = సాన్నిపాతికము
పరితోష - ,, = పారితోషికము

(క) ప్రయోజనార్థమునఁ గొన్ని శబ్దములకు 'అణ్' ప్రత్యయము వచ్చును.

శ్రద్ధా - అణ్ = శ్రాద్ధము (శ్రద్ధాప్రయోజనం అస్య కర్మణః) "శ్రద్ధయా దీయతే యస్మాత్ తస్మాత్ శ్రాద్ధం నిగద్యతే" అనియు నిర్వచనము గలదు.
చూడా - ,, = చౌడము (చూడాప్రయోజనం అస్య కర్మణః)
డలల కభేదము గాన చౌలకర్మ మనియు వ్యవహారము.

(ఖ) సభా ప్రయోజన మస్య సభికుఁడు అని ఆష్టే నిఘంటువు తెలుపుచున్నది. ఈ యర్థమున సాభికుఁడు గావలసి యున్నది. సభిక పదవ్యుత్పత్తిని గూర్చి చూ.సూ. ౪౩౮. (క)

(గ) 'ఈ యర్థమున కిది ప్రయోజనము;' 'ఈ యుద్ధమునకు వీరు యోద్ధలు' అను నర్థమున 'అణ్' ప్రత్యయము వచ్చును.

సుభద్రా - అణ్ = సౌభద్రము యుద్ధము (సుభద్రా ప్రయోజన మస్య సంగ్రామస్య)

భరత - ,, = భారతము భరతా (భరతవంశ్యాః) యోద్ధారః అస్య సంగ్రామస్య)

యుద్ధగ్రంథముల కభేదోపచారముచే భారతము గ్రంథము అగును.

౩౬౮. దాని కర్హుఁడు (తదర్హతి) అను నర్థమున 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

శ్వేతచ్ఛత్ర - ఇకణ్ = శ్వైతచ్ఛత్రికుఁడు, (శ్వేతచ్ఛత్ర మర్హతి)

భార - ,, = భారికుఁడు (భారం వోఢు మర్హతి)

సంక్రమ - ,, = సాంక్రామికము (సంక్రమ మర్హతి - ఉభయపదవృద్ధి)

(క) ఈ యర్థమున నీ క్రింది శబ్దములకుఁ బ్రత్యయములును రూపములును యథా ప్రయుక్తముగ గ్రాహ్యములు.

శిరశ్ఛేద - య = శీర్షచ్ఛేద్యుఁడు (శిరస్సను 'శీర్ష' ఆదేశము,

దండ - ,, = దండ్యుఁడు (దండ మర్హతి)

అర్ఘ ,, = అర్ఘ్యము. (అర్ఘ ,, )

వధ ,, = వధ్యుఁడు. (వధ ,, )

ఇభ ,, = ఇభ్యుఁడు. (ఇభ ,, )

ముసల ,, = ముసల్యుఁడు (ముసల ఘాతార్హుఁడు)

ఉదక ,, = ఉదక్యా (ముట్టుత - ఉదకస్నానార్హురాలు)

మధుపర్క ,, = మధుపర్క్యుఁడు (మధుపర్కార్హుఁడగు శ్రోత్రియుఁడు)

యుగ ,, = యుగ్యము (యుగము, కాఁడి దాని కర్హము)

కశా ,, = కశ్యము (కశాఘాతార్హము)

పితృదేవతా ,, = పితృదేవత్యము (పితృదేవతార్హము)

పరార్థ ,, = పరార్థ్యము (పరార్థమునకుఁ దగిన యనఁగా నున్నతశ్రేణికిఁ దగిన)

విరాగ - ఇకణ్ = వైరాగికుఁడు, వైరంగికుఁడు ('రాగ'కు 'రంగ' ఆదేశము.)

పాత్ర - ఇయ, య, = పాత్రియుఁడు; పాత్ర్యుఁడు.

యజ్ఞ ,, = యజ్ఞియము

ఋత్విక్ - ఈనణ్ = ఆర్త్విజీనుఁడు (చూ. సూ. ౩౪౧)

దక్షిణా - ఈయ - య = దక్షిణీయుఁడు, దక్షిణ్యుఁడు

౩౯౯. దానిని గాపాడుచున్నాఁడు 'రక్షతి' అనునర్థమున 'ఇకక్' ప్రత్యయము వచ్చును.

సమాజ - ఇకక్ = సామాజికుఁడు (సమాజం రక్షతి)
సంప్రదాయ ,, = సాంప్రదాయికుఁడు
కరుణా ,, = కారుణికుఁడు
ప్రమాణ ,, = ప్రామాణికులు
నిష్ఠా ,, = నైష్ఠికుఁడు

౩౭౦. అధ్యాత్మాదులకు "అందుఁ బుట్టిన" (తత్ర భవః) అను నర్థమున 'ఇకక్' ప్రత్యయము వచ్చును. అధ్యాత్మాది యాకృతిగణము.

అధ్యాత్మన్ - ఇకక్ = ఆధ్యాత్మికము (నకారలోప మగును.)
సంఘ - ,, = సాంఘికము
లోక - ,, = లౌకికము
యదృచ్ఛా - ,, = యాదృచ్ఛికము
విదేశ - ,, = వైదేశికుఁడు
సుప్త - ,, = సౌప్తికము
అర్థ - ,, = ఆర్థికము
స్థాన - ,, = స్థానికము
సంస్కృత - ,, = సాంస్కృతికము
అచ్ఛా - ,, = ఆచ్ఛికము
ఇచ్ఛా - ,, = ఐచ్ఛికము
క్వచిత్ - కన్ = క్వాచిత్కము (చూ. సూ. ౩౪౩)
కథంచిత్ - ,, = కాథంచిత్కము ,,
ఇహ - ఇకన్ = ఐహికము
అముత్ర - ,, = ఆముత్రికము
అయోధ్యా - ,, = ఆయోధ్యికుఁడు
పరత్ర - ,, = పారత్రికము
సర్వత్ర - ,, = సార్వత్రికము
ప్రతిస్వ - ,, = ప్రాతిస్వికము
అనుషంగ - ,, = ఆనుషంగికము

(క) ఈ క్రింది శబ్దములకు 'ఇకక్' పరమగునపుడు రూపములు యథాప్రయుక్తముగా గ్రాహ్యములు.

అకస్మాత్ - ఇకన్ = ఆకస్మికము, ప్రాయస్ - ఇకన్ = ప్రాయికము.
అదస్ ,, = ఆముష్మికము, ఉపాయ - ,, = ఔపయికము.

(ఖ) తెలిసికొనుచున్నాఁడు (జానాతి) అను నర్థమునను 'ఇకక్' కానవచ్చుచున్నది.

మర్మన్ + ఇకన్ = మార్మికుఁడు, (మర్మము నెఱుఁగువాఁడు)
శకున + ,, = శాకునికుఁడు (శకునము లెఱుఁగువాఁడు)

౩౭౧. ఈ క్రింది శబ్దములకు 'ఠక్' ప్రత్యయము పరమగునేని ఉభయపదవృద్ధి యగును.

ఇహలోక - ఇకన్ = ఐహలౌకికము
పరలోక ,, = పారలౌకికము
పంచభూత ,, = పాంచభౌతికము
అధిదైవ ,, = ఆధిదైవికము
అధిభూత ,, = ఆధిభౌతికము
ఊర్ధ్వదేహ ,, = ఔర్ధ్వదైహికము (రూ. ఔర్ధ్వదేహికము)
పూర్వదేహ ,, = పౌర్వదైహికము
సర్వలోక ,, = సార్వలౌకికము
ప్రయోగ ,, = ప్రాయోగికము
అనుసంవత్సర ,, = ఆనుసాంవత్సరికము. (అనుసంవత్సరం దీయతే)
పరిశ్రమ ,, = పారిశ్రామికము

(క) ఊర్ధ్వశబ్దార్థకముగ 'ఊర్ధ్వం'అనునవ్యయముకూడ గలదని గణరత్నమహోదధి.
ఔర్ధ్వందైహికము
ఔర్ధ్వందేహికము } - నియు నుండును

(ఖ) పరిశ్రమ పదము పురుషకారసాధ్యములును జీవనాధారములు నగు వృత్తులకు (Industries) బర్యాయపదముగా లోకవ్యవహారము గలదు.

(గ) సంఖ్యావాచకమునకు బరమైన 'వర్ష' శబ్దమునకు భూతకాలము ద్యోత్యమగుచో ఆదివృద్ధి వచ్చును. ('వ' యొక్క అకారమునకు)

ద్వి - వర్ష - ద్వివార్షికము. (ద్వివర్షే భూతం = రెండేండ్లలో జరిగినది.)
త్రి - ,, త్రివార్షికము. (త్రివర్షే ,, = మూఁడేండ్లలో జరిగినది.) మొ॥

(ఘ) భవిష్యదర్థము ద్యోత్యమగుచో సంఖ్యావాచకమునకే వృద్ధివచ్చును.

ద్వివర్ష - ద్వైవర్షికము (రెండేండ్లలోఁ గాఁదగినది.)
త్రివర్ష - త్రైవర్షికము (మూఁడేండ్లలో గాఁదగినది.) మొ॥

౩౭౨. కొన్ని శబ్దములకు స్వార్థమున 'ఠక్' ప్రత్యయము వచ్చును.

వికల్ప - ఇకన్ = వైకల్పికము
విభాష - ,, = వైభాషికము
ఉపవిభక్తి - ,, = ఔపవిభక్తికము
సంప్రతి - ,, = సాంప్రతికము
మధ్యమ - ,, = మాధ్యమికము
ముక్తా - ,, = మౌక్తికము
కపట - ,, = కాపటికుఁడు; (కపటకాపటికుఁడనియు మృచ్ఛకటికమునఁ బ్రయోగము గలదు.)
లలాట - ,, = లాలాటికము. (శీర్ణపటీరపంక లాలాటికమై - మను)

(క) 'కణ' శబ్దమున కాదివృద్ధి గానరాదు.

కణ - ఇకన్ = కణికము

(ఖ) ౩౮౭ సూత్రముచే నామధేయములకు వృద్ధసంజ్ఞ వికల్పముగాన నీ సూత్రముచే 'అకణ్' ప్రత్యయమును, ౩౭౦ సూత్రముచే 'ఇకణ్' ప్రత్యయమును వచ్చును.

ఆయోధ్యకుఁడు; ఆయోధ్యికుఁడు.

(గ) "స్వార్థికాశ్చ ప్రకృతితో లింగవచనా న్యతివర్తంతే" అనున్యాయముచే ముక్తాశబ్దము స్త్రీలింగమైనను మౌక్తికము నపుంసకమయ్యెను.

౩౨౩. వృద్ధప్రాతిపదికములగు యకారోపధగల పత్తనవాచకములకును, పురశబ్దాంత పత్తన వాచకములకును, రేఫ ముపధగాఁగల దేశవాచకములకును, ఈకా రాంత దేశవాచకములకును కలిగిన, పుట్టిన, అనునర్థమున 'అకణ్' ప్రత్యయము వచ్చును.

| | | | |
|---|---|---|---|
| యకారోపధకములు- | సాంకాశ్య | అకణ్ | = సాంకాశ్యకుఁడు |
| పురశబ్దాంతము- | కాంచీపుర | ,, | = కాంచీపురకుఁడు |
| రేఫ ముపధగాఁగల పదములు- | పాటలీపుత్ర | ,, | = పాటలీపుత్రకుఁడు |
| | కాశ్మీర | ,, | = కాశ్మీరకుఁడు |
| | సౌవీర | ,, | = సౌవీరకుఁడు |
| | సౌరాష్ట్ర | ,, | = సౌరాష్ట్రకుఁడు |
| | గాంధార | ,, | = గాంధారకుఁడు |
| | ఆంధ్ర | ,, | = ఆంధ్రకులు. |
| | నైజాంరాష్ట్ర | ,, | = నైజాంరాష్ట్రకుఁడు |
| ఈకారాంతములు | కాశీ | ,, | = కాశకుఁడు |
| | వారణాసీ | ,, | = వారణాసకుఁడు |
| | ద్వారావతీ | ,, | = ద్వారావతకుఁడు |

ఇవ్వన్నియు పత్తన, దేశ, వాచకములును వృద్ధప్రాతిపదికములును.

(క) ఈ క్రింది పట్టణ వాచకములకును, పై యర్థమున 'అకణ్' వచ్చును.

| | | |
|---|---|---|
| విదేహా - | అకణ్ | = వైదేహకుఁడు |
| రాజగృహా | ,, | = రాజగృహకుఁడు |
| ఉజ్జయనీ | ,, | = ఔజ్జయనకుఁడు |
| దక్షిణాపథ | ,, | = దాక్షిణాపథకుఁడు |
| సాకేత | ,, | = సాకేతకుఁడు |

(ఖ) ఈ క్రింది దేశవాచకములకును 'అకఞ్' వచ్చును.

| | | | |
|---|---|---|---|
| కర్ణాట | - అకఞ్ - | కార్ణాటకులు | |
| ద్రవిడ - | ,, | ద్రావిడకులు | |
| ఘూర్జర - | ,, | ఘూర్జరకులు | |
| అంగ - | ,, | ఆంగకులు | |
| వంగ | ,, | వాంగకులు | |
| కళింగ | ,, | కాళింగకులు | |
| ఉత్కల | ,, | ఔత్కలకులు. | |

పంచాల - పాంచాలకులు.
దేశదేశీయుల కభేదోపచారముచే కర్ణాటులు, ఘూర్జరులు అనియుఁ జెప్పవచ్చును.
గహాదిగణ మాకృతిగణమగుటచే వంగీయాది పదములును సాధువులే యగును.

౩౨౮. అతఁడు వానికి సేవ్యుఁడు (సోఽస్యభక్తిః-భజ్యతే సేవ్యతే ఇతి భక్తిః) అను నర్థమున సామాన్యముగా 'అణ్' ప్రత్యయము వచ్చును.

శివ - అణ్ = శైవుఁడు (అస్యశివః భక్తిః సేవ్యః)
విష్ణు - ,, = వైష్ణవుఁడు (,, విష్ణు ,, ,, )
శక్తి - ,, = శాక్తుఁడు ( ,, శక్తిః ,, ,, )

(క) శాక్తికుఁడనియుఁ బ్రయోగము గలదు.

శ్లో. రసవాదే తు విత్తాశా, మోక్షాశా శాక్తికే మతే
దత్తపుత్రే చ పుత్రాశా త్రిస ఏతా నిరర్థికాః.

(ఖ) 'శివః భగవాన్ అస్య భక్తిః' అను నర్థమున 'శివభాగవతుఁడు' అని యగును. ఇట 'అణ్' ప్రత్యయము పరముకాఁగా భగవచ్ఛబ్దమునకు మాత్రమే వృద్ధి వచ్చును. ఇట్లే 'దేవీ భగవతీ భక్తిః అస్య' అను నర్థమున 'దేవీభాగవతుఁడు' అగును. సముదాయమునకుఁ దద్ధితప్రత్యయము వచ్చుటచే సముదాయమునందలి యాదిపదమునకే వృద్ధిరావలసియున్నను 'పరమగార్గ్యస్య అపత్యంపుమాన్ పరమగార్గ్యాయణః' అని భాష్యకారుఁడు ప్రథమపదమున కాదివృద్ధినిఁ జేయక తావన్మాత్రమునకే వృద్ధిచేయుటచే శివభాగవత, దేవీభాగవత బ్రహ్మసామాజిక, అనుస్వార, దేవనాగర, సమకాలిక, ద్వాదశవార్షిక, శతవార్షిక, స్వర్గపాథేయాది శబ్దములు నిర్దుష్టములు.

(గ) చిత్తము లేనివానికిని, దేశకాలభిన్నవాచకములకును 'ఇకక్' ప్రత్యయము వచ్చును.

అపూప - ఇకక్ = ఆపూపికుఁడు (అపూపః అస్య భక్తిః) (చిత్తము లేనిది)
పాయస - ,, = పాయసికుఁడు (పాయసం ,, ,, ) ,,
అపూపములను పాయసమును సేవించువాఁడని యర్థము.

(ఘ) చిత్తము గలవానికిని దేశకాలవాచకములకును 'అణ్' ప్రత్యయమే వచ్చును.

దేవదత్త + అణ్ = దైవదత్తుఁడు (దేవదత్తః అస్య భక్తిః)
అంగ + ,, = ఆంగుఁడు (అంగః ,, ,, )
గ్రీష్మ + ,, = గ్రైష్మూఁడు (గ్రీష్మః ,, ,, )

(ఙ) ఈ యర్థమున మహారాజ శబ్దమునకు 'ఇకణ్' ప్రత్యయమును, వాసుదేవ, అర్జున, శబ్దములకు 'అకణ్' ప్రత్యయమును నగును.

మహారాజ - ఇకణ్ = మాహారాజికుఁడు (మాహారాజః అస్య భక్తిః)
వాసుదేవ - అకణ్ = వాసుదేవకుఁడు (వాసుదేవః అస్య భక్తిః)
అర్జున - ,, = ఆర్జునకుఁడు (అర్జునః ,, ,, )

౩౭౫. దిగాది శబ్దములకు 'నందుఁ బుట్టిన' (తత్ర భవః) అను నర్థమున 'య' ప్రత్యయము వచ్చును. (చూ. సూ. ౩౭౧)

దిక్ - య = దిశ్ - య = దిశ్యము
వంశ - ,, = వంశ్యుఁడు; రాజవంశ్యుఁడు
దేశ - ,, = దేశ్యము
పథిన్- ,, = పథ్యము; (నకారలోపము)
వర్గ - ,, = వర్గ్యము
పక్ష - ,, = పక్ష్యము
రహస్ ,, = రహస్యము
అంత- ,, = అంత్యము
ఆది - ,, = ఆద్యము
జఘన ,, = జఘన్యము
ముఖ - ,, = ముఖ్యము
బీజ - య = బీజ్యుఁడు
మాఘ- ,, = మాఘ్యము
ఆకాశ ,, = ఆకాశ్యము (రూ) ఆకాశీయము
వేళ - ,, = వేళ్యా (వేళానేపథ్యం, వేళ్యాగృహం వా తత్రభవా వేళ్యా)
పూర్వ- ,, = పూర్వ్యము
కాల - ,, = కాల్యము
అకాల- ,, = అకాల్యము
సజాతి- ,, = సజాత్యము
విజాతి- ,, = విజాత్యము
చళుక- ,, = చళుక్యుఁడు

స్వార్థమున 'అణ్' ప్రత్యయము చేయఁగా "చాళుక్యుఁడు" అని అగును. ఈవంశ పూర్వపురుషుఁడు బ్రహ్మ యొక్క చళుకమున బుట్టెనఁట. చుళుక చళుక శబ్దములు పర్యాయములు. చుళుక్యపదమును గలదు.

యూథ - ,, యూథ్యము
సాక్షిన్ - ,, సాక్ష్యము. (నకారలోపము)
గణ - ,, గణ్యుఁడు
పూగ - ,, పూగ్యుఁడు

(క) ఈ క్రింది పదములకు 'యఞ్' ప్రత్యయము వచ్చును.

అనువంశ - యఞ్, = ఆనువంశ్యుఁడు
పరిముఖ ,, = పారిముఖ్యుఁడు (సేవకుఁడు; ప్రభువును నేవైపు మొగమున్న నావైపుతిరిగి సేవించువాఁడు )

(ఖ) పక్షీయ, వంశీయ, దేశీయ, స్వదేశీయ, విదేశీయ, పరదేశీయ, గోత్రేయ, (ఆత్రేయ గోత్రేయుఁడై; వసుచరిత్రము) వంగీయ, ఆంగ్లేయ, స్వర్గీయ, ఆది పదములు వ్యవహారమునఁ గానవచ్చుచున్నవి. ఇందుఁ గొన్ని భిన్నార్థమున సాధువులుగానీ యీ యర్థమునఁ గావు. కొన్ని యసాధువులు. కానీ కొందఱు పృషోదరాది యాకృతిగణ మగుట దానియందుఁబఠించి సాధుత్వ మంగీకరింతురు.

(గ) వర్గపద మంతమందుఁగల ప్రాతిపదికమునకు య, ఈయ, ఈన ప్రత్యయములు వచ్చును.

మద్వర్గ - య - ఈయ - ఈన = మద్వర్గ్యము, మద్వర్గీయము, మద్వర్గీణము

(ఘ) వర్గాంత ప్రాతిపదికమునకు 'వర్ణము' అను నర్థమున 'ఈయ' ప్రత్యయము వచ్చును.

కవర్గీయము వర్ణము; చవర్గీయము వర్ణము

(ఙ) 'వంశ్యావళీ' అనవలసియుండఁగా 'వంశావళీ' అని వ్యవహారము గానవచ్చుచున్నది అట్టిచో 'వంశ' శబ్దమున కభేదోపచారముచే వంశ్యార్థము చెప్పుకొనవలెను.

3౭౬. శరీరావయవవాచకములకు 'య' ప్రత్యయము వచ్చును.

దంత - య = దంత్యము మూర్ధన్ - య = మూర్ధన్యము

కంఠ - ,, = కంఠ్యము స్తన ,, = స్తన్యము

(క) ఈ క్రింది శబ్దములకు 'అలంకారము' అను నర్థమున విశేషమును బఠింపుచునది.

గ్రీవా - ఏయఞ్ - అఞ్ = గ్రైవేయము, గ్రైవము

అంగులీ-ఈయ = అంగులీయము

కర్ణ - ఇకా (ఠన్) = కర్ణికా

లలాట- ,- = లలాటికా (లాలాటికా పద మసాధువు)

(ఖ) అంగుళీయకము, గ్రైవేయకము అన్నపుడు స్వార్థమున 'క' ప్రత్యయము.

(గ) 'గాత్రికా, శీర్షికా, కంఠికా' అనియును రూపములు గలవు.

(ఘ) శిరోఽలంకార మను నర్థమున 'శిరస్' నకు 'య'కారాది ప్రత్యయము పరమగునేని 'శీర్షన్' ఆదేశము వచ్చును.

శీర్షణ్యము (శిరోలంకారము)

(ఙ) కేశార్థమున 'శిరస్' నకు 'శీర్షన్' ఆదేశము వికల్పము.

శీర్షణ్యములు, శిరస్యములు, (కేశములు)

(చ) మరియును 'శిరస్' శబ్దమునకు 'శీర్ష' ఆదేశము వచ్చును. దానివలన శీర్షము, శీర్షికా ఇత్యాదిరూపము లగును.

౩౭౭. దాని నుండి వచ్చిన (తతః ఆగతః) అను నర్థమున 'అణ్' ప్రత్యయము వచ్చును.

దేవదత్త - అణ్ = దైవదత్తము

కుతఃకుతః - ,, = కౌతస్కుతుఁడు (ఎక్కడెక్కడినుండియో వచ్చినవాఁడు.)

(క) ఋకారాంత శబ్దములకు పైయర్థమున 'కఞ్' ప్రత్యయము వచ్చును.

భ్రాతృ - కఞ్ (ఠఞ్) = భ్రాతృకము

మాతృ - ,, ,, = మాతృకము

(ఖ) ఈ క్రింది శబ్దములకుఁ బైయర్థమున విశేషమును బరిశీలించునది.

ఉపాధ్యాయ - అకఞ్ = ఔపాధ్యాయకము (ఉపాధ్యాయా దాగతం)

పితామహ - అకఞ్ = పైతామహకము

సగర - ,, = సాగరకము (సాగరికా, స్త్రీలింగము)

క్రమ - ఇక = క్రమికము.

పితృ - య, కఞ్ = పిత్ర్యము (చూ. సూ. ౩౨౦) పైతృకము

౩౭౮. నఞ్ పూర్వక శుచి, కుశల, నిపుణ, శబ్దములకుఁ బైయర్థమున 'అణ్' ప్రత్యయము వచ్చును. వికల్పముగా నుభయపదవృద్ధివచ్చును. వికల్పపక్షమున ద్వితీయపదమునకు మాత్రము వృద్ధి వచ్చును.

అశుచి - అణ్ = ఆశౌచము, అశౌచము (అశుచినుండి వచ్చిన)

అకుశల - ,, = ఆకౌశలము, అకౌశలము

అనిపుణ- ,, = ఆనైపుణము, అనైపుణము

౩౭౯. దాని నుద్దేశించి చేయఁబడిన గ్రంథము (అధికృత్య కృతే గ్రంథే) అను నర్థమున 'అణ్' ప్రత్యయము వచ్చును.

భరత - అణ్ = భారతము (భరతా నధికృత్య కృతం కావ్యం)

భగవత్ ,, = భాగవతము (భగవంత మధికృత్య ,, )

శకుంతలా,, = శాకుంతలము (శకుంతలా ,, ,, నాటకం)

'జ్యోతిస్' శబ్దమునకు ఈ యర్థమున 'అణ్' ప్రత్యయము పరమగుచో ఆది వృద్ధి వికల్పము.

జ్యోతిస్ - అణ్ = జ్యౌతిషము (రూ) జ్యోతిషము (జ్యోతీంషి అధికృత్య కృతః గ్రంథః)

(క) పై యర్థమున ద్వంద్వసమాసములకు 'ఈయ' ప్రత్యయము వచ్చును.

కిరాతార్జునీయము, విక్రమోర్వశీయము, రాఘవ పాండవీయము

(ఖ) దేవాసురశబ్దమునకు 'ఈయ' ప్రత్యయము రాదు. 'అణ్' ప్రత్యయము వచ్చును.

దేవాసుర - అణ్ = దైవాసురము (దేవాసురా నధికృత్య కృతం కావ్యం.)

(౫) 'ఈయ' ప్రత్యయమును 'అణ్' ప్రత్యయమును రాని ప్రయోగములు పెక్కులు గలవు ఇట్టిచో(౧)గొన్ని యెడల మొదటమధ్యమ పదలోపిసమాసమును జెప్పి పిమ్మట నభేదోపచారమును జెప్పవచ్చును. 'మాళవికాగ్నిమిత్రము మొ॥ (౨) కొన్ని యెడల నభేదోపచారమును మాత్రమే చెప్పవచ్చును. 'అవిమారకము' మొ. ఇట్టిచో మృచ్ఛకటికా, శకుంతలా ప్రభృతి, దీర్ఘాంతశబ్దములకు హ్రస్వమును వచ్చును, ఈ శబ్దములన్నియు కావ్యము నాటకము అను నపుంసక శబ్దములకు విశేషణములగుటచేసంస్కృతమున నపుంసకములుగానేయుండును. నాటికా, కృతి శబ్దములకు విశేషణము లగుటచే ప్రియదర్శికా, కర్ణసుందరీ, ఇత్యాదులు స్త్రీలింగములుగా నేయుండును. చౌరపంచాశికా (చౌరసురతస్య పంచాశికా) ఉపదేశసాహస్రీ (ఉపదేశానాం సాహస్రీ) ఇత్యాదులును అభేదోపచారముచే స్త్రీ లింగములుగానే యుండును. (చూ. సూ. ౪౦౨ ఖ.)

మాళవికాగ్నిమిత్రము = మాళవికయాసహితః అగ్నిమిత్రః - మాళవికాగ్నిమిత్రః - సఏవ అభేదోపచారాత్ మాళవికాగ్నిమిత్రమ్ (నాటకమ్)

మాలతీ మాధవము = (మాలత్యాసహితః మాధవః మాలతీమాధవః; సఏవ అభేదోపచారాత్ మాలతీ మాధవం నాటకం)

ముద్రారాక్షసము = (ముద్రయా గృహీతః రాక్షసః సఏవ అభేదోపచారాత్ ముద్రారాక్షసం నాటకం.)

అభిజ్ఞాన శకుంతలము = (అభిజ్ఞానేన స్మృతా శకుంతలా యస్మిన్ తత్ నాటకం)

మృచ్ఛకటికము = (మృన్నిర్మితా శకటికా యస్మిన్ తత్ నాటకం)

అవిమారకము = అభేదోపచారాత్

ప్రసన్న రాఘవము = ( ,, )

రఘువంశము = ( ,, )

కుమారసంభవము = ( ,, )

పంచాంగము = ( ,, )

మాళవికాగ్నిమిత్రము మొదలగు నభేదోపచార స్థలములందును బహు వ్రీహిని జెప్పవచ్చును.

మాళవికయాసహితః అగ్నిమిత్రః యస్మిన్ తత్ నాటకం.

మాలత్యాసహితః మాధవః ,, ,, ,,

ముద్రయా గృహీతః రాక్షసః ,, ,, ,,

లేక యీపై యుదాహరణ స్థలములందన్నిటను ౪౪౬ సూత్రముచే 'అ' ప్రత్యయము చెప్పకొనవచ్చును.

మాళవికాగ్నిమిత్రౌ అస్మిన్ నాటకేస్త ఇతి మాళవికాగ్నిమిత్రము.

అవిమారకః ,, ,, అస్తి ఇతి అవిమారకము

రఘువంశః ,, (కావ్యే) ,, ,, రఘువంశము. మొ॥

మృచ్ఛకటికా ,, (నాటకే) ,, ,, మృచ్ఛకటికము.

(ఘ) సుందరీనందౌ అధికృత్య కృతో గ్రంథః అను నర్థమున ద్వంద్వసమాసమగుటఁ "గిరాతార్జునీయము" అన్నట్లు "సుందరీనందీయము" అని కావలసియున్నది. అశ్వఘోషుఁడు 'సౌందరనందము' అని ప్రౌఢముగాఁ బ్రయోగించెను; 'సుందర్యాః అయం సౌందరః, సౌందరశ్చ అసౌ నందః సౌందరనందః, తమధి కృత్య కృతో గ్రంథః' అని విగ్రహమును జెప్పుకొందుమేని "సుందరీనందుల చరిత్రము' అని యర్థము రాక కేవలము సుందరీవశగతుఁ డగు నందుని చరిత్రము అని అర్థమగును. అప్పుడును సౌందరనందపదము వృద్ధప్రాతిపదికముగాన నిందలి (చ) సూత్రముచే "సౌందరనందీయము" కావలసియున్నది. అయినను రఘు వంశాది శబ్దములవలె అభేదోపచారమువలన సౌందరనందము అను పదము సిద్ధించును. సుందరనందస్య ఇదం 'సౌందరనందము' అనియును గొందఱు చెప్పు దురు. కాని 'నందుఁడు' అను సంజ్ఞయుండును; కానీ 'సుందరనందుఁడు' అను సంజ్ఞయుండదు.

(జ) ఆఖ్యాయికా వాచకములకు 'అణ్' ప్రత్యయము బహుళముగా లోపించును. ఇవి యట్లు స్త్రీలింగములుగానే యుండును.

వాసవదత్తా (వాసవదత్తా మధికృత్య కృతా ఆఖ్యాయికా)
అవంతిసుందరీ (అవంతీసుందరీ ,, ,, ,, )
కాదంబరీ (కాదంబరీ ,, ,, ,, )
ఉదయసుందరీ (ఉదయసుందరీ ,, ,, ,, )

(చ) ఈ యర్థమున వృద్ధప్రాతిపదికములకు 'ఈయ' ప్రత్యయము వచ్చును.

శారీరకీయము. (శారీరకం జీవాత్మాన మధికృత్య కృతో గ్రంథః)

శారీరకభాష్యము అని వ్యవహారము గలదు. అది అభేదోపచారసిద్ధము.

(ఛ) పై యర్థమున నామధేయములకు వృద్ధిసంజ్ఞ గలదు గాన వానికి 'ఈయ' ప్రత్యయము వచ్చును.

ప్రతాపరుద్రీయము, నరసభూపాలీయము, భోజరాజీయము, పోతరాజీయము, వాసిరెడ్డీయము. మొ

(జ) శిశుక్రంద, యమసభ, ఇంద్రజననాది పదములకుఁ బైయర్థమున 'ఈయ' ప్రత్యయము వచ్చును. 'సభ' శబ్దము నపుంసకముగా నిపాతితము. ఇంద్రజననాది ఆకృతిగణము.

శిశుక్రందీయము, యమసభీయము, ఇంద్రజననీయము–ఆకృతిగణ మగుటవలన విరుద్ధభోజనీయము మొ.

(ఝ) ఈ కాలమునఁ బైనియమములు పాటింపక ఖడ్గతిక్కన, తొలకరి, పువ్వుల తోట, పండ్లగంప, ఇత్యాది విధమునను గ్రంథనామములను జేయుచున్నారు.

(ఞ) పై (జ) లోని 'ఆఖ్యాయికా' శబ్దమునకు సామాన్యముగా 'బురాణ ప్రసిద్ధకథ' అను నర్థమును జెప్పి యట్టి కథాభాగముగల నాటక కావ్యవాచకములకును, 'అణ్' లోపము గొందఱు జెప్పుదురు. కుందమాలా (నాటకము), ప్రతిమా (నాటకము). దీనినిఁబట్టి అభిజ్ఞానశకుంతలా (నాటకము) అని యుండవచ్చును. మరియు ప్రియదర్శికా, కర్ణసుందరీ, చౌరపంచాశికా, ఉపదేశసాహస్రీ, మొదలగునవి యీ వ్యాఖ్యానముచేతఁ గూడ సిద్ధించుచున్నవి.

౩౮౦. 'అతనిచే నిర్వచింపఁబడినది' (తేన ప్రోక్తం) అనునర్థమున 'ఈయ' ప్రత్యయము వచ్చును.

పాణిని - ఈయ = పాణినీయము. వాల్మీకి - ఈయ = వాల్మీకీయము.

బసవరాజీయము, నన్నయభట్టీయము, పరాశరమాధవీయము, అప్పకవీయము, అహోబలపండితీయము, సూరీయము, అగస్తీయము (చూ. సూ. ౩౮౭.౮) మొ.

(క) 'మను' 'తిత్తిరి' 'భరత', శబ్దముల కాదివృద్ధియు వచ్చును.

మను - ఈయ = మానవీయము (మనునా ప్రోక్తం)
తిత్తిరి - ,, = తైత్తిరీయము
భరత. ,, = భారతీయము (యద్యపి భారతీయోక్తదిశా) (ప్రతాపరుద్రీయము)

(ఖ) అపత్యార్థక 'యఞ్' ప్రత్యయాంతముల 'య' కారము 'ఈయ' ప్రత్యయము పరమగుచో లోపించును.

కౌటిల్య - ఈయ = కౌటిలీయము (అర్థశాస్త్రము)
పారాశర్య ,, = పారాశరీయము

(గ) ఈ యర్థమునఁ బ్రయోగములందు 'ఇకఞ్' 'అణ్' యఞ్, ప్రత్యయములు కానవచ్చుచున్నవి.

వైయాసికీ—(వ్యాసేన ప్రోక్తా సంహితా)
పాతంజలము—(పతంజలినా ప్రోక్తం)
ఔలూక్యము—(ఉలూకేన = కణాదేన ప్రోక్తం దర్శనం)

(ఘ) 'ఈయ' పత్యయముగాని ఇకఞ్, అణ్, యఞ్ ప్రత్యయముగాని రాని రూపములును గలవు. అప్పుడు గ్రంథకర్తృకావ్యముల కభేదోపచారము చెప్పుకోవలెను.

అమరుకము (అమరుకేన ప్రోక్తం)

౩౮౧. దానికి సంబంధించినది (తస్య ఇదం) అను నర్థమున 'అణ్' ప్రత్యయము వచ్చును

శివ - అణ్ = శైవము (శివస్య ఇదం)
బుద్ధ - ,, = బౌద్ధము
యుధిష్ఠిర ,, = యౌధిష్ఠిరము,
కుల - ,, = కౌలుఁడు (వామాచారుఁడు)

స్వ- ,, = సౌవము (రూ) స్వీయము, స్వకీయము
స్వర- ,, = సౌవరము (సౌవరమాధురీనిరతి)
స్మృతి- ,, = స్మార్తము, (స్మృతే రిదం)
అధ్వర్యు ,, = ఆధ్వర్యవము. (చూ. సూ. 3౭౦)
పితృ ,, = పైత్రము.
భగవత్- ,, = భాగవతము, (భగవత ఇదం)
పర్వన్- ,, = పార్వణము.
స్వరోచిస్ ,, = స్వారోచిషుఁడు
యజుస్ ,, = యాజుషము.
మధులిట్ ,, = మాధులిహము. (చూ. సూ. 3౮౧)
విరాట్ ,, = వైరాజము ,,
మర్మస్పృక్ ,, = మార్మస్పృశము ,,

(క) మను — మానవుఁడు. "అపత్యే కుత్సితే మూఢే మనోరౌత్సర్గికః స్మృతః నకారస్యచ మూర్ధన్యస్తేన సిధ్యతి మాణవః" అని గణరత్న మహోదధిలోఁ గలదు. కావున 'మానవ' శబ్దమే కుత్సితాపత్యము లేక మూఢాపత్యము, అను నర్థములందు 'మాణవ' శబ్దమైనది. స్వార్థమున 'క' ప్రత్యయము రాఁగా మాణవక శబ్దము నిష్పన్నమైనది.

ఊరు— అణ్=ఔర్వుఁడు (నడుమ 'వ' కారాగమము వచ్చినది).

(ఖ) పితృపితామహయోరిదం పైతృపితామహము అని కావలసియున్నను ద్వితీయ పదమున కాదివృద్ధిని జేసి 'పితృపైతామహము' అని ప్రయుక్తమై యున్నది.

పితృపైతామహ మైన రాజ్యము (భారతము)

(గ) ఈ యర్థమున నీక్రిందిశబ్దముల రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

అగ్నీత్(ధ్)+అణ్+రణ్+ = ఆగ్నీధ్రము (చూ. ౨3౫ గ; 3౮౧) అగ్నిని రగుల్చు గృహము-దాని నుండువాఁ డగుట ఆగ్నీధ్రుఁడు

సమిత్ (ధ్)+ఏన్యణ్+=సామిధేన్యము (సమిధల మంటఁ జేయు మంత్రము)

(ఘ) ఈ యర్థమున నొకానొకచో 'ఇకణ్' ప్రత్యయము గానవచ్చుచున్నది.

పిశాచ - ఇకణ్=పైశాచికము (ప్రజేమ భవ దంతికం ప్రకృతి మేత్య పైశాచికీం. కువలయానందము)

3౮౨. వికారావయవార్థములందుఁ బ్రాతిపదికమునకు వికల్పముగా 'అణ్' ప్రత్యయమును, మయ (మయట్) ప్రత్యయమును వచ్చును. 'మయ' ప్రత్యయమును జేర్చినపుడు 'హిరణ' శబ్దాంత 'అ' కారము లోపించును.

అశ్మన్+అణ్ = ఆశ్మము, ఆశ్మనము (వికల్పముగా 'శ్మన్' యొక్క 'అన్' నకు లోపము.)

హేమన్+,, = హైమము, హైమనము (మన్ యొక్క 'అన్'కు వికల్పముగా లోపము.)
(చూ. సూ. 3౮౬ గ. హేమంత-హైమంతము, హైమనము)

భస్మన్+ ,, = భాస్మనము, భస్మమయము.

కృష్ణాయస+,, = కార్ష్ణాయసము, కృష్ణాయసమయము.

మృత్తికా ,, = మార్తికము, మృత్తికామయము.
రురు ,, = రౌరవము.
రంకు ,, = రాంకవము.
స్వర్ణ(మయ)అణ్ = స్వర్ణమయము, సౌవర్ణము.
హిరణ ,, = హిరణ్మయము, (హిరణము = బంగారము)

(క) త్రపు, జతు, శబ్దములకు వికారార్థమున షణ్ (షుక్) ప్రత్యయము వచ్చును.

త్రపు-షణ్ = త్రాపుషము (రూ) త్రపుషము, త్రపుషం త్రాపుషం తథా- (శబ్దభేద ప్రకాశము)
జతు ,, = జాతుషము.

(ఖ) ఏకాచ్చుగల శబ్దములకు 'మయ' నిత్యముగా వచ్చును.

వాఙ్మయము, త్వఙ్మయము, అమ్మయము. (అప్యము అనియుఁ గలదు. ౩౭౧ సూత్రముచే 'అణ్' ప్రత్యయమును స్వార్థమున ౪౨౭ చే 'యణ్' ప్రత్యయమును జేసికొనినయెడల సిద్ధించును.)

(గ) పురీషార్థమున 'గో' శబ్దమునకు 'మయు' ప్రత్యయము వికల్పముగా వచ్చును.

గోమయము (గోపురీషము.)

(ఘ) వికారార్థమున నీ క్రింది శబ్దములకుఁ దత్తత్ప్రత్యయములు గ్రహించునది.

ఏణీ - ఏయణ్ = ఐణేయము, (ఐణము - ఏణశబ్దభవము)
గో - య = గవ్యము, (చూ. సూ. ౩౨౦)
పయస్ ,, = పయస్యము.
ద్రు ,, = ద్రవ్యము.

(ఙ) ప్రాచుర్యార్థమునను 'మయ' ప్రత్యయము వచ్చును.

అన్నమయము, జలమయము, జ్యోతిర్మయము, (చూ. సూ. ౩౪౦ క)

ఆచ్ఛికపదములమీఁదఁగూడ నీ 'మయ' ప్రత్యయము వ్యవహారమునఁ బ్రయుక్తమై యున్నది.

ముండ్లమయము, నీటిమయాము మొ.

(చ) ఫలార్థమున 'అణ్' ప్రత్యయము వచ్చును.

ఆమలకీ - అణ్ = ఆమలకము, (ఆమలక్యాః ఫలం)
న్యగ్రోధ ,, = నైయగ్రోధము, (చూ. సూ. ౩౨౧)

జంబూశబ్దమునకు వికల్పము. వికల్పపక్షమున హ్రస్వమును వికల్పముగా వచ్చును.

జంబూ - అణ్ = జాంబవము, జంబు, జంబూ.

(ఛ) హారీతక్యాదిశబ్దములకు ఫలపుష్పరూప వికారార్థక 'అణ్' ప్రత్యయము లోపించును. లోపించుటచే ఆదివృద్ధి రాదు. ఫలపుష్పాదులు వృక్షవికారములు గావున 'అణ్' ప్రాప్తి గలదు.

హారీతకీ - అణ్ = హారీతకీ (హారీతక్యాః ఫలం) మొ.
ద్రాక్షా ,, = ద్రాక్షా చూత - అణ్ = చూతము.
శేఫాలికా -అణ్= శేఫాలికా అశోక - ,, = అశోకము.
మల్లికా - ,, = మల్లికా విదారీ - ,, = విదారీ.
జాతీ - ,, = జాతీ అలాబు ,, = అలాబు (అంబుని మజ్జంత్యలాబూని గ్రావాణిచ ప్లవంతే)
పాటలీ శబ్దమునకు 'అణ్' వచ్చును.
పాటలము, పుష్పము.

౩౮౩. దానిని మోయునది (తద్వహతి) అను నర్థమున నీ క్రింది శబ్దములకు యథా సంభవముగా నాయా ప్రత్యయములు గమనించునది.

రథ-య = రథ్యము, (రథమును వహించునది)
యుగ ,,= యుగ్యము. (యుగమును ,, )
ధూర్ - య, ఏయణ్ = ధుర్యము, (ఉకారమునకు హ్రస్వము) ధౌరేయము
సర్వధురా - ఈన = సర్వధురీణము.
ఏకధురా - ,, = ఏకధురీణుఁడు.
హల - ఇకణ్ = హాలికుఁడు.
సీర - ,, = సైరికము.

(క) ముగ్ధబోధవ్యాకరణమున 'ధురీణ' పదము ప్రయుక్తమైయున్నది.
'ఎంతటి ధురీణుఁడో? నీటఁ జొచ్చిక తొగపూఁగోసె'

(ఖ) 'ధురాధుర్యుఁడు' అనియు భారతమునఁ గలదు. ధురాధురంధరుఁడు అనియుఁ గలదు. మహీవలయైకధురాధురంధరుం డెవ్వఁడు?
నరసభూపాలీయము. పంచమాశ్వాసము. 196 పద్యము.

(గ) హాలికుఁడనియును బ్రయోగము గలదు.
మ. హాలికుం డెంతయు నోజతో దునఁగ (భారతము)

౩౮౪. 'అనపేతము' (తొలఁగనిది) అను నర్థమున నీ క్రింది శబ్దములకు 'య' ప్రత్యయము వచ్చును.

ధర్మ - య = ధర్మ్యము, (ధర్మా దనపేతం అనగా ధర్మబద్ధము).
పథిన్ - ,, = పథ్యము, (నకార లోపము)
అర్థ ,, = అర్థ్యము.
న్యాయ ,, = న్యాయ్యము,

(క) "ధర్మేణ ప్రాప్యం" అను నర్థమునను 'ధర్మ' శబ్దమునకు 'య' ప్రత్యయము వచ్చును.

ధర్మ్యము = ధర్మముచేఁ బొందఁదగినది.

(ఖ) 'ఋ'కారాంత శబ్దములకును, నధోనిర్దిష్టశబ్దములకును, 'ధర్మ్యము' అను నర్థమున 'అణ్' ప్రత్యయము వచ్చును.

హోతృ+అణ్ = హౌత్రము. (హోతయొక్కధర్మ్యమగుకర్మ)
మహిషీ+ ,, = మాహిషము (మహిషికి ,, )
పురోహిత+,, = పౌరోహితము (పురోహితుని ,, )
(దీనినే 'పురోహితము' అని వ్యవహారములో నందురు.)

౩౮౫. తాదర్థ్యార్థమున నీక్రింది శబ్దములకు యథాసంభవముగా య, యణ్ ప్రత్యయములు వచ్చును.

పాద - య = పాద్యము, (పాదార్థ ముదకం)
అర్ఘ ,, = అర్ఘ్యము.
అతిథి-యణ్ = ఆతిథ్యము.

(క) 'దేవతా' శబ్దాంతములకు ఈ యర్థమున 'య' ప్రత్యయమును దేవతాశబ్దమున కాదివృద్ధియు వచ్చును.

పితృదేవతా - యణ్ = పితృదైవత్యము. (పితృదేవత కొఱకైనది)
అగ్నిదేవతా - ,, = అగ్నిదైవత్యము. (అగ్ని ,, )

౩౮౬. ఈ విషయమున యోగ్యుఁడు (తత్ర సాధుః) అను నర్థమున 'య' ప్రత్యయము వచ్చును. 'పాద'కు 'పద్' ఆదేశమును వచ్చును. ఇట సాధువు అనఁగా ప్రవీణుఁడు లేక యోగ్యుఁడు అని అర్థము.

అగ్ర - య = అగ్ర్యుఁడు, (అగ్రే సాధుః)
కర్మన్ - ,, = కర్మణ్యుఁడు, (కర్మణి ,, )
మంగళ - ,, = మంగళ్యము.
తథా ,, = తథ్యము.
శరణ ,, = శరణ్యుఁడు.
బ్రహ్మన్ ,, = బ్రహ్మణ్యుఁడు, సుబ్రహ్మణ్యుఁడు.
సదస్ ,, = సదస్యుఁడు.
కామ ,, = కామ్యము, (కామ్యకర్మలు=కామసిద్ధియోగ్యకర్మలు.)
మేధ = మేధ్యము (మేధార్హము)
పాద = పద్యము

(క) ఈ యర్థమున నధోనిర్దిష్టశబ్దములకు యథాసంభవముగాఁ దత్తత్ప్రత్యయములు గ్రహింపవలెను.

సర్వజన - ఈనఞ్ = సార్వజనీనము (సర్వజనే సాధుః)
విశ్వజన - ,, = వైశ్వజనీనము (విశ్వజనే ,, )
ప్రతిజన - ,, = ప్రాతిజనీనము (ప్రతిజనం ,, )
పంచజన- ,, = పాంచజనీనము (పంచసు జనేషు ,, )
ఇదంయుగ ,, = ఐదంయుగీనము (అస్మిన్ యుగే ,, )
మహాజన ,, = మాహాజనీనము (మహాజనే ,, )
అనుజన - ,, = ఆనుజనీనము (అనుజనం సాధుః)
అముష్యకుల ,, = ఆముష్యకులీనము (అముష్యకులే సాధుః)
పరకుల ,, = పారకులీనము (రూ) పారస్యకులీనము (పరకులే సాధుః)
సమయుగ ,, = సామయుగీనము (సమయుగే సాధుః)
సంయుగ ,, = సాంయుగీనము (సంయుగే సాధుః)
పరిషద్ ,, = యఞ్, అఞ్ = పారిషద్యులు, పారిషదులు (రూ) పార్షదులు (స పార్షదైరంబర మాపుపూరే)

పథిన్ - ఏయఞ్ = పాథేయము (నకారలోపము)
పంక్తి - ,, య = పాంక్తేయుఁడు, పాంక్త్యుఁడు
అతిథి - ,, = ఆతిథేయము
సభా - య = సభ్యుఁడు

(ఖ) సభికపదము ద్యూతకరార్థక మయినను వ్యవహారమున సభ్యపర్యాయముగాఁ గలదు.

కథా - ఇకఞ్ = కాథికుఁడు (కథలు చెప్పుటలో నేర్పరి)
మాంస- ,, = మాంసికుఁడు (మాంసము తినుటలో నేర్పరి)
ఓదన - ,, = ఔదనికుఁడు (అన్నము వండుటలో నేర్పరి)
వితండా ,, = వైతండికుఁడు (వితండావాదములో ,, )

(గ) పై యర్థమున నీ క్రిందిశబ్దములకు యథాసంభవముగా 'క' 'ఇకఞ్' ప్రత్యయములు వచ్చును. 'అశ్మన్' యొక్క 'న' కారమునకు లోపము వచ్చును.

అశ్మన్ - క = అశ్మకుఁడు (రాతిపనిలోఁ గుశలుఁడు)
అశని - ,, = అశనికుఁడు (అశనినిపాతనమునఁ గుశలుఁడు)
పిశాచ ,, = పిశాచకుఁడు (పిశాచమును వదలించుటలో గుశలుఁడు)
శకుని ,, = శకునికుఁడు (శకునిరుత గ్రహణమున ,, )
స్వార్థమున 'అఞ్' ప్రత్యయము చేర్చిన 'శాకునికుఁడు' అగును.

౩౮౭. దానికి అధిపతి (తస్య ఈశ్వరః) దానియందుఁ బ్రసిద్ధుఁడు (తత్ర విదితః) అను నర్థములందు 'అణ్' ప్రత్యయము వచ్చును. కొన్నియెడల నుభయపదవృద్ధి యగును.

సర్వభూమి - = అణ్ సార్వభౌముఁడు (సర్వభూమే రీశ్వరః)
పృథివీ - ,, = పార్థివుఁడు

(క) సర్వలోక, లోక శబ్దములకు 'ఇకణ్' ప్రత్యయము వచ్చును.

సర్వలోక - ఇకణ్ = సార్వలౌకికము (సర్వలోకేషు విదితః)
లోక - ,, = లౌకికము (లోకే విదితః)

(ఖ) 'మండల' శబ్దమునకు 'ఈక' ప్రత్యయము గానవచ్చుచున్నది.

మండల - ఈక = మండలీకుఁడు (సామంతరాజు)
"తేజో నిజం ముకుళయంతిచ మండలీకాః"
౩౭౦ సూత్రముచే ౩౪౭ సూత్రముచేతను 'మాండలికుఁడు' అనియు, ౪౩౪ సూత్రముచే మండలికుఁడు 'అనియును' నేర్పడుచున్నవి.

౩౮౮. తన్నిమిత్తకము (తస్య నిమిత్తం) అను నర్థమున నీ క్రిందిశబ్దములకు 'య' ప్రత్యయ మగును. 'పుత్ర'కు ఈయ, య, ప్రత్యయములు వచ్చును.

స్వర్గ - య = స్వర్గ్యము (స్వర్గనిమిత్తకము)
యశస్- ,, = యశస్యము
ఆయుస్- ,, = ఆయుష్యము (చూ. సూ. ౩౪౦ క)
కామ - ,, = కామ్యము
బ్రహ్మవర్చస్,, = బ్రహ్మవర్చస్యము
ధన - ,, = ధన్యము
పుత్ర - ఈయ - య = పుత్రీయము, పుత్ర్యము

(క) ఆయురర్థమునసే ఆయుష్యమని వ్యవహారము. (చూ. సూ. ౪_౨౭).

౩౮౯. దానికిఁ జాలినది (తస్మై ప్రభవతి) అను నర్థమున నీ క్రిందిశబ్దములకు యథాసంభవముగాఁ దత్తత్ప్రత్యయములు వచ్చును.

యోగ - య - ఇకణ్ = యోగ్యుఁడు, యౌగికుఁడు (యోగాయ ప్రభవతి)
కర్మన్ - ఉకన్ = కార్ముకము (నకారలోపము) ధనుస్సు అను నర్థమునందే యీ ప్రత్యయము వచ్చును.
సంగ్రామ - ఇకన్ = సాంగ్రామికము
నిసర్గ - ,, = నైసర్గికము
ప్రవాస = ప్రావాసికుఁడు     సమయ = సామయికము

(క) 'సమానకాల' శబ్దమునకు 'అకాల' ఆదేశము వచ్చును.

సమానకాల - ఇకన్ = ఆకాలికము, (అల్పకాలార్హము)

౩౯౦. ఇది వీరి వైరము, ఇది వీరి వివాహము (వైరమైథునికయోః) అను నర్థమున ద్వంద్వమునకు అక (వుఞ్) ప్రత్యయము వచ్చును. స్వాభావ్యముచే స్త్రీలింగమున నుండును. (మైథునికా = వివాహము).

కాకోలూకికా (కాకోలూకయోః వైరం)
మూషకమార్జాలికా (మూషక మార్జాలయోః వైరం)
కుత్సకుశికికా (కుత్సకుశికయోః వివాహః)
సీతారామికా (సీతారామయోః వివాహః)
రుక్మిణీ కృష్ణికా (రుక్మిణీ కృష్ణయోః ,, )

(క) దేవాసురాదులకు 'అక' ప్రత్యయము రాదు. 'అణ్' ప్రత్యయము వచ్చును.

దైవాసురము (దేవాసురయోః వైరం)

౩౯౧. ద్విగుసమాసాంతమునందలి రాత్రి, అహన్, సంవత్సర, శబ్దములకుఁ దత్కాల వ్యాపియగు కర్మను బోధించుచు 'ఈన' ప్రత్యయము వచ్చును. 'అహన్' యొక్క 'అన్' నకు లోపము వచ్చును.

ద్విరాత్రి - ఈన = ద్విరాత్రీణము, (రెండురాత్రులు పట్టుకర్మ)
ద్వ్యహన్ - ,, = ద్వ్యహీనము (రెండు పగళ్ళు ,, )
ద్విసంవత్సర- ,, = ద్విసంవత్సరీణము (రెండేండ్లు ,, )

౩౯౨. అధోనిర్దిష్టశబ్దములకు నిర్దిష్టార్థములందు యథాసంభవముగాఁ బ్రత్యయములు వచ్చును. పారాయణ చాంద్రాయణ శబ్దములు నిపతితములు.

సమూహ - ఇకఞ్ = సామూహికుఁడు (సమూహం కరోతి)
సమవాయ- ,, = సామవాయికుఁడు (సమవాయం ,, )
పరిషద్ - యఞ్ = పారిషద్యుఁడు (పరిషత్తును గూర్చువాఁడు)
శక ,, = శాక్యుఁడు (శకదేశము స్వస్థానముగాఁ గలవాఁడు)
కాశీ - ,, = కాశ్యుఁడు (కాశీదేశము స్వస్థానముగాఁ గలవాఁడు.)
నాస్తి - ఇకఞ్ = నాస్తికుఁడు (పరలోకము లేదను మతి గలవాఁడు)
ఆస్తి - ,, = ఆస్తికుఁడు (పరలోకము గలదను మతి గలవాఁడు)
నికట - ,, = నైకటికుఁడు (నికటమున వసించువాఁడు)
శబ్ద - ,, = శాబ్దికుఁడు (శబ్దమును జేయువాఁడు. అనఁగా బ్రకృతి ప్రత్యయ విభాగమును జేయువాఁడు; వైయాకరణుఁడు)
పక్షిన్- ,, = పాక్షికుఁడు (పక్షులను జంపువాఁడు (నకారలోపము)
శకున - ,, = శాకునికుఁడు ,,
కుసీద - ఇక = కుసీదికుఁడు (కుసీదము=వడ్డి, దానికై ధనమప్పిచ్చువాఁడు)
ఛందస్ - య = ఛందస్యము (ఛందస్సు = ఇచ్ఛ; దానిచేఁ గలిగిన అని కాశికాకారుఁడు.)
భ్రాతృ - వ్య = భ్రాతృవ్యుఁడు (శత్రువు) (పూర్వమందు అపత్యార్థమునను ఇచ్చట శాత్రవార్థమునను బ్రత్యయము."పాప్మనా భ్రాతృవ్యేణ." "భ్రాతృవ్యః కంటకః" ఇత్యాదులు)

గణ - య = గణ్యుఁడు (గణమును బొందిన)
ధన - ,, = ధన్యుఁడు (ధనమును ,, )
వశ - ,, = వశ్యుఁడు (వశమును ,, )
వంశభార- ఇకఞ్ = వాంశభారికుఁడు (వంశభారమును మోయువాఁడు)
వయస్ - య = వయస్యుఁడు (వయస్సుతో సముఁడు)
వాక్+ ,, = వాచికము (వాక్కుచేఁ జేయఁబడినది.)
కాయ- ,, = కాయికము (కాయముచేఁ జేయఁబడినది.)
కోశ - ఏయఞ్ (ఢఞ్)=కౌశేయము (కోశమునుండి పుట్టిన)
విశ్వేదేవ - అఞ్ = వైశ్వదేవము (విశ్వేదేవులకు ఁ ఈయవలసిన బలి;విశ్వేశబ్దము అకారాంతమగును.)
సగర్భ - య = సగర్భ్యుఁడు (సమానగర్భమునఁబుట్టిన) (చూ. సూ. ౬౦౨)
సయూథ - ,, = సయూథ్యుఁడు, (సఖుఁడు) ,,
నౌ - ,, = నావ్యము, (నావచే దాఁటఁదగిన)
మూల - ,, = మూల్యము (మూలముతోసమము అనఁగా వెల.)
తులా - య - తుల్యము (తులతో సమ్మితము)
విష - ,, = విష్యము (విషముచేఁ జంపఁదగిన)
ఉరస్ - ,, అఞ్ = ఉరస్యుఁడు, ఔరసుఁడు (ఉరస్సుచే నిర్మితుఁడు, అనఁగా కన్నకొడుకు)
హల - ,, = హల్యము (హలముచేఁ దున్నఁదగిన)
సీతా - ,, = సీత్యము ,,
హృద్ - ,, = హృద్యము (హృదయమునకుఁ బ్రియము)
పురుష - ఏయఞ్ = పౌరుషేయము (పురుషకృత మగు గ్రంథాది)
అరణి - ,, = ఆరణేయము (అరణివస్తువుగాగల గ్రంథాది)
గృహపతి- యఞ్ = గార్హపత్యము (గృహపతితోఁ గూడిన అగ్ని)
వ్రీహి - ఏయన్ = వ్రైహేయము (వడ్లుపండు నేల)
శాలి - ,, = శాలేయము ( ,, )
తిల-య ,, ఈనన్ = తిల్యము, తైలీనము (నువ్వులు పండు నేల)
మాష- ,, ,, = మాష్యము, మాషీణము (మినుములు పండు నేల)
ముద్గ - ,, ,, = మౌద్గీనము (పెసలు పండు నేల)
పారాయణ-ఇకఞ్ = పారాయణికుఁడు (పారాయణమును అనఁగా సమస్త వేదాధ్యయనమును లేక శాస్త్రాధ్యయనమును జేయువాఁడు)
చాంద్రాయణ- ,, = చాంద్రాయణికుఁడు (చాంద్రాయణవ్రతమును జలుపువాఁడు తపస్వి)
సంశయ - ,, = సాంశయికుఁడు (సంశయమును బొందినవాఁడు.)
పథిక్ - క = పథికుఁడు (మార్గమునఁ బోవువాఁడు – నకారలోపము)
భారత -ఇకన్ = భారతికుఁడు (భారతమును జెప్పువాఁడు)
రామాయణ - ,, = రామాయణికుఁడు (రామాయణము జెప్పువాఁడు)
పథిన్ - అక = పథకుఁడు (నడకయందుఁ గుశలుఁడు) 'ఇన్'నకు లోపము
,, అన్ = పాంథుఁడు ('పథిన్'కి 'పంథ' ఆదేశము) బాటసారి
,, అక (వున్) = పంథకము ( ,, - ,, మార్గమునఁ గలిగిన లేక పుట్టిన)

ఉదర - ఇకన్ = ఔదరికుఁడు (ఆకలి గొన్నవాఁడు)
కేశ - క = కేశకుఁడు (కేశరచనా చతురుఁడు)
చతుర్మాస-యన్ = చాతుర్మాస్యము (నాలుగు మాసములు పట్టుకర్మ)
షణ్మాస-య, యన్, ఇకన్ = షణ్మాస్యము, షాణ్మాస్యము, షాణ్మాసికము (ఆరునెలలు పట్టుకర్మ)
ఛందోగ - ,, = ఛాందోగ్యము (ఛందోగులధర్మము; ఉపచారముచే దానిఁదెలుపు గ్రంథము)
బహ్వృచ ,, = బాహ్వృచ్యము (బహ్వృచుల ధర్మము లేక ఆమ్నాయము)
నట ,, = నాట్యము (నటులధర్మము లేక ఆమ్నాయము)
యాజ్ఞిక ,, = యాజ్ఞిక్యము (యాజ్ఞికుల ధర్మము లేక ఆమ్నాయము)
ప్రతిశాఖ ,, = ప్రాతిశాఖ్యము (వేదశాఖల యొక్క ధర్మము; ఉపచారముచే అవఁగా నందలి యక్షర తత్త్వశాస్త్రమును (స్వరసంధివర్ణోచ్చారణాదులగు విష యములు) దెలుపు గ్రంథము.
శలాతుర - ఈయక్ = శాలాతురీయుఁడు (శలాతురము తనపూర్వుల నివాసముగాఁ గలవాఁడు) పాణిని
బ్రాహ్మణ - ఇకన్ = బ్రాహ్మణికము (బ్రాహ్మణమునందలి మంత్ర, అధ్యాయ, ధర్మాదులు— దీనినే బ్రాహ్మణీక మందురు.)
సమ్ముఖ - ఈన = సమ్ముఖీనము (సర్వముఖదర్శనము గల)
యథాముఖ - ,, = యథాముఖీనము (ఎటు మొగమున్న నటు దర్శించు)
సర్వాంగ - ఈన = సర్వాంగీణము (సర్వాంగమును వ్యాపించిన; నకారమునకు ణత్వము)
సర్వపత్త్ర - ,, = సర్వపత్త్రీణము (సర్వపత్త్రములను వ్యాపించిన)
సర్వపాత్ర- ,, = సర్వపాత్రీణము (సర్వపాత్రలను ,, )
సర్వకర్మన్- ,, = సర్వకర్మీణము (సర్వకర్మలను వ్యాపించిన; నకారలోపము)
సర్వపథ - ,, = సర్వపథీనము (సర్వపథములను వ్యాపించిన) "సర్వపథీనాః కవయః"
ఆప్రపద ,, = ఆప్రపదీనము (పాదాగ్ర పర్యంతమును వ్యాపించిన)
అనుకామ ,, = అనుకామీనుఁడు (యథేచ్ఛముగాఁ బోవువాఁడు)
పరంపరా ,, = పరంపరీణము (పరంపరగా ననుభవించు)
పుత్రపౌత్ర - ,, = పుత్రపౌత్రీణము (పుత్రపౌత్రులతో ననుభవించు)
అత్యంత - ,, = అత్యంతీనము (మిక్కిలి వెళ్ళిన లేక పొందిన)
అద్యశ్వస్ - ,, = అద్యశ్వీనము (ఆసన్నము; 'అస్' లోపము)
అధ్వన్ - ,, = అధ్వనీనుఁడు, అధ్వన్యుఁడు (బాగుగా బాటను నడచువాఁడు)
అంజస్ - ,, = అంజసీనుఁడు (తిన్నఁగా నడచువాఁడు)
సమయ - ఇకన్ = సామయికము (సమయము ప్రాప్తించిన)
శాలా - ఈన = శాలీనుఁడు (శాలాప్రవేశము సేయువాఁడు; సిగ్గరి)
కూప - ఈనన్ = కౌపీనము (గోచి)
వ్రాత - ,, య = వ్రాతీనుఁడు; వ్రాత్యుఁడు (అనియతవృత్తులు గలిగి శరీరాయాసముచే బ్రతుకువాఁడు (దురాచారుఁడు)
సప్తపద - ,, = సాప్తపదీనము (సఖ్యము)
సమాంసమా-ఈన = సమాంసమీనా (ప్రతియేడును నీను ఆవు)

అయశ్శూల - ఇకఞ్ = ఆయశ్శూలికుఁడు (అయశ్శూలము_తీక్ష్ణమగు నుపాయము; దానితో వ్యవహరించువాఁడు; సాహసికుఁడు)

దండాజిన - ,, = దాండాజినికుఁడు (దండాజినము=దంభము; దానితో వ్యవహరించువాఁడు)

కర్మన్ - ఠ (ఠచ్) = కర్మఠుఁడు (కర్మయందుఁ బూనికిగలవాఁడు)

కర్ణ - జాహ = కర్ణజాహము (కర్ణమూలము)

భ్రూ - ,, = భ్రూజాహము. (భ్రూమూలము)

దంత - ,, = దంత జాహము (దంతమూలము)

ఓష్ఠ - ,, = ఓష్ఠ జాహము (ఓష్ఠమూలము)

ముఖ - ,, = ముఖ జాహము (ముఖమూలము)

ఆస్య - ,, = ఆస్య జాహము (ఆస్యమూలము)

అంశ - ,, = అంశకుఁడు (అంశమును హరించువాఁడు)

శీత - ,, = శీతకుఁడు (సోమరి)

ఉష్ణ - ,, = ఉష్ణకుఁడు (చఱుకుగలవాఁడు)

తూష్ణీంశీల- ,, = తూష్ణీకుఁడు (ఊఱకుండు స్వభావము గలవాఁడు) ['ంశీల'కు లోపము]

ఉత్ - ,, = ఉత్కుఁడు (ఉత్కంఠ గలవాడు)

అను - ,, = అనుకుఁడు (అను కామయతే)

అభి - ,, = అభికుఁడు (అభి ,, ) (రూ) అభీకుఁడు

ఉత్ - మనస్ = ఉన్మనసుఁడు

హ్యోగోదోహ - ఈన = హైయంగవీనము (తొలినాఁడు చిలికిన వెన్న కాచిన నెయ్యి; 'హ్యోగోదోహ' శబ్దమునకు 'హైయంగు' ఆదేశము)

వి - శాల (శాలచ్) = విశాలము (విస్తృతము)

వి - శంకట (శంకటచ్) = విశంకటము ,,

సం - కట (కటచ్) = సంకటము (ఇఱుకైన)

ప్ర - ,, ,, = ప్రకటము (ప్రసిద్ధమైన)

ఉత్- ,, ,, = ఉత్కటము (అధికమైన)

ని - బిడ (చ్) = నిబిడము

ని - బిరీస (చ్) = నిబిరీసము

అవ- టీట (చ్) = అవటీటుఁడు (చప్పిడిముక్కువాఁడు)

అవ- నాట (చ్) = అవనాటుఁడు ( ,, )

అవ- భ్రట = అవభ్రటుఁడు ( ,, )

శ్రాద్ధ - ఇఞ్ - ఇక = శ్రాద్ధిఞ్, శ్రాద్ధికుఁడు (శ్రాద్ధం భుక్తమనేన)

సాక్షాత్ - ఇఞ్ = సాక్షిఞ్ (సాక్షాత్తుగాఁజూచువాఁడు)'అత్' లోపించును.

౪) ఈ క్రింది పదములు నిర్దిష్టార్థములందు నిపతితములు.

శ్రోత్రియుఁడు (ఛందస్సు నధ్యయనము సేయువాఁడు; ఛందస్ శబ్దమునకు శ్రోత్రభావమును 'ఇయ' ప్రత్యయమును నిపతితములు)

అధికము (అధ్యారూఢపదమునందలి ఆరూఢపదమునకు లోపమును క ప్రత్యయమును నిపతితములు)

క్షేత్రియము (పరక్షేత్రమున ననగా మరొకశరీరమునఁ జికిత్స చేయఁదగినది. అనఁగా బ్రతికి యుండఁగా నీ శరీరముతోఁ గుదరనిది. అసాధ్యమగు వ్యాధి మొ. 'పరక్షేత్ర' శబ్దమునకు క్షేత్రియ ప్రత్యయము సర్వాదేశము)

ఇంద్రియము (ఇంద్రస్య లింగం; ఇంద్రుఁడనగా ఆత్మ. చక్షురాదికరణములచే ఆత్మాస్తిత్వ మూహింపఁబడును.)

సతీర్థ్యుఁడు (సమాన తీర్థము అనఁగా నేకగురువు. వానివద్ద వసించువాఁడు)

సోదరుఁడు; సోదర్యుఁడు (సమానోదరమునందు శయనించినవాఁడు) (రూ) సమానోదరుఁడు, సమానోదర్యుఁడు

౩౯౩. పరిమాణార్థమున ద్వయస (ద్వయసచ్) దఘ్న (దఘ్నచ్) మాత్ర (మాత్రచ్) ప్రత్యయములు వచ్చును.

ఊరుద్వయసము (ఊరువులలోఁతుగల ఊరూ ప్రమాణమస్య)
జానుదఘ్నము. (జానువుల ,, జానూ ,, ,, )
వక్షో మాత్రము. (రొమ్ముల ,, వక్షః ,, ,, )

(క) పరిమాణవాచకములను, బరిమాణాంతద్విగువునకును, పై ప్రత్యయములు రావు.

శమము (శమపరిమాణముగల)
విష్టి (విష్టి ,, ,, )
వితస్తి (వితస్తి ,, ,, )
ద్విశమము (ద్వయోః శమయోః సమాహారః)

కొన్నియెడల స్వార్థమునందును 'మాత్ర' ప్రత్యయము వచ్చును.

తావన్మాత్రము (తావదేవ)
చిన్మాత్రము (చిదేవ)
ఈషన్మాత్రము (ఈషదేవ)

౩౯౪. భూతపూర్వార్థమునఁ బ్రాతిపదికమునకు చర (చరట్) ప్రత్యయము వచ్చును.

ఆఢ్యచరుఁడు (ఆఢ్యో భూతపూర్వః. పూర్వమున నాఢ్యుఁడుగా నున్నవాఁడు)
శ్రుతచరము (శ్రుతం భూతపూర్వం).
జ్ఞాతచరము (జ్ఞాతం ,, )

౩౯౫. ప్రశంసార్థమునఁ బ్రాతిపదికమునకు రూప (రూపప్) ప్రత్యయము వచ్చును.

పటురూపము (ప్రశస్తమగు పటుము)
యుక్తరూపము (యుక్తరూప మిదం త్వయి; శాకుంతలము)
విద్వద్రూపుఁడు = ప్రశస్తుఁ డగు విద్వాంసుఁడు.

(క) ప్రశంసార్థమున 'హవిస్' శబ్దమునకు 'య' ప్రత్యయ మగును.

హవిష్యము (ప్రశస్త మగు హవిస్సు.)

౩౯౬. దానిచేఁ బ్రసిద్ధుఁడు (తేన విత్తః) అను నర్థమున చంచు (చంచుప్) చణ (చణప్) ప్రత్యయములు వచ్చును.

విద్యాచంచువు, (రూ) చుంచువు; విద్యాచుంచువు "సంగరక్రియా। చుంచుతఁ జేర్చి బాలకుఁడు చూచు జనంబులు దన్ను బాపురే యంచు నుతింప" ఆంధ్రమహాభాగవతము, పూర్వభాగము ౧౩౨౬.

విద్యాచణుడు (విద్యచేఁ బ్రసిద్ధుఁడు) తీర్థయాత్రాపణశీలిసై - మనుచరిత్రము.

౩౯౭. కొంచెము తక్కువైన (ఈషదూనః) అను నర్థమున కల్ప (కల్పప్) దేశ్య, దేశీయ (దేశీయర్) ప్రత్యయములు వచ్చును.

విద్వత్కల్పుఁడు (ఈషదూనుఁడు విద్వాంసుఁడు)
మృతకల్పుఁడు ,,
విద్వద్దేశ్యుఁడు ,,
విద్వద్దేశీయుఁడు ,,

౩౯౮. జాత్యంత మగు పదమునకుఁ 'దజ్జాత్యాశ్రయుఁడు' అను నర్థమున 'ఈయ' ప్రత్యయము వచ్చును.

బ్రాహ్మణజాతి - ఈయ = బ్రాహ్మణజాతీయుఁడు
క్షత్రియజాతి - ,, = క్షత్రియజాతీయుఁడు
వైశ్యజాతి - ,, = వైశ్యజాతీయుఁడు
తజ్జాతి - ,, = తజ్జాతీయము
ఏతజ్జాతి - ,, = ఏతజ్జాతీయము

౩౯౯. ప్రకారార్థమున జాతీయ (జాతీయర్) ప్రత్యయము వచ్చును.

పటుజాతీయుఁడు (పటుసదృశుఁడు)
మహాజాతీయుఁడు (మహత్సదృశుఁడు) చూ. సూ. ౧౪౩.
పాచకజాతీయా (చూ. సూ. ౪౩౭. ఖ.)

(క) తుల్యార్థక మగు 'స్థాన' పద మంతమందుఁ గల ప్రాతిపదికమునకు వికల్పముగా 'ఈయ' ప్రత్యయము వచ్చును.

పితృస్థాన - ఈయ = పితృస్థానీయుఁడు, పితృస్థానము (పితృసదృశుఁడు)
మాతృ - ,, = మాతృస్థానీయుఁడు, మాతృస్థానము (మాతృ ,, )
గురు - ,, = గురుస్థానీయుఁడు, గురుస్థానము (గురు ,, )

౪౦౦. కుత్సితార్థమున పాశ (పాశప్) 'క' (కన్) ప్రత్యయములు వచ్చును.

భిషక్పాశుఁడు (నింద్యుఁ డగు వైద్యుఁడు)
అశ్వ - క = అశ్వకము (నింద్య మగు అశ్వము)
గ్రామటీ - క = గ్రామటికా (నింద్యమగు గ్రామము, అనఁగా కుగ్రామము)

౪౦౧. అనుకంపార్థమున 'క' (కన్) ప్రత్యయము వచ్చును.

హరిణకము - (క్వ బత! హరిణకానాం జీవితం చాతిలోలం)

(క) అల్పార్థమున 'క' (కన్) ప్రత్యయము వచ్చును.

తైల - క = తైలకము (అల్పతైలము)

(ఖ) జాతివాచకములకు 'క' ప్రత్యయము వచ్చును.

సింహకము, శరభకము

(గ) స్థూలాది శబ్దములకుఁ బ్రకారార్థమున 'క' ప్రత్యయము వచ్చును. ప్రకారమన సదృశము అని యర్థము.

స్థూలకము = (స్థూలసదృశము)

అణుకము = (అణుసదృశము)

చంచత్కము = (కదలుచున్నట్లున్న)

బృహత్కము = (పెద్దదిగా నున్నట్లున్న)

పానకము = (పానసదృశము - పీయతే ఇతి పానం

పత్త్రికా = (పత్త్రిసదృశము)

ముద్రికా = (ముద్రవలెనున్న)

(ఘ) తర, తమాంతవిశేషణ వాచకములకు స్వార్థమున 'క' ప్రత్యయము వచ్చును.

బహుతరకము, బహుతమకము

(ఙ) స్వార్థమున నెల్ల శబ్దములకును 'క' ప్రత్యయము వచ్చును.

బాల - క = బాలకుఁడు

ప్రకీర్ణ - ,, = ప్రకీర్ణకము

శిశు - ,, = శిశుకుఁడు

పుట - ,, = పుటకము

వాణిజ - వాణిజకుఁడు

ఉన్మత్త - ఉన్మత్తకుఁడు

సంగీత - సంగీతకము

సంవిధాన - సంవిధానకము

క్రీడనీయ - క్రీడనీయకము

క్రీడన - క్రీడనకము

యావ - ,, = యావకము

మణి - ,, = మణికము

లోహిత - ,, = లోహితకము

ప్రవాళ - ,, = ప్రవాళకము

సూత - ,, = సూతకుఁడు

జాత - ,, = జాతకుఁడు

మృత - ,, = మృతకుఁడు

కృత - ,, = కృతకము

భృత - ,, = భృతకుఁడు

ప్రష్ఠ - ప్రష్ఠకుఁడు
కుట - కుటకము
నిత్యం - నిత్యకము
వయస్ - వయస్కము
భిక్షు - భిక్షుకుఁడు
స్తబ్ధ - స్తబ్ధకుఁడు
పిట - పిటకము (బుట్ట)
పుణ్య - పుణ్యకము (పుణ్యకవ్రతము)
బధిర - బధిరకుఁడు
జాను - జానుకము
డోలా - డోలకము (డోలాశబ్దమునకు హ్రస్వముచేసి గణరత్న మహోదధి చూపుచున్నది)
మాలా - మాలికా (వృత్తములందు నాలుగుపాదము లున్నచో నది మాలయనియు బహుపాదము లున్నచో మాలికయనియు నర్థభేదము గానవచ్చును. ప్రగర్థమున పదద్వయార్థమునకును భేదము లేదు.)
మండప - ,, = మండపికా (స్వాభావ్యముచే స్త్రీలింగము)
గమన - ,, = గమనికా ,,
గుణన - ,, = గుణనికా ,,
ఖండ - ,, = ఖండికా ,,
పాంచాల- ,, = పాంచాలికా ,,
అంకుర - ,, = అంకురికా (హ్రీంకారకందాంకురికా)
అవతరణ - ,, = అవతరణికా ,,
అవతార - ,, = అవతారికా ,,
యవన - ,, = యవనికా ,,
పల్యంక - ,, = పల్యంకికా ,,
ప్రవేశ - ,, = ప్రవేశికా ,,

'ఈయస్' ప్రత్యయాంతములకును (మా. సూ. ౭౧౫) స్వార్థమున 'క' ప్రత్యయమగపట్టుచున్నదని గణరత్నమహోదధికారు డీక్రిందివాని నుదాహరించెను. (మా. సూ. ౩౧)

శ్రేయస్ + క = శ్రేయస్కము (శ్రేయఏవ)
భూయస్ ,, = భూయస్కము
జ్యాయస్ ,, = జ్యాయస్కము మొ.

'శ్రేయస్కుఁడు' మొదలయిన పుంలింగములును నుండును.

## (చ) హ్రస్వార్థమున 'క' ప్రత్యయము వచ్చును.

వృక్ష - క = వృక్షకము (హ్రస్వ మగు వృక్షము)
వంశ - ,, = వంశకము (చిన్న వెదురు మొక్క)
వేణు - ,, = వేణుకము ( ,, ,, )
పల్లవ - ,, = పల్లవికా (చిగురుటాకు)
కపాట - ,, = కపాటికా (చిన్న ద్వారము)

(ఛ) సంఖ్యావాచకములకుఁ బరిమాణార్థముననుం, సంఘార్థముననుం 'క' ప్రత్యయము వచ్చును. సంఖ్యావాచకముల 'న' కారము లోపించును. సంఖ్యావాచకము స్త్రీలింగ మయ్యెనేని 'క' ప్రత్యయమునకు పైని 'ఆ' ప్రత్యయము వచ్చును.

ఏకకము (ఒకటి పరిమాణముగాఁగల)

ద్వికము (ద్వయోః సమూహః; రెంటి సమూహము)

త్రికము; చతుష్కము (చూ. సూ. ౩౭) పంచకము, షట్కము, సప్తకము, అష్టకము, నవకము, దశకము. శతకము, మొ॥ పాదుకా సహస్రము; లక్ష్మీసహస్రము; 'అపరాధశతంబు సైపు మయ్య నరేంద్రా!' "అనునెడల 'క' ప్రత్యయము లేమియు గానవగును.

(జ) సామ్యార్థమున 'క' ప్రత్యయము వచ్చును.

అశ్వకము = (అశ్వమువలె నున్న ప్రతిమ)

గజకము = (గజమువలెనున్న ప్రతిమ)

భ్రమరకము (భ్రమరమువలెనున్న బొమ్మ)

(ఝ) మనుష్యవాచకములగు చంచా, వర్ధ్రికాది శబ్దములకు సామ్యార్థమున వచ్చిన 'క' ప్రత్యయము లోపించును.

చంచా - క = చంచా (చంచేవ మనుష్యః చంచా) తృణపురుషుఁడు

వర్ధ్రికా - క = వర్ధ్రికా (వర్ధ్రికేవ మనుష్యః వర్ధ్రికా) తోలుబొమ్మ

ఈ రెండు పదములును బురుషులను బోధించినను స్త్రీలింగములే.

(ఞ) వికారార్థమున 'పిష్ట' శబ్దమునకు 'క' ప్రత్యయము వచ్చును.

(పిష్టకము: పూపోఽపూపః పిష్టక స్స్యాత్ - అమరము)

(ట) జాతివాచకములయ్యు సంజ్ఞావాచకములుగాఁ బ్రయోగింపఁబడు శబ్దములకు 'క' ప్రత్యయము వచ్చును.

పల్లవ - పల్లవికా; పరభృత - పరభృతికా - ఇట పల్లవ, పరభృత శబ్దములు జాతివాచకములు. స్త్రీ సంజ్ఞలగునపుడు 'క' ప్రత్యయమును స్త్రీత్వద్యోతకమగు 'ఆ' ప్రత్యయమును వచ్చినవి. ఇట్లే వకుళావళికా, బంభరికా, మదనికా, మొ.

(ఠ) కొన్ని యెడల భూతార్థక 'త' ప్రత్యయాంతవిశేషణములపై విశేష్యత్వ సిద్ధికై 'క' ప్రత్యయము చేర్పఁబడుచున్నది.

నాటిత + క = నాటితకము (నటనము)

అపవారిత ,, = అపవారితకము (అపవారణము)

ఉద్భ్రాంత ,, = ఉద్భ్రాంతకము (ఉద్భ్రమణము)

ఉపయాచిత,, = ఉపయాచితకము (ఉపయాచనము)

క్రీడిత - ,, = క్రీడితకము (క్రీడనము- పాంసుక్రీడితకము)

(The 'క' here may have the sense of a verbal noun.)

(డ) ఈ క్రింది శబ్దములకుఁ దత్తద్విశేషార్థములందు 'క' ప్రత్యయము వచ్చుచున్నది.

దాన - క = దానకము (కుత్సితమగు దానము)
స్నాత - ,, = స్నాతకుఁడు (వేదవ్రతమును సమాప్తి చేసినవాఁడు)
అణు - ,, = అణుకుఁడు (నిపుణుఁడు)
లూన - ,, = లూనకము (పశువు)
వియాత - ,, = వియాతకము ( ,, )
శీత - ,, = శీతకము (శీతర్తువు)
ఉష్ణ - ,, = ఉష్ణకము (ఉష్ణర్తువు)
బృహతీ - ,, = బృహతికా (ఆచ్ఛాదన విశేషము)
శూన్య - ,, = శూన్యకుఁడు (రిక్తుఁడు)
తను - ,, = తనుకము (తనుమాత్రము)
కపాల - ,, = కపాలికా (కుత్సితమగు కపాలము)
హస్త - ,, = హస్తకము (హస్తావలంబము)
వైద్య - ,, = వైద్యకము (వైద్యశాస్త్రము)

౬౦౨. 'దశన్' అంత శబ్దముల 'అన్' నకును, త్రింశత్, చత్వారింశత్ పంచాశత్, శబ్దముల 'అత్' నకును, సంఘము, పరిమాణము అను నర్థమున 'అ' (డ) ప్రత్యయ మాదేశమగును.

పంచదశన్ - అ = పంచదశము (పదునైదు ప్రకరణాదులు పరిమాణముగాఁ గల లేక పదునైదింటియొక్కః సంఘము)
సప్తదశన్ - ,, = సప్తదశము
త్రింశత్ - ,, = త్రింశము
చత్వారింశత్ - ,, = చత్వారింశము
పంచాశత్ - ,, = పంచాశము

(క) ఈ శబ్దములు సామాన్యముగా 'ఈ' ప్రత్యయాంత స్త్రీలింగములుగానే వ్యవహృతములై యున్నవి. 'పంచదశీ' 'చత్వారింశీ' మొ. (చూ. సూ. ౫౧౩)

(ఖ) వింశతి, షష్టి, సప్తతి, అశీతి, నవతి, శబ్దములు స్వభావముచే స్త్రీలింగములే అగుటచే వీనిపైని పైయర్థమున వచ్చిన 'క' ప్రత్యయమునకు (చూ. సూ. ౬౦౨-ఛ) 'ఆ' ప్రత్యయము వచ్చును.

చతుర్వింశతికా నవతికా మొ.

శుకసప్తతి, హంసవింశతి, బేతాళపంచవింశతి మొదలగు చోడలను నీ సూత్రముచే 'సప్తతికా', 'వింశతికా' అనియే యుండవలయును. కాని 'పాదుకాసహస్రము' అనుచో 'క' ప్రత్యయము చేర్పబడని విధమున నిచ్చటఁగూడఁ జేర్పఁబడలేదు.

గ్రంథనామములైన వేదాంతపంచదశీ, చోరపంచాశికా, చోర చత్వారింశీ (కథా) సింహాసనద్వాత్రింశికా మొదలయిన పదములన్నియు సంఘము లేక పరిమాణము అను నర్థమున వచ్చిన ప్రత్యయాంతములే.

(గ) సంఖ్యాపరిమాణమును దెలుపు సమాసోత్తరపద 'సహస్ర' శబ్దమునకు ఆది వృద్ధియు వచ్చును.

శతసాహస్రము (శతసహస్రం పరిమాణమస్య) శతసాహస్రీ (స్త్రీలింగము) శతసాహస్ర్యాం సంహితాయాం) 'తా చతుర్దశసాహస్రబలా నిర్యయతుస్తతః.'

పరిమాణమును దెలుపక కేవల సంఖ్యావాచకముగానే చెప్పవలసినచో సహస్ర శబ్దమునకు వృద్ధిరాదు.

శతసహస్రము (సహస్రాణాం శతం)

బలానాం శతసహస్రం (కేవలసంఖ్య)

శతసాహస్రం బలం (సంఖ్యాపరిమాణము)

(ఘ) ద్విగుసమాసగత సహస్రశబ్దమునకు ఆదివృద్ధి వికల్పము. చతుర్దశసాహస్రము; చతుర్దశ సహస్రము.

ద్విసాహస్రము; ద్విసహస్రము "మునీనాం దశసాహస్రం" "ఏకం ద్వాదశసాహస్రైః".

౪౦౩. అసహాయార్థమున 'ఏక' శబ్దమునకు ఆకిన్, అక, ప్రత్యయములు వికల్పముగా వచ్చును. ఇట నాదివృద్ధియు నకారలోపమును రావు.

ఏక + ఆకిన్ = ఏకాకిన్, ఏకకుఁడు ఏకుఁడు (ఒంటరి).

౪౦౪. సామ్యార్థమున నీ క్రింది శబ్దములకు యథాసంభవముగా 'ఈయ', 'య' ప్రత్యయములు వచ్చును.

కుశాగ్ర + ఈయ = కుశాగ్రీయము (కుశాగ్రమువంటి అనఁగా సూక్ష్మమైన)

ఇష్వగ్ర + ,, = ఇష్వగ్రీయము (ఇష్వగ్రము ,, )

శ్వేతకాక + ,, = శ్వేతకాకీయులు (శ్వేతకాకముపంటి. ఈదృశైః శ్వేతకాకీయైః) (మృచ్ఛకటికము)

ముఖ - య = ముఖ్యము (ముఖమువలెఁ బ్రధానము)

జఘన - ,, = జఘన్యము (జఘనము వంటిది. వెనుకకుఁ బోయఁదగినది)

అగ్ర - ,, = అగ్ర్యము (అగ్రము వంటిది)

శరణ - ,, = శరణ్యుఁడు (శరణము = గృహము, దానివంటివాఁడు)

శాఖా - ,, = శాఖ్యుఁడు (శాఖవంటివాఁడు; అనఁగా వృక్షమునకు శాఖశోభాకరము; కానఁ గులమునకు శోభాకరుఁడగువాఁడు శాఖ్యుఁడు.

స్కంద ,, = స్కంద్యుఁడు (స్కందునివలె శత్రుశోషకుఁడు)

స్కంధ ,, = స్కంధ్యుఁడు (స్కంధమువలె బలము భరింప నాశ్రయమైనవాఁడు)

చరణ ,, = చరణ్యుఁడు (చరణములు శరీరమును ధరించునట్లు కులధురంధరుఁడగువాఁడు)

ఉరస్ ,, = ఉరస్యుఁడు (ఎల్లకార్యములందును రొమ్ములు విరుచుకొని తిరుగువాఁడు)

శృంగ ,, = శృంగ్యుఁడు (కొమ్మువలె నెల్లరిపైనుండువాఁడు)

మేఘ ,, = మేఘ్యుఁడు (మేఘమువలె సంతాపమును దొలఁగించువాఁడు)

అభ్ర ,, = అభ్ర్యుఁడు (అభ్రమువలె నాచ్ఛాదించువాఁడు).

శిరస్ ,, = శీర్షణ్యుఁడు (శిరస్సువలెఁ బ్రధానుఁడు; 'శిరస్'నకు 'శీర్షన్' ఆదేశము.)

(క) ఈ క్రిందిశబ్దములకు సామ్యార్థమున 'ఇకక్' ప్రత్యయము వచ్చును.

అంగులి - ఇకక్ = ఆంగులికము (అంగుళివలెఁ బొడవుగా నుండునట్టిది)
హరి - ,, = హారికుఁడు (హరివలె నున్న వాఁడు)
కపి ,, = కాపికుఁడు (కోఁతివలె ,, ,, )
ముని ,, = మౌనికుఁడు (మునివలె ,, ,, )
శష్కులీ ,, = శాష్కులికము (చక్కిలమువలె నున్నది)
కులిశ ,, = కౌలిశికము (కులిశమువలె ,, )

(ఖ) సామ్యార్థ విషయకమగు సమాసమునకుఁ బరముగా 'ఈయ' ప్రత్యయము వచ్చును.

కాకతాళ - ఈయ = కాకతాళీయము (కాకతాళ మివ)
అజాకృపాణ - ,, = అజాకృపాణీయము (అజాకృపాణ మివ)
శ్యేనకపోతీయము, కరపురుషీయము, ఖల్వాటబిల్వీయము, అర్ధజరతీయము, ఘుణాక్షరీయము, అంధకవర్తకీయము మొ.

౪౦౫. ప్రజ్ఞాదులకు స్వార్థమున 'అణ్' ప్రత్యయము వచ్చును. ఇది యాకృతిగణము.

ప్రజ్ఞ - అణ్ = ప్రాజ్ఞుఁడు — చర - అణ్ - చారుఁడు
అమాత్య - ,, = ఆమాత్యుఁడు — శ్వన్ ,, - శ్వానము
దేవతా - ,, = దైవతము — చండాల ,, - చాండాలుఁడు
బంధు - ,, = బాంధవుఁడు — పిశాచ ,, - పైశాచుఁడు
శత్రు - ,, = శాత్రవుఁడు — పరిప్లవ ,, - పారిప్లవము
ప్రకృతి - ,, = ప్రాకృతము — అసుర ,, - ఆసురులు
వికృతి - ,, = వైకృతము — వియాత ,, - వైయాతుఁడు
నరసింహ - ,, = నారసింహుఁడు — అగార ,, - ఆగారము
వణిక్ (జ్) - ,, = వాణిజుఁడు (వాణిజకుఁడు - స్వార్థ 'క' ప్రత్యయాంతము)
పుండరీక - ,, = పౌండరీకము
సత్ - ,, = సాంతుఁడు (అణ్ ప్రత్యయము రాఁగా నడుమ 'న' కారాగమము వచ్చినది. మహారాష్ట్రదేశమున 'సత్పురుషమండలి' అనుటకు సంతమండలి యని వాడుదురు. 'సాంత' పదమే అపభ్రష్టమైనది.)
రక్షస్ - ,, = రాక్షసుఁడు
మధు - ,, = మాధవుఁడు (వసంతుఁడు)
యోధ - ,, = యౌధుఁడు.
నిగమ - ,, = నైగమము
గంధర్వ - ,, = గాంధర్వుఁడు
శశ్వత్ - ,, = శాశ్వతము

సదన - ,, = సాదనము (యమసాదనమున కరుగుచును వీర్యదర్పితులయ్యుక్.)
జ్యోతిష - జ్యౌతిషము
ద్వితా - ,, = ద్వైతము సహసా - సాహసము
ద్విధా - ,, = ద్వైధము కుతుక - కౌతుకము
ప్రతిభా - ,, = ప్రాతిభము కుతూహల - కౌతూహలము.
ద్వీపాయన - ,, = ద్వైపాయనుఁడు మనస్ - మానసము
మరుత్ - ,, = మారుతుఁడు విభోగ - వైభోగము (విభోగము=విశేషభోగము)
చోర - ,, = చోరుఁడు నివేద్య - నైవేద్యము
క్షోమ - ,, = క్షౌమము స్ఫటిక - స్ఫాటికము
సంప్రతి - ,, = సాంప్రతము
క్షేత్ర - ,, = క్షైత్రము

(క) శిఖర, విద్యా, కకుద, వయస్, సహసా, విధేయశబ్దములకు ఈ సూత్రముచేత 'అణ్' ప్రత్యయము స్వార్థముననే వచ్చును. కాని లోకమున నర్థభేదము గానవచ్చుచున్నది. పృషోదరాది పాఠముచే 'శిఖర'కు ఆదివృద్ధి రాదు. ఆది గుణము వచ్చును; ప్రలయశబ్దమునం దాదివృద్ధియు నడిమి ఆకారమునకు 'ఏ' కారమును వచ్చును. ప్రలయ ప్రాలేయ పదములకును నర్థభేదము గనఁబడును.

శిఖర - అణ్ = శేఖరము (శిఖరము - సిగ; శేఖరము - సిగదండ)
విద్యా - ,, = వైద్యము (విద్యా - చదువు; వైద్యము - ఔషధశాస్త్రము; విద్యా సంబంధముచేఁ బురుషుఁడును 'విద్యా' అనఁబడును. అప్పుడు 'విద్యా' పదమే ప్రజ్ఞాది సూత్రముచే 'వైద్యుఁడు' అని యగును.)
కకుద - ,, = కాకుదము (కకుదము - ఎద్దుమూపురము; కాకుదము - దవడ)
వయస్ - ,, = వాయసము (వయస్ - పక్షి; వాయసము - కాకి)
సహసా - ,, = సాహసము (సహసా - వెంటనే - సాహసము - తెంపు)
విధేయ - ,, = వైధేయుఁడు (విధేయుఁడు - వినీతుఁడు; వైధేయుఁడు - మూర్ఖుఁడు)
ప్రలయ - ,, = ప్రాలేయము (ప్రలయము - ప్రళయము; ప్రాలేయము - మంచు)
(గణరత్న మహోదధిలో ౧౨౬ శ్లోకవృత్తిలో శబ్దశక్తి స్వాభావ్యాత్ స్వార్థికాణ్ప్రత్యయాంత స్యాఽపి కాకుద శబ్దస్య అర్థభేదో ద్రష్టవ్యః అని కలదు.)

ఖ) స్వార్థమున నామ, రూప, భాగ, శబ్దములకు 'ధేయ' ప్రత్యయము వచ్చును.
నామధేయము, రూపధేయము, భాగధేయము

గ) అషడక్ష, అలంకర్మన్, అలంపురుష, శబ్దములకు స్వార్థమున 'ఈన' ప్రత్యయము వచ్చును.

అషడక్ష - ఈనము = అషడక్షీణము (ఆఱుకన్నులం లేని రహస్యము; అనఁగా ముగ్గురు లేని రహస్యము)
అలంకర్మన్ - ,, = అలంకర్మీణము (కర్మకు సమర్థమైన)
అలంపురుష - ,, = అలంపురుషీణము (పురుషునకుఁ దగిన)

(ఘ) దిగర్థకములు కాని ప్రాక్, పరాక్, అవాక్, అర్వాక్, ప్రత్యక్, ఉదక్, సమ్యక్, సధ్ర్యక్, తిర్యక్, విష్వద్ర్యక్, శబ్దములకు స్వార్థమున 'ఈన' ప్రత్యయము వచ్చును.

ప్రాక్ - ఈన = ప్రాచీనము (చూ. సూ. ౩౭౧)
పరాక్ - ,, = పరాచీనము
అవాక్ - ,, = అవాచీనము
అర్వాక్- ,, = అర్వాచీనము (అవరే కాలే, దేశే వా అంచతి చూ. సూ. ౬౯౨) ఇది ప్రాచీన పదమునకుఁ బ్రతిద్వంద్విపదము
ప్రత్యక్ - ,, = ప్రతీచీనము (చూ. సూ. ౩౭౨)
ఉదక్ - ,, = ఉదీచీనము ,,
సమ్యక్- ,, = సమీచీనము ,,
సధ్ర్యక్- ,, = సధ్రీచీనము ,,
విష్వద్ర్యక్ ,, = విష్వద్రీచీనము (సర్వతోముఖమైన)

౬౦. విష్వ, ద్రీచీన గమన శిక్షకాచార్యుడు.

(జ) తిర్యక్ (తిరి + అక్) శబ్దమునకు 'ఈన, ఈ' ప్రత్యయములు పరమగునేని 'అక్' యొక్క 'అ' కారమునకు లోపమును, 'తిరి'కి 'తిరస్' ఆదేశమును వచ్చును. ౩౭౧ సూత్రముచే 'క' కారము చకార మగును.

తిర్యక్ + ఈన = తిరస్ + చ్ + ఈన = తిరశ్చీనము

(చ) ఈ క్రింది శబ్దములకు స్వార్థమున యథాసంభవముగాఁ బ్రత్యయములు వచ్చును.

ఓషధి - అణ్ = ఔషధము
దేవ - తా(తల్)= దేవతా
మృత్ - తికా(తికణ్)= మృత్తికా
,, - స్నా మృత్స్నా
,, - స్నా మృత్స్నా

(ఛ) నామధేయ వాచకములందుఁ బర్యాయమునఁ బూర్వోత్తర పదములు లోపించును.

లోపా-లోపాముద్రా: సత్యభామా - సత్యా; భామా
చంద్రశేఖరుఁడు - చంద్రుఁడు - శేఖరుఁడు మొ॥

ఇట్టిచో లోకప్రసిద్ధినిఁ జూడవలయును. దీనినే "నామైక దేశే నామగ్రహణం" అందురు.

౭౦౬. కుటీ, శమీ, తూణీ, శబ్దములకు హ్రస్వార్థమున ర (రణ్) ప్రత్యయము వచ్చును.

కుటీరము, శమీరము, తూణీరము.

(క) కటీ 'శబ్దమునకును' ఈ 'ర' ప్రత్యయమగపడుచున్నది.

సీ. పట్టుసూత్రమయంబు పసిఁడియొడ్డాణమే యిగురుఁబోఁడికటీర మెక్కనొక్క ?

'కాశీఖండము'

౨౦౭. వత్స, ఉక్షన్, అశ్వ, ఋషభ, శబ్దములకుఁ బ్రవృత్తి నిమిత్త తనుత్వ ద్యోతక ముగా తర (ష్టరచ్) ప్రత్యయము వచ్చును. 'ఉక్షన్' యొక్క నకారము లోపించును.

(క) ఇట వత్సత్వము, ఉక్షత్వము, అశ్వత్వము, ఋషభత్వము అనునవి ప్రవృత్తి నిమిత్తములు.

వత్సతరము (వత్సత్వ మల్పముగాఁ గలది; వత్సమనఁ బ్రథమ వయస్సు గలది. ద్వితీయ వయస్సు ప్రాప్తించినపుడు ప్రథమ వయస్సు సన్నగిల్లును గదా. కావున ద్వితీయ వయస్సును పొందిన వత్సము వత్సతరము.)

ఉక్షతరము (ఉక్షత్వ మల్పముగాఁ గలది; ఉక్షమనఁగా, తరుణమగు బలీవర్దము. ద్వితీయవయస్సగు తారుణ్యము సన్నగిల్లిన ఉక్షము ఉక్షతరము. అనఁగాఁ గొంచెము ముదురుబారిన యెద్దు)

అశ్వతరము (అశ్వత్వ మల్పముగాఁ గలది; గాడిదవలన నాడుగుఱ్ఱమునకుఁ బుట్టినది. అనఁగాఁ గంచరగాడిద. దీనియం దశ్వత్వము కొఱవడి యున్నది.)

ఋషభతరము (ఋషభత్వ మల్పముగాఁ గలది; భారవహన సమర్థమైనది ఋషభము. భారవహనమందు మందశక్తిగలది ఋషభతరము. దీని యందు ఋషభత్వము సన్నగిల్లినదిగదా.)

౨౦౮. వీప్సయందు ద్విరుక్తి వచ్చును.

వీప్సయనఁగాఁ గార్త్స్న్యము అనఁగా నంతయు నని యర్థము.

వృక్షవృక్షము, (ఎల్లవృక్షములు)

పత్రపత్రము. (ఎల్లపత్రములు)

సంస్కృతమున "వృక్షం వృక్షం సించతి;" "గ్రామో గ్రామో రమణీయః" అని వ్యస్తముగానే యుండును. కానీ యాంధ్రమున 'దిన దిన ప్రవర్ధమానము' అనుచో దినదినమని యున్నది. ఇట్లే క్రమక్రమము, జన్మజన్మలు, మొదలగు ప్రయోగములు గలవు - కావున వృక్షవృక్షము, పత్ర పత్రము అన్న విధమున నుదాహరణములు చూపఁబడినవి.

(క) గుణవాచకములకు సాదృశ్యార్థమున ద్విరుక్తి వచ్చును.

శుక్ల శుక్లము (శుక్లసదృశము; ఈషచ్ఛుక్లమని యర్థము)

మందమందము. (ఈషన్మందము)

(ఖ) కర్మ వ్యతీహారమున నీ క్రిందిశబ్దములకు ద్విత్వము వచ్చును. రూపములు యథాప్రయుక్తముగా గ్రాహ్యములు. కర్మవ్యతీహార మనఁ గ్రియావినిమయము.

అన్య + అన్య = అన్యోన్యము

పర + పర = పరస్పరము

ఇతర + ఇతర = ఇతరేతరము.

౪౦౯. ప్రకారార్థమున ధా (ధాల్) ప్రత్యయము వచ్చును.

ద్విధా, త్రిధా, చతుర్ధా, శతధా, సహస్రధా, సర్వధా, ఉభయధా.

(క) షట్ + ధా, షోఢా; షడ్ధా అని రూపద్వయ ముండును.

(ఖ) ప్రకారార్థమున ద్వి, త్రి, శబ్దముల 'ఇ' కారమునకు 'ఏధా' ప్రత్యయమును వచ్చును.

ద్వి + ఏధా = ద్వేధా      త్రి + ఏధా = త్రేధా

౪౧౦. ఇవార్థమున 'వత్' ప్రత్యయము.

బ్రాహ్మణవత్ (బ్రాహ్మణ ఇవ)

(క) అర్హార్థమునను 'వత్' ప్రత్యయము వచ్చును.

విధివత్

రాగాద్యర్థక ప్రత్యయప్రకరణము సమాప్తము.

---

## ౩. అభూత తద్భావ ప్రత్యయ (చ్వి) ప్రకరణము

౪౧౧. అభూత తద్భావార్థమున వికృతివాచకపదమునకుఁ బరముగా కృ, భూ, ధాతు కృదంతరూపములు వికల్పముగా వచ్చును. అప్పుడు వికృతివాచకాంతము నందున్న అ, ఆ, కారములకు 'ఈ' కారమును, ఇ, ఉ, కారములకు దీర్ఘమును, 'ఋ' కారమునకు 'రీ'వర్ణమును వచ్చును. దీనికి 'చ్వి' ప్రత్యయాంత మని పేరు. వికల్పపక్షమున నీ క్రింది కుండలీకరణమునందు వలెనే వాక్యముండును.

లక్ష్య - భూతము = లక్ష్మీభూతము (అలక్ష్యం లక్ష్యం భూతం)

,, - కృతము = లక్ష్మీకృతము. (అలక్ష్యం లక్ష్యం కృతం)

గంగా - భూతము = గంగీభూతము.

,, - కృతము = గంగీకృతము.

శుచి - భూతము = శుచీభూతము.

,, - కృతము = శుచీకృతము.

పటు - భూతము = పటూభూతము.

,, - కృతము = పటూకృతము.

పితృ - భూతుఁడు = పిత్రీభూతుఁడు.

,, - కృతము = పిత్రీకృతము.

(క) కారణభూతము, లక్ష్యభూతము, మొదలగునవి ౫౫౮ వ సూత్రముచే సిద్ధములు.

౪౧౨. పదాంతమందలి నకారమును, అరుస్, మనస్, చక్షుస్, చేతస్, రహస్, రజస్, శబ్దముల సకారమును ఈ యర్థమున లోపించును.

భస్మన్ + భూతము = భస్మీభూతము.
,, కృతము = భస్మీకృతము.
చక్షుస్ - భూతము = చక్షూభూతము.
,, - కృతము = చక్షూకృతము.
విరజస్ - భూతము = విరజీభూతము.
,, - కృతము = విరజీకృతము. మొ.

౪౧౩. 'సంపూర్ణ వికారమును బొందిన' అనునర్థమున వికృతివాచక పదమునకు సాత్ (సాతి) ప్రత్యయము వచ్చును. కృ, భూ, ధాతు కృదంతరూపములు దాని కనుప్రయుక్తము లగును.

భస్మసాద్భూతము (సంపూర్ణముగా భస్మవికారమును బొందినది)
భస్మసాత్కృతము ( ,, )

(క) తదధీనార్థమునందును 'సాత్' ప్రత్యయము వచ్చును.

రాజసాత్కృతుఁడు. (రాజాధీనుఁడు)

(ఖ) ఉపపదములేకయుఁ గేవలమైన 'సాత్' ప్రత్యయమును 'కృ' ధాతువుయొక్క అనుప్రయోగమును గానవచ్చుచున్నది.

సాత్కరించి (అధీనముచేసి)

అభూత తద్భావ ప్రకరణము సమాప్తము

---

## ౪. విశేషణ ప్రకరణము

౪౧౪. రెంటిలో నొకదాని కతిశయమును వివక్షించు నపుడును, బెక్కింటిలో నొక దాని కతిశయమును వివక్షించునపుడును క్రమముగా విశేషణవాచకములకు తర (తరప్) తమ (తమప్) ప్రత్యయములు వచ్చును.

లఘుతరము — లఘుతమము. అణుతరము — అణుతమము. ఘనతరము — ఘనతమము

(క) నామవాచకములకును తర, తమ, ప్రత్యయములు వచ్చును.

పాచకతరుఁడు — పాచకతముఁడు విద్వత్తరుఁడు — విద్వత్తముఁడు.
సర్పిస్ — సర్పిష్టమము (చూ. సూ. ౩౪౦ క)

(పురుషాంతరవాచకమగు 'తరము' అను శబ్దమాంధ్రశబ్దము. తరతరములు మొ.)

(ఖ) తర, తమ, ప్రత్యయములు పరమగుచో 'న'కారాంత శబ్దముల 'న'కారము లోపించును,

ధనిన్ - తరుఁడు = ధనితరుఁడు - ధనితముఁడు.

యువన్ - ,, = యువతరుఁడు - యువతముఁడు.

(గ) అవ్యయములకును తర, తమ ప్రత్యయములు చేర్పఁబడును. అప్పు డా రూపము విశేషణ మగును.

ఉచ్చైః - తర = ఉచ్చైస్తరము.

,, - తమ = ఉచ్చైస్తమము.

౨౧౭. గుణవాచక విశేషణములకును, మత్, వత్, (మతుప్) విన్, ప్రత్యయాంతము లకును, తర, తమార్థమున ఈయస్ (ఈయసున్) ఇష (ఇష్ఠన్) ప్రత్యయములు వచ్చును.

౨౧౮. ఈయస్, ఇష్ఠ, ప్రత్యయములు పరమగునేని అజంత విశేషణ వాచకముల యంత్యాచ్చును, హలంత విశేషణ వాచకముల అంత్యహల్లును దాని పూర్వాచ్చును, మత్, వత్, విన్ ప్రత్యయములును, వాని పూర్వాచ్చును లోపించును.

లఘు + ఈయస్; ఇష్ఠ = లఘీయస్ - లఘిష్ఠము.
అణు ,, ,, = అణీయస్ - అణిష్ఠము.
స్వాదు ,, ,, = స్వాదీయస్ - స్వాదిష్ఠము.
సాధు ,, ,, = సాధీయస్ - సాధిష్ఠము.
మహత్ ,, ,, = మహీయస్ - మహిష్ఠము.
మతిమత్ ,, ,, = మతీయస్ - మతిష్ఠము.
బ్రహ్మవత్ ,, ,, = బ్రహ్మీయస్ - బ్రహ్మిష్ఠుఁడు.
కర్మవత్ ,, ,, = కర్మీయస్ - కర్మిష్ఠుఁడు.
మేధావిన్ ,, ,, = మేధీయస్ - మేధిష్ఠుఁడు.
స్రగ్విన్ ,, ,, = స్రజీయస్ - స్రజిష్ఠము. (ఇట, 'విన్' లోపింపఁగా 'గ' కారము 'జ'కార మగును.)

(ఛ) కృశాదులలోని 'ఋ'కారమునకు ఈయస్, ఇష్ఠ ప్రత్యయములు పరమగునేని రేఫము వచ్చును.

కృశ - ఈయస్, ఇష్ఠ = క్రశీయస్, క్రశిష్ఠము.
దృఢ - ,, ,, = ద్రఢీయస్, ద్రఢిష్ఠము.
పరివృఢ- ,, ,, = పరివ్రఢీయస్, పరివ్రఢిష్ఠము.
పృథు - ,, ,, = ప్రథీయస్, ప్రథిష్ఠము
భృశ - ,, ,, = భ్రశీయస్, భ్రశిష్ఠము.
మృదు - ,, ,, = మ్రదీయస్, మ్రదిష్ఠము,

(ఖ) ఈయస్, ఇష్ఠ, ప్రత్యయములు పరమగునేని అధోనిర్దిష్ట శబ్దముల రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

| | | | | |
|---|---|---|---|---|
| అంతిక | - | నేదీయస్ | — | నేదిష్ఠము |
| అల్ప | - | అల్పీయస్, కనీయస్ | — | అల్పిష్ఠము, కనిష్ఠము |
| ఉరు | - | వరీయస్ | — | వరిష్ఠము |
| క్షిప్ర | - | క్షేపీయస్ | — | క్షేపిష్ఠము |
| క్షుద్ర | - | క్షోదీయస్ | — | క్షోదిష్ఠము |
| గురు | - | గరీయస్ | — | గరిష్ఠము |
| దీర్ఘ | - | ద్రాఘీయస్ | — | ద్రాఘిష్ఠము |
| దూర | - | దవీయస్ | — | దవిష్ఠము |
| ప్రశస్య | - | శ్రేయస్-జ్యాయస్ | — | శ్రేష్ఠము, జ్యేష్ఠము |
| ప్రియ | - | ప్రేయస్ | — | ప్రేష్ఠము |
| బహు | - | భూయస్ | — | భూయిష్ఠము |
| బహుల | - | బంహీయస్ | - | బంహిష్ఠము |
| బాఢ | - | సాధీయస్ | — | సాధిష్ఠము |
| యువన్ | - | యవీయస్, కనీయస్ | — | యవిష్ఠము, కనిష్ఠము |
| విపుల | - | జ్యాయస్ | — | జ్యేష్ఠము |
| వృద్ధ | - | వర్షీయస్, జ్యాయస్ | — | వర్షిష్ఠము, జ్యేష్ఠము |
| స్థిర | - | స్థేయస్ | — | స్థేష్ఠము |
| స్థూల | - | స్థవీయస్ | — | స్థవిష్ఠము |
| స్ఫిర | - | స్ఫేయస్ | — | స్ఫేష్ఠము |
| హ్రస్వ | - | హ్రసీయస్ | — | హ్రసిష్ఠము |
| బృహత్ | - | బర్హీయస్ | — | బర్హిష్ఠము |

(గ) అత్యతిశయమును బోధించుటకై తర, తమ ప్రత్యయములు ఈయస్, ఇష్ఠ ప్రత్యయాంతముల పైనిఁ జేర్పఁబడును.

శ్రేయస్తరము - శ్రేయస్తమము

శ్రేష్ఠతరము - శ్రేష్ఠతమము

విశేషణ ప్రకరణము సమాప్తము.

## ౫. సంఖ్యావాచక ప్రకరణము

| | సంఖ్యావాచకములు | పూరణవాచకములు |
|---|---|---|
| ౧ | ఏక | ప్రథమము, ఆదిమము, అగ్రిమము |
| ౨ | ద్వి | ద్వితీయము, ద్వైతీయీకము |
| ౩ | త్రి | తృతీయము, తార్తీయీకము |
| ౪ | చతుస్ | చతుర్థము, తురీయము, తుర్యము |
| ౫ | పంచ | పంచమము |
| ౬ | షట్ | షష్ఠము, షాష్ఠము (షష్ఠమము – అసాధువు) |
| ౭ | సప్త | సప్తమము |
| ౮ | అష్ట | అష్టమము; ఆష్టమము |
| ౯ | నవ | నవమము |
| ౧౦ | దశ | దశమము |
| ౧౧ | ఏకాదశ | ఏకాదశము |
| ౧౨ | ద్వాదశ | ద్వాదశము |
| ౧౩ | త్రయోదశ | త్రయోదశము |
| ౧౪ | చతుర్దశ | చతుర్దశము |
| ౧౫ | పంచదశ | పంచదశము |
| ౧౬ | షోడశ | షోడశము |
| ౧౭ | సప్తదశ | సప్తదశము |
| ౧౮ | అష్టాదశ | అష్టాదశము |
| ౧౯ | నవదశ, ఏకోనవింశతి, ఊనవింశతి, ఏకాన్నవింశతి | నవదశము, ఏకోనవింశము, ఏకోనవింశతితమము, ఊనవింశము, ఊనవింశతితమము, ఏకాన్నవింశము, ఏకాన్నవింశతితమము. |
| ౨౦ | వింశతి | వింశము, వింశతితమము |
| ౨౧ | ఏకవింశతి | ఏకవింశము, ఏకవింశతితమము |
| ౨౨ | ద్వావింశతి | ద్వావింశము, ద్వావింశతితమము |
| ౨౩ | త్రయోవింశతి | త్రయోవింశము, త్రయోవింశతితమము |
| ౨౪ | చతుర్వింశతి | చతుర్వింశము, చతుర్వింశతితమము |
| ౨౫ | పంచవింశతి | పంచవింశము, పంచవింశతితమము |
| ౨౬ | షడ్వింశతి | షడ్వింశము, షడ్వింశతితమము |
| ౨౭ | సప్తవింశతి | సప్తవింశము; సప్తవింశతితమము |
| ౨౮ | అష్టావింశతి | అష్టావింశము, అష్టావింశతితమము |

| | | |
|---|---|---|
| ౨౯ | నవవింశతి | నవవింశము, నవవింశతితమము |
| | ఏకోనత్రింశత్ | ఏకోనత్రింశము, ఏకోనత్రింశత్తమము |
| | ఊనత్రింశత్ | ఊనత్రింశము, ఊనత్రింశత్తమము |
| | ఏకాన్నత్రింశత్ | ఏకాన్నత్రింశము, ఏకాన్నత్రింశత్తమము |
| ౩౦ | త్రింశత్ | త్రింశము, త్రింశత్తమము |
| ౩౧ | ఏకత్రింశత్ | ఏకత్రింశము, ఏకత్రింశత్తమము |
| ౩౨ | ద్వాత్రింశత్ | ద్వాత్రింశము, ద్వాత్రింశత్తమము |
| ౩౩ | త్రయస్త్రింశత్ | త్రయస్త్రింశము, త్రయస్త్రింశత్తమము |
| ౩౪ | చతుస్త్రింశత్ | చతుస్త్రింశము, చతుస్త్రింశత్తమము |
| ౩౫ | పంచత్రింశత్ | పంచత్రింశము, పంచత్రింశత్తమము |
| ౩౬ | షట్త్రింశత్ | షట్త్రింశము, షట్త్రింశత్తమము |
| ౩౭ | సప్తత్రింశత్ | సప్తత్రింశము, సప్తత్రింశత్తమము |
| ౩౮ | అష్టాత్రింశత్ | అష్టాత్రింశము, అష్టాత్రింశత్తమము. |
| ౩౯ | నవత్రింశత్ | నవత్రింశము, నవత్రింశత్తమము. |
| | ఏకోనచత్వారింశత్ | ఏకోనచత్వారింశము, ఏకోనచత్వారింశత్తమము. |
| | ఊనచత్వారింశత్ | ఊనచత్వారింశము, ఊనచత్వారింశత్తమము |
| | ఏకాన్నచత్వారింశత్ | ఏకాన్నచత్వారింశము, ఏకాన్నచత్వారింశత్తమము |
| ౪౦ | చత్వారింశత్ | చత్వారింశము, చత్వారింశత్తమము |
| ౪౧ | ఏకచత్వారింశత్ | ఏకచత్వారింశము, ఏకచత్వారింశత్తమము |
| ౪౨ | ద్వాచత్వారింశత్ | ద్వాచత్వారింశము, ద్వాచత్వారింశత్తమము |
| | ద్విచత్వారింశత్ | ద్విచత్వారింశము, ద్విచత్వారింశత్తమము. |
| ౪౩ | త్రయశ్చత్వారింశత్ | త్రయశ్చత్వారింశము, త్రయశ్చత్వారింశత్తమము |
| | త్రిచత్వారింశత్ | త్రిచత్వారింశము, త్రిచత్వారింశత్తమము |
| ౪౪ | చతుశ్చత్వారింశత్ | చతుశ్చత్వారింశము, చతుశ్చత్వారింశత్తమము |
| ౪౫ | పంచచత్వారింశత్ | పంచచత్వారింశము, పంచచత్వారింశత్తమము |
| ౪౬ | షట్చత్వారింశత్ | షట్చత్వారింశము, షట్చత్వారింశత్తమము |
| ౪౭ | సప్తచత్వారింశత్ | సప్తచత్వారింశము, సప్తచత్వారింశత్తమము |
| ౪౮ | అష్టాచత్వారింశత్ | అష్టాచత్వారింశము, అష్టాచత్వారింశత్తమము |
| | అష్టచత్వారింశత్ | అష్టచత్వారింశము, అష్టచత్వారింశత్తమము |
| ౪౯ | నవచత్వారింశత్ | నవచత్వారింశము, నవచత్వారింశత్తమము |
| | ఏకోనపంచాశత్ | ఏకోనపంచాశము, ఏకోనపంచాశత్తమము |
| | ఊనపంచాశత్ | ఊనపంచాశము, ఊనపంచాశత్తమము |
| | ఏకాన్నపంచాశత్ | ఏకాన్నపంచాశము, ఏకాన్నపంచాశత్తమము |

| | | |
|---|---|---|
| ౫౦ | పంచాశత్ | పంచాశము, పంచాశత్తమము |
| ౫౧ | ఏకపంచాశత్ | ఏకపంచాశము, ఏకపంచాశత్తమము |
| ౫౨ | ద్వాపంచాశత్ | ద్వాపంచాశము, ద్వాపంచాశత్తమము |
| | ద్విపంచాశత్ | ద్విపంచాశము, ద్విపంచాశత్తమము |
| ౫౩ | త్రిపంచాశత్ | త్రిపంచాశము, త్రిపంచాశత్తమము |
| | త్రయఃపంచాశత్ | త్రయఃపంచాశము, త్రయఃపంచాశత్తమము |
| ౫౪ | చతుష్పంచాశత్ | చతుష్పంచాశము, చతుష్పంచాశత్తమము |
| ౫౫ | పంచపంచాశత్ | పంచపంచాశము, పంచపంచాశత్తమము |
| ౫౬ | షట్పంచాశత్ | షట్పంచాశము, షట్పంచాశత్తమము |
| ౫౭ | సప్తపంచాశత్ | సప్తపంచాశము, సప్తపంచాశత్తమము |
| ౫౮ | అష్టాపంచాశత్ | అష్టాపంచాశము, అష్టాపంచాశత్తమము |
| | అష్టపంచాశత్ | అష్టపంచాశము, అష్టపంచాశత్తమము |
| ౫౯ | నవపంచాశత్ | నవపంచాశము, నవపంచాశత్తమము |
| | ఏకోనషష్టి | ఏకోనషష్టితమము |
| | ఊనషష్టి | ఊనషష్టితమము |
| | ఏకాన్నషష్టి | ఏకాన్నషష్టితమము |
| ౬౦ | షష్టి | షష్టితమము |
| ౬౧ | ఏకషష్టి | ఏకషష్టము, ఏకషష్టితమము |
| ౬౨ | ద్వాషష్టి | ద్వాషష్టము, ద్వాషష్టితమము |
| | ద్విషష్టి | ద్విషష్టము, ద్విషష్టితమము |
| ౬౩ | త్రిషష్టి | త్రిషష్టము, త్రిషష్టితమము |
| | త్రయష్షష్టి | త్రయష్షష్టము, త్రయష్షష్టితమము |
| ౬౪ | చతుష్షష్టి | చతుష్షష్టము, చతుష్షష్టితమము |
| ౬౫ | పంచషష్టి | పంచషష్టము, పంచషష్టితమము |
| ౬౬ | షట్షష్టి | షట్షష్టము, షట్షష్టితమము |
| ౬౭ | సప్తషష్టి | సప్తషష్టము, సప్తషష్టితమము |
| ౬౮ | అష్టాషష్టి | అష్టాషష్టము, అష్టాషష్టితమము |
| | అష్టషష్టి | అష్టషష్టము, అష్టషష్టితమము |
| ౬౯ | నవషష్టి | నవషష్టము, నవషష్టితమము |
| | ఏకోనసప్తతి | ఏకోనసప్తతితమము |
| | ఊనసప్తతి | ఊనసప్తతితమము |
| | ఏకాన్నసప్తతి | ఏకాన్నసప్తతితమము |

| | | |
|---|---|---|
| ౭౦ | సప్తతి | సప్తతితమము |
| ౭౧ | ఏకసప్తతి | ఏకసప్తతము, ఏకసప్తతితమము |
| ౭౨ | ద్వాసప్తతి | ద్వాసప్తతము, ద్వాసప్తతితమము |
| | ద్విసప్తతి | ద్విసప్తతము, ద్విసప్తతితమము |
| ౭౩ | త్రిసప్తతి | త్రిసప్తతము, త్రిసప్తతితమము |
| | త్రయస్సప్తతి | త్రయస్సప్తతము, త్రయస్సప్తతిమము |
| ౭౪ | చతుస్సప్తతి | చతుస్సప్తతము, చతుస్సప్తతిమము |
| ౭౫ | పంచసప్తతి | పంచసప్తతము, పంచసప్తతితమము |
| ౭౬ | షట్సప్తతి | షట్సప్తతము, షట్సప్తతితమము |
| ౭౭ | సప్తసప్తతి | సప్తసప్తతము, సప్తసప్తతితమము |
| ౭౮ | అష్టాసప్తతి | అష్టాసప్తతము, అష్టాసప్తతితమము |
| | అష్టసప్తతి | అష్టసప్తతము, అష్టసప్తతితమము |
| ౭౯ | నవసప్తతి | నవసప్తతము, నవసప్తతితమము |
| | ఏకోనాశీతి | ఏకోనాశీతితమము |
| | ఊనాశీతి | ఊనాశీతితమము |
| | ఏకాన్నాశీతి | ఏకాన్నాశీతితమము |
| ౮౦ | అశీతి | అశీతితమము |
| ౮౧ | ఏకాశీతి | ఏకాశీతము, ఏకాశీతితమము |
| ౮౨ | ద్వ్యశీతి | ద్వ్యశీతము, ద్వ్యశీతితమము |
| ౮౩ | త్ర్యశీతి | త్ర్యశీతము, త్ర్యశీతితమము |
| ౮౪ | చతురశీతి | చతురశీతము, చతురశీతితమము |
| ౮౫ | పంచాశీతి | పంచాశీతము, పంచాశీతితమము |
| ౮౬ | షడశీతి | షడశీతము, షడశీతితమము |
| ౮౭ | సప్తాశీతి | సప్తాశీతము, సప్తాశీతితమము |
| ౮౮ | అష్టాశీతి | అష్టాశీతము, అష్టాశీతితమము |
| ౮౯ | నవాశీతి | నవాశీతము, నవాశీతితమము |
| | ఏకోననవతి | ఏకోననవతితమము |
| | ఊననవతి | ఊననవతితమము |
| | ఏకాన్ననవతి | ఏకాన్ననవతితమము |
| ౯౦ | నవతి | నవతితమము |
| ౯౧ | ఏకనవతి | ఏకనవతము, ఏకనవతితమము |

| | |
|---|---|
| ౯౨ ద్వానవతి | ద్వానవతము, ద్వానవతితమము |
| ద్వినవతి | ద్వినవతము, ద్వినవతితమము |
| ౯౩ త్రినవతి | త్రినవతము, త్రినవతితమము |
| త్రయోనవతి | త్రయోనవతము, త్రయోనవతితమము |
| ౯౪ చతుర్నవతి | చతుర్నవతము, చతుర్నవతితమము |
| ౯౫ పంచనవతి | పంచనవతము, పంచనవతితమము |
| ౯౬ షణ్ణవతి (చూ.సూ.౨౩.) | షణ్ణవతము, షణ్ణవతితమము |
| ౯౭ సప్తనవతి | సప్తనవతము, సప్తనవతితమము |
| ౯౮ అష్టానవతి | అష్టానవతము, అష్టానవతితమము |
| అష్టనవతి | అష్టనవతము, అష్టనవతితమము. |
| ౯౯ నవనవతి | నవనవతము, నవనవతితమము |
| ఏకోనశతము | ఏకోనశతతమము |
| ఊనశతము | ఊనశతతమము |
| ఏకాన్నశతము | ఏకాన్నశతతమము |
| ౧౦౦ శతము | శతతమము |
| ౧౦౦౦ సహస్రము | సహస్రతమము |

(క) పై యుదాహరణములందు ద్వి, అష్ట (అష్టన్) శబ్దములకు దశ, వింశతి, త్రింశత్, శబ్దములు పరమగుచో 'ఆ'కార మంతాదేశముగా వచ్చినది. 'త్రి' శబ్దమునకు దశాదిశబ్దములు పరమగుచో 'త్రయస్' ఆదేశము వచ్చినది. మరియును ద్వి, అష్ట (అష్టన్) శబ్దములకును, 'త్రి'శబ్దమునకును, చత్వారింశత్, పంచాశత్, షష్టి, సప్తతి, నవతి, శబ్దములు పరమగుచో వికల్పముగాఁ గ్రమముగా 'ఆ'కార మంతాదేశముగను, 'త్రయస్' ఆదేశమును వచ్చినవి. మరియును షట్ (షష్) శబ్దమును 'దశ' శబ్దమును గలిసి 'షోడశ'గా మాఱినది.

(ఖ) పూరణార్థమున షష్టి, సప్తతి, అశీతి, నవతి శబ్దములకు 'తమ' ప్రత్యయము మాత్రమే (షష్టితమము మొ.) వచ్చును. కానీ ఇవి ఏకాదినవాంత సంఖ్యావాచక పూర్వకము లగుచోఁ దుది ఇకార స్థానమున వికల్పముగా 'అ' కార మాదేశ మగును.

ఏకషష్టము, ద్వాషష్టము, చతురశీతము.

ఏకసప్తతము, చతుస్సప్తతము, షణ్ణవతము మొ॥

(గ) బహు, గణ శబ్దములకుఁ బూరణార్థమున తిథ (తిథుక్) ప్రత్యయము వచ్చును.
బహుతిథము, గణతిథము.

౧. 'తిథ' ప్రత్యయము పూరణార్థక మైనను లోకమున స్వార్థముననే ప్రయుక్తమై యున్నది.
బహుతిథకాలము (కాలే గతే బహుతిథే)

(ఘ) శతాదులకుఁ బూరణార్థమునఁ గేవలము 'తమ' ప్రత్యయము వచ్చును.
శతతమము, సహస్రతమము, కోటితమము.

(ఙ) పూరణార్థమునఁ గేవల సంఖ్యావాచకములును బ్రయుక్తములై యున్నవి.
శతాంశము (శతతమాంశము)
సహస్రాంశము (సహస్రతమాంశము)
త్రిభాగశేషాసు నిశాసు చ క్షణం (తృతీయభాగశేషాసు)
త్రివిష్టపము (తృతీయంవిష్టపం) మొ.

(చ) శతాధిక సంఖ్యలను దెలుపవలసినపుడు సంఖ్యావాచకములకు ఉత్తర, లేక 'అధిక' పదములను జేర్పవలయును. పూరణార్థమున వానికి 'తమ' ప్రత్యయమును వచ్చును.
అష్టోత్తరశతము (౧౦౮)
అష్టాధికశతము ,,
వింశత్యుత్తరసహస్రము (౧౦౨౦)
వింశత్యధిక సహస్రము ,,
అష్టోత్తరశతతమము మొ. (నూటయెనిమిదవ)

(ఛ) కొన్నియెడల ఉత్తర, అధిక, పదములులేకయుఁ బ్రయోగములగపడుచున్నవి.
'రామేణైకశతం తేషాం' భట్టి
ఏకశతం = ఏకాధికశతం (వ్యాఖ్య)

౪౧౭. సంఖ్యావాచకములకు నవయవార్థమందు తయ (తయప్) ప్రత్యయము వచ్చును.
ద్వితయము, త్రితయము, పంచతయము, షట్తయము.

(క) ద్వి, త్రి, శబ్దములకు అవయవార్థమందు 'ఇ'కారమునకు 'అయ' (అయచ్) ప్రత్యయమును వచ్చును.
ద్వి - ద్వయము (రెండవయవములు గలది)
త్రి - త్రయము (మూఁడు ,, )
చతుస్ - త్రయము - చతుష్ - తయము = చతుష్టయము (మూ. సూ. ౩౪౦ క)

(ఖ) 'ఉభ'శబ్దమునకు నంతాదేశముగా నిత్యముగా 'అయ' వచ్చును.
ఉభ - ఉభయము (రెండవయవములు గలది)

సంఖ్యావాచకప్రకరణము సమాప్తము.

## ౬. భావ ప్రత్యయ ప్రకరణము

౪౧౮. ఎల్ల ప్రాతిపదికములకును భావార్థమున త్వ, తా (తల్) ప్రత్యయములు వచ్చును.

గోత్వము - గోతా - జాగ్రత్తా (జాగ్రత - అసాధువు) మిథ్యాత్వము
చతుష్టత్వము చూ. సూ. ౩౪౦ క)

(క) త్వ, తా, ప్రత్యయములు పరమగునేని ప్రాతిపదికాంత నకారము లోపించును.

బ్రహ్మన్ - త్వ = బ్రహ్మత్వము; బ్రహ్మతా

(ఖ) మమత్వము, మమతా, (చూ సూ. ౫౮౪ జ) ఇటు 'తపతా' ఇత్యాదులు గానరావు.

(గ) మమతా, మమత్వము, అహంతా, అహంత్వము మొదలగునెడ మమ, అహం శబ్దములు, విభక్తి ప్రతిరూపకావ్యయములు.

(ఘ) త్వ. తా, ప్రత్యయములు పరమగునేని గుణవాచకములకు హ్రస్వము, (పుంవద్భావము) వచ్చును.

సమాస, కృదంత, తద్ధిత, అవ్యయ, జాతి, సంఖ్యావాచకభిన్న మగుః నర్థవంత మగు శబ్దస్వరూపము గుణవాచకము.

శుక్లా - త్వ = శుక్లత్వము (శుక్లాయాః భావః)

(జ) గుణవాచకములుగాని విశేషణవాచకములకు వికల్పముగా హ్రస్వము వచ్చును.

కృతార్థా - త్వ = కృతార్థాత్వము, కృతార్థత్వము (ఈ వికల్పవిషయమున 'శరదః కృతార్థతా ఇత్యాదౌతు సామాన్యే నపుంసకమ్' అను కౌముదీవాక్యము ప్రమాణము)

(చ) 'ఏకా' శబ్దమునకు నిత్యముగా హ్రస్వము వచ్చును.

ఏకా - త్వ - ఏకత్వము (ఏకస్యాః భావః)

౪౧౯. భావార్థమున 'పృథు' మొదలగు శబ్దములకు వికల్పముగా ఇమన్ (ఇమనిచ్) ప్రత్యయమును, ఋకారమునకు రేఫమును వచ్చును. వికల్ప పక్షమున 'ఉ'కారాంతములకు 'అణ్' ప్రత్యయమును, (చూ. సూ. ౪౨౩) అకారాంతములకు 'యణ్' ప్రత్యయమును వచ్చును. (చూ. సూ. ౪౨౦) 'ఇమన్' ప్రత్యయము పరమగునేని ఆదివృద్ధి రాదు. అంత్యాచ్చులోపించును.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| పృథు | - | ఇమన్ | = | ప్రథిమము; | పృథు | + అణ్ | = | పార్థవము |
| మృదు | - | ,, | = | మ్రదిమము; | మృదు | + ,, | = | మార్దవము |
| తను | - | ,, | = | తనిమము; | తను | + ,, | = | తానవము |
| లఘు | - | ,, | = | లఘిమము; | లఘు | + ,, | = | లాఘవము |
| అణు | - | ,, | = | అణిమము; | అణు | + ,, | = | ఆణవము |

భ్రశ - ,, = భ్రశిమము; (యఞ్ ప్రత్యయాంతప్రయోగము లేదు)
క్రశ - ,, = క్రశిమము; కృశ - యఞ్ = కార్శ్యము
దృఢ - ,, = ద్రఢిమము; దృఢ - ,, = దార్ఢ్యము
పరివృఢ - , = పరివ్రఢిమము; (యఞ్ ప్రత్యయాంత ప్రయోగము లేదు)
మధుర - ,, = మధురిమము; మధుర - ,, = మాధుర్యము
శీత - ,, = శీతిమము; శీత - ,, = శైత్యము
ఉష్ణ - ,, = ఉష్ణిమము; ఉష్ణ - ,, = ఔష్ణ్యము
జడ - ,, = జడిమము; జడ - ,, = జాడ్యము
బధిర - ,, = బధిరిమము; బధిర - ,, = బాధిర్యము
వక్ర - ,, = వక్రిమము; (యఞ్ ప్రత్యయాంత ప్రయోగము లేదు)
మూర్ఖ - ,, = మూర్ఖిమము; మూర్ఖ - ,, = మౌర్ఖ్యము మొ.
చారు - ,, = చారిమము
గౌర - ,, = గౌరిమము.
చండ - ,, = చండిమము.
పటు - ,, = పటిమము; పటు + అణ్ - పాటవము
ఋజు - ,, = ఋజిమము; ఋజు + ,, ఆర్జవము
కాల - ,, = కాలిమము
మంద - ,, = మందిమము; మంద + యఞ్ = మాంద్యము
తామ్ర - ,, = తామ్రిమము
ముగ్ధ - ,, = ముగ్ధిమము; ముగ్ధ + యఞ్ = మౌగ్ధ్యము
బాల - ,, = బాలిమము; బాల + ,, = బాల్యము

నేటికాలమున 'భంగిమము' అని 'భంగి' శబ్దముపై 'ఇమన్' ప్రత్యయమును ప్రయోగించుచున్నారు. ''దృగ్భంగీభిః'' 'భంగ్యంతరేణ' ఇత్యాది ప్రయోగములనుబట్టి 'భంగి' శబ్దమే భావార్థకముగా నున్నది. కావున దీనిపై 'ఇమన్' ప్రత్యయము రాదు.

ఇది యాకృతిగణము.

(క) ఈ క్రింది శబ్దములు భావార్థమున ద_తత్ప్రత్యయములు పరమైనపు డిట్లు నిపతితములు.

విద్వస్ - యఞ్ = వైదుష్యము
శీఘ్ర - ,, = శైఘ్ర్యము; శీఘ్ర్యము (ఆక్షేపిస్తుంటువు)
గురు - ఇమన్ = గరిమన్
మహత్ - ,, = మహిమన్
బహు - ,, = భూమన్
దీర్ఘ - ,, = ద్రాఘిమన్
ప్రియ - ,, = ప్రేమన్
స్థిర - ,, = స్థేమన్
పునఃపునస్ - = పౌనఃపున్యము
గురులఘు - అణ్ = గురులాఘవము (త్వామేవ గురులాఘవం పృచ్ఛామి. శాకుంతలము)
అర్హత్ - యఞ్ = ఆర్హంత్యము

(ఖ) ప్రౌఢిమాదులందు 'ఇమన్' ప్రత్యయము దుష్టము.

ప్రౌఢిమము, ముగ్ధిమము ఇత్యాదులు దుష్టములు. కానీ పెక్కండ్రు కవు లుపయోగించిరి.

(గ) ఈ భావప్రత్యయప్రకరణమున విశేషవిహిత ప్రత్యయములతోపాటు సామాన్య ప్రత్యయములును వచ్చును.

పృథుత్వము, పృథుతా. (చూ. సూ. ౪౧౮)

కావున మొత్తముమీఁద పృథుత్వము, పృథుతా, ప్రథిమము, పార్థవము అని నాలుగు రూపము లుండును. ఇట్లే యితరశబ్దములకును నూహించుకొనవలెను.

(ఘ) మరియును భావార్థమున త్వ, తా, ప్రత్యయాదులు లేకయు 'భావ' 'కార' పదములు ప్రయుక్తములై తదర్థమును బోధించును.

అహంభావము; అహంకారము (అహంత) మొ.

(ఙ) 'మూకభావము' అనుటకు 'ముభావ' మని లోకవ్యవహారము గలదు. ఇది పృషోదరాదిపాఠమున సిద్ధింపవచ్చును.

౪-౨౦. గుణవాచకములకు కర్మము, భావము, అను రెండర్థములయందును 'యఞ్' (ష్యఞ్) ప్రత్యయము వచ్చును.

జడ - యఞ్ = జాడ్యము (జడుని కర్మము లేక భావము)
మూఢ - ,, = మౌఢ్యము
మూర్ఖ - ,, = మౌర్ఖ్యము
శుక్ల - ,, = శౌక్ల్యము
ఉష్ణ - ,, = ఔష్ణ్యము
శీత - ,, = శైత్యము
నీల - ,, = నైల్యము
అరుణ - ,, = ఆరుణ్యము మొ॥

౪-౨౧. భావము, కర్మము నను నర్థములందు బ్రాహ్మణాది శబ్దములకు 'యఞ్' (ష్యఞ్) ప్రత్యయము వచ్చును.

బ్రాహ్మణ - యఞ్ = బ్రాహ్మణ్యము
చోర - ,, = చౌర్యము
బాల - ,, = బాల్యము
అలస - ,, = ఆలస్యము
కాపురుష - ,, = కాపురుష్యము
వాచస్పతి - ,, = వాచస్పత్యము
గృహస్థ - ,, = గార్హస్థ్యము
పండిత - ,, = పాండిత్యము
తరతమ - ,, = తారతమ్యము

ఇది యాకృతిగణము. ఆర్త్విజ్యము, దాయాద్యము, వైషమ్యము, బాధిర్యము, శౌటీర్యము, శౌండీర్యము, మాహాత్యము (మహత్), మాహాత్మ్యము (మహాత్మన్), లావణ్యము (లవణము = సుందరము) మొ.

(క) కొంద ఱీ భావప్రత్యయాంతముపై మరొక భావప్రత్యయమును జేర్తురు. అది కూడదు. కానీ యిట్టి ప్రయోగములు భారతాది ప్రామాణికగ్రంథములం గలవు.

వత్సల - యఞ్ = వాత్సల్యము; దీనిపై వాత్సల్యత; కౌమారత్వము (కుమారస్యభావః కౌమారం; దానిపై 'త్వ' ప్రిత్యయము.)

ఐక్యత, సఖ్యత, ప్రాముఖ్యత, సౌఖ్యతలకుం బ్రయోగములు గానరావు.

(ఖ) 'వీర' శబ్దమునకు ఆదివృద్ధి గానరాదు. ధీరశబ్దమునకు 'ధైర్యము' వలె 'వైర్యము' గావలసియున్నను 'వీర్యము' అనియే ప్రయుక్తము. ఇది పృషోదరాది పాఠముచే సిద్ధము.

౮౨౨ పత్యంత శబ్దములకును, బురోహితాది శబ్దములకును, భావార్థమున 'యఞ్' ప్రత్యయము వచ్చును. 'అన్' అంతశబ్దముల 'అన్' నకు లోపమగును. పురోహితగణ మాకృతిగణము.

పత్యంత శబ్దములు.

సేనాపతి - యఞ్ = సైనాపత్యము
బృహస్పతి - ,, = బార్హస్పత్యము
గృహపతి - ,, = గార్హపత్యము

పురోహితగణశబ్దములు

పురోహిత - యఞ్ = పౌరోహిత్యము
సారథి - ,, = సారథ్యము
ఆస్తిక - ,, = ఆస్తిక్యము
నాస్తిక - ,, = నాస్తిక్యము
నాగర - ,, = నాగర్యము
సమ్రాట్ - ,, = సామ్రాజ్యము (చూ. సూ. 3౮౧)
పరివ్రాట్ - ,, = పారివ్రాజ్యము ( ,, )
రాట్ - ,, = రాజ్యము ( ,, )
సయుక్ - ,, = సాయుజ్యము
అధిరాజన్ - ,, = ఆధిరాజ్యము
రాజన్ - ,, = రాజ్యము
పరమ - ,, = పారమ్యము (శివపారమ్యము; విష్ణుపారమ్యము మొ.)
యథాతథా- ,, = యాథాతథ్యము.

(క) నఞ్ పూర్వకమగు 'పతిశబ్దమునకుం బైసూత్రముచేం బ్రాప్తమైన 'యఞ్' ప్రత్యయము రాదు.

అపతిత్వము - (అపత్యము అనరాదు)

౮_౨౩. లఘ్వక్షరము మొదటఁ గల ఇ, ఉ, కారాంత శబ్దములకు భావార్థముననుం, క్షురశబ్దమునకు 'కర్మము' అను నర్థముననుం 'అణ్' ప్రత్యయము వచ్చును.

శుచి - అణ్ = శౌచము    లఘు - అణ్ = లాఘవము

ముని - ,, = మౌనము    ఋజు - ,, = ఆర్జవము

గురు - ,, = గౌరవము    పటు - ,, = పాటవము

క్షుర - ,, = క్షౌరము (క్షురస్య కర్మ)

(క) కవిశబ్దమునకు 'అణ్' ప్రత్యయము రాదు. పురోహితాది గణ మాకృతిగణ మగుట 'యక్' ప్రత్యయము మాత్రమే వచ్చును.

కవి - యక్ = కావ్యము (కవియొక్క కర్మ)

(ఖ) నఞ్ పూర్వక పటుశబ్దమునకు 'అణ్' ప్రత్యయము రాదు.

అపాటవము అనరాదు.

౮_౨౪. అధోనిర్దిష్టశబ్దములకు భావార్థమున యథాసంభవముగాఁ దత్తత్ప్రత్యయములు వచ్చును.

స్తేన - య = స్తేయము (నకారలోపము)

సత్ - ,, = సత్యము

తథా - ,, = తథ్యము

స్త్రీ - నఞ్ = స్త్రైణము

పుంస్ - ,, = పౌంస్నము

దూత - యక్ - య = దౌత్యము, దూత్యము

సఖి - ,, = సఖ్యము (రూ. సాఖ్యము. ఆ స్త్రీనిఘంటువు)

వణిజ్ - ,, = వాణిజ్యము (రూ) వణిజ్యా

కపి - ఏయక్ = కాపేయము

జ్ఞాతి - ,, = జ్ఞాతేయము

కుమార - అణ్ - అకఞ్ = కౌమారము, కౌమారకము

సుకుమార - యఞ్ ,, = సౌకుమార్యము, సౌకుమారకము

మేధావిన్ - ,, = మైధావకము

కిశోర - అణ్ = కైశోరము

సుహృద్ - ,, = సౌహృదము

దుర్హృద్ - ,, = దౌర్హృదము

దుష్ట - ,, = దౌష్టవము

యువన్ - ,, = యౌవనము

స్థవిర - ,, = స్థావిరము

హోతృ - ,, = హౌత్రము

శ్రమణ - ,, యఞ్. = శ్రామణము, శ్రామణ్యము.

శ్రోత్రియ - అ-అకఞ్ = శ్రోత్రము ('త్రియ' కు 'త్ర' ఆదేశము) శ్రౌత్రియకము

గృహమేధిన్ - అ = గృహమేధము (గృహమేధమొల్లక)
అధ్వర్యు - అఞ్ = ఆధ్వర్యవము
దుర్భ్రాతృ - ,, = దౌర్భ్రాత్రము
సుభ్రాతృ - ,, = సౌభ్రాత్రము
కుతుక - ,, = కౌతుకము
కితవ - ,, = కైతవము
సబ్రహ్మచారిన్ ,, = సాబ్రహ్మచారము
క్షత్ర - ,, = క్షాత్రము
అకించన - ,, యఞ్ = ఆకించనము, ఆకించన్యము
మిత్ర - యఞ్ - అక = మైత్ర్యము, మైత్రకము (తారామైత్రకము = చక్షూరాగము)
మిథున - అఞ్ - అకఞ్ = మైథునము; మైథునికా
సుహృదయ - యఞ్ = సౌహృదయ్యము
దుర్హృదయ - ,, = దౌర్హృదయ్యము
అనృశంస - ,, = ఆనృశంస్యము
సహాయ - ,, అకఞ్ = సాహాయ్యము, సాహాయకము.
వైద్య - ,, ,, = వైద్యము; (ఒకయకారము లోపించును); వైద్యకము
సహ - ,, = సాహ్యము
ప్రాదుస్ - ,, = ప్రాదుష్యము (చూ. ౩౪౦ క)
ఆవిస్ - ,, = ఆవిష్యము ,,

(క) 'సహాయ' పదము ధర్మివాచకమయ్యు ధర్మవాచకముగాఁ గూడఁ బ్రయుక్తమై యున్నది

"శయ్యామాత్ర సహాయినీం పరిజనః శ్రాంతోనమాం సేవతే" (సహాయః=సాహాయ్యం; తదస్యాస్తీతి సహాయీ; స్త్రీలింగమున సహాయినీ, శయ్యామాత్రం సహాయినీ శయ్యామాత్రసహాయినీ)

(ఖ) ఈ క్రింది శబ్దములకుఁ దత్తత్ప్రత్యయములు పరమగునేని ఉభయ పదవృద్ధి యగును.

సుహృద్ - అఞ్ - యఞ్ = సౌహార్దము, (రూ. సౌహృదము) సౌహార్ద్యము
దుర్హృద్ - ,, ,, = దౌర్హార్దము, (రూ. దౌర్హృదము) దౌర్హార్ద్యము
సుభగ ,, ,, = సౌభాగము (రూ) సౌభగము; సౌభాగ్యము
దుర్భగ ,, ,, = దౌర్భాగ్యము
సర్వపురుష ,, = సార్వపౌరుషము
అజాతశత్రు ,, = ఆజాతశాత్రవము
రాజపురుష యఞ్ = రాజపౌరుష్యము
పరిమండల ,, = పారిమాండల్యము
ఇదంప్రథమ ,, = ఐదంప్రాథమ్యము
అకుశల ,, = ఆకౌశలము
అచపల ,, = ఆచాపలము
అనిపుణ ,, = ఆనైపుణము

౮౨౫. ద్వంద్వసమాసమునకును, మనోజ్ఞాది శబ్దములకును భావార్థమున అకఞ్ (వుఞ్) ప్రత్యయము వచ్చును.

శిష్యోపాధ్యాయ - అకఞ్ = శైష్యోపాధ్యాయికా (ద్వంద్వసమాసము)
మనోజ్ఞ ,, = మానోజ్ఞకము
ఛాత్ర ,, = ఛాత్రకము
ఆచార్య ,, = ఆచార్యకము
అభిరూప ,, = ఆభిరూపకము
వైశ్వదేవ ,, = వైశ్వదేవకము
ఛాందస ,, = ఛాందసకము
రమణీయ ,, = రామణీయకము
కమనీయ ,, = కామనీయకము
వృద్ధ ,, = వార్ధకము (వార్ధక్యము, వృద్ధాప్యము-అసాధువులు)
అవశ్యం ,, = ఆవశ్యకము
బహుళ ,, = బాహుళకము

(క) మనోజ్ఞాది యాకృతిగణము.

కాల - అకఞ్ = కాలికా (శబ్దస్వాభావ్యముచే స్త్రీలింగము)
చోర ,, = చారికా ,, ,,
శ్యామ ,, = శ్యామికా (హేమ్నః సంలక్ష్యతే హ్యగ్నౌ విశుద్ధిః శ్యామికాపివా)
ధూర్త ,, = ధార్తికా
యువన్,, = యౌవనికా (నవే యౌవనికోద్భేదే)
ఆముష్యపుత్ర ,, = ఆముష్యపుత్రికా
ఆముష్యకుల ,, = ఆముష్యకులికా

(ఖ) ఇయ్యెడ నాదివృద్ధి రాదు.

కులపుత్ర - అకఞ్ = కులపుత్రికా
గద్గద - ,, = గద్గదికా
పితాపుత్ర- ,, = పితాపుత్రకము

(గ) స్వార్థ 'క' ప్రత్యయాంత మగు 'వృద్ధక' శబ్దముపై 'ష్యఞ్' ప్రత్యయము చేసిన వార్ధక్యము అనునది సిద్ధింపవచ్చును. కానీ వృద్ధాప్యము సిద్ధింపదు.

(ఘ) 'కరణ' శబ్దమునకు భావార్థమున 'అకఞ్' ప్రత్యయము చేర్చగా ఆదివృద్ధి రాకున్నది.

కరణ - అకఞ్ = కరణకము (దీనినే కరణీకము, కరిణీకము అని వ్యవహరింతురు.)

౮౨౬. కుశలాదులకు ష్యఞ్, అఞ్, ప్రత్యయములు వచ్చును.

కుశల - ష్యఞ్-అఞ్ = కౌశల్యము, కౌశలము
చపల - ,, - ,, = చాపల్యము, చాపలము

ఈశ్వర - యణ్ అణ్ = ఐశ్వర్యము, ఐశ్వరము
యజమాన - ,, ,, = యాజమాన్యము, యాజమానము
నిపుణ - ,, ,, = నైపుణ్యము, నైపుణము
పిశున - ,, ,, = పైశున్యము, పైశునము
కుతూహల ,, ,, = కౌతూహల్యము, కౌతూహలము

(క) 'భిషజ్' శబ్దమునకు 'అణ్' ప్రత్యయము పరమగుచో నాదివృద్ధికి బదులుగా నాదిగుణము గనవచ్చుచున్నది.

భిషజ్ - యణ్ - అణ్ = భైషజ్యము-భేషజము

(ఖ) 'నఞ్' పూర్వక ఈశ్వర, కుశల, నిపుణ, శబ్దములకు 'యణ్' ప్రత్యయము పరమగునేని 'నఞ్' నకు వికల్పముగా ఆదివృద్ధి వచ్చును.

ఆనైశ్వర్యము, అనైశ్వర్యము - ఆకౌశల్యము, అకౌశల్యము - ఆనైపుణ్యము, అనైపుణ్యము

౮౨౭. ఈ క్రిందిశబ్దములకు స్వార్థమున 'యణ్' ప్రత్యయము వచ్చును.

చతుర్వర్ణ - యణ్ = చాతుర్వర్ణ్యము (నాలుగు వర్ణములు)
చతురాశ్రమ ,, = చాతురాశ్రమ్యము
చతుర్యుగ ,, = చాతుర్యుగ్యము
బ్రాహ్మణ ,, = బ్రాహ్మణ్యము
త్రిస్వర ,, = త్రైస్వర్యము
షడ్గుణ ,, = షాడ్గుణ్యము
సేనా ,, = సైన్యము
సన్నిధి ,, = సాన్నిధ్యము
సమీప ,, = సామీప్యము
ప్రధాన ,, = ప్రాధాన్యము
ఉపమా ,, = ఔపమ్యము
అనంత ,, = ఆనంత్యము
అవసథ ,, = ఆవసథ్యము
ఇదంపర ,, = ఐదంపర్యము
ఇతిహ ,, = ఐతిహ్యము
చేతన ,, = చైతన్యము
త్రిలోక ,, = త్రైలోక్యము
పరంపరా ,, = పారంపర్యము
కరుణా ,, = కారుణ్యము
సుఖ ,, = సౌఖ్యము
హాస ,, = హాస్యము
తదర్థ ,, = తాదర్థ్యము
అనంతర ,, = ఆనంతర్యము

మాలా - యఞ్ = మాల్యము
మణిక ,, = మాణిక్యము (చూ. సూ. ౪౦౧. ఙ)
త్రికాల ,, = త్రైకాల్యము
సర్వలోక ,, = సార్వలౌక్యము (ఉభయపదవృద్ధి)
త్రివిద్యా ,, = త్రైవిద్యము
చతుర్విద్యా ,, = చాతుర్వైద్యము (ఉభయపదవృద్ధి)
చతుర్వేద ,, = చాతుర్వైద్యము ,,
సర్వవేద ,, = సార్వవైద్యము ,,
సర్వవిద్యా ,, = సార్వవైద్యము ,,
శీల ,, = శైల్యము
సహాస్ర ,, = సాహాస్ర్యము
కవి ,, = కావ్యుఁడు (శుక్రుఁడు)
ఆయుస్ ,, = ఆయుష్యము (చూ. సూ. ౩౪౧)

భావప్రత్యయప్రకరణము సమాప్తము.

---

## ౭. మత్వర్థప్రత్యయ ప్రకరణము

౪౭౮. అది దీనికి, లేక దీనియందుఁ గలదు. (తదస్య, అస్మిన్ వా అస్తి) అను నర్థమునఁ బ్రథమాంతప్రాతిపదికమునకు మత్ (మతుప్) ప్రత్యయము వచ్చును.

బుద్ధిమత్, బుద్ధిమాన్, బుద్ధిమంతుఁడు, శ్రీమత్, ధీమత్ మొ॥

(క) ఈ ప్రకరణమున విశేషవిహితప్రత్యయములతోపాటు సామాన్య ప్రత్యయమగు 'మత్' ప్రత్యయమును వచ్చును.

(ఖ) ఈ ప్రకరణమున వచ్చు 'మత్' మొదలైన ప్రత్యయము లన్నియు నీ క్రింది విశేషార్థములను బోధించును. దీని యాకర మిట్లున్నది.

"భూమనిందాప్రశంసాసు, నిత్యయోగేఽతిశాయనే,
సంసర్గేఽస్తి వివక్షాయాం, భవంతి మతుబాదయః"

గోమంతుఁడు (భూమము; అనఁగా బహుత్వము)
కకుదావర్తినీ కన్యా (నింద - బుజమున సుడి నింద్యము)
రూపవంతుఁడు (ప్రశంస - అనఁగా స్తుత్యమైన రూపము గలవాఁడు)
క్షీరిన్ (వృక్షము) (నిత్యయోగము)
ఉదరిణీ కన్యా (అతిశాయనము - అనఁగా పెద్ద కడుపుగలది) దండిన్, ఛత్రిన్ (సంసర్గము)

౪౭౯. అ, ఆ వర్ణాంత శబ్దములకును, మీ, మూ, వర్ణాంత శబ్దములకును బరమైన 'మత్' ప్రత్యయ 'మ'కారము 'వ'కార మగును.

జ్ఞాన - మత్ = జ్ఞానవత్ లక్ష్మీ - మత్ = లక్ష్మీవత్
విద్యా - ,, = విద్యావత్ చమూ - ,, = చమూవత్

(క) భూమి, ఊర్మి, క్రిమి, ద్రాక్షా, వశా, యవ, మొదలగు శబ్దములకుఁ బరమైన 'మత్' యొక్క 'మ'కారము వకారముగాదు.

భూమిమంతుఁడు, ఊర్మిమంతము

౪౩౦. అ, ఆ, వర్ణము లుపధలుగాఁ గల సకారాంతపదములకు బరమైన 'మత్' యొక్క 'మ'కారము 'వ'కార మగును.

యశస్ - మత్ = యశస్వత్; భాస్ - మత్ = భాస్వత్

(క) 'మత్' ప్రత్యయము పరమగునేని ఇస్, ఉస్, అంత పదముల 'స'కారమునకు షత్వము వచ్చును. (చూ. సూ. ౩౪౦ క)

జ్యోతిస్ - మత్ = జ్యోతిష్మంతము
ఆయుస్ ,, = ఆయుష్మంతుఁడు
ధనుస్ ,, = ధనుష్మంతుఁడు

౪౩౧. గుణవచనములకు 'మత్' ప్రత్యయము రాదు.

కృష్ణము, నీలము, శుక్లము

(క) నీలవత్ ఇత్యాదు లుండవు.

౪౩౨. 'త'కారాంత ప్రాతిపదికములపై నున్న 'మత్'యొక్క 'మ'కారము వకారమగును. ఇట సంధిచే 'త'కారము దకారముగాదు.

తడిత్ - మత్ = తడిత్వత్; విద్యుత్ - మత్ = విద్యుత్వత్

(క) గరుత్, కకుద్, హరిత్ శబ్దములపైని 'మత్'యొక్క 'మ'కారము వకారముగాదు. 'హరిత్' శబ్ద 'త'కారమునకు సంధికార్యమగును.

గరుత్మత్, కకుద్మత్, హరిన్మత్

౪౩౩. 'రాజన్' శబ్దమునకు 'మంచిరాజు గలది' (సౌరాజ్యము) అను నర్థమున 'మత్'యొక్క 'మ'కారము వకారమగును. 'న'కారలోపము రాదు.

రాజన్వత్ - రాజన్వంతము (మంచిరాజు గల దేశము)
రాజవత్ - రాజవంతము (సామాన్యరాజు గలది. ఈ యర్థమున నకారలోపము వచ్చును.)

౪౩౪. 'ఉదక'కుఁ బరమైన 'మత్' యొక్క 'మకారము వకార మగును. 'ఉదక'కుఁ 'ఉదన్' ఆదేశము వచ్చును.

ఉదన్వత్ - ఉదన్వంతము

౪౩౫. అకారాంతపదమునకు ఇన్, ఇక, ప్రత్యయములు వచ్చును.

(క) మత్వర్థీయములగు ఇన్, విన్, ప్రత్యయములు పరమగునేని ఆదివృద్ధి రాదు; నకారలోపమును రాదు.

దండ - ఇన్ = దండిన్
,, ఇక = దండికుఁడు

ధన - ఇన్ = ధనిన్, ధనికుఁడు
క్రమ ,, = క్రమిన్, క్రమికము
కుటుంబ ,, = కుటుంబిన్, కుటుంబికుఁడు (కుటుంబీకుఁడు అసాధువు)
ప్రయాణ ,, = ప్రయాణిన్, ప్రయాణికుఁడు (ప్రయాణీకులు ,, )
గోత్ర ,, = గోత్రిన్, గోత్రికుఁడు, (గోత్రీకులు. ,, )

(ఖ) విశేషణ వాచకములకును, గొన్ని యితర శబ్దములకును 'ఇన్' ప్రత్యయము మాత్రము కానవచ్చుచున్నది.

కపటిన్, శ్రేష్ఠిన్, (శ్రేష్ఠం ధనం తదస్యాస్తీతి) శాస్త్రిన్, పరదేశిన్, స్వదేశిన్, విదేశిన్, శతావధానిన్ (శతే అవధానం శతావధానం తదస్యాస్తీతి) అష్టావధానిన్, సహస్రావధానిన్ మొ. ఈ విధముననే యూహ్యములు.

౪౩౬. అన్నంతములగు చర్మన్, ధన్వన్, ప్రేమన్, కర్మన్, వర్మన్, జన్మన్, ఉద్దామన్, శబ్దములకు 'ఇన్' ప్రత్యయమును 'అన్' నకు లోపమును వచ్చును.

కర్మన్ + ఇన్ = కర్మిన్, ప్రేమిన్, ధన్విన్, జన్మిన్, చర్మిన్, వర్మిన్. ఉద్దామిన్

(క) కర్మన్, చర్మన్, శబ్దములకు 'ఇక' ప్రత్యయమును, 'అన్' లోపమును గను పట్టు చున్నది.

కర్మికుఁడు (కర్మికుఁడే కార్మికుఁడు - స్వార్థమున అణ్ ప్రత్యయము)
చర్మికుఁడు (గణరత్న మహోదధి)

(ఖ) హిందీసంబంధముచే గొందఱు, ప్రేమిక, ప్రేమికాయ శబ్దముల నీ కాలమున వాడుచున్నారు. ఇవి మనభాషలో సాధువులు గావు.

౪౩౭. అకారాంత స్వాంగవాచకములకుఁ 'బెద్ద' అను నర్థమున ఇల (ఇలచ్) ఇక (ఠన్) ఇన్ (ఇని) ప్రత్యయములు వచ్చును.

తుంద - తుందిలుఁడు - తుందికుఁడు - తుందిన్ (పెద్దపొట్టగల)
ఉదర - ఉదరిలుఁడు - ఉదరికుఁడు - ఉదరిన్ ,,
పిచండ - పిచండిలుఁడు - పిచండికుఁడు - పిచండిన్ ,,
కర్ణ - కర్ణిలుఁడు - కర్ణికుఁడు - కర్ణిన్

౪౩౮. వ్రీహ్యాదులకు ఇక, ఇన్, ప్రత్యయములు వచ్చును.

వ్రీహి - ఇన్ - ఇక = వ్రీహిన్, వ్రీహికుఁడు
మాయా ,, ,, = మాయిన్, మాయికుఁడు
శోభా ,, ,, = శోభిన్, శోభికుఁడు
శాలా ,, ,, = శాలిన్, శాలికుఁడు
మేఖలా ,, ,, = మేఖలిన్, మేఖలికుఁడు
పతాకా ,, ,, = పతాకిన్, పతాకికము
నౌ ,, ,, = నావిన్, నావికుఁడు
వీణా ,, ,, = వీణిన్, వీణికుఁడు

(క) 'సభా' శబ్దమునకు ఈ సూత్రముచే 'ఇక' ప్రత్యయము వచ్చు నని అమరసుధాకారుఁడు. 'సభికుఁడు'; కానీ యీపద మీగణమునఁ గానరాదు. మఱియు మాలికుఁడు, జాంఘికుఁడు అను ప్రయోగము లగపడును. అవియు నీ గణమున లేవు.

౨౨౯. జటా, శిఖా, శాఖా, మాలా, సంజ్ఞా, కేకా, గదా, చూడా, దంష్ట్రా శబ్దములకు 'ఇన్' ప్రత్యయము వచ్చును.

జటిన్, శిఖిన్, శాఖిన్, మాలిన్, సంజ్ఞిన్, కేకిన్, గదిన్, చూడిన్, దంష్ట్రిన్.

(క) మనీషా, ఘృణా, శబ్దములకు 'ఇన్' కానవచ్చుచున్నది.

మనీషిన్, ఘృణిన్, (రాజా ఘృణీ; బ్రాహ్మణః సర్వభక్షః)

౨౩౦. ప్రదేశమును సూచించునపుడు పుష్కరాది శబ్దములకు 'ఇన్' ప్రత్యయము మాత్రమే వచ్చును. ఇది స్త్రీప్రత్యయాంతముగానే వ్యవహారమునఁ గానవచ్చుచున్నది.

పుష్కర - ఇన్ = పుష్కరిణీ (తామరకొలను - శబ్దస్వాభావ్యముచే స్త్రీత్వము) పద్మినీ, కుముదినీ, సరోజినీ, పంకజినీ, ఉత్పలినీ మొ॥

(క) పద్మిన్యాది పదములు తామరతీఁగె అను నర్థమున వ్యవహృతములై యున్నవి.

౨౩౧. అర్థపదమునకును, అర్థాంత పదమునకును, "అసన్నిహితము" లేక "అభావము" అను నర్థమున 'ఇన్' ప్రత్యయము మాత్రము వచ్చును.

అర్థిన్, ధాన్యార్థిన్ (సన్నిధియందు అర్థము, ధాన్యము లేక దానినిఁ గోరువాఁడు)

౨౩౨. సుఖాదులకును, ధర్మ, శీల, వర్ణ, పదాంతములకును 'ఇన్' ప్రత్యయము మాత్రమే యగును.

సుఖిన్, దుఃఖిన్, హలిన్, ప్రణయిన్, కరుణిన్, ప్రతీపిన్, శీలిన్, మానిన్, బ్రాహ్మణధర్మిన్, బ్రాహ్మణశీలిన్, బ్రాహ్మణవర్ణిన్.

(క) కేవలముగు 'వర్ణ' శబ్దమునకు 'బ్రహ్మచారి' అను నర్థమున 'ఇన్' ప్రత్యయము మాత్రమే వచ్చును.

వర్ణిన్

(ఖ) జాతిని బోధించు 'హస్త' శబ్దమునకు 'ఇన్' ప్రత్యయము మాత్రమే వచ్చును.

హస్తిన్ = ఏనుఁగు (ఇది యొక జాతి)

జాతివాచకము గానిచో హస్తవంతుఁడు. (హస్తముగలవాఁడు)

౨౩౩. బాహు, ఊరు, పదములు ముందుగల 'బల' శబ్దమునకు 'ఇన్' ప్రత్యయము మాత్రమే యగును.

బాహుబలిన్, ఊరుబలిన్

(క) కేవలమగు బలశబ్దమునకును, ఈ క్రింది శబ్దములకును 'ఇన్' ప్రత్యయము వికల్పముగా వచ్చును. (వికల్పపక్షమున ౮౭౮ (క) చే 'మత్' ప్రత్యయము వచ్చును.

బలిన్ – బలవంతుఁడు ఉత్సాహిన్—ఉత్సాహవంతుఁడు

కులిన్ – కులవంతుఁడు వ్యాయామిన్—వ్యాయామవంతుఁడు

౮౮౮. 'సర్వ'పద మాదియందుఁ గల పదములకు 'ఇన్' ప్రత్యయమే వచ్చును.

సర్వధనిన్ – సర్వబీజిన్

౮౮౫. 'అస్' అంతపదములకును, మేధా, మాయా, స్రక్, మర్మన్, ఆమయ, శబ్దములకును 'విన్' ప్రత్యయము వచ్చును. మర్మన్, ఆమయ, శబ్దములకు దీర్ఘమును వచ్చును. ('మర్మన్' యొక్క, 'న' కారము లోపించును.)

తపస్విన్, యశస్విన్, మేధావిన్, మాయావిన్, మర్మావిన్, ఆమయావిన్, స్రగ్విన్ (ఇట ౩౮౧ చే 'స్రక్' యొక్క కకారము చకారము గాదు. సంధి మాత్రమే యగును.)

౮౮౬. 'అర్శస్' మొదలగు శబ్దములకు 'అ' (అచ్) ప్రత్యయము వచ్చును. ఇది యథాసంభవముగా నాగమాదేశాత్మకముగా వచ్చును.

అర్శస్ + అ = అర్శసుఁడు (అర్శస్ = మూలవ్యాధి, అది గలవాఁడు)

ఉరస్ + ,, = ఉరసుఁడు (రొమ్ములబలము గలవాఁడు)

అంజస్ + ,, = అంజసుఁడు (సమంజసుఁడు)

జటా + ,, = జటుఁడు

ఘటా + ,, = ఘటుఁడు

అఘ + ,, = అఘుఁడు

సురా + అ = సురలు (సురగలవారు అనగా సురను త్రాగినవారు)

పద్మ + ,, = పద్మా (పద్మము గలది)

కాణ + ,, = కాణుఁడు (కాణమగు నేత్రము గలవాఁడు)

ఖంజ + ,, = ఖంజుఁడు (కుంటికాలు గలవాఁడు)

ఖల్వాట + ,, = ఖల్వాటుఁడు (బట్టతల గలవాఁడు)

ప్రత్యక్షం + ,, = ప్రత్యక్షుఁడు (ప్రత్యక్ష భావము గలవాఁడు)

పరోక్షం + ,, = పరోక్షుఁడు (పరోక్ష భావము గలవాఁడు)

జ్యోతిస్ + ,, = జ్యోతిషము (జ్యోతి అనఁగా సూర్యాదుల గమనము ప్రతిపాద్యాంశముగా గల గ్రంథము)

దీనినే "అర్శ ఆద్యచ్" అని వ్యవహరింతురు. ఇది యాకృతిగణము.

పాపుఁడు, పుణ్యుఁడు మొ.

౮౮౭. ఇది దీనికిఁ గలిగినది (తదస్య సంజాతః) అను నర్థమున తారకాది శబ్దములకు ఇత (ఇతచ్) ప్రత్యయము వచ్చును.

తారకా - ఇత = తారకితము (తారకలు దీనికిఁ గలిగినవి. అనఁగా తారకలు గలది)

తారకా, పుష్ప, మంజరీ, కంటక, ముసల, కుసుమ, కుతూహల, స్తబక, కిసలయ, పల్లవ. వేగ, నిద్రా, ముద్రా, పిపాసా, బుభుక్షా, శ్రద్ధా, పులక, సుఖ, దుఃఖ, ఉత్కంఠా, వ్యాధి, వ్రణ, గౌరవ, శాస్త్ర, తరంగ, తిలక, గర్వ, హర్ష, ఉత్కర్ష, కువలయ, క్షుత్ (చూ. సూ. ౩౪౧, జ్వర, రోమాంచ, పండా, కజ్జల, తృట్ (ష్) (చూ. సూ. ౩౪౧), కోరక, కల్లోల. ఫల, కంచుక, శృంగార, అంకుర, శైవల, కళంక, కర్దమ, మూర్ఛా. ప్రతిబింబ, దీక్షా, భస, సంజ్ఞా, జరా, ఉదన్యా, అశనాయా, ధనాయా, ప్రభృతులు. ఇది యాకృతి గణము.

౪౪౮. ఈ క్రింది శబ్దములకు మత్వర్థమున యథాసంభవముగాఁ దత్తత్ప్రత్యయములు వచ్చును.

| | | |
|---|---|---|
| పిచ్ఛా | - ఇల | = పిచ్ఛిలము |
| గ్రహ | ,, | = గ్రహిలుఁడు (పట్టుదల గలవాఁడు) |
| ఉరస్ | ,, | = ఉరసిలుఁడు |
| తంద్రా | ,, | = తంద్రిలుఁడు |
| పంక | ,, | = పంకిలము |
| వర్ణ | ,, | = వర్ణిలము |
| ఉదక | ,, | = ఉదకిలము |
| గంధ | ,, | = గంధిలము |
| వ్రీహి | ,, | = వ్రీహిలము |
| శాలి | ,, | - శాలిలము |
| దంత | - ఉర (ఉరచ్) | = దంతురుఁడు |
| వాక్ | - మిన్ | = వాగ్మిన్ (చూ. సూ. ౧౯) (ఇట ౩౪౧సూత్రముచే చకారము రాదు.) |
| ఫల | ఇన | = ఫలినము |
| మల | ,, ఈమస | = మలినము, మలీమసము |
| ఫేన | ఇల-అల | = ఫేనిలము, ఫేనలము |
| పర్ణ | ,, ,, | = పర్ణిలము, పర్ణలము |
| చూడా | ల | = చూడాలుఁడు |
| సిరా | ,, | = సిరాలుఁడు |
| దంష్ట్రా | ,, | = దంష్ట్రాలుఁడు |
| జిహ్వా | ,, | = జిహ్వాలుఁడు |
| కంధరా | ,, | = కంధరాలుఁడు |
| గ్రీవా | ,, | = గ్రీవాలుఁడు |
| నాసా | ,, | = నాసాలుఁడు |
| నాసికా | ,, | = నాసికాలుఁడు |
| బాహు | ,, | = బాహులుఁడు |
| జంఘా | ,, ఇల | = జంఘాలుఁడు, జంఘిలుఁడు (రూ) జాంఘికుఁడు (చూ. సూ. ౪౩౮; కాలజాంఘికు చేతి ఘంట యనఁగ) |

| | | |
|---|---|---|
| కాలా | ల-ఇల | = కాలాలుఁడు, కాలిలుఁడు (గడ్డముగలవాఁడు) (డలల కభేదముగాన కాడాల, కాడిల, శబ్దములును ఉండును.) |
| పామా | ,, | = పామాలుఁడు |
| మూర్ఛా | ,, | = మూర్ఛాలుఁడు |
| విచర్చికా | ,, | = విచర్చికాలుఁడు |
| జటా | ,, ఇల | = జటాలుఁడు, జటిలుఁడు (జటిన్ - చూ. సూ. ౪౩౯) |
| ప్రజ్ఞా | ,, ,, | = ప్రజ్ఞాలుఁడు, ప్రజ్ఞిలుఁడు (రూ) ప్రాజ్ఞుఁడు |
| శుండా | ,, | = శుండాలము (రలల కభేదము గాన శుండారము) |
| వత్స | ,, | = వత్సలము (అభిలాషగల) |
| మాంస | ,, | = మాంసలుఁడు |
| శ్మశ్రు | ,, | = శ్మశ్రులుఁడు |
| పాంసు | ,, | = పాంసులుఁడు (అపాంసులానాం ధురి కీర్తనీయా) |
| శ్రీ | ,, | = శ్రీలుఁడు |
| కండూ | ,, | = కండూలుఁడు |
| ధారా | ,, | = ధారాళము (ఇట 'ళ' కారముగానే వ్యవహారము) |
| గ్రంథి | ,, | = గ్రంథిలము |
| సురభి | ,, | = సురభిళము |
| శీత | ,, | = శీతలము |
| మృదు | ,, | = మృదుళము |
| బహు | ,, | = బహుళము |
| పేశ | ,, | = పేశలము |
| సిధ్మ | ,, | = సిధ్మలుఁడు |
| శ్యామ | ,, | = శ్యామలము |
| పింగ | ,, | = పింగళము |
| పృథు | ,, | = పృథులము |
| మంజు | ,, | = మంజులము |
| చటు | ,, | = చటులము |
| పక్ష్మన్ | ,, | = పక్ష్మలము ('న' కారలోపము) |
| పిత్త | ,, | = పిత్తలము |
| అంస | ,, | = అంసలుఁడు |
| స్నేహ | ,, | = స్నేహలుఁడు |
| కేర | ,, | = కేరలము (కేరళము = కేరములు = టెంకాయచెట్లు, అది కలది) |
| పాండు | ర | = పాండురము |
| కచ్ఛు | ,, | = కచ్ఛురుఁడు |
| ముఖ | ,, | = ముఖరము |
| మధు | ,, | = మధురము |
| ముష్క | ,, | = ముష్కరుఁడు |
| కుంజ | ,, | = కుంజరము |

| | | | |
|---|---|---|---|
| రజస్ | వల (వలచ్) | = | రజస్వలా |
| కృషి | ,, | = | కృషీవలుఁడు (చూ. సూ. ౬౯౧) |
| దంత | ,, | = | దంతావళము ,, |
| మద | ,, | = | మదావళము ,, |
| శిఖా | ,, ల | = | శిఖావళము, శిఖాలము (నెమలి) |
| ఊర్జస్ | ,, విన్ | = | ఊర్జస్వలుఁడు; ఊర్జస్విన్ |
| మాతృ | ,, | = | మాతృవలుఁడు |
| పితృ | ,, | = | పితృవలుఁడు |
| భ్రాతృ | ,, | = | భ్రాతృవలుఁడు |
| పుత్ర | ,, | = | పుత్రవలుఁడు |
| ఉత్సాహ | ,, | = | ఉత్సాహవలుఁడు |
| పరిషత్ (ద్) | ,, | = | పరిషద్వలుఁడు (చూ. సూ. ౧౭) |
| బర్హ | ఇన | = | బర్హిణము |
| శృంగ | ,, | = | శృంగిణము |
| హృదయ | ఆలు | = | హృదయాళువు |
| ,, | ఇన్, ఇక | = | హృదయిన్, హృదయికుఁడు |
| శీత | ఆలు | = | శీతాలువు (శీతమును సహింపనివాఁడు) |
| ఉష్ణ | ,, | = | ఉష్ణాలువు (ఉష్ణమును ,, ) |
| హిమ | ఏలు | = | హిమేలువు (హిమమును ,, ) |
| బల | ఊల | = | బలూలుఁడు (బలమును ,, ) |
| వాత | ,, | = | వాతూలుఁడు (వాతమును ,, ) (వాతము యొక్క సమూహము వాతూలము) రూ. వాతులుఁడు (మౌనాన్మూర్ఖః ప్రవచనపటు ర్వాతులో జల్పకో వా) |
| దంత | ,, | = | దంతూలుఁడు |
| లలాట | ,, | = | లలాటూలుఁడు |
| గళ | ,, | = | గళూలుఁడు |
| వాక్ (చ్), | ఆల (అలచ్) | = | వాచాలుఁడు, వాచాటుఁడు (తెగవాగువాఁడు) (చూ. సూ. ౩౪౧) |
| హిమ | ను | = | హిమ్యము (హిమము గలది) |
| రూప | ,, | = | రూప్యము (ముద్రిత మగు నాణెము) |
| గుణ | ,, | = | గుణ్యుఁడు (ప్రశస్తగుణములు గలవాఁడు) |
| తుంది | భ | = | తుందిభుఁడు |
| వలి | ,, | = | వలిభుఁడు |
| వటి | ,, | = | వటిభుఁడు |
| శుభం | యుః | = | శుభంయువు (శుభము గలవాఁడు) |
| అహం | ,, | = | అహంయువు(అహము గలవాఁడు) |
| శం | ,, | = | శంయువు (శుభము గలవాడు) |
| ప్రజ్ఞా | అన్ | = | ప్రాజ్ఞుఁడు (ప్రజ్ఞగలవాఁడు) |

(శుభంయువు, అహంయువు, శంయువు:) శుభం, అహం, శం, అను మూఁడుపదములును నవ్యయములు.

| | | |
|---|---|---|
| శ్రద్ధా | అణ్ | = శ్రాద్ధము (శ్రద్ధగలది) |
| జ్యోత్స్నా | ,, | = జ్యౌత్స్నము (జ్యోత్స్న గలది) |
| తమిస్రా | ,, | = తామిస్రము (తమిస్ర గలది) |
| తపస్ | ,, | = తాపసుఁడు |
| సహస్ర | ,, ఇణ్ | = సాహస్రము, సహస్రిణ్ (సహస్రము గలవాఁడు) |
| రోమ | శ | = రోమశము (రోమములు గలది) |
| కర్క | ,, | = కర్కశము |
| వివసు | వత్ | = వివస్వాన్,వివస్వంతుఁడు(వసుయొక్క 'ఉ'కారమునకు లోపము) |
| జ్యోతిస్ | న | = జ్యోత్స్న ('తి'యొక్క ఇకారలోపము) |
| అంగ | ,, | = అంగనా (చక్కని అంగములు గలది) |
| లక్ష్మి | ,, | = లక్ష్మణుఁడు (లక్ష్మిగలవాఁడు; ఇట 'ఈ' కారమునకు 'అ'కారమును, 'న'కారమునకు ణత్వమును వచ్చినవి.) |
| కృమి | ,, | = కృమిణము |
| శ్లేష్మ | ,, ల | = శ్లేష్మణము, శ్లేష్మలము |
| దద్రూ | ,, | = దద్రుణము ('ఊ' కు హ్రస్వము) |
| దర్ద్రూ | ,, | = దర్ద్రుణుఁడు ,, |
| వలి | ,, | = వలినము (ముడతలు గలది) |
| పామన్ | అ | = పామనుఁడు (గజ్జిగలవాఁడు; ఇట నకారలోపము లేదు.) |
| హేమన్ | ,, | = హేమనము |
| గో | మిన్ | = గోమిన్, (ఇట ఆదివృద్ధి రాదు) గోమిన్ పూజ్యే 'గోమాన్ అన్యః' అని చాంద్రవ్యాకరణము. 'గోవులు గలవాఁడు' అనునర్థమున గోమంతుఁడనియుఁ బూజ్యుఁడను నర్థమున 'గోమి' యనియుఁ వ్యవహారము. 'చంద్రగోమి' ఇత్యాదులు. |
| అర్ణస్ | వ | = అర్ణవము (సకారలోపము) |
| సికతా | ఇల, అణ్, వత్ | = సికతిలము, సైకతము, సికతావంతము |
| శర్కరా,, | ,, ,, | = శర్కరిలము, శార్కరము, శర్కరావంతము |
| స్వ | ఆమిన్ | = స్వామిన్ (స్వము అనఁగా ధనము-అది గలవాఁడు) |
| మేధా | ఇర | = మేధిరుఁడు |
| రథ | ,, | = రథిరుఁడు |
| కేశ | వ, ఇన్, ఇక, వత్ | = కేశవుఁడు, కేశిన్, కేశికుఁడు, కేశవంతుఁడు |
| గాండీ | వ | = గాండీవము (రూ) గాండివము |
| అజగ | ,, | = అజగవము (శివునిధనుస్సు - పినాకము) |
| ఊర్ణా | యుస్ | = ఊర్ణాయువు |
| శీఘ్ర | ఇయ-ఈయ | = శీఘ్రియము, శీఘ్రీయము (ఆప్తేనిఘంటువు) |
| వాత | కిన్ | = వాతకిన్ (వాతరోగము గలవాఁడు; ఇట నాదివృద్ధి రాదు) |
| అతిసార | ,, | = అతిసారకిన్ (అతిసారరోగము గలవాఁడు; ,, ) |
| పిశాచ | ,, | = పిశాచకిన్ (పిశాచావేశము గలవాఁడు; ,, ) |
| కాండ | ఈర | = కాండీరుఁడు |
| ఆండ | ,, | = ఆండీరుఁడు |

(౪) కర్మధారయముపై మత్ప్రత్యయముగానీ యేతదర్థకమైన యే యితర ప్రత్యయముగానీ రాదని కొందఱి సిద్ధాంతము. అనఁగా నట్టిచో "పీతాంబరవంతుఁడు," "దీర్ఘాయుష్మంతుఁడు" మొదలగు రూపము లుండవనియు, పీతాంబరుఁడు, దీర్ఘాయుష్కుఁడు ఇత్యాది బహువ్రీహ్యంతములుగానే యుండునని యభిప్రాయము. కానీ సుకేశీ, హిరణ్యకేశీ, ప్రభృతి భాష్యోదాహరణములఁ బట్టి యీ సిద్ధాంత మనిత్యమని తేలినది. కావున స్ఫురద్రూపిన్, సురూపిన్, కురూపిన్, విరూపిన్, నిగర్విన్ (నిర్గతం గర్వం యస్య సః), శతావధానిన్, మొదలగునవి సాధింపఁబడుచున్నవి.

౪౪౯. కరణార్థమున ఇష్టాదులకు 'ఇన్' ప్రత్యయ మగును. ఇచ్చటను ఆదివృద్ధి రాదు.

| | | | |
|---|---|---|---|
| ఇష్టిన్ | (ఇష్ట మనేన) | గృహీతిన్ | (గృహీత మనేన) |
| అధీతిన్ | (అధీత మనేన) | శ్రుతిన్ | (శ్రుత మనేన) |
| పూర్తిన్ | (పూర్త మనేన) | బహుశ్రుతిన్ | (బహుశ్రుత మనేన) |

కృతిన్ (కృత మనేన)

మత్ప్రత్యయప్రకరణము సమాప్తము.

తద్ధితప్రకరణము సమాప్తము.

# తత్సమ చంద్రిక

## ౫. స్త్రీ ప్రత్యయ ప్రకరణము

---

౪౭౦. స్త్రీత్వవివక్షయందు 'అ'కారాంత ప్రాతిపదికమునకుఁ బరముగా ఆ (టాప్) ప్రత్యయము వచ్చును.

(క) ప్రాతిపదిక మన విభక్తి ప్రత్యయములు చేర్పని మూలరూపము.

జ్యేష్ఠ + ఆ = జ్యేష్ఠా; కనిష్ఠ + ఆ = కనిష్ఠా; మధ్యమ + ఆ = మధ్యమా

౪౭౧. 'అకా' అంతముల 'అకా'యొక్క 'అ'కారమునకు ఇత్వము వచ్చును.

కారకా - కారికా　　మామకా - మామికా

గ్రాహకా - గ్రాహికా　　పరివ్రాజకా - పరివ్రాజికా

(క) బహువ్రీహి సమాసమందలి 'అకా'లోని 'అ'కారమునకు ఇత్వము రాదు.

నగరీ బహుపరివ్రాజకా.

(ఖ) ఈ క్రిందిపదములలో ఇత్వము వికల్పము.

సూతికా - సూతకా　　అజికా - అజకా

బృందారికా - బృందారకా　　పుత్రికా - పుత్రకా

వర్తికా - వర్తకా (పక్షివిశేషము)

పక్షి విశేషవాచకముగాని 'వర్తకా' శబ్దమునకు నిత్యముగా ఇత్వము.

వర్తికా (తూలిక)

(గ) ఈ క్రిందిపదములందు ఇత్వము రాదు.

క్షిపకా, ధ్రువకా, కన్యకా, చటకా, ఉపత్యకా, అధిత్యకా

(ఘ) తారకా, వర్ణకా, అష్టకా, శబ్దములకు నిరిష్టార్థమున ఇత్వము రాదు.

తారకా (గ్రుడ్డు) వర్ణకా (దారపుతోఁ జేసినది) అష్టకా (పితృదేవతాకమగు కర్మ)

భిన్నార్థమున ఇత్వము రావచ్చును.

తారికా (తరింపఁ జేయునది) వర్ణికా (వర్ణించునది) అష్టికా (అష్టాధ్యాయి)

౪౭౨. ఆ, ఈ, ఊ, వర్ణాంత నిత్య స్త్రీలింగములకు 'కా' ప్రత్యయము (స్వార్థకము) పరమగునేని హ్రస్వము వచ్చును.

ఆర్యా + కా = ఆర్యకా　　కేళీ + కా = కేళికా

చటకా ,, = చటకకా　　పంచాళీ ,, = పంచాళికా (చూ. సూ. ౪౦౨,౫౧౩)

వధూ + కా = వధుకా

(క) ఈ సూత్రముచే హ్రస్వమును బొందిన 'య'కార, 'క'కారముల మీఁది 'అ'కారమునకు వికల్పముగా ఇత్వము వచ్చును.

ఆర్యికా - ఆర్యకా  చటకికా - చటకకా

(ఖ) త్యక్, త్య, ప్రత్యయాంతములకు నిత్యముగా 'ఇ'త్వము వచ్చును.

దాక్షిణాత్యికా, ఇహత్యికా, అత్రత్యికా, తత్రత్యికా, కుత్రత్యికా.

౨౫౩. 'ఆ' కారాంత నిత్యస్త్రీలింగములకు 'కా' ప్రత్యయము (స్వార్థకము)పరమైన యెడల హ్రస్వము వికల్పముగా వచ్చును. హ్రస్వమునకు ఇత్వము వికల్పము.

గంగా - కా = గంగకా, గంగికా, గంగాకా

(క) ఈపైనిఁ జెప్పఁబడిన 'కా'ప్రత్యయము మొదట 'క' ప్రత్యయమే (స్వార్థకము). స్త్రీ ప్రత్యయమగు 'ఆ'కారము దానిపైని ౨౫౦. సూత్రముచేఁ జెప్పఁబడగా 'కా' అగును.

౨౫౪. 'అణ్' ప్రభృతి నకారాంత తద్ధిత ప్రత్యయాంతములకును, 'తన' ప్రత్యయాంతములకును, 'త్న' ప్రత్యయాంతములకును స్త్రీత్వవివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

అణ్:—ఐంద్ర - ఐంద్రీ

ఇఞ్:—దాక్షి -దాక్షీ; వైయాసకి - వైయాసకీ

ఇకణ్:—పౌరాణిక - పౌరాణికీ ("ముక్తాః - శ్రీరామవైవాహికాః"అసాధువు)

మరియు నలంకారశాస్త్రమున 'ఉపనాగరికా' అను శబ్దవృత్తి గలదు. దీనిచే ఉపనాగరికీ అని యుండవలయును. కానీ వ్యవహారముపనాగరికా అనియే కలదు.

ఈకణ్:—శాక్తీక - శాక్తీకీ

ఏయణ్:—కౌంతేయ - కౌంతేయీ

నఞ్:—స్త్రైణ - స్త్రైణీ

షణ్:—మానుష - మానుషీ

తన:—ప్రాక్తన - ప్రాక్తనీ; సనాతన - సనాతనీ

త్న:—చిరత్న - చిరత్నీ

(క) ఈయక్, ఈనక్, ఆహక్, అకక్, త్యక్, ప్రత్యయాంతములకు ఆ (టాప్) ప్రత్యయమే వచ్చును.

ఈయక్:—పైతృష్వస్రీయ - పైతృష్వస్రీయా

ఈనక్:—మాహాకులీన - మాహాకులీనా

ఆహక్:—ఔత్తరాహ - ఔత్తరాహా

అకక్:—నాగరక - నాగరికా

త్యక్:—దాక్షిణాత్య - దాక్షిణాత్యా

(ఖ) 'ఉకఞ్' ప్రత్యయాంత మగు కార్ముక శబ్దమునకు స్త్రీత్వవివక్ష లేదు.

(గ) 'ఈకఞ్' ప్రత్యయాంత మగు 'మాధ్వీక' శబ్దమునకు 'ఆ' ప్రత్యయమే వచ్చును.
మాధ్వీకా

౪౫౫. 'ష్యఞ్' ప్రత్యయాంతములకు స్త్రీత్వవివక్షయందు 'య' కారలోపమును 'ఈ' ప్రత్యయమును వచ్చును. 'కౌసల్య' శబ్దమునకు 'ఆ' ప్రత్యయమే వచ్చును.

కౌసల్య - కౌసల్యా
గార్గ్య - గార్గీ
పాండిత్య - పాండితీ
ఔచిత్య - ఔచితీ
నైపుణ్య - నైపుణీ
కౌశల్య - కౌశలీ
కాతూహల్య - కాతూహలీ
శైల్య - శైలీ (శైల్యశబ్ద ప్రయోగము గానరాదు).
సాహస్ర్య - సాహస్త్రీ (సాహస్ర్యశబ్దము ప్రయోగమునఁ గానరాదు.)
చాతుర్య - చాతురీ
మైత్ర్య - మైత్రీ
సామగ్ర్య - సామగ్రీ
మాధుర్య - మాధురీ
సౌకుమార్య - సౌకుమారీ
వైదగ్ధ్య - వైదగ్ధీ
పారంపర్య - పారంపరీ
ఆర్హంత్య - ఆర్హంతీ మొ.
కారుణ్య - కారుణీ (ఉ... కారుణీ। పూరకుఁడా హిరణ్యకశిపుప్రభవుం డిల యేలుపట్టునన్) తిరుపతివేంకటీయము

(క) 'ష్యఞ్' అంత, దేవ, ద్వీప, శబ్దములకు 'ఆ' ప్రత్యయమే వచ్చును.

దేవ - దైవ్య - దైవ్యా (దేవస్య అపత్యం స్త్రీ)
ద్వీప - ద్వైప్య - ద్వైప్యా (ద్వీపే భవా)

(ఖ) 'దేశ్య' పదము 'ష్యఞ్' ప్రత్యయాంతముగాక కేవల 'య' ప్రత్యయాంత మైనను, వికల్పముగా 'ఈ' ప్రత్యయమును, య కార లోపమును వచ్చినవి.

దేశ్య+ఈ=దేశీ; దేశ్యా ('ఆ' ప్రత్యయాంతము)

౪౫౬. ఇన్నంతములకు స్త్రీత్వవివక్షయందు న కారమునకుఁ బరముగా 'ఈ' (ఙీప్) ప్రత్యయము వచ్చును.

| | |
|---|---|
| స్థాయిన్ - ఈ = స్థాయినీ | స్వామిన్ - ఈ = స్వామినీ |
| గుణిన్ ,, = గుణినీ | గోమిన్ - గోమినీ |
| యశస్విన్ ,, = యశస్వినీ | వాగ్మిన్ - వాగ్మినీ |

(క) రాగిన్ - ఈ = రాగిణీ (అనురక్తురాలను నర్థమే కాక సంగీత శాస్త్రమున ప్రధాన రాగమునుండి స్వరప్రస్తార భేదము వలన నేర్పడిన 'జన్యరాగము' అనియు నర్థము గలదు)

౨౫౭. 'తృ' ప్రత్యయాంతములకు స్త్రీత్వవివక్షయందుఁ బరముగా 'ఈ' ప్రత్యయము వచ్చును.

నేతృ + ఈ = నేత్రీ (సంధి) జనయితృ + ,, జనయిత్రీ
దాతృ + ,, = దాత్రీ కవయితృ + ,, కవయిత్రీ
కర్తృ + ,, = కర్త్రీ)

౨౫౮. స్త్రీత్వవివక్షయందు సమాసాంతస్థ మగు 'పాత్' శబ్దమునకు 'పద్' ఆదేశమును, 'ఈ' ప్రత్యయమును వచ్చును. (చూ. సూ. ౬౩౩)

ద్విపాత్ - ద్విపదీ,

(వృత్తవిశేషార్థమున ద్విపద (ద్విపదా) అనియే వ్యవహారము గలదు 'పద్యం చతుష్పదీ తచ్చవృత్తం జాతి రితి ద్విధా.' అను నగ్నిపురాణమున 'చతుష్పదీ'(నాలుగుపాదములు గలది) అని ప్రయోగింపఁబడి యున్నది. అట్లే ద్విపదీ యనియే ప్రయోగింపవలసి యున్నది.

(క) ఋక్కు వాచ్య మగునేని 'పద్' ఆదేశమును, 'ఆ' ప్రత్యయమును వచ్చును.

త్రిపాత్ - త్రిపదా గాయత్రీ

(ఖ) 'శబ్ద' పర్యాయమగు పదశబ్దమునకు 'ఆ' ప్రత్యయమే వచ్చును.

లిఖితపదా, (బాలికా)

(గ) దత్తపదీ ప్రహేళికా ఇత్యాదులయందు 'ఈ' ప్రత్యయము విచార్యము. ఇట్లే న్యస్తాక్షరీ, వ్యస్తాక్షరీ, నిషిద్ధాక్షరీ, దత్తాక్షరీ ఇత్యాదులయందును విచార్యము. "న్యస్తాక్షరా ధాతురసేన యస్య" అని కుమారసంభవమున 'ఆ'కారాంతముగాఁ బ్రయోగము గానవచ్చుచున్నది.

౨౫౯. స్త్రీత్వవివక్షయందు 'మత్' ప్రత్యయాంత 'త' కారమునకుఁ బరముగా 'ఈ' ప్రత్యయ మగును. ఇట సంధిచే 'త' కారమునకుఁ 'ద' కారము రాదు.

బుద్ధిమత్ - ఈ = బుద్ధిమతీ జ్ఞానవత్ ,, = జ్ఞానవతీ
సరస్వత్ - ,, = సరస్వతీ యశస్వత్ ,, = యశస్వతీ
ఆయుష్మత్ ,, = ఆయుష్మతీ

౨౬౦. 'ఈయస్' ప్రత్యయాంతములకుఁ బరముగా 'ఈ' ప్రత్యయము వచ్చును.

సాధీయస్ - సాధీయసీ ప్రేయస్ - ప్రేయసీ

౨౬౧. బహువ్రీహ్యంత మందలి 'క' ప్రత్యయాంతముకాని 'పుంస్' శబ్దమునకుఁ బరముగా స్త్రీత్వవివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

బహుపుంసీ నగరీ (బహవః పుమాంసః యస్యాం సా)
బహుపుంస్కా ,, (కప్రత్యయాంతమునకు 'ఆ' ప్రత్యయమే)

౭౬౨ అత్, కామ్యత్, యత్, ప్రత్యయాంతములకు స్త్రీత్వవివక్షయందు 'త' కారమునకుఁ బరముగా 'ఈ' ప్రత్యయమును, 'త' కారమునకుఁ బూర్వమందు 'న' కారాగమమును వచ్చును. ఇట సంధిచే 'త' కారము దకారము గాదు.

అత్:— భవత్ + ఈ = భవంతీ
దీవ్యత్ ,, = దీవ్యంతీ
శ్రేయత్ ,, = శ్రేయంతీ (శ్రీ రివ ఆచరంతీ)
ప్రకటయత్ ,, = ప్రకటయంతీ (ప్రకటం కుర్వంతీ)
ప్రచురయత్ ,, = ప్రచురయంతీ (ప్రచురం కుర్వంతీ)
కామ్యత్:— పుత్రకామ్యత్ + ,, = పుత్రకామ్యంతీ
యత:— నమస్యత్ ,, = నమస్యంతీ

(క) ఈ క్రింది 'అత్' ప్రత్యయాంతములగు తుదాదులకును, 'యా' ప్రభృతులకును నకారాగమము వికల్పము.

తుదత్ + ఈ = తుదంతీ, తుదతీ యాత్ + ఈ = యాంతీ, యాతీ

తుదత్, నుదత్, దిశత్, క్షిపత్, కృషత్, వృశ్చత్, ఇచ్ఛత్, ఉజ్ఝత్, లుభత్, గుంఫత్, దృపత్, విధత్, ఘూర్ణత్, మిలత్, లిఖత్, (సం) కుచత్, స్ఫుటత్, త్రుట్యత్, త్రుటత్, స్ఫురత్, సువత్, కిరత్, గిలత్, సృజత్, మజ్జత్, రుజత్, భుజత్ (వంకరయగు), స్పృశత్, విశత్, (వి) మృశత్, ముంచత్, లుంపత్, విందత్, లింపత్, సించత్, కృంతత్, ఖిందత్, ఇవి తుదాదులు.

యాత్, వాత్; లాత్, స్నాత్, (వి) ద్రాత్, పాత్ (రక్షించు) ఖ్యాత్, ఇవి 'యా' ప్రభృతులు.

(ఖ) 'స్యత్' ప్రత్యయాంతములకును 'న' కారాగమము వికల్పము.

కరిష్యత్ + ఈ = కరిష్యంతీ, కరిష్యతీ; దాస్యత్ + ఈ = దాస్యంతీ, దాస్యతీ

(గ) ఈ క్రింది 'అత్' ప్రత్యయాంతములకు నకారాగమము రాదు.

అదత్ + ఈ = అదతీ

అదత్, ఘ్నత్, ద్విషత్, దుహత్, (సం) దిహత్, లిహత్, యువత్, రువత్, సువత్, క్షువత్, స్తువత్, బ్రువత్, యత్, విదత్, సత్, మృజత్, రుదత్, స్వపత్, శ్వసత్, జక్షత్, ప్రాణత్, జాగ్రత్, దరిద్రత్, శాసత్, జిహ్వత్, బిభ్యత్, జిహ్రీయత్, పిప్రత్, బిభ్రత్, జహత్, దదత్, దధత్, నేనిజత్, (అభి) జిఘ్రత్ (అభిఘురించు), సున్వత్, సిన్వత్, చిన్వత్, స్తృణ్వత్, వృణ్వత్; శృణ్వత్, ఆప్నువత్, ధున్వత్, ధునత్, ధృష్ణువత్, శక్నువత్, రుంధత్, భిందత్, రించత్, భుంజత్, వించత్, క్షుందత్, యుంజత్, శింషత్, పింషత్,

భంజత్, వ్యంజత్, తన్వత్, కుర్వత్, క్రీణత్, ప్రీణత్, పునత్, స్తభ్నత్, స్తభ్నువత్, బధ్నత్, లునత్, స్తృణత్, దృణత్, శృణత్, మథ్నత్, గ్రథ్నత్, ఖిష్ణత్, గృహ్ణత్, క్లిశ్నత్, మహత్, బృహత్, జరత్.

(ఖ) మిగిలిన యెల్ల 'అత్' ప్రత్యయాంతములకును (ప్రేరణార్థకములకును) నిత్యముగా నకారాగమము వచ్చును.

శపత్ - ఈ = శపంతీ కారయత్ - ఈ = కారయంతీ
జయత్ - ,, = జయంతీ గచ్ఛత్ - ,, = గచ్ఛంతీ

(జ) "హరతిహి వనరాజి ర్గచ్ఛతీ శ్యామభావమ్" ఇత్యాదులు దుష్టములు.

(చ) 'జయత్' అనునది స్త్రీలింగమున 'జయంతీ' అని యగును. అనఁగా 'జయించుచున్నది' అని యర్థమగును. కానీ లోకమున నీ పదము "మహాపురుషుల జన్మదినము" అను నర్థమున వాడఁబడుచున్నది. శంకరజయంతీ, నృసింహజయంతీ మొ. ఆప్తేనిఘంటువు 'జెండా' యను నర్థ మొక్కటియే యిచ్చినది. జన్మదినమను నర్థ మెట్లు వచ్చెనో తెలియదు. మరియు నీ యర్థముననే 'వర్ధంతీ' పదమును వాడుకయందుఁ గలదు. 'వృధ' ధాతు వాత్మనేపద మగుటచే అత్ (శతృ) ప్రత్యయమే రాదు. కావున 'వర్ధంతీ' పదమే సిద్ధముగాదు. ఆప్తేనిఘంటువు ఈ యర్థమున 'వర్ధాపనము' అను పదము నిచ్చినది. జయంతీ, వర్ధంతీ పదము లవ్యుత్పన్నము లేమో ?

౪౬౩. 'గో' శబ్దాంత మగు తత్పురుషకు స్త్రీత్వవివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును. 'ఈ' ప్రత్యయము వచ్చిన యెడల 'ఓ' కారమునకు 'అవ్' ఆదేశ మగును.

కామ - గో - ఈ = కామగవీ మహా - గో - ఈ = మహాగవీ

(క) బహువ్రీహి యగుచో 'ఈ' ప్రత్యయము రాదు. అపుడు 'మహాగువు' అని యగును. (చూ. సూ. ౬౧౩)

౪౬౪. మయ (మయట్) ప్రత్యయాంతములకుఁ బరముగా స్త్రీత్వ వివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

స్వర్ణమయ + ఈ

౪౬౫. 'అ' 'ఆ' కారాంత ప్రాతిపదికలకు 'ఈ' ప్రత్యయము పరమగునేని అంత్య 'అ' కారము లోపించును.

స్వర్ణమయ్ + ఈ = స్వర్ణమయీ

౪౬౬. అధికరణ వాచకములకును, అవ్యయములకును, భిక్షా, సేనా, ఆదాయ, శబ్దములకును బరమైన 'చర' శబ్దమునకు 'ఈ' ప్రత్యయము వచ్చును.

కురుచర - కురుచరీ  అనుచర - అనుచరీ
నిశాచర - నిశాచరీ  భిక్షాచర - భిక్షాచరీ
సహాచర - సహాచరీ  సేనాచర - సేనాచరీ
ఆదాయచర - ఆదాయచరీ

(క) 'చర' శబ్దాంత బహువ్రీహికి 'అ' ప్రత్యయమే వచ్చును.
బహుకురుచరా నగరీ

౪౮౭. భూత పూర్వార్థక చర (చరట్) ప్రత్యయాంతములకు 'ఈ' ప్రత్యయము వచ్చును.
ఆఢ్యచర - ఆఢ్యచరీ; శ్రుతచర - శ్రుతచరీ; దృష్టచర - దృష్టచరీ మొ.

౪౮౮. కర్తృ, కరణా, ధికరణార్థక 'అన' (ల్యుట్, ఖ్యుక్) ప్రత్యయాంతమునకు 'ఈ' ప్రత్యయము వచ్చును.
పాలన - ఈ = పాలనీ (శ్రియః కురూణా మధిపస్య పాలనీం; పాలయతీతి)
ఉద్ధరణ - ,, = ఉద్ధరణీ (ఉద్ధ్రియతే అనయా)
జనన ,, జననీ (జన్యతే ,, )
లేఖన ,, లేఖనీ (లిఖ్యతే ,, )
గోదోహన ,, గోదోహనీ స్థాలీ (దుహ్యతే అస్యాం)
రాజధాన ,, రాజధానీ (రాజ్ఞా ధీయతే ,, )
ఆఢ్యంకరణ- ఈ = ఆఢ్యంకరణీ (చూ. సూ. ౧౪౬ క)

౪౮౯. ప్రవృత్తి నిమిత్తగత తనుత్వద్యోతక తర (ష్టరచ్) ప్రత్యయాంతములకు 'ఈ' ప్రత్యయము వచ్చును.
వత్సతర - ఈ = వత్సతరీ  ఉక్షతర - ఈ = ఉక్షతరీ
అశ్వతర ,, = అశ్వతరీ  ఋషభతర ,, = ఋషభతరీ, మొ.

(క) 'ప్రియతరా' ఇత్యాదులందు 'తర' ప్రత్యయ మతిశయార్థకము.

౪౯౦. ప్రథమ, ఆదిమ, అగ్రిమ, ద్వితీయ, తృతీయ, తుర్య, తురీయ శబ్దములకుఁ దక్క మిగిలిన యెల్లపూరణవాచకములకును స్త్రీత్వవివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

ద్వైతీయీకీ, తార్తీయీకీ, చతుర్థీ, పంచమీ, షష్ఠీ, సప్తమీ, అష్టమీ, నవమీ, దశమీ, వింశీ, వింశతితమీ, త్రింశీ, త్రింశత్తమీ, చత్వారింశీ, చత్వారింశత్తమీ, పంచాశీ, పంచాశత్తమీ, ద్వాసప్తతీ, త్ర్యశీతీ, చతుర్నవతీ, శతతమీ, మొ.

(క) ప్రియతమా (ఇది పూరణార్థక 'తమ' ప్రత్యయము గాదు.)

(ఖ) ప్రథమాదులకును 'ఆ' ప్రత్యయమే వచ్చును.
ప్రథమా, ద్వితీయా, మొ.

౪౭౧. స్త్రీత్వ వివక్షయందు ద్వయస, దఘ్న, మాత్ర, ప్రత్యయాంతములకు 'ఈ' ప్రత్యయము వచ్చును.

ఊరుద్వయసీ నదీ; జానుదఘ్నీ నదీ; కటిమాత్రీ నదీ.

౪౭౨. తయ, అయ, ప్రత్యయాంతములకు 'ఈ' ప్రత్యయము వచ్చును.

ద్వితయ - ఈ = ద్వితయీ ద్వయ ఈ = ద్వయీ
త్రితయ ,, = త్రితయీ త్రయ - ,, = త్రయీ
చతుష్టయ ,, = చతుష్టయీ ఉభయ ,, = ఉభయీ మొ.

౪౭౩. సంయోగోపధకముగాని 'ఉ' కారాంత గుణవాచకములగు మృదు ప్రభృతులకు వికల్పముగా 'ఈ' ప్రత్యయము వచ్చును.

మృదు+ఈ = మృద్వీ, మృదు ఉరు+ఈ = ఉర్వీ, ఉరు
గురు+ ఈ = గుర్వీ, గురు లఘు+ఈ = లఘ్వీ, లఘు
తను+ ఈ = తన్వీ, తను సాధు+ఈ = సాధ్వీ, సాధు
పృథు ,, = పృథ్వీ, పృథు బహు+ఈ = బహ్వీ, బహు
విభు ,, = విభ్వీ, విభు, ప్రభు ,, = ప్రభ్వీ, ప్రభు;

(క) 'పాండు' శబ్దము సంయోగోపధకము గాన 'ఈ' ప్రత్యయము రాదు.

పాండు.

(ఖ) మృద్వీ, మృదు ఇత్యాదులందు స్త్రీత్వమున రూపద్వయ మున్నను స్ఫుటభేద ప్రతీతికై 'ఈ' కారాంత శబ్దమునే వాడుకొనుట యుచితము.

౪౭౪. 'త' ప్రత్యయాంతమగు బహువ్రీహి సమాసమునకు స్త్రీత్వ వివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

ఊరుభిన్న - ఈ = ఊరుభిన్నీ.

(క) బహు, న, సు, కాల, సుఖ, ప్రభృతిశబ్దములు పూర్వమునఁ గల 'త' ప్రత్యయాంతములకు 'ఆ' ప్రత్యయమే వచ్చును.

బహుకృతా మొ.

(ఖ) 'జాత' పదాంతములకు 'ఆ' ప్రత్యయము వచ్చును.

దంతజాతా, మాసజాతా.

౪౭౫. 'త' కారోపధక వర్ణవాచకములకు స్త్రీత్వ వివక్షయందు ఈ (జీప్) ఆ (టాప్) ప్రత్యయములు వచ్చును. 'ఈ' ప్రత్యయము వచ్చినపుడు 'త' కారమునకు నత్వము వచ్చును.

రోహిత+ఈ, ఆ = రోహిణీ, రోహితా (ఎఱ్ఱని) చూ. సూ. ౫౧.

ఏత+ ,, ,, = ఏనీ, ఏతా (చిత్రవర్ణమైన)

(క) శ్వేత, అసిత, పలిత, శబ్దములకు 'ఆ' ప్రత్యయము మాత్రమే యగును.

శ్వేతా, అసితా, పలితా.

(ఘ) అసిత, పలిత, శబ్దములకు ఛందస్సున 'త' వర్ణమునకు 'క్న' వర్ణమును, 'ఈ' ప్రత్యయమును వచ్చును.

అసిత - అసిక్నీ (అవృద్ధస్త్రీ) పలిత - పలిక్నీ (వృద్ధస్త్రీ)

ఈ శబ్దములు లోకవ్యవహారమందును గలవు.

౮౭౬. శోణ, పిశంగ, శబ్దములకు ఈ, ఆ, ప్రత్యయములు వచ్చును.

శోణీ - శోణా (ఎఱ్ఱని)

పిశంగీ - పిశంగా (కమలివరంగు గల)

౮౭౭. కల్మాష, సారంగ, శబల, శబ్దములకు 'ఈ' ప్రత్యయము వచ్చును.

కల్మాషీ, సారంగీ, శబలీ.

(క) "ఉపస్రోతః స్వస్వసితమహిష శృంగాగ్రశబలాః" అనియు "భ్రమరోత్కర కల్మాషాః" అనియును శబలా, కల్మాషా పదములు ప్రయుక్తములైయున్నవి. ఇవి చింత్యములు. ఈ సూత్రముచే 'ఈ'కారాంతములై యుండవలయును.

(ఖ) మిగిలిన వర్ణవాచకములకు 'ఆ' ప్రత్యయము.

కృష్ణా, కపిలా, మొ.

౮౭౮. అధోనిర్దిష్టార్థమున అంతర్వత్నీ, పతివత్నీ శబ్దములు నిపతితములు.

అంతర్వత్నీ (గర్భిణి), పతివత్నీ (ముగనాలు)

౮౭౯. ఏకాదులకుఁ బరమైన 'పతి' శబ్దము బహువ్రీహియందు స్త్రీత్వ వివక్షయందు 'పత్నీ' యగును.

ఏకపతి - ఏకపత్నీ

వీరపతి - వీరపత్నీ

సపతి - సపత్నీ

భ్రాతృపతి - భ్రాతృపత్నీ (అన్న వావిగలవాఁడు పతిగాఁగలది)

పుత్రపతి - పుత్రపత్నీ (కొడుకు వావిగలవాఁడు ,, )

భద్రపతి - భద్రపత్నీ

౮౮౦. పత్యంత సమాసములకు స్త్రీత్వ వివక్షయందు వికల్పముగా 'పతి' శబ్దము 'పత్నీ' యగును.

గృహపతి - గృహపత్నీ

దృఢపతి - దృఢపత్నీ

వృషలపతి - వృషలపత్నీ

అపతి - అపత్నీ

౪౮౧. అదంతసమాహారద్విగువునకు స్త్రీత్వ వివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

శతశ్లోకీ (శతానాం శ్లోకానాం సమాహారః)
త్రిలోకీ (త్రయాణాం లోకానాం ,, )
త్రిశతీ (త్రయాణాం శతానాం ,, )

(క) 'త్రిలోకములు' అనునెడ "త్ర్యవయవాః లోకాః" అని మధ్యమపదలోపి సమాసమును చెప్పుకొనవలయును.

(ఖ) త్రిఫల, త్ర్యనీక శబ్దములకు 'ఆ' ప్రత్యయము వచ్చును.

త్రిఫలా (రూ) త్రిఫలము; త్రిఫలా త్రిఫలం చాపి; శబ్దభేద ప్రకాశము. త్ర్యనీకా

(గ) ఈ క్రింది ద్విగుసమాసములకు 'ఈ' ప్రత్యయము రాదు.

త్రిపథము, త్రిభువనము, పంచపాత్రము, చతుర్యుగము, పంచాంగము.
సప్తసముద్రములు, చతుర్వేదములు, చతుస్సముద్రములు.
చతుశ్శాస్త్రములు, షట్శాస్త్రములు, షడ్దర్శనములు, ద్విసహస్రము, త్రిసహస్రము, దశసహస్రము మొ.

(ఘ) త్రిభువనీ షడ్దర్శనీ అనియును ప్రయోగము లగపడుచున్నవి.

శ్లో॥ త్రిభువనీ సంజీవనైకౌషధం (శ్రీకృష్ణనామౌషధం. ముకుందమాల)
షడ్దర్శనీ సీమభిః (ప్రతాపరుద్రీయము)

౪౮౨. 'ఆ'కారాంత స్త్రీలింగాంత మగు సమాహార ద్విగువునకు 'ఈ' ప్రత్యయము వికల్పముగా వచ్చును. (చూ. సూ. ౪౬౫) వికల్పపక్షమున హ్రస్వము వచ్చును.

పంచఖట్వా - పంచఖట్వీ - పంచఖట్వము.

(క) 'అన్' అంత శబ్దములకు 'న'కార లోపమును, వికల్పముగా 'ఈ' ప్రత్యయమును వచ్చును.

పంచానాం తక్ష్ణాం సమాహారః పంచతక్షీ, పంచతక్షము.

౪౮౩. స్త్రీత్వ వివక్షయందు ఊధశ్శబ్దాంతబహువ్రీహిలోనియు, సంఖ్యా, అవ్యయ వాచకములకుఁ బరమైనట్టియు, 'ఊధస్' శబ్దము 'ఊధ్నీ' గాఁ బరిణమించును.

కుండ+ఊధస్=కుండోధ్నీ ద్వి+ఊధస్=ద్వ్యూధ్నీ అతి+ఊధస్=అత్యూధ్నీ

౪౮౪. సంఖ్యాదియు, వయోవాచకమును నగు 'హాయన' శబ్దాంత బహువ్రీహికి స్త్రీత్వవివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

ద్విహాయన - ఈ - ద్విహాయనీ బాలా

(క) త్రి, చతుర్, శబ్దములకుఁ బరమైన 'హాయనీ' శబ్ద నకారమునకు ణత్వము వచ్చును.

త్రిహాయణీ, చతుర్హాయణీ

౨౮౫. 'తి' ప్రత్యయాంతములుగాని 'ఇ'కారాంతముల 'ఇ'కారమునకు స్త్రీత్వ వివక్షయందు 'ఈ' ప్రత్యయము వికల్పముగా వచ్చును.

| | | |
|---|---|---|
| రాత్రి - రాత్రీ | క్షోణి - క్షోణీ | పరిపాటి - పరిపాటీ |
| శకటి - శకటీ | కోటి - కోటీ | కింవదంతి - కింవదంతీ |
| కేళి - కేళీ | భూమి - భూమీ | మహి - మహీ |
| కటి - కటీ | శ్రేణి - శ్రేణీ | ధారణి - ధారణీ |
| కాశి - కాశీ | ధూళి - ధూళీ | కవి - కవీ |
| నీవి - నీవీ | మణి - మణీ | ముని - మునీ |
| అరణి - అరణీ | లక్ష్మి - లక్ష్మీ | ఋషి - ఋషీ |
| ధరణి - ధరణీ | గోష్ఠి - గోష్ఠీ | కపి - కపీ |
| అశని - అశనీ | ఆత్మంభరి - ఆత్మంభరీ | రాశి - రాశీ (శ్మశ్రురాశీచితముఖం - సమయమాతృక) |

(క) 'కాశికురుక్షేత్రగయాప్రయాగముల నే సేవింపక'

(ఖ) ధారుణి శబ్దము సంస్కృతమునఁ గానరాదు. ఆంధ్రభాషలోఁ బెక్కు ప్రయోగములు గలవు.

చ. ... ... ... సమస్త ధా
రుణి ప్రజ గూర్పఁగా విగతరోషుఁడవై సుఖముండు మింక ; (మహాభారతము)

(గ) 'తి' ప్రత్యయాంతము లగు శక్తి, పద్ధతి శబ్దములకును 'ఈ' ప్రత్యయము వికల్పము.

శక్తి, శక్తీ, (శస్త్ర మను నర్థమునందే వికల్పము) సామర్థ్యమను నర్థమున 'ఈ'త్వము రాదు.
పద్ధతి - పద్ధతీ

(గ) రతీమన్మథు లనియుఁ బ్రయోగము గలదు.

(ఘ) కవి, ముని, ఋషి, కపి, శబ్దములకు స్త్రీత్వ వివక్షయందు రూపద్వయ మిటఁ జూపఁబడినది. ఈ నాలుగు శబ్దములకును స్త్రీ రూపము లున్నవో లేవో పెక్కండ్రకుఁ దెలియదు. కావున నే కవి శబ్దమునకు స్త్రీలింగరూపము 'కవయిత్రీ' అని యిప్పటివారువాడుచున్నారు. ఇది కవయితృశబ్దముయొక్క స్త్రీలింగరూపము. పై 'కవి' మొదలగు శబ్దములకు స్త్రీత్వమున రూపద్వయమున్నను స్ఫుటభేదము తెలియుటకై 'ఈ' కారాంత రూపములనే ప్రయోగించుట యుచితము.

కవీగణము, మునీగణము, ఋషీగణము, కపీగణము మొ.

౨౮౬. వానియాడుది (తస్య స్త్రీ) అను నర్థమున 'అ'కారాంత పుంలింగ శబ్దములకు 'ఈ' ప్రత్యయము వచ్చును.

గోప - గోపీ (గోపుని భార్య)
మహారాజ - మహారాజీ (మహారాజుభార్య)
"మహారాజ్ఞీ" (మహతీచ సా రాజ్ఞీ) ఇట నర్థభేదము గలదు.

(క) పాలక శబ్దాంతమునకు 'ఈ' ప్రత్యయము రాదు. 'ఆ' ప్రత్యయమే యగును.

గోపాలక - గోపాలికా (చూ. సూ. ౭౫౧) గోపాలకునిభార్య

(ఖ) ఈ యర్థమున నీ క్రింది శబ్దములు యథాప్రియు క్తముగ గ్రాహ్యములు.

సూర్య - సూర్యా (సంజ్ఞా లేక ఛాయాదేవి)

,, సూరీ (కుంతీదేవి; కుంతితో సూర్యుఁడు సంగమించె నని భావము)

అగస్త్య - అగస్తీ

శర్వ - (అనుక్ + ఈ శర్వాణీ

ఇంద్ర - (అనుక్ + ఈ) ఇంద్రాణీ

రుద్ర ,, రుద్రాణీ

శక్ర - ,, శక్రాణీ (అప్తీనిఘంటువు),

మృడ ,, మృడానీ

వరుణ ,, వరుణానీ

బ్రహ్మాణ ,, బ్రహ్మాణీ

భవ ,, భవానీ

మాతుల ,, ఈ, మాతులానీ, మాతులీ

శూద్ర - (అనుక్ + ఈ) శూద్రాణీ, శూద్రీ

(గ) ఈ క్రింది శబ్దములకుఁ దత్తన్నిర్దిష్టార్థములందు రూపములు యథాప్రయుక్తముగా గ్రాహ్యములు.

ఉపాధ్యాయ - ఉపాధ్యాయానీ, ఉపాధ్యాయీ (ఉపాధ్యాయునిభార్య)

,, - ఉపాధ్యాయీ, ఉపాధ్యాయా (ఉపాధ్యాయురాలు)

ఆచార్య - ఆచార్యానీ (ఆచార్యుని భార్య)

,, - ఆచార్యా (ఉపాధ్యాయురాలు)

హిమ - హిమానీ (మూడమంచు)

యవన - యవనానీ (యవనలిపి)

అరణ్య - అరణ్యానీ (పెద్దయడవి)

పాణిగృహీత - పాణిగృహీతీ (భార్య) పాణిగృహీతా (భోగిని)

(ఘ) కొన్నియెడల "వానిబిడ్డ" అను నర్థమునను 'ఈ' ప్రత్యయము వచ్చును.

కైకేయ - ఈ = కైకేయీ = (కైకేయురాజుబిడ్డ)

కేకయ - ,, కేకయీ (కేకయ రాజుబిడ్డ)

దేవక - ,, దేవకీ (దేవకునిబిడ్డ)

పాంచాల - ,, పాంచాలీ (పాంచాలరాజుబిడ్డ)

వైదేహ - ,, వైదేహీ (వైదేహునిబిడ్డ)

కేకయపదము దేశవాచకమైనను దేశతద్రాజుల కభేదోపచారముచే 'కేకయుఁడు' రాజగును. కేకయీ, కైకయీ, కైకేయీ అను మూఁడు రూపము లుండును.

(ఙ) పై యర్థమున ననఁగా వాని యాఁడుది (తస్య స్త్రీ) అను నర్థమున నీ క్రింది శబ్దములకు 'ఈ' ప్రత్యయము వచ్చును. అప్పుడు రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

వృషాకపి — ఈ = వృషాకపాయీ (లక్ష్మి, గౌరి)

అగ్ని ,, = ఆగ్నాయీ

మను ,, = మనాయీ, మనావీ, మనువు

(చ) అకారాంత ప్రాతిపదికములుగాని హరేః స్త్రీ, శంభోః స్త్రీ ఇత్యాదులందు 'ఈ' ప్రత్యయమురాదు. 'హరేః స్త్రీ' ఇత్యాది వాక్యమే యుండును.

(ఘ) వానిబిడ్డ, వానియాఁడుది అను నర్థములందే యీ 'ఈ' ప్రత్యయము వచ్చును గానీ వాని సోదరి, వాని అత్త, ఇత్యాద్యర్థములందు రాదు. అప్పుడు గోపస్య సోదరీ, గోపస్య శ్వశ్రూః ఇత్యాది వాక్యములే యుండును.

౪౮౭. సంయోగోపధముగాని అదంతశరీరావయవవాచక మంతమందుఁగల బహువ్రీహికి స్త్రీత్వ వివక్షయందు 'ఈ' ప్రత్యయము వికల్పముగా వచ్చును.

చంద్రముఖీ - చంద్రముఖా; సుకేశీ - సుకేశా

(క) సంయోగోపధలు గలవానికి 'ఆ' ప్రత్యయమే వచ్చును.

సుగుల్ఫా, మృగనేత్రా.

(ఖ) 'నేత్ర' శబ్దాంతమునకుఁ గొందఱు 'ఈ' ప్రత్యయమును జేసియున్నారు. "పుత్రీ సారంగనేత్రీ కనకవిరచితమ్" కమలనేత్రి, పద్మనేత్రి, మొదలగు ప్రయోగములు ఆంధ్రగ్రంథములందు బెక్కుగలవు. ఇట 'నిరంకుశాః కవయః' అను వాచోయుక్తియే శరణ్యము.

౪౮౮. బహువ్రీహిసమాసాంతస్థమగు అక్ష, సక్థ, శబ్దములకు స్త్రీత్వ వివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును. (చూ. సూ. ౬౨౨)

జలజాక్ష - జలజాక్షీ; దీర్ఘసక్థ - దీర్ఘసక్థీ

(క) విశేషణవాచకములగు (చూ. సూ. ౫౨౮. క.) ప్రత్యక్ష, సమక్ష, అన్వక్ష, పరోక్ష, అపరోక్ష, ప్రభృతి శబ్దములలోని 'అక్ష' శబ్దమునకు స్త్రీత్వవివక్షయందు 'ఆ' ప్రత్యయమే వచ్చును. ఏలన నివి బహువ్రీహి సమాసములుగావు. ౪౪౬ సూత్రముచే అవ్యయీభావాంతములపై మతుబర్థకమగు 'అచ్' ప్రత్యయము వచ్చిన రూపములు.

ప్రత్యక్షా, పరోక్షా మొ.

"ప్రత్యక్షాభిః ప్రసన్నస్తనుభి రవతు" శాకుంతలము.

౪౮౯. అంగ, గాత్ర, కంఠ, పుచ్ఛ, నాసికా, ఉదర, ఓష్ఠ, జంఘా, దంత, కర్ణ, శృంగ, శబ్దములకు స్త్రీత్వ వివక్షయందు 'ఈ' ప్రత్యయము వికల్పముగా వచ్చును.

చంపకనాసికీ - చంపకనాసికా    కలకంఠీ - కలకంఠా
లతాంగీ - లతాంగా    కృశోదరీ - కృశోదరా మొ.

౪౯౦. క్రోడాదులును, బహ్వచ్చులు గల శరీరావయవవాచకములును, అంతమందుఁగల బహువ్రీహికి 'ఈ' ప్రత్యయము రాదు. ఆ ప్రత్యయమే వచ్చును.

(క) బహ్వచ్చులు అనఁగా మూఁడు మొదలైన అచ్చులు.

కల్యాణక్రోడా, సుగళా, భవ్యభాలా, సుభగా, దుర్భగా, కల్యాణగుదా
కల్యాణభుజా, కిసలయకరా (క్రోడాదులు)
శశివదనా, సుజఘనా, (బహ్వచ్చులు)

౮౯౧. సహ, న, (నఞ్) విద్యమాన, పూర్వకము లగు శరీరావయవవాచకములకు 'ఆ' ప్రత్యయము వచ్చును.

సకేశా, అకేశా, విద్యమాననాసికా, అనుదరా.

(క) సహోదరశబ్దము స్త్రీలింగమున నీసూత్రముచే 'సహోదరా' కావలసియున్నది. మరియు 'సహ' కు 'స' భావము వచ్చెనేని 'సోదరా' కావలసియున్నది. కానీ సోదరీ, సహోదరీ శబ్దములే వ్యవహారమున నున్నవి. అట్లే 'ఈ' ప్రత్యయ ప్రసక్తిలేని 'కోమల' శబ్దమునకు స్త్రీత్వ వివక్షయందు 'కోమలీ' అని వ్యవహారముగలదు. పిప్పల్యాది ఆకృతిగణ మగుటచే (సూ. సూ. ౫౧౩) నందుఁ జేర్చి సమాధాన పడవలయును.

౮౯౨. యకారోపధలేని జాతివాచకమునకు స్త్రీత్వ వివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

(క) జాతివాచక మనఁగా నియత స్త్రీలింగము గానిదియును, జనన నిమిత్తక బ్రాహ్మణత్వాది ధర్మములు గలదియు నగు పదము.

బ్రాహ్మణ - బ్రాహ్మణీ (జనన నిమిత్తక బ్రాహ్మణ్యధర్మము గలది)

| | |
|---|---|
| వృషల - వృషలీ | చండాల - చండాలీ |
| మృగ - మృగీ | హరిణ - హరిణీ |
| సింహ - సింహీ | భ్రమర - భ్రమరీ మొ. |

(ఖ) 'యక్ష' శబ్దము జాతిస్త్రీత్వ వివక్షయందు యక్షీ, యక్షిణీ అని యగును.

(గ) 'బలాకా' ఇది నియత స్త్రీలింగముగాన 'ఈ' ప్రత్యయము రాదు.

(ఘ) 'తద్దేశస్త్రీ' అను నర్థమునను 'ఈ' ప్రత్యయము వచ్చును.

| | |
|---|---|
| లాట - లాటీ | కర్ణాట - కర్ణాటీ |
| గౌడ - గౌడీ | ద్రావిడ - ద్రావిడీ |
| కేరళ - కేరళీ | ఆంధ్ర - ఆంధ్రీ మొ. |

(ఙ) వైశ్య, ఆర్య, క్షత్రియ, శబ్దములు యకారోపధములు.

వైశ్యా, (వైశ్యజాతి స్త్రీ)

(చ) అర్య, క్షత్రియ, శబ్దములు యథాప్రయుక్తముగా గ్రాహ్యములు.

అర్య - అర్యాణీ, అర్యా. (ఆర్యజాతి స్త్రీ)

క్షత్రియ - క్షత్రియాణీ, క్షత్రియా. (క్షత్రియజాతి స్త్రీ)

(ఛ) వైశ్యాది శబ్దములకు వానియాఁడుది (తస్య స్త్రీ) అనునర్థమున ౮౮౬ సూత్రముచే 'ఈ' ప్రత్యయము వచ్చును.

వైశ్యీ (వైశ్యుని స్త్రీ)

ఆర్యీ (అర్యుని ,, )

క్షత్రియీ (క్షత్రియుని స్త్రీ)

౨౯౬. జాతివాచకము లగు శూద్ర, అజ, ఏడక అశ్వ, చటక, మూషక, కోకిల, శబ్దములకు 'ఆ' ప్రత్యయము వచ్చును.

శూద్రా, అజా, అశ్వా, కోకిలా మొ.

క) 'మహా' శబ్దపూర్వకమగు శూద్రశబ్దమునకు 'ఈ' ప్రత్యయము వచ్చును.

మహాశూద్రీ

౨౯౭. ప్రథమ వయోవాచకములకు స్త్రీత్వవివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

కుమార - కుమారీ

(క) కన్యా, బాలా, వత్సా, హోఢా (గాలిక,) మందా, విలాతా, (విలాస) శబ్దములకు 'ఆ' ప్రత్యయమే వచ్చును.

౨౯౮. 'దృశ' అంతములకు స్త్రీత్వవివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

| | | | |
|---|---|---|---|
| ఈదృశ - ఈ | = ఈదృశీ (చూ. సూ. ౩౮౧) | యుష్మాదృశ-ఈ | = యుష్మాదృశీ |
| తాదృశ ,, | = తాదృశీ | భవాదృశ ,, | = భవాదృశీ |
| ఏతాదృశ ,, | = ఏతాదృశీ | అమూదృశ ,, | = అమూదృశీ |
| మాదృశ ,, | = మాదృశీ | సదృశ ,, | = సదృశీ |
| అస్మాదృశ ,, | = అస్మాదృశీ | కీదృశ ,, | = కీదృశీ |
| త్వాదృశ ,, | = త్వాదృశీ | యాదృశ ,, | = యాదృశీ |

అన్యాదృశ - ఈ = అన్యాదృశీ

౨౯౯. కర్మవాచక ముపపదముగాఁగల కర్త్రర్థక 'కార' (అణ్ణంతము) శబ్దమునకు 'ఈ' ప్రత్యయము వచ్చును. (చూ. సూ. ౧౩౩)

కుంభ - కార - ఈ = కుంభకారీ.

(క) కర్మవాచక ముపపదముగాఁ గల కర్త్రర్థక 'హార' శబ్దమునకును 'ఈ' ప్రత్యయము వచ్చును.

భారహార - భారహారీ

(ఖ) 'హార' శబ్దాంతములకు 'ఆ' ప్రత్యయమే వచ్చును.

అంశహారా.

(గ) 'మనోహార' శబ్దము మాత్రము ఆంధ్రమున 'ఈ' ప్రత్యయాంతమై కనుపట్టుచున్నది. సంస్కృతభాషయందు 'ఆ'కారాంతముగానే యున్నది.

మనోహారీ (ఆంధ్రము) మనోహారా (సంస్కృతము)

(ఘ) కర్మవాచక ముపపదముగాఁ గల కర్త్రర్థక 'ధార' శబ్దమునకు 'ఈ' ప్రత్యయము వచ్చును.

సూత్రధార - సూత్రధారీ

# స్త్రీ ప్రత్యయ ప్రకరణము

(జ) 'ధర' శబ్దాంతమునకు 'ఆ' ప్రత్యయము వచ్చును.

భూవనధరా.

(చ) కర్మవాచక ముపపదముగాఁగల 'పాల' శబ్దము (కర్త్రర్థకము)నకు 'ఈ' 'ఆ' ప్రత్యయములు వచ్చును.

ప్రపాపాల - ప్రపాపాలీ; ప్రపాపాలా (ప్రపను పాలించునది)
భూపాల - భూపాలీ, భూపాలా (రాజ్ఞి)

భూపాలాది పదములకు విగ్రహము "భువం పాలయతి" లేక "భువః పాలకః" అని ద్వేధా చూపవచ్చును. మొదటి పదము ద్వితీయాంత మగుచో 'ఈ' ప్రత్యయమును, షష్ఠ్యంత మగుచో 'ఆ' ప్రత్యయము వచ్చును.

(ఛ) కర్మవాచక ముపపదముగాఁ గల వాట్ (వాహ్; 'వహ' యొక్క స్వార్థ ప్రయుక్త ప్రేరణ రూపముయొక్క క్విబంతము) శబ్దమునకు 'ఈ' ప్రత్యయమును 'వా'కు 'ఓ' వర్ణమును వచ్చును. (చూ. సూ. ౩౪౧)

విశ్వ - వాట్ - విశ్వ + ఓహ్ + ఈ = విశ్వౌహీ (విశ్వమును వహించునది)
భార - ,, భార + ,, + ,, = భారౌహీ (భారమును వహించునది.)
ప్రష్ఠ - ,, ప్రష్ఠ + ,, + ,, = ప్రష్ఠౌహీ (అగ్రగామిని వహించునది.)

(జ) 'ఆద' శబ్దాంతములకు 'ఈ' ప్రత్యయము వచ్చును.

క్రవ్యాద - క్రవ్యాదీ

౪౯౭. దివాకర ప్రభృతి కర్మకర శబ్దముపటుకుఁ గల శబ్దములకు (౧౪౩ సూత్రస్థములు) స్త్రీత్వ వివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

దివాకరీ, చిత్రకరీ, కర్మకరీ.

(క) 'మ'కారాగమపూర్వకమగు 'కర' శబ్దమునకు 'ఆ' ప్రత్యయము వచ్చును.

ప్రియంకరా, క్షేమంకరా, భద్రంకరా, మద్రంకరా, భయంకరా, ఋతంకరా.

(ఖ) శివంకరీ ఇత్యాదులందు స్వతస్సిద్ధ 'మ'కారము గానీ నుకారాగమము గాదు.

౪౯౮. హేతు తాచ్ఛీల్యాను లోమ్యార్థములందు వచ్చిన 'అ' (ట) ప్రత్యయాంత 'కర' శబ్దమునకు 'ఈ' ప్రత్యయము వచ్చును. (చూ. సూ. ౧౪౬)

యశస్కరీ విద్యా; మధుకరీ; పైత్రిమకరీ.

(క) మిగిలిన యెల్ల 'కర' శబ్దాంతములకును 'ఆ' ప్రత్యయమే వచ్చును.

ప్రియకరా, క్షేమకరా, భద్రకరా, భయకరా, ఋతికరా మొ.

(ఖ) కింకరాదులకు నిర్దిష్టార్థములందు ఆ, ఈ, ప్రత్యయములు వచ్చును.

కింకరా (సేవచేయు స్త్రీ - దాసి)
కింకరీ (కింకరుని భార్య - దాసి కానక్కఱలేదు)
యత్కరా (ఏదేనిఁ జేయునది)
యత్కరీ (యత్కరునిభార్య)
తత్కరా (దానినిఁ జేయునది)

౪౯౯. శత, పతి, పూర్వకమగు 'ఘ్న' శబ్దమునకు 'ఈ' ప్రత్యయము వచ్చును.

శతఘ్నీ, పతిఘ్నీ.

(క) కృతఘ్న, శత్రుఘ్న, ప్రభృతులకు 'ఆ' ప్రత్యయమే వచ్చును.

కృతఘ్నా, శత్రుఘ్నా.

౫౦౦. కర్మవాచక ముపపదముగాఁ గల 'ఘాత' (కర్త్రర్థకము) ప్రత్యయాంతమునకు 'ఈ' ప్రత్యయము వచ్చును. (చూ. సూ. ౨౧౯)

నగరఘాత - నగరఘాతీ

ఆఖుఘాత - ఆఖుఘాతీ

౫౦౧. గా (పాడు) ధాతు కృదంత రూపమగు 'గ'కు 'ఈ' ప్రత్యయము వచ్చును.

సామగ - సామగీ (చూ. సూ. ౬౪)

కావ్యగ - కావ్యగీ

౫౦౨. కర్మవాచక ముపపదముగాఁ గల కర్త్రర్థక 'గ్రాహ' శబ్దమునకు 'ఈ' ప్రత్యయము వచ్చును. (చూ. సూ. ౨౯౬ క.)

సూత్రగ్రాహ - సూత్రగ్రాహీ

(క) 'గ్రహ' శబ్దాంతమునకు 'ఆ' ప్రత్యయము.

శక్తిగ్రహా.

౫౦౩. సురా, శీధు శబ్దపూర్వకమగు 'ప' శబ్దమునకు (పా=త్రాగుటయొక్క కృదంత రూపము) 'ఈ' ప్రత్యయము వచ్చును. (చూ. సూ. ౬౪)

సురాప - సురాపీ (సురను ద్రాగునది.)

శీధుప - శీధుపీ (శీధువును ద్రాగునది.)

(క) ఏతద్భిన్నపదపూర్వమునకు 'ఆ' ప్రత్యయమే వచ్చును.

క్షీరపా. (క్షీరమును ద్రాగునది.)

'మధుపీ' ఇత్యాదులు జాతివాచకములగుట ౪౯౨ సూ. చే. 'ఈ' ప్రత్యయమును బొందును.

(ఖ) పా (రక్షించు) ధాతు కృదంతరూప మగు 'ప' శబ్దమునకును 'ఆ' ప్రత్యయమే వచ్చును.

సురాపా = సురను రక్షించునది.

శీధుపా = శీధువును రక్షించునది.

౫౦౪. సీమన్, దామన్, పామన్ పదములకును, 'అన్' అంతబహువ్రీహికిని, స్త్రీత్వ వివక్షయందు 'ఆ' (డాప్) ప్రత్యయము వికల్పముగా వచ్చును. 'ఆ' ప్రత్యయము వచ్చినపుడు 'న' కారలోప మగును.

సీమన్ + ఆ = సీమా, సీమన్ (నకారాంతము.)
దామన్ + ,, = దామా, దామన్ ,,
పామన్ + ,, = పామా, పామన్ ,,
అన్నంత బహువ్రీహిః:—
సుయజ్వన్ + ఆ = సుయజ్వా నగరీ, సుయజ్వన్ (వకారాంతము.)
బహుశ్వన్ + ఆ = బహుశ్వా నగరీ, బహుశ్వన్ (వకారాంతము)

(క) 'ప్రేమన్' శబ్దముకూడ 'ఆ' కారాంత స్త్రీలింగముగా నగపడుచున్నది.
'యస్య ప్రేమాబంధః' సుందరీ శతకము ౧౦౧ శ్లోకము.

౫౦౫. బహువ్రీహియందు మకారాంత సంయోగము, వకారాంత సంయోగమును, గల శబ్దములు దక్క మిగిలిన అన్నంత శబ్దములకు వికల్పముగా 'ఈ' ప్రత్యయము పరమగునేని 'అన్' యొక్క 'అ' కారమునకు లోపమును వచ్చును.

బహురాజన్ + ఈ = బహురాజ్ - న్ + ఈ = బహురాజ్ఞీ నగరీ (మా. సూ. ౧౯౦)
సీతానామన్ + ,, = సీతానామ్ - న్ + ,, = సీతానామ్నీ (కన్యా)

(క) వికల్పపక్షమున ౫౦౨ సూత్రముచే ఆ (డాప్) ప్రత్యయ నకార లోపములును వికల్పముగా వచ్చును.

బహురాజన్ + ఆ = బహురాజా నగరీ, బహురాజన్
సీతానామన్ + ,, = సీతానామా కన్యా; సీతానామన్.
మొత్తముమీఁద బహురాజ్ఞీ, బహురాజా, బహురాజన్ అని మూఁడు రూపము లుండును.

౫౦౬. తత్పురుషాంతమున నున్న 'రాజన్' శబ్దమునకు స్త్రీత్వవివక్షయందు నిత్యముగా 'ఈ' ప్రత్యయమును 'అన్'కు లోపమును వచ్చును.

అతిరాజన్ + ఈ = అతిరాజ్ + ఈ = అతిరాజీ (రాజాన మతిక్రాంతా)
బహుభ్రూణ - హన్ + ఈ బహుభ్రూణ + హ్, న్ + ఈ (మా. సూ. ౫౧౪)

౫౦౭. నకారము పరమగునేని 'హన్' యొక్క 'హ' కారమునకు 'ఘ'త్వము వచ్చును.

బహుభ్రూణఘ్నీ నగరీ — బహుబ్రహ్మఘ్నీ నగరీ
బహుభ్రూణహా ,, — బహుబ్రహ్మహా ,,
బహుభ్రూణహన్ ,, — బహుబ్రహ్మహన్ ,,

(క) మకారవకారాంతసంయోగములకు ౫౦౪ సూత్రముచే వికల్పముగా 'ఆ' ప్రత్యయమే వచ్చును.

బహుకర్మా నగరీ — బహుయజ్వా నగరీ
బహుకర్మన్ ,, — బహుయజ్వన్ ,,

౫౦౮. స్త్రీత్వవివక్షయందు సంఖ్యాదియు 'దామన్' శబ్దాంతమునునగు బహువ్రీహికి 'ఈ' ప్రత్యయమును 'అన్' లోపమును నిత్యముగా వచ్చును.

ద్విదామన్ + ఈ = ద్విదామ్నీ

౫౦౯. బహువ్రీహి సమాసమున వికల్పముగా 'యువన్' శబ్దమునకు 'ఆ' ప్రత్యయమును నకారలోపమును వచ్చును.

బహుయువన్ + ఆ = బహుయువా నగరీ; బహుయువన్.

౫౧౦. బహువ్రీహియందు 'అహన్' శబ్ద నకారమునకు వికల్పముగా నకారము వచ్చును.

దీర్ఘాహన్

(క) ఇప్పుడు అన్నంతే మగుటవలన ౫౦౫ సూ. చే 'ఈ' ప్రత్యయమును, హన్ యొక్క 'అ' కారమునకు లోపమును వచ్చును.

దీర్ఘాహ్నీ ప్రావృట్; దీర్ఘాహన్ (నకారవికల్పపక్షము)

౫౧౧. ప్రాదిసమాసగత మగు 'అహ్న' శబ్దమునకు స్త్రీత్వ వివక్షయందు 'ఈ' ప్రత్యయము వచ్చును.

అత్యహ్న - అత్యహ్నీ (అహః అతిక్రాంతా)

(క) తద్ధితార్థ ద్విగుసమాసగత మగు 'అహ్న' శబ్దమునకు స్త్రీత్వ వివక్షయందు 'ఆ' ప్రత్యయమే వచ్చును.

ద్వ్యహ్నా (ద్వయో రహ్నోః భవా)

౫౧౨. స్త్రీత్వ వివక్షయందు నీ క్రింది శబ్దములకు 'ఈ' ప్రత్యయము వచ్చును. అప్పుడు రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

రాజన్ + ఈ = రాజ్ఞీ (రాజ్ఞః స్త్రీ)
మఘవన్ ,, = మఘోనీ (మఘోనః ,, )
పూషన్ ,, = పూష్ణీ (పూష్ణః ,, )
అర్యమన్ ,, = అర్యమ్ణీ (అర్యమ్ణః ,, )
భ్రూణహన్ ,, = భ్రూణఘ్నీ
బ్రహ్మహన్ ,, = బ్రహ్మఘ్నీ
ధీవన్ - ధీవరీ
పీవన్ - పీవరీ
యజ్వన్ - యజ్వరీ
పారదృశ్వన్ - పారదృశ్వరీ
బహుదృశ్వన్ - బహుదృశ్వరీ
అల్ప ,, - అల్ప ,,
రాజయుధ్వన్ - రాజయుధ్వరీ (రాజును యుద్ధము సేయించినది)
సహయుధ్వన్ - సహయుధ్వరీ
రాజకృత్వన్ - రాజకృత్వరీ
సహకృత్వన్ - సహకృత్వరీ
సుత్వన్ - సుత్వరీ

| | | | |
|---|---|---|---|
| శ్వన్ | + ఈ | = | శునీ |
| విద్వస్ | ,, | = | విదుషీ |
| దాక్షాయణ | ,, | = | దాక్షాయణీ |
| కాత్యాయన | ,, | = | కాత్యాయనీ |
| గౌర | ,, | = | గౌరీ |
| లక్ష్మ | ,, | = | లక్ష్మీ |
| మనుష్య | ,, | = | మనుషీ |
| పురుష | ,, | = | పురుషీ |
| పుత్ర | ,, | = | పుత్రీ |
| నద | ,, | = | నదీ |
| దేవ | ,, | = | దేవీ |
| చోర | ,, | = | చోరీ |
| చార | ,, | = | చారీ |
| పాటచ్చర | ,, | = | పాటచ్చరీ |
| అతిశ్వ | ,, | = | అతిశ్వీ సేవా (శ్వాన మతిక్రాంతా) |
| తాపస | ,, | = | తాపసీ (కాంతా) |
| సాహస్ర | ,, | = | సాహస్రీ |
| ఛాత్ర | ,, | = | ఛాత్రీ |
| స్వర్గహ్వాయ | ,, | = | స్వర్గహ్వాయీ |
| తంతువాయ | ,, | = | తంతువాయీ |
| తంత్రవాయ | ,, | = | తంత్రవాయీ |
| ధాన్యమాయ | ,, | = | ధాన్యమాయీ |
| మత్స్య | ,, | = | మత్సీ |
| హయ | ,, | = | హయీ |
| గవయ | ,, | = | గవయీ |
| ముకయ | ,, | = | ముకయీ |
| సామిధేన్య | ,, | = | సామిధేనీ |
| సఖి | ,, | = | సఖీ |
| అశిశు | ,, | = | అశిశ్వీ |
| పతి | ,, | = | పత్నీ |
| సుమంగల | ,, | = | సుమంగలీ |
| దూత | ,, | = | దూతీ "రతిదూతిపదేషు కోకిలాం" అని కాళిదాసు హ్రస్వముగ వాడెను.) |
| దాస | ,, | = | దాసీ |
| పామర | ,, | = | పామరీ |
| నట | ,, | = | నటీ |
| విట | ,, | = | విటీ |
| చేట | ,, | = | చేటీ |
| శైలూష | ,, | = | శైలూషీ |
| తరుణ | ,, | = | తరుణీ |
| తలున | ,, | = | తలునీ |
| వధూట | ,, | = | వధూటీ } (వధూట, చిరంట, శబ్దములు యౌవన వాచకములు) |
| చిరంట | ,, | = | చిరంటీ } |

| | | |
|---|---|---|
| వామన | ,, | = వామనీ |
| రమణ | ,, | = రమణీ |
| లలామ | ,, | = లలామీ |
| సుకుమార | ,, | = సుకుమారీ |
| కిశోర | ,, | = కిశోరీ |
| జాతుష | ,, | = జాతుషీ (ప్రతిమా) |
| త్రాపుష | ,, | = త్రాపుషీ ,, |
| అనుచర | ,, | = అనుచరీ |
| మాంసపాక | ,, | = మాంసపాకీ ('కర్త్రర్థక పాక 'శబ్దము. |
| శ్వపాక | ,, | = శ్వపాకీ |
| జ్యౌత్స్న | ,, | = జ్యౌత్స్నీ |
| తామిస్ర | ,, | = తామిస్రీ |
| గాయన | ,, | = గాయనీ |
| స్తనంధయ | ,, | = స్తనంధయీ |
| ముష్టింధయ | ,, | = ముష్టింధయీ |
| పుష్పంధయ | ,, | = పుష్పంధయీ |
| నశ్వర | ,, | = నశ్వరీ |
| జిత్వర | ,, | = జిత్వరీ |
| గత్వర | ,, | = గత్వరీ |
| ఇత్వర | ,, | = ఇత్వరీ |
| సృత్వర | ,, | = సృత్వరీ |
| నర్తక | ,, | = నర్తకీ |
| ఖనక | ,, | = ఖనకీ |
| భిక్షుక | ,, | = భిక్షుకీ |
| యావత్ | ,, | = యావతీ |
| తావత్ | ,, | = తావతీ |
| ఏతావత్ | ,, | = ఏతావతీ |
| ధీవర | ,, | = ధీవరీ |
| పీవర | ,, | = పీవరీ |
| జల్పాక | ,, | = జల్పాకీ |
| భిక్షాక | ,, | = భిక్షాకీ |
| కుట్టాక | ,, | = కుట్టాకీ |
| లుంటాక | ,, | = లుంటాకీ |
| వరాక | , | = వరాకీ |
| పితామహ | ,, | = పితామహీ |
| మాతామహ | ,, | = మాతామహీ |
| సుదత్ | ,, | = సుదతీ (సుదతిః అనుట అసాధువు) |
| అనడుహ్ | ,, | = అనడుహీ, అనడ్వాహీ |
| నర, నృ | ,, | = నారీ |
| ప్రతీహార | ,, | = ప్రతీహారీ |
| పథిక | ,, | = పథికీ |
| ధర్షణ | ,, | = ధర్షణీ |

[illegible] ,, [illegible])
పుంశ్చల ,, = పుంశ్చలీ
పురస్సర ,, = పురస్సరీ
అగ్రేసర ,, = అగ్రేసరీ
అగ్రతస్సర ,, = అగ్రతస్సరీ
అగ్రసర ,, = అగ్రసరీ
ప్రాక్ ,, = ప్రాచీ (చూ. సూ. ౩౪౧)
పరాక్ ,, = పరాచీ
అవాక్ ,, = అవాచీ
సమ్యక్ ,, = సమీచీ (చూ. సూ. ౩౪-)
ప్రత్యక్ ,, = ప్రతీచీ ,,
సధ్ర్యక్ ,, = సధ్రీచీ ,,
ఉదక్ ,, = ఉదీచీ ,,
తిర్యక్ ,, = తిరశ్చీ (చూ. సూ. ౪౦౫ బ)
వస్త్రాభూ ,, = వస్త్రాభ్వీ

(౪) ఈ క్రింది శబ్దములకు వికల్పముగా స్త్రీత్వ వివక్షయు స్త్రీత్వవివక్షయందు 'ఈ' ప్రత్యయమును వచ్చును.

ఆస్థాన; ఆస్థానీ
మృణాళ; మృణాళీ
మకుట; మకుటీ
ముకుట; ముకుటీ
ఆరభట; ఆరభటీ
ఆర్భట; ఆర్భటీ
తాళ; తాళీ
చోల; చోలీ
చేల; చేలీ
పూల; పూలీ
వంశ; వంశీ
పిపీల; పిపీలీ (యా) పిపీలికా
పూగ; పూగీ
తూల; తూలీ, తూలికా (యా)
పీత; పీతీ; పీతికా
మత; మతీ; మతికా
పట్ట; పట్టీ; పట్టికా
కుట; కుటీ; కుటికా
పట; పటీ
ఘుట; ఘుటీ; ఘుటికా
తట; తటీ
కుండ; కుండీ; కుండికా
శకట; శకటీ; శకటికా
స్థాల; స్థాలీ
పుట; పుటీ; పుటికా

నిష్కుట; నిష్కుటీ
పటల; పటలీ
కందళ; కందళీ; కందళికా
కదళ; కదళీ (పాయంపాయం కళాచీ కృత కదళదళా నారికేళీఫలాంభః)
నారికేళ; నారికేళీ
పుర; పురీ
నగర; నగరీ
స్థల; స్థలీ
మండల; మండలీ
లలాట; లలాటీ
వన; వనీ
పితర; పితరీ
జూట; జూటీ
నిబంధన; నిబంధనీ
యుగళ; యుగళీ
యుగ; యుగీ
యమళ; యమళీ
శస్త్ర; శస్త్రీ
కుఠార; కుఠారీ
కలశ; కలశీ
శలల; శలలీ
కృపాణ; కృపాణీ
ప్రమాణ (పుం) ప్రమాణీ
బదర; బదరీ (కరబదరసమానం)
కుంభ; కుంభీ
శాట; శాటీ; శాటికా
పిండ; పిండీ
పుత్తల; పుత్తలీ, పుత్తలికా
టిప్పణ; టిప్పణీ
పత్త్రి; పత్త్రీ
పత్రభంగ; పత్రభంగీ (రూ) పత్రభంగి
ఆతిథేయ; ఆతిథేయీ
వాట; వాటీ, వాటికా
కరాట; కరాటీ
కంకత, కంకతీ, కంకతికా (దువ్వెన)
ఝుర; ఝురీ
నిర్ఝర; నిర్ఝరీ
పాత్ర; పాత్రీ; పాత్రికా
గ్రామ (ట); గ్రామటీ; గ్రామటికా (స్వర్గగ్రామటికావిలుంఠనభుజోచ్ఛూనైః కిమేభిర్భుజైః)
(ఇట లౌకికమైన 'ట' ప్రత్యయమని గణరత్న మహోదధిలో వర్ధమానుఁడు-)
కర్కు...కర్కుటీ ,, ,,

ఇది యాకృతి గణము.

(ఖ) కొందఱు త్స్రాతలీ, ఉద్యానీ, నిశీథీ ఇత్యాదులను ప్రయోగించుచున్నారు. దీనికి శాస్త్రము మృగ్యము; మరియు భస్త్రీపటల మందురు. భస్త్రపటల మనవలెను.

(గ) ఈ క్రింది శబ్దములకు వికల్పముగా స్త్రీత్వవివక్షయు, స్త్రీత్వమున 'ఆ' ప్రత్యయమును వచ్చును.

ఊహ; ఊహా
బాధ; బాధా
పీడ; పీడా
వ్రీడ; వ్రీడా
తార; తారా (కంటిగ్రుడ్డు)
కంధర; కంధరా
శృంఖల; శృంఖలా
జృంభ; జృంభా (సంతమసజాలవిజృంభము వాఁకి)
అర్గళ; అర్గళా
క్షుధ; క్షుధా
యాచన; యాచనా
పారణ; పారణా
పూరిక; పూరికా (పూరీ)
చతుశ్శాల; చతుశ్శాలా
స్ఫట; స్ఫటా
సట; సటా
ఘట; ఘటా
విధ; విధా
దంష్ట్ర; దంష్ట్రా
ఫణ; ఫణా
గర్త; గర్తా
వంచన; వంచనా
కామన; కామనా
లక్ష; లక్షా
గండూష; గండూషా
మందిర; మందిరా, (మందిరే మందిరా ఽపి స్యాత్-శబ్దభేదప్రకాశిక)
భుజ; భుజా
జంఘ; జంఘా (విపర్యయాజ్జంఘయోగస్య నార్యాః)
కిక్ష; కిక్షా
కిక్ష్య; కిక్ష్యా
పిటక; పిటకా
అవహిత్థ; అవహిత్థా (అవహిత్థవలితజఘనం)
ప్రేంఖ; ప్రేంఖా
ఆసన; ఆసనా
వాసన; వాసనా

ప్రేంఖ; ప్రేంఖా
ఘంటిక, ఘంటికా, (కలుపాతి)
బింబిక; బింబికా
పత్రిక; పత్రికా
బలాక; బలాకా
వరాటిక; వరాటికా
పాదుక; పాదుకా
కరక; కరకా
కణిక; కణికా
దార; దారా (భార్య)
ఊర్ణ; ఊర్ణా (ఉన్ని)
జ్వాల; జ్వాలా
కీల; కీలా
మాలిక; మాలికా
కాహళ; కాహళా
సురంగ; సురంగా
లాజ; లాజా (పేలాలు)
దండక; దండకా; (ప్రాప్తాని దుఃఖాన్యపి దండకేషు సంచింత్యమానాని సుఖీబభూవుః - రఘువంశము)

ఇదియు నాకృతిగణము. కావున నే ధాతువులకు స్వార్థమున 'అయ్' ఆగమము విధింపఁబడెనో వానికిని, ప్రేరణార్థకము లగు నెల్ల ధాతువులకును వచ్చు భావార్థక 'అన' ప్రత్యయమునకు వికల్పముగా స్త్రీత్వవివక్షయు, స్త్రీత్వమున 'ఆ' ప్రత్యయమును వచ్చును.

పాలన (ము) - పాలనా

(ఘ) ఈ క్రింద శబ్దములకు స్త్రీత్వవివక్షయందు ఆ, ఈ, ప్రత్యయములు పర్యాయమున నగును.

| | | | |
|---|---|---|---|
| నిష్కుళ | - | నిష్కుళా, | నిష్కుళీ (ముట్లుడిగిన స్త్రీ) |
| శర్వర | - | శర్వరా | శర్వరీ |
| కల్యాణ | - | కల్యాణా, | కల్యాణీ |
| సుందర | - | సుందరా, | సుందరి |
| చండ | - | చండా | చండీ |
| నాళ | - | నాళా, | నాళీ (రూ) నాళి |
| పురాణ | - | పురాణా, | పురాణీ |
| పాప | - | పాపా, | పాపీ |
| విశాల | - | విశాలా, | విశాలీ |
| వాగుర | - | వాగురా, | వాగురీ |
| అరాళ | - | అరాళా, | అరాళీ |
| లాసక | - | లాసికా, | లాసకీ |
| మాష | - | మాషా, | మాషీ |
| అంజన | - | అంజనా, | అంజనీ (హనుమంతుని తల్లి) |

| | | | |
|---|---|---|---|
| [illegible] | - | [illegible], | [illegible] |
| [illegible] | - | [illegible], | [illegible] |
| కబర | - | కబరా, | కబరీ |
| శ్రమణ | - | శ్రమణా, | శ్రమణీ |
| సాధారణ | - | సాధారణా, | సాధారణీ |
| ఈశ్వర | - | ఈశ్వరా, | ఈశ్వరీ (ఈశ్వరీ చేశ్వరాపి - శబ్దభేద ప్రకాశము) |
| విశంకట | - | విశంకటా, | విశంకటీ |
| కందర | - | కందరా, | కందరీ |
| వికట | - | వికటా, | వికటీ |
| రజక | - | రజకా, | రజకీ |
| కాశిక | - | కాశికా, | కాశికీ (కాశ్యాంభవా) |
| ప్రాజ్ఞ | - | ప్రాజ్ఞా, | ప్రాజ్ఞీ |
| భస్త్ర | - | భస్త్రా, | భస్త్రీ |
| ఆవశ్యక | - | ఆవశ్యకా, | ఆవశ్యకీ |
| పార్థివ | - | పార్థివా, | పార్థివీ |
| ధ్వజ | - | ధ్వజా | ధ్వజీ |

(జ) ఈ క్రింది శబ్దములకు అర్థవిశేషములందు ఆ, ఈ, ప్రత్యయములు వచ్చును.

నీల - నీలా (అప్రాణివాచక మగునేని) నీలీ కోకిలా (ప్రాణివాచక మగునేని)
కాముక - కాముకా (కామముగలది) కాముకీ (మైథునేచ్ఛగలది)
నాగ - నాగా (ఆడు పాము) నాగీ (ఆడేనుగు)

(చ) 'ఇ'కారాంతమును, 'ఆ'కారాంతమును నగు శబ్దములును గొన్ని కలవు.

చిత - చితా

(ఛ) సరస్, రోదస్, జగత్ శబ్దములకు వికల్పముగా స్త్రీత్వ వివక్షయు స్త్రీత్వమున 'ఈ' ప్రత్యయమును వచ్చును.

సరస్ - సరసీ        రోదస్ - రోదసీ        జగత్ - జగతీ

(జ) 'తరండ' శబ్దమునకు స్త్రీత్వవివక్షయు, స్త్రీత్వమున ఆ, ఈ, ప్రత్యయములును వికల్పముగా నగును.

తరండ(ము), తరండా, తరండీ

(ఝ) 'ఉషస్' శబ్దమునకు వికల్పముగా 'ఆ' ప్రత్యయమును 'అస్' నకు లోపమును వచ్చును.

ఉషస్+ఆ=ఉష్+ఆ=ఉషా. (ఈ శబ్దమవ్యయముగాఁగూడఁ బ్రయుక్తమైయున్నది.)

ఞ) స్త్రీత్వము వికల్పముగాఁ గల శబ్దములను బ్రయోగించునపుడు స్త్రీలింగ శబ్దములనే ప్రయోగించుట సరసమని ధ్వన్యాలోకలోచనకారుఁడు తెలుపుచున్నాఁడు. "తటీ తారం తామ్యతి-ఇత్యత్ర తటశబ్దస్య పుంస్త్వనపుంసకత్వే అనాదృత్య స్త్రీత్వ మేవాశ్రితం సహృదయైః స్త్రీతి నామాపి మధుర మితి కృత్వా"

(ధ్వన్యాలోకలోచనము. ౧౬౦ పుట)

౫౧౩ పిప్పల్యాదులకు 'ఈ' ప్రత్యయము వచ్చును. పిప్పల్యాది ఆకృతి గణము.

పిప్పలీ, రేవతీ, రోహిణీ, మాలతీ, కదలీ, మొ.

(క) ఉక్తస్థలములందుఁగాక భిన్న స్థలములందు ఈ సూత్రముచేతనే 'ఈ' ప్రత్యయము వచ్చును.

కోమలీ, (సంస్కృతగ్రంథములలో 'కోమలా' అనియేయున్నది. (మ్లాయంత్యంగుళిసంగేఽపి కోమలాః కుసుమస్రజః) ఆంధ్రమున కుసుమకోమలి పుష్పకోమలి మొదలగు ప్రయోగములు గలవు.) మలినీ (మలినీ పుష్పవత్యపి) సహోదరీ, సోదరీ, త్రింశీ, (ద్వాత్రింశికా) చత్వారింశీ, (చోరచత్వారింశీ), పంచాశీ, (చోరపంచాశికా) పంచదశీ, (మొ చూ.సూ.౪౦౨) శకినీ (బలపము)

౫౧౪. ఉపమానవాచకము పూర్వమునను, ఊరుపద ముత్తరమునను గల బహువ్రీహి సమాసమునకు 'ఊ' (ఊఙ్) ప్రత్యయము వచ్చును.

రంభోరు – ఊ = రంభోరూ (సంధి)

కరభోరు – ,, = కరభోరూ ,,

(క) సంహిత, శఫ, లక్షణ, వామ, సహిత, సహ, పూర్వక మగు 'ఊరు' శబ్దమునకును 'ఊ' ప్రత్యయము వచ్చును.

సంహితోరూ, శఫోరూ, లక్షణోరూ, వామోరూ, సహితోరూ, సహోరూ.

౫౧౫. సంజ్ఞావాచక మగు 'కద్రు' శబ్దమునకును, పంగు, శబ్దమునకును 'ఊ' ప్రత్యయము వచ్చును.

కద్రూ (నాగమాత – సంజ్ఞావాచకము)

పంగూ (కుంటి ఆఁడుది)

(క) ఈ క్రింది శబ్దములకు స్త్రీత్వమున 'ఊ' ప్రత్యయము వికల్పముగా వచ్చును.

కరేణు, కరేణూ.

కర్కంధు, కర్కంధూ

అలాబు, అలాబూ. మొ.

౫౧౬ స్త్రీత్వవివక్ష యందు శ్వశుర, యువన్, శబ్దములకుఁ గ్రమముగా ఊ, తి, ప్రత్యయములు వచ్చును. అవి వచ్చినపుడు రూపములు యథాప్రయుక్తముగ గ్రాహ్యము.

శ్వశుర – ఊ = శ్వశ్రూ

యువన్ – తి = యువతి (యువతీశబ్దము యువత్ +ఈ) (చూ. సూ. ౪౬౨)

౫౧౭. కొన్ని హలంత శబ్దములకును 'అ' ప్రత్యయము వికల్పముగా వచ్చును. (చూ. సూ. ౩౪౧)

| | |
|---|---|
| వాక్+అ = వాచా | యుధ్+అ = యుధా |
| దృక్ ,, = దృశా | రుట్ ,, = రుషా |
| దిక్ ,, = దిశా | తృట్ ,, = తృషా |
| రుక్ ,, = రుజా | ధుర్ ,, = ధురా |
| క్షుత్ ,, = క్షుధా | గిర్ ,, = గిరా |

(క) 'వాక్' ఇత్యాదులు స్వయముగా స్త్రీలింగములే అగుటచే స్త్రీత్వవివక్ష యక్కఱలేదు.

(ఖ) 'చ'కారాంతములైన త్వచ్ (క్) ప్రభృతులకును, 'జ'కారాంతములైన 'మాంసభుజ్' (క్) ప్రభృతులకును, 'త'కారాంతములైన 'తటిత్' 'విద్యుత్' ప్రభృతులకును, 'ద'కారాంతములయిన 'శరద్' 'విపద్' ప్రభృతులకును, 'శ'కారాంతములైన 'విట్'ప్రభృతులకును, 'ష'కారాంతములైన ప్రావృష్, (ట్) దోష్, (స్) ధనుష్, (స్) ప్రభృతులకును ద్విరూపకోశాదులందు 'ఆ' ప్రత్యయము చేర్పఁబడిన రూపములు గానఁబడుచున్నవి.

త్వచా, మాంసభుజా, తటితా, విద్యుతా, శరదా, విపదా, ఆపదా, విశా, ప్రావృషా, దోషా, ధనుషా, ఇత్యాదులు.

(గ) క్విబంతములకు పుంస్త్వ స్త్రీత్వములం దేకరూపమే.

| | | |
|---|---|---|
| పుంలింగము | - | స్త్రీలింగము |
| రాట్ | - | రాట్ |
| అంశభాక్ | - | అంశభాక్ మొ, |

'సమ్రాట్' శబ్దమునకు 'సమ్రాజ్ఞీ' 'సమ్రాట్' అను రూపద్వయము స్త్రీత్వమునఁ గానఁబడుచున్నది.

స్త్రీప్రత్యయ ప్రకరణము సమాప్తము.

# తత్సమ చంద్రిక

## ౬. అవ్యయ ప్రకరణము

౫౨౦. స్వర్, అంతర్, ప్రాతర్, పునర్, ఉచ్చైస్, నీచైస్, శనైస్, పురస్, యుగపత్. సకృత్, పృథక్, దివా, సాయం, చిరం, అచిరం, ఈషత్, మనాక్, తూష్ణీం, బహిస్, స్వయం, వృథా, నక్తం, న, నఞ్, సామి, తిరస్, శం, సహసా, నానా, స్వస్తి, స్వధా, సనా, సనత్, అలం, వషట్, ఉపాంశు, దోషా, ఉషా, రాత్రౌ, మృషా, మిథ్యా, ('మిథ్యా' పద మనవ్యయముగూడఁ గలదు. బహువ్రీహిలో నిర్మిథ్యుఁడు (నిర్గతా మిథ్యా యేన సః) అని కలదు) ముధా పురా, మిథస్. మిథో, ప్రాయస్, ముహుస్, అభీక్ష్ణం, సార్ధం, నమస్, ధిక్, ఏవం, నూనం, శశ్వత్, భూయస్, యావత్, తావత్, స్వాహా, సుష్ఠు, దుష్ఠు, దుష్ఠు, ఇహా, అముత్ర, అకస్మాత్, అంజసా, అజస్రం, అధస్, అధస్తాత్, అథ, అథో, పురస్తాత్, సర్వదా, ఏకదా, సాంప్రతం, అసాంప్రతం, ఆవిస్, ప్రాదుస్, ఇత్థం, ఇదానీం, తదానీం, ఏకత్ర, తత్ర, అత్ర, కుత్ర, సర్వత్ర, కదాచిత్, క్వచిత్, కేవలం, ధ్రువం, నికామం, పునఃపునస్, ప్రకామం, ద్రాక్, బలవత్, బలాత్, భృశం, సతతం, సంతతం, సమీపం, సమీచీనం, సంప్రతి, సమ్ముఖం, సాచి, సద్యః, అద్య. అవశ్యం, నిత్యం, సత్యం, శుభం, ఆమ (అవును) హాహా, అహో, ఆహో, ఓం. ప్రాహ్ణే (ప్రొద్దుటిపూట) ప్రగే (ప్రొద్దుటిపూట) రోదసీ, జోషం, ప్రేత్య (ప్రేత్యగతుఁడు=జన్మాంతరగతుఁడు) స్థానే, ప్రభృతులును.

(క) 'ధా' ప్రత్యయాంతములును:—ద్విధా, త్రిధా, సర్వధా, ఏకధా మొ.

(ఖ) 'తస్' ప్రత్యయాంతములును:—సర్వతః, అగ్రతః, పురతః మొ.

(గ) 'శస్' ప్రత్యయాంతములును:—అనేకశః, శతశః, సహస్రశః, బహుశః, అల్పశః, క్రమశః, పచ్ఛః (పద్ + శః—పాదం పాదం) మొ.

(ఘ) 'వత్' ప్రత్యయాంతములును:—బ్రాహ్మణవత్, విధివత్, మొ.

(ఙ) అవ్యయీభావసమాసములును:—అధివృక్షము, అధ్యాత్మము. మొ.

(చ) ప్రాదులును.

అవ్యయములు. లింగవిభక్తి వచన శూన్యము లవ్యయములు. 'న వ్యేతి' ఇతి అవ్యయము. అనఁగా లింగాదులందు మాఱనిది.

(ఛ) స్వర్, అంతర్, ప్రాతర్, పునర్, అను నీ నాలుగును రేఫాంతములుగా సిద్ధాంతకౌముదియందుఁ జేర్పఁబడినవి. ఈ గ్రంథమున సౌకర్యార్థము వీనికి సకారాంతత్వ మాశ్రయింపఁబడినది.

అవ్యయ ప్రకరణము సమాప్తము.

# తత్త్వచంద్రిక

## ౭. సమాస ప్రకరణము

౨౯౯. సమర్థములగు పదముల కేకపదత్వకల్పనము సమాసము.

సమ + అర్థము = సమర్థము. ఇది శకంధ్వాదిగణగతము. ఇట సమ మనఁగా నేకము. మరియు సంగతార్థము సమర్థమనియు, సంసృష్టార్థము సమర్థ మనియును, సమర్థపదమునకు వ్యుత్పత్తి యంగీకృతమై యున్నది. సమర్థపదము సమర్థాశ్రితము నందు లాక్షణికము. కావున సమర్థ మనఁగా 'నేకార్థము గల' అని యర్థము. ఏకార్థము గల పదములకు నేకపదత్వకల్పన మనఁగా నేమి ? పృథక్ప్రసిద్ధార్థములగు పదముల కేకార్థభావనామూలమున నేకపదత్వమును గల్పించుట, లేక పృథగ్భూతము లగు పదముల కేకార్థభావనామూలమున నేకపదత్వమును గల్పించుట రాజ, పురుషుఁడు, అను పదములును, దదర్థములును, బ్రసిద్ధములు. అట్టివాని కేకార్థభావనామూలమున 'రాజపురుషుఁడు' అని యేకపదత్వమును గల్పించిన నది సమాసము. కావున నెచ్చట నేకార్థత్వ ముండునో యచ్చటనే పదములు పరస్పరమును సమసించును. లేనిచో సమసింపవు. కావుననే సామర్థ్యము (సమర్థస్య భావః) ఏకార్థీభావమనియు, వ్యపేక్ష యనియును నిరువిధములు. ఏకార్థీభావము సమాసమునందును, వ్యపేక్ష వాక్యమునందును నొక్కొక్కెడ నుభయమును సమాసమునందు నుండునని వ్యాకర్త లంగీకరించిరి. ఏకార్థీభావ మన నేకార్థత్వ కల్పనయే. వ్యపేక్ష యనఁగా స్వార్థమునఁ బర్యవసన్నములగు పదములకు నాకాంక్షాది వశమున నగు పరస్పరాన్వయము.

సామాన్యముగా నేకార్థీభావము లేకున్న సమాసము కాదని సిద్ధాంతము. కానీ 'అసూర్యం పశ్యా' ఇత్యాది సమాసములు గొన్ని గలవు. వీని నసమర్థ సమాసము లందురు. అనఁగా నేకార్థీభావము లేని సమాసములు. "యేన సహ యస్య అన్వయః తద్వ్యతిరేకేణ అన్యాన్వితేన పదేన సమాసః" అని వాచస్పత్యమున నసమర్థసమాసమునకు లక్షణ మగపడుచున్నది. అనఁగా నే పదముతో నే పదమునకు న్యాయ్యముగా నన్వయ ముండవలయునో యట్లులేక యితర పదముతో నన్వయించుట. ఇట్టి యన్వయముగలది యసమర్థసమాసము. ఇట్టి సమాసము లేవియొకరో స్వయముగాఁ గల్పించినవికావు. ఆంధ్రభాషలోఁ బ్రాణగొడ్డము మొదలగునవి లోకమున బహుధా వ్యవహారగతములైయుండి శిష్టగృహీతములై గ్రంథముల లోని కెక్కిన విధమున అసూర్యంపశ్యాది సమాసములును లోకమున బహుళముగాఁ బండితవ్యవహృతములై యుండ శిష్టులు వానికి గతిఁగల్పించిరి. కావున

"అనూర్యం పశ్యా" వలె వ్యవహారగతము లగు అశ్రాద్ధభోజీ, అలవణభోజీ, అనన్యసాధారణము, అలోకసామాన్యము, అదూరదర్శీ, మొదలయిన సమాసములును నసమర్థసమాసములే యగును. కొందఱు అరిషడ్వర్గము, శివభాగవతుఁడు, ఇత్యాదులను నసమర్థసమాసములనుగా నుదాహరించిరి. కానీ యివి యసమర్థ సమాసములుగావు. సమాసమందును గొన్ని యెడల వ్యపేక్షాసామర్థ్యము గల దనుట కవి దృష్టాంతము లగును.

మఱియును బరస్పరము భిన్నముగా నున్న పదము లేకార్థభావనచే నేక పదముగా భావింపఁబడిన పిమ్మట ననఁగా సమాసము నిష్పన్నమైన పిమ్మట సమాస బహిర్భూతపదార్థమునకు సమాసగతైకదేశపదముతో నన్వయము తగదని వ్యాకర్తల సిద్ధాంతము. ఎట్లన లోకమున భిన్నభిన్నముగానున్న తంతువు లేకముగాఁ బటరూపముగా మేళగింపఁబడిన పిమ్మట వెలుపటనున్న తంతువులు దానిలోఁ జేరవు గదా! వ్యస్తముగానున్న కేశములు పరస్పరమేళనమున జటారూపమును బొందఁగా దిగఁబడిన కురులు మరల నా జడలోఁ జేరవుగదా! అట్లే సమస్తపదములలోనికి వ్యస్తపద మన్వయింపదు. 'ఋద్ధస్య రాజమాతంగః.' అను నెడ| 'ఋద్ధస్య' అను పదము సమాసైకదేశస్థరాజపదముతో నన్వయింపదు. ' ।అయినను లోకమున సుప్రసిద్ధముగా నేకదేశాన్వయము గల "దేవదత్తస్య గురుకులం" (దేవదత్తస్య గురోః కులం) కిమోదనం శాలీనాం, (కేషాం శాలీనా మోదనం) సక్త్వాఢక మాపణీయానాం (ఆపణీయానాం సక్తూనా మాఢకం) మొదలగునవి యంగీకృతములై యున్నవి. ఈ యేకదేశాన్వయము గల సమాసములందే వ్యపేక్షా సామర్థ్య ముండును. అసమర్థసమాసములుగానీ, వ్యపేక్షాసామర్థ్యముగల సమాసములు లేక, యేకదేశాన్వయములుగానీ, సుప్రసిద్ధముగా లోకమున వ్యవహారమున నున్న వానినే గ్రహింపవలయును.

(క) సమాసార్థమును బోధింప వేఱువేఱుగాఁ బ్రయుక్తములైన విభక్త్యంతపదముల సమూహము విగ్రహము.

(ఖ) ఇది లౌకికమనియు, అలౌకికమనియును రెండువిధములు. లౌకికము ప్రయోగార్హము. అలౌకికము ప్రయోగానర్హము.

రాజపురుషుఁడు (సమాసము)
రాజ్ఞః పురుషః (లౌకికవిగ్రహవాక్యము)
రాజన్ - అస్+పురుష - స్ (అలౌకికవిగ్రహవాక్యము)

(గ) మఱియు విగ్రహవాక్యములేని సమాసములును, స్వపదములతో (సమాసస్థ పదములతో) విగ్రహము లేని సమాసములును, నిత్య సమాసము లనఁబడును.

విగ్రహవాక్యములేని సమాసములు సంజ్ఞావాచకములు.

ఉన్మత్తగంగము (ఒకానొక దేశము)
అష్టవస్తువులు (సంజ్ఞావాచకము) మొ,

అస్వపదవిగ్రహాకసమాసములు.

అధివృక్షము (వృక్షే ఇతి)
అధ్యాత్మము (ఆత్మని ,, )
ప్రతిగృహము (గృహేగృహే) మొ.

(ఘ) నిత్యసమాసముగా నియితరమగు నెల్లసమాసమును వికల్పము. అనఁగా "రాజపురుషః" లేక "రాజ్ఞఃపురుషః" అని ద్వివిధముగ నుండవచ్చును.

అర్థభేదము లేకయన్వయభేదమును బట్టి సమాసము నాలుగు విధములు.

౧. అవ్యయీభావము, ౩. ద్వంద్వము,
౨. తత్పురుషము, ౪. బహువ్రీహి.

## ౧. అవ్యయీభావ సమాసము

౫౨౦. పూర్వపదము యొక్క యర్థము ప్రధానముగాఁ గలది యవ్యయీభావ సమాసము.

(క) సమాసమందలి మొదటి పదమునకుఁ బూర్వపదమనియు, రెండవ పదమునకు నుత్తరపద మనియును వృద్ధవ్యవహారము.

(ఖ) ప్రాయికముగాఁ బ్రారంభమున సమాసము పదద్వయమునకు మాత్రమే చేయఁబడును. ఆ సమాసము మరొక పదముతోఁ గానీ మరొక సమాసముతోఁగానీ సమసించును. ఈవిధముగాఁ బెక్కు పదములు గల సమాస మేర్పడవచ్చును. ప్రాయికమనుటచే బహుపద తత్పురుషయు, బహుపద ద్వంద్వమును, బహుపద బహువ్రీహియును గొలఁదిగఁ గలవు.

(గ) పూర్వపదార్థ ప్రధాన మన నేమి ? సమాసస్థ మగు పదద్వయము నందేది ప్రప్రథమమునఁ గ్రియతో నన్వయించునో యది ప్రధానము.

ఈ క్రింది సమాసార్థములను బరికింపుఁడు.

౧ పారేసముద్రము పురము గలదు (సముద్రముయొక్క పారమందు)

౨. రాజసేవకుఁడు వచ్చెను. (రాజుయొక్క సేవకుఁడు)

(క) నీలోత్పలము వికసించెను (నీలమైన యుత్పలము)

(ఖ) త్రిలోకములు వెలుఁగుచున్నవి. (మూఁడైన లోకములు)

౩. రామకృష్ణులు వచ్చిరి. (రాముఁడును కృష్ణుఁడును)

౪. పీతాంబరుఁడు వచ్చెను. (పీతమైన అంబరముగలవాఁడు)

(ఘ) ౧. 'పారేసముద్రము' పురము గలదు అను పై వాక్యమున "గలదు" అను క్రియాపదములోనికి "పారేసముద్ర" సమాసగత పదద్వయమునం దేది ప్రథమమున నన్వయించునో చూడుఁడు. 'పార' పద మన్వయించును. అది సమాసమునఁ బ్రథమపదముగదా! అనఁగాఁ బూర్వపదము. కావున నిది పూర్వపదార్థ ప్రధానమగు నవ్యయీభావము.

౨. "రాజసేవకుఁడు వచ్చెను" అను పై వాక్యమున "వచ్చెను" అను క్రియాపదముతో 'రాజసేవక' సమాసగత మగు నేపదము ప్రథమమున నన్వయించును? సేవక పద మన్వయించును. సేవకుఁడు వచ్చెనని యన్వయముగానీ రాజు వచ్చెనని కాదుగదా! రాజపదము సేవక పదములోని కన్వయించును. కావున సేవక పదము అనఁగా నుత్తరపదము ప్రధానము. ఇది తత్పురుషము.

౩) "నీలోత్పలము వికసించెను" అను పై వాక్యమునఁ గ్రియాపదముతో నీలోత్పల పదములలో నేది యన్వయించుచున్నది? ఉత్పల పద మన్వయించును. నీల పదముగాదు. నీలపద ముత్పల పదములోని కన్వయించుచున్నది. కావున నిదియు నుత్తర పదార్థ ప్రధానమగు తత్పురుషమే. దీనికిఁ గర్మధారయ మని నామాంతరము గలదు.

౪) "త్రిలోకములు వెలుఁగుచున్నవి" అను పై వాక్యమున 'వెలుఁగుచున్నవి' అను క్రియాపదములోనికి 'లోకములు' అన్నపద మన్వయించునుగానీ 'త్రి' పదముగాదుగదా! కావున నిదియు నుత్తర పదార్థ ప్రధానమగు తత్పురుషమే. దీనికి ద్విగువని నామాంతరము.

'రామకృష్ణులు వచ్చిరి' అను పై వాక్యమున 'వచ్చిరి' అను క్రియా పదములోనికి సమాసగత పదద్వయమును నేక కాలమున నన్వయించు చున్నది. కానీ వెనుకటివలెఁ గాదు. కావున నిది యుభయపద ప్రధానము. దీనిని ద్వంద్వమందురు.

పీతాంబరుఁడు వచ్చెను. అను పై వాక్యమున 'వచ్చెను' అను క్రియాపదము లోనికి పీత, అంబర పదములు రెండును నన్వయింపవు. పీతాంబరము గల యొక వ్యక్తి (విష్ణువు) అన్వయించును. అనఁగా సమాసస్థ పదములు గాక తద్బోధ్యమగు నన్యపద మన్వయించుచున్నది. కావున నిది యన్యపద ప్రధానము. దీనిని బహువ్రీహి యందురు.

౫) కాఁబట్టి పూర్వపదార్థ ప్రధాన మవ్యయీభావ మనియు, నుత్తరపదార్థ ప్రధానము తత్పురుష మనియు, ఉభయపదార్థ ప్రధానము ద్వంద్వమనియు, అన్యపదార్థప్రధానము బహువ్రీహి యనియు సామాన్య లక్షణము.

(చ) కానీ కొన్నియెడల నుత్తరపద ప్రధానమగు 'సూపప్రతి' మొదలగు నవ్యయీభావము, పూర్వపదార్థ ప్రధానమగు 'అతిమాలా'ది తత్పురుషయు, ఉభయపద ప్రధానమగు 'ద్విత్రా'ది బహువ్రీహియు, సమాహార ప్రధానమగు 'దంతోష్ఠా'ది ద్వంద్వమును గలవు.

౫-౨౧. అవ్యయీభావసమాసము అవ్యయమే యగును.

౫-౨౨. అవ్యయీభావసమాసమున దీర్ఘాంతశబ్దములు హ్రస్వములును, నపుంసకలింగసమములును నగును.

౫-౨౩. అవ్యయీభావసమాసమునఁ బదాంత నకారము లోపించును.

౫-౨౪. అవ్యయీభావసమాసమున నవ్యయములు సామాన్యముగాఁ బూర్వమునఁ బ్రయోగింపఁ బడును.

౫-౨౫. సప్తమ్యర్థమున 'అధి' అను నవ్యయము వచ్చును.

అధివృక్షము (వృక్షే ఇతి)
అధిశిలము (శిలాయామితి)
అధినది (నద్యామితి)
అధ్యాత్మము (ఆత్మని ఇతి)

(క) సమీపార్థమున 'ఉప' అను నవ్యయము వచ్చును.

ఉపవనము (వనస్య సమీపం)
ఉపకృష్ణము (కృష్ణస్య ,, )

(ఖ) సమీపార్థమందు 'అను' నవ్యయమును వచ్చును.

అనువనము (వనస్య సమీపం)

(గ) యోగ్యార్థమునందును 'అను' అను నవ్యయము వచ్చును.

అనురూపము (రూపస్య యోగ్యం)
అనుగుణము (గుణస్య ,, )
అనువర్తనము (వర్తనస్య ,, )

(ఘ) ఆనుపూర్వ్యార్థమందును 'అను' వచ్చును.

అనుజ్యేష్ఠము (జ్యేష్ఠస్య ఆనుపూర్వ్యేణ)
అనుక్రమము (క్రమస్య ,, )
అన్వహము (అహ్నః ,, )

(ఙ) 'పశ్చాత్' అను నర్థమునందును 'అను' వచ్చును

అనువిష్ణు (విష్ణోః పశ్చాత్)
అనుపదము (పదాత్ పశ్చాత్)

(చ) సాకల్యార్థము గల 'సహ' శబ్దమునకు 'స' భావము వచ్చును.

సతృణము (తృణ మపరిత్యజ్య)

సకుటుంబము (కుటుంబ మపరిత్యజ్య)

సపరివారము (పరివార మపరిత్యజ్య)

సాంతము (అంత మపరిత్యజ్య)

(ఛ) యౌగపద్యార్థము గల 'సహ' శబ్దమునకు 'స' భావము వచ్చును.

సచక్రము (చక్రేణ యుగపత్)

(జ) అంతార్థము గల 'సహ' శబ్దమునకు 'స' భావము వచ్చును.

సభాష్యము (భాష్యగ్రంథ పర్యంతము)

(ఝ) అభావార్థమున నిర్, నఞ్ లు వచ్చును.

నిరర్గళము (అర్గళాయాః అభావః)

అనర్గళము ( ,, ) (చూ. సూ. ౫౹౭)

ఆశాయాః అభావః 'నిరాశం' అని కావలసియున్నను 'నిరాశా' అనియే వ్యవహారము గలదు. ఇట్లే నిర్దయా పదము.

(ఞ) మధ్యార్థమందు 'అప' అను నవ్యయము వచ్చును.

అపదిశము (దిశయో ర్మధ్యే)

(ట) 'అతిక్రమింపక' అను నర్థమున 'యథా' వచ్చును.

యథావిధి (విధి మనతిక్రమ్య)

యథాశక్తి (శక్తి మనతిక్రమ్య)

యథాసంఖ్యము (సంఖ్యామనతిక్రమ్య) చూ. సూ. ౫౹౭

(ఠ) లేశార్థయందు 'ప్రతి' అను నవ్యయ ముత్తరపదముగా వచ్చును.

శాకప్రతి (శాకస్య లేశః)

సూపప్రతి (సూపస్య లేశః)

(డ) అవధారణార్థమందు 'యావత్' అను నవ్యయము వచ్చును.

యావదవకాశము అభ్యాసము (యావా నవకాశః తావాన్ అభ్యాసః)

యావచ్ఛక్యము కర్తవ్యము (యావత్ శక్యం తావత్ కర్తవ్యం)

యావచ్ఛ్లోకము ప్రణామములు (యావంతః శ్లోకాః తావంతః ప్రణామాః)

(ఢ) వీప్సార్థమందు 'ప్రతి' అను నవ్యయము వచ్చును.

ప్రతిగృహము (గృహే గృహే)

(ణ) ఈ క్రింది శబ్దములధోనిర్దిష్టార్థమున నవ్యయీభావములుగా నిపతితములు.

తిష్ఠద్గు (తిష్ఠంతి గావో యస్మిన్ కాలే) దోహనకాలము

ఆయతీగవము (ఆయాంత్యో గావో యత్రకాలే దోహార్థం జలపానార్థం నివాసార్థం వా) రాత్రి తొలిజాముయొక్క అఱగడియ సమయము.

సమంభూమి (భూమికి సమానముగా)
సమానతీర్థము (తీర్థమునకు సమానముగా)
ప్రదక్షిణము (ప్రస్తుత్య దక్షిణతః = దక్షిణమునుండి మొదలుకొని)

౫-౨౬. అవ్యయీభావమున 'అహన్' శబ్ద 'న' కారము లోపించును.
ప్రత్యహము (అహని అహని)

౫-౨౭. అవ్యయీభావసమాసాంతమందున్న దిశ్, శరద్, మనస్, దివ్, హిమవత్, దృశ్, చేతస్ శబ్దములకు అకార మంతాగమమగును.
అపదిశము (దిశోర్మధ్యే)
ఉపశరదము (శరదః సమీపం)

౫-౨౮. అవ్యయీభావమున 'అక్షిన్' శబ్దముయొక్క 'ఇ' కారమునకు 'అ' కార మాదేశమగును. ౫-౨౩ సూత్రముచే 'న' కారలోపము.

(క) 'ఎదుట' అనునర్థమున ప్రతి, సం, మొదలైన అవ్యయములు వచ్చును.
ప్రత్యక్షము (అక్ష్ణాం పురః = అభిముఖత్వం)
పరోక్షము (అక్ష్ణాం పరం = విముఖత్వం) పర + అక్ష అనునెడ సవర్ణదీర్ఘసంధికి బాధకముగా 'ఓ' కారము నిపతితము)
సమక్షము (అక్ష్ణాం సమీపత్వం) అన్వక్షము (అక్ష్ణాః సమీపత్వం) అభ్యక్షము (అక్ష్ణామభిముఖత్వం)

ఇవన్నియు నవ్యయములైనను సంస్కృతమునఁ బెక్కెడల నివి, ప్రత్యక్షేణ, ప్రత్యక్షాత్, ప్రత్యక్షే, పరోక్షే, అని విభక్త్యంతములుగాఁ బ్రయోగింపఁబడుచున్నవి. ఇవికూడ నవ్యయములే. సంస్కృతమున 'చిరం' అనునది యవ్యయమైనను చిరేణ, చిరాయ, చిరస్య అని విభక్త్యంతముగా నుపయోగింపఁబడుచున్నదిగదా! అట్లే యిచ్చటను గ్రహింపవలెను ఇవి విభక్తి ప్రతిరూప కావ్యయములగును. మరియు సంస్కృతమున ప్రత్యక్షః అర్థః ; పరోక్షః కాలః అనునవి యెట్లు సమర్థనీయములు ? అని గణరత్నమహోదధికారుఁడు శంకించి ౪౪౬ సూత్రముచే 'అ' (అచ్) ప్రత్యయమువచ్చిన సాధువులగునని తెలిపెను. ఈ యెల్లయెడలను 'అక్షి' యనఁగా నింద్రియ మని యర్థము. (సర్వమింద్రియం వృత్తివిషయే అక్షిశబ్దో వక్తి అని కైయటుఁడు).

(ఖ) "ముఖస్య పురః సమ్ముఖం" అని కావలయును. 'సముఖము' అనియు వ్యవహారము గలదు. పృషోదరాది పాఠముచే 'సం' యొక్క 'మ' కారమునకు లోపము చేయ వచ్చును. అపుడు సముఖపదము సాధువే కావచ్చును. ఇట్లే "సంచకితుఁడు" అనవలసియుండ 'సచకితుఁడు' అని వ్యవహారము. ఇదియుఁ బృషోదరాదిపాఠముచే సిద్ధము.

౪-౨౯. మర్యాదాభివిధులందుఁ బనాదియందు 'ఆఙ్' వచ్చును. ఙ్ కారము లోపించును.
మర్యాదా = అవధి; అభివిధి = ప్రభృతి
మర్యాదా — ఆచంద్రార్కము
అభివిధి — ఆబాలము

(క) 'ఆఙ్' పూర్వక 'పర్యంత' పదాంతమైన ప్రయోగములును గలవు.

ఆభాష్యపర్యంతము

(ఖ) మర్యాదాభివిధు లొక్కెడనే కనవచ్చును.

ఆబాలగోపాలము (బాలగోపాలా నభివ్యాప్య)

(గ) గర్భదాసీ, (ముఖరా ఖల్వేషా గర్భదాసీ) గర్భదరిద్రుఁడు అనుచోట్లఁ బంచమీతత్పురుష సమాసమని గ్రహింపవలెను.

ఆగర్భాద్యవ్యయీభావములు ఇతర పదములతో సమసించి తత్పురుషాదులుగా నంతమగును.

ఆగర్భం-శ్రీమాన్ = ఆగర్భశ్రీమంతుఁడు (తత్పురుషము)

ఆజాను-బాహూ యస్య సః = ఆజానుబాహువు (బహువ్రీహి)

౫౩౦. సంఖ్యావాచకము నదీవాచకములతో సమాహారార్థమున సమసించును. అదియు నవ్యయీభావము.

సప్తగంగము (సప్తానాం గంగానాం సమాహారః)

ద్వియమునము (ద్వయోః యమునయోః ,, )

సప్తగోదావరము (సప్తానాం గోదావరీణాం ,, )

పంచనదము (పంచానాం నదీనాం ,, )

(క) సప్తగోదావరము, పంచనదము అనునెడ (చూ. సూ. ౬౬౫)

౫౩౧. అవ్యయీభావాంతము లగు గిరి. నదీ, పౌర్ణమాసీ, ఆగ్రహాయణీ - శబ్దముల 'ఇ' 'ఈ' కారములకు వికల్పముగా 'అ' కార మాదేశ మగును.

ఉపగిరము - ఉపగిరి (గిరేః సమీపం)

ఉపనదము - ఉపనది (నద్యాః ,, )

ఉపపౌర్ణమాసము - ఉపపౌర్ణమాసి (పౌర్ణమాస్యాః సమీపం)

ఉపాగ్రహాయణము - ఉపాగ్రహాయణి (ఆగ్రహాయణ్యాః సమీపం)

౫౩౨. షష్ఠ్యంతపదములతో పార, మధ్య, శబ్దములు 'ఏ' కారాంతములై సమసించును. పార, మధ్యశబ్దములు వికల్పముగా సమాసాదియందుఁ బ్రయోగింపఁ బడును. ఇదియును అవ్యయీభావము.

పారేగంగము (గంగాయాః పారం)

మధ్యేగంగము ( ,, మధ్యః )

పారే సముద్రము (సముద్రస్య పారం)

మధ్యే ,, (సముద్రస్య మధ్యః)

మధ్యేరాత్రము (రాత్రేః మధ్యః)

(క) పార, మధ్య శబ్దములతోఁ బరమైన 'అ'కారము లోపించును. తత్పూర్వసమాస లోపసూచకముగా అవగ్రహము (ఽ) వచ్చును.

పారే + అర్ణవము = పారేఽర్ణవము.

మధ్యే + అర్ణవము = మధ్యేఽర్ణవము

(ఖ) వికల్పపక్షమున గంగాపారము, గంగామధ్యము అని షష్ఠీతత్పురుష సమాసము వచ్చును.

(గ) షష్ఠ్యంతమగు 'నాభి' శబ్దముతో అధోభాగార్థకమగు 'అధస్' శబ్దము సమసించి సమాసాదియందుఁ బ్రయుక్తమగును. అదియు నవ్యయీభావము. 'నాభి' శబ్దముయొక్క 'ఇ'కారమునకు 'అ' ప్రత్యయము ఆదేశముగా వచ్చును.

అధోనాభము - (నాభేః అధః)

అవ్యయీభావసమాసప్రకరణము సమాప్తము.

---

## ౨. తత్పురుష సమాసము

౫౩౩ ఉత్తరపదార్థ ప్రధానము తత్పురుషము.

ఇది సమానాధికరణమనియును వ్యధికరణమనియును రెండు విధములు.

### ౧ సమానాధికరణము

(క) సమానాధికరణ మనఁ బూర్వోత్తరపదములు సమానమైన విభక్తి గలిగియున్న సమాసము. అనఁగా సమాసగత పూర్వోత్తరపదధర్మము లేకవస్తువునం దుండవలయును. 'నీలోత్పలము, త్రిలోకములు' అను సమాసములందు నీలత్వోత్పలత్వములును, త్రిత్వలోకత్వములును, ఏకవస్తుగతములైయున్నవి కావున నీలోత్పలము, త్రిలోకములు మొదలగునవి సమానాధికరణ సమాసములు. ఈ సమానాధికరణ సమాసమునకుఁ గర్మధారయమనియు నామాంతరము. మొత్తము మీఁద విశేషణ విశేష్యవాచకముల సమాసము కర్మధారయము లేక సమానాధికరణసమాసము.

నీలోత్పలము, విశాలగృహము.

(ఖ) ఆ విశేషణము సంఖ్యావాచక మగునేని ద్విగుసమాస మనఁబడును.

త్రిలోకములు, చతుర్యుగములు.

(గ) ప్ర, అతి, మొదలగునవి (ఉపసర్గలు) విశేషణముగాఁగలది ప్రాదిసమాసము.

ప్ర (కృష్టః) ఆచార్యః = ప్రాచార్యుఁడు (ఉత్తమాచార్యుఁడు.) ఆంగ్లమున 'Proffessor' అను నర్థమున దీనినిఁ బ్రయోగింపవలెను.

(ఘ) కావునఁ దత్పురుషసమాసములో నొక భేదము కర్మధారయము; కర్మధారయములో ద్విగుసమాసము, ప్రాదిసమాసమును, ఉపభేదములు.

౨ వ్యధికరణము

(క) వ్యధికరణ మనఁ బూర్వోత్తరపదములు భిన్నవిభక్తిని గలిగియున్న సమాసము. అనఁగా సమాసగత పూర్వోత్తరపదధర్మములు సమానాధికరణమునందువలె నేకవస్తుగతములుగాక భిన్నవస్తుగతములు గావలయును. పూర్వోత్తరపదములు భిన్నవిభక్తికము లయిన యెడలనే యట్లగుట తటస్థించును. రాజపురుషుఁడు మొదలగు సమాసములందు రాజత్వ పురుషత్వ ధర్మములు భిన్నవస్తుగతములై యున్నవి. కావున భిన్నవిభక్తికములగు పూర్వోత్తరపదముల సమాసము వ్యధికరణము.

(ఖ) 'నఞ్' అను నవ్యయముతోఁ జేయఁబడిన సమాసము వ్యధికరణ తత్పురుషాంతర్గతము. 'నఞ్' యొక్క 'ఞ్' కారము లోపించును.

న - బ్రాహ్మణః = అబ్రాహ్మణుఁడు.

(గ) 'ఉపపద'సమాసమును వ్యధికరణవిభేదము.

కుంభకారుఁడు

(ఘ) 'గతి' సమాసమును వ్యధికరణభేదము.

౫౩౪. సమాసమున విభక్తిప్రత్యయము లోపించును.

(క) అపుడు ప్రాతిపదికము మాత్రమే మిగులును. యథాసంభవముగా సంధులు వచ్చును. నకారాంతకశబ్దముల నకారమును లోపించును.

రాజన్ (అస్) పురుష (స్) అనునది యలౌకిక విగ్రహవాక్యము. ఇందలి విభక్తులగు అస్, స్, లును 'రాజన్'యొక్క నకారమును లోపింప 'రాజపురుష' అని మిగులును. దీనికి 'డు' వర్ణము చేర్చగా 'రాజపురుషుఁడు' అగును.

(ఖ) కొన్ని సమాసములందు విభక్తి లోపింపదు.

దేవానాంప్రియుఁడు, వనేచరుఁడు.

(గ) విభక్తిప్రత్యయము లోపించినది లుక్సమాసము; విభక్తిప్రత్యయము లోపింపనిది యలుక్సమాసము.

రాజపురుషుఁడు (లుక్సమాసము)

దేవానాంప్రియుఁడు (అలుక్సమాసము)

# ౧. సమానాధికరణ తత్పురుషసమాసము

## ౧. కర్మధారయము

౫౩౫. విశేషణము విశేష్యముతో బహుళముగా సమసించును. ఇది కర్మధారయ మనియు సమానాధికరణ మనియుఁ జెప్పఁబడును.

## ౨. విశేషణపూర్వపద కర్మధారయము

౫౩౬. విశేషణవాచకము పూర్వపదముగను, విశేష్యవాచక ముత్తర పదముగను గల సమాసము విశేషణ పూర్వపద కర్మధారయము. సంజ్ఞావాచకములును విశేషణములుగానే యిందు వ్యవహరింపఁబడును.

ఏలన నెట్లు నీలాది విశేషణపదము లొక వస్తువునుండి మరొక వస్తువును భేదపఱచునో యట్లే సంజ్ఞావాచకములును భేదపఱచును. కాన సంజ్ఞావాచకములు గూడ విశేషణములే.

కృష్ణసర్పము; నీలోత్పలము, చూతవృక్షము మొ.

సంజ్ఞావాచక విశేషణ పూర్వపదకర్మధారయమునకు సంభావనాపూర్వపద కర్మధారయ మనియు నామాంతరము.

(క) ఆంధ్రభాషలో 'గాఢారణ్యము' అను నర్థమున కికారణ్యము, కీకారణ్యము, అను పదములు గానవచ్చుచున్నవి. కికా, కీకా, పదములు సంస్కృతమునఁ గానరావు. ఋగ్వేదమున "కీకటారణ్యము" (కీకట దేశమునందలి యరణ్యము) అనునది గాఢారణ్యముగా వర్ణింపఁబడినది. కాలక్రమమున నది గాఢారణ్యము నకుఁ బర్యాయపదముగా మాఱి పృషోదరాదిపాఠముచే టకారలోపమును బొంది 'కీకారణ్యము', 'కీ' కి హ్రస్వము వచ్చి 'కికారణ్యము' అనియు రూపములఁ బొందినది.

(ఖ) బహువ్రీహిభ్రాంతినిఁ గలిగించు కర్మధారయమును బ్రయోగింపరాదు.

అధ్యాసితతరువు (అధ్యాసితశ్చ అసౌ తరుః)

ఈ సమాసము బహువ్రీహి భ్రాంతినిఁ (అధిష్ఠింపఁబడిన తరువుగలవాఁడు అను భ్రాంతిని) గలిగించుచున్నది.

(గ) ౫౩౫ సూత్రమున బహుళగ్రహణముచే 'కృష్ణసర్పము' అన్నయెడల నిత్యముగా సమసించును. 'భగవాంశ్చ అసౌ కృష్ణః' అన్నయెడల భగవత్కృష్ణుఁడని సమసింపదు. భగవంతుఁ డగు కృష్ణుఁడు అని వ్యస్తముగానే యుండును. ఇట్లే రామో జామదగ్న్యః. జామదగ్న్య రాముఁడు అని యుండదు.

(ఘ) "నిషాదస్థపతి" (స్థపతి = ముఖ్యుఁడు; శిల్పి) ఈ సమాసమునకు నిషాదానాం స్థపతిః అని కానీ నిషాద శ్చాసౌ స్థపతిః అనికానీ ఉభయథా విగ్రహమును జెప్పవచ్చును. అనఁగాఁ దత్పురుషగాను, కర్మధారయముగాను, జెప్పవచ్చును. కానీ యిట్టిచో "షష్ఠీసమాసాత్ కర్మధారయో బలీయాన్" అని భాష్యకారుఁడు కర్మధారయ ప్రాధాన్య మంగీకరించెను. ఇట్టివి యూహ్యములు.

౫౩౭ కర్మధారయ సమాసమందును, జాతీయ, దేశీయ, ప్రత్యయములు పరమైనపుడును, సమానాధికరణబహువ్రీహి యందును, విశేషణవాచకమైభాషిత పుంస్క మగు ప్రథమపదమునకుఁ బుంవద్భావము వచ్చును.

(క) భాషితపుంస్క మన మొదటఁ బుంలింగమై ఆ, ఈ, ఊ, ప్రత్యయములు చేర్చుటవలన స్త్రీలింగమైన శబ్దము.

పాచక — పాచికా

ఇట మొదటఁ బుంలింగమగు పాచకశబ్దము 'ఆ' ప్రత్యయమును జేర్పఁగా 'పాచికా' అయినది. ఇట్టివి భాషితపుంస్కములు.

(ఖ) పుంవద్భావ మనఁ బుంలింగ ప్రాతిపదికముయొక్క రూపమును బొందుట.

ప్రియా - కాంతా = ప్రియకాంతా
రూపవతీ- భార్యా = రూపవద్భార్యా
జరతీ - గౌః = జరద్గవీ
పాచికా - జాతీయా = పాచక జాతీయా (ఈషదూనా పాచికా)
,, దేశీయా = పాచకదేశీయా ,,

ఇట ప్రియా, రూపవతీ, జరతీ, పాచికా, పదములు పుంలింగ ప్రాతిపదిక రూపములగు ప్రియ, రూపవత్, జరత్, పాచక, రూపములను బొందినవి.

(గ) పరాకాష్ఠా అనుచోట 'పరా' శబ్దమునకుఁ బుంవద్భావము రాఁగా 'పరకాష్ఠా' అని కావలసి యున్నది. కానీ 'పరాకాష్ఠా' అని వ్యవహారము గలదు. ఇది యసాధువు. 'పర' శబ్దార్థక మగు 'పరా' అను నవ్యయము గలదని చెప్పవచ్చును. లేకున్నఁ బృషోదరాదిలోఁ జేర్పవచ్చును. అప్పుడు సాధువగును. 'ఇష్టగోష్ఠి' అనుటకు ఇష్టాగోష్ఠి' యనియు వ్యవహారము. ఇదియుఁ బృషోదరాది పాఠమున సిద్ధముగా వచ్చును. గణికాదారికా, భోగినీకాంతా, ఇత్యాదులందుఁ బుంవద్భావము కానరాకున్నది. గణికా భోగిన్యాది పదములు జాతి వాచకములుగా గ్రహించినచో సాధువు లగును.

(ఘ) తత్పురుషాంతస్థ మగు 'గో' శబ్ద 'ఓ' కారమునకు 'అవ' ఆదేశము వచ్చును.

రాజన్ గో = రాజగవము (రాజ్ఞః గౌః)
పరమః - ,, = పరమగవము (పరమశ్చ అసౌ గౌః)
పుం ,, = పుంగవము (పుమాంశ్చ అసౌ గౌః)

(జ) దీనిచే భారతమునందలి 'సలక్షణ గోపంచలక్ష' అను ప్రయోగము చింత్యము. 'సలక్షణగవ పంచలక్ష' అనవలయును. 'సలక్షణ' సమాసము 'గో' పదమునకు విశేషణముగానే దత్పురుషాంతర్గత కర్మధారయ మగుచున్నదిగదా !

## ౩. విశేషణోత్తరపద కర్మధారయము

౫౩౭. విశేషణవాచక ముత్తర పదముగను, విశేష్యవాచకము పూర్వపదముగను, గల సమాసము విశేషణోత్తరపద కర్మధారయము.

౫౩౮. పోటా, యువతి, స్తోక, కతిపయ, గృష్టి, ధేను, వశా, వేహత్, బష్కయణీ, ప్రవక్తృ, శ్రోత్రియ, అధ్యాపక, ధూర్త, శబ్దములు జాతివాచకములతో సమసించును. ఇవి సమాసోత్తరపదములుగా నుండును.

ఇభపోటా, ఇభయువతి, అగ్నిస్తోకము, మాసకతిపయము, గోగృష్టి, గోధేనువు, గోవశా, గోవేహత్, గోబష్కయణీ, కఠప్రవక్త, కఠశ్రోత్రియుఁడు, కఠాధ్యాపకుఁడు, కఠధూర్తుఁడు.

| | | |
|---|---|---|
| గోగృష్టి | = | ఒక దూడను మాత్రమే కన్న యావుపెయ్య |
| గోధేనువు | = | పాలిచ్చు సవత్సయగు గోవు. |
| గోవశా | = | గొడ్డుమోతైన ఆవు |
| గోవేహత్ | = | గొడ్డుమోతైన ఆవు |
| గోబష్కయణీ | = | ఎల్లకాలము నీనుచుండు ఆవు |
| కఠశ్రోత్రియుఁడు | = | యజుర్వేదీయమగు కఠశాఖను లెస్సగా వల్లించినవాఁడు. |
| కఠప్రవక్త | = | ,, |
| కఠధూర్తుఁడు | = | ,, |
| కఠాధ్యాపకుఁడు | = | కఠశాఖను నధ్యయనమును జేయించువాఁడు |

అగ్నిస్తోకము (స్తోకశ్చ అసౌ అగ్నిః) ఇట్లే సర్వత్ర విగ్రహవాక్యము లూహింపవలెను.

(క) దినకతిపయ మని యుండవలసియున్నను "కతిపయదినస్థాయి హంసా దశార్ణాః" అని ప్రయుక్తమై యున్నది.

(ఖ) ధేను, ధేనుకా, పుత్ర, పుత్రీ, పుత్రికా, శబ్దములు 'చిన్నది' అను నర్థమున అసి, ఖడ్గ, పదములతో సమసించి సమాసోత్తరపదములుగా ప్రయోగింపఁబడును. ఇవి యస్వపదవిగ్రహాకములు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అసిధేనువు, | అసిధేనుకా, | (చిన్నకత్తి) | (అల్పశ్చ | అసౌ | అసిః | మొ.) |
| ఖడ్గధేనువు, | ఖడ్గధేనుకా | ,, | ,, | ,, | ఖడ్గః | మొ. |
| అసిపుత్రము, | అసిపుత్రికా | ,, | ,, | ,, | అసిః | మొ. |
| ఖడ్గ ,, | ఖడ్గ ,, | ,, | ,, | ,, | ఖడ్గః | మొ. |

ఇచ్చట అసిపుత్రీ, అసిధేనుకా సమాసముల విగ్రహవాక్య ప్రదర్శనమున మతభేదము గలదు. "అసేః పుత్రీవ అసిపుత్రీ" అసిః ధేను రివ యస్యాః సా వా కప్; అసిధేనుకా - అసేర్ధేనుతుల్యత్వేన తద్వత్సతుల్యాయాం ఛురికాయాం" అని వాచస్పత్యకారుఁడును, "అసేః పుత్రీ అసిపుత్రీ" అసేః ధేనురివ అసిధేనుకా" అని క్షీరస్వామియు విగ్రహములఁ జూపిరి. కొందరు పై విధమున నస్వపదవిగ్రహమును జూపిరి. విద్వాంసు లుచిత మని తోఁచిన దానిని గ్రహింతురు గాక.

(గ) స్వల్పార్థమున 'టుప్' అను నవ్యయము సమాస పూర్వపదముగాఁ బ్రయోగములఁ గనఁబడును. ఇదియు నస్వపదవిగ్రహాకమే

టుప్టీక (స్వల్పా టీకా)

(ఘ) పుత్ర, పుత్రీ, పుత్రికా శబ్దములు పై యర్థమున మరికొన్ని పదములతోడను సమసించి సమాసోత్తరపదములుగాఁ బ్రయుక్తములై కనవచ్చుచున్నవి. ఇవియు నస్వపదవిగ్రహాకములే.

శిలాపుత్రము, శిలాపుత్రికా (అల్పాచ అసౌ శిలా)
(చిన్న రాయి, పబ్బురాయి, గుండ్రాయి మొ.)

(ఙ) పుంలింగములైన తత్తజ్జంతు జాతివాచకములకుఁ బరముగా 'ధేను' పదము ప్రయుక్తమై తత్తజ్జాతి స్త్రీని బోధించును.

ఖడ్గధేనువు = ఆఁడు ఖడ్గమృగము
అశ్వధేనువు - (బడబ) ఆఁడుగుఱ్ఱము

(చ) 'భూయిష్ఠ' శబ్దము 'త' ప్రత్యయాంతమునకుఁ బరముగాఁ బ్రయుక్తమై యున్నది.

సూర్యుఁడు ఉదితభూయిష్ఠుఁడు (లెస్సగా ఉదయించినవాడు.)
నిర్వాణభూయిష్ఠ మథాస్య వీర్యం (కుమారసంభవము)

(ఛ) పిశాచీ, పిశాచికా, పదములు సమాసాంతమునఁ బ్రయుక్తములై 'అతి క్రూరమగు నభిలాష' అను నర్థమును బోధించును.

ఆయుధపిశాచీ = యుద్ధమునుజేయు నతిక్రూరమగు నభిలాష.
"తస్య ఖలు ఇయం ఆయుధపిశాచీ యావజ్జీవం న హృదయాదపక్రామతి"
"కిమనయా ఆయుధపిశాచికయా ?"

(జ) శివభాగవతుఁడు (శివో భగవాన్ భక్తిః (సేవ్యః) అస్య); అరిషడ్వర్గము (షట్చ తే అరయః తేషాం వర్గః) ఇత్యాదులును విశేషణోత్తరపదకర్మధారయములే. అరిషడ్వర్గమన్నచో 'అరిషడ్' వఱకే కర్మధారయము. పిమ్మటఁ దత్పురుషమే. ఇవి యసమర్థసమాసము లని కొంద ఱందురు. ఇందు సామర్థ్యమే కలదు. కాన నసమర్థసమాసములు గావు. సమర్థసమాసములే యగును. కొందఱు 'అరిషడ్వర్గము' అనుదానిని బహుపదతత్పురుషముగా నుదాహరింతురు. (అరీణాం షణ్ణాం వర్గః అరిషడ్వర్గః.)

౫౮౦. ప్రశస్తవాచకము లయిన మతల్లికా, మచర్చికా, ప్రకాండ, ఉద్ఘ, తల్లజ, ప్రభృతి శబ్దములు కర్మధారయసమాసమున నుత్తరపదములుగాఁ బ్రయోగింపఁబడును.

గోమతల్లికా, గోమచర్చికా, కవిప్రకాండుఁడు, గవోద్ఘము, గోతల్లజము మొ.

ఈ సమాస మస్వపదవిగ్రహకము. మతల్లికాది శబ్దములు నియతలింగములు. కావున విశేష్యవాచక మే లింగమున నున్నను లింగపరిణామము లేకయే సమసించును.

ప్రశస్తః అసౌ కవిః = కవిప్రకాండుఁడు (సంస్కృతమున 'కవిప్రకాండం' అని నపుంసకముగా నుండును)

ప్రశస్తః అసౌ అశ్వః = అశ్వమతల్లికా

(క) ఆంధ్రభాషలో మతల్లికా, మచర్చికా, శబ్దములు స్త్రీవాచకములకు మాత్రమే పరముగాఁ గానఁబడుచున్నవి.

కాంతామతల్లికా, మొ.

శాస్త్రము అశ్వమతల్లికాద శబ్దముల నంగీకరించుచున్నను "శాస్త్రాద్రూఢి ర్బలీయసీ" అను న్యాయముచేఁ బ్రయోగములు గానరామి నాంధ్రభాషలో నట్టివి ప్రయోగార్హములు గావని కొందఱ మతము.

ఖ) గణరత్నమహోదధికారుఁడు మిశ్ర, పాద, హస్త, పాశ, పక్ష, పాళీ, స్థల, తట, భిత్తి, కవాట, కాండ, శబ్దములు ప్రశంసావాచకములుగా నుదాహరించెను. మిశ్రపద మేకవచన బహువచనములందును, పాదశబ్దము కేవలబహువచనమునందును నుండును.

వశిష్ఠమిశ్రుఁడు, మండనమిశ్రుఁడు, ఆర్యమిశ్రులు, తాతపాదులు, ఆచార్యపాదులు, భగవత్పాదులు, కేశహస్తము, కేశపాశము, కేశపక్షము, కపోలపాళీ, వక్షస్స్థలము, స్తనతటము, అంసభిత్తి, ఉరఃకవాటము, తమస్కాండము.

శ్లో॥ నిర్ధౌతదానామలగండభిత్తి, ర్వన్యాత్ సరిత్తో గజ ఉన్మమజ్జ

అను రఘువంశమునందలి ౫ వ సర్గలోని శ్లోక వ్యాఖ్యానమున మల్లినాథుఁడు "భిత్తిశబ్దః ప్రశంసార్థకః" అని చెప్పి "ప్రశస్తౌ గండౌ గండభిత్తీ" అని వ్యాఖ్యానించెను. దీనిచే మిశ్రాది పదములతోడి సమాస మస్వపదవిగ్రహక మని గ్రహింపవలయును.

'పాశః పక్షశ్చ హస్తశ్చ కలాపార్థాః కచాత్పరే'

(కచవాచక పదమునకుఁ బరముగాఁ బ్రయుక్తములయిన పాశాది శబ్దములు కలాపార్థకములు. అనగా భూషణార్థకములు. కచపాశము, కేశపాశము అనఁగా 'జడ' అని యర్థమగును.) అనియును వ్యవహారము గలదు.

(గ) ఇట్లే శర్మన్, వర్మన్, గుప్త, దాస, శాస్త్రిన్. యజ్వన్, సోమయాజిన్, అవధానిన్, కవి, పండిత, ముని, ప్రభృతి బిరుదనామములును, తీర్థ, భారతీతీర్థ,

భగవత్, భగవత్పాద, భగవత్పాదాచార్య, దేవ, నాథ, స్వామిన్, గోమిన్, భట్టారక, భట్టాచార్య, ప్రభృతి పూజ్యతావాచకములును ప్రశంసావాచకములే యగునని కొందఱ మతము. కొందఱు సంభావనాపూర్వపదకర్మధారయ మందురు.

విష్ణుశర్మన్, (ప్రశస్తః విష్ణు రితివా; విష్ణు రితి శర్మావా) రామవర్మన్, ఆనందతీర్థులు, నృసింహభారతీతీర్థులు, కృష్ణభగవానుఁడు, శంకరభగవత్పాదులు, శంకరభగవత్పాదాచార్యులు, విష్ణుదేవుఁడు, రామనాథుఁడు, కృష్ణస్వామీ, చంద్రగోమీ మొ.

(ఘ) ఆచార్య, భట్ట, భట్టారక, శబ్దములు సమాసపూర్వోత్తరములందుఁ గానవచ్చుచున్నవి. భట్టాచార్య పదము పరమందే కానవచ్చుచున్నది.

శంకరాచార్యులు; ఆచార్యశంకరులు; భట్టబాణుఁడు; బాణభట్టుఁడు.

భట్టారకహరిచంద్రుఁడు, నన్నయభట్టారకుఁడు, విశ్వనాథభట్టాచార్యుఁడు.

౫౮౧. శ్రేష్ఠార్థకము లగు బృందారక, నాగ, కుంజర, చంద్ర, ఇంద్ర, ఋషభ, వృషభ, వరాహ, పుంగవ, శార్దూల, హంస, భద్ర, సింహ, పంచానన, కేసరిన్, రాజన్, రత్న, మణి, మణిరత్న, తిలక, ఈశ్వర, మార్తాండ, పురందర, బ్రహ్మన్, నారాయణ, సార్వభౌమ, భూమణి, గ్రామణీ, కోకిల, ప్రభృతి శబ్దములును సమాసమున నుత్తరపదములుగాఁ బ్రయోగింపఁబడవలయును. (ఇందు బృందారకాది సింహాంత శబ్దములు గణరత్నమహోదధినుండియుఁ బంచాననాది శబ్దములు లోకవ్యవహారము నుండియు గ్రహింపఁబడినవి)

నృపబృందారకుఁడు (బృందారకశ్చ అసౌ నృపః)

పున్నాగుఁడు (నాగశ్చ అసౌ పుమాన్)

కాంతారత్నము (రత్నంచ అసౌ కాంతా)

రామభద్రుడు (భద్రశ్చ అసౌ రామః)

రాజనారాయణుఁడు (నారాయణశ్చ అసౌ రాజా) ఇట్లే విగ్రహవాక్యము లూహ్యములు.

(క) రత్నాదిపదములు నియతలింగము లగుటచే లింగవ్యత్యయము లేకయే కాంతాది భిన్నలింగకపదములతో సామానాధికరణ్యముఁ బొందును.

(ఖ) నృపబృందారకాదిపదములను ౫౫౫ సూత్రముచే నుపమిత సమాసములనుగాఁ గూడఁ జెప్పవచ్చును.

(గ) శ్రేష్ఠ, వర, వర్య, వరేణ్య, సత్తమ, లలామ, లలామన్, ప్రభృతి శబ్దములును శ్రేష్ఠార్థకములే కావునఁ గొందఱు పై బృందారకాదిగణమునఁ జేర్చిరి. కొందఱు సప్తమీతత్పురుషమును జెప్పిరి. ఇట్లే మణి, రత్న, తిలకాదిపదములతో షష్ఠీ తత్పురుషమును జెప్పుదురు.

కురుశ్రేష్ఠులు (శ్రేష్ఠాశ్చ తే కురవః; కురుషు శ్రేష్ఠాః)

కవీనాం రత్నం=కవిరత్నము. కానీ "షష్ఠీసమాసాత్ కర్మధారయో బలీయాన్" అను న్యాయముచేఁ గర్మధారయమే శాస్త్రసమ్మతము. రత్నంచ అసౌ కవిః కవిరత్నం అని కానీ, కవిః రత్నమివ అని కానీ చెప్పికొనవలెను.

(ఘ) సతీతిలకము, కాంతాతిలకము, అనినట్లే స్త్రీవిషయార్థ్యముఁ గవితిలకము లేక కవీతిలకము అనియే చెప్పవలయును. కానీ, 'కవితిలకా' యనుట చింత్యము.

(జ) 'శౌరి' పదముగూడ శ్రేష్ఠార్థవాచకమై యాంధ్రభాషాకావ్యములందుఁ బ్రయుక్తమై యున్నది.

తిక్కశౌరి మొ.

౫౮౨. నిందావాచకము లుత్తరపదముగానే ప్రయోగింపఁబడవలయును.

వైయాకరణఖసూచి (ఖసూచిశ్చ అసౌ వైయాకరణః - వ్యాకరణ ప్రశ్న సమయమునఁ జూచువాఁడు ఖసూచి)

మీమాంసకదుర్దురూఢుఁడు (మీమాంసను జదివియు దానియందు నమ్మకము లేనివాఁడు — మద్యపానాది దురాచారము లవలంబించినవాఁడు)

పండితబ్రువుఁడు. బ్రహ్మబంధువు, క్షత్త్రబంధువు, బ్రాహ్మణాపసదుఁడు, కవిపాశుఁడు, పాఠకమూర్ఖులు, మునిధూర్తుఁడు, చాణక్యవటువు, విప్రవటువు, మునివిటుఁడు, రాక్షసహాతకుఁడు, బ్రాహ్మణజాల్మఁడు, ద్విపకీటము, పక్షికీటము, రాజకీటము, యాజ్ఞికకితవుఁడు, మునిఖేటుఁడు, బ్రాహ్మణచేలుఁడు, బ్రాహ్మణాధముఁడు, పురుషపశువు, శ్వేతకంకము, గ్రామ్యధృష్టుఁడు, శ్రోత్రియచ్ఛాందసుఁడు, మునికాండీరుఁడు, మునికాండపృష్ఠుఁడు (స్వకులం పృష్ఠతః కృత్వా యో వై పరకులం వ్రజేత్। తేన దుశ్చరితేనాసౌ కాండపృష్ఠ ఇతిస్మృతః) బాలకవతరుఁడు ప్రజాకాండము. (కుత్సిత ప్రజ) దధికటుకము (చెడ్డపెరుగు) తక్రకటుకము (చెడ్డమజ్జిగ)

(క) బ్రహ్మబంధువు, క్షత్త్రబంధువు, అను లక్ష్యములందు మాత్రమే బంధుశబ్దము నిందావాచకముగాఁ గనఁబడును. ఇతరత్ర గాదు. మిగిలినపదములు సర్వత్ర నిందావాచకములు.

బ్రహ్మబంధుః-బ్రాహ్మణాన్ బంధూన్ వ్యపదిశతి, నస్వయం బ్రాహ్మణవృత్తిః, అని బృహదారణ్యకమున శ్రీశంకరాచార్యులవా రర్థము వ్రాసిరి.

(ఖ) నిందావాచకములైనను పాప, అణక, శబ్దములను మాత్రము పూర్వమందే ప్రయోగింపవలయును.

పాపనాపితుఁడు (పాపి యగు మంగలి)

అణకకులాలుఁడు (పాపియగు కుమ్మరి)

(గ) దగ్ధపద ముభయథా ప్రయుక్తమై యున్నది.

బంధు దగ్ధుఁడు (పాడుచుట్టము)

దగ్ధాననము (పాడు మొగము)

(ఘ) నిందార్థమున (తత్పురుషసమాసమున) 'కిం' అను నవ్యయమును బూర్వమునఁ బ్రయోగింపఁదగును. ఇదియు నస్వపదవిగ్రహాకమే.

కింరాజా (కుత్సితః రాజా) కింరాజు; కింసఖా (కుత్సితః సఖా). కింసఖుఁడు, కింప్రభువు, కింకవి మొ.

(జ) బహువ్రీహియందును 'కిం' కనఁబడుచున్నది.

"నృపతిః కింక్షణో మూర్ఖః దరిద్రః కింవరాటకః" హితోపదేశము. (కుత్సితః క్షణః యస్య సః; కుత్సితః వరాటకః యస్య సః అని విగ్రహములు.)

౫౨౩. కడార, ఖంజ, కాణ, కుంఠ, ఖలతి, వృద్ధ, గౌర, భిక్షుక, పింగ, పింగళ, జరత, బధిర, కుంజ, బర్బర, శబ్దములు కర్మధారయసమాసమునఁ బూర్వోత్తరములం దనియతముగాఁ బ్రయోగింపవచ్చును.

కడారజైమిని; జైమినికడారుఁడు
వృద్ధమనువు; మనువృద్ధుఁడు
ఇక్ష్వాకువృద్ధులు; వృద్ధేక్ష్వాకువులు

(క) 'కృతక' శబ్దముగూడ నిట్లే యనియతముగాఁ బ్రయుక్తమై యున్నది.

"సోఽయం స పుత్రకృతకః పదవీం మృగస్తే," శాకుంతలము
"యస్యోపాంతే కృతకతనయః కాంతయా వర్ధితో మే." మేఘదూత.

## ౪. విశేషణోభయపదకర్మధారయము

౫౨౪. సమాసమునఁ బూర్వోత్తర పదములు విశేషణములుగానున్న నది విశేషణోభయపద కర్మధారయ మనఁబడును.

౫౨౫. వర్ణవాచకము వర్ణవాచకముతో సమసించును.

శుక్లకృష్ణము (శుక్లంచ తత్ కృష్ణంచ)
కృష్ణసారంగము (కృష్ణంచ తత్ సారంగంచ)
సారంగశబ్ద మిట హరిణవాచకముగాదు; వర్ణవాచకము.

౫౨౬. పూర్వకాల సంబంధము గల 'త' ప్రత్యయాంతము పశ్చాత్కాల సంబంధము గల 'త' ప్రత్యయాంతముతో సమసించును.

స్నాత - అనులిప్త = స్నాతానులిప్తుఁడు (పూర్వం స్నాతః పశ్చాదనులిప్తః) సుప్తోత్థితుఁడు, పీతోద్గీర్ణము, పీతప్రతిబద్ధము, గృహీతముక్తము, జాతప్రేతుఁడు (పుట్టి వెంటనే చచ్చినవాఁడు) మొ.

క) ఆంధ్రభాషలో ఛిన్నాభిన్నము 'అని ప్రయుక్తమై యున్నది.' 'ఛిన్నభిన్నము' అనియే యుండవలయును. కాని కవిప్రయోగ మట్లుండుటచే నదియు గ్రాహ్యమే.

కం. ..................చెండెద
ఛిన్నాభిన్నములుగాఁగ సేనలనెల్లన్.
(విజయ విలాసము)

ఖ) ఈ క్రింది సమాసములలో పశ్చాత్కాలసంబంధము గల 'త' ప్రత్యయాంతము సమాసాదియందుఁ బ్రయుక్తమగును.

ఊత - అర్పిత = అర్పితోతము (పూర్వం ఊతం పశ్చా దర్పితం)
అవక్లిన్న - పక్వ = పక్వావక్లిన్నము (పూర్వంక్లిన్నం పశ్చాత్పక్వం)
వాసిత - లిప్త = లిప్తవాసితము (పూర్వం వాసితం పశ్చాల్లిప్తం)
మృష్ట - సిక్త = సిక్తమృష్టము (పూర్వంమృష్టం పశ్చాత్సిక్తం)
గాఢ - ఉప్త = ఉప్తగాఢము (పూర్వంగాఢం అవలోడితం పశ్చాదుప్తం)
ముషిత - నగ్న = నగ్నముషితము (పూర్వం ముషితః పశ్చాన్నగ్నః)
అర్పితోతము = నేసియిచ్చినది

పక్వావక్లిన్నము = నాని యుడికినది.
లిప్తవాసితము = సువాసనఁ గలిగించి ఘ్రాణించినది.
సిక్తమ్ముష్టము = ఊడ్చి నీళ్ళుచల్లినది.
ఉప్తగాఢము = దున్ని లేక త్రవ్వి పాఁతినది.
నగ్నముషితుఁడు = కట్టుబట్టలతోఁగూడ హరింపఁబడిన సొత్తుగలవాఁడు.

౫౮౭. భూతార్థక 'త' ప్రత్యయాంతము 'నఞ్' విశిష్ట 'త' ప్రత్యయాంతముతో సమసించుచు సమాస ప్రథమపదముగాఁ బ్రయుక్తమగును.

కృత - అకృత = కృతాకృతము (చేయఁబడినదియుఁ జేయఁబడనిదియు; అనఁగా లెస్సగాఁ జేయఁబడనిది)

౫౮౮. ఖలతి, పలిత, వలిత, జరతీ శబ్దములతో సమసించిన యువన్ శబ్దము సమాసమునఁ బూర్వపదముగాఁ బ్రయోగింపఁబడును.

యువఖలతి (యువాచ అసౌ ఖలతిః-యువకుఁడయ్యు బట్టతలగలవాఁడు)
యువపలితుఁడు (యువకుఁ డయ్యుఁ దల నరసినవాఁడు)
యువవలితుఁడు (యువకుఁ డయ్యు నొడలు ముడతలుపడినవాఁడు)
యువజరతీ (యువతియయ్యు ముదుసలివలెనున్నది) యువతీ చ అసౌ జరతీ అని యిట విగ్రహము.

౫౮౯. తవ్య, అనీయ, య, ప్రత్యయాంతము లగు పదములును, తుల్యార్థవాచకములును, జాతివాచకములు గాని పదములతో సమసించి సమాసమునఁ బూర్వపదములుగాఁ బ్రయోగింపఁబడును.

భోజ్య-ఉష్ణము = భోజ్యోష్ణము (భోజ్యంచ తత్ ఉష్ణంచ-తినఁదగిన వేఁడిగల) తుల్యశ్వేతము, సదృశశ్వేతము మొ.

౫౯౦. కుమార శబ్దము శ్రమణా, ప్రవ్రజితా, కులటా, గర్భిణీ, తాపసీ, దాసీ, అధ్యాపక, పండిత, పటు, మృదు, కుశల, చపల, నిపుణ శబ్దములతో సమసించి సమాసమునఁ బూర్వమునఁ బ్రయోగింపఁబడును.

(క) శ్రమణాది స్త్రీలింగములతో సమసించునపుడు కుమార శబ్దము స్త్రీత్వమును బొందును. విగ్రహవాక్యముననే స్త్రీత్వమును బ్రదర్శింపవలెను సమాసమునఁ బుంలింగరూపమే యుండును.

కుమారశ్రమణా (కుమారీచ సా శ్రమణా - బాలయోగిని)
కుమారగర్భిణీ (కుమారీ చ సా గర్భిణీ - పెండ్లికాకయే గర్భవతియైనది)
కుమారపండితుఁడు (బాలుఁడైన పండితుఁడు)
కుమారాధ్యాపకుఁడు (బాలుఁడైన అధ్యాపకుఁడు)
కుమారతాపసీ, కుమారనిపుణా, కుమారదాసీ, కుమారప్రవ్రజితా, కుమారకులటా, కుమారకుశల, కుమారచపల, కుమారాభిరూపక, కుమారపటు, కుమారమృదు, ప్రభృతిపదము లీవిధముగానే గ్రహింపవలెను.

౫౫౧. ఏక, సర్వ, జరత్, పురాణ, నవ, కేవల, పూర్వ, అపర, ప్రథమ, చరమ, జఘన్య, సమాన, మధ్య, మధ్యమ, వీరశబ్దములను కర్మధారయ సమాసమునఁ బూర్వమునఁ బ్రయోగింపవలయును.

ఏకనాథుఁడు, జరన్నైయాయికుఁడు, పూర్వవైయాకరణులు
పురాణ మీమాంసకుఁడు, అపరాధ్యాపకుఁడు మొ.

(క) ఏకశబ్దము వీరశబ్దముతో సమసించినపుడు ఏకవీరుఁడు, వీరైకుఁడు అని రూపద్వయ ముండును. ఏకనాథ, ఏకవీర, ప్రభృతులందలి 'ఏక' శబ్దమునకు కేవలుఁడు లేక ముఖ్యుఁడు అని యర్థము. ఏకవీరుఁడు = ముఖ్యవీరుఁడు. ఈ 'కేవలార్థమున' ఏకశబ్దము పెక్కెడల సమాసమున నుత్తరపదముగానే ప్రయుక్తముగా నున్నది.

భోగైకపరాయణులు, ప్రభుత్వైకాప్తి మొ.

(ఖ) ఒక్కొక్క అను నర్థమున ఏక శబ్దముతో ఏకశబ్దము సమసించును.

ఏకైకము = ఒక్కొక్కటి.

(గ) అర్ధ, ఆనుపూర్వీ, అభిముఖ. శబ్దములు పరమగునేని 'అపర' శబ్దమునకు 'పశ్చ' భావము వచ్చును.

అపర+అర్ధ = పశ్చార్ధము.
,, +ఆనుపూర్వీ = పశ్చానుపూర్వీ.
,, +అభిముఖ = పశ్చాభిముఖము.

(ఘ) జరన్నైయాయికాదులందు పదద్వయమును విశేషణము లగుటచే దేనిని ముందు ప్రయోగింపవలయునో యీ సూత్రము బోధించును.

౫౫౨. సత్, మహత్, పరమ, ఉత్కృష్ట, ఉత్తమ, శబ్దములు పూజ్యవాచకములతో సమసించి సమాసమునఁ బూర్వపదములుగాఁ బ్రయోగింపఁబడును.

సద్వైద్యుఁడు, ఉత్తమపండితుఁడు మొ.

(క) ఇందును పదద్వయమును విశేషణము లగుటచే దేనిని ముందుఁ బ్రయోగింపవలయునో యీ సూత్రము బోధించును.

(ఖ) 'పండితోత్తముఁడు' అనుచో "పండితానాం ఉత్తమః" అని షష్ఠీసమాసమును జెప్పఁకొనవలెను.

౫౫౩. కర్మధారయమునను, సమానాధికరణబహువ్రీహియందును, 'జాతీయ' ప్రత్యయము పరమైనపుడును, 'మహత్' శబ్ద 'త' కారమునకు 'ఆ' వర్ణమాదేశమగును.

మహత్ (మహ + ఆ = మహా) + కవి = మహాకవి.
మహత్ ,, + ఆనందము = మహానందము (మహదానంద మనరాదు)
మహత్ + జాతీయ = మహాజాతీయుఁడు (చూ. సూ. ౩౯౯.)

(క) 'మహాత్' శబ్దపూర్వకములగు బ్రాహ్మణ, వైద్య, ప్రభృతి శబ్దములకు నిందార్థము కానవచ్చుచున్నది.

"భూతేంద్ర భారతేశాత్ప్రాత్మహచ్ఛబ్దో నిరర్థకః
దురర్థో బ్రాహ్మణే భోజ్యవైద్యాపథపథాదిషు"                "అలంకారశేఖరము"

మహాబ్రాహ్మణుఁడు = నింద్యుఁడగు బ్రాహ్మణుఁడు
మహావైద్యుఁడు = ,, వైద్యుఁడు.

(గ) ఈ విశేషణోభయపదకర్మధారయమునకు ౫౪౫ మొదలు ౫౫౨ సూత్రములు మాత్రమే విషయము. 'విశాల రమణీయ గృహము' మొదలగునెడల రమణీయ గృహపదములకు విశేషణ పూర్వపదకర్మధారయమును జెప్పికొని ఆకర్మధారయముతో విశాలపదమును సమసింపఁజేయవలయును.

రమణీయంచ తత్ గృహం "రమణీయగృహం"
విశాలంచ తత్ రమణీయ గృహం "విశాల రమణీయగృహం" మొ.

## ౫. ఉపమాన పూర్వపద కర్మధారయము

౫౫౪. ఉపమానవాచకము సామాన్యధర్మవాచకముతో సమసించును. అదియును గర్మధారయము. ఇం దుపమానవాచకమును ముందుపయోగింపవలయును.

ఘనశ్యాముఁడు (ఘన ఇవ శ్యామః)

## ౬. ఉపమానోత్తరపదకర్మధారయము

౫౫౫. ఉపమానవాచకము ఉపమేయవాచకముతో సమసించును. అప్పుడు సాధారణధర్మమును బ్రయోగింపరాదు. ఉపమేయవాచకమును ముందుపయోగింపవలయును.

(క) 'ఘనశ్యాముఁడు' అను సమాసమున సాధారణధర్మము ప్రయోగింపఁబడును,

అధరబింబము (అధరం బింబ మివ)
పురుష వ్యాఘ్రము (పురుషో వ్యాఘ్ర ఇవ)
కవికోకిలుఁడు (కవిః కోకిల ఇవ)
అంసకూటము (అంసః కూట ఇవ)
ముఖచంద్రుఁడు (ముఖం చంద్ర ఇవ)
రామచంద్రుఁడు (రామ శ్చంద్ర ఇవ)
వదనకమలము (వదనం కమల మివ)
రాజనారాయణుఁడు (రాజా నారాయణ ఇవ)

దీని కుపమితసమాస మనియు నామాంతరము.

(ఖ) 'బింబాధరః పీయతే' అని బింబాధర శబ్దము ప్రయుక్తమై యున్నది. ఈ సూత్రముచే అధరబింబము కావలసియున్నది. బింబాకారః అధరః అని మధ్యమపదలోపి సమాసమును జెప్పుకొనవలయును. ఇట్లే బింబోష్ఠశబ్దము.

(గ) కాలచపలుఁడు (కాల శ్చపల ఇవ) అనుపదమును ఉపమిత సమాసముగా నుదాహరింపరాదు ఏలన "పురుషో వ్యాఘ్ర ఇవ" ఇత్యాదులందు ఉపమానోపమేయవాచకములె సాధారణ ధర్మవాచక ప్రయోగ శూన్యముగాఁ బ్రయోగింపవలయును. ఇట 'చపల' పదము సామాన్య ధర్మవాచకముగాని ఉపమాన వాచకముగాదు. అదియే యుపమానవాచక మగునేని గమ్యమగు సాధారణ ధర్మమేమి?

## ౭. రూపక సమాసము

౫౫౬. పూర్వపదార్థమును ఉత్తరపదార్థమునుగా నిర్ధారించునపుడు అవధారణ సమాసము లేక రూపకసమాసము అనఁబడును.

ముఖకమలము (ముఖమేవ కమలం)

విద్యాధనము (విద్యైవ ధనం)

(క) ఇట ముఖము వేఱు. కమలము వేఱు. అఁ పింపఁ బడినది.

## ౮. మధ్యమపదలోపి సమాసము

౫౫౭. కర్మధారయ సమాసమునఁ గొన్ని యెడల మధ్యమపదము లోపించును. అట్టిది మధ్యమపదలోపి కర్మధారయము.

శాకపార్థివుఁడు (శాకప్రియః పార్థివః)

దేవబ్రాహ్మణుఁడు (దేవపూజకః బ్రాహ్మణః)

ఘంటామాఘుఁడు (ఘంటాయుక్తః మాఘః)

ఘంటాకర్ణుడు ( ,, కర్ణః యస్య సః)

పుత్రశోకము (పుత్ర మరణజాతః శోకః)

త్రివళీ (త్ర్యవయవావళీ) మొ.

(క) 'త్రివళీ' పదము సంఖ్యాపూర్వక ద్విగు వని భ్రమింతురు. అట్లైన నది నపుంసకమై 'త్రివళి' యగును. (చూ. సూ. ౫౯౬)

(ఖ) లోకప్రసిద్ధము లగు సమాసములే దీని కుదాహరణము లగును.

వృక్షబ్రాహ్మణుఁడు (వృక్షస్య అధస్థితః బ్రాహ్మణః ఇత్యాదులు సాధువులుగావు.)

(గ) సంఖ్యావాచకములకు ద్వంద్వమును, మధ్యమపదలోపి సమాసమును జెప్పవచ్చును.

చతుర్వింశతి (వింశతిశ్చ చత్వారశ్చ; ద్వంద్వము)

,, (చతురధికా వింశతిః; మధ్యమపదలోపి)

త్రయస్త్రింశత్ (త్రింశచ్చ త్రయశ్చ; ద్వంద్వము)

,, (త్ర్యధికా త్రింశత్; మధ్యమపదలోపి) మొ.

(ఘ) కొన్నియెడల 'మత్' ప్రత్యయమును లోపింపఁజేసియు మధ్యమపదలోపి సమాసమును జెప్పుదురు.

గంధద్వీపము (గంధవాంశ్చ అసౌ ద్వీపః)
ధర్మప్రభువు (ధర్మవాంశ్చ అసౌ ప్రభుః)
శ్రీకృష్ణుఁడు (శ్రీమాంశ్చ అసౌ కృష్ణః)

గంధయుక్తశ్చ అసౌ ద్వీపః; శ్రీయుక్తశ్చ అసౌ కృష్ణః అనియును విగ్రహమును గొందఱు జూపుదురు. ఇట్టి మతుప్ప్రత్యయాంతములతోఁ జేయఁబడిన మధ్యమపదలోపిసమాసములను "గంధద్వీపవత్సమాసః" అని వ్యాఖ్యాతలు వ్యాఖ్యానించుచుందురు.

(ఙ) అధిపతి, అధిరాజాది సమాసములకుఁ గొందఱు "అధికః పతిః", "అధికః రాజా అని విగ్రహమును జెప్పి 'క'వర్ణలోపము చేసి మధ్యమపదలోపి సమాసమునకుదాహరణముగాఁ జూపుదురు. 'క'వర్ణము మధ్యమపదముకాదు. కావున నిది యుచితముకాదు. వీనినిఁ ప్రాదిసమాసోదాహరణము లనియే గ్రహించుట యుక్తము.

అధిష్ఠితః పతిః, అధిపతిః; అధిష్ఠితః రాజా, అధిరాజా మొ.

## ౯. చ్వి ప్రత్యయార్థక సమాసము

౫౫౮. అభూత తద్భావార్థమున (చ్విప్రత్యయార్థము) శ్రేణి, రాశి, మొదలగు పదములు కృత, భూతాదిపదములతో సమసించి సమాసాదియందు నిలుచును.

కృత, భూతాదిపదము లివి :—

కృత, మిత, భూత, ఉదాహృత, విశ్రుత, కలిత, అవధారిత, ఉపకృత, అస్థిత, నిరాకృత, ఉక్త, సంభావిత, మత, వికల్పిత, ఆసీన, అవకల్పిత, నిరూపిత, అపహిత, ఉపాకృత, సమాజ్ఞాత, ఆమ్నాత, ఉదిత, దృష్ట, అవజ్ఞాత, ఉదీరిత, ఆఖ్యాత, పదములు.

శ్రేణీకృతములు (అశ్రేణయః శ్రేణయః కృతాః)
పూగకృతము (అపూగః పూగః కృతః)
పండితజ్ఞాతుఁడు (అపండితః పండితో జ్ఞాతః)
బ్రాహ్మణమతుఁడు (అబ్రాహ్మణః బ్రాహ్మణో మతః)
దేవామ్నాతుఁడు (అదేవః దేవః అమ్నాతః)
లక్ష్యభూతము (అలక్ష్యం లక్ష్యం భూతం)
కారణ భూతము (అకారణం కారణం భూతం)

## ౧౦. సంజ్ఞావాచక కర్మధారయము

౫౫౯. సంజ్ఞ వాచ్యమగునపుడు దిగ్వాచకములును, సంఖ్యావాచకములును, సమానాధికరణముతో సమసించి సమాసాదియందుఁ బ్రయోగింపఁబడును. ఇది నిత్యసమాసము.

(క) దిగ్వాచకములు:—పూర్వాధరోత్తరాది పదములు.

పూర్వేషు కామశమీ (దిగ్వాచక కర్మధారయము)
సప్తర్షులు (సంఖ్యావాచక ,,
పంచపాండవులు ,, ,,
అష్టవసువులు ,, ,,
అష్టాదశపురాణములు ,,

(ఖ) అసంజ్ఞావాచకములగు నవబ్రాహ్మణాః, శతం బ్రాహ్మణాః, మొదలగునవి సంస్కృతమున వ్యస్తములు. తత్సమమున నవబ్రాహ్మణులు మొదలగునవి సమస్తములు గానే వ్యవహారమునన్నవి. ఇట్లే శతజన్మములు సహస్రబ్రాహ్మణులు మొదలగునవి. (చూ. సూ. ౫౮౧. ఝ)

## ౧౧. మయూరవ్యంసకాది సమాసము

౫౬౦. మయూరవ్యంసకాదులు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు. ఇది యాకృతిగణము. ఈ క్రింది కర్మధారయసమాసములు నిపాతములు.

మయూరవ్యంసకుఁడు (వ్యంసకశ్చ అసౌ మయూరః; రమణీయాకారమును, రమణీయ వేషభాషలును గలిగి మయూరమువలె నుండువాఁడు. బాహ్య సాధ్యమైన పురుషకారము లేనివాఁడు; ఇది భాషీయము.)

ఛత్రవ్యంసకుఁడు (ఛత్రవత్ వ్యంసకః; ఛత్రము సుందరముగానుండియు స్వయముగా నిలువఁజాలక పరుని యాధారమున నిలుచునట్లు పరుల యాధారముపై బ్రతుకువాఁడు.)

ఛాత్రవ్యంసకుఁడు (ఛాత్రవత్ వ్యంసకః; ఛాత్రుఁడు లబ్ధభిక్షామాత్రమున సంతుష్టుఁడై నిర్వ్యాపారుఁడై పురుషకారమును జూడఁడు. అట్టివాఁడు లేక ఛాత్రరూపేణ వంచకః అనియును జెప్పవచ్చును.)

యవనముండుఁడు (యవనునివలె ముండుఁడు)

ఉచ్చావచము (ఉదక్చ అవాక్చ) = నైకభేదము
ఆచపరాచము (ఆచితంచ పరాచితంచ; లేక అవాక్చ పరస్తాచ్చ) = పడుగుపేకల క్రమముగా
నిశ్చప్రచము (నిశ్చితంత ప్రచితంచ) = నిశ్చయించి స్థిరమొనర్పఁబడినది.
ఉచ్చనీచము (ఉచ్చంచ నీచంచ)
అకించనుఁడు (నాస్తి కించన యస్య)
అకుతోభయుఁడు (నాస్తి కుతో భయం యస్య)
రాజాంతరుఁడు (అన్యో రాజా)
చిన్మాత్రము (చిదేవ)
స్నాత్వాకాలకుఁడు (స్నాత్వా కాలీభూతః భూశ్యాదినా)
పీత్వాస్థిరకుఁడు (పీత్వా స్థిరీభూతః)
భుక్త్వాసుహితుఁడు (భుక్త్వా సుహితో భూతః)
విమృశ్యకారిణి
అవిమృశ్యకారిణి
యదృచ్ఛా (యా ఇచ్ఛా)
కాందిశీకుఁడు (కాం దిశం వ్రజామీతి)
కాందిగ్భూతుఁడు ( ,, ,, )

| | |
|---|---|
| అహంపూర్వికా | (అహంపూర్వం అహంపూర్వ మితి యస్యాం క్రియాయాం సా) |
| అహం ప్రథమికా | (అహం ప్రథమః అహం ప్రథమః ఇతి ,, ,, ) |
| అహమహమికా | (అహం అహం ఇతి ,, ,, ) |
| అహో పురుషికా | (అహో పురుషః ,, ,, ,, ) |
| ఆహో పురుషికా | (ఆహో ,, ,, ,, ,, ) |
| ఇదం ప్రథమికా | (ఇదం ప్రథమం ,, ,, ,, ) |
| శతధాతము | (శతశః ధాతం) |

(క) అహంపూర్వికా ఇత్యాదులందు స్వార్థకమగు 'ఇకఞ్' ప్రత్యయముగానీ మత్వర్థీయ మగు 'ఇక' గానీ వచ్చును. 'ఇకఞ్' వచ్చినపుడు ఆదివృద్ధ్యభావము నిపతితము.

(ఖ) ఈ క్రింది సమాసములు మయూరవ్యంసక గణాంతర్గతములు.

| | |
|---|---|
| విస్పష్టపటువు | (విస్పష్టం పటుః) |
| ఆమూలలోలము | (ఆమూలం లోలం) |
| ఆమూలసరసము | (ఆమూలం సరసం) |
| భూత పూర్వము | (పూర్వం భూతః) |
| దృష్టపూర్వము | (పూర్వం దృష్టః) |
| జ్ఞాతచరం | (జ్ఞాతం పూర్వం) |

(గ) ఇట్టివానిని వైయాకరణులు సుప్సుప్సమాసము (సుప్సుపా=సుబంతం సుబంతేన సమస్యతే) లేక కేవలసమాసములు అని వ్యవహరింతురు. కానీ యిది యవ్యయీభావాది చతుర్విధసమాసములలో దేనియందుఁ జేరును ? అని ప్రశ్న వచ్చినపుడు "అవిహితలక్షణ స్తత్పురుషో మయూరవ్యంసకాదిషు ద్రష్టవ్యః" అను వచనము ననుసరించి విస్పష్టపటు ప్రభృత్యుదాహరణములు ఇచ్చటఁ జూపఁబడినవి. ఇట్లే నైకము, నైకధా, నాతిదూరము, ఇత్యాది 'న' శబ్ద సమాసములును మయూరవ్యంసకాంతర్గతము లగును. ఈ విషయము "ఆమూలలోలాదిషు వృత్తి ర్విస్పష్టపటువత్" అను వామనుని కావ్యాలంకారసూత్రమునకు వ్యాఖ్యాన మగు కామధేనువు నందు స్పష్టము.

౫౬౧. కు, ఆఙ్, సు, అతి, దుర్, అను శబ్దము లధోనిర్దిష్టార్థములు గలిగి సుబంతములతో సమసించును. ఇవియుఁ గర్మధారయము లే.

| | | |
|---|---|---|
| కుపురుషుఁడు | (కుత్సితః పురుషః;) | కు = పాపము |
| ఆకడారము | (ఈషత్ కడారః;) | ఆఙ్ = అలఁతి |
| ఓష్ణము | (ఈషత్+ఉష్ణము;) | ఆఙ్ = అలఁతి |
| సుపురుషుఁడు | (శోభనః పురుషః) | సు = మంచి |
| అతిబ్రాహ్మణుఁడు | (అతీతః బ్రాహ్మణః;) | అతి = ,, |
| దుర్బ్రాహ్మణుఁడు | (దుష్టః బ్రాహ్మణః;) | దుర్ = దుష్టమైన |

కుగ్రామము 'అనుచో' ఉపచారముచే 'కు' శబ్దమునకు 'అల్పము' అని యర్థము.

(క) పురుషపదము పరమైన యెడల 'కు' శబ్దమునకు వికల్పముగా 'కా' ఆదేశము వచ్చును.

కాపురుషుఁడు; కుపురుషుఁడు. (పూర్వసూత్రములచే "కింపురుషుఁడు" అనియు నగును)
మొత్తముమీఁదఁ గుత్సితార్థమున 'కా' 'కు' 'కిం' అనుమూఁడును నగును.

(ఖ) అజాది శబ్దములును, తృణ, రథ, వద, శబ్దములును, 'త్రి' శబ్దము యొక్క రూపము లును, బరమగునేని 'కు' శబ్దమునకు 'కత్' ఆదేశము వచ్చును.

కత్+అర్యుఁడు = కదర్యుఁడు (కుత్సితః అర్యః = లోభి)
కత్+అన్నము = కదన్నము (కుత్సిత మన్నం)
కత్+అర్థము (న) = కదర్థము (న) ,, అర్థః=నిష్ప్రయోజనము)
కత్+తృణము = కత్తృణము ( ,, తృణం)
కత్+రథము = కద్రథము
కత్+వదుఁడు = కద్వదుఁడు
కత్+త్రయము = కత్త్రయము
త్రిశబ్దరూపములు త్రయము, త్రయీ, త్రితయము, త్రితయీ, త్రికము లోను.

(గ) పథిన్, అక్షిన్, శబ్దములు పరగునేని 'కు' శబ్దమునకు 'కా' ఆదేశము వచ్చును.

కాపథము (కుత్సితః పంథాః) (చూ. సూ. ౬౫౭)
కాక్షము (కుత్సితం అక్షి) (చూ. సూ. ౬౨౨)

(ఘ) ఈషదర్థమందు అజాది హలాది పదములు పరమగునేని 'కు' శబ్దమునకు 'కా' ఆదేశ మగును.

కాజలము (కుత్సితం (ఈషత్) జలం)
కామ్లము (కుత్సితం ,, ఆమ్లం)
కాకవి ( ,, ,, కవి)
కుకవి, కాకవి, కింకవి అని పూర్వసూత్రానుసారముగా మూఁడు రూపము లుండును.

(ఙ) ఈషదర్థమున ఉష్ణశబ్దము పరమగునేని 'కు' శబ్దమునకు కవ, కత్, కా, ఆదేశ ములు వచ్చును.

కవ+ఉష్ణము = కవోష్ణము.
కత్+ ,, = కదుష్ణము.
కా+ ,, = కోష్ణము.

కర్మధారయసమాసము సమాప్తము.

---

## ౨. ద్విగుసమాసము

౫౬౨. తద్ధితార్థద్విగువు, ఉత్తరపద ద్విగువు, సమాహారద్విగువు అని ద్విగువు మూఁడు విధములు.

౫౬౩. తద్ధితార్థము విషయమగుచుండ సంఖ్యావాచకము వేఱొక పదముతో సమసించును. అట్టిది తద్ధితార్థద్విగువు.

షణ్మాతృ - షాణ్మాతురుఁడు (షణ్ణాం మాతౄణాం అపత్యం పుమాన్) లోను.

౫౬౪. ఉత్తరపదము పరముగాఁ గల సంఖ్యాపూర్వకసమాసము ఉత్తరపదద్విగువు.

౫౬౫. ద్విగు సమాసమున 'గో' శబ్దముయొక్క 'ఓ' కారమునకు 'అవ' ఆదేశమును, 'నౌ' శబ్దముయొక్క 'ఔ' కారమునకు 'ఆవ' ఆదేశమును వచ్చును.

పంచగవధనుఁడు (పంచ గావః ధనం యస్య)
పంచనావప్రియుఁడు (పంచ నావః ప్రియాః యస్య)
ద్వ్యహ్నప్రియుఁడు (ద్వే అహనీ ప్రియే యస్య; చూ. సూ. ౬౪౭)

౫౬౬ సమాహారార్థము ప్రధానముగాఁ గలది సమాహారద్విగువు. ఇది యేకవచనమును నపుంసకమును నగును. దీర్ఘాంత శబ్దములు హ్రస్వము లగును.

త్రిభువనము (త్రయాణాం భువనానాం సమాహారః)
చతుర్యుగము (చతుర్ణాం యుగానాం „ )

౫౬౭. ద్వి, త్రి, పదములకుఁ బరమైన అంజలి శబ్దము ద్విగువున 'అ' కారాంతమగును.

ద్వ్యంజలము (ద్వయోః అంజల్యోః సమాహారః)
త్ర్యంజలము (తిసృణాం అంజలీనాం „ )

౫౬౮. ద్విగుసమాసమున 'ఖారి' శబ్దము వికల్పముగా 'అ' కారాంత మగును.

ద్విఖారము, ద్విఖారి (ద్వయోః ఖార్యోః సమాహారః)

౫౬౯. అకారాంతోత్తరపదము గల ద్విగువు స్త్రీలింగ మగును. (చూ.సూ.౪౮౧)

సప్త ద్వీపీ (సప్తానాం ద్వీపానాం సమాహారః)
శతాబ్దీ (శతానాం అబ్దానాం „ )

(క) గో, నౌ, అంజలి, రాత్రి, అహన్. ఖారి, శబ్దములు 'అ' కారాంతములుగామిని నీసూత్రముచే స్త్రీత్వమురాదు. ౫౬౬. సూ. చే నపుంసకత్వము వచ్చును.

పంచగవము (పంచానాం గవాం సమాహారః (చూ. సూ. ౫౬౫)
ద్వినావము (ద్వయో ర్నావయోః „ „ )
త్రినావము (త్రయాణాం నావాం „ „ )
ద్వ్యంజలము, ద్విరాత్రము, త్ర్యహము, ద్విఖారము.

౫౭౦. సంఖ్యావాచకపూర్వక నదీవాచక సమాహారము ద్విగువునాఁబడదు. అవ్యయీభావ మనఁబడును. (చూ. సూ. ౫౩౦)

సప్తగంగము (సప్తానాం గంగానాం సమాహారః)
ద్వియమునము, సప్తగోదావరము, పంచనదము. మొ.

ద్విగు సమాసము సమాప్తము.

## 3. ప్రాది సమాసము

౫౨౧. ప్ర, అతి మొదలగునవి (ఉపసర్గలు) పూర్వపదముగాఁ గల సమాసము ప్రాదితత్పురుషము.

౫౨౨. ఇవి యథోనిర్దిష్ట ప్రథమావిభక్త్యంత తత్తత్క్రియాజన్యవిశేషణములను గూడి ప్రథమాంతాది సుబంతములతో సమసించును.

౫౨౩. సమాసోత్తరపదములయిన ఆ, ఈ, కారాంత స్త్రీలింగములకు ఆ సమాసము విశేషణమగునేని, హ్రస్వము వచ్చును.

(క) సామాన్యముగా ప్రాది సమాసమును, ప్రాప్త, ఆపన్న పదములు పూర్వపదములుగాఁ గల ద్వితీయాతత్పురుషయు, బహువ్రీహియు, విశేషణము లగును.

అతిమాలము మొదలగునవియు, ఆపన్నజీవికుఁడు మొ॥ సభార్యుఁడు మొ. విశేషణములై మరొక నామవాచకముతో నన్వయించును. కొన్నియెడల ఉపవనము (ఉపస్థితం వనం) ఉపశాఖాః (ఉపస్థితాః శాఖాః) మొదలగునవి ప్రాది సమాసములైనను విశేషణములుగావు. కావున శాఖాశబ్దమునకు హ్రస్వము రాదు. 'ఉపవనము' అనునెడ "వనస్య సమీపం ఉపవనం" అని అవ్యయీభావమును జెప్ప వచ్చును. అప్పు డది యవ్యయ మగును. ఇది ప్రాది సమాసము. ఇది యవ్యయము గాదు.

| | |
|---|---|
| ప్రాచార్యుఁడు | (ప్ర (కృష్టః) ఆచార్యః) |
| ప్రపితామహుఁడు | (,, ,, పితామహః) |
| ప్రప్రపితామహుఁడు | (ప్ర ,, ప్రపితామహః) |
| అధిరాజు | (అధి(ష్ఠితః) రాజా) |
| అనుదాసుఁడు | (అను(గతః) దాసః). |
| విమార్గము | (వి (రుద్ధః) మార్గః) |
| ఉన్మార్గము | (ఉత్ (సృష్టః) ,,) |
| అభిరుచి | (అభి (ఈప్సితా) రుచిః) |
| ఉచ్ఛిష్టము | (ఉత్ (సృష్టం) శిష్టం) |
| అపశబ్దము | (అప (భ్రష్టః) శబ్దః) |
| పరాహ్ణము | (పరా(గతం)అహః) (చూ. సూ ౬౮౮) |
| సమధ్వము | (సం (గతః) అధ్వానం) (చూ. సూ. ౬౬౮) |
| అభిరూపము | (అభి ( ,, ) రూపం) |
| అతిమాలము | (అతి (క్రాంతః, మాలాం) |
| అతిశ్వము | ( ,, ,, శ్వానం) (చూ. సూ. ౬౬౧) |
| అతిరథుఁడు | (అతి ,, రథం=రథినం) |
| అతిమాత్రము | ( ,, ,, మాత్రాం) |
| అతిసర్వము | ( ,, ,, సర్వాం) |
| అవకోకిలుఁడు | (అవ (క్రుష్టః) కోకిలయా) |
| ఉపపతి | (ఉప (యుతః) పత్యా) |

ఉపనదీ (ఉప (యుతా) నద్యా)
పర్యధ్యయనుఁడు (పరి (గ్లానః) అధ్యయనాయ)
నిష్కౌశాంబి (నిర్ (గతః) కౌశాంబ్యాః)
ప్రపౌత్రుఁడు (ప్ర (జాతః) పౌత్రాత్)
ప్రశిష్యుఁడు (ప్ర (భూతః) శిష్యాత్)
ప్రప్రపౌత్రుఁడు (ప్ర (జాతః ప్రపౌత్రాత్)
ప్రప్రశిష్యుఁడు (ప్ర (భూతః) ప్రశిష్యాత్)

(ఖ) ఈ యుదాహరణములందు అపశబ్దపర్యంతపదములు సమానాధికరణ సమాసములు. మిగిలినవి వ్యధికరణ సమాసములే. అనఁగాఁ బ్రాదులు ప్రథమావిభక్త్యంతముతో సమసించినయెడలనే సమానాధికరణ మగును. ద్వితీయాది విభక్త్యంతములతో సమసించునేని వ్యధికరణమే యగును. మఱియు 'అనుదాస' ప్రభృతులగు సమానాధికరణసమాసములు వ్యధికరణములుగాఁగూడా (అనుగతః దాసం) గ్రహింపవచ్చును ప్రకరణానుసారంబుగా అర్థమునుబట్టి యట్లు గ్రహింపవలెను.

(గ) అనురూపుఁడు, (అనుమతం రూపం యస్య సః) అనుగుణుఁడు (అనుమతం గుణం యస్య సః) అనువర్తనుఁడు (అనుమతం వర్తనం యస్య సః) మొ. ఉగాదావ సూత్రముచే బహువ్రీహి సమాసములుగాను, అనురూపము (అనుమతం రూపం) అనుగుణము (అనుమతః గుణః) అనువర్తనము (అనుమతం వర్తనం) మొ. ఈ సూత్రముచే ప్రాదిసమాసములుగాను విగ్రహింపవచ్చును.

ప్రాదిసమాసము సమాప్తము

సమానాధికరణము సమాప్తము

---

## ౨. వ్యధికరణ తత్పురుష సమాసము

### ౧. ద్వితీయా తత్పురుషము

౫౭౪. ద్వితీయాంతమగు పదము శ్రిత, అతీత, పతిత, గత, అత్యస్త, ప్రాప్త, ఆపన్న, గమిన్, బుభుక్షు, పిపాసు శబ్దములతో సమసించును. ద్వితీయాది విభక్త్యంత పదములు సమాసాదియందుఁ బ్రయోగింపవలెను.

కృష్ణం శ్రితః = కృష్ణశ్రితుఁడు
దుఃఖం అతీతం = దుఃఖాతీతుఁడు
మధు - పిపాసుః = మధుపిపాసువు.

(క) కృష్ణశ్రితుఁడు మొదలగు సమాసములందు విభక్తి లోపించునని చెప్పఁబడెను. (చూ. సూ. ౫౩౪) ఇట నలౌకిక విగ్రహవాక్య మిట్లుండును. "కృష్ణ (అం) శ్రిత (స్)" ఇట విభక్తిప్రత్యయములగు 'అం, స్'లు లోపింపఁగా 'కృష్ణశ్రిత' అను

రూప మేర్పడును. దీనికి విభక్తి ప్రత్యయములు చేర్పగా 'కృష్ణశ్రితుఁడు' అను రూప మేర్పడును. ఎల్లెడల నిట్లే యూహింపవలయును.

(ఖ) ప్రాప్త, ఆపన్న, పదములు వికల్పముగా సమాసపూర్వపదములై యుండును. (చూ. సూ. ౫౭౩ క.)

జీవికాం - ప్రాప్తః = ప్రాప్తజీవిక - ప్రాప్తజీవికుఁడు, జీవికాప్రాప్తుఁడు.
జీవికాం - ఆపన్నః = ఆపన్నజీవిక - ఆపన్నజీవికుఁడు, జీవికాపన్నుఁడు.
కాలం - ప్రాప్తః = ప్రాప్తకాలుఁడు, కాలప్రాప్తుఁడు.
అవసరం - ,, = ప్రాప్తావసరుఁడు, అవసరప్రాప్తుఁడు.

(గ) కాలావధినిఁ దెలుపు ద్వితీయాంతపదము తత్కాలవ్యాప్త మగు కర్మనుగానీ, అవస్థావిశేషమునుగానీ తెలుపుపదముతో సమసించును.

వర్షం - భోగ్యం = వర్షభోగ్యం (కర్మ)
ముహూర్తం - సుఖం = ముహూర్తసుఖము (అవస్థ)
సంవత్సరం - దుఃఖం = సంవత్సరదుఃఖము ( ,, )

(ఘ) నింద వ్యజ్యమాన మగునేని ద్వితీయాంత మగు ఖట్వాశబ్దము 'ఆరూఢ' పదముతో సమసించును.

ఖట్వాం - ఆరూఢః=ఖట్వారూఢుఁడు(జాల్ముఁడు; పెద్దలయొద్ద మంచముపై గూర్చున్నవాఁడు.)

(ఙ) 'గత' శబ్దము పరమగునేని పార, ద్యో. వశ ప్రభృతి శబ్దములకు విభక్త్య లోపము ప్రయోగములఁ జూపట్టుచున్నది.

పారంగతుఁడు, దివంగతుఁడు, వశంగతుఁడు.

(చ) తీర్థశబ్దమునకు 'కర' శబ్దము పరమగునేని వికల్పముగా విభక్త్యలోపము గన్పట్టుచున్నది.

తీర్థంకరుఁడు, తీర్థకరుఁడు (తీర్థము = ఉపదేశము; ఉపదేశము చేయువాఁడు - ఆచార్యుఁడు; జైనాచార్యులనే తీర్థంకరులని వ్యవహరింతురు).

(ఛ) 'ఏకా' (స్త్రీలింగము) శబ్దమున కుత్తరపదము పరమగునేని హ్రస్వము వచ్చును.

ఏకాం - శ్రిత = ఏకశ్రితుఁడు మొ.
ఇట్టిల్లసమాసములందును 'ఏకా' శబ్దమునకు హ్రస్వము వచ్చును.

## ౨. తృతీయాతత్పురుషము

౫౭౫. కర్మార్థక 'త' ప్రత్యయయాంతముతోఁ దత్కర్తృకరణార్థకమగు తృతీయాంతము సమసించును.

హరిణా - త్రాతః = హరిత్రాతుఁడు (హరి - కర్తృపదము)
నఖైః - భిన్నః = నఖభిన్నుఁడు (నఖములు - కరణపదము)

(క) తృతీయాంతము పూర్వ, సదృశ, సమ, ఊన, కలహ, నిపుణ, మిశ్ర, శ్లక్ష్ణ, అవర పదములతోను, ఊనార్థక పదములతోడను సమసించును. హీన, శూన్య, రహిత, వికల ప్రభృతు లూనార్థకపదములు.

మాసేన - పూర్వః = మాసపూర్వుఁడు
పిత్రా - సమః = పితృసముఁడు
వాచా - కలహః = వాక్కలహము
గుణేన - హీనః = గుణహీనుఁడు
గుణేన - శూన్యః = గుణశూన్యుఁడు
జ్ఞానేన - రహితః = జ్ఞానరహితుఁడు
గుణేన - వికలః = గుణవికలుఁడు

(ఖ) సదృశార్థక మగు 'ప్రాయ' శబ్దముతోడను తృతీయాంతము సమసించును.

తృణప్రాయః (తృణేన ప్రాయః తుల్యః)
"ప్రాయో వయసి బాహుల్యే తుల్యానశన మృత్యుషు" వైజయంతీ.

(గ) వ్యంజనవాచక మగు తృతీయాంతము అన్న వాచకముతో సమసించును.

దధ్నా - ఓదనః = దధ్యోదనము
దధ్నా - అన్నం = దధ్యన్నము

(ఘ) తృతీయాంతము, తృతీయాంతార్థకృత మగు గుణమును దెలుపు పదముతోడను, అర్థ (ధనము) శబ్దముతోడను సమసించును.

యశస్సాంద్రుఁడు (యశసా సాంద్రః; ఇట సాంద్రత్వము యశస్కృతము)
విద్యావృద్ధుఁడు. గుణభూయిష్ఠుఁడు, బ్రాహ్మణభూయిష్ఠము, గుణప్రచురుఁడు, గుణోపేతుఁడు మొ.
ధాన్యార్థము (ధాన్యేన అర్థః ధాన్యహేతుక మగు ధనము)
"అక్ష్ణాకాణః" మొదలగునెడల కాణత్వము అక్షికృతముగాదు కాన సమాసమురాదు.

(ఙ) తృతీయాంతము లగు పుంసా, జనుషా, ఆత్మనా, ఓజసా, సహసా అంభసా, తమసా, అంజసా, శబ్దములకును సమాసమున విభక్తి లోపింపదు.

పుంసా - అనుజః = పుంసానుజుఁడు
జనుషా - అంధః = జనుషాంధుఁడు
ఆత్మనా - పంచమః - ఆత్మనాపంచముఁడు
ఓజసా - కృతం = ఓజసాకృతము
సహసా - ,, = సహసాకృతము
అంభసా - ,, = అంభసాకృతము
అంజసా - ,, = అంజసాకృతము
తమసా - ,, = తమసాకృతము
తమోవృత మనియుఁ బ్రయోగములు గలవు.

(చ) 'మనసా' కు 'జ్ఞాయిన్' శబ్దము పరమగుచోఁ గూడ విభక్తి లోపింపదు.

మనసాజ్ఞాయిన్ (మనసా జ్ఞాయతే = మనస్సుచేఁ దెలిసికొను శీలము గలవాఁడు; యోగి.)

## ౩. చతుర్థీ తత్పురుషము

౫౭౬. చతుర్థ్యంతము లగు వికృతి వాచకపదములు ప్రకృతి వాచకపదములతో సమసించును.

యూపాయ - దారు = యూపదారువు
కుండలాయ - అష్టాపదం = కుండలాష్టాపదము

ఇట యూప కుండల పదములు వికృతి వాచకములు. దారు, అష్టాపద, పదములు ప్రకృతి వాచకములు.

(క) చతుర్థ్యంత మగు పదము అర్థ, బలి, హిత, సుఖ, రక్షిత శబ్దములతో సమసించును.

అర్థపదముతో విగ్రహము సేయరాదు. ఇది యీ క్రిందివిధమున నుండవలయును.

ద్విజాయ - అయం = ద్విజార్థః (ద్విజార్థము)
,, ఇయం = ద్విజార్థా (ద్విజార్థ)
,, ఇదం = ద్విజార్థం (ద్విజార్థము)
భూతేభ్యః - బలిః = భూతబలి
గవే - హితం = గోహితము
గవే - సుఖం = గోసుఖము
గవే - రక్షితం = గోరక్షితము

(ఖ) ఆత్మనే, పరస్మై, పదములయొక్క విభక్తి వ్యాకరణపరిభాషార్థమున లోపింపదు.

ఆత్మనేపదము, పరస్మైపదము

## ౪. పంచమీ తత్పురుషము

౫౭౭. పంచమ్యంతముభయవాచకముల తోడను, అపేత, అపోఢ, ముక్త, పతిత, అపత్రస్త, పదములతోడను సమసించును.

చోరాత్ - భయం = చోరభయము
సుఖాత్ - అపేతః = సుఖాపేతము
కల్పనాయాః - అపోఢః = కల్పనాపోఢము
చక్రాత్ - ముక్తః = చక్రముక్తము
స్వర్గాత్ - పతితః = స్వర్గపతితుఁడు
తరంగాత్ - అపత్రస్తః = తరంగాపత్రస్తుఁడు

(క) ఇతర పదములతోడను బంచమ్యంతము సమాసములఁ గానవచ్చుచున్నది.

స్థానభ్రష్టుఁడు (స్థానాత్ - భ్రష్టః)
బాల్యమిత్రుఁడు (బాల్యాత్ మిత్రం)
చిరమిత్రుఁడు (చిరాత్ ,, )

(ఖ) పరశ్శతము (శతాత్పరం) ఇటఁ బంచమ్యంతమగు 'శత' శబ్దము సమాసోత్తర పదముగాఁ బ్రయుక్తమై యున్నది. మరియుఁ బృషోదరాది ఆకృతిగణ మగుటచే పరశబ్దమునకు 'స' కారాగమమును వచ్చినది. ఇట్లే పరస్సహస్రము, పరోరజాః' ఇత్యాదులు.

భోజుఁడు పరశబ్ద సమానార్థకమగు 'పరస్' శబ్దమొకటి గలదని చెప్పెనని గణరత్న మహోదధి తెలుపుచున్నది.

(గ) స్తోక, అంతిక, దూరార్థవాచకముల పంచమీ విభక్తి ప్రత్యయము లోపింపదు.

స్తోకాత్ - ముక్తః = స్తోకాన్ముక్తము
అంతికాత్ - ఆగతః = అంతికాదాగతుఁడు
అభ్యాశాత్ - ,, = అభ్యాశాదాగతుఁడు
దూరాత్ - ,, = దూరాదాగతుఁడు
విప్రకృష్టాత్ - ,, = విప్రకృష్టాదాగతుఁడు
కృచ్ఛ్రాత్ - ,, = కృచ్ఛ్రాదాగతుఁడు

(ఘ) "పరాత్పరుఁడు" ఇటను బంచమీవిభక్తి లోపింపలేదు. బలాత్కారము, హఠాత్కారము మొదలగు నెడ బలాత్, హఠాత్ అనునవి యవ్యయములుగా గ్రహింపవలెను.

ముగ్ధబోధ వ్యాకరణమున 'బలబ్రాహ్మణాభ్యాం కారశంసినోః' అని సూత్రించి 'బలాత్ అనౌచిత్యాత్ కరణం బలాత్కారః'; బ్రాహ్మణో వేదైకదేశః తత ఉద్ధృత్య శంసితుం శీలమస్య బ్రాహ్మణాచ్ఛంసీ ఋత్విగ్విశేషః' అని చెప్పఁబడినది.

## ౫. షష్ఠీ తత్పురుషము

౫౭౮. షష్ఠ్యంత మే యితరశబ్దములతోనేని సమసించును. ఇందు షష్ఠ్యంతమును సమాసాదియందుఁ బ్రయోగింపవలయును.

రాజ్ఞః పురుషః = రాజపురుషుఁడు.
కులస్య పాంసనః = కులపాంసనుఁడు
ఏకస్యాః క్షీరం = ఏకక్షీరము (చూ. సూ. ౫౪౮. (ఘ)

(క) బ్రహ్మసమాజము, సాహిత్య పరిషత్తు, సారస్వత సమితి, చర్చాసంఘము, మొదలగు సమాసములందు బ్రహ్మాదిపదములకుఁ 'దత్తదారాధకులయొక్క' యనియో 'తత్తత్పరుల యొక్క' యనియో యర్థమును లక్షణచేఁ జెప్పుకొనవలయును. ఇట్లే "సిద్ధాంత కౌముదీ," "నీతిచంద్రికా" మొ. సమాసములందు "కౌముదీ ఇవ కౌముదీ" సిద్ధాంతానాం కౌముదీ అని కౌముద్యాదిపదములకుఁ దత్సదృశార్థమును లక్షణచేఁ జెప్పుకొనవలెను ఇట్లే కులాంగారాది (కులస్య అంగార ఇవ అంగారః) పదముల నూహింపవలెను.

(ఖ) పూరణ ప్రత్యయాంతములతోడను, అత్ (శతృ) ఆన (శానచ్) ప్రత్యయాంత ములతోడను, కృదవ్యయములతోడను, షష్ఠ్యంతము సమసింపదు. వాక్యమే యుండును.

బాలకానాం - దశమః (బాలక దశముఁ డని యుండదు)
ద్విజస్య - కుర్వత్, కుర్వాణుఁడు (కింకరుఁడు) (ద్విజకుర్వాణుఁ డని యుండదు)
బ్రాహ్మణస్య - కృత్వా (బ్రాహ్మణకృత్వా అని యుండదు.)

కానీ మందాకినీజవనభిందానవాచ పరవిందాసనా దిశతు మే" అనుచోట "జనవభిందాన" యని సమాసము కనఁబడుచున్నది.

(గ) ద్వితీయ, తృతీయ, చతుర్థ, తుర్య, తురీయ, పదములు పూరణ ప్రత్యయాంతము లైనను షష్ఠ్యంతముతో సమసించును.

రాజద్వితీయుఁడు (రాజ్ఞాం ద్వితీయః)
రాజతృతీయుఁడు (రాజ్ఞాం తృతీయః)
బాలకచతుర్థుఁడు (బాలకానాం చతుర్థః)
యువకతుర్యుఁడు (యువకానాం తుర్యః)
పతితురీయుఁడు (పతీనాం తురీయః)

(ఘ) కృదవ్యయముకాని యితరావ్యయముతో సమసింపవచ్చును.
తస్య - ఉపరి = తదుపరి

౫౭౯. షష్ఠ్యంతముతో సమసించిన పూర్వ, అపర, పర, అధర, ఉత్తర, శబ్దములు సమాసాదియందు నిలుపవలయును.

పూర్వః కాయస్య = పూర్వకాయము
అపరః ,, = అపరకాయము
అధరః ,, = అధరకాయము
ఉత్తర ,, = ఉత్తరకాయము

(క) పూర్వకాయాది సమాసములు న్యాయముగా షష్ఠీతత్పురుష సమాసము లయినను సమాసపూర్వపదము ప్రథమాంత మగుటచేఁ గొందఱు ప్రథమా తత్పురుష మని దీనినందురు. న్యాయముగాఁ బ్రథమా తత్పురుషమనఁ గర్మ ధారయమే.

౫౮౦. షష్ఠ్యంత మగు కాలవాచకముతో సమసించిన మధ్య, సాయ, చరమ, పూర్వ, అపర, పర, అధర, ఉత్తర, ప్రభృతి శబ్దములు సమాసాదియందుఁ బ్రయోగింపఁబడవలయును.

ఏకదేశవాచకము లగునపుడు పర, అపర, శబ్దములు పర్యాయపదములు. పూర్వ శబ్దమున కివి రెండును బ్రతిద్వంద్విపదములే.

అహ్నః మధ్యః = మధ్యాహ్నము (చూ. సూ. ౬౮౩)
,, సాయః = సాయాహ్నము
,, అపరః = అపరాహ్నము (చూ. సూ. ౬౮౫)
,, పరః = పరాహ్నము ,,

రాత్రేః చరమః = చరమరాత్రము (చూ. సూ. ౭౮౯)
,, పూర్వః = పూర్వరాత్రము
,, మధ్యః = మధ్యరాత్రము
,, అపరః = అపరరాత్రము (రాత్రియొక్క తరువాతిభాగము)
,, పరః = పరరాత్రము ( ,, ,, )

(క) మధ్యః దినస్య అనునెడ 'మధ్యందినము' అని నిపతితము.

మధ్యదినము, దినమధ్యము అనియును వ్యవహారము గలదు.

మరియు 'మాధ్యందినాయ నియమాయ మహర్షి సేవ్యాం' అను చంపూ రామాయణ శ్లోకమున వ్యాఖ్యాత 'మధ్యందిన' శబ్దమున కిట్లువపత్తినిఁ జెప్పెను. "మధ్యేభవః మాధ్యందినః; మధ్యశబ్దస్య మధ్యందినాదేశః భవార్థ ప్రత్యయశ్చ ఇతి న్యాసకారః" అనఁగా న్యాసకారుఁడను వైయాకరణుఁడు మధ్యశబ్దమునకే మధ్యందినాదేశ మని చెప్పినాఁడఁట! ఈ విషయము కాశికావృత్తియందును గలదు. ఎట్లు పరశ్శతాదులందు 'పర' శబ్దమునకుఁ బృషోదరాదిపాఠముచే 'స' కారాగమము చెప్పఁబడెనో యట్లే 'మధ్యందిన' శబ్దమును బృషోదరాదులందుఁ బఠించి మధ్యశబ్దము నకు 'మ' కారాగమమును జెప్పినను జెప్పవచ్చును.

౫౮౧. నపుంసకమై విశేష్యమైన అర్ధశబ్దము పూర్వపదముగను, పుంలింగమైన అర్ధశబ్దము ఉత్తరపదముగను తత్పురుష సమాసమునఁ బ్రయోగింపఁబడును.

అర్ధం - పిప్పల్యాః = అర్ధపిప్పలీ
,, - చంద్రస్య = అర్ధచంద్రుఁడు (అర్ధము = సగము)
అర్ధః - గ్రామస్య = గ్రామార్ధము (అర్ధము = అంశము)
చంద్రార్ధచూడామణి యనియుఁ బ్రయోగము గలదు.

(క) అమరకోశమందలి "భిత్తం శకలఖండే వా పుంస్యర్ధోఽర్ధం సమేంశకే" అను చోట సుభూతిచంద్రకృత కామధేను వ్యాఖ్యానమున విశేషణమైన 'అర్ధ' శబ్దము (సగము అనునర్థమున) నకు మూఁడు లింగముల నంగీకరించి "అర్ధాశాటీ, అర్ధం వస్త్రం, అర్ధః కంబళః" అని యుదాహరింపఁబడెను. మరియు 'కలా' మివార్ధా మకరోరధామ్నః" అని యాదవాభ్యుదయ ప్రయోగమును గానవచ్చుచున్నది.

నపుంసకమై విశేష్యమైన 'అర్ధ' శబ్దమే సమాసమునఁ బూర్వపదముగా నుండునను నియమముచే విశేషణమై పుంలింగ స్త్రీలింగములలో నున్న 'అర్ధ' శబ్దము వ్యస్తముగానే యుండును. కావున 'అర్ధశాటీ, అర్ధకంబళః' అని యుండదు.

(ఖ) షష్ఠ్యంతమగు పరిచ్ఛేద్యవాచి కాలవాచకముతో సమసించును. కాలవాచకమును సమాసాదియందుఁ బ్రయోగింపవలయును.

మాసః జాతస్య యస్య సః = మాసజాతుఁడు
సంవత్సరః మృతస్య ,, ,, సంవత్సరమృతుఁడు

ఇట మాస సంవత్సర పదములు కాలవాచకములు, జాతి, మృత పదములు పరిచ్ఛేద్య వాచకములు అనఁగాఁ బరిమేయవాచకములు.

ఇట యస్య సః అనియుంటచే బహువ్రీహి యని భ్రమింపరాదు.

(గ) రాజదంతాది సమాసములందు షష్ఠ్యంతము నుత్తరపదముగాఁ బ్రయోగింపఁ దగును. ఇది యాకృతిగణము.

దంతానాం రాజా = రాజదంతము

హంసానాం ,, = రాజహంసము

వైద్యానాం ,, = రాజవైద్యుఁడు

విద్యానాం ,, = రాజవిద్యా.

(ఘ) హస్తాగ్రాదులందు గుణమునకును, గుణికిని, క్రమముగా భేద వివక్షయు నభేద వివక్షయు గ్రహింపవలయును.

హస్తాగ్రము (హస్తస్య అగ్రం - హస్తాగ్రములకు భేదవివక్ష)
అగ్రహస్తము (అగ్రంచ తత్ హస్తం) - (అగ్రహస్తముల కభేదవివక్ష)
పుష్పాగ్రము; అగ్రపుష్పము మొ.

(ఙ) 'వనస్య అగ్రే-అగ్రేవణము.' ఇట సప్తమికి లోపాభావమును, 'న' కారమునకు ణత్వమును నిపతితములు.

(చ) షష్ఠీ తత్పురుష, ద్వంద్వ, బహువ్రీహిసమాసములందు సంఖ్యావాచకములు సంఖ్యావాచకములతో సమసించునపుడు అల్పమగు సంఖ్యను ముందు ప్రయోగింపవలెను.

శతసహస్రము (సహస్రాణాం శతం లక్ష)
శతకోటులు (కోటీనాం శతం)

(ఛ) షష్ఠీ సమాసమున సంఖ్యావాచకేతరముతో సమసించినపుడును సంఖ్యావాచకములకుఁ బూర్వనిపాతము గానఁబడుచున్నది.

శతజన్మములు 'జన్మనాంశతం జన్మశతం' అని యుండవలెను.

ఇట్లే శతవర్షములు, సహస్రఘటాభిషేకము, శతయోజనములు, సహస్రనామములు, సహస్రయోజనములు, శతఘంటాకవనము, శతలేఖిన్యవధానము (ఘంటానాం శతం; లేఖినీనాం శతం మొ.)

రాజదంతాదులాకృతి గణమగుటవలన (చూ. ౫౪౧ గ) నీ సమాసములన్నియు నాసూత్రముచే సిద్ధము లగును.

'శతఘంటకవనము' అనుచో శతం ఘంటాః యస్మిన్ తత్ శతఘంటం తత్ కవనం శతఘంటకవనం అని చెప్పికొనవలెను. ఏనల ఘంటాశబ్ద మాకారాంతముగాన మరొకవిధముగా హ్రస్వమురాదు.

౫౮-౨. షష్ఠ్యంతములైన వాక్ (వాచః) దిక్ (దిశః) పశ్యత్ (పశ్యతః) శబ్దములకుఁ గ్రమముగా యుక్తి, దండ, హార, శబ్దములు పరమగుచో విభక్తిలోపము రాదు.

వాచః - యుక్తిః = వాచోయుక్తి
దిశః - దండః = దిశోదండము
పశ్యతః - హారః = పశ్యతోహారుఁడు

౫౮-౩. నిందార్థమునఁ బుత్రశబ్ద ముత్తరపదముగా నున్నచో షష్ఠికి వికల్పముగా లోప మగును.

రండాయాః పుత్రుఁడు; రండాపుత్రుఁడు
వృషల్యాః పుత్రుఁడు; వృషలీపుత్రుఁడు
దాస్యాః పుత్రుఁడు: దాసీపుత్రుఁడు
కుమార్యాః పుత్రుఁడు; కుమారీపుత్రుఁడు (అవివాహితకుఁ బుట్టినవాఁడు)
కన్యాయాః పుత్రుఁడు; కన్యాపుత్రుఁడు ,,

(౪) నిందార్థమున 'పతి' శబ్దము పరమగుచో షష్ఠికి లోపము రాదని ముగ్ధ బోధ వ్యాకరణమున 'దాస్యాఃపతి' అని యుదాహరింపఁబడినది. ఇట్లే కన్యాయాఃపతి, రండాయాఃపతి, కుమార్యాఃపతి మొదలగునవి యుండవచ్చును.

(౫) మరికొన్ని యెడలను షష్ఠికి లోపాభావము గానవచ్చును. చౌరస్యకులము (చౌరకులము అనరాదు.) 'విప్రకులము' మొదలగు నెడల అనిందార్థము గాన లోపము వచ్చును.

౫౮-౪. 'దేవ' శబ్దమునకు ప్రియపద ముత్తరపద మైనచో నిందార్థమున షష్ఠికి లోపము రాదు.

*దేవానాం ప్రియుఁడు (మూర్ఖుఁడు)
దేవప్రియుఁడు (అనిందార్థము)

(౪) అశోకునికి 'దేవానాం ప్రియుఁడు' అని బిరుదము గలదు. అట-దేవానాం = బౌద్ధభిక్షూణాం అని యర్థము. ఆ యర్థమునందే ప్రిపిథమమున లోపాభావ ముండెను. వైదికమతస్థులు బౌద్ధమతస్థులను వారి యనుచరులను ద్వేషింతురు. కాన దేవానాం ప్రియ శబ్దమునకు మూర్ఖుఁ డని యర్థమును జెప్పియుందురు. 'దేవయ్య' అనఁగా 'మూర్ఖుఁడు, లేక అమాయికుఁడు' అని యీ కాలమున గూడ కృష్ణా జిల్లాలో వ్యవహారము గలదు.

---

* 'దేవానాంప్రియ' శబ్దమునకు "మనోరమా తత్త్వబోధినీ" గ్రంథములలో నిట్లర్థము నిర్వచింపబడినది. బ్రహ్మజ్ఞాన రహితత్వాత్ సంసారిణోమూర్ఖాః। తేతు యాగాదికర్మాణి అనుతిష్ఠంతః పురోడాశాది ప్రదానద్వారా దేవానాం అత్యంతం ప్రీతిం జనయంతి। బ్రహ్మజ్ఞానినస్తు న తథా। తేషాం యాగాద్యనుష్ఠానాభావాత్। అతోగవాదిస్థానాపన్నత్వాత్ మూర్ఖాఏవ దేవపశవః" బ్రహ్మజ్ఞానములేని వారగుట సంసారులు మూర్ఖులు. వారు యాగాదికర్మ లాచరించుచుఁ బురోడాశాదులు సమర్పించుచు దేవతలకుఁ బ్రీతిఁగూర్తురు. బ్రహ్మజ్ఞానులు యాగాదు లాచరింపరు. కాన వారా దేవతలకుఁ బ్రీతిఁ గూర్పరు. కావున గోవులు మొదలగు పశ్వగములవలె దేవతల

(ఖ) అపాంపతి, యాదసాంపతి, త్విషాంపతి, ధియాంపతి, శ్రియఃపతి, సీతాయాఃపతి, వాచస్పతి, దివస్పతి, వారాన్నిధి, వచసాంపతి, వాచామగోచరము, మహిమ్నః స్తోత్రము ప్రభృతులందును విభక్త్యలోపముగా గానవచ్చుచున్నది.

(గ) భ్రాతుష్పుత్రుఁడు (భ్రాతుః పుత్రుఁడు) అనునెడ విభక్త్యలోప షత్వములు నిపతితములు.

(ఘ) పురుషకార, మనుష్యకార, సమాసపదములందు విభక్తిలోపము నిత్యము, పురుషస్యకారః ఇత్యాదిరూపములు గానరావు. కొంద ఱ సమాసమును షష్ఠీ తత్పురుషగాఁ గాక కుంభకారాది సమాసమువలె నుపపదసమాసముగా నుదాహరింతురు. (పురుషం కరోతీతి పురుషకారః)

(ఙ) 'మమకారము' మొదలగుచోట 'మమ' అనునది విభక్తి ప్రతిరూపకావ్యయము.

## ౬. సప్తమీ తత్పురుషము

౫౬౫. సప్తమ్యంతమగు పదము శౌండ, ధూర్త, కితవ, ప్రవీణ, సంవీత, అంతర, అధి, పటు, పండిత, కుశల, చపల, నిపుణ, సిద్ధ, శుష్క, పక్వ, *బంధ, అధీన, పర, తత్పర, పరాయణ, ఉత్తమ, ఉత్తర, శేఖర శబ్దములతో సమసించును.

అక్షేషు - శౌండః = అక్షశౌండుఁడు (శౌండుఁడు = ప్రవీణుఁడు)
ఆతపే - శుష్కః = ఆతపశుష్కము
ఈశ్వరే - అధీనః = ఈశ్వరాధీనుఁడు
పండితేషు - ఉత్తమః = పండితోత్తముఁడు
శిరసి - శేఖరః = శిరశ్శేఖరము
లోకే - ఉత్తరః = లోకోత్తరుఁడు

(క) 'ప్రవీణ' శబ్దార్థములగు విశారద, చతుర, పారీణ, సమర్థాది పదములతోడను, సప్తమ్యంతము సమసించును.

కవితావిశారదుఁడు మొ.

(ఖ) ఆధునికులు కేసరి, (కేసరీవ కేసరీ) భాస్కర (భాస్కర ఇవ భాస్కరః) ఆది పదములను సమర్థార్థకముగా సప్తమ్యంతముతో సమసింపఁజేయుచున్నారు.

ఉపన్యాసకేసరి (ఉపన్యాస సమర్థుఁడు)
న్యాయవేదాంత భాస్కరుఁడు మొ.

---

పశువులు అనగా సంసారులు మూర్ఖులే
దీనినిఁబట్టి 'దేవానాంప్రియుఁడు' అనఁగా మూర్ఖుఁడు అని యర్థము తేలినది. అయితే 'దేవప్రియుఁడు' అన్నను ఈ యర్థమేల చెప్పుకొనరాదు ? ఇంతకన్న నితరార్థమేమి ? దీనికి పై గ్రంథములలో సమాధానములేదు. కావున దేవానాం బౌద్ధభిక్షూణాం ప్రియః అన్న అర్థమే నా కుచితముగాఁ దోఁచుచున్నది. పెద్దలు విచారింతురుగాక.

*'బంధ' శబ్దము పరమగుచో సప్తమీవిభక్తిలోపము వికల్పమని ముగ్ధబోధ వ్యాకరణమునఁ గలదు. కరబంధము - కరేబంధము; ఉరోబంధము - ఉరసిబంధము చక్రబంధము - చక్రేబంధము.

(గ) నిందార్థమున సప్తమ్యంతము 'కాక' వాచక పదములతో సమసించును.

తీర్థే కాక - ఇవ = తీర్థకాకము (దురాశగల)
,, ధ్వాంక్ష - ఇవ = తీర్థధ్వాంక్షము ,,

(ఘ) ఉత్తమర్ణ, అధమర్ణాదులందు సప్తమ్యంతము ఉత్తరపదముగాఁ బ్రయోగింపఁబడును.

ఋణే - ఉత్తమః = ఉత్తమర్ణుఁడు (అప్పిచ్చినవాఁడు)
ఋణే - అధమః = అధమర్ణుఁడు (అప్పుగొన్నవాఁడు)

౫౮౬. నిందార్థమునఁ బాత్రేసమితాదులు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

పాత్రేసమితుఁడు (భోజనపాత్ర దగ్గరకు సిద్ధపడువాఁడు. పనికి బద్దకించువాఁడు.)
పాత్రేసమితుఁడు
పాత్రేకుశలుఁడు
గేహేవాదీ
గేహేనర్దీ
గేహేమేహీ
గేహేమేలీ
గేహేనందీ
గేహేదాహీ
గేహేక్ష్వేడీ
గేహేపండితుఁడు
గేహేశూరుఁడు
గేహేప్రగల్భుఁడు
గేహేవ్యాడుఁడు (గప్పాలరాయుఁడు)
గేహేధృష్టుఁడు
గేహేపటువు
గోష్ఠేనర్దీ
గోష్ఠేశూరుఁడు
గోష్ఠేపటువు
గోష్ఠేధృష్టుఁడు
గర్భేశూరుఁడు
గర్భేతృప్తుఁడు (దరిద్రుఁడు)
గర్భేసుహితుఁడు ( ,, )
గర్భేదృప్తుఁడు (నిస్తేజస్కుఁడు)
గర్భేధీరుఁడు
మాతరిపురుషుఁడు (తల్లిపైఁ బ్రతాపముఁ జూపువాఁడు)
పితరిశూరుఁడు (తండ్రిపైఁ ,, ,, )
కర్ణేటిరిటిరి
కర్ణేచురుచురువు
పిండీశూరుఁడు (పిండ్యాం ఖాదితవ్యేవస్తుని శూరః)
కూపమండూకము
కూపకచ్ఛపము

కూపకూర్మము
ఉదపానమండూకము
కుంభమండూకము
ఉదుంబరమశకము
ఉదుంబరక్రిమి
వ్రణక్రిమి
} దాని రసమునుండి రసాంతరమును బొందనివాఁడు.

గృహాకలవింకము
గృహాసర్పము
ఆఖనికబకము (అఖనికము = బోద)
నగరశ్వానము (పనియు దీక్షయు లేనివాఁడు)

నగరకాకము
నగరవాయసము
} స్వార్థనిష్ఠుఁడు లేక నగరకాకమువలె నొకచోట నుండక యెల్లప్పుడు దిరుగువాఁడు.)

ఇందు 'పాత్రేసమిత' పదము మొదలుకొని 'కర్ణేచురుచురు' పదపర్యంతమును విభక్త్యలోపమును బిమ్మటి లక్ష్యములందు లోపమును గమనింపవలయును.

(క) స్థిరశబ్దముతో సమసించిన గో, యుధ్ శబ్దముల సప్తమీవిభక్తి ప్రత్యయము లోపింపదు.

(ఖ) గవి, యుధి, శబ్దములకుఁ బరమైన 'స్థిర' శబ్ద సకారమునకు షత్వము వచ్చును.

గవి - స్థిర = గవిష్ఠిరుఁడు (ఆకాశమున స్థిరముగానున్న)
యుధి - ,, = యుధిష్ఠిరుఁడు (యుద్ధమునందు స్థిరుఁడు)

(గ) 'స్పృక్' శబ్దము పరమగునేని హృద్, దివ్, శబ్దముల సప్తమికి లోపమురాదు.

హృదిస్పృక్, దివిస్పృక్

(ఘ) 'గురు' పద ముత్తరపదముగాఁగల అంత, మధ్య, శబ్దముల సప్తమి లోపింపదు.

అంతేగురువు, మధ్యేగురువు.

(ఙ) మూర్ధ, మస్తక, శబ్దములకన్న భిన్నమగు శరీరావయవ వాచకములయొక్క సప్తమికి లోపము రాదు.

కంఠేకాలుఁడు, మూర్ధశిఖుఁడు, మస్తకశిఖుఁడు

అపాంగనేత్రా ఇత్యాదు లసాధువులు. దీనిచే అపాంగేనేత్రా అని యుండవలయును.

(చ) కృదంతాంత ముత్తరపదముగాఁ గల సప్తమ్యంతపదసప్తమికి లోపము బహుళము.

ఖేచరము - ఖచరము
జలేచరము - జలచరము
ఫలేపాకము - ఫలపాకము
వచనేస్థితుఁడు - వచనస్థితుఁడు
} ఇట విభక్తిలోపము వికల్పము.

శీర్షేభారము - శీర్షభారము
అంసేభారము- అంసభారము
జనేవాదము - జనవాదము (జనేషు నిష్ఠురో వాదః)
పంకేరుహము- పంకరుహము
సరసిజము - సరోజము
(ఇట విభక్తిలోపము వికల్పము)

స్తంబేరమము, కుశేశయము, జలేశయము, కర్ణేజపుఁడు, అగ్రేచరుఁడు కాండేరుహము- మొ. (ఇట విభక్తిలోపము లేదు.)

బహుళగ్రహణముచే 'కురుచరుఁడు' స్థండిలశాయిన్, సమస్థుఁడు, విషమస్థుఁడు, కూటస్థుఁడు, కాయస్థుఁడు, మొదలగు తావులందు నిత్యముగా విభక్తిలోపము వచ్చును.

'జనేవాదము'నకు రూపాంతముగా 'జనోవాదము' అనియుఁ గలదని గణరత్నమహోదధిలోఁ గలదు.

జనేషు నిష్ఠురో వాదః - జనోవాదః

(ఛ) ప్రావృట్, శరత్, కాల, దివ్, శబ్దముల సప్తమికి 'జన' ధాతు కృదంతమగు 'జ' శబ్దము పరమగునేని లోపము రాదు.

ప్రావృషిజము, శరదిజము, కాలేజము, దివిజము.

(జ) 'జ' శబ్దము పరమగునేని వర్ష, క్షుర, శర, వర, శబ్దముల విభక్తికి వికల్పముగా లోపము వచ్చును.

వర్షేజము - వర్షజము శరేజము - శరజము
క్షురేజము - క్షురజము వరేజము - వరజము

(ఝ) శయ, వాస, వాసి, శబ్దము లుత్తరపదముగాఁగల సప్తమికి లోపము వికల్పముగా వచ్చును.

ఖేశయుఁడు - ఖశయుఁడు
గ్రామేవాసము- గ్రామవాసము
అంతేవాసిన్ - అంతవాసిన్

కాలవాచకమునకుఁ బరమగుచో లోపము నిత్యము.

కాలవాసము మొ.

'వసత్' శబ్దము పరమైనపుడు విభక్త్యలోపము కానఁబడుచున్నది.
"అంతేవసద్భిషిగణైః"

(ఞ) బహువ్రీహిసమాసాంతముననున్న 'స్తనీ' శబ్దము పరమైనపుడు 'గళ' శబ్దము యొక్క సప్తమికి వికల్పముగా లోప మగుచున్నది

(ఞ) క్విబంతమగు 'సత్' పదము పరమగునేని 'దిన్' యొక్క సప్తమికి లోపము రాదు. 'సత్' యొక్క 'స' కారమునకు షత్వము వచ్చును.

దివిషత్

(ట) ద్వితీయాంత, తృతీయాంతాది పదములు తత్తత్సూత్రదర్శితపదములతోడనే కాక యొక్కొక్కెడ నితరపదములతోడను సమసించును. మహాభాష్యమున ద్వితీయా, తృతీయా, ఇత్యాదులు యోగవిభాగము చేయఁబడి యున్నవి.

## ౭. నఞ్సమాసము

౫౯౭. నఞ్ అనునది సుబంతముతో సమసించును. 'ఞ' కారము లోపించును.

౫౯౮. అజాది సుబంతము పరమగునేని నఞ్ యొక్క 'న' కారము 'అన్' గాను, హలాది సుబంతము పరమగునేని 'అ' గాను మాఱును.

| | | |
|---|---|---|
| న - ఏకము | = | అనేకము |
| న - అంతము | = | అనంతము |
| న - బ్రాహ్మణ | = | అబ్రాహ్మణుఁడు |
| న - మంగళము | = | అమంగళము |

(క) 'నఞ్' శబ్దమునకు కేవలము నిషేధార్థమే కాక పెక్కర్థములు గలవు.

| | | | | |
|---|---|---|---|---|
| ౧. సాదృశ్యము | - | అబ్రాహ్మణుఁడు | = | బ్రాహ్మణభిన్నుఁడు బ్రాహ్మణసదృశుఁడు, |
| ౨. అభావము | - | అసంశయము | = | సంశయాభావము |
| ౩. తదన్యత్వము | - | అనశ్వము | = | అశ్వభిన్నము |
| ౪. అల్పత్వము | - | అనుదరా కన్యా | = | అల్పోదరముగల కన్య |
| ౫. అప్రశస్తత్వము | - | అపశువు | = | అప్రశస్తమగు పశువు |
| ౬. విరోధము | - | అధర్మము | = | ధర్మమునకు విరుద్ధమైనది |

(ఖ) అకస్మాత్తను నర్థముగూడఁ గానవచ్చుచున్నది.

అపటీక్షేపము (అకస్మికముగాఁ దెఱతొలఁగియుంట) అప్తినిఘంటువు.

(గ) అభావార్థమున అవ్యయీభావమును వచ్చును. ఉదా. అనర్గళము. (అర్గళాయాః అభావః) ఈ సూత్రమువలన నఞ్సమాసము అనఁగాఁ దత్పురుషమును వచ్చును. భేదమేమన నవ్యయీభావమగునేని సమాసమున కవ్యయత్వము వచ్చును. తత్పురుష మగునేని అవ్యయత్వము రాదు. కావున నభావార్థమున అవ్యయీభావ తత్పురుషలలో నేదేని చేయవచ్చును.

| | |
|---|---|
| అసందేహః (తత్పురుష) | అసందేహం (అవ్యయీభావము) |
| అవిఘ్నః (తత్పురుష) | అవిఘ్నం (అవ్యయీభావము) |

(ఘ) కొన్ని యెడల 'నఞ్' మాఱదు. ఈ క్రిందిశబ్దములు తత్తదర్థములందు నిపతితములు.

నక్షత్రము (న క్షీయతే ఇతి)
నకులము (న విద్యతే కుల మస్య)

నక్రిము (న క్రామతీతి)
నపుంసకుఁడు (న స్త్రీ, న చ పుమాన్)
నాకము (న అకం మస్మిన్)

(ఙ) అప్రాణివాచక 'నగ' 'శబ్ద' 'న' కారము వికల్పముగా 'అ' కార మగును.
నగము - అగము (పర్వతము - అప్రాణి)
నగము - వృక్షము (ప్రాణి)

(చ) నఞర్థక మగు నవ్యయమైన 'న'శబ్ద మొకటి గలదు. అదియును సుబంతముతో సమసించును. 'న'శబ్దము నఞ్ కాదు కావున ౫౮౦. సూ. చే అన్, అ, ఆదేశములు రావు.

న - ఏకము = నైకము
న - ఏకధా = నైకధా

'న'శబ్దముతోఁ జేయఁబడు సమాసము మయూరవ్యంసకాంతర్గతమగుటఁ గర్మధారయ మగును. (చూ. సూ. ౫౬౦. గ) కానీ 'నఞ్' 'న' శబ్దసమాసముల స్పష్టమగు భేదమును దెలుపుట కిటఁ బ్రదర్శింపఁబడినది.

(ఛ) సంస్కృతమున నపుంసకమైన మిత్రశబ్దము నఞ్ సమాసమునఁ బుంలింగ మగును.

న - మిత్రం - అమిత్రః (అమిత్రుఁ డనవలెను గానీ అమిత్ర మనరాదు)

(జ) నఞ్ సుబంతముతో సమసించునని చెప్పఁబడుటచే 'నగము' మొదలగు చోట్ల న గచ్ఛతీతి నగః అన్న విధమున విగ్రహింపరాదు. న (స్), గ (స్) అని యలౌకిక విగ్రహవాక్యమును, నగ (స్) అనునది లౌకికవిగ్రహవాక్యమును నని గ్రహింపవలయును. 'న గచ్ఛతీతి నగః' అను విధము వ్యుత్పత్తిప్రదర్శనవిధ మగును.

(ఝ) 'నఞ్' అర్థమునఁ (అభావార్థమున) గొన్నియెడల 'నిస్' అనునదియుఁ బ్రయుక్తమై యున్నది.

నిష్కపటుఁడు = అకపటుఁడు.
నిర్వ్యాపారము = వ్యాపారము లేక పని లేకుండుట మొ.

## ౮. ఉపపద సమాసము

(క) ఏపదము ప్రక్కనే లేకున్న ధాతువులకుఁ గృత్ప్రత్యయములు రావో అది యుప పదము. దానితోడి సమాసము ఉపపద సమాసము. ఇది నిత్యసమాసము. 'కృ' మొదలగు ధాతువులకుఁ గుంభాది ద్వితీయాంతాదిపదములు ప్రక్కయందు లేకున్నచోఁ గర్త్రర్థకమగు అ (అణ్, అచ్, క, ణ, టక్, ట, టచ్, ఖచ్, ఖశ్, డ) ఇన్ (ఇని, ణిని) ప్రత్యయములు రావు. కావునఁ గుంభాది పదము లుపపదములు.

కుంభకారుఁడు (కుంభ (అస్, కార (స్) అని యలౌకిక విగ్రహ వాక్యము) కుంభపదము ద్వితీయాంతమైనను విగ్రహవాక్యమున షష్ఠిని జూపవలయును.

(ఖ) ఈ యుపపదము ప్రథమా, ద్వితీయా, తృతీయా, పంచమీ, సప్తమ్యంతముగాఁ గానీ యవ్యయముగాఁ గానీ యుండును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉత్తానశయుఁడు | (ఉత్తాన | (స్) | శయ | (స్) | ప్రథమాంతోపపదము |
| అవమూర్ధశయుఁడు | (అవమూర్ధ | (స్) | శయ | (స్) | ,, |
| కుంభకారుఁడు | (కుంభ | (అస్) | కార | (స్) | ద్వితీయాంతోపపదము |
| అంశహారుఁడు | (అంశ | ,, | హార | ,, | ,, |
| ఉదరశయుఁడు | (ఉదర | (అ) | శయ | (స్) | తృతీయాంతోపపదము |
| పృష్ఠశయుఁడు | (పృష్ఠ | ,, | శయ | ,, | ,, |
| పార్శ్వశయుఁడు | (పార్శ్వ | (భ్యాం) | శయ | ,, | పంచమ్యంతోపపదము |
| కురుచరుఁడు | (కురు | (ఇ | చర | ,, | సప్తమ్యంతోపపదము |
| ఆదాయచరుఁడు | (ఆదాయ | | చర | ,, | అవ్యయోపపదము |

ఇట్లు అంధకారము, స్తంబేరమము, కర్ణేజపుఁడు, పంకజము, విధుంతుదుఁడు, అసూర్యంపశ్యా ఇత్యాదు లుపపదసమాసములు.

(గ) వక్ష్యమాణములగు అమం (ణములం) తావ్యయము లతోడి ద్వితీయాంతాదుల సమాసము లుపపదసమాసములు.

౧. కర్మవాచక మువపదముగాఁ గల దృశ, విద, ధాతువులకు సాకల్యార్థమున అమ్ (ణముల్) ప్రత్యయము వచ్చును (చూ. సూ. ౧౬౨)

కన్యా - దృశ్ + అమ్ = కన్యాదర్శము వరించును (యాం యాం కన్యాం పశ్యతి తాం తాం అనఁగా చూచిన కన్యనెల్ల వరించును)

బ్రాహ్మణ - విద్ + అమ్ = బ్రాహ్మణవేదము మొక్కును (యం యం బ్రాహ్మణం జానాతి, లభతేవా, తం తం)

౨. 'యావత్' పద మువపదముగాఁ గల 'జీవ' కు 'అమ్' ప్రత్యయము వచ్చును.

యావజ్జీవము చదువును (యావత్ జీవతి తావత్)

3. ద్వితీయాంత మువపదముగాఁ గల ధాతువునకుఁ ద్వార గమ్యమాన మగు చుండ 'అమ్' ప్రత్యయము వచ్చును. (లక్ష్యములందుఁ ద్వార కానరాదు.)

యష్టి+గ్రహ్+అమ్ = యష్టిగ్రాహము పోరాడిరి (యష్టిం గృహీత్వా) (చూ. సూ. ౧౬౧)

గోత్రమ+వృజ్+అమ్ = గోత్రము వర్జము వెడలిరి (గోత్రమం వర్జయిత్వా) (చూ. సూ. ౧౬౨)

४. ద్వితీయాంతమగు నామపద మువపదముగాఁ గల ఆ-దిశ, గ్రహ, ధాతువులకు 'అమ్' ప్రత్యయము వచ్చును.

నామ+ఆదిశ్+అమ్ = నామాదేశము పిలిచెను (నామ ఆదిశ్య)

,, గ్రహ్+ ,, = నామగ్రాహము ,, ( ,, గృహీత్వా)

౫. తృతీయాంత మువపదముగాఁ గల 'ఉపదంశ' కు 'అమ్' వచ్చును.

మూలకోపదంశము - భుజించును (మూలకేన ఉపదంశం కృత్వా) ముల్లంగిని నంజుచు భుజించెనని భావము.

౬. తృతీయాంతోపపదము గల హింసార్థక ధాతువునకు 'అమ్' వచ్చును.

దండ+తాడ్+అమ్ = దండతాడము గోవులను దోలెను (దండేన తాడయన్)

దండ+ఉపహన్+అమ్=దండోపఘాతము గోవులను దోలెను (దండేన ఘ్నన్) చూ. సూ. ౨౧౮

౭. తృతీయా సప్తమ్యంతోపపదములు గల ఉప - పీడ, రుధ, కృష, ధాతువులకు 'అమ్' ప్రత్యయము వచ్చును.

పార్శ్వోపపీడము (పార్శ్వయోః పార్శ్వాభ్యాంవా ఉపపీడయన్) నిద్రించెను.

వ్రజోపరోధము (వ్రజే వ్రజేన వా ఉపరుంధన్) గోవులను గట్టుచున్నాఁడు.

పాణ్యుపకర్షము (పాణౌ పాణినా వా ఉపకర్షన్) గ్రహించుచున్నాఁడు.

౮. సన్నికర్షము గమ్యమాన మగుచుండఁ దృతీయాసప్తమ్యంతము లుపపదముగాఁగల ధాతువునకు 'అమ్' ప్రత్యయము వచ్చును.

కేశగ్రాహము (కేశేషు గృహీత్వా) పోరాడుకొనిరి.

హస్తగ్రాహము (హస్తేన ,, ) నడుచుచుండెను.

౯. పంచమ్యంతోపపదముగల ధాతువునకు త్వర గమ్యమానమగుచుండ 'అమ్' వచ్చును.

శయ్యోత్థాయము (శయ్యాయాః ఉత్థాయ) పరుగిడెను (చూ. సూ. ౫౬)

శయనోత్థాయము భోజరాజతనయాసంఫుల్ల నేత్రాబ్జముల్ — శృంగార నైషధము

౧౦. ద్వితీయాంతమగు శరీరావయవ వాచక ముపపదముగాఁ గల ధాతువులకుఁ బీడ గమ్యమానమగుచుండ 'అమ్' ప్రత్యయము వచ్చును.

ఉరఃపీడము పోరాడిరి (కృత్స్నమురః పీడయంతః)

వక్షస్తాడము ,, ( ,, వక్షః తాడయంతః)

౧౧. అభూత తద్భావార్థమున (చ్వి ప్రత్యయార్థమున) స్వాద్వర్థవాచకము లుపపదముగాఁగల 'కృ' ధాతువునకు 'అమ్' ప్రత్యయము వచ్చును. ఉపపదమునకు మకారాగమమును వచ్చును (చూ. సూ. ౧౩౮.)

స్వాదు కృ - అమ్ = స్వాదుంకారము భుజించెను (అస్వాదుం స్వాదుం కృత్వా)

సంపన్న ,, - ,, = సంపన్నంకారము ,, ,, ,, )

లవణ ,, - ,, = లవణంకారము ,, ,, ,, )

సంపన్న లవణశబ్దములు స్వాదుపర్యాయములు,

(ఘ) ఉపపదసమాసము నిత్యసమాస మగుటవలన

కుంభస్యకారః, ఉదరేణ శయః, కురుషు చరః ఇత్యాది ప్రయోగము లుండవు.

## ౯. గతిసమాసము

(క) సంస్కృతమున నధోదర్శితములగు శబ్దములతో నాయా ధాతువుల క్త్వాంతావ్యయములు సమసించి ల్యబంతము లగును. అది గతిసమాస మనఁబడును. తత్సమమున ల్యబంత ప్రయోగములు లేవు. ఆధాతువుల కృదంతరూపము లుండును.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఊరీ | - కృ | - ఊరీకృత్వా | - ఊరీకృత్య | - ఊరీకారము, | ఊరీకృతి | మొ॥ |
| ఉరరీ | - ,, | - ఉరరీ ,, | - ఉరరీ ,, | - ఉరరీకారము, | ఉరరీకృతి | ,, |
| వషట్ | - ,, | - వషట్ ,, | - వషట్ ,, | - వషట్కారము, | వషట్కృతి | ,, |
| స్వాహా | - ,, | - స్వాహా ,, | - స్వాహా ,, | - స్వాహాకారము, | స్వాహాకృతి | ,, |
| ఆవిస్ | - ,, | - ఆవిష్ ,, | - ఆవిష్ ,, | - ఆవిష్కారము, | ఆవిష్కృతి | ,, |
| మధ్యే | - ,, | - మధ్యే ,, | - మధ్యే ,, | - మధ్యేకారము, | మధ్యేకృతి | ,, |
| పదే | - ,, | - పదే ,, | - పదే ,, | - పదేకారము, | పదేకృతి | ,, |
| నివచనే | - ,, | - నివచనే ,, | - నివచనే ,, | - నివచనేకారము, | నివచనేకృతి | ,, |
| ప్రాధ్వం | - ,, | - ప్రాధ్వం ,, | - ప్రాధ్వం ,, | - ప్రాధ్వంకారము, | ప్రాధ్వంకృతి | ,, |
| ఉరసి | - ,, | - ఉరసి ,, | - ఉరసి ,, | - ఉరసికారము, | ఉరసికృతి | ,, |
| మనసి | - ,, | - మనసి ,, | - మనసి ,, | - మనసికారము, | మనసికృతి | ,, |
| అర్థే | - ,, | - అర్థే ,, | - అర్థే ,, | - అర్థేకారము, | అర్థేకృతి (సార్థకము చేయుట) | ,, |
| వశే | - ,, | - వశే ,, | - వశే ,, | - వశేకారము, | వశేకృతి | ,, |
| అగ్నౌ | - ,, | - అగ్నౌ ,, | - అగ్నౌ ,, | - అగ్నౌకారము, | అగ్నౌకృతి | ,, |
| ఖాట్ | - ,, | - ఖాట్ ,, | - ఖాట్ ,, | - ఖాట్కారము, | ఖాట్కృతి | ,, |
| సత్ | - ,, | - సత్ ,, | - సత్ ,, | - సత్కారము, | సత్కృతి | ,, |
| అసత్ | - ,, | - అసత్ ,, | - అసత్ ,, | - అసత్కారము, | అసత్కృతి | ,, |
| కాత్ | - ,, | - కాత్ ,, | - కాత్ ,, | - కాత్కారము, | కాత్కృతి (అవమానించుట) | ,, |
| అలం | - ,, | - అలం ,, | - అలం ,, | - అలంకారము, | అలంకృతి | ,, |
| పురస్ | - ,, | - పురస్ ,, | - పురస్ ,, | - పురస్కారము, | పురస్కృతి | ,, |
| హస్తే | - ,, | - హస్తే ,, | - హస్తే ,, | - హస్తేకారము, | హస్తేకృతి (పెండ్లి) | |
| పాణౌ | - ,, | - పాణౌ ,, | - పాణౌ ,, | - పాణౌకారము, | పాణౌకృతి | ,, |
| తిరస్ | - ,, | - తిరస్ ,, | - తిరస్ ,, | - తిరస్కారము, | తిరస్కృతి | ,, |
| ,, | - ,, | - తిరోభూత్వా | - తిరోభూయ | - తిరోభావము, | తిరోభూతి | ,, |
| ,, | - ధా | - తిరోధత్వా | - తిరోధాయ | - తిరోధానము, | తిరోహితి | ,, |
| ప్రాదుస్ | - భూ | - ప్రాదుర్భూత్వా | - ప్రాదుర్భూయ | - ప్రాదుర్భావము, | ప్రాదుర్భూతి | ,, |
| ,, | - కృ | - ప్రాదుష్కృత్వా | - ప్రాదుష్కృత్య | - ప్రాదుష్కారము, | ప్రాదుష్కృతి | ,, |
| అస్తం | - గమ | - అస్తంగత్వా | - అస్తంగత్య | - అస్తంగమము, | అస్తంగతి | ,, |
| కణే | - హన | - కణేహత్వా | - కణేహత్య | - కణేఘాతము, | కణేహతి | ,, |

(ఖ) 'చ్వి' ప్రత్యయాంతమును గతిసమాసము. (చూ. సూ. ౪౧౧)

శుక్ల - కృ - శుక్లీకృత్య - శుక్లీకారము, శుక్లీకృతి మొ.
అంగ - ,, - అంగీకృత్య - అంగీకారము, అంగీకృతి మొ.
సాక్షాత్ ,, - సాక్షాత్కృత్య- సాక్షాత్కారము, సాక్షాత్కృతి మొ.
లవణం ,, - లవణం - లవణంకారము, లవణంకృతి మొ.
శీతం ,, - శీతంకృత్య - శీతంకారము, శీతంకృతి మొ. (అనాదరము సేయుట)
ఉష్ణం ,, - ఉష్ణం ,, - ఉష్ణంకారము, ఉష్ణంకృతి ,,
ఆర్ద్రిం ,, - ఆర్ద్రిం ,, - ఆర్ద్రింకారము, ఆర్ద్రింకృతి ,,
ఉదకం ,, - ఉదకం,, - ఉదకింకారము, ఉదకింకృతి ,,

తత్పురుష సమాసప్రకరణము సమాప్తము

---

## ౩. ద్వంద్వ సమాసము

౫౮౯. ఉభయపదార్థప్రధానము ద్వంద్వము.

(క) ఇతరేతరయోగ, సమాహార, ఏకశేషములందు ద్వంద్వము వచ్చును. ఇతరేతరయోగమునఁ బ్రత్యేకాన్వయము గలది.

'రామకృష్ణులు వచ్చిరి' ఇట 'వచ్చు' క్రియలోనికిఁ బ్రత్యేకముగా రామకృష్ణపదము లన్వయించును.

(ఖ) సముదాయాన్వయము గలది సమాహారద్వంద్వము.

పాణిపాదము కదలెను.

ఇట పాణిపాదరూపసముదాయము 'కదలు'తో నన్వయించును.

(గ) ఏకశేషమున సమాసగతమగు పదద్వయములో నొకటి శేషించును, అనఁగా నొకటి లోపించును.

హంసలు (హంసీచ హంసశ్చ = హంసౌ)

౫౯౦. సమాహారద్వంద్వము ఏకవచనమును నపుంసకమును నగును. అప్పుడు దీర్ఘాంతశబ్దము హ్రస్వ మగును.

సంజ్ఞాపరిభాషము (సంజ్ఞా చ పరిభాషా చ అనయో స్సమాహారః)

(క) విశేషించి సమాహారము చెప్పినచోట సమాహారముమాత్రమే వచ్చుననియును, నితరేతరయోగము రాదనియును, విశేషించి చెప్పనియెడల నుభయమును వచ్చుననియును దెలియవలెను. దీనినిఁబట్టి

సంజ్ఞాపరిభాషము (సమాహారద్వంద్వము)
సంజ్ఞాపరిభాషలు (సంజ్ఞాచ పరిభాషాచ - ఇతరేతరయోగము)

అని ద్వివిధసమాసములును నుండవచ్చును.

(ఖ) కానీ యీ క్రింది సమాసములం దితరేతరయోగము మాత్రమే వచ్చును. సమాహారము రాదు.

రామలక్ష్మణులు, ఆద్యవసానములు, ఋక్సామములు, వాఙ్మనసములు, శ్రద్ధామేధలు

సూ–౧. ద్వంద్వమున ఇకార, ఉకారాంత శబ్దములు పూర్వమునఁ బ్రయోగింపఁబడును.

హరిహరులు (హరిశ్చ హరశ్చ)
శంభు బ్రహ్మలు (శంభుశ్చ బ్రహ్మచ)

సూ–౨. అజాది, అదంత శబ్దముల ద్వంద్వమునందు అజాదిశబ్దములు ముందుఁ బ్రయోగింపఁబడును; బహుపదద్వంద్వమున నీనియమము లేదు.

అంధపంగువులు (అంధశ్చ పంగుశ్చ)
ఈశకృష్ణులు (ఈశశ్చ కృష్ణశ్చ)
అశ్వరథేంద్రులు ఇంద్రాశ్వరథములు

(క) విషయేంద్రియములు, గవాశ్వములు, శూద్రార్యులు, పిండాండములు, షంగ్వంధులు, దారార్థములు, శస్త్రాస్త్రములు మొదలగు నేతత్సూత్రవిరుద్ధ ప్రయోగములును గలవు.

సూ–౩. అల్పాచ్చులుగల పదమును ద్వంద్వమునఁ బూర్వమునఁ బ్రయోగింపవలెను.

శివకేశవులు, నలదమయంతులు

(క) అభ్యర్హితమును ముందు ప్రయోగింపవలయును.

రుక్మిణీకృష్ణులు, సీతారాములు, శృంగారవీరములు,
మాతాపితరులు, వధూవరులు

(ఖ) కానీ నరనారాయణులు మొదలగు విరుద్ధప్రయోగములును గలవు.

(గ) అభ్యర్హితత్వము వక్తృవివక్షాధీనము. కావున "నమోనమః శంకర పార్వతీభ్యాం" అనుచో 'శంకర' పదమే పూర్వమునఁ బ్రయుక్తము. ఇట్లే "శ్రీరామ సీతయోః"

సూ–౪. సమానాచ్చులు గల శబ్దములలో లఘ్వక్షరములు గల దానిని ముందు ప్రయోగింపవలయును.

(క) హ్రస్వాక్షరము లఘువు; దీర్ఘాక్షరమును, సంయోగపరకమగు నక్షరమును గురువు.

కుశకాశములు

(ఖ) దారజారులు; ఇట దారజార శబ్దములు సమానముగా దీర్ఘాచ్చులు గలవి. అట్టియెడ దేనినిఁ బూర్వమునఁ బ్రయోగింపవలె నన్న ప్రశ్న వచ్చుచున్నది. అట్టిచో 'దార' శబ్దమునే ముందు ప్రయోగింపవలయును. (దారజారౌ కర్తరి

ణేలుక్చ) అను వార్తికమున 'దారజారులు' అని కాత్యాయనుఁడు ప్రయోగించెను. మిఁగిలినయెడఁ బర్యాయమున రెండును బూర్వమునఁ బ్రయోగింప వచ్చును.

నీరక్షీరములు, క్షీరనీరములు మొ.

(గ) ద్వాదశ, పంచదశ. (చూ. సూ. ౫౬౧ చ.)

౫౯౫. కులవిశేషవాచకములు యథాక్రమముగాఁ బ్రయోగింపఁబడును.

బ్రాహ్మణ, క్షత్త్రియ, విట్ఛూద్రులు

౫౯౬. భ్రాతృవిశేషవాచక పదద్వంద్వమున జ్యేష్ఠవాచకము ముందు ప్రయోగింపఁబడును.

యుధిష్ఠిర, భీమార్జున, నకుల, సహదేవులు

(క) పాండుధృతరాష్ట్రులని విరుద్ధ ప్రయోగమును గలదు.

౫౯౭. ధర్మాది శబ్దము లనియతముగాఁ బూర్వోత్తరములందుఁ బ్రయోగింప వచ్చును.

అర్థ ధర్మములు – ధర్మార్థములు

అర్థ శబ్దములు – శబ్దార్థములు

అర్థకామములు – కామార్థములు

ఆద్యంతములు – అంతాదులు

గుణవృద్ధులు – వృద్ధిగుణములు

భీమసేనార్జునులు – అర్జున భీమసేనులు

అర్క చంద్రులు – చంద్రార్కులు

ఉంఛ శిలములు – శిలోంఛములు

రాహుచంద్రులు – చంద్రరాహువులు

గ్రీష్మవసంతములు – వసంతగ్రీష్మములు

చంద్రాదిత్యులు – ఆదిత్యచంద్రులు

హితాహితములు – అహితహితములు (అహితహితవిచారశూన్యబుద్ధేః)

తపశ్శ్రుతములు – శ్రుతతపస్సులు

పుణ్యపాపములు – పాపపుణ్యములు

౫౯౮. ద్వంద్వమున 'పతి' శబ్దపరకమగు 'జాయా' శబ్దమునకు జం, దం, ఆదేశములు వికల్పముగా వచ్చును.

జాయా – పతి = జంపతీ, దంపతీ, జాయాపతీ (జంపతులు, దంపతులు, జాయాపతులు)

(క) తత్సమభాషలో బహువచనాంతముగానే యుంట యుక్తమైనను కాశీఖండమున "కోకదంపతికి దృక్కూలశిఖలు" అని ఏకవచనమే ప్రయుక్తమై యున్నది.

౫౯౯. ప్రాణ్యంగములకును, సేనాంగములకును, తూర్యాంగములకును, సమాహారమును, ఏకవచనమును వచ్చును. (చూ. సూ. ౫౯౦)

ప్రాణ్యంగములు:– పాణిపాదము (పాణీచ పాదౌచ ఏతేషాం సమాహారః)

సేనాంగములు:– రథికాశ్వారోహము (రథికాశ్చ అశ్వారోహాశ్చ ఏతేషాం ,, )

తూర్యాంగములు:– మార్దంగికపాణవికము (మార్దంగికాశ్చ పాణవికాశ్చ ఏతేషాం")

(క) ఇందు సేనాంగములు బహువచనమునం దున్నపుడే సమాహారము వచ్చును. కానిచో నితరేతరద్వంద్వమే వచ్చును.. ఇతరేతరద్వంద్వ మాంధ్రభావలో బహువచనముగా నుండును.

రథికాశ్వారోహా (సంస్కృతము)
రథికాశ్వారోహులు (రథికశ్చ అశ్వారోహాశ్చ) ఆంధ్రము.

(ఖ) ప్రాణ్యంగములును, దూర్యాంగములును ఏకవచనమున నున్నను సమాహారమును జెప్పవలయును.

పాణిపాదము (పాణిశ్చ పాదశ్చ అనయో స్సమాహారః)
మార్దంగిక పాణవికము (మార్దంగికశ్చ పాణవికశ్చ అనయో స్సమాహారః)

(గ) "శ్రీవాణీగిరిజాశ్చిరాయ దధతో వక్షోముఖాంగేషు యే" అనుచో వక్షోముఖాంగపదములు ప్రాణ్యంగము లగుటవలన నేకవచనములో నుండవలసియున్నను నిట బహువచనములో నున్నవి. ఇది చింత్యము.

౬౦౧. ప్రకృతి విరోధముగల జంతువాచకములకు సమాహారమును, ఏకవచనమును వచ్చును.

గోవ్యాఘ్రము (గవాం వ్యాఘ్రాణాంచ సమాహారః)
సర్పనకులము (సర్పాణాం నకులానాంచ ,, )
కాకోలూకము (కాకానాం ఉలూకానాంచ ,, )

౬౦౧. గవాశ్వ, ప్రభృతులకు సమాహారమును, ఏకవచనమును వచ్చును.

గవాశ్వము (గవాం అశ్వానాంచ సమాహారః)
ఉష్ట్రఖరము (ఉష్ట్రాణాం ఖరాణాంచ ,,
పుత్రపౌత్రము (పుత్రాణాం పౌత్రాణాంచ ,,
స్త్రీకుమారము (స్త్రియాం కుమారాణాంచ ,,
అజావికము (అజానాం అవీనాంచ ,,
భాగవతీభాగవతము (భాగవతీనాం భాగవతానాంచ ,, )
తృణకాష్ఠము (తృణానాం కాష్ఠానాంచ ,, )
బాలవృద్ధము (బాలానాం వృద్ధానాంచ ,, )
కుటీకుటము (కుటీనాం కుటానాంచ ,, )
దాసీదాసము (దాసీనాం దాసానాంచ ,,
మూత్రపురీషము (మూత్రస్య పురీషస్యచ అనయోః ,,
మాంసశోణితము (మాంసస్య శోణితస్యచ ,,

(క) 'దాసదాసీ'జనము అనియుఁ బ్రయోగము గలదు.

(ఖ) 'గవాశ్వ'మను రూపమే సమాహారమునను, ఏకవచనమునను నుండును. రూపాంతరమగు 'గోఽశ్వ'పదము సమాహారమునను ఇతరేతర ద్వంద్వమునను ఉండవచ్చును. గోఽశ్వము; గోఽశ్వములు.

౬౦౨. క్షుద్రజంతువాచకములకు సమాహారమును, ఏకవచనమును వచ్చును. నకుల ప్రభృతిజంతువులు క్షుద్రజంతువులు

యూకాలిక్షము (యూకాశ్చ అలిక్షాశ్చ ఏతాసాం సమాహారః)
కృమికీటము (కృమయశ్చ కీటాశ్చ ఏతేషాం ,,

(క) 'ఆయుషః కృమికీటానా మలంకరణ మల్పతా' అనునది అసాధువు.

౬౦౩. బహుత్వబోధకములైన వృక్షవిశేషవాచకములకును, ధాన్యవిశేషవాచకముల కును, తృణవిశేషవాచకములకును, మృగవిశేషవాచకములకును, పశువిశేష వాచకములకును, పక్షివిశేషవాచకములకును, ఫలవిశేషవాచకములకును వికల్ప ముగా సమాహారమును, నేకవచనమును వచ్చును.

| | | | |
|---|---|---|---|
| ప్లక్షన్యగ్రోధము | - | ప్లక్షన్యగ్రోధములు | (వృక్షవిశేషములు) |
| వ్రీహియవము | - | వ్రీహియవములు | (ధాన్యవిశేషములు) |
| కుశకాశము | - | కుశకాశములు | (తృణవిశేషములు) |
| రురుపృషతము | - | రురుపృషతములు | (మృగవిశేషములు) |
| గోమహిషము | - | గోమహిషములు | (పశువిశేషములు) |
| శుకపికము | - | శుకపికములు | (పక్షివిశేషములు) |
| బదరామలకము | - | బదరామలకములు | (ఫలవిశేషములు) |

(క) బహుత్వము బోధ్యము గానపుడు ఏకవచనము రాదు.

బదరామలకము (బదరంచ ఆమలకంచ)
గోమహిషములు (గావశ్చ మహిషశ్చ)

(ఖ) మృగములన నారణ్యకజంతువు లనియును, బశువు లన గ్రామమునఁ బెంపఁబడు జంతువు లనియును నర్థము.

౬౦౪. పరస్పర విరుద్ధములగు నద్రవ్యవాచకములకు వికల్పముగా సమాహారమును, ఏకవచనమును వచ్చును.

| | | | |
|---|---|---|---|
| శీతోష్ణము | - | శీతోష్ణములు | (శీత, ఉష్ణశబ్దములు విశేష్యములు) |
| సుఖదుఃఖము | - | సుఖదుఃఖములు | |
| కామవైరాగ్యము | - | కామవైరాగ్యములు | |
| పూర్వాపరము | - | పూర్వాపరములు | |
| పరాపరము | - | పరాపరములు | (దూరసామీప్యములు) |
| పరావరము | - | పరావరములు | ,, |
| అధరోత్తరము | - | అధరోత్తరములు | |

(క) పరస్పరవిరుద్ధమన నొక్కెడ రెండును గలిసియుండని ధర్మములు.

(ఖ) 'పర'శబ్దముగూడ 'అపర'శబ్దార్థమున వ్యవహరింపఁబడును. కావునఁ బూర్వ శబ్దమునకుఁ బ్రతిద్వంద్విగా 'అపర'శబ్దమును వాడినట్లే పరశబ్దమును వాడ వచ్చును. అట్టిచో పూర్వపరము, పూర్వపరములు అనియును వ్యవహరింప వచ్చును.

౬౦౫. 'ఋ'కారాంత పదములయొక్క ద్వంద్వమునందుఁ బూర్వ 'ఋ'కారాంతమునకు 'ఆ'కారమంతాదేశమగును.

హోతృ+పోతృ = హోతాపోతలు
మాతృ ,, పితృ = మాతాపితలు

(క) పుత్రశబ్దము పరమైనపుడును 'ఆ'కారమంతాదేశమగును.

మాతాపుత్రులు, (మాతాపుత్రవిరోధాయ హిరణ్యాయ నమోనమః)
పితాపుత్రులు

పుత్రశబ్దమేకాక 'పుత్ర' శబ్దార్థకపదములు (ఆత్మజ, మొ.) పరమైనను 'ఋ' కారాంతశబ్దములకు 'ఆ' కారాదేశము వచ్చునని యొకఁడు చెప్పెనని దుహితాత్మజా (దుహితృ+ఆత్మజ) అని ముగ్ధబోధవ్యాకరణమునఁ గలదు. 'మాతాశిశువులు' అనునది దీనినిఁబట్టి సాధువే యగును.

(ఖ) ఇందలి పూర్వోత్తరపదములు విద్యాసంబంధముగానీ యోనిసంబంధముగానీ కలిగియుండవలయును.

హోతాపోతలు (విద్యాసంబంధముగలవారు)
పితాపుత్రులు (యోని సంబంధము ,, )

'ఆ' కారాదేశము రాని ప్రయోగమును గలదు. "శిష్యాచార్యతయా తథైవ పితృపుత్రాద్యాత్మనా భేదతః". దక్షిణామూర్తిస్తోత్రము.

౬౦౬. సుప్రసిద్ధసాహచర్యముగల దేవతాద్వంద్వమందుఁ బూర్వపదమునకు 'ఆ'కారమంతాదేశ మగును.

సూర్యాచంద్రమసులు, మిత్రావరుణులు; ఇంద్రాసోములు, ఇంద్రాపూషులు, ఇంద్రాబృహస్పతులు

(క) వాయుశబ్ద ప్రయోగమున 'ఆ' కారాదేశము రాదు.

వాయ్వగ్నులు, అగ్నివాయువులు

(ఖ) సుప్రసిద్ధసాహచర్య మనుటచే బ్రహ్మప్రజాపతులు మొదలగు నప్రసిద్ధసాహచర్యము గలవానికి 'ఆ' కారాదేశము రాదు.

(గ) అగ్ని శబ్దమునకు సోమ, వరుణ, శబ్దములు పరమైనచో దీర్ఘమును, సోమశబ్ద సకారమునకు షత్వమును వచ్చును. 'విష్ణు' శబ్దము పరమగుచో 'ఇ' కారమునకు 'ఆ' కారాదేశము వచ్చును.

అగ్నీషోములు, అగ్నీవరుణులు, అగ్నావిష్ణులు

(ఘ) 'దివ్' శబ్దమునకు దేవతావాచకము పరమగునేని 'ద్యావా' ఆదేశము వచ్చును.

ద్యావాభూములు, ద్యావాక్షమలు

(ఙ) పృథివీశబ్దము పరమగునేని 'దివ్' శబ్దమునకు వికల్పముగా 'దివస్' ఆదేశమగును; 'దివస్' యొక్క 'స' కారమున కిట విసర్గము రాదు. పక్షమునఁబై సూత్రముచే 'ద్యావా' ఆదేశము.

దివస్పృథువులు, ద్యావాపృథువులు

(చ) 'ఉషస్' శబ్దమునకు దేవతావాచకము పరమగునేని 'ఉషాసా' ఆదేశము వచ్చును.

ఉషాసాసూర్యులు

(ఛ) అదేవతావాచకములకును గొన్నియెడలఁ బూర్వపదదీర్ఘము వచ్చును.

ఇధ్మ - బర్హిస్ = ఇధ్మాబర్హిస్సులు
ఇష్ట - పూర్త = ఇష్టాపూర్తములు

(జ) 'కుశ' శబ్దమునకు 'లవ' శబ్దము పరమగుచో 'శ' కారముయొక్క 'అ' కారము 'ఈ' కార మగునని ముగ్ధబోధవ్యాకరణము దెలుపుచున్నది.

కుశ + లవ = కుశీలవులు

౬౦౭. చ్, జ్, ద్, ష్, హ్, వర్ణాంత సమాహార ద్వంద్వమునకు 'అ'కారాంతాగమ మగును.

వాక్త్వచము, త్వక్స్రజము, శమీదృషదము, వాక్త్విషము, ఛత్రోపానహము.

## ఏకశేషము

౬౦౮. సరూపములగు పదముల ద్వంద్వమున నొక్కటి మాత్రము మిగులును. మిగిలినవి లోపించును.

రామశ్చ రామశ్చ రామశ్చ రామాః (రాములు)

(క) కొందఱు 'అగ్రహార' పదమున కిట్లు వ్యుత్పత్తినిఁ జెప్పుదురు. "హరస్య అయం (ఆలయః) హారః; హరేరయం (ఆలయః) హారః; హారశ్చ హారశ్చ హారౌ (దీనిచే నేకశేషము) అగ్రయోః (గ్రామస్య) హారౌ యస్య సః అగ్రహారః అనఁగా దేని యగ్రములందు శివాలయ, విష్ణ్వాలయము లుండునో యట్టి గ్రామము అగ్రహారము.

౬౦౯. లింగమాత్ర వైరూప్యముగల శబ్దములలో స్త్రీలింగశబ్దము లోపించును.

హంసీచ, హంసశ్చ - హంసౌ = హంసలు

(క) తరుణీ తరుణులు, సోదరీ సోదరులు, విటీ విటులు, నాయికా నాయకులు, దాసీదాసము, రమణీ రమణులు మొదలగునవి వ్యవహారమునఁ గలవు. ఇట మధ్యమపదలోపిసమాసమును జెప్పుకొని సమాధాన పఱచుకొనవలయును.

తరుణీ సహితాః తరుణాః; సోదరీ సహితాః సోదరాః మొ.

౬౧౦. రుద్రాదులం దేకశేషము చింత్యము.

రుద్రాశ్చ రుద్రాణీచ = రుద్రరుద్రాణులు (రుద్రౌ అనఁగూడదు)
శివశ్చ శివానీచ = శివశివానులు (శివౌ ,,
శర్వశ్చ శర్వాణీచ = శర్వశర్వాణులు (శర్వౌ ,,
ఇంద్రశ్చ ఇంద్రాణీచ = ఇంద్రేంద్రాణులు (ఇంద్రౌ ,,

౬౧౧. స్వస్రాదులు యథాప్రయు క్తముగ గ్రాహ్యములు.

స్వసృ+భ్రాతృ = భ్రాతరౌ = భ్రాతలు
దుహితృ-పుత్ర = పుత్రౌ = పుత్రులు
మాతృ - పితృ = పితరౌ; మాతాపితరౌ = పితరులు, మాతాపితలు
శ్వశ్రూ- శ్వశుర= శ్వశురౌ; శ్వశ్రూశ్వశురౌ = శ్వశురులు, శ్వశ్రూశ్వశురులు

ద్వంద్వసమాస ప్రకరణము సమాప్తము

---

## ౪. బహువ్రీహి సమాసప్రకరణము

౬౧౨. అన్యపదార్థ ప్రధానము బహువ్రీహి.

పీతాంబరుఁడు (పీతం అంబరం యస్య సః)
మహాబాహువు (మహాన్ బాహుః యస్య సః)

(క) బహువ్రీహి సమాసము సమానాధికరణమనియు, వ్యధికరణ మనియును నిఱు దెఱఁగులు.

(ఖ) సమానాధికరణ మన సమాసపూర్వోత్తర పదములు రెండును విగ్రహవాక్యమున నేకవిభక్తి గలిగియుండును.

మహాన్ - బాహుః యస్య సః (ఇట మహాన్, బాహుః అనుపదద్వయమును నేకవిభక్తియందున్నది.)

(గ) వ్యధికరణ మన సమాసపూర్వోత్తరపదములు రెండును విగ్రహవాక్యమున భిన్నవిభక్తికములై యుండును.

చక్రపాణిః-చక్రం పాణౌ యస్య సః (ఇట చక్రం పాణౌ పదములు భిన్నవిభక్తికములు. ఇట్లే జలప్రాయము (జలస్య ప్రాయః ప్రాచుర్యం యస్మిన్ తత్) మొ.

(ఘ) సమానాధికరణ బహువ్రీహి యాఱువిధములు.

| | | |
|---|---|---|
| ప్రాప్తానందుఁడు | (ప్రాప్తః ఆనందః యం సః) | ద్వితీయాబహువ్రీహి |
| ఊఢరథుఁడు | (ఊఢః రథః యేన సః) | తృతీయా ,, |
| దత్తాస్త్రుఁడు | (దత్తం అస్త్రం యస్మై సః) | చతుర్థీ ,, |
| విజనము | (విగతాః జనాః యస్మాత్ సః) | పంచమీ ,, |
| పీతాంబరుఁడు | (పీతం అంబరం యస్య సః) | ష.ష్ఠీ ,, |
| వీరపురుషము | (గ్రామము) వీరాః పురుషాః యస్మిన్ సః) | సప్తమీ ,, |

(ఙ) కర్మధారయ భ్రాంతిని గలిగించు బహువ్రీహినిఁ బ్రయోగింపరాదని వామనుఁడు దీని నుదాహరించెను.

కలరవము (కలః రవః యస్య సః)

ఇట కలమైన రవముని కర్మధారయభ్రాంతి కలుగుచున్నది.

కానీ 'పారావతః కలరవః' అని కలరవపదము బహువ్రీహిగానే 'పావురము' అనునర్థమునఁ బ్రయోగింపఁబడినది (అమరకోశము)

౬౧౩. గోశబ్దాంత బహువ్రీహియొక్క 'ఓ'కారమునకు 'ఉ' ఆదేశము వచ్చును. ఇటఁ బూర్వపదమునకు ౫౩౭ సూత్రముచేఁ బుంవద్భావము.

చిత్రాః గావః యస్య సః - చిత్రగువు
సుందరీ భార్యా ,, - సుందరభార్యుఁడు (చూ. సూ. ౫౩౭)

(క) భాషిత పుంస్కముగాని పూర్వపదము గల బహువ్రీహి కుదాహరణము.

గంగా భార్యా యస్య సః - గంగాభార్యుఁడు (చూ. సూ. ౫౩౭)

(ఖ) భాషిత పుంస్కమైనను ౫౧౪ సూత్రము చేతను దదంతర్భాగ ము.గు (క) సూత్రము చేతను విధింపఁబడిన 'ఊ' (ఊఙ్) ప్రత్యయాంతములకును హ్రస్వము రాదు. 'పంగూ' శబ్దమునకును హ్రస్వము రాదు.

వామోరూ భార్యా యస్య సః - వామోరూభార్యుఁడు
రంభోరూ ,, ,, - రంభోరూభార్యుఁడు
పంగూ ,, ,, - పంగూభార్యుఁడు

(గ) 'దక్షిణామూర్తి' యనుచో 'దక్షిణా'పద మవ్యయముగానఁ, బుంవద్భావ ప్రసక్తి లేదు.

౬౧౪. బహువ్రీహి సమాసమందుఁ బూర్వపదములైన భాషిత పుంస్కములగు ఆ, ఈ, కారాంత స్త్రీలింగములకుఁ, ప్రియా, మనోజ్ఞా, కల్యాణీ, సుభగా, సచివా, స్వసృ, కాంతా, క్షాంతా, సమా, చపలా, దుహితృ, వామా, తనయా, భక్తి శబ్దములు పరమగునేని పుంవద్భావము రాదు.

కల్యాణీ - ప్రియా యస్య సః = కల్యాణీప్రియుఁడు (కల్యాణవతియగు ప్రియురాలు గలవాఁడు)
రజకా - ,, ,, ,, = రజకాప్రియుఁడు
దృఢా - భక్తి ,, ,, = దృఢాభక్తి (దృఢం భక్తిః యస్య సః 'దృఢభక్తి' అని యగును.)
వృతా - కల్యాణీ = వృతాకల్యాణీకుఁడు (వరింపఁబడిన కల్యాణిగలవాఁడు)
లబ్ధా - సుభగా = లబ్ధాసుభగుఁడు (అదృష్టవతి భార్యగాలభించినవాఁడు)
ప్రియా - సచివా = ప్రియాసచివుఁడు (ప్రియురాలు మంత్రిణిగాఁ గలవాఁడు)
కల్యాణీ - స్వసృ = కల్యాణీ స్వసృకుఁడు (కల్యాణియగు సోదరి గలవాఁడు)
శ్లిష్టా - కాంతా = శ్లిష్టాకాంతుఁడు (కౌఁగిలించుకొన్న కాంతగలవాఁడు)
ప్రియా - క్షాంతా = ప్రియాక్షాంతుఁడు (క్షాంత = భూమి (ప్రియురాలుగాఁ గలవాఁడు)
దర్శనీయా - సమా = దర్శనీయాసముఁడు (దర్శనీయయగు (తనకు) సమురాలు గలవాఁడు)
ప్రియా - చపలా = ప్రియాచపలుఁడు (ప్రియురాలైన చపలురాలు గలవాఁడు)
కల్యాణీ - దుహితృ = కల్యాణీ దుహితృకుఁడు (కల్యాణియగు దుహిత గలవాఁడు)
ప్రియా - వామా = ప్రియావాముఁడు (ప్రియురాలగు వెంకపెండ్లాము గలవాఁడు)
చండీ - తనయా = చండీతనయుఁడు (చండవృత్తియగు తనయగలవాఁడు)
హృతా - మనోజ్ఞా = హృతామనోజ్ఞుఁడు
రజకా - ,, = రజకామనోజ్ఞుఁడు

(క) శ్లిష్టప్రియుఁడు (శ్లిష్టా ప్రియా యేన సః) శ్లిష్టకాంతుఁడు (శ్లిష్టా కాంతా యేన సః) మొదలగునవి యసాధువులు. ఈ సూత్రముచే పుంవద్భావము రాదుగాన శ్లిష్టాప్రియుఁడు, శ్లిష్టాకాంతుఁడు అనియే యుండవలయును.

౮౧౫. సమానాధికరణ బహువ్రీహియందుఁ బూరణ ప్రత్యయాంత పూర్వపదమునకును, 'ఈ' కారాంత ప్రాణ్యంగవాచక పూర్వపదమునకును, జాతివాచక పూర్వపదమునకును, 'క' కారోపధగల పూర్వపదమునకును బుంవద్భావము రాదు.

తృతీయా - ప్రకృతిః యస్య సః = తృతీయాప్రకృతి (తృతీయా ప్రకృతిః షండః అని అమర కోశము)

పంచమీ - భార్యా యస్య సః = పంచమీ భార్యుఁడు
సుకేశీ ,, ,, = సుకేశీ ,,
శూద్రా ,, ,, = శూద్రా ,,
రసికా ,, ,, = రసికా ,,
పాచికా ,, ,, = పాచికా ,,

(క) కకారోపధ గలవనఁగా తద్ధిత మత్వర్థీయ 'ఇక' ప్రత్యయాంతములును, కృత్ప్రత్యయమైన 'అక' ప్రత్యయాంతములును మాత్రమే గ్రాహ్యములు. కావునఁ దద్భిన్నకకారోపధములకుఁ బుంవద్భావము వచ్చును.

పాకభార్యుఁడు (పాకా (బాలికా) భార్యా యస్య సః)

(ఖ) అకేశభార్యుఁడు (అకేశా భార్యా యస్య సః) నఞ్ పూర్వక కేశశబ్దమునకు ౪౯౧ సూత్రముచే 'ఆ' ప్రత్యయము వచ్చును. 'ఈ' కారాంత ప్రాణ్యంగ వాచకములకే పుంవద్భావ నిషేధము. కావున నిటఁ బుంవద్భావము రావచ్చును.

౮౧౬. వ్యధికరణ బహువ్రీహి షష్ఠీసప్తమీవిభక్తులందుమాత్రమే యుండును.

(క) 'సత్య' శబ్దమునకు 'కామ' శబ్దము పరమగుచో 'మ' కారమంతాగమము గావచ్చునని గణరత్నమహోదధి

సత్యంకాముఁడు (సత్యేకామః అస్య అస్తీతి)

౮౧౭. వ్యధికరణబహువ్రీహియందుఁ బూర్వపదమైన సప్తమ్యంతమునకుఁ బరమైన 'స్థ' ప్రభృతి శబ్దములు లోపించును.

కంఠేస్థః కాలః యస్య సః - కంఠేకాలుఁడు

ఇట ౮౧౫ సూత్రముచే 'కంఠే' అను సప్తమ్యంత ముపపదముగాఁగల 'స్థా' ధాతువుయొక్క 'ఆ' కారమునకు 'అ' కారమును, ౫౮౮ (జ) సూత్రముచే 'కంఠే' శబ్దమునకు విభక్త్యలోపమునువచ్చును. కాన నిట 'కంఠేస్థ' అనునది సమస్త

పదము అందలి 'స్థ' శబ్దము లోపించును. 'మర్యాదాస్థుఁడు' అనవలయును. మర్యాదస్థుఁడు అనుచో హ్రస్వము రాదు (మర్యాదాస్థుఁడు అనుదానికిఁ దద్భవముగా 'మరియాదస్తుఁడు' అని యుండవచ్చును.)

(క) వ్యధికరణబహువ్రీహియందుఁ బూర్వపదమైన ఉపమానపదమునకు, ఉత్తరపదమైన యుపమేయపదము పరమైనపుడు పూర్వపదమగు నుపమానపదమునకును ఉపమావాచకమునకును లోపము వచ్చును.

మృగనేత్రా (మృగస్య నేత్రే ఇవ నేత్రే యస్యాః సా)

(ఖ) సమానాధికరణ బహువ్రీహియం దుపమానపదమునకుఁ బరమైన ఉపమానవాచకమునకు లోపము వచ్చును.

చంద్రముఖీ (చంద్రసదృశం ముఖం యస్యాః సా)

(గ) వ్యధికరణబహువ్రీహియందు షష్ఠ్యంతమునకుఁ బరమైన సంఘాత, వికార శబ్దములకు లోపము వచ్చును.

కేశానాం(సంఘాతః) చూడా యస్య సః కేశచూడుఁడు

స్వర్ణస్య (వికారం) అలంకారః ,, స్వర్ణాలంకారుఁడు

ఘ) అస్తిక్షీరాదులు బహువ్రీహిసమాసములు.

అస్తిక్షీరా (అస్తి క్షీరం యస్యాః సా )

నాస్తిక్షీరా (నాస్తి ,, )

(క) 'అస్తి' 'నాస్తి' ఇవి యవ్యయములు.

౬౧౮. బహువ్రీహి సమాసమున నఞ్ శబ్దస్థానమున వచ్చిన అ, అ ఆదేశములును, ప్రాదులును, అవ్యయములును, క్రియావిశేషణసహితములై సుబంతములతోఁ సమసించును. క్రియావిశేషణములు వికల్పముగా లోపించును.

అపుత్రుఁడు అ(విద్యమానః) పుత్రః యస్య సః)
అవిద్యమాన పుత్రుఁడు ,, ,,
ప్రపర్ణము (ప్ర(పతితాని)పర్ణాని యస్య సః)
ప్రపతితపర్ణము ,, ,,
నిర్ఘృణుఁడు (నిర్(గతా) ఘృణా ,, ) (చూ. సూ. ౫౭౩)
నిర్గతఘృణుఁడు ,, ,, ,, ,, ) ,,
నిర్ధనుఁడు (నిర్(గతం)ధనం యస్య సః
నిర్గతధనుఁడు ,, ,, ,,
నిధనుఁడు (నితరాం) గతం ,, ,,
"అహో ! నిధనతా సర్వాపదా మాస్పదం" మృచ్ఛకటికము
నిర్మముఁడు (చూ. సూ. ౫౭౮)
ఇట 'మమ యనఁగా లక్షణచే మమత్వమని యర్థము. ఇది విభక్తి ప్రతిరూప కావ్యయము.
ఉత్కంఠుఁడు (ఉద్(గతః) కంఠః యస్య సః)
ఉద్గతకంఠుఁడు ,, ,,

అభిరూపుఁడు (అభి(మతం) రూపం యస్య సః)
అభిమతరూపుఁడు ,, ,, ,,
పర్యశ్రువు (పరి(వృతాని అశ్రూణి యస్య సః)
పరివృతాశ్రువు ,, ,, ,, ,,
ఉద్వేలము (ఉత్క్రాంతా వేలా యేన సః)
ఉత్క్రాంతవేలము ( ,, )
విజీవితుఁడు (వి(గతం) జీవితం యస్య సః)
విగత జీవితుఁడు ( ,, ,, ,, )
సుభిక్షము (సులభా భిక్షా యస్మిన్ కాలే దేశే వా)
దుర్భిక్షము (దుర్లభా ,, ,,
ఉద్దామము (ఉచ్ఛిన్నా దామా యేన)
ఉచ్ఛిన్నదామము ,, ,,
ఉచ్ఛృంఖలము (ఉచ్ఛిన్నా శృంఖలా యేన)
ఉచ్ఛిన్న శృంఖలము ,, ,,
విశృంఖలము (వి(ఛిన్నా) శృంఖలా యస్య సః)
విచ్ఛిన్న శృంఖలము ( ,, ,, ,, )
అధిజ్యము (అధి(ష్ఠితా) జ్యా యస్య సః)
అధిష్ఠితజ్యము ,, ,, ,,
ఉచ్చైర్ముఖుఁడు (ఉచ్చైర్గతం) ముఖం యస్య సః)
ఉచ్చైర్గతముఖుఁడు ,, ,, ,,
నిర్నిమిత్తము, నిర్నిరోధము, నిర్నిద్రము, మొదలగుచోట్ల నిర్ణిమిత్తము, నిర్ణిరోధము, నిర్ణిద్రము అని ణత్వాదేశము అసాధువు.

(క) సుభిక్ష, దుర్భిక్ష పదములు బహువ్రీహిసమాసములుగాఁ గాక 'సుభిక్షం, దుర్భిక్షం' అని నపుంసకములుగాఁ గూడ నర్థానిర్దిష్టార్థమున వ్యవహారమున నున్నవి.

సుభిక్షము = పంటలసమృద్ధి
దుర్భిక్షము = కఱవు

౬౯౯. బహువ్రీహి సమాసమందు 'సహ' కు 'స' భావము వికల్పముగా వచ్చును.

సపుత్రుఁడు (పుత్రేణ సహ)
సహపుత్రుఁడు ,,
సభార్యుఁడు (భార్యయా సహ) (చూ. సూ. ౫౩౩)
సహభార్యుఁడు ,,
సనాథుఁడు (సనాథా వయః)
సహనాథుఁడు
సాంతము
సహాంతము

(క) ఇటఁ దుల్యయోగము ప్రాయికము.

సకర్మకము (విద్యమానకర్మకము ఇటఁ దుల్యయోగము లేదు.)
సలోమకము(విద్యమాన లోమకము ,,

(ఖ) ఆశీరర్థమున 'సహ' శబ్దమునకు 'స' భావము రాదు.

సహపుత్రుడును, సహామాత్యుడు నగు రాజున కు మేలయ్యెడును.

(ఇట సపుత్రుడు, సామాత్యుడని యుండరాదు.)

(గ) అవ్యయీభావమునందును 'సహ' కు 'స' ఆదేశము వచ్చును. దీనికిని దానికిని గల భేదమేమన అవ్యయీభావము అవ్యయము; కాన క్రియావిశేషణమై క్రియలోని కన్వయించును. బహువ్రీహి విశేషణవాచకమై విశేష్యము లోని కన్వయించును.

అతడు సకుటుంబముగా వచ్చెను. (క్రియావిశేషణము)

అతడు సకుటుంబుడై వచ్చెను. (బహువ్రీహి)

౬౨౦. 'ధనుస్' శబ్దాంత బహువ్రీహియందు 'ధనుస్' శబ్దమునకు 'ధన్వన్' ఆదేశము వచ్చును.

శార్ఙ్గధన్వన్ (శార్ఙ్గం ధనుః యస్య సః)

అధిజ్యధన్వన్ (అధిజ్యం ,, ,, )

౬౨౧. బహువ్రీహియందు ప్ర, సం, పూర్వక 'జాను' శబ్దమునకు 'జ్ఞు' ఆదేశ మగును.

ప్రజ్ఞువు (ప్ర (గతే) జానునీ యస్య సః)

సంజ్ఞువు (సం (గతే) ,, ,, )

(క) 'ఊర్ధ్వ' శబ్దపూర్వకమునకు వికల్పము.

ఊర్ధ్వజ్ఞువు, ఊర్ధ్వజానువు

౬౨౨. బహువ్రీహిసమాసమందు సక్థిన్, అక్షిన్, ద్వి, త్రి, పూర్వక మూర్ధన్ శబ్దముల ఇన్, అన్ లకు అ (షచ్) కార మంతాదేశ మగును.

దీర్ఘసక్థుడు (దీర్ఘే సక్థినీ యస్య సః)

జలజాక్షుడు (జలజే ఇవ అక్షిణీ యస్య సః)

ద్విమూర్ధుడు (ద్వే మూర్ధనీ యస్య సః)

త్రిమూర్ధుడు (త్రీణి మూర్ధాని ,, )

౬౨౩. ప్రాదులకు బరమైన 'నాసికా' శబ్దమునకు 'నస' ఆదేశ మగును.

ఉన్నసుడు (ఉద్గతా, నాసికా యస్య సః)

ప్రణసుడు (ప్రగతా ,, ,, )

(క) ప్ర, పరి, పరా, నిర్ వీనికి బరమైన 'నస' యొక్క నకారమునకు ణత్వము వచ్చును.

ప్రణసుడు, నిర్ణసుడు మొ.

'నిర్ణాసా కులనాసికా' అను మృచ్ఛకటిక ప్రయోగము చింత్యము.

(ఖ) 'వి' పూర్వక 'నాసికా' శబ్దమునకు గ్ర, ఖ్య ఆదేశములు పర్యాయమున వచ్చును.

విగ్రుఁడు (వి (గతా) నాసికా యస్య సః)

విఖ్యుఁడు ,, ,, ,,

౬౨౮. 'సు' శబ్దమునకుఁ బరమైన 'దంత' శబ్దమునకు బహువ్రీహి యందు 'దత్' ఆదేశ మగును.

సుదత్ (శోభనాః దంతాః యస్య సః)

౬౨౯. సు, దుస్, శబ్దములకుఁ బరమైన 'హృదయ' శబ్దమునకుఁ గ్రమముగా మిత్రామిత్రార్థములందు 'హృత్' ఆదేశ మగును.

సుహృత్ (శోభనం హృదయం యస్య సః)=మిత్రుఁడు

దుర్హృత్ (దుష్టం ,, ,, ,,)=అమిత్రుఁడు

(క) సుహృదయుఁడు = మంచిహృదయము గలవాఁడు

దుర్హృదయుఁడు = చెడ్డ ,, ,,

ఇట మిత్రామిత్రార్థములు లేవు.

౬౩౦. దిగ్వాచకములు 'అంతరాళము' అను నర్థమునఁ బరస్పరమును సమసించును. అది బహువ్రీహి నాఁబడు.

ఉత్తరపూర్వా (ఉత్తరస్యాశ్చ పూర్వస్యాశ్చ దిశో రంతరాళం)

పశ్చిమోత్తరా (పశ్చిమస్యాశ్చ ఉత్తరస్యాశ్చ ,, )

౬౩౧. సంజ్ఞ వాచ్యమగునేని పూర్వపదస్థములగు ఋ, ర, ష, కారములకుఁ బరమైన 'న' కారమునకు బహుళముగా ణత్వము వచ్చును.

ఉత్తర+అయన = ఉత్తరాయణము

రామ + ,, = రామాయణము (రామః అయనం ఆశ్రయః అస్య కావ్యస్య (లేక) రామః అయ్యతే ప్రాప్యతే అనేన కావ్యేన; కర్మార్థమున 'అన' ప్రత్యయము)

నార + అయన = నారాయణుఁడు (నారం అయనం యస్య)

బదర + ,, = బాదరాయణుఁడు

అక్ష + ఊహినీ = అక్షౌహిణీ

పితృ + యానము = పితృయాణము

స్వర్ + నదీ = స్వర్ణదీ

(క) బహుళ గ్రహణముచే

త్రినయనుఁడు, త్రినేత్రుఁడు, రామనాథుఁడు, రఘునాథుఁడు మొదలగు తావులందు ణత్వము రాదు.

౬౩౨. ఈ క్రింది బహువ్రీహిసమాసములు నిపతితములు

సుప్రాతము (శోభనం ప్రాతః యస్య)

సుశ్వము (శోభనం శ్వః ,, )

సుదివము (శోభనం దివా ,, )

చతురశ్రము (చత్వారః అశ్రయః ,, )
ఏణీపదము (ఏణ్యా ఇవ పాదౌ ,, )
ప్రోష్ఠపదము(ప్రోష్ఠస్య ,, )

౬౨౯. 'జాయా' శబ్దాంత బహువ్రీహియొక్క 'యా' వర్ణమునకు ని (నిజ్) ఆదేశ మగును.

భూజాని (భూః జాయా యస్య సః)
సీతాజాని (సీతా ,, ,, ,, )
అజాని (అవిద్యమానా ,, ,, )

(క) యువతి శబ్ద 'తి' వర్ణము లోపించును.
యువజాని (యువతిః జాయా యస్య సః)

౬౩౦. ఉత్, పూతి, సు, సురభి, శబ్దములకుఁ బరమైన 'గంధ' శబ్దముయొక్క అంత్య 'అ' కారమునకు బహువ్రీహియందు 'ఇ' ప్రత్యయము వచ్చును.

ఉద్గంధి (ఉద్గతః గంధః యస్య)
పూతిగంధి (పూతిః ,, ,, )
సుగంధి (శోభనః ,, ,, )
సురభిగంధి (సురభిః ,, ,, )

(క) దుర్గంధిః కాయః, అను నెడ దుర్గంధిపద మసాధువు.

(ఖ) 'సుగంధపుష్పము, సుగంధ ద్రవ్యములు' అనునవి అసాధువులు.

(గ) ఆగంధము స్వాభావసిద్ధము'ఐనపుడే తుదిని 'ఇ' ప్రత్యయము వచ్చునని కొందఱు చెప్పుదురు. 'సుగంధిపుష్పము' అనుచోఁ బుష్పమునకు గంధము స్వాభావసిద్ధము కాన 'ఇ' ప్రత్యయము వచ్చును. 'సుగంధము వాయువు' ఇట వాయువునకు గంధము స్వాభావసిద్ధముగాదు. కావున అట 'ఇ' ప్రత్యయము రాదు.

(ఘ) పరిమళార్థకమగు గంధశబ్దమునకే కాక లేశార్థకమగు గంధశబ్దమునకును 'ఇ' ప్రత్యయము వచ్చునని నాగేశ,కైయటాదులు చెప్పుదురు. సూపగంధి భోజనము, ఘృతగంధి అన్నము. మొ॥

౬౩౧. వ్యధికరణబహువ్రీహియందు ఉపమానవాచకమునకుఁ బరమైన గంధ శబ్దాంత్య 'అ'కారమునకు 'ఇ' ప్రత్యయము వచ్చును.

పద్మగంధి (పద్మస్య గంధ ఇవ గంధః యస్యాః సా)

(క) ౬౩౦ సూత్రమునుబట్టి 'ఉత్' మొదలగునవి పూర్వమున లేకున్నను, లేశార్థము గాకున్నను, వ్యధికరణబహువ్రీహి గాకున్నను, 'యోజనగంధి' అనుచో 'ఇ' ప్రత్యయము వచ్చినది.

౬౩౨. 'దారు' పదమునకు విశేషణమగు అంగులిశబ్దాంత బహువ్రీహికిని, ప్రమాణీ శబ్దాంత బహువ్రీహికిని 'అ' ప్రత్యయ మంతాదేశ మగును.

పంచాంగులిము దారువు (పంచ అంగుల్యః ప్రమాణం యస్య తత్)

దారుభిన్నమునకు విశేషణ మగుచో 'అ' ప్రత్యయము రాదు.

పంచాంగులి హస్తము

కేవలముగా 'అంగుళి' మనియుఁ గలదు.

భార్యాప్రమాణుఁడు (భార్యా ప్రమాణీ యస్య సః) భార్యమాటను వేదవాక్యమువలెఁ బ్రమాణ ముగాఁ బాలించువాఁడు

౬౩౭ సూత్రముచే భార్యాప్రమాణీకుఁడు అని కావలసియుండఁగా అట్లుగాక ఈ సూత్రముచే 'భార్యాప్రమాణుఁడు' అనియే యగును. అట్లే ప్రమదాప్రమాణుఁడు, స్త్రీప్రమాణుఁడు మొద లగు రూపములు సిద్ధించును.

౬౩౩. సంఖ్యావాచకములకును, 'సు' శబ్దమునకును, హస్త్యాది భిన్నపదములకును బరమైన 'పాద' శబ్ద అంత్య 'అ' కారము లోపించును. 'ద' కారము 'త' కార మగును.

ద్వి - పాద = ద్విపాత్.
సు - ,, - సుపాత్.

(క) హస్త్యాదులనఁగా హస్తి, అజ, కుసూల, అశ్వ, కపోత, జాల, గండ, దాసీ గణికా శబ్దములు.

హస్తిపాదుఁడు (హస్తిపాదములవంటి పాదములు గలవాఁడు)
జాలపాదము, మొ.

౬౩౪. బహువ్రీహి సమాసముయొక్క యంతమందు నుక్తస్థలములందుఁ గాక భిన్న స్థలములందు 'క' (కప్) ప్రత్యయము వికల్పముగా వచ్చును.

బహువ్రీహియందు సమాసాంతమున అ, ఇ, ప్రత్యయములు (జలజాక్షుఁడు, సుగంధి, మొ॥) జెప్పఁబడినవి. ఆ స్థలములందుఁగాక భిన్నస్థలములందు 'క' ప్రత్యయము వికల్పము.)

మహా - యశస్ - క = మహాయశస్కుఁడు, మహాయశుఁడు.

ఒకానొకచో వ్యవహారమున సమాసముగానిచోట బహువ్రీహ్యర్థముగల యేకపదమునీఁదను 'క' ప్రత్యయ మగపడుచున్నది. ఇది చింత్యము.

వాఁడు నామకుఁడు గాఁడు (నామము లేక పేరు గలవాఁడు)

(క) 'క' ప్రత్యయము పరమగునేని 'ఆ' కారాంత స్త్రీలింగమునకు వికల్పముగా హ్రస్వము వచ్చును.

బహుమాలా - క = బహుమాలకుఁడు; బహుమాలాకుఁడు.

బహుభార్యా ,, = బహుభార్యకుఁడు; బహుభార్యాకుఁడు

(ఖ) 'క' ప్రత్యయ వికల్పపక్షమున ౫౭౩ సూత్రముచే హ్రస్వము వచ్చును.

బహుమాలుఁడు; బహుభార్యుఁడు.

౬౩౫. ఏకవచనాంతములైన ఉరస్, సర్పిస్, ఉపానత్, దధి, మధు, శాలి, పుంస్, అనడుత్, పయస్, నౌ, లక్ష్మీశబ్దములకు బహువ్రీహి సమాసమున నిత్యముగా 'క' ప్రత్యయము వచ్చును.

వ్యాఘ్రం ఉరః యస్య సః వ్యాఘ్రోరస్కుఁడు

ప్రియం సర్పిః ,, ప్రియసర్పిష్కుఁడు, మొ.

(క) 'ఉరస్' మొదలైనవి ద్వివచన బహువచనాంతము లయ్యేనేని పై సూత్రముచే 'క' ప్రత్యయము వికల్పము.

ద్వౌ పుమాంసౌ యస్య సః-ద్విపుంస్కుఁడు; ద్విపుముఁడు (ద్విపుమాన్)

౫౩౬. నఞ్ పూర్వక అర్థశబ్దమునకు బహువ్రీహియందు 'క' ప్రత్యయము నిత్యము.

అనర్థకము.

కాని శ్రీ శంకరాచార్యులవారు "అర్థమనర్థం భావయ నిత్యం" అని 'క' ప్రత్యయము వికల్పముగాఁ జేసి ప్రయోగించినారు.

(క) 'అప' పూర్వకమునకు వికల్పము.

అపార్థము, అపార్థకము.

౬౩౭. 'ఋ' కారాంతము, ఈ, ఊ, కారాంత స్త్రీలింగములును, ఉత్తరపదముగాఁ గల బహువ్రీహికి నిత్యముగా 'క' ప్రత్యయము వచ్చును.

'ఋ'కారాంతము:— ఈశ్వర కర్తృకము జగము.

ఈ ,, :— బహునదీకము దేశము

ఊ ,, :— రూపవద్వధూకుఁడు పురుషుఁడు మొ.

సుధీ శబ్దమునకు 'క' ప్రత్యయము రాదు. (శోభనా ధీః యస్య సః = సుధీః)

(క) కానీ ప్రతాపరుద్రీయమున "అర్ధాంగనారిః"(అర్ధాంగే నారీ యస్య సః) సర్వాంగ నారిః (సర్వాంగే నారీ యస్య సః) అను ప్రయోగములు 'క' ప్రత్యయశూన్యములై ౫౭౩ సూత్రముచే హ్రస్వమును బొంది కనఁబడుచున్నవి. 'భీ' శబ్దమునకు 'క' ప్రత్యయము వికల్పముగాఁ గానవచ్చుచున్నది.

గతభీః (వ్యక్తాగా గతభీ ర్ధృష్టః)

నిర్భీక - నిర్భయుఁడు.

మహారాజశ్రీ, బ్రహ్మశ్రీ అనుచో 'క' ప్రత్యయములేని రూపము కానఁబడుచున్నది. (బ్రహ్మణః శ్రీరివ శ్రీః యస్య సః.)

ఇట్లే మృచ్ఛకటికమున 'కాణేలీమాతః!' (కాణేలీ మాతా యస్య సః)అని సంబుద్ధ్యంత ప్రయోగము గలదు. మాతృశబ్దము 'ఋ' కారాంతమగుటచే దేవమాతృకి నదీమాతృక పదములలోవలెనే ఈ సూత్రముచే 'కాణేలీమాతృక' అని కావలసియున్నది.

(ఖ) 'ఇన్' అంతశబ్దము స్త్రీలింగవిశేషణ మగునేని 'క' ప్రత్యయము నిత్యముగా వచ్చును.

బహుదండికా నగరీ.

(ఘ) స్త్రీలింగవిశేషణము కానప్పుడు ౬౩౭ సూత్రముచే వికల్పముగా వచ్చును.

బహుదండీ, బహుదండికః, గ్రామః.

౬౩౮. ఈయస్ ప్రత్యయాంతములకు 'క' ప్రత్యయము రాదు.

బహుశ్రేయాన్ = బహుశ్రేయసుఁడు (బహవః శ్రేయాంసః యస్య సః)

(క) పూజ్యార్థమున భ్రాతృ శబ్దాంత బహువ్రీహికి 'క' ప్రత్యయము రాదు.

సుభ్రాతా (శోభనః భ్రాతా యస్య సః)
ప్రశస్తభ్రాతా (ప్రశస్తః ,, )

(ఖ) పూజ్యార్థము కానపుడు 'క' ప్రత్యయము వచ్చును.

మూర్ఖభ్రాతృకుఁడు. (మూర్ఖః భ్రాతా యస్య సః)

౬౩౯. బహువ్రీహియందు 'త' ప్రత్యయాంతమును బూర్వమునఁ బ్రయోగింపవలయును.

కృతకృత్యుఁడు (కృతం కృత్యం యేన సః)

(క) జాతి, కాల, వాచకములకును, సుఖపదమునకును బరముగానే 'త' ప్రత్యయాంతమును బ్రయోగింపవలయును.

సారంగజగ్ధీ (సారంగః జగ్ధః యయా సా)
మాసజాతా (మాసః జాతః యస్యాః)
సుఖజాతా (సుఖం జాతః ,, )
స్తనజాతా (స్తనౌ జాతౌ ,, ) మొ.

(ఖ) ఆహితాగ్న్యాదు లనియతముగాఁ బూర్వోత్తరపదములుగాఁ బ్రయోగింపఁదగును.

| | | | |
|---|---|---|---|
| ఆహితాగ్ని | - అగ్న్యాహితుఁడు | మతిభ్రష్టుఁడు | - భ్రష్టమతి |
| జాతపుత్రుఁడు | - పుత్రజాతుఁడు | ఊఢభార్యుఁడు | - భార్యోఢుఁడు |
| జాతదంతుఁడు | - దంతజాతుఁడు | గతార్థుఁడు | - అర్థగతుఁడు |
| జాతశ్మశ్రువు | - శ్మశ్రుజాతుఁడు | ఇందువకాళి | - వకాళీందువు |
| పీతతైలుఁడు | - తైలపీతుఁడు | కృష్టఖడ్గుఁడు | - ఖడ్గకృష్టుఁడు |
| పీతఘృతుఁడు | - ఘృతపీతుఁడు | ప్రాణావశిష్టుఁడు | - అవశిష్టప్రాణుఁడు |
| పీతమద్యుఁడు | - మద్యపీతుఁడు | శల్యావశిష్టుఁడు | - అవశిష్టశల్యుఁడు |
| | | కథావశిష్టుఁడు | - అవశిష్టకథుఁడు |

(గ) ప్రహరణ వాచకములకుఁ బరముగా బహుళముగా 'త' ప్రత్యయాంతమును బ్రయోగింపవలయును.

అస్యుద్యతుఁడు (నిత్యము)
శస్త్రోద్యతుఁడు; ఉద్యతశస్త్రుఁడు (వికల్పము)
వివృతాసి (నిషేధము)

(ఘ) వ్యవహారమున 'త' ప్రత్యయాంతముగాని విశేషణమును బరమునఁ బ్రయోగింపఁబడి యున్నవి.

గ్రంథసాంగుఁడు (సాంగః గ్రంథః యస్య సః)

ఇచ్చట నశాస్త్రీయముగా 'సాంగ' శబ్దము పరమునఁ బ్రయుక్తమై యున్నది. తదనుకూలముగానే యీ సమాసమునకు లోకమునఁ గుత్సార్థమును వచ్చియున్నది. కొందఱు 'గ్రంథే సాంగః' అనియును విగ్రహింతురు.

౬౮౦. ప్రహరణవాచకములకుఁ బరముగా సప్తమ్యంతమును బ్రయోగింపవలయును.

దండపాణి - చక్రపాణి మొ.

(క) అప్రహరణవాచకములకును బరముగాఁ గొన్నియెడల సప్తమ్యంతము బ్రయోగింపఁబడుచున్నది.

అక్షరాస్యుఁడు (అక్షరం ఆస్యే యస్య సః)
అక్షరకుక్షి ( ,, కుక్షౌ ,, )

౬౮౧. సప్తమ్యంతము లగు గ్రహణవిషయ సరూపపదములును, తృతీయాంతములగు ప్రహరణ విషయ సరూపపదములును, "ఈ యుద్ధము ప్రవర్తిల్లినది" (ఇదం యుద్ధం ప్రవృత్తం) అను నర్థమునఁ గర్మవ్యతీహారము తోఁచుచుండ సమసించును. ఆ సమాసము బహువ్రీహి యనఁబడును. సమాసపూర్వపదమునకు దీర్ఘమును, సమాసాంతమున 'ఇ'కారాదేశమును వచ్చును.

కర్మవ్యతీహారమన వ్యాపారవినిమయము.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కేశేషు కేశేషు గృహీత్వా ఇదం యుద్ధం ప్రవృత్తం | | | కేశ | - కేశ | = | కేశాకేశి |
| కచేషు కచేషు | ,, ,, ,, | ,, | కచ | - కచ | = | కచాకచి |
| హస్తైశ్చ హస్తైశ్చ ప్రహృత్య ,, | ,, | ,, | హస్త | - హస్త | = | హస్తాహస్తి |
| బాహుభిశ్చ బాహుభిశ్చ ,, ,, | ,, | ,, | బాహు | - బాహు | = | బాహూబాహవి |
| దండైశ్చ దండైశ్చ ,, ,, | ,, | ,, | దండ | - దండ | = | దండాదండి |
| ముష్టిభిశ్చ ముష్టిభిశ్చ ,, ,, | ,, | ,, | ముష్టి | - ముష్టి | = | ముష్టీముష్టి |

'ముష్టాముష్టి' యని మహాభారతమునఁ బ్రయోగము గలదు. ఇది బోపదేవకృత మగు ముగ్ధబోధ వ్యాకరణముచే సాధ్యమగును. (ఏతద్విషయము వేదము వేంకటరాయశాస్త్రులవారి తిక్కన సోమయాజి విజయము ౨౬ పుటలో చూడవలెను.)

(క) ఈ యర్థమున 'ఉ'కారాంత శబ్దముల ఉత్తరపద 'ఉ'కారమునకు 'అవి' ఆదేశము వచ్చును.

బాహూబాహవి.

(ఖ) కర్మవ్యతీహారము లేనియెడను నాకానాకచో దీర్ఘమును, ఇత్వమును గానవచ్చు చున్నవి.

కర్ణాకర్ణి (ఒకరి చెవినుండి మరొకరి చెవికి వినికిగలది)
ముఖాముఖి (ఒకరి మొగము యొక్క యెదుట మరొకరి మొగము గలిగినది)
హారాహారి (హారలకోలఁది చూ. ౬౯౨. సూ.

౬౮౨. సంఖ్యేయార్థకమగు సంఖ్యావాచకముతో అవ్యయములును, ఆసన్న, అదూర, అధిక, శబ్దములును, సంఖ్యావాచకములును సమసించును. అది బహువ్రీహి యనఁబడును. అవ్యయాదులు సమాసపూర్వపదములుగాఁ బ్రయోగింపఁబడ వలయును.

(క) సంఖ్యేయవాచక మనఁగా ఇద్దఱు, ముగ్గురు మొ.

౬౮౩. సంఖ్యేయార్థక బహువ్రీహియందు సంఖ్యేయవాచకముల తుది అన్ (పంచన్, దశన్, ప్రభృతుల), అత్, (త్రింశత్ ప్రభృతుల) అట్ (షట్ యొక్క) 'అ' (శతప్రభృతుల), అతి (వింశతి యొక్క) ఇ, (షష్టి, సప్తతి, అశీతి, నవతి) వర్ణములు లోపించి వాని స్థానమున 'అ' ప్రత్యయము వచ్చును.

౬౮౪. త్రి, ఉప, సు, లకుఁ బరమైన 'చతుర్' శబ్దమునకు 'అ' కారాగమము అంతమున వచ్చును.

| | | |
|---|---|---|
| ఉపదశాః | వృక్షాః | (దశానాం సమీపే యే సంతి - ఉపదశన్ +అ) |
| ఆసన్నవింశాః | ,, | (వింశతేః ఆసన్నాః - వింశతి +అ) |
| అదూరత్రింశాః | ,, | (త్రింశతః అదూరాః - త్రింశత్ +అ) మొ. |
| అధికచత్వారింశాః | ,, | (చత్వారింశతః అధికాః) |
| అదూరపంచాశాః | ,, | పంచాశతః అదూరాః) |
| ఆసన్నషష్టాః | ,, | (షష్టేః ఆసన్నాః) |
| అధికసప్తతాః | ,, | (సప్తతేః అధికాః) |
| అదూరాశీతాః | ,, | (అశీతేః అదూరాః) |
| ఆసన్ననవతాః | ,, | (నవతేః ఆసన్నాః) |
| ఆసన్నశతము | ,, | (శతస్య ఆసన్నః) |
| ఏకద్వము | ,, | (ఏకోవా ద్వౌవా) |
| ద్విత్రము | ,, | (ద్వౌవా త్రయోవా) |
| త్రిచతురము | ,, | (త్రయోవా చత్వారోవా) |
| ఉపచతురము | ,, | (చతుర్ణాం సమీపే యే సంతి) |
| సుచతురము | ,, | (శోభనాః చత్వారో యస్య) |
| పంచషము | ,, | (పంచవా షడ్వా) |
| షట్సప్తము | ,, | (షడ్వా సప్తవా) |

ద్విత్రము, త్రిచతురము, పంచషము. (చూ. సూ. ౫౭౧ చ.)

బహువ్రీహి ప్రకరణము సమాప్తము.

## ౫. బహుపద సమాసము

౬౭౫. బహుపదము లన రెంటికన్న నధికము లగు పదములు. ప్రాయికముగా సమాసము ప్రథమమునఁ బదద్వయమునకుఁ జేయఁబడును. ఆ సమాస మన్య పదముతోఁగానీ యన్యసమాసముతోఁగానీ, సమసించును. ఈ విధముగా బహు పదములుగల సమాస మేర్పడును. ప్రాయిక మనుటచేఁ బ్రథమముననే బహు పదములు సమసించు సమాసములును గొన్ని గలవు.

### ౧. బహుపద తత్పురుషము

ద్వ్యహ్నజాతుఁడు (ద్వే అహనీ జాతస్య యస్య) బహుపద తత్పురుషము
ద్వ్యహజాతుఁడు (ద్వ్యహో జాతస్య యస్య) ద్విపదతత్పురుషము

ఇట 'ద్వ్యహః' అను ద్విగుసమాసముతో జాతశబ్దము సమసించినది. విగ్రహ వాక్యమున 'ద్వ్యహః జాతస్య' అను పదద్వయము గలదు. 'ద్వ్యహ్నజాతుఁడు' అనుచోట ద్వే, అహనీ, జాతస్య అను పదత్రయము గలదు.

(క) 'ద్వ్యహ్నజాతుఁడు' అనుచోట 'ద్వి' అను సంఖ్యావాచకమునకుఁ బరమైన 'అహన్' శబ్దమునకు 'అహ్న' ఆదేశము వచ్చినది. (చూ. సూ. ౬౭౭) 'ద్వ్యహ జాతుఁడు' అనుచోట 'ద్వ్యహ' పదము సమాహారద్విగు వగుటచే 'అహన్' యొక్క నకారమాత్రమునకు లోపము వచ్చినది. (చూ. సూ. ౬౫౦)

అరిషడ్వర్గము (అరీణాం షణ్ణాం వర్గః) బహుపద తత్పురుషము

### ౨. బహుపద ద్వంద్వము

సీతారామలక్ష్మణులు (సీతాచ రామశ్చ లక్ష్మణశ్చ)
రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు (రామశ్చ లక్ష్మణశ్చ భరతశ్చ శత్రుఘ్నశ్చ)

### ౩. బహుపద బహువ్రీహి

బహుపద బహువ్రీహి యందు సమాసోత్తరపదమునకు నవ్యవహితపూర్వకముగా నున్న పదమునకుఁ బుంవద్భావము వచ్చును. కావున రూపము లీ క్రింది విధమున నుండును.

| | | | |
|---|---|---|---|
| చిత్రాజరద్గువు | (చిత్రా జరతీ గౌః | యస్య సః) | |
| జరతీచిత్రగువు | (జరతీ చిత్రా ,, | ,, | ,,) |
| పట్వీమృదుభార్యుఁడు | (పట్వీ మృద్వీ భార్యా | ,, | ,,) |
| మృద్వీపటుభార్యుఁడు | (మృద్వీ పట్వీ ,, | ,, | ,,) |
| తన్వీదీర్ఘజంఘుఁడు | (తన్వీ దీర్ఘా జంఘా | ,, | ,,) |
| దీర్ఘాతనుజంఘుఁడు | (దీర్ఘా తన్వీ | ,, | ,,) |

(క) కర్మధారయపూర్వపద బహువ్రీహి యగునేని.

చిత్రజరద్గువు (చిత్రా చాసౌ జరతీ చిత్రజరతీ; సాచ గౌః యస్య సః)

జరచ్చిత్రగువు (జరతీ చాసౌ చిత్రా జరచ్చిత్రా; సాచ గౌః ,, ,,)

(ఖ) కర్మధారయోత్తరపద బహువ్రీహి యగునేని.

చిత్రజరద్గవీకుఁడు (జరతీ చాసౌ గౌః జరద్గవీ; చిత్రా జరద్గవీ యస్య సః)

జరచ్చిత్రగవీకుఁడు (చిత్రా చాసౌ గౌః చిత్రగవీ; జరతి చిత్రగవీ ,, ,,)

౪౬౩ చే జరద్గవీ ఇత్యాదిరూపమును ౬౩౪. సూత్రముచే 'క' ప్రత్యయమును వచ్చును.

(గ) 'పంచగవధనుఁడు (పంచ గావః ధనం యస్య సః)

పంచనావప్రియుఁడు (పంచ నావః ప్రియాః ,, )

అనునవి విగ్రహవాక్యమునఁ ద్విపదబహువ్రీహిగాఁ గానఁబడుచున్నవి. కానీ యివి బహువ్రీహిసమాసములు గావు. ఉత్తరపద ద్విగుసమాసములు. ఏలన ద్విగువు నందు మాత్రము 'గో' శబ్దమునకు 'అవ' ఆదేశమును 'నౌ' శబ్దమునకు 'ఆవ' ఆదేశమును వచ్చును. (చూ. సూ. ౫౬౫) బహువ్రీహియందు రాదు. బహువ్రీహి యగునేని "పంచగోధనుఁడు, పంచనౌప్రియుఁడు" అని యగును.

(ఘ) పంచానాం గవాం సమాహారః పంచగవం; పంచగవం ధనం యస్య సః అని ద్విగుగర్భబహువ్రీహి చేసికొన్నచోఁ బంచగవధనుఁడు అను రూప మగును గదా! ఉత్తరపద ద్విగుసృష్టి యేల ? అని శంకింపరాదు. ఇట రూపసిద్ధి యయినను సర్వత్ర కాదు.

ద్వే అహనీ ప్రియే యస్య సః ద్వ్యహ్నప్రియుఁడు (ఉత్తరపదద్విగువు)

ద్వయో రహ్నోః సమాహారః ద్వ్యహః; ద్వ్యహః ప్రియః యస్య సః) ద్వ్యహప్రియుఁడు (ద్విగుగర్భబహువ్రీహి)

ద్వే రాత్రీ ప్రియే యస్య సః ద్విరాత్రిప్రియుఁడు (ఉత్తరపదద్విగువు)

ద్వయోః రాత్ర్యోః సమాహారః ద్విరాత్రం; ద్విరాత్రం ప్రియం యస్య సః ద్విరాత్రప్రియుఁడు (ద్విగుగర్భబహువ్రీహి)

ఈ విధముగా రూపభేదములు గానవచ్చును.

బహుపదసమాసప్రకరణము సమాప్తము

---

## ౬. సర్వ సమాసాంతము

౬౪౬. తత్పురుష సమాసమున 'సఖి' శబ్ద 'ఇ' కారమునకు 'అ' ప్రత్యయము వచ్చును.

కృష్ణ - సఖి = కృష్ణసఖ - కృష్ణసఖుఁడు (కృష్ణస్య సఖా)

(క) 'అ' కారాంతమగు 'సఖ' శబ్దమున్నట్లు క్రింది యుదాహరణమువలన గోచరించుచున్నది.

ఉ. చూడవదేమి ? గారవపుంజూపుల మమ్ము, సఖాళితోడ మాటాడవదేమి ?

భాగవతము. దశమస్కంధము-పూర్వభాగము-కాళీయమర్దనము.

కాని నిఘంటువులలో నిట్టిది గానరాదు. ఇది చింత్యము.

౬౪౭. తత్పురుషసమాసమున సర్వ, సంఖ్యాత శబ్దములకును, ఏకదేశవాచకములకును, సంఖ్యావాచకములకును, అవ్యయములకును బరమైన 'అహన్' శబ్దమునకు 'అహ్న' ఆదేశము వచ్చును

౬౪౮. 'అర్ధ' శబ్దము దప్ప మిగిలిన రేఫవిశిష్ట ఏకదేశవాచకములకును 'సర్వ' శబ్దమునకును, 'ప్ర'కును బరమైన 'అహ్న' యొక్క నకారమునకు ణత్వ మగును. (అహ్న శబ్దాంతము సంస్కృతమునఁ బుంలింగము)

సర్వాహ్ణము, సంఖ్యాతాహ్నము, పూర్వాహ్ణము, అపరాహ్ణము, మధ్యాహ్నము, ఉత్తరాహ్ణము, సాయాహ్నము, చరమాహ్ణము, పరాహ్ణము, ప్రాహ్ణము, ద్వ్యహ్నము (ద్వయో రహ్నో ర్భవః) అత్యహ్నము (అహః అతిక్రాంతః)

పరాహ్నము (పరాగతం అహః చూ. సూ. ౬౨౩) 'పరా' అనునది ప్రాది.

పరాహ్ణము (అహ్నః పరం) 'పర'శబ్ద మేకదేశవాచకము.

అపరాహ్ణ, పరాహ్ణ, పరాహ్న, శబ్దములు పర్యాయపదములే.

(క) ఏకదేశ మన 'భాగము' అని యర్థము. పూర్వ, అపర, మధ్య, ఉత్తర, సాయ, చరమ, పశ్చిమ, పర ఇత్యాదు లేకదేశవాచకములు.

(ఖ) అర్ధాహ్నము. (ఇట ణత్వము రాదు)

౬౪౯. అహన్, సర్వ సంఖ్యాత, పుణ్య శబ్దములకును, సంఖ్యావాచకములకును, అవ్యయములకును, ఏకదేశవాచకములకును 'గణ' 'చిర' బహు, కతిపయ, శబ్దములకును బరమైన రాత్రి శబ్ద 'ఇ' కారమునకు 'అ' ప్రత్యయము వచ్చును. (గణరాత్ర, చిరరాత్ర, బహురాత్ర, కతిపయరాత్ర, పదములును, సంఖ్యావాచకము పూర్వమందు గల రాత్రశబ్దమును, సంస్కృతమున నపుంసకములు. మిగిలినవి పుంలింగములు)

అహోరాత్రములు, (అహశ్చ రాత్రిశ్చ,) సర్వరాత్రము, (సర్వరాత్రిః,) సంఖ్యాతరాత్రము, పుణ్యరాత్రము, ద్విరాత్రము, (ద్విరాత్రం,) త్రిరాత్రము, దశరాత్రము, అతిరాత్రము, ప్రతిరాత్రము, పూర్వరాత్రము, మధ్యరాత్రము, అర్ధరాత్రము, పరరాత్రము, చరమరాత్రము, పశ్చిమరాత్రము, గణరాత్రము చిరరాత్రము, బహురాత్రము, కతిపయరాత్రము.

(క) బహువ్రీహిసమాసగత మగు 'రాత్రి' శబ్ద 'ఇ' కారమునకును 'అ' ప్రత్యయము వచ్చునని కాశికాకారుఁడు వీని నుదాహరించెను.

దీర్ఘరాత్రము - (దీర్ఘరాత్రులు గలది)
సమరాత్రము - (సమరాత్రులు గలది)
అరాత్రము - (రాత్రులు లేనిది)

(ఖ) అర్ధరాత్రము అనునర్థమున 'మహారాత్రము' అను పదమును ఆప్టీనిఘంటువు చూపుచున్నది.

(గ) మధ్యేరాత్రమనియుఁ బ్రయోగము గలదు. (మధ్యేరాత్రమందొక్క చోట) వాసవదత్త.

౬౫౦. సమాహారద్విగుసమాసమునందున్నట్టియు శుభ, పుణ్య, సుదిన, ఉత్తమ, ఏకాది శబ్దములకుఁ బరమైనట్టియు 'అహన్' శబ్ద సకారము లోపించును.

ద్వ్యహము (ద్వ్యహః) (ద్వయో రహ్నోః సమాహారః)
త్ర్యహము (త్ర్యహః) (త్రయాణాం అహ్నాం ,, )
సప్తాహము (సప్తాహః) (సప్తానాం ,, ,, )

శుభాహము, పుణ్యాహము (పుణ్యాహం), సుదినాహము (సుదినశబ్దము ప్రశస్తవాచకము), ఉత్తమాహము, ఏకాహము; (పుణ్యాహ సుదినాహశబ్దములుమాత్రము సంస్కృతమున నపుంసకములు; మిగిలినవి పుంలింగములు)

(క) సమాహారద్విగుసమాసమునందే కాక యితరసమాసములందును 'అహన్' శబ్దమునకు సకారలోపము శిష్టప్రయోగములఁ గానవచ్చుచున్నది.

బ్రాహ్మస్య తు క్షపాహస్య (క్షపాచ అహశ్చ అనయోః సమాహారః) మనుస్మృతి ౧. అ. ౬౮.
బ్రహ్మాహస్యాప్యభిధానాత్ (కుల్లూకభట్టవ్యాఖ్యానము)

౬౫౧. ముఖ్యార్థమును దెలుపు 'ఉరస్' శబ్దమునకు (తత్పురుషమున) 'అ' ప్రత్యయ మంతాగమ మగును.

అశ్వోరసము (అశ్వస్య ఉర ఇవ) ముఖ్యాశ్వమని యర్థము.

౬౫౨. పూర్వపదము బహుత్వబోధక మగునేని 'ఛాయా' శబ్దమునకు (తత్పురుషమున) హ్రస్వమును నపుంసకత్వమును వచ్చును.

వృక్షచ్ఛాయము (వృక్షాణాం ఛాయా)

(క) హ్రస్వము రాని ప్రయోగము గలదు.

వృక్షచ్ఛాయానిషాదిన్యః (కాళిదాసు)
ఇట్టియెడల ఆనిషాదిన్యః అని ఆఙ్ ప్రశ్లేష చేయుదురు.

౬౫౩. రాజపర్యాయ శబ్దములకును, రక్షఃపిశాచవాచకములకును, బరమైన సభా పదము (తత్పురుషమున) నపుంసక మగును.

ఇనసభము, ఈశ్వరసభము (ఇన, ఈశ్వర పదములు రాజపర్యాయములు)
నృపసభము, రక్షస్సభము, రాక్షససభము, పిశాచసభము మొ.

(క) రాజపర్యాయ మగుటచే 'రాజసభా' అనియే యుండును.

౬౫౪. సంఘాతార్థక 'సభా' శబ్దము (తత్పురుషమున) నపుంసక మగును.

స్త్రీసభము (స్త్రీణాం సంఘాతః)
దాసీసభము (దాసీనాం ,, )

౬౫౫. షష్ఠీతత్పురుషసమాసమందు సేనా, సురా, ఛాయా, శాలా, నిశా, శబ్దములు వికల్పముగా నపుంసకము లగును.

శత్రుసేనము - శత్రుసేనా
యవసురము - యవసురా
కుడ్యచ్ఛాయము - కుడ్యచ్ఛాయా (కుడ్యస్య ఛాయా)
పాఠశాలము - పాఠశాలా
శ్వనిశము - శ్వనిశా (కృష్ణచతుర్దశి)

(క) పూర్వపద మేకవచనమైనచో 'ఛాయా' శబ్దము వికల్పముగా నపుంసక మగును. బహువచనమేని నిత్యముగా నపుంసకమగును. (పైనిఁ జూడుము)

౬౫౬. ఐదంప్రాథమ్యమును వివక్షించునపుడు 'ఉపజ్ఞా' 'ఉపక్రమ' శబ్దాంతమగు తత్పురుషము నపుంసక మగును.

పాణినేః ఉపజ్ఞా = పాణిన్యుపజ్ఞం (గ్రంథః) = ప్రప్రథమమునఁ బాణినివ్రాసిన గ్రంథము మదుపజ్ఞము, వాల్మీక్యుపజ్ఞము మొ.
నందోపక్రమం (ద్రోణః) నందుఁ డారంభించిన ద్రోణము

(క) ఇట 'గ్రంథః' 'ద్రోణః' అనునవి పుంలింగములైనను పాణిన్యుపజ్ఞం, నందోపక్రమం, అనునవి నపుంసకములైనను సామానాధికరణ్యమును బొందును.

(ఖ) 'బహువ్రీహిసమాసమగుచో ఉపజ్ఞా' ఉపక్రమశబ్దములు నపుంసకములు గావు. బహువ్రీహి విశేషణమగునుగాన విశేష్యనిఘ్నమై లింగత్రయమును గలిగి యుండును.

పాణిన్యుపజ్ఞః (పాణినేః (పంచమీవిభక్తి) ఉపజ్ఞా (ఉపక్రమః) యస్య సః) గ్రంథః
విద్వదుపజ్ఞా (విద్వద్భ్యః ఉపజ్ఞా యస్యాస్సా) ఉక్తిః
విద్వదుపజ్ఞం ( ,, ,, మస్య తత్) వచనం
ఇట్లే 'ఉపక్రమ' శబ్దమునకును లింగత్రయ మూహించునది.

౬౫౭. సమాసాంత మందున్న (బహువ్రీహి తత్పురుషముల, అప్' పథిన్ శబ్దములు 'అ'కారాంతము లగును.

విమలాపము సరస్సు (విమలాః ఆపః యస్మిన్ తత్) (బహువ్రీహి)
రమ్యపథము దేశము (రమ్యః పంథాః ,, ,, ) ( ,, )
అపథము (న పంథాః ,, ,, ) ( ,, )

(క) మనుచరిత్రమున 'మోక్షలక్ష్మీప్రపథ్యాగమసూత్రపంక్తి కివె పో' అని యున్నది. ఈ సూత్రముచే 'లక్ష్మీప్రపథము' అని 'పథ' శబ్దమకారాంత మగును. అప్పుడు 'పథాగమ' అని యగును. కావున నిది చింత్యము. 'మోక్షలక్ష్మీప్ర పద్యాగమ సూత్రపంక్తి' యనుట నిర్దుష్టము. (పద్యా = మార్గము).

ఉత్పథము, సత్పథము, కుపథము, కాపథము, సుపథము, విపథము మొ. దక్షిణాపథము ఉత్తరాపథము, అను పదములందలి దక్షిణా, ఉత్తరా శబ్దము లాకారాంతములైన యవ్యయములు.

౬౫౮. ఈ క్రింది శబ్దములకు 'అప' శబ్దము పరమగునేని (పై సూత్రముచే అకారాంతమైన 'అప్' శబ్దము) యథాసంభవముగా 'అప' యొక్క 'అ' కారమునకు ఈ, ఊ, ఆదేశములు వచ్చును.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ద్వి | - అప | = | ద్వి | - ఈప | = | ద్వీపము | (ద్విర్గతాః | ఆపః | యస్మిన్) |
| అంతర్ | - ,, | = | అంతర్ | - ,, | = | అంతరీపము | (అంతర్గతాః | ,, | ,, |
| ప్రతి | - ,, | = | ప్రతి | - ,, | = | ప్రతీపము | (అపాంప్రతి | ,, | ,, |
| అను | - ,, | = | అను | - ఊప | = | అనూపము | (అనుగతాః | ,, | ,, |

౬౫౯. సమాసాంతమందున్న ధూర్, పూర్, శబ్దములకు క్రమముగా ధుర, పుర, భావములు వచ్చును.

విధురుఁడు (విగతా ధూః యస్మాత్)

రణధురా (రణస్య ధూః) స్వాభావ్యముచే 'ఆ'కారాంత స్త్రీలింగము.

ఉద్ధురుఁడు (ఉద్గతా ధూః యస్మాత్; లేక ఉద్గతా ధూః యస్య)

విష్ణుపురము (విష్ణోః పూః)

౬౬౦. కృష్ణ, ఉదక్, పాండు, శబ్దములకును, సంఖ్యావాచకములకును, బరమైన భూమిశబ్దము 'అ' కారాంతమగును.

కృష్ణభూమము, ఉదగ్భూమము, పాండుభూమము

ద్విభూమము (ప్రాసాదము) రెండంతస్తుల మేడ

సప్తభూమము (ప్రాసాదము) ఏడంతస్తుల మేడ

౬౬౧. 'అతి' పూర్వక 'శ్వన్' శబ్దమునకుఁ దత్పురుషమున 'అన్' నకు 'అ' ప్రత్యయము వచ్చును.

అతిశ్వము (శ్వాన మతిక్రాంతః) వరాహము

౬౬౨. 'అర్ధ' పదమునకుఁ బరమైన 'నౌ' శబ్దమునకు 'ఆవ' ఆదేశము వచ్చును.

అర్ధనావము (నావః అర్ధం)

౬౬౩. 'అర్ధ' శబ్దమునకుఁ బరమైన 'ఖారి' శబ్ద 'ఇ'కారము వికల్పముగా 'అ' కారమగును.

అర్ధఖారము, అర్ధఖారి (ఖార్యాః అర్ధం)

౬౬౪. తత్పురుషమున ఉత్తర, మృగ, పూర్వ శబ్దపూర్వకమును, ఉపమాన పూర్వకమును నగు 'సక్థిన్' శబ్దము 'ఇన్' నకు 'అ' కార మాదేశమగును.

ఉత్తరసక్థము, మృగసక్థము, పూర్వసక్థము

ఫలకసక్థము (ఫలక మివ సక్థి)

౬౬౫. సంఖ్యావాచకమునకుఁ బరమైన గోదావరీ, నదీ శబ్దముల ఈకారమునకు 'అ' ప్రత్యయ మాదేశమగును.

సప్తగోదావరము, పంచనదము

౬౬౬. బహువ్రీహిసమాసమందు 'నాభి' శబ్దము యొక్క 'ఇ' కారమునకు బహుళముగా 'అ' ప్రత్యయాదేశము వచ్చును.

తంతునాభ - తంతునాభము (తంతవః నాభ్యాం యస్య సః)
పద్మనాభ - పద్మనాభుఁడు (పద్మం నాభ్యాం యస్య సః)

(క) బహువ్రీహి కాని యెడల 'అ' కారాంతము కాదు. కావున మనుచరిత్రము నందలి 'శ్రీవక్షోజకురంగనాభ మెదపై' అనునెడఁ గురంగనాభపదము చింత్యము. సంస్కృతనిఘంటువులందు 'కురంగనాభి' పదమే కానఁబడుచున్నది.

(ఖ) బహుళగ్రహణముచే 'ఊర్ణనాభి'అనుచో వికల్పముగా 'అ' ప్రత్యయము గనఁబడుచున్నది.

ఊర్ణనాభము - ఊర్ణనాభి (ఊర్ణా నాభ్యాం యస్య సః)

(గ) మరియు సనాభిః; "చకితహరిణీప్రేక్షణా నిమ్ననాభిః" 'వృద్ధనాభిః' అను నెడలను 'అ' ప్రత్యయము రాలేదు.

౬౬౭. ప్రతి, అను, అవ, శబ్దములకుఁ బరమైన లోమన్, సామన్, శబ్దముల 'అన్' నకు 'అ' ప్రత్యయము వచ్చును.

అనుసామము (సామ అనుగతః)
ప్రతిసామము (సామ్నః ప్రతి)
అనులోమము (లోమ అనుగతం)
ప్రతిలోమము (లోమ్నః ప్రతి)

౬౬౮. ఉపసర్గకుఁ బరమైన అనఁగాఁ బ్రాదిసమాసస్థమైన 'అధ్వన్' శబ్ద 'అన్' నకు 'అ' ప్రత్యయమాదేశమగును.

ప్రాధ్వము రథము (ప్రగతః అధ్వానం) = దారికివచ్చిన
అత్యధ్వము (అతిక్రాంతః ,, ) = దారితప్పిన
సమధ్వము (సంగతః అధ్వానం) = దారికివచ్చిన
వ్యధ్వము (విరుద్ధః దుర్గతః అధ్వా) = తప్పుదారి

౬౬౯. నేత్రార్థకముగాని 'అక్షిన్' శబ్దము యొక్క 'ఇన్' నకు 'అ' ప్రత్యయమంతాదేశ మగును.

గవాక్షము (గవాం అక్షీవ)

౬౭౦. అవ, సం, అంధ, శబ్దములకుఁ బరమైన 'తమస్' శబ్దమునకుఁ బరముగా 'అ' ప్రత్యయమాగమముగా వచ్చును.

అవతమసము (అవగతం తమః)
సంతమసము (సంతతం తమః)
అంధతమసము (అంధం తమః)

౬౭౧. అను, అవ, తప్త శబ్దములకుఁ బరమైన 'రహస్' శబ్దమునకుఁ బరముగా 'అ' ప్రత్యయ మాగమముగా వచ్చును.

అనురహసము (అనుగతం రహః)

అవరహాసము (అవగతం ,, )

తప్తరహాసము (తప్తం ,, (అకథ్యం యద్భవేత్ వాక్యం తత్ప్తరహాసం విదుః)

(క) అనస్, అయస్, సరస్, శబ్దములకు సమాసమున (జాతి సంజ్ఞావాచకము లగు నేని) అకార మంతాగమ మగును.

| | | | | |
|---|---|---|---|---|
| ఉప | + అనస్ | = ఉపానసము | | |
| కాల | + అయస్ | = కాలాయసము | | |
| పిండ | + ,, | = పిండాయసము | | ఇవి జాతివాచకములు |
| కృష్ణ | + ,, | = కృష్ణాయసము | | |
| మండూక | + సరస్ | = మండూకసరసము | | |
| మహా | + అనస్ | = మహానసము | | |
| లోహిత | + అయస్ | = లోహితాయసము | | ఇవి సంజ్ఞావాచకములు |
| జల | + సరస్ | = జలసరసము | | |

(ఖ) 'అశ్మన్' శబ్దమునకు సమాసాంతమున (జాతి సంజ్ఞావాచకములగు నేని) 'అన్' నకు 'అ' ప్రత్యయాదేశము వచ్చును.

అమృత + అశ్మన్ = అమృతాశ్మము (జాతివాచకము)

పిండ + ,, = పిండాశ్మము (సంజ్ఞావాచకము)

(గ) పై క, ఖ, సూత్రములందు సంజ్ఞావాచకములుగా నుదాహృతములయిన శబ్దములు లోకములో జాతివాచకములుగానే వ్యవహారమునఁ గానఁబడుచున్నవి.

౬౭౨. 'దైర్ఘ్యము' అను నర్థమున 'అనుగవ' శబ్దము నిపతితము.

అనుగవము యానము (దీర్ఘప్రయాణము)

౬౭౩. బ్రహ్మ, హస్తి, రాజ, శబ్దములకుఁ బరమైన 'వర్చస్' శబ్దమునకుఁ బరముగా 'అ' ప్రత్యయాగమము వచ్చును.

బ్రహ్మవర్చసము (బ్రహ్మణః వర్చః)

హస్తివర్చసము (హస్తినః ,, )

రాజవర్చసము (రాజ్ఞః ,, )

౬౭౪. అచతురాదులు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు. ఇవన్నియు అజంతములు.

| | |
|---|---|
| అచతురః | (న విద్యంతే చత్వారి యస్య) |
| విచతురము | (విగతాని ,, ,, ) |
| స్త్రీపుంసము | (స్త్రీచ పుమాంశ్చ) |
| ధేన్వనడుహములు | (ధేనుశ్చ అనడ్వాంశ్చ) |

| | |
|---|---|
| వాఙ్మనసములు | (వాక్చ మనశ్చ) |
| అక్షిభ్రువములు | (అక్షిణీచ భ్రువౌచ) |
| నక్తందివము | (నక్తంచ దివాచ) |
| రాత్రిందివము | (రాత్రిశ్చ దివాచ) |
| అహర్దివము | (అహశ్చ దివాచ) |
| సరజసము | (రజః అపి అపరిత్యజ్య) |
| పురుషాయుషము | (పురుషస్య ఆయుః) |
| ఋగ్యజుషములు | (ఋక్చ యజుశ్చ) |
| జాతోక్షము | (జాతశ్చ అసౌ ఉక్షాచ) |
| మహోక్షము | (మహాంశ్చ ,, ,, ) |
| వృద్ధోక్షము | (వృద్ధశ్చ అసౌ ఉక్షాచ) |
| ఉపశునము | (శునః సమీపం |
| గోష్ఠశ్వము | (గోష్ఠేశ్వా (గోష్ఠశ్వస్తు స యో ద్వేష్టిస్థాన ఏవ స్థితః పరాన్) |

కానీ గోష్ఠశ్వమనఁగా భాషీయముగాఁ బూజ్యులలోఁ గూర్చున్న 'అపూజ్యుఁడు' అని యర్థముఁ జెప్పిన లెస్సయని నా తలంపు.

(క) 'మహామహుఁడు' అని కానవచ్చుచున్నది.

మహాన్ చ అసౌ మహాన్, అని యర్థము. ఇది 'అ' కారాంతముగా వ్యవహృతమైయున్నది. దీనినిఁ గూడ నీగణమునఁ జేర్చినచో సాధువగును.

౬౭౫. శుభార్థమున 'శ్వస్' అను నవ్యయమునకుఁ బరమైన వసీయస్, శ్రేయస్, శబ్దములకు 'అ' ప్రత్యయ మంతాగమ మగును.

శ్వస్ - వసీయస్ = శ్వోవసీయసము = కల్యాణము (చూ. సూ. ౪౨)

శ్వస్ - శ్రేయస్ = శ్వశ్శ్రేయసము ,,

సర్వసమాసాంత ప్రకరణము సమాప్తము

---

## ౭. సమాసాశ్రయ విధి ప్రకరణము

౬౭౬. 'ఉదక' శబ్దమునకు వాస, వాహన, ధి, శబ్దములు పరమగునేని 'క' వర్ణము లోపించును.

ఉదవాసము, ఉదవాహనము, ఉదధి

(క) కుంభ, మంథ, ఓదన, సక్తు, బిందు, వజ్ర, భార, హార, గాహ, వీవధ, శబ్దములు పరమగునేని వికల్పముగా 'ఉదక' యొక్క 'క'కారము లోపించును.

ఉదకుంభము - ఉదకకుంభము

ఉదబిందువు - ఉదకబిందువు మొ.

(ఖ) సంజ్ఞయందు ఉత్తరపద మగు 'ఉదక' శబ్దమునకు 'ఉద' ఆదేశము వచ్చును.

క్షీరోదము, లవణోదము, మహోదము, నీలోదము మొ.

౬౭౭. ఆజి, ఆతి, గ, ఉపహత, శబ్దములు పరమగునేని 'పాద' శబ్దమునకు 'పద' ఆదేశము వచ్చును.

పాద - ఆజి = పదాజి; పదాతి, పదగుఁడు, పదోపహతుఁడు

౬౭౮. 'హృదయ' శబ్దమునకు లేఖ (కర్త్రర్థక 'అ' ప్రత్యయాంతము (చూ. సూ. ౧౬౮) 'య', 'అణ్' ప్రత్యయములును, 'లాస' పదమును, బరమగునేని 'హృద్' ఆదేశము వచ్చును.

హృదయ - లేఖ = హృల్లేఖము (హృదయమును గీయునది)
హృదయ - య = హృద్యము (హృదయస్య ప్రియం)
,, అణ్ = హార్దము (హృదయస్య ఇదం) (చూ. సూ. ౩౮౧)
,, లాస = హృల్లాసము ( ,, లాసః)

(క) శోక, రోగ శబ్దములు పరమగునేని 'హృదయ'కు వికల్పముగా 'హృద్' ఆదేశము వచ్చును.

హృదయ - శోక = హృచ్ఛోకము, హృదయశోకము
,, - రోగ = హృద్రోగము, హృదయరోగము

౬౭౯. ఈ (జీప్) ప్రత్యయాంతముగాని 'ఈ'కారాంత శబ్దములకును, 'ఊ'కారాంత శబ్దములకును, ఉత్తరపదము పరమగునేని వికల్పముగా హ్రస్వము వచ్చును.

గ్రామణీపుత్రుఁడు, గ్రామణిపుత్రుఁడు ('నీ'ధాతుక్విబంతము; ఇట 'ఈ' ప్రత్యయముగాదు)
వధూపుత్రుఁడు, వధుపుత్రుఁడు
జంబూలతా ; జంబులతా
భ్రూకుంసుఁడు; భ్రుకుంసుఁడు
భ్రూకుటి; భ్రుకుటి

(క) ఇట్టియెడ 'భ్రూ' శబ్ద 'ఊ' కారమునకు అకారాదేశమును గన్పట్టుచున్నది.

భ్రకుంసుఁడు - భ్రకుటి

(ఖ) శ్రీ, హ్రీ, భీ, ధీ, భూ, ప్రభృతి శబ్దములకు హ్రస్వము రాదు.

శ్రీమదము, హ్రీభారము, భీహేతువు, ధీబలము, భూభారము

(గ) సంజ్ఞావాచ్యమగునపుడు ఆ, ఈ, ప్రత్యయాంతములకు బహుళముగా హ్రస్వము వచ్చును. బహుళగ్రహణముచే యథాసంభవముగా, నిత్య, వికల్ప, నిషేధములు వచ్చును.

అజా - క్షీరము = అజక్షీరము;
రేవతీ - పుత్రుఁడు = రేవతి పుత్రుఁడు; రేవతీపుత్రుఁడు
కాళీ - దాసు = కాళిదాసు; కాళీదాసు
శాశీ-పతి=కాశిపతి; కాశీపతి
నదీ - సుతుఁడు = నదిసుతుఁడు, నదీసుతుఁడు

(ఘ) 'కాళిదాస' పదమునకు గొందఱు 'కాళీ దాసీ యస్య సః' అను విగ్రహమును జెప్పి పృషోదరాదిపాఠముచే 'ధూర్జటి' శబ్దమునకు 'ఇ'కారమువలె దాసీశబ్దమునకు 'అ'కారమంతాదేశమునుగాఁ జెప్పుదురు.

(జ) అసంజ్ఞయందును 'రతిదూతిపదేషు కోకిలాం' అనుచో హ్రస్వముగా 'దూతి' పదమును కాళిదాసు ప్రయోగించెను.

౬౮౦. ఇష్టకా, ఇషీకా, మాలా, శబ్దములకుఁ గ్రమముగా చిత, తూల, భారిన్, శబ్దములు పరమగునేని హ్రస్వము వచ్చును.

(క) ఇష్టకాదులకుఁ గేవలములకును, దదంతములకును గూడ హ్రస్వమగును.

ఇష్టకచితము; పక్వేష్టకచితము
ఇషీకతూలము; ముంజేషీకతూలము
మాలభారిన్: ఉత్పలమాలభారిన్

౬౮౧. ఈ క్రింది శబ్దములకు యథాసంభవముగాఁ దత్తత్పదములు పరమగునేని 'మ' కారాగమము వచ్చును.

సత్య - కార - సత్యంకారము
అగద - ,, - అగదంకారుఁడు (వైద్యుఁడు)
అస్తు - ,, - అస్తుంకారము (అంగీకారము)
లోక - పృణ - లోకంపృణుఁడు (లోకమును రక్షించువాఁడు)
అనభ్యాస-ఇత్య - అనభ్యాసమిత్యుఁడు
అగ్ని - ఇంధ - అగ్నిమింధము
తిమి - గిల - తిమింగిలము
తిమి - గిలగిల- తిమింగిలగిలము
ఉష్ణ - కరణ - ఉష్ణంకరణము
భద్ర - ,, - భద్రంకరణము (మేలుసేఁత) భద్రాకరణము = క్షౌరము చూ. ౭౪౯ పుట)

(క) ఇట మకారాగమము వికల్పము.

రాత్రి - చర = రాత్రించరుఁడు, రాత్రిచరుఁడు
,, - అట = రాత్రిమటుఁడు, రాత్ర్యటుఁడు

(ఖ) 'రాత్రౌ' అని యవ్యయముగలదు. కావున 'రాత్రౌచర' పదముగూడఁ గలదు. (గణరత్నమహోదధి)

(గ) 'అరి' శబ్దమునకు 'దమ' శబ్దము పరమగునేని 'మ'కారాగమము గనఁబడుచున్నది.

అరి - దమ = అరిందముఁడు = అరులనణఁచువాఁడు

౬౮౨. 'సమాన' శబ్దమునకు జ్యోతిస్, జనపద, రాత్రి, నాభి, నామన్, గోత్ర, రూప, స్థాన, వర్ణ, వయస్, వచన, బంధు, గంధ, కర, మాన, దేశ, పిండ, కుక్షి, వేణి, పత్ని, బ్రహ్మచారిన్ శబ్దములును, యప్రత్యయ విషయక గర్భ, (గర్భ్య) యూథ, (యూథ్య) శబ్దములును బరమగునేని 'స' భావము వచ్చును.

సనాభి, సపిండుఁడు, సవయస్కుఁడు, సమానుఁడు, మొ.

(క) 'సమాన' శబ్దమునకు మరికొన్ని యెడలను 'స'భావ మగపట్టును.

సపక్షము (సమానః పక్షః యస్య)
సజాతీయము (సమానా జాతిః యస్య)
సధర్మము (సమానః ధర్మః ,, )
సగ్రాముఁడు (సమానః గ్రామః ,, )
సనాథము (సమానః నాథః ,, )
సహృదయుఁడు (సమానం (కవిహృదయసమానం) హృదయం యస్య)
సపీతి (సమానా పీతి యస్యసః
సజగ్ధి (సమానా జగ్ధి ,,

(ఖ) కొన్ని యెడలఁ బై పదములు పరమగుచో 'స' భావము వికల్పము.

సజాతీయము, సమానజాతీయము
సరూపము, సమానరూపము
సవర్ణుఁడు, సమానవర్ణుడు
సధర్ముఁడు, సమానధర్ముఁడు మొ.

౭౮౩. 'సదృక్' ఆదులకు రూపత్రయ మొఱుఁగునది.

| | | |
|---|---|---|
| సదృక్ | సదృశము | సదృక్షము |
| తాదృక్ | తాదృశము | తాదృక్షము |
| ఏతాదృక్ | ఏతాదృశము | ఏతాదృక్షము |
| త్వాదృక్ | త్వాదృశము | త్వాదృక్షము |
| యుష్మాదృక్ | యుష్మాదృశము | యుష్మాదృక్షము |
| భవాదృక్ | భవాదృశము | భవాదృక్షము |
| మాదృక్ | మాదృశము | మాదృక్షము |
| అస్మాదృక్ | అస్మాదృశము | అస్మాదృక్షము |
| కీదృక్ | కీదృశము | కీదృక్షము |
| ఈదృక్ | ఈదృశము | ఈదృక్షము |
| అన్యాదృక్ | అన్యాదృశము | అన్యాదృక్షము |
| అమూదృక్ | అమూదృశము | అమూదృక్షము |
| యాదృక్ | యాదృశము | యాదృక్షము |

౭౮౪. తృతీయా, షష్ఠీ సమాసములందుఁ దక్క అన్యసమాసములందు 'అన్య' శబ్దమునకు ఆశీః, ఆశా, ఆస్థిత, ఉత్సుక, ఊతి, రాగ, శబ్దములును, ఈయ (ఛ) ప్రత్యయమును బరమగునేని 'ద' కారాగమము వచ్చును.

అన్య - ద్ - ఆశా = అన్యదాశా (ఇతరమైన ఆశ)
,, - ,, - ఈయ = అన్యదీయము.

(క) అర్థశబ్దము పరమగునేని 'ద'కారాగమము వికల్పము.

అన్యదర్థము, అన్యార్థము

౬౭౫. ప్ర, నిర్, అంతర్, శర, ఇక్షు, ప్లక్ష, ఆమ్ర, కార్ష్య, ఖదిర, పీయూష, శబ్దములకుఁ బరమైన 'వన' శబ్దనకారమునకు ణత్వము వచ్చును.

ప్రవణము (ప్రమదవనము) శరవణము, ఇక్షువణము, ఆమ్రవణము

ప్రవణుఁడు = నిరతుఁడు

(క) దూర్వా, శిరీష ప్రభృతులగు రెండు, మూఁడచ్చులు గల శబ్దములపై నున్న 'వన' శబ్దనకారమునకు ణత్వము వికల్పముగా వచ్చును.

దూర్వావణము, దూర్వావనము, శిరీషవణము, శిరీషవనము

(ఖ) ఇరికా, మిరికాదులకుఁ బరమగుచో ణత్వము రాదు.

ఇరికావనము, మిరికావనము

౬౭౬. గిరి, చక్ర శబ్దములకుఁ గ్రమముగాఁ బరమైన నదీ, నితంబ, శబ్దముల యొక్కయు, రేఫమునకుఁ బరమైన 'పాన' శబ్దముయొక్కయు నకారమునకు వికల్పముగా ణత్వము వచ్చును.

గిరిణదీ - గిరినదీ; క్షీరపాణము - క్షీరపానము;

చక్రణితంబా - చక్రనితంబా; పీరపాణము - పీరపానము.

(క) ఇతరశబ్దములందును ణత్వము గనవచ్చుచున్నది.

| | |
|---|---|
| గిరిణద్ధము - గిరినద్ధము | గిరిణితంబా - గిరినితంబా |
| వక్రణదీ - వక్రనదీ | గిరిణఖము - గిరినఖము |
| మాషోనము - మాషోణము | (మాషేన ఊనః) |

౬౭౭. ఈ క్రింది శబ్దములందలి 'స' కారమునకు షత్వము వచ్చును.

(క) జ్యోతిస్, ఆయుస్, శబ్దముల 'స' కారము లోపించును.

అంగులి - సంగము = అంగులిషంగము
సు - సామ = సుషామము (మంచి ప్రియవచనము లేక మంచి ప్రియవచనము గలది)
దుస్ - సామ = దుఃషామము
నిస్ - ,, = నిఃషామము (ప్రియవచనము లేనిది)
దుస్ - సంధి = దుఃషంధి (దుష్టమగు సంధి లేక దుష్టమగు సంధిగలది)
సు - ,, = సుషంధి
నిస్ - ,, = నిఃషంధి (సంధిలేనిది)
సు - సమా = సుషమా (ప్రకృష్టమగు కాంతి)
అగ్ని - స్తుత్ = అగ్నిష్టుత్
భీరు - స్థానము = భీరుష్ఠానము
జ్యోతిస్ - స్తోమము = జ్యోతిష్టోమము
ఆయుస్ - ,, = ఆయుష్టోమము

(ఖ) "మ్లాయంత్యంగులిసంగేఽపి కోమలాః కుసుమస్రజః" అనుచోట అంగులిసంగ పదము దుష్టము.

౬౮౮. విత్, (వ్యధధాతుక్విబంతము) నత్, ('నహ' యొక్క క్విబంతము) పదములు పరమైనచోఁ బూర్వపదమునకు దీర్ఘము వచ్చును. 'న'కారాంతముల 'న'కారము లోపించును.

మర్మావిత్, మృగావిత్, శ్వావిత్, ఉపానత్

(క) 'ప్ర'కు వృట్ పదమును, 'ని'కి 'రుక్' 'వృత్' పదములును, పరమగునేని దీర్ఘమగును.

ప్రావృట్, నీరుక్, నీవృత్

౬౮౯. దీర్ఘోపధగల అ (ఘఞ్) ప్రత్యయాంతము (భావార్థకము) పరమగుచో ఇకారాంతోపసర్గకు దీర్ఘము వచ్చును.

పరిపాకము - పరీపాకము
పరిహాసము - పరీహాసము
ప్రతికారము - ప్రతీకారము
పరిహారము - పరీహారము
వివాదము - వీవాదము (వాగ్వీవాద మింకేటికిక - కాశీఖండము)
వికాసము - వీకాసము
ప్రతివేశము - ప్రతీవేశము
ప్రతిరోధము - ప్రతీరోధము
వీమార్గము - (ఇట దీర్ఘము నిత్యము)

(క) బహుళగ్రహణముచేఁ గొన్ని అకారాంతోపసర్గలకును దీర్ఘమగును.

అప - మార్గ = అపామార్గము
ప్ర - సాద = ప్రాసాదము = మేడ; (భిన్నార్థమున ప్రసాదము)
ప్ర - కార = ప్రాకారము (ప్రహరి; భిన్నార్థమున ప్రకారము)

(ఖ) 'వృత' శబ్దము పరమగునపుడు 'పరి'కి దీర్ఘము గనఁబడుచున్నది.

పరీవృతుఁడు - పరివృతుఁడు

౬౯౦. ఋష్యర్థమున మిత్రశబ్దము పరమగునేని 'విశ్వ' శబ్దమునకును దీర్ఘమగును.

విశ్వామిత్రుఁడు - (ఒక ఋషి)
విశ్వమిత్రుఁడు - విశ్వమునకు మిత్రుఁడు; (ఋషివాచకము గాదు)

(క) అధోనిర్దిష్టములగు తత్తత్పదములకుఁ దత్తత్పదములు పరమగునేని సంజ్ఞాది నిర్దిష్టార్థములందు దీర్ఘము వచ్చును.

| | |
|---|---|
| అష్ట - వక్ర = అష్టావక్రుఁడు (సంజ్ఞ) | విశ్వ - నర = విశ్వానరుఁడు (సంజ్ఞ) |
| ,, - పద = అష్టాపదము ,, | ,, - వసు = విశ్వావసువు ,, |
| ,, - గవ = అష్టాగవము శకటము (ఎనిమిదెద్దులతోఁ గూడినది) | అసంజ్ఞయందు విశ్వనరుఁడు మొదలగు రూపములుండును. |
| ,, - కపాలము = అష్టాకపాలము (ఒకహవిస్సు) | |

(ఖ) 'శ్వన్' శబ్దమునకు దంత, దంష్ట్రా, కర్ణ, కుంద, వరాహ, పుచ్ఛ, పద, శబ్దములు పరమగునేని దీర్ఘము వచ్చును. (నకారము లోపించును.)

శ్వన్ + వరాహము = శ్వావరాహము (శ్వా వరాహ ఇవ)
శ్వన్ + పుచ్ఛము = శ్వాపుచ్ఛము (శునః పుచ్ఛః)
"శ్వాపుచ్ఛమవనామితం" అని ప్రయోగమును గలదు.
,, + పదము = శ్వాపదము (పులి లేక క్రూరమృగము) శ్వపదమనియు నుండునని చాంద్రవ్యాకరణము

(గ) 'విశ్వ' శబ్దమునకు 'రాట్' శబ్దము పరమగునేని పదాంత దీర్ఘమగును.

విశ్వ + రాట్ = విశ్వారాట్ (విశ్వాధిపతి)

౬౯౧. 'వల' ప్రత్యయము పరమగునేనిఁ గొన్నియెడల బూర్వపదాంతమునకు దీర్ఘము వచ్చును.

దంత - వల = దంతావళము
కృషి ,, = కృషీవలుఁడు
మద ,, = మదావలము

(క) స్నేహవలుఁడు, భ్రాతృవలుఁడు మొదలగు నెడలఁ గొన్నిచోట్ల దీర్ఘము రాదు.

౬౯౨. పృషోదరాదులు యథాప్రయుక్తముగ గ్రాహ్యములు.

(క) వర్ణలోప, వర్ణాగమ, వర్ణవ్యత్యయాదులు యథాసంభవముగా గ్రహించునది.

| | |
|---|---|
| పృషోదరము | (పృషంతి ఉదరే యస్య; పృషత్ ఉదరే యస్య సః దేవతావిశేషః) |
| హంసము | (హంతి గచ్ఛతీతి, హసతీతివా) |
| పతగము | (పతన్ గచ్ఛతీతి) |
| పతంగము | ( ,, ) |
| సింహము | (హినస్తీతి) |
| ఉపాకర్మ | (ఉపకర్మ) |
| గూఢోత్మా | (గూఢశ్చ అసౌ ఆత్మా) |
| హోరా | ('అహోరాత్ర' పదములోని అ, త్ర వర్ణముల లోపము) |
| లింగము | (లీనం గమయతి) |
| దేవరుఁడు | (ద్వితీయోవరః) |
| వాకోవాక్యము | (వాక్యంచ ఉపవాక్యంచ = వేదశాస్త్రసంబంధములగు తర్కోక్తి [ప్రత్యుక్తులు |
| వలాహకము | (వారీణాం వాహకః) |
| వీర్యము | (వీర - యక్ - ఆదివృద్ధ్యభావము) |
| శేఖరము | (శేఖర- అక్ ,, ) |
| భేషజము | (భిషజ్ ,, ,, ) |
| జీమూతము | (జీవనస్య మూతః) |
| మేఘము | (మేహతి క్షరతీతి) |
| జపతపాదులు | (జపతపస్+ఆదులు) |
| మనోల్లాసము | (మనస్+ఉల్లాసము) |
| శోభస్కరము | (శోభా+కరము) |
| ఆస్కారము | (ఆశా+కరము) |

ఇష్టాగోష్ఠి (ఇష్ట+గోష్ఠి)
పురాణము (పురాపి నవం)
శ్మశానము (శ్వానః శేరతే అత్ర)
అర్వాక్ (అవరే కాలే, దేశేవా అంచతి)
ఉలూఖలము (ఊర్ధ్వంచ తత్ ఖంచ, ఊర్ధ్వఖం; తత్ లాతీతి)
శునకము (శ్వన్+క)
పిశాచము (పిశిత మాచామతీతి)
సకాలము (సముచితః కాలః)
లంపటుఁడు (లోభక శబ్దమునకు వర్ణలోపవర్ణాగమాదు లూహ్యములు)
లంపాకుఁడు ( ,, ,, ,, ,, )
బ్రుసీ (బ్రువంతః అస్యాం సీదంతీతి)
సూనృతము (సు+ఋతము; దీర్ఘనకారాగమములు నిపతితములు)
మయూరము (మహ్యాం రౌతీతి)
హిరణ్మయము (హిరణ్య+మయము)
ధూర్జటి (ధూః గంగా జటాసు యస్య)
లోలుపము (లోలుభ్+అ; భకారమునకు పకారాదేశము)
దశనము (దంశనముయొక్క బిందులోపము)
పరస్సహస్రము ('పర'కు 'స'కారాగమము; సహస్రాత్ పరం)
పరశ్శతము ( ,, శతాత్ )
చార్వాకుఁడు (చారువాక్ యస్య సః)
మన్మథుఁడు (మనః మథ్నాతీతి)
యద్భవిష్యుఁడు (తకారలోపము)
కీకారణ్యము (కీకటారణ్యము - టలోపము)
కికారణ్యము ( ,, 'కీ'కి హ్రస్వము)
ప్రమథులు (ప్రథములు - వర్ణవ్యత్యయము)
చాముండా (చండముండౌ హంతీతి)
ముభావము (మూకభావము)
కశ్యపుఁడు (పశ్యతీతి)
పరంపదము (పరమంపదం)
పరంపరా (పరస్మాత్ పరం)
క్షత్త్రము (క్షతాత్ త్రాయతే)
పాటచ్చరుఁడు (పాటయన్ చరతి)
అగ్రణ్యుఁడు (అగ్రగణ్యుఁడు) శా॥ నీకుం దమ్ముఁడు ......లో। సైకాగ్రణ్యుడు శత్రజిత్తు
సానుభూతి (సహ+అనుభూతి) [దేవీభాగవతము తృతీయస్కంధము ౨౭౬ (తిరుపతివేంకటీయము)

ఇది యాకృతిగణము

౬౯3. దిగ్వాచకములకుఁ బరమైన 'తీర'శబ్దమునకు వికల్పముగా 'తార' భావము వచ్చును.

దక్షిణతారము - దక్షిణతీరము
ఉత్తరతారము - ఉత్తరతీరము

౬౯౮. 'దుర్'నకుఁ బరమైన దాశ, నాశ, దభ, ధ్య, శబ్దముల 'ద' ధ,కారములకుఁ గ్రమముగా 'డ'త్వ ఢత్వములును 'న' కారమునకు ణత్వమును, 'దుర్'నకు, 'దూ' ఆదేశమును వచ్చును.

దుర్ - దాశ = దూడాశుఁడు (దుఃఖేన దాశ్యతే) మిక్కిలి కష్టముగా బంధింపఁదగిన)
,, నాశ = దూణాశుఁడు ( ,, నాశ్యతే) = మిక్కిలి కష్టముగా నశింపఁజేయఁదగిన)
,, దభ = దూడభుఁడు ( ,, దభ్యతే) = మిక్కిలి కష్టముగా వంచింపఁదగిన)
,, ధ్య = దూఢ్యుఁడు ( ,, ధ్యాయతీతి=మిక్కిలి కష్టముగా ధ్యానముచేయఁదగిన)

౬౯౯. అధోనిర్దిష్టము లగు నాయాశబ్దములకు యథాసంభవముగాఁ ద త్తత్పదములు పరమగు నేని యొక యర్థమున సకారాగమమువచ్చును. అన్యార్థమున రాదు. కొన్ని యెడల నొక యర్థమునందే వికల్పము. మఱికొన్ని యెడల అంత్యహల్లునకు సకార మాదేశ మగును.

(౪) ఇ, ఓ,కారములకుఁ బరమైన 'స'కారమునకు షత్వము వచ్చును.

అపర - పర = అపరస్పరము (సతతము)
అపరపరము (సకృత్తు)
ఆ - చర్యము = ఆశ్చర్యము (చిత్రము)
,, ఆచర్యము (ఆచరణీయము)
అవ - కర = అవస్కరము (అన్నమలము)
అవకరము (పెంటకుప్ప)
ఆ - పద = ఆస్పదము (స్థానము)
ఆపదము (ఆపత్తు)
ప్రతి - కశ = ప్రతిష్కశుఁడు (సహాయుఁడు)
(గ్రామమధ్యం ప్రవిశ్యామి భవ మే త్వం ప్రతిష్కశః)
మ - కర = మస్కరిన్ (సన్న్యాసి)
మకరిన్ (సముద్రము)
వన - పతి = వనస్పతి
ప్రాయ- చిత్త = ప్రాయశ్చిత్తము (ప్రాయం పాపం విజానీయాత్ చిత్తం తస్య విశోధనం - ఉపచారముచేఁ దత్కర్మ)
,, - చిత్తి = ప్రాయశ్చిత్తి ,,
వి - కిర = విష్కిరము, వికిరము (పక్షి)
గో - పద = గోష్పదము (గవాం పదం; అనఁగా గోసేవితమగు ప్రదేశము. లేక గోపాద ప్రమాణముగల దేశము; గోష్పాద మసాధువు)
తత్ - కర = తస్కరుఁడు (దొంగ)
తత్కరుఁడు (దానిని జేయువాఁడు)
బృహత్ - పతి = బృహస్పతి

సమాసాశ్రయవిధిప్రకరణము సమాప్తము.

సమాస ప్రకరణము సమాప్తము.

# తత్సమ చంద్రిక

## ౮. రూపభేద ప్రకరణము

### అ

అంకపాళి - అంగపాళి
అంకురము - అంకూరము.
అంగనము-అంగణము-అంకణము
అంతము-అంత్యము (అంత్యజులు)
అంతర్ధా-అంతర్ధి
అంతరిక్షము-అంతరీక్షము
అంత్రము-ఆంత్రము
అకూపారము-కూపారము
అక్షౌహిణీ-అక్షోహిణీ
అగరువు-అగురువు
అగస్త్యుఁడు-అగస్తి
అగ్ర్యము - { అగ్రియము, అగ్రీయము,
అగ్రేసరుఁడు - { అగ్రసరుఁడు, అగ్రతస్సరుఁడు
అంధతమసము- { అంధాతమసము, అంధతామసము
అధరబింబము-బింబాధరము
అధరోష్ఠము-అధరౌష్ఠము.
అధ్యుషితము-అధ్యుష్టము.
అధ్వనీనుఁడు - { అధ్వన్యుఁడు, అధ్వగుఁడు.
అధ్వన్యుఁడు (ఉకారాంతము)
,, (అకారాంతము)
అనవరతము - అనారతము.
అన్వయము - అన్వవాయము
అన్వితము - అన్వీతము
అన్వేషితము - అన్విష్టము.
అన్వీక్షకీ - ఆన్వీక్షకీ
అపరాహ్ణము-పరాహ్ణము-పరాహ్నము.
అపసదుఁడు - అపశదుఁడు
అపారము - అవారము.
అపార్థము - అపార్థకము
అప్రూపము - ప్రూపము.
అప్సరస్ - అప్సరా (ఆకారాంతము)
అపిధానము - పిధానము
అపినద్ధము - పినద్ధము
అపిహితము - పిహితము
అభీకుఁడు - అభికుఁడు.
అభ్యమిత్రుఁడు - { అభ్యమిత్రీయుఁడు, అభ్యమిత్రీనుఁడు.
అమర్షము - ఆమర్షము
అమరావతీ - అమరవతీ
అరాతి - ఆరాతి
అళి - అళిన్ (నకారాంతము)
అవతంసము - వతంసము, ఉత్తంసము
అవధానము - వధానము
అవమానము - అపమానము
అశ్రువులు - అస్రువులు.
అహర్పతి - అహఃపతి
అహేతుకము - అహైతుకము
అహోపురుషికా-ఆహోపురుషికా

### ఆ

ఆకౌశలము - అకౌశలము

ఆఖనము – { ఆఖానము, ఆఖనికము, ఆఖనికవకము, ఆఖరము, ఆఖము }
ఆగంతువు – ఆగంతుకుఁడు
ఆజ్ఞప్తము – ఆజ్ఞాపితము
ఆడంబరము – డంబరము
ఆదత్తము – ఆత్తము
ఆదిత్యులు – ఆదితేయులు
ఆనైపుణము – అనైపుణము
ఆపగా – అపగా
ఆపద్ – ఆపత్తి
ఆప్లావము – ఆప్లవము
ఆయత్తము – ఆయతితము
ఆరభటము – ఆర్భటము
ఆరావము – ఆరవము
ఆశ్లేషము – ఆశ్లషము
ఆలవాలము – ఆవాలము
ఆశౌచము – అశౌచము
ఆస్మాకము – ఆస్మాకీనము
ఆహతము – అనాహతము
(న విద్యతే ఆహతం యస్మాత్)

ఇ

(లేవు)

ఉ

ఉచ్ఛ్రాయము – ఉచ్ఛ్రయము
ఉత్తముఁడు – అనుత్తముఁడు
(న విద్యతే ఉత్తమః యస్మాత్ సః)
ఉదకము – దకము, (వాసోదకము)
ఉదగ్రము – అనుదగ్రము
(న విద్యతే ఉదగ్రః యస్మాత్)
ఉదారుఁడు – అనుదారుఁడు
(న విద్యతే ఉదారః యస్మాత్ సః)
ఉన్నము – ఉత్తము
ఉపయమము – ఉపయామము
ఉరగము – ఉరంగము
ఉల్ముకము – ఉల్మూకము
ఉలూఖలము – ఉదూఖలము

ఊ

ఊర్ణనాభము – ఊర్ణనాభి
ఊరీకృతము – { ఉరీకృతము, ఉరరీకృతము }
ఊధస్యము – ఊధస్యము

ఋ

ఋతము – సూనృతము
ఋషి – రుషి

ఓ

ఓష్ఠబింబము – బింబోష్ఠము

ఔ

ఔరసుఁడు – ఔరస్యుఁడు
ఔర్ధ్వదైహికము – ఔర్ధ్వదేహికము
ఔర్ధ్వందైహికము – ఔర్ధ్వందేహికము

క

కకుద్ – కకుదము (అకారాంతము)
కటి – కటీ, కటీరము
కణము – కణికము
కంచుకము – కంచులికా
కండూ – కండూయా
కందరా – కందరము
(అకారాంతము)
కందుకము – కందుకము, గేందుకము
కథా – కథాలికా, కథానికా
కన్యాకుబ్జము – కాన్యాకుబ్జము
కంప్రము – కంపరము
కపిలము – కవిలము

కమనుఁడు — కామనుఁడు
కర్షము — కరిషము
కవాటము — కపాటము
కాణేయుఁడు — కాణేరుఁడు
కాపథము — కుపథము
కాపురుషుఁడు { కుపురుషుఁడు, కింపురుషుఁడు }
కామయమానుఁడు { కామ, యానుఁడు }
కార్తికము { కార్తికికము, కార్తీకము }
కార్మికుఁడు — కర్మికుఁడు
కాలికుఁడు — కాలీనుఁడు
కాళిదాసు — కాళీదాసు
కాశీపతి — కాశిపతి
కిసలయము { కిసాలయము, కిసలము, కిసాలము, కిసము }
కుద్దాలము — కుదాలము
కుపితుఁడు — కోపితుఁడు
కుల్యుఁడు — కులీనుఁడు
కువలయము { కువాలయము, కువాలము, కువలము, కువము }
కుసుమము — సుమము
కృంతనము — కర్తనము
కృమి — క్రిమి
కృషకుఁడు — కృషికుఁడు
కైదార్యము { కైదారికము, కైదారకము }
కోశము — కోషము
కోష్ణము — కవోష్ణము, కదుష్ణము
కోసలము — ఉత్తరకోసలము
కౌలేయుఁడు — కౌలేరుఁడు
క్రుద్ధుఁడు — క్రుధితుఁడు
క్లిష్టుఁడు — క్లిశితుఁడు
క్వణము { క్వాణము, ప్రక్వణము, ప్రక్వాణము, నిక్వణము, నిక్వాణము }
క్షపయితవ్యము — క్షపితవ్యము
క్షుబ్ధము — క్షుభితము.
క్షేమంకరము { క్షేమకరము, క్షేమకారము }

## ఖ

ఖనకుఁడు — ఖానకుఁడు

## గ

గణ్యము { గణేయము, (గణేయగుచాంగణః) గాణేయము }
గంధవహము — గంధవాహము
గంభీరము — గభీరము
గరళము — గరము
గర్ధనుఁడు — గృధ్రువు
గాంగేయుఁడు { గాంగుఁడు, గాంగాయని }
గాండీవము — గాండివము
గాయత్రి — సావిత్రి
గిరిశుఁడు — గిరీశుఁడు
గీష్పతి — గీర్పతి, గీఃపతి
గుచ్ఛము — గుళుచ్ఛము
గుప్తము — గోపాయితము
గుల్భము — గుఃఫము
గోత్రము — సగోత్రము
గోదా — గోదావరి
గోశాలము — గోశాలా
గోష్ఠము — గోష్ఠీనము, గౌష్ఠీనము
గ్రంథనము — గ్రథనము

గ్రంథితము – గ్రథితము

గ్రామ్యుఁడు { గ్రామీణుఁడు, గ్రామేయకుఁడు

గ్రైవేయము { గ్రైవేయకము, గ్రైవము

## ఘ

ఘనము – ఘనాఘనము (మేఘము)

ఘాతకుఁడు – ఘాతనుఁడు

ఘుష్టము – ఘుషితము

ఘ్రాణము – ఘ్రాతము

## చ

చటువు – చాటువు

చతురుఁడు – చాతురుఁడు

చపలము – చాపలము

చము – చమూ

చరిత్రము – చారిత్రము, చారిత్ర్యము

చలము – చంచలము

చితా – చిత్యా, చితి

చిత్రకరుఁడు – చిత్రకారుఁడు

చిబుకము – చుబుకము

చిరంజీవిన్ – చిరజీవిన్

చిరంతనము – చిరత్నము

చేలము – చోలము

చైత్రము – చైత్రికము

## ఛ

ఛందస్ – (సకారాంతము)

ఛందము – (అకారాంతము)

ఛన్నము – ఛాదితము

ఛితము – ఛాతము

ఛిన్నము – ఛేదితము

## జ

జంఘాలుఁడు } జాంఘికుఁడు, జంఘిలుఁడు

జటాలుఁడు – జటిలుఁడు, జటిన్

జఠరము – జరఠము

జనవాదము – జనేవాదము; జనోవాదము

జప్యము – జాప్యము

జంబూకము – జంబుకము

జల్పాకుఁడు – జల్పకుఁడు

జాగరా – జాగర్యా,

జాగరము – (అకారాంతము)

జ్యోతిషము – జ్యౌతిషము

జ్యౌతిషికుఁడు – జ్యోతిషికుఁడు, జ్యౌతిష్కుఁడు, జ్యోతిష్కుఁడు }

జ్ఞప్తము – జ్ఞాపితము

## డ

డిండీరము – డిండిరము

డీనము – డయితము

డోలా – దోలా

## త

తత్త్వము – సతత్త్వము

తటాకము – తడాగము, తటాగము

తటిత్ – తడిత్

తను – తనూ

తనురుహము – తనూరుహము

తరి–తరీ తరండము, తరండా, తరండీ,

తరణి, తరణీ (పడవ)

తరుణుఁడు – తలునుఁడు

తరుణీ – తలునీ

తాపింఛము – తాపిచ్ఛము

తారా – తారకా (నక్షత్రము)

తావకము – తావకీనము

తిరస్కరిణీ - తిరస్కరణీ
తీర్థకరుఁడు - తీర్థంకరుఁడు
తుంగము - ఉత్తుంగము
తురంగము { తురంగమము, తురగము
తురీయము - తుర్యము
తూణము { తూణీ, తూణా, తూణీరము
తృప్తుఁడు - తృపితుఁడు, తర్పితుఁడు
తృష్ణుఁడు - తృషితుఁడు
తృణిలము, తృణసము, తృణకీయము.
త్రయము - త్రితయము; త్రయీ
త్రాణము - త్రాతము
త్రాపుసము - త్రపుసము
త్రిఫలా { త్రిఫలము (అకారాంతము)
త్రిలోకము - త్రిలోకీ
త్రుటనము - త్రోటనము
త్రేధా - త్రైధము
త్ర్యంబకుఁడు - త్రియంబకుఁడు

## ద

దక్షిణీయుఁడు - దక్షిణ్యుఁడు
దంపతీ - జంపతీ
దవము - దావము
దంశనము - దశనము
దష్టము - దంశితము
దాంతుఁడు - దమితుఁడు
దామన్ - దామా (ఆకారాంతము)
దారాః { దారా (ఆకారాంతము) (దారాపుత్రులు)
దాసేయుఁడు - దాసేరుఁడు
దివా - దివము (అకారాంతము)
దివిషత్ { ద్యుషత్, దివిషదులు (అకారాంతము)
దీపము - ప్రదీపము
దుష్కులీనుఁడు - దౌష్కులేయుఁడు
దృప్తుఁడు - దృపితుఁడు, దర్పితుఁడు
దేవృ - దేవరుఁడు
దేవకీయము - దైవము
దేవతా - దైవతము
దేశ్యుఁడు - దేశీయుఁడు
దైవ్యము - దైవము
దైత్యులు - దైతేయులు
దోహదము - దోహలము
దౌత్యము - దూత్యము
ద్రవిడులు { ద్రావిడులు, ద్రమిళులు, ద్రామిళులు
ద్రుగ్ధము - ద్రూఘము
ద్రౌణి - ద్రౌణాయని
ద్వయము - ద్వితయము, ద్వయీ
ద్వారవతీ - ద్వారావతీ, ద్వారకా
ద్విధా - ద్వేధా, ద్వైధము

## ధ

ధరణి - ధారిణీ, ధారుణీ
ధానము - ధయనము (ధేట్)
ధారావాహిన్ - ధారావాహికము
ధురంధరుఁడు { ధూర్వహుఁడు, ధుర్యుఁడు, ధురీణుడు, ధౌరేయుఁడు, ధురాధుర్యుఁడు
ధూతము { ధుతము, ధూనము, ధూనితము
ధూపితము - ధూపాయితము

## న

నఖము – నఖరము

నటుఁడు – నటకుఁడు

నదీసుతుఁడు – నదిసుతుఁడు

ననాంద్రు – ననంద్రు

నరకము – నారకము

నలినము – నళికము, నాళీకము

నవము – అభినవము, నవీనము, నవ్యము

నవమల్లికా – నవమాలికా

నారికేళము { నారీకేళము, నాళికేరము, నాళీకేరము, నాడికేరము, కేరము

నికుంజము – కుంజము

నిగదము – నిగాదము

నిగళము – నిగడము

నిగ్రహము – నిగ్రాహము

నిఘంటువు – నైఘంటుకము

నిటలము – నిటాలము, నిటిలము

నిధనుఁడు – నిర్ధనుఁడు

నినదము – నినాదము

నిపతము – నిపాతము

నిమిషము – నిమేషము

నియంతృ – యంతృ

నియమము – నియామము

నిర్ఝరము } నిర్ఝరిణీ, నిర్ఝరీ, ఝరము, ఝరీ

నివేద్యము – నైవేద్యము

నిష్ఠీవనము – నిష్ఠీవనము

నిస్వనము – నిస్వానము

నున్నము – నుత్తము

నూతనము – నూత్నము

నృత్యము – నృత్తము

నైరుక్తులు – నైరుక్తికులు

నైశము – నైశికము

## ప

పణితము { పనితము, పణాయితము, పనాయితము.

పతంగము – పతంగమము, పతగము

పతత్రిము – పత్రము

పత్తనము – పట్టణము

పత్రభంగము { పత్త్రిభంగీ, పత్రము, పత్త్రీ పత్రకము

పథికుఁడు – పాంథుఁడు

పరకీయము – పారక్యము

పరదేశీయుఁడు – పరదేశి

పరమపదము – పరంపదము

పరశువు – పర్శువు

పరాపరములు – పరావరములు

పరాయణుఁడు – పారాయణుఁడు

పరిఖా – పరిఘా

పరిపాకము – పరీపాకము

పరిభవము – పరిభావము, పరీభావము

పరిభవి – పరిభావి

పరిమళము – పరీమళము

పరిరంభము – పరీరంభము

పరిహాసము – పరీహాసము

పరిహారము – పరీహారము

పర్యంకము – పల్యంకము

పశ్చిమము { అపశ్చిమము (నవిద్యతే పశ్చిమః యస్య)

పలాశీయము – పలాశిలము

పాంక్తేయుఁడు – పాంక్త్యుఁడు.

పాఖండుఁడు – పాషండుఁడు

పాణి – (ఇకారాంతము)

పాణిని – (నకారాంతము) శృంగిణాం శస్త్ర పాణినాం; హితోపదేశము)

పాండవులు – పాండవేయులు

పాత్రీయుఁడు – పాత్ర్యుఁడు

పామన్ - పామా (ఆకారాంతము)
పాదు - పాదూ
పారగతుఁడు - పారంగతుఁడు
పారావతము - పారవతము
పారాశర్యుఁడు - పారాశరుఁడు, పారాశరి
పారిప్లవము - పరిప్లవము
పారిషదులు - పారిషద్యులు, పార్షదులు
పాంసువు - పాంశువు
పింఛము - పిచ్ఛము
పిత్ర్యము - పైతృకము
పిష్టము - పిషితము
పీవన్ - పీవము (అకారాంతము)
పీవము - పీవరము, పీవసము
పుణ్యాహవచనము-పుణ్యాహవాచనము;
పుష్టము - పుషితము
ప్రత్నము - ప్రతనము, ప్రణము, ప్రీణము
పురుషకారము - మనుష్యకారము
పురుషుఁడు - పూరుషుఁడు
పులస్త్యుఁడు - పులస్తి
పుష్పరథము { పుష్యరథము (విలాస యోగ్యమైన రథము)
పూతము - పునీతము, పవితము
పూర్ణము - పూరితము; పూర్తము
పూర్ణిమా - పౌర్ణిమా, పౌర్ణమాసీ
పూర్వాపరములు - పూర్వపరములు
పృథ్వీ - పృథివీ, పృథవీ
పృషత్ - పృషతము (అకారాంతము)
పృష్ణి - పృశ్ని
పైతృష్వస్రీయుఁడు - పైతృష్వసేయుఁడు
ప్రజ్ఞుఁడు { ప్రాజ్ఞుఁడు, ప్రజ్ఞాలుఁడు, ప్రజ్ఞిలుఁడు
ప్రతికారము - ప్రతీకారము
ప్రతికాశము - ప్రతీకాశము
ప్రతిరోధము - ప్రతీరోధము
ప్రతిహస్తుఁడు - ప్రతిహస్తకుఁడు (ప్రతినిధి)
ప్రతిహారి - ప్రతీహారి
ప్రమదకాననము - ప్రమదాకాననము
ప్రమదవనము - ప్రమదావనము
ప్రాప్తకాలుఁడు - కాలప్రాప్తుఁడు
ప్రాప్తావసరుఁడు - అవసరప్రాప్తుఁడు
ప్రాయశ్చిత్తము - ప్రాయశ్చిత్తి
ప్రావృషేణ్యము - ప్రావృషికము
ప్రియంకరము - ప్రియకరము, ప్రియకారము
పైషము - పైషము
పైష్యుఁడు - పైష్యుఁడు
ప్లవగము - ప్లవంగము, ప్లవంగమము
ప్లుష్టము - ప్రుష్టము, ప్లుషితము

## ఫ

ఫల్గునుఁడు - ఫాల్గునుఁడు
ఫాల్గునము - ఫాల్గునికము
ఫాలము - భాలము

## బ

బకము - బకోటము
బంధుకము - బంధూకము
బంధువు - బాంధవుఁడు
బహుళము - బహాళము
బాహు - బాహూ, బాహా
బాహ్లికుఁడు - బాహ్లీకుఁడు
బిడాలము - బిడారము
బింబోష్ఠము - బింబౌష్ఠము
బీభత్సుఁడు - (ఉకారాంతము)
బీభత్సుఁడు - (అకారాంతము)
బుద్ధము - బుధితము

## భ

భద్రంకరము - { భద్రకరము, భద్రకారము

భరము — భారము
భల్లము — భల్లూకము — భల్లుకము
భస్త్రకా — భస్త్రికా
భాండారము — భాండాగారము
భాండారికుఁడు — భాండాగారికుఁడు
భాద్రము — భాద్రపదము
భిక్షువు — భిక్షుకుఁడు, భిక్షాకుఁడు
భుజగము — { భుజంగము, భుజంగమము
భూతి — విభూతి
భృత్యా — భృతి
భ్రమము — భ్రమి
భ్రాతృవ్యుఁడు — భ్రాత్రీయుఁడు

## మ

మకరందము — మరందము
మకుటము — ముకుటము
మతల్లికా — మత్తల్లికా
మంటపము — మండపము
మద్వర్గ్యము { మద్వర్గీయము, మద్వర్గీణము
మంథదండము — మంథానదండము
మంథనము—మంథము, మథనము ; మాథము
మంథరము — మందరము
మధ్యమము { మధ్యీయము, మధ్యమీయము, మాధ్యమము, మాధ్యమికము.
మధు — మధూళీ, మధూళికా
మరకతము — మరతకము, మకరతము
మరీచము — మరిచము
మరుత్ — { మరుతము (అకారాంతము)
మహిళా — మహీళా

మాషము — మాఖము
మాతృష్వసేయుఁడు—మాతృష్వస్రీయుఁడు
మామకము — మామకీనము
మారిషుఁడు — మార్షుఁడు
మార్జారము — { మార్జాలము, మార్జాలీయము
మార్తాండుఁడు — మార్తండుఁడు
మాలా — మాలికా
మాలాకారుఁడు — మాలాకరుఁడు
మాహాకులుఁడు { మాహాకులీనుఁడు, మహాకులీనుఁడు
ముగ్ధుఁడు — మాగ్ధుఁడు
ముండుఁడు — ముండితుఁడు
ముద్రా — ముద్రికా
ముష్టము { ముషితము, మూషితము
ముష్టీముష్టి — ముష్టాముష్టి
మూషికము — మూషకము
మృగశీర్షము — మృగశిరము
మృత్తికా — మృత్స్న, మృత్సా
మృషితుఁడు — మర్షితుఁడు
మృష్టము — మృజితము (మృజ్)
మేధావిన్ — మేధిరుఁడు
మేళనము — మేళకము, మిళనము
మేళామందము—మేళమణి, (సిరాబుడ్డి)

## య

యతి — (ఇకారాంతము) }
యతిన్ — (నకారాంతము) }
యవము — యావము
యాచకుఁడు — యాచనికుఁడు
యాదసాంపతి — యాదస్పతి
యుక్తము — యోజితము
యుగము — యుగళము
యౌష్మాకము — యౌష్మాకీణము

## ర

రజతము – రజితము

రదము – రదనము

రథికుఁడు – రథిరుఁడు, రథిక్

రమణీయము – రమణ్యము

రవము – రావము

రాత్రిఃచరుఁడు – { రాత్రిచరుఁడు, రాత్రౌచరుఁడు

రామణీయత్రకము { రామణ్యకము (వనరామణ్యకం యత్ర జల రామణ్యకం తథా. రామా.)

రాష్ట్రియుఁడు – రాష్ట్రీయుఁడు

రుచిరము { రుచితము, రుచిష్యము, రుచ్యము

రుష్టుఁడు – రుష్టతుఁడు

రేఖా – లేఖా

రోలంబము – లోలంబము

## ల

లకుచము – లికుచము

లగ్నము – లగితము

లంపటము – లంపాకము

లలామ – లలామన్ (నకారాంతము)

లాంగూలము – లాంగులము

లిఖనము – లేఖనము

లిపి – లిబి

లిపికరుఁడు – లిపికారుఁడు

లేఖము – లేఖ్యము

లేఖనీ – లేఖనీ

లోలుపము { లోలుభము, లోలము, లాలసము

లౌకాయతికుఁడు { లోకాయతికుఁడు, లోకాయతుఁడు

## వ

వణిక్ – వాణిజుఁడు, వాణిజకుఁడు

వత్సరము – సంవత్సరము

వధు – వధూ

వరము – వరేణ్యము, వర్యము

వర్తులము – వృత్తము

వదాన్యుఁడు – వాదాన్యుఁడు

వల్కము – వల్కలము

వల్లరి – వల్లరీ

వల్లి – వల్లీ

వల్మీకము – వల్మికము

వంశ్యుఁడు – వంశీయుఁడు

వసతి – వస్తి

వాతూలుఁడు – వాతులుఁడు

వానము – వయనము (వేష్)

వారాణసీ – వారణాసీ

వాహీకుఁడు – వాహికుఁడు

విజాత్యము – విజాతీయము

విదేశీయుఁడు – విదేశిక్, వైదేశికుఁడు

విద్రవము – విద్రావము

విపద్ – విపత్తి

వియమము – వియామము

వివశుఁడు – వివశ్యుఁడు

విరమము – విరామము

విరించి – { విరించుఁడు, (అకారాంతము) విరించనుఁడు

వివాదము – వీవాదము

విశ్రమము – విశ్రామము

విసృష్టము – విసర్జితము

విహంగము – విహంగమము, విహగము

వీర్యము – వీరాయితము

వీవధము – వివధము (కావడి)

వృషము – వృషభము, ఋషభము

వేణుకము – వేణుకీయము

వేషము - వేశము
వైనతేయుఁడు - వినతేయుఁడు
వైరాగికుఁడు - వైరంగికుఁడు
వ్యధితము - విద్ధము
వ్యాయామము - వ్యామము
వ్రీణము - వ్రీతము

శ

శకుంతము - శకుంతి
శరాసనము - శరాసము
శాక్తుఁడు - శాక్తేయుఁడు, శాక్తికుఁడు
శాంతుఁడు - శమితుఁడు
శాశ్వతము - శాశ్వతీయము, శాశ్వతికము
శాసితృ - శాస్తృ
శిఖరము - శేఖరము
శితము - శాతము
శిరస్ - శీర్షము
శిష్టము - శాసితము
శీతా - సీతా
శీర్షకము - శీర్షణ్యము
శుష్కము - శుషితము
శుండారము - శుండాలము
శుంధనము - శోధనము
శూన్యము - శున్యము
శృగాలము - సృగాలము
శైవాలము - శైవలము
శౌండీరుఁడు - శౌండీయుఁడు
శౌండీర్యము - శౌండీరము
శ్యాలుఁడు - స్యాలుఁడు
శ్రద్ధాళువు - శ్రద్ధధాళువు
శ్రావణము - శ్రావణికము
శ్రీపతి - శ్రియఃపతి
శ్వగణికుఁడు - శ్వాగణికుఁడు
శ్వపాకుఁడు - శ్వపచుఁడు
శ్వపుచ్ఛము - శ్వాపుచ్ఛము

ష

షణ్మాస్యము - షాణ్మాస్యము, షాణ్మాసికము

స

సంగము - సంగమము
సజాత్యము - సజాతీయము
సటా - జటా
సత్యకాముఁడు - సత్యంకాముఁడు
సత్యంకారము - సత్యాపనము
సంధితము - సందానితము
సంపద్ - సంపత్తి
సంపరాయము - సాంపరాయికము
సమాజము - (మనుష్యసమూహము)
సమజము - (పశుసమూహము)
సమీరము - సమీరణము
సముదాయము - సముదయము
సర్షపము - సరిషపము
సంసారము - సంసరము
సహచరుఁడు - సాహచరుఁడు
సహస్రము - సాహస్రము
సంహితము - సహితము
సార్వము - సర్వీయము
సార్వజనికము - సర్వజనీనము
సిందూరము - సిందురము
సీమన్ - సీమా (ఆకారాంతము)
సీవనము - సేవనము (కుట్టుట)
సుమేరువు - మేరువు
సూనుఁడు - సూతుఁడు (పుత్రుఁడు)
సృణి - సృణీ
సేచనము - సించనము
సోదరుఁడు - సోదర్యుఁడు
సోపానము - సౌపానము
సౌదామినీ - సౌదామనీ
సౌభద్రుఁడు - సౌభద్రేయుఁడు
సోమపీథిన్ - సోమపీతిన్

సౌహార్దము — { సౌహార్ద్యము; సౌహృదము / సౌహృదయ్యము }

స్పృష్టము — స్పాశితము

స్పర్శము — స్పరిశము

స్వస్తివాచకము { స్వస్తివాచనము / స్వస్తివాచనికము }

స్ఫుటనము — స్ఫోటనము

స్వర్ణము — సువర్ణము

స్వనము — స్వానము

స్వకీయము — స్వీయము, సౌవము

స్వదేశీయుడు — స్వదేశిక

స్వాయంభవుడు — స్వాయంభువుడు

హ

హనుమంతుడు — హనూమంతుడు

హారితుడు — హారితుడు, హారీతుడు

హర్షము — హరషము

హస్తినాపురము { హస్తినపురము, / హస్తిపురము, / హస్తినీపురము }

హాయనము — హాయానము

హాలికుడు — హాలికుడు

హిరణ్మయము — హిరణ్యయము

హృష్టుడు — హృషితుడు

హేరండము — ఏరండము

హ్రీణము — హ్రీతము

(క) మరియును నీక్రింద నుదాహరింపబడిన సూత్రములందలి లక్ష్యముల రూపభేదములను జూచుకొనవలయును. గ్రంథవిస్తరభీతిచే వానిని మరల నిట వ్రాయలేదు.

సూత్రము:—౩౭౨, ౪౦౧ (ఙ) ౪౦౫, (క) (ఖ) (చ) ౪౧౯, ౪౨౬, ౪౨౭, ౪౩౭, ౪౩౮, ౪౭౩, ౪౮౫, ౫౧౨, (క) (గ) (ఘ) (చ) ౫౧౭.

రూపభేద ప్రకరణము సమాప్తము.

# తత్త్వచంద్రిక

## ౯. లౌకికన్యాయ ప్రకరణము

౧. అంకోలబీజన్యాయము.

ఊడుగుగింజలు మొదటఁ జెట్టుక్రిందరాలియు మృగశీర్షకార్తెలో నొక వాన పడఁగానే పైకి ఎగిరి మరలఁ జెట్టున కదుకుకొనును. "వాఁడు ఊడుగు విత్తనము వంటి వాఁడు" అని తెలుఁగు సామెత.

౨. అకాలే కృత మకృతం స్యాత్.

అకాలమునఁ జేసినను చేయనిదే యగును.

౩. అర్కే చేన్మధు విందేత కిమర్థం పర్వతం వ్రజేత్.

అర్కము = గృహకోణము. ఇంటిమూలఁ దేనెపెర దొరకుచుండఁగా దానికై కొండకుఁ బోనేల? సులభముగా నిష్టార్థము సిద్ధించుచుండఁ గ్లేశపడనేల?

౪. అక్షేత్రే బీజ ముత్సృష్ట మంతరైవ వినశ్యతి.

క్షేత్రముగాని క్షేత్రమున నవఁగా సారములేని క్షేత్రమున నాఁటిన విత్తనము మధ్యలోనే నశించును.

౫. అంగారః శతధౌతేన మలినత్వం న ముంచతి.

నూఱుసారులు కడిగినను బొగ్గు తన నలుపును విడువదు. "ఏనుఁగు తొండంబు నెన్నాళ్లు లుతికిన నలుపు నల్పే కాని తెలుపురాదు" అని యేతత్సదృశ జాతీయము.

౬. అగ్నివైద్య మతఃపరమ్.

అన్ని వైద్యములును నయిన పిమ్మట నగ్నివైద్యము. అనగా వాతలు పెట్టుటకాని దహన మొనర్చుటకాని.

౭. అజగరన్యాయము.

కొండచిలువ స్థూలకాయముగుటఁ గదలక మెదలక యొక్కచోఁ బడియుండును. చలనములేమి దానినిఁ గాష్ఠప్రాయముగాఁ దలఁచి దగ్గఱికి జంతువులు రాఁగా వానినిఁబట్టి భక్షించును.

౮. అజాకృపాణీయ న్యాయము.

మేఁకవచ్చినది. హఠాత్తుగా మెడపైఁ గత్తియును బడినది. అతర్కితోపనతమగు కీడునుగూర్చి తెలుపుటకు దీని నుపయోగింతురు.

౯. అజాగళస్తనన్యాయము, లేక అజాగళకుచన్యాయము.

'నిరర్థకము' అనునర్థమున నిది ప్రయుజ్యమానమగును

౧౦. అంతస్తాపో బహిశ్శీతమ్.

లోపలవేఁడి. పైకిఁ జలువ. ఇది వాచ్యార్థమునఁ గాక వ్యంగ్యార్థమున ననఁగాఁ "పైకిఁ బత్తి, లోపలఁగత్తి" అన్న యర్థమున నుపయోగింపవలెను.

౧౧. అన్తర్గుడగుడాయతే, బహి ర్వక్తుం న శక్యతే.
లోపల గుడగుడలాడుచున్నది. పైకిఁ జెప్పుటకు సాధ్యముగాదు.

౧౨. అతితృష్ణా న కర్తవ్యా తృష్ణాం నైవ పరిత్యజేత్.
అతితృష్ణ గూడదు. బొత్తుగాఁ దృష్ణను విడువను గూడదు.

౧౩ అతిపరిచయా దవజ్ఞా.
అతిపరిచయ మవజ్ఞకుఁ గారణ మగును.

౧౪. అతిలోభో నాశాయ.
అతిలోభము నాశమునకుఁ గారణ మగును.

౧౫. అతివినయో ధూర్తలక్షణమ్. (స్పష్టము)

౧౬. అతివీర్యవతీవ భేషజే బహు రల్పీయసి దృశ్యతే గుణః.
అల్పవస్తువునందును మిక్కిలి వీర్యవంతమగు నౌషధమునందువలెనే పెద్దగుణము కానవచ్చును.

౧౭. అతి సర్వత్ర గర్హ్యతే.
'అతి' యెందును గర్హింపఁబడును.

౧౮. అతి సర్వత్ర వర్జయేత్.
'అతి' యెందును గూడదు.

౧౯. అత్యుత్కటైః పుణ్యపాపై రిహైవ ఫల మశ్నుతే.
పుణ్యపాపము లధికములగునేని వాని ఫల మిచ్చటనే యనుభవించును.

౨౦. అత్యుచ్ఛ్రియః పతనహేతుః (రూ) పతనాన్తాః సముచ్ఛ్రయాః.
పెరుగుట విరుగుట కొఱకే.

౨౧. అన్ధకూప న్యాయము (రూ) శతాన్ధాః కూపం ప్రవిశన్తి.
ఒక గ్రుడ్డివాఁడు నూతియందుఁ బడఁగా వాని నూఁతగాఁ గొనివచ్చుచున్న వారలును నూఁతి యందుఁ బడిరి. గడ్డరికాప్రవాహన్యాయముగూడ నిట్టిదే.

౨౨. అన్ధపరమ్పరాన్యాయము.
పైయర్థమునందే యిదియుఁ బ్రయుక్త మగును.

౨౩. అధికస్యాధికం ఫలమ్.
అధికపూజాదులవలన నధికఫలమును గలుగును.

౨౪. అనభ్యాసే విషం శాస్త్రం అజీర్ణే భోజనం విషమ్.
అభ్యసింపనపుడు శాస్త్రము విషప్రాయముగా నుండును. జీర్ణము గాకున్నచో భోజనము విషప్రాయముగా నుండును.

౨౫. అనాథప్రేతసంస్కారాత్ కోటియజ్ఞఫలం లభేత్.

గతిలేని శవమును సంస్కరించుటవలనఁ గోటియజ్ఞములు చేసిన ఫలము లభించును.

౨౬. అనాథో దేవరక్షితః

'దిక్కులేనివానికి దేవుఁడే దిక్కు'

౨౭. అనాహూతో౽ధ్వరం గచ్ఛేత్.

పిలువకున్నను యజ్ఞమునకుఁ బోవలెను. యజ్ఞమన్నచోఁ గేవలము యాగమే కాక శేవలోత్సవాదు లని సామాన్యముగా గ్రహింపవలెను.

౨౮. అనుక్త మప్యూహతి పండితో జనః.

పండితుఁడు చెప్పనిదానినిఁగూడ నూహించును. ఇదియే పామరులకు పండితులకును భేదము.

౨౯. అన్యద్భుక్త మన్యద్వాంతమ్.

తిన్నది యొకటి, క్రక్కినది వేరొకటి. అనఁగా "చదివినది శాస్త్రము, సహవాసము సానులతో" నన్నట్లు "చదువునకును ఆచరణమునకును సంబంధము లేదు" అను పక్షమున నిది యుపయుక్త మగును.

౩౦ అన్యథా చింతితం కార్యం దైవ మన్యత్ర చింతయేత్.

తా నొకటి తలఁచిన దైవ మొకటి తలఁచును.

౩౧. అపంథానం తు గచ్ఛంతం సోదరో౽పి విముంచతి.

పెడదారినిఁ బోవువానిని సోదరుఁడును విడుచును.

౩౨. అపయశో యద్యస్తి కిం మృత్యునా ?

అపకీర్తి యుండఁగా నిఁక చావేల ?

౩౩. అపి ధన్వంతరి ర్వైద్యః కిం కరోతి గతాయుషి ?

ధన్వంతరి వచ్చినను మరణించినవానిని బ్రతికించునా ?

౩౪. అపుత్రస్య గతి ర్నాస్తి.

పుత్రులు లేనివాని కూర్ధ్వలోకగతులు లేవు.

౩౫. అపృష్టో౽పి హితం వదేత్.

అడుగకున్నను హితమును జెప్పవలెను.

౩౬. అప్రతిషిద్ధ మనుమతం భవతి.

ప్రతిషేధింపకున్నచో నంగీకరించినట్లే యగును.

౩౭. అంబుని మజ్జంత్యలాబూని; గ్రావాణః ప్లవంతే.

సొరకాయలు నీట మునుఁగుచున్నవి. రాళ్ళు తేలుచున్నవి. "గుండ్లు తేలుచున్నవి బెండ్లు మునుఁగుచున్నవి" అని యాంధ్రభాషీయము.

౩౮. అభావే విరక్తిః (స్పష్టము).

౩౯. అభ్యాగత స్స్వయం విష్ణుః
అతిథి విష్ణువే.

౪౦. అరణ్యచంద్రికాన్యాయము.
"అడవిఁగాచిన వెన్నెల" అనఁగా ప్రయోజనములేదని భావము.

౪౧. అరణ్యరోదనన్యాయము (రూ) అరణ్యరుదిత న్యాయము. (స్పష్టము)

౪౨. అర్ధజరతీయన్యాయము.
అర్ధజరతీ = సగము ముదుసలి; అనఁగా వెండ్రుకలు నల్లఁగా నుండుటచే యువతిగను, స్తనపతనము వలన ముదుసలిగను దోఁచు స్త్రీ; భర్త యట్టి స్త్రీయొక్క కొంతభాగము మాత్రమే గ్రహించి కొంతభాగము విసర్జింపఁడు. అట్లే వేదాదులను ప్రమాణముగా గ్రహించునపుడు "నాకుఁ గొంత ప్రమాణము, కొంత అప్రమాణము" అని వచింపరాదు. గ్రహించినచో సమగ్రముగా గ్రహింపవలయును వదలిన సమగ్రముగా వదలవలెను.

౪౩. అర్థహీనః పురుషో నారీ యా నారీ సార్థతః పుమాన్.
పురుషుఁడు ధనములేమిని బొలఁతియగును. పొలఁతి ధనము కలిగిని బురుషుఁడగును.

౪౪. అర్ధవైశసన్యాయము.
సగము చంపుట "విధినా కృతమర్ధవైశసం నను! మాం కామవధే విముంచతా" కుమారసంభవము.

౪౫. అర్థస్య పురుషో దాసో దాసస్త్వర్థో న కస్యచిత్.
పురుషుఁడు ధనదాసుఁడగును; ధన మెవ్వరికిని దాసత్వ మొనర్పదు.

౪౬. అర్థాతురో న గణయ త్యపకర్ష దోషమ్.
ధనాశగలవాఁ డవమానమును బరిగణింపఁడు.

౪౭. అర్థోహి కన్యా పరకీయ ఏవ.
కన్య పరుల సొత్తే కదా!

౪౮. అల మున్మత్తవచసి కావ్యదూషణోద్భావనేన.
ఉన్మత్త ప్రలాపమునందుఁ గావ్యదూషణముల నెత్తి చూపించి యేమి ప్రయోజనము?

౪౯. అల్పవిద్యో మహాగర్వః.
అల్పవిద్యగలవాని కధికగర్వము.

౫౦. అల్పారంభః క్షేమకరః.
పెద్దయెత్తునఁ గార్య మారంభింపక యలఁతిగాఁ బూనుట మేలు.

౫౧. అవశ్యం పితు రాచారః (స్పష్టము)

౫౨. అవివేకోఽనుశయాయ కల్పతే.

అవివేకము పశ్చాత్తాపమును గలిగించును.

౫౩. అష్టాధ్యాయీ జగన్మాతాఽమరకోశో జగత్పితా.

అష్టాధ్యాయి యనఁగా వ్యాకరణము జగన్మాత; అమరకోశము జగత్పిత.

౫౪. అసారే ఖలు సంసారే సారం శ్వశురమందిరమ్.

అసారమైన యీ సంసారమున (లోకమున) అత్తగారియిల్లు సారమైనది. దీని యుత్తరార్ధ మిది. "హిమాలయే హరః శ్శేతే, హరిశ్శేతే మహోదధౌ"

౫౫. అసిధారావ్రతము.

"కత్తిమీఁది సాము" అని యాంధ్ర లోకోక్తి. దీని కాకర మిట్లున్నది.

శ్లో॥ "యత్రైకశయనస్థాపి ప్రమదా నోపభుజ్యతే
అసిధారావ్రతం నామ వదంతి మునిపుంగవాః" అనియును

"శయనే మధ్యే ఖడ్గం నిధాయ స్త్రీపుంసౌ యత్ర బ్రహ్మచర్యేణ స్వపతః తదసిధారావ్రతం" అనియు

"యువా యువత్యా సార్ధం యన్ముగ్ధభర్తృవదాచరేత్
అంతర్నివృత్తసంగః స్యాత్ అసిధారావ్రతం హి తత్" అనియును గలదు.

౫౬. అస్త్రము స్త్రేణ శామ్యతి.

అస్త్రముచేతనే యస్త్ర ముపశమిల్లును. ఇట్టివే "విషస్య విష మౌషధం" వజ్రం వజ్రేణ భిద్యతే' అనునవి. ఆంధ్రమున "వీరభద్రపళ్లెమునకు హనుమంత పళ్లెము" అను లోకోక్తి గలదు.

౫౭. అహినకులన్యాయము.

పాముముంగిసలవలె స్వభావ వైరముగల వారినిఁ గూర్చి దీని నుపయోగింతురు.

౫౮. అహింసా పరమో ధర్మః.

అహింసయే శ్రేష్ఠధర్మము;

౫౯. ఆకారో హ్రస్వో గుణాస్తు విపులాః

ఆకారము చిన్నది. గుణములు పెద్దవి. మూర్తిచిన్నది. బుద్ధి పెద్దది. పిట్ట కొంచెము కూఁత ఘనము అని యాంధ్రభాషీయము.

౬౦. ఆకృతయో బహుశో విసంవాదిన్యః.

"యత్రాకృతి స్తత్రగుణా భవంతి" అనునది సార్వత్రికము గాదు. పెక్కుచోట్ల నాకృతులు గుణరహితములై యుండును.

౬౧. ఆగజాంత మైశ్వర్యమ్.

ఐశ్వర్యము గజారోహణ మవధిగాఁ గలది.

౬౨. ఆచారః ప్రథమో ధర్మః.

సదాచారము మొదటి ధర్మము.

౬౩. ఆతురే నియమో నాస్తి.

వ్యాధిగ్రస్తుఁడై పడియున్న వానికి నియమముతో బనిలేదు.

౬౪. ఆత్మచ్ఛిద్రం న పశ్యంతి పరచ్ఛిద్రానుసారిణః.

"తప్పులెన్నువారు తమ తప్పు లెఱుఁగరు" "గుఱివెందగింజ తన క్రింది నలుపెఱుఁగదు" అనియును దెలుఁగు సామెతలు.

౬౫. ఆత్మవత్సర్వభూతాని యః పశ్యతి స పశ్యతి.

సర్వభూతములను దనవలెఁ జూచువాఁడే దేవునిఁ జూచును.

౬౬. ఆత్మవ న్మన్యతే జగత్.

జగత్తును దనవలెనే చూచుకొనును.

౬౭. ఆదౌ పూజ్యో గణాధిపః.

ఎల్లవేల్పులకన్న మొదట గణపతినిఁ బూజింపవలయును.

౬౮. ఆపద్యపి సతీవృత్తం కిం ముంచంతి కులస్త్రియః?

స్త్రీలాపదలందును దమ పాతివ్రత్యమును విడువరు.

౬౯. ఆమ్రవణన్యాయము.

మామిడితోఁటయం దితరవృక్షములు గొలఁదిగా నున్నను బెక్కు మామిళ్ళుంటచే దానిని మామిడి తోఁటయందురు. కాన ఆమ్రవణమన్న మాత్రమున నితర వృక్షములు లేవనికాదు. "ప్రాధాన్యేన వ్యపదేశా భవంతి" అనికదా మర్యాద.

౭౦. ఆయతస్వభావాని దుఃఖాని

స్వభావముగా దుఃఖములు దీర్ఘకాల మనువర్తించుచున్నట్లుండును.

౭౧. ఆయాతః ప్రవాహః; కేన వార్యతే.

వరదవచ్చినది; ఎవ రాఁపఁగలరు!

౭౨. ఆయు ర్మర్మాణి రక్షతి.

ఆయువు మర్మములను రక్షించును. అనఁగా "ఆయువున్నచో నీటిలో వేసినను ఎదురీదుకొని వచ్చు"నని తెలుఁగు సామెత వంటిది.

౭౩. ఆయు ర్యాతి దినే దినే.

దిన దినమును వయస్సు చెల్లిపోవుచున్నది.

౭౪. ఆరంభశూరాః ఖలు దాక్షిణాత్యాః.

దాక్షిణాత్యులు కార్యారంభమున శూరత్వమునుజూపి క్రమక్రమముగాఁ గార్యమును జా విడుతురు.

౭౫. ఆరోగ్యం భాస్కరా దిచ్ఛేత్ (స్పష్టము)

౭౬. 'ఆలస్యా దమృతం విషమ్ (స్పష్టము).

౭౭. ఆశావధిం కో గతః.

ఆశయొక్క యవధి నెవఁడు పొందెను ?

౭౮. ఆహారే వ్యవహారే చ త్యక్తలజ్జ స్సుఖీ భవేత్.

ఆహారమందును వ్యవహారమందును సిగ్గుపడనివాఁడు సుఖపడును.

౭౯. ఇతో భ్రష్ట స్తతో భ్రష్టః

ఏదియు లభింపక చెడినవాఁడు. "రెంటికిం జెడిన రేవఁడు" అని తెలుఁగుసామెత.

౮౦. ఇతో వ్యాఘ్ర ఇత స్తటీ.

ఇటు పులి; ఇటు చఱియ (ఏటవాలుగనున్న పర్వతభాగము.)

ఇటు నుయ్యి, అటు గొయ్యి అని తెలుఁగు సామెత.

౮౧. ఇచ్ఛామాత్రా ప్రభో స్సృష్టిః

ఈశ్వరునికి సృష్టికార్యము ఇచ్ఛామాత్రము.

౮౨. ఈర్ష్యా హి వివేకపరిపంథినీ.

ఈర్ష్య యుక్తాయుక్త వివేకమునకు శత్రువు.

౮౩. ఈషద్వైషమ్య మవివక్షితమ్.

ఈషద్భేదము గమనింపఁ దగినదిగాదు.

౮౪. ఉత్తమం హ్యున్నతాసనమ్. (స్పష్టము)

౮౫. ఉత్తమస్య క్షణం కోపః,

ఉత్తమునకుఁ గోపము క్షణకాలము మాత్రమే యుండును.

౮౬. ఉత్తమా కులవిద్యా స్యాత్.

"కులవిద్యకు సాటిలేదు గువ్వలచెన్నా !"

౮౭. ఉత్పథం ప్రతిపన్నస్య పరిత్యాగో విధీయతే.

పెడదారినిఁ బోవువానిని విడువవలయును.

౮౮. ఉత్పద్యంతే ప్రలీయంతే దరిద్రాణాం మనోరథాః.

దరిద్రులకుఁ గోర్కులు పొటమరించును; అడఁగిపోవును.

దీని యుత్తరార్థమిది. "బాల్యే వైధవ్యదగ్ధానాం కులస్త్రీణాం కుచా వివ"

౮౯. ఉద్యోగో నరభూషణమ్.

ఉద్యోగమే నరభూషణము.

౯౦. ఉద్యోగః పురుషలక్షణమ్.

పురుషకారము పురుషలక్షణము.

౯౧. ఉపానద్గూఢపాదస్య నను చర్మాస్తృతైవ భూః.
చెప్పుల కాళ్ళవానికి నేలయంతయు తోలుతోఁ గప్పఁబడినట్లుండును.

౯౨. ఉష్ణ ముష్ణేన శీతలమ్.
వేఁడి వేఁడిచేతఁ జల్లఁబడును.

౯౩ ఊషరబీజన్యాయము.
"చవిటినేలఁ జాఁతిన విత్తనము" అనఁగా వ్యర్థప్రయత్నము.

౯౪. ఋణం కృత్వా ఘృతం పిబేత్.
ఋణమును జేసి నెయ్యి త్రాగవలెను. (ఇది చార్వాక సిద్ధాంతము)

౯౫. ఋణశేషం శత్రుశేష మగ్నే శ్శేషం న శేషయేత్.
ఋణశేషమును, అగ్నిశేషమును, శత్రుశేషమును ఉంచరాదు.

౯౬. ఋద్ధి శ్చిత్తవికారిణీ.
విత్తసమృద్ధి చిత్తవికారమును గలిగించును.

౯౭. ఏకః పాపాని కురుతే; ఫలం భుంక్తే మహాజనః.
ఒకఁడు చెడుఁగుజేయును, మహాజనులు గాని ఫల మనుభవింతురు.

౯౮. ఏకక్రియా ద్వ్యర్థకరీ.
రెండు ప్రయోజనములు గల ఒక పని.

౯౯. ఏక స్స్వాదు న భుంజీత.
ఒంటరిగాఁ బిండివంటలతో భుజింపరాదు.

౧౦౦. ఏకేన చక్రేణ న రథస్య గతి ర్భవేత్.
ఏకచక్రముతో రథము నడవదు.

౧౦౧. ఏకో న గచ్ఛే దధ్వానం.
ఒంటరిగాఁ ద్రోవ నడువరాదు.

౧౦౨. ఏకో హి దోషో గుణసన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః.
చంద్రకిరణములందు మచ్చవలెనే గుణసముదాయము నందొక దోష మడఁగును.

౧౦౩. ఏతి జీవంతమానందో నరం వర్షశతాదపి.
'బ్రతికియుండిన సుఖములు బడయవచ్చు' అని యాంధ్రజాతీయము.

౧౦౪. ఓతప్రోతన్యాయము.
పడుగుపేకలవలె నొకదానితో మఱొకటి కలసినవిధమును దెలుపుట కిది యుపయుజ్యమాన మగును.

౧౦౫. ఓదకాంత మనువ్రజేత్.
ఉదకాంతమువఱకు బంధువును సాఁగనంపవలయును.

౧౦౬. ఔషధార్థం సురాం పిబేత్.

మందుగా మద్యమును త్రావవచ్చును.

౧౦౭. కం శ్రీర్న దర్పయతి ?

సిరి యెవనిని మత్తిల్లఁజేయదు ?

౧౦౮. కః కాలః కో ధర్మః ?

ఏకాలమో ? ఏధర్మమో ?

౧౦౯. కదలీవంధ్యాన్యాయము.

తన జీవితకాలములో నరఁటి యొక్కమారే ఫలించును; అట్లే యొక్క బిడ్డను మాత్రము కని పిమ్మట గొడ్రాలయిన స్త్రీ.

౧౧౦. కన్యాపితృత్వం ఖలు నామ కష్టమ్.

కన్యకుఁ బితగా నుండుట యనఁగా నాడుబిడ్డను గాంచుట, లేక పెండ్లికానిబిడ్డ యింట నుండుట మిక్కిలి దుఃఖకారణము.

౧౧౧. కపిత్థం సర్వదా పథ్యం; కదళీ న కదాచన.

వెలఁగకాయ యెల్లప్పుడును బథ్యమే; అరఁటి యెన్నడును బథ్యముగాదు.

౧౧౨. కరతలామలకన్యాయము. (రూ) కరామలకన్యాయము; హస్తామలకన్యాయము.

"అఱచేతి నిమ్మపండు" అనఁగా స్పష్టముగా గోచరించునది.

౧౧౩. కరబదరన్యాయము. ,,

౧౧౪. కరస్థ బిల్వన్యాయము. ,,

౧౧౫. కర్మణి వ్యజ్యతే ప్రజ్ఞా; స్వస్థః కోవా న పండితః.

పనివడినపుడు ప్రజ్ఞ బయలుపడును. పనిలేనపుడు ప్రతివాఁడును బ్రజ్ఞావంతుఁడే.

౧౧౬. కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన.

నీకుఁ గర్మయందే యధికారముగాని ఫలమందు లేదు.

౧౧౭. కవిః క్రాంతదర్శీ.

కవి దివ్యదృష్టి గలవాఁడు.

౧౧౮. కాకతాళీయన్యాయము.

కాకి వచ్చినది. తాటిపండు పడినది. దానినిఁ గాకి యనుభవించినది. అతర్కితోపనత మగు మేలునుగూర్చి దీనిని వ్యవహరింతురు. అతర్కితోపనత మగు కీడునుగూర్చికూడ వాడుదురు. కాని మేలునుగూర్చి యిదియుఁ గీడునుగూర్చి 'అజాకృపాణీయము' అనునదియు వాడుట యుక్త మని నాతలంపు.

౧౧౯. కాకదంతపరీక్షా (రూ) కాకదంతగణనా; కాకదంతగవేషణా

కాకికి దంతము లున్నవా? లేవా? ఉన్నచో నెన్నియున్నవి? క్రిందివెన్ని? పైవెన్ని? ఇత్యాది ప్రశ్నలును దత్పరీక్షణమును వ్యర్థము. నిరర్థకప్రశ్నలను వేయునపుడు దీని నుపయోగింతురు. ఏతత్సదృశమైనది "చొప్పదంటు ప్రశ్నలు" అని.

౧౨౦. కాకవంధ్యాన్యాయము.

కాకి తన జీవితకాలములో రెండు గ్రుడ్లు మాత్రమే పెట్టును. అట్లే యిరువురు బిడ్డలను మాత్రము కని గొడ్రాలయిన స్త్రీ కాకవంధ్య.

౧౨౧. కాకాక్షిన్యాయము (రూ) కాకాక్షిగోళకన్యాయము.

కాకి కొక్కటే కన్ను గనఁబడును. అది యేప్రక్కఁ జూచిన నాప్రక్కకే కనఁబడును. ఏ ప్రక్కఁజూడఁదలఁచిన నా కంటి నుపయోగించుకొనును. అట్లే వాక్యములం దన్వయము సేయునపు డొక శబ్దమును నొకతూరి పూర్వమునకును నొకతూరి పరమునకును నన్వయింతురు. ఎట్లన "ద్వీపోఽస్త్రియా మంతరీపం" అని యమరము. ఇట 'అస్త్రియా' మన్న పద మొకతూరి 'ద్వీప' పదముతోడను, మరొకతూరి 'అంతరీప' పదముతోడను, నన్వయించును.

౧౨౨. కాంచనాత్కర్మమోచనమ్.

కనకమువలనఁ గర్మ వదలును.

౧౨౩. కాచమణిన్యాయము.

కాచము కాచమే (గాజు); మణి మణియే
మణి ర్లుఠతి పాదేషు కాచ శ్శిరసి ధార్యతే
యథైవాస్తే తథైవాస్తాం కాచః కాచో మణిర్మణిః
ఇట్టిదే కాకపికన్యాయము, హంసబకన్యాయము. మొ.

౧౨౪. కాచమూల్యేన విక్రీతో హంత! చింతామణి ర్మయా.

అయ్యో! చింతామణిని గాజుముక్క కమ్ముకొంటిని.

౧౨౫. కామార్తా హి ప్రకృతికృపణా శ్చేతనాచేతనేషు.

కామార్తులు యుక్తాయుక్త వివేకశూన్యులు; గానఁ జేతనాచేతనములను దీనులై యాచింతురు.

౧౨౬. కామినా మధరాస్వాద స్సురతా దతిరిచ్యతే.

కాముకులకుఁ బ్రియాధరపానము సురతముకన్నఁ బ్రియతరము.

౧౨౭. కామీ స్వతాం పశ్యతి.

కాముకుఁడు తన వలచిన యువతియొక్క చేష్టలన్నియు బ్రకృతిసిద్ధములైనను దన్నుఁ గూర్చిన వనియే తలంచును.

౧౨౮. కారణగుణన్యాయము.

"కారణగుణాః కార్యే సంక్రామంతి" అనఁగా ఘటమున నుపాదానకారణమగు మంటియొక్క గుణమైన నైల్యాదులు కార్యమగు ఘటమందు కనఁబడును.

౧౨౯. కార్యం లఘుః ప్రయోజనం గుర్వేవ.
కార్యము చిన్నది. లాభము పెద్దది.

౧౩౦. కాలస్య కుటిలా గతిః.
కాలము వంకరగా నడచును.

౧౩౧. కాలే ఖలు సమారబ్ధాః ఫలం బధ్నంతి నీతయః.
ఉచితమగు కాలమునఁ బ్రారంభింపఁబడిన నీతులు ఫలించును.

౧౩౨. కాలో హి బలవత్తరః.
అన్నింటికన్నఁ గాలము బలవత్తరము.

౧౩౩. కిమివహి న రమ్యం మృగదృశః
స్త్రీకి సంబంధించిన దేది రమ్యముగాదు ?

౧౩౪. కిమివహి మధురాణాం మండనం నాకృతీనామ్ ।
స్వభావముగా నందముగా నున్న వారి కేది యందము నీయదు ?

౧౩౫. కీలప్రతికీల న్యాయము.
గట్టితనమునకై యిరువైపుల మేకులు బిగించిన విధమున నొక ప్రమాణమున కవష్టంభకముగా మరొక ప్రమాణమును జూపుదురు. అట్టిచో నిది ప్రయుజ్యమానమగును.

౧౩౬. కుకృత్యే కో న పండితః ?
చెఱుపు చేయుట కెవఁడు చాలఁడు ?

౧౩౭. కుడ్యం వినా చిత్రకర్మ.
గోడలేని చిత్తరువు.

౧౩౮. కూప మండూకన్యాయము (రూ) కూపస్థమండూక న్యాయము
నూతి కప్ప (అన్యప్రపంచ మెఱుఁగనిది)

౧౩౯. కూపకూర్మ న్యాయము.
నూతితాఁబేలు (అన్యప్రపంచ మెఱుఁగనిది)

౧౪౦. కృతే కార్యే కిం ముహూర్తప్రశ్నేన ?
పని ముగిసిన వెనుక మహూర్తప్రశ్న మేల ?

౧౪౧ కృషితో నాస్తి దుర్భిక్షమ్.
కృషివలన ననఁగా కృషి సేసినచోఁ గఱవులేదు.

౧౪౨. కూపయంత్ర ఘటికాన్యాయము.
ఏతాము నూతియొక్క క్రిందికిని మీఁదికినిఁ బోవుచుండును. మనుష్యుఁడును క్రమముగా నుచ్చ నీచతలను బొందుచుండును.

౧౪౩. కైరజీర్ణభయా ద్భ్రాత ర్భోజనం పరిహీయతే?
సోదరుఁడా! అజీర్ణభయమున నెవఁడు భోజనమును మానును?

౧౪౪. కోశవా నాచార్యః
గ్రంథసముదాయము గలవాఁడే యాచార్యుఁడు. అనఁగాఁ బామరులు గ్రంథ సముదాయమును జూచి యీతఁడు వీని నన్నిఁటినిఁ జదివినవాఁడనియు మహావిద్వాంసుఁ డనియును భావింతురు.

౧౪౫. కౌపీనవంతః ఖలు భాగ్యవంతః.
గోఁచి గలవారే యనఁగా మునులు భాగ్యవంతులు (బ్రహ్మసుఖము గలవారు)

౧౪౬. క్రియాసిద్ధి స్సత్త్వే భవతి; మహతాం నోపకరణే.
మహనీయులకు వారి మహత్త్వమువలననే కార్యసిద్ధి యగును. కానీ సాధనములవలనఁ గాదు.

౧౪౭. క్రియా కేవల ముత్తరమ్ (స్పష్టము).

౧౪౮. క్లేశః ఫలేన హి పునర్నవతాం విధత్తే.
పడిన క్లేశము ఫలించినపుడు క్లేశముగాఁ దోఁపదు.

౧౪౯. క్షతే క్షారన్యాయము.
పుండుమీఁద గారము రాచినట్లు; క్షారశబ్దమునకు ఉప్పని యర్థమును జెప్పి "పుండుమీఁద నుప్పు రాచినట్లు" అని కొందఱు చెప్పుదురు. 'కానీ యాపస్తంబసూత్రమున 'క్షారలవణవర్జనంచ' అను సూత్రము నందలి క్షారశబ్దమునకుఁ గారమని యర్థ మంగీకృతము గానఁ దెలుఁగుజాతీయము నకుఁ గూడ గార మనియే యర్థమును గ్రహించితిని.

౧౫౦. క్షతే ప్రహారా నిపతంతి.
దెబ్బమీదనే దెబ్బలు పడును. తగిలిన కాలికే తగులు నని యాంధ్రజాతీయము.

౧౫౧. క్షయే క్షేమం సుదుర్లభమ్.
కృశించుకాలమున ననఁగా నాపత్కాలమున క్షేమము మిక్కిలి దుర్లభము.

౧౫౨. క్షిప్ర మక్రియమాణస్య కాలః పిబతి సంపదః.
కార్యములు త్వరగా ముగింపకున్నచోఁ గాలము సంపదలను నశింపఁజేయును. 'అలస్యా దమృతం విషం' వంటిది.

౧౫౩. క్షీణా నరాః కాపురుషా భవంతి.
ఆపన్నులయి క్షీణించినవారు దుర్జను లగుదురు.

౧౫౪. క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి.
పుణ్యక్షయము కాఁగానే మరల మర్త్యలోకమునకు వత్తురు.

౧౫౫. క్షుత్స్వాదుతాం జనయతి.
ఆఁకలి రుచినిఁ బుట్టించును.

౧౫౬. ఖలేకపోతన్యాయము.

కళ్ళమునఁ బావురము లన్నియు నొకమాఱు వ్రాలినట్లు.

౧౫౭. గగనరోమంథన్యాయము.

ఆకాశమును నెమరువేయుట, అనఁగా నసాధ్యమైన పనికిఁ బూనుట.

౧౫౮. గగనారవిందన్యాయము. (రూ) గగనకుసుమన్యాయము. నభః పుష్ప న్యాయము. (సష్టము)

౧౫౯. గజభుక్తకపిత్థన్యాయము.

'ఏనుగుతిన్న వెలగపండు'

"కం. సిరి దాఁబోయినఁ బోవును, కరి మ్రింగిన వెలగపండు కరణిని సుమతీ!"

౧౬౦. గజస్నాన న్యాయము.

'నిష్ఫలము అని యర్థము. స్నానమాడినను గజము నెత్తిపై మట్టినిఁబోసికొనును. అట్టివాఁడు "స్నాత్వాకాలకుఁడు" అనఁబడును.

౧౬౧. గండస్యోపరి స్ఫోటః (రూ) గండస్యోపరి పిటకః.

పుండుపైఁ బొక్కులేచినది; "గోరుచుట్టుపై రోకంటిపోటు" అని యాంధ్రజాతీయము.

౧౬౨. గండూషజలమాత్రేణ శఫరీ ఫర్ఫరాయతే.

పుడిసెఁడు నీరున్న మాత్రమునఁ జేప మిట్టి మిట్టి పడును.

౧౬౩. గడ్డరికాప్రవాహన్యాయము (రూ) గడ్డాలికా ప్రవాహన్యాయము

గడ్డరిక = గొఱ్ఱె. ఒకగొఱ్ఱె ప్రవాహమునఁ బడగా దాని వెంటనే వచ్చుచున్న మందగొఱ్ఱె లన్నియును బడును. మేఁకదాటు, గొఱ్ఱెదాఁటు అనియు నాంధ్రమున వ్యవహారము గలదు. అంధపరంపరాన్యాయము వంటిది.

౧౬౪. గతజల సేతుబంధన న్యాయము.

నీరు పోయిన పిమ్మట నడ్డకట్ట వేయుట; ఇట్టిదే చేతులుగాలిన పిమ్మట నాకులు పట్టుట అని యాంధ్రజాతీయము.

౧౬౫. గతజీవస్య పునః కిమౌషధైః.

చచ్చినవానికి మందు లెందుకు ?

౧౬౬. గతానుగతికో లోకో న లోకః పారమార్థికః.

లోకులు ముందుఁబోవువానిని వెంబడించి పోవుదురు. కానీ పరమార్థముఁ దెలిసి వెంబడింపరు.

౧౬౭. గంధర్వనగరన్యాయము.

ఆకాశమున మేఘబృంద మనుక్షణమును జిత్రవిచిత్రరూపములఁ బొందుచు మాఱుచుండును. దీనిని గంధర్వనగర మందురు. అనఁగా నగరమను భ్రాంతినిఁ గలిగించు చిత్రము.

౧౬౮. గుడజిహ్వికా న్యాయము.

పిల్లలకుఁ జేదుమందీయవలసినపుడు బెల్లమును బెట్టెదమని చెప్పి ముందు కొంచెము బెల్లముఁ బెట్టి యాపియును బెల్లమే యను భ్రాంతినిఁ గలిగించి చేదుమం దిచ్చి తినిపింతురు. దురవగాహములగు విషయములను బోధించునపుడు గురువులు బాలురకు మొదట సుఖవిషయములను బోధించుచుఁ గ్రమక్రమముగాఁ దత్తద్విషయములను బోధింతురు. ఇట్టియెడ నిది యుపయుక్తమగును. (చూ. ప్రథమాపిథమధవః పిబంతి కటు భేషధం)

౧౬౯. గుణాః పూజాస్థానం గుణిషు; నచ లింగం నచ వయః.

గుణములు పూజ్యములు గానీ గుణియొక్క స్త్రీ పుంసత్వ భేదముగానీ వయస్సుగానీ కాదు.

౧౭౦. గుణాః సర్వత్ర పూజ్యంతే పితృవంశో నిరర్థకః.

గుణములే పూజ్యములు. పితృవంశము నిరర్థకము.

౧౭౧. గుణిని గుణజ్ఞో రమతే.

గుణవంతుఁడు గుణవంతుని నభిమానించును.

౧౭౨. గుణీ గుణం వేత్తి న వేత్తి నిర్గుణః.

గుణవంతుఁడు గుణమును గ్రహించును. నిర్గుణుఁడు గ్రహింపఁజాలఁడు.

౧౭౩ గురుకృతదండో న దోషావహః.

పెద్దలు చేసిన దండము దోషావహము గాదు.

౧౭౪. గురునిందా అధోగతిః.

గురునింద అధోగతికిఁ గారణము.

౧౭౫. గోముఖ వ్యాఘ్రన్యాయము.

ముఖమున సాధుత్వమును హృదయమున దుష్టత్వమును గలవానినిఁ గూర్చి యిగి యుపయుక్తమగును.

౧౭౬. గౌరవం లాఘవం చాపి ధనాధననిబంధనమ్.

కలిమినిఁ బట్టి గౌరవము. లేమినిఁబట్టి లాఘవము.

౧౭౭. ఘటానాం నిర్మాతుస్త్రిభువనవిధాతుశ్చ కలహః.

కుండలను జేయు కుమ్మరికిని ముల్లోకములను సృజించు బ్రహ్మకును గలహము. అనఁగా కుమ్మరి బ్రహ్మదేవునిపయి స్పర్థించుచున్నాఁడట.

౧౭౮. ఘటీయంత్రన్యాయము (రూ) కూపయంత్రఘటికాన్యాయము.

ఏతాము నూతియొక్క క్రిందికిని మీఁదికినిఁ బోవుచుండును. మనుష్యుఁడును గ్రమముగా నుచ్చ నీచతలను బొందుచుండును.

**౧౭౯. ఘట్టకుటీప్రభాతన్యాయము.**

'సుంకపుఁ జావడివద్దఁ దెల్లవాఱుట' అనఁగా నొక బండివాఁడు సుంకపుఁ జావడివద్ద సుంకముఁ జెల్లించి పోవలసియుండఁగా దాని నెగవేయఁదలఁచి యర్ధరాత్రమున బండినిఁ బెడదారినిఁ దోలుకొని పోయి చీకటిలో దారినిఁ దెన్నును గానక తెల్లవాఱునప్పటికి నా చావడివద్దకే వచ్చెనఁట. 'తప్పించుకొన నలవిగానిది' అని భావము.

**౧౮౦. ఘుణాక్షర న్యాయము**

ఘుణమనఁగా నొకానొక ప్రానితొలుచుపురుగు అది తొలుచునపు డయత్నముగా నక్షరము లేర్పడును. అక్షరాకారమునఁ దొలవవలయు నని దానికి దలంపు లేకున్నను నక్షరరూప మేర్పడును.

**౧౮౧. ఘోటక బ్రహ్మచారిన్యాయము.**

మగగుఱ్ఱ మాడుగుఱ్ఱమును జూడనంతవఱకు మోహరహితముగాక యుండును. చూచెనా యిఁక దానిని వదలదు. అట్లే స్త్రీనిఁ జూడనంతవఱకును మోహరహితుఁడుగాక చూచినపిమ్మట దానిని విడువని బ్రహ్మచారి.

**౧౮౨. చర్వితచర్వణము.**

నమలినదే మరల నములుట. ఇట్టిదే పిష్టపేషణము.

**౧౮౩. చంద్రచకోరన్యాయము.**

చకోరములు చంద్రకిరణములను భక్షించును. కావునఁ జంద్రుఁ డెన్నఁ డుదయించునా యని చకోరములు వేచియుండును. ఒక గొప్పవాని దర్శనార్థము ప్రతీక్షించుచున్నవారినిఁగూర్చి దీని నుపయోగింతురు.

**౧౮౪. చాతక జీమూతన్యాయము. (రూ) మేఘచాతకన్యాయము.**

చాతకపక్షి మేఘోదకమును భూపతితముగాకుండనే త్రావును. కావున వర్షాకాలమున నీరు త్రావి మరల వర్షాకాలము దనుక మేఘునికై యెదురుచూచుచుండును.

**౧౮౫. చింతామణిం పరిత్యజ్య కాచమణిం గృహ్ణాతి.**

చింతామణిని విడిచి గాజుపూసను గ్రహించుచున్నాఁడు. ఇట్టిదే 'బెల్లము పాఱవైచి ఆకు నాకినట్లు' అని యాంధ్రభాషీయము.

**౧౮౬. ఛత్రిన్యాయము.**

పదిమందిలో నైదుగురు గొడుగులను దాల్చియు నైదుగురు దాల్పకయు బోవుచున్నపుడు దూరస్థులు "అదిగో! గొడుగులవారు పోవుచున్నారు" అని చెప్పుదురు.

**౧౮౭. ఛిద్రేష్వనర్థా బహులీభవంతి (రూ) విపద్విపద మనుధావతి.**

ఆపదలపై నాపదలు వచ్చును. దీనికి విరుద్ధమైనది పండుగులపైఁ బండుగలు.

**౧౮౮. జఠరం కో న బిభర్తి కేవలమ్.**

ఎవఁడు తన పొట్టనుమాత్రము నింపుకొనఁడు ?

౧౮౯. జనవాక్యంతు కర్తవ్యమ్.
పదుగురిమాటను పాటింపవలయును.

౧౯౦. జలాంజలిన్యాయము.
పోయినదానికై నీళ్ళు వదలుట.

౧౯౧. జలాక్షర న్యాయము.
నీటిపై వ్రాలు (నిలుకడ లేనిది).

౧౯౨. జాతస్య మరణం ధ్రువమ్.
పుట్టినవాఁడు గిట్టక మానఁడు.

౧౯౩. జామాతా దశమో గ్రహః.
అల్లుఁడు పదవగ్రహము.

౧౯౪. జీర్ణ మంగే సుభాషితమ్.
సుభాషితము వినువారును, ఆచరించువారును లేమినిఁ గడుపున జీర్ణించును.

౧౯౫. జ్ఞాతిశ్చే దనలేన కిమ్?
జ్ఞాతియున్నచో నిప్పేల? జ్ఞాతిగుఱ్ఱు అరఁటికఱ్ఱు వదలదని యాంధ్రభాషీయము.

౧౯౬. జ్యేష్ఠత్వంతు నహి జ్యైష్ఠ్యే జ్యేష్ఠత్వం గుణ ఉచ్యతే.
జ్యేష్ఠత్వమనఁ బెద్దవాఁడగుటగాదు. గుణమునుబట్టి వచ్చిన పెద్దతనమే పెద్దతనము.

౧౯౭. జ్యేష్ఠో భ్రాతా పితృసమః.
పెద్దన్న తండ్రితో సమానుఁడు.

౧౯౮. తక్రకౌండిన్య న్యాయము.
"బ్రాహ్మణుల కందఱికిని పెరుగువడ్డింపుము. కౌండిన్యునకు మాత్రము మజ్జిగ వడ్డింపుము" అన్నపుడు కౌండిన్యుఁడు బ్రాహ్మణుఁడైనను సామాన్యవిధి యిటఁ బ్రవర్తిల్లదు. విశేషవిధిచే సామాన్యవిధికి బాధ గలిగినపుడీ న్యాయము వర్తించును.

౧౯౯. తక్రాంతంతు భోజనమ్.
భోజనముచివర మజ్జిగను బోసికొనవలయును.

౨౦౦. తద్ధితమూఢో వైయాకరణః; తద్ధితరూఢో వైయాకరణః.
సామాన్యముగా వైయాకరణుఁడు సిద్ధాంతకౌముదిలోని తద్ధిత భాగమును జదువఁడు. కావున నందు మూఢుఁడై యుండును. తద్ధితరూఢుఁడే యనఁగాఁ దద్ధితభాగమును క్షుణ్ణముగాఁ జదివిన వాఁడే వైయాకరణుఁడు.

౨౦౧. తప్తేన సంధాన ముపైతి తప్తః.
కరిగిన పదార్థము కరిగినపదార్థముతోడనే కలియును. సమానవ్యసనతప్తుఁ డట్టివానితోడనే కలియును.

**౨౦౨. తవాప్యర్థం మమాప్యర్థమ్.**

నీకును సగము నాకును సగము. ఇట్టిదే "దొంగలును దొంగలును గలిసి యూళ్లు పంచుకొన్నారు." అని యాంధ్రభాషీయము.

**౨౦౩. తాతస్య కూపోఽయ మితి బ్రువాణాః క్షారం జలం కాపురుషాః పిబంతి.**

మా తండ్రిగారు త్రవ్వించిన బావియని మూఢులు ఉప్పునీళ్ళు త్రావుదురు.

**౨౦౪. తిలతండుల న్యాయము.**

నువ్వులును బియ్యమును గలిపిన విధము.

**౨౦౫. తిలాంజలి న్యాయము.**

నువ్వులనీళ్ళు వదలు విధము.

**౨౦౬. తృణచ్ఛన్నకూపన్యాయము.**

గడ్డికప్పుకొనియున్న బావివిధము. గోముఖవ్యాఘ్రము వంటిది.

**౨౦౭. తృణేన కార్యం భవతీశ్వరాణామ్.**

సర్వసమర్థులకును గడ్డిపరకతోఁ బనిపడును.

**౨౦౮. తృణై ర్విరచ్యతే రజ్జు ర్బధ్యంతే తేన దంతినః.**

తృణములు త్రాడుగా నేర్పడి యేనుఁగులను బంధించుచున్నవి. ఇట్టిదే "బలవంతమైన సర్పము చలిచీమలచేతఁ జిక్కి చావదె సుమతీ!"

**౨౦౯. త్రిశంకుస్వర్గన్యాయము (స్పష్టము).**

**౨౧౦. దగ్ధబీజన్యాయము.**

కాలిన లేక వేఁగిన విత్తనము మొలకెత్తని విధము.

**౨౧౧. దండాపూపన్యాయము.**

దండమున నపూపములు (చక్కిలములు మొ.) గ్రుచ్చఁబడియున్నవి. ఆ దండమును నెలుకను గొఱికివేసిన వనఁగా నపూపములుకూడ భక్షితములయిన వని వేఱుగాఁ జెప్పనక్కఱలేదు. ఇట్టి విధము.

**౨౧౨. దండో దశగుణో భవేత్ (స్పష్టము).**

**౨౧౩. దర్దురా యత్ర వక్తార స్తత్ర మౌనం హి శోభనమ్.**

కప్పలు వక్తలగుచోట మౌనమే మంచిది.

**౨౧౪. దశమాతా హరీతకీ.**

కరకకాయ పదిమంది తల్లుల పెట్టు.

**౨౧౫. దుఃఖమేవ సర్వం వివేకినః.**

వివేకికి సమస్త ప్రపంచమును దుఃఖమయముగానే యుండును.

౨౦౬. దుఃఖితే మనసి సర్వమసహ్యం.
ఉల్లము త్తలపడుచుండ నెల్లయు సేవగోలుపును.

౨౦౭. దుర్బలస్య బలం రాజా.
దుర్బలునకు రాజే బలము.

౨౦౮. దుష్కరం కిం మహాత్మనామ్ ?
మహాత్ములకుఁ జేయరాని దేమున్నది ?

౨౦౯. దూరస్థాః పర్వతా రమ్యా స్సమీపస్థాస్తు బర్బరాః.
దూరపుకొండలు నునుపు; దగ్గఱకుఁబోయిన సెగుడు దిగుడు.

౨౧౦. దృష్టం కిమపి లోకేఽస్మిన్ న నిర్దోషం న నిర్గుణమ్.
ఈ లోకమున దోషశూన్యమైనదియు, గుణశూన్యమైనదియును గానరాదు. ప్రతిదానియందును గుణదోషము లుండును.

౨౧౧. దేవరన్యాయము.
దేవరుఁ డనఁగా భర్తయొక్క అన్న లేక మఱఁది. సంతతి నిర్వంశమగుచుండఁగా దేవరుఁడు మఱఁదలియందు లేక వదినెయందు సంతానముఁ గని వంశము నిలుపవచ్చును. పాండు ధృతరాష్ట్రులు దేవరన్యాయమున వ్యాసునివలన విచిత్రవీర్యుని భార్యలగు నంబికాంబాలికలయం దుదయించిరి. ఇట్టివిధము.

౨౧౩. దేవం విక్రీయ తద్యాత్రోత్సవ మకార్షీత్.
ఒకఁడు దేవుని విక్రయించి యాధనముతో నా దేవతోత్సవము చేసెనఁట.

౨౧౪. దేహళీదత్తదీపన్యాయము.
గుమ్మమునఁ బెట్టిన దీపము గృహబాహ్యాభ్యంతరములకు నొక్కమాఱే వెలుఁగిచ్చును. ఇట్టి విధము.

౨౧౫. దైవస్య చిత్రా గతిః
దైవగతి చిత్రమైనది.

౨౧౬. దైవ మత్రాతిరిచ్యతే
అన్నింటిని దైవ మతిశయించును.

౨౧౭ ద్రవిడ ప్రాణాయామన్యాయము (లేదా) ద్రావిడ ప్రాణాయామన్యాయము.
'ద్రావిడులు ప్రాణాయామము సేయునపుడు చేతితో ముక్కును నూటిగాఁ బట్టుకొనక తల చుట్టును ద్రిప్పి పట్టుకొందురు. చెప్పవలసినదానిని సరిగాఁ జెప్పక త్రిప్పిత్రిప్పి చెప్పునపుడు దీని నుపయోగింతురు.

౨౧౮. ధనక్షయే వర్ధతే జాఠరాగ్నిః.
ధనము పోఁగా నాఁకలి పెరుగును. "దరిద్రున కాఁకలి యెక్కువ" యని తెలుగు సామెత.

**౨౨౯. ధనమూల మిదం జగత్.**

జగత్తునకు ధనము ప్రధానము.

**౨౩౦. ధర్మఏవ హతో హంతి ధర్మో రక్షతి రక్షితః.**

ఎవని యధర్మము వాని నశింపఁజేయును. ఎవనిధర్మము వానినిఁ గాపాడును.

**౨౩౧. ధర్మంచ చింతయేత్ ప్రాజ్ఞః.**

ప్రాజ్ఞుఁడు ధర్మాచరణమును గూర్చి చింతింపవలయును.

**౨౩౨. ధర్మం చర (స్పష్టము)**

**౨౩౩. ధర్మస్య త్వరితా గతిః.**

ధర్మగతి వేగముగలది. అనఁగా ధర్మాచరణమునకు జాలస్యము కూడదు.

**౨౩౪. ధర్మేణ హీనాః పశుభి స్సమానాః.**

ధర్మహీనులు పశుసదృశులు.

**౨౩౫. ధర్మోజయతి (స్పష్టము).**

**౨౩౬. ధాతా యథాపూర్వ మకల్పయత్.**

మహాప్రళయానంతరమున బ్రహ్మ పూర్వయుగమునందువలెనే తత్తత్సర్వ వస్తువులను తిరిగి సృష్టించుచుండును.

**౨౩౭. ధైర్యం సర్వత్ర సాధకమ్.**

ఎల్లెడల ధైర్యము కార్యసాధకము.

**౨౩౮. ధైర్యే సాహసేచ లక్ష్మీః.**

ధైర్యమునందును సాహసమునందును లక్ష్మి నివసించును.

**౨౩౯. న కామవృత్తి ర్వచనీయ మీక్షతే.**

కాముకుఁడు లోకాపవాదమును గణింపఁడు.

**౨౪౦. న కాషాయై ర్భవే ద్యతిః.**

కాషాయవస్త్రధారణముచే సన్న్యాసి కాఁజాలఁడు; "తలలు బోడులైనఁ దలఁపులు బోడులా ?" అని యేతత్సజాతీయము.

**౨౪౧. న ఖలు బహిరుపాధీన్ ప్రీతయ స్సంశ్రయంతే**

ప్రేమ బాహ్యోపాధిని నాశ్రయింపదు.

**౨౪౨. న గచ్ఛే ద్బ్రాహ్మణత్రయమ్.**

ముగ్గురు బ్రాహ్మణు లేకకాలమున నొక స్థలమునుండి బయలువెడలరాదు.

**౨౪౩. న గాయత్ర్యాః పరం మంత్రం; న మాతుః పర దేవతా.**

గాయత్రీమంత్రముకన్న శ్రేష్ఠ మగు మంత్రములేదు. తల్లికన్న మించిన దేవత లేదు.

౨౪౪. నందో రాజా భవిష్యతి (స్పష్టము).

౨౪౫. న భూతో న భవిష్యతి (స్పష్టము).

౨౪౬. న మాతా శపతే పుత్రమ్.

తల్లి పుత్రునిఁ జావు మని శపింపదు.

౨౪౭. న ముహ్యే ద్దర్థకృచ్ఛ్రేషు; నచ ధర్మం పరిత్యజేత్.

ధనసంకటములందు దుఃఖపడఁగూడదు. ధర్మమును విడువఁగూడదు.

౨౪౮. న రత్న మన్విష్యతి; మృగ్యతే హి తత్.

మానవులను రత్నము వెదకదు. మానవులే దానిని వెదకుదురు.

౨౪౯. న వారిణా శుధ్యతి చాంతరాత్మా.

పైని స్నానమాడుటచే నంతరాత్మ శుద్ధము గాదు.

౨౫౦. న వైద్యః ప్రభు రాయుషః.

వైద్యుఁడు జీవితమునకుఁ బ్రభువుగాఁడు. అనఁగా బ్రదికింపఁజాలఁడు.

౨౫౧. న సాహస మనారుహ్య నరో భద్రాణి పశ్యతి.

మనుష్యుఁడు సాహసింపక మేలును బొందఁడు.

౨౫౨. న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి.

స్త్రీ స్వాతంత్ర్యమున కర్హురాలుగాదు.

౨౫౩. నహి ప్రతిజ్ఞామాత్రేణ అర్థసిద్ధిః.

గప్పాలవలనఁ గార్యము సిద్ధింపదు.

౨౫౪. నహి సర్వః సర్వం జానాతి.

అందఱికిని నన్నియును దెలియవు.

౨౫౫. న హి మాయాయా మసంభావ్యమ స్తి.

మాయయందసంభావ్య మేదియులేదు.

౨౫౬. న హీశ్వర వ్యాహృతయః కదాచి త్పుష్ణంతి లోకే విపరీత మర్థం.

ఈశ్వరవచనములు నిరర్థకములుగావు.

౨౫౭. నాదత్త ముపతిష్ఠతే.

పూర్వజన్మమునఁ బెట్టకున్న నీజన్మమున రాదు.

ఈ విషయమున నీ క్రింది శ్లోకమును గమనించునది.

"ద్వారం ద్వారమటన్ భిక్షు శ్శిక్షు ల్యేవం న యాచతే

అదత్త్వా మాదృశో మా యా ద్దత్త్వా త్వం త్వాదృశో భవ''.

౨౫౮. నానృతాత్ పాతకం పరం.

అనృతముకన్నఁ బాతకము లేదు.

౨౫౯. నానృషిః కురుతే కావ్యం.

ఋషి గానివాఁడు కావ్యమును రచింపఁజాలఁడు.

౨౬౦. నారదః కలహప్రియః (స్పష్టము.)

౨౬౧. నారికేళఫలాంబున్యాయము.

"సిరి దా వచ్చిన వచ్చును సరసంబగు నారికేళసలిలముభంగిన్"

౨౬౨. నావిష్ణుః పృథివీపతిః.

విష్ణువు గానివాఁడు రాజుగాఁడు; లేక రాజు నరరూపుఁడగు విష్ణువు.

౨౬౩. నిందతి కంచుకమేవ ప్రాయశ్శుష్కస్తనీ నారీ.

స్తనములులేని స్త్రీ రవికెను నిందించును.

౨౬౪. నిరంకుశాః కవయః (స్పష్టము.)

౨౬౫. నిరస్తపాదపే దేశే ఏరండోఽపి ద్రుమాయతే.

చెట్టులేనిచోట నాముదపుచెట్టే మహావృక్షము.

౨౬౬. నిరీక్షతే కేళివనం ప్రవిశ్య క్రమేలకః కంటకజాలమేవ.

లొట్టిపిట్ట శృంగారవనమును బ్రవేశించి ముండ్లనే వెదకును.

౨౬౭. నిర్ధనపురుష శ్శుష్పసమానః.

ధనములేని పురుషుఁడు గడ్డిపరకతో సమానుఁడు.

౨౬౮. నిసర్గనిపుణాః స్త్రియః.

స్వభావముగా స్త్రీలు గడుసరులు.

౨౬౯. నిసర్గశాలీనాః స్త్రియః

స్త్రీలు స్వభావముగా సిగ్గరులు.

౨౭౦. నిస్సారస్య పదార్థస్య ప్రాయేణాడంబరో మహాన్.

తఱచుగా నిస్సారమగు పదార్థమున కాడంబరము హెచ్చు.

"వట్టిగేదెకు అఱపు లెక్కువ" అని ఆంధ్రభాషీయము.

౨౭౧. నిస్పృహస్య తృణం జగత్.

నిస్పృహ గలవానికి ననఁగా విరక్తునకు లోకము గడ్డిపరకవంటిది.

౨౭౨. నీచాః కలహ మిచ్ఛంతి; సంధి మిచ్ఛంతి సాధవః.

నీచులు కలహమును గోరుదురు. సాధువులు సంధినిఁ గోరుదురు.

౨౭౩. నీచాశ్రయో న కర్తవ్యః కర్తవ్యో మహదాశ్రయః.

నీచుల నాశ్రయింపరాదు. ఉదారుల నాశ్రయింపవలయును.

౨౭౪. నీచై ర్గచ్ఛత్యుపరి చ దశా చక్రనేమిక్రమేణ.

ప్రాణియొక్క దశ చక్రముయొక్క ఆకువలెఁ గ్రిందికినిఁ బైకినిఁ బోవును.

౨౭౫. నీరక్షీరన్యాయము (స్పష్టము).

౨౭౬. నీవీమోక్షణ వేళాయాం వస్త్రమూల్య విచారణా.

పోఁకముడిని విప్పుసమయమునఁ జీరవెలను విచారించుట. అనుభవింపఁ ద్వరపడవలసినచోట ననుచితాలోచనము సేయుట.

ఇది స్తనశల్య పరీక్ష వంటిది.

౨౭౭. నైవాశ్రితేషు గుణదోష విచారణా స్యాత్.

ఆశ్రితులందు గుణదోషములను విచారింపరాదు.

౨౭౮. న్యాయ్యాత్పథః ప్రవిచలంతి పదం న ధీరాః.

ధీరులు న్యాయమార్గమునుండి కాలు కదల్పరు.

౨౭౯. పంగ్వంధన్యాయము.

కాళ్ళులేమిని గుంటివాఁడును, కన్నులులేమిని గ్రుడ్డివాఁడును నడువఁజాలరు. కాని కుంటివాఁడు గ్రుడ్డివాని భుజముపైఁ గూర్చుండి మార్గప్రదర్శనముఁ జేయుచు గ్రుడ్డిని నడిపించును. అట్లే ప్రకృతి పురుషు లిద్దరును బరస్పరసాహాయ్యమున జగత్తును సృజించుచున్నారని సాంఖ్యమతము.

౨౮౦. పండితః పండితం దృష్ట్వా శ్వానవద్ ఘుర్ఘురాయతే.

పండితుఁడు మరొక పండితునిఁ జూచి కుక్కవలె గుఱ్ఱుపెట్టును.

౨౮౧. పతంగదీప న్యాయము.

మిడుత దీపమును మ్రింగఁబోయి దానిపైఁ బడి మరణించువిధము.

౨౮౨. పతనాంతా స్సముచ్ఛ్రయాః.

పెరుగుట విరుగుటకొఱకే.

౨౮౩. పదం హి సర్వత్ర గుణై ర్నిధీయతే.

గుణము లందఱిని మెప్పించును.

౨౮౪. పద్మపత్రస్థితతోయన్యాయము.

తామరాకులోని నీరు తామరాకున కంటదు. అట్లే గృహస్థుఁడయ్యు సంసారబంధమునఁ జిక్కని

[illegible]

౨౮౫. పది [illegible].

[illegible] అనఁగా [illegible] లేదు.

౨౮౬. పయఃపానం భుజంగానాం కేవలం విషవర్ధనమ్.

పాములకుఁ బాలువోయుట విషాభివృద్ధి చేయుటకే.

౨౮౭. పయోముఖవిషకుంభన్యాయము.

"పైనిఁబాలును అడుగున హాలాహలమును గల కడవ."

౨౮౮. పరద్రవ్యాణి లోష్టవత్.

పరద్రవ్యములను మంటిబెడ్డవలెఁ జూడవలయును.

౨౮౯. పరాన్నం ప్రాణసంకటం.

పరులుపెట్టు భోజనమున కాధారపడియుంట ప్రాణసంకటము.

౨౯౦. పరవృద్ధిమత్సరి మనో హి మానినాం.

మానవంతుల మనస్సు శత్రువుల వృద్ధిని మత్సరించును.

౨౯౧. పరిశేషన్యాయము.

పరిశేషము = మిగులు. "రాజుగారి పెద్దభార్య మంచిది" అనఁగనే రెండవ భార్యనుగూర్చి చెప్ప నక్కఱలేకయే చెడ్డది అను నర్థమగును. ఇట్టి యర్థమున దీని నుపయోగింతురు.

౨౯౨ పరోపకారార్థ మిదం శరీరం.

ఈ శరీరము పరోపకారార్థము.

౨౯౩. పాపాత్మనాం పాపశతేన కింవా?

పాపస్వరూపులకుఁ బాపశత మొకలెక్కా?

౨౯౪ పాపీ చిరాయు స్సుకృతీ గతాయుః.

పాపి చిరకాలము బ్రతుకును. సుకృతి యల్పకాలము బ్రతుకును.

౨౯౫. పాపీ పాపేన హన్యతే.

ఎవనిపాపము వానినిఁ జంపును.

౨౯౬. పిపీలికాన్యాయము.

తెలుఁగున "చీమ గంగాయాత్ర" అందురు. చీమ వృక్షాగ్రస్థితమగు ఫలముయొక్క రసమును గ్రాగుటకై మెల్లఁగాఁ బ్రాఁకిప్రాఁకిపోయి దానిని నాస్వాదించును. అట్లే కొందఱు గృహస్థులు సంసారబంధములనుండి శీఘ్రముగా ముక్తినిఁ బొందఁజాలక మెల్లమెల్లఁగాఁ బెక్కు జన్మములకుఁ బొందుదురు. అట్టియెడ నీ న్యాయము వర్తించును.

౨౯౭. పిశాచానాం పిశాచభాషయై వోత్తరం దేయం.

మొండివానికి మొండిజవాబునే చెప్పవలెను.

౨౯౮ పిష్టపేషణన్యాయము. (స్పష్టము)

౨౯౯. పుత్ర శ్శత్రు రపండితః.
అపండితుఁడగు పుత్రుఁడు శత్రువు.

౩౦౦. పుత్రా దిచ్ఛే త్పరాజయం.
తానందఱిని జయింపవలెను. పుత్రుఁడు దన్ను జయింపవలెనని తండ్రి కాంక్షింపవలెను.

౩౦౧. పురాణ మిత్యేవ న సాధు సర్వం.
పురాతనమైన దెల్లయు మంచిది కాదు.

౩౦౨. పురాణ వైరాగ్యం, ప్రసూతి వైరాగ్యం, శ్మశాన వైరాగ్యం (స్పష్టము)

౩౦౩. పూర్వావధీరితం శ్రేయో దుఃఖం హి పరివర్తతే.
మొదటఁ ద్రోసిపుచ్చిన మేలు కీడుగాఁ దిరిగి వచ్చును.

౩౦౪. పృథివీ గతయౌవనా.
భూదేవికి యౌవనము గడచినది. దీని మూల మిది.
అతిక్రాంత సుఖాః కాలాః ప్రత్యుపస్థిత దారుణాః
శ్వః శ్వః పాపీయదివసాః; పృథివీ గతయౌవనా.

౩౦౫. పృష్ఠతాడనా ద్దంతభంగః.
"ముడ్డిమీఁదఁ గొట్టఁగా మూతిపండ్లు రాలుట"

౩౦౬. ప్రక్షాళనాద్ధి పంకస్య దూరా దస్పర్శనం వరం.
"అడుసు త్రొక్కనేల? అడుగుఁ గడుగనేల?" అని యేతత్సజాతీయజాతీయము.

౩౦౭. ప్రతీక్షతే జాతు న కాల మార్తిః.
కష్టములు కాలమునకు వేచియుండవు.

౩౦౮. ప్రత్యుత్పన్నమతి స్త్రైణం.
స్త్రీలు సమయస్ఫూర్తి గలవారు.

౩౦౯. ప్రథమకబళే మక్షికాపాతః.
"మొదటి ముద్దలోనే యీఁగపడి చచ్చినది" "ఆదిలోనే హంసపాదు" అని ఆంధ్రజాతీయములు.

౩౧౦. ప్రథమాలీఢమధవః పిబంతి కటు భేషజం.
మొదటఁ దేనెను నాకినవారు చేఁదుమందును ద్రాగుదురు.

౩౧౧. ప్రధానమల్లనిబర్హణన్యాయము.
ప్రతిమల్లురు పెక్కండ్రున్నపుడు ప్రధానమల్లుని గెలిచినచో నెల్లరను గెలిచినట్లే యగును.

౩౧౨. ప్రభూణాంహి విభూత్యంధా ధావత్యవిషయే మతిః.
సిరిచే గ్రుడ్డిబాఱిన ప్రభువుల మనస్సు అకార్యములపైకిఁ బర్విడును.

౩౧౩. ప్రమాదో ధీమతామపి.

ఒకప్పుడు విద్వాంసులకును పొరపాటు వచ్చును.

౩౧౪. ప్రసిద్ధ మూర్ధ్వజ్వలనం హవిర్భుజః

అగ్ని యూర్ధ్వముఖముగా నుండుట ప్రసిద్ధము. ప్రతాపశాలికిఁ బ్రతివీరునిపై స్పర్థ సహజము.

౩౧౫. ప్రాప్తేతు షోడశే వర్షే గర్దభీ హ్యప్సరాయతే.

పదాఱవయేఁడు రాఁగానే గాడిదయు నప్సరసయగును. అనఁగా యౌవనము రాఁగానే గాడిద వలె నున్న స్త్రీయు నప్సరసవలెఁ గనఁబడును.

౩౧౬. ప్రమాణ మంతఃకరణప్రవృత్తయః.

పెద్దలకు సందేహము గల్గినపుడు వారి యంతఃకరణమే ప్రమాణము.

౩౧౭. ప్రయోజన మనుద్దిశ్య న మందోఽపి ప్రవర్తతే.

ప్రయోజనము లేక పామరుఁడును బ్రవర్తింపఁడు.

౩౧౮. ప్రాప్తేఽపి సోమయాజిత్వే నంబిత్వం నైవ ముంచతి.

నంబివాఁడొకఁడు తన్నందఱు "నంబి నంబి"యని పిలుచుచుండఁగా సహింపక తాను యజ్ఞ మొనర్చినచో సోమయాజి యని పిలుతురుగదా యని యెంచుకొని బహువ్యయముతో యజ్ఞము సేసెనఁట. అనంతర మందఱును నంబిసోమయాజు లని పిలువసాగిరఁట.

౩౧౯. ప్రేమ్ణా భార్యాదౌశ్శీల్యం స్నేహాంధో నేక్షతే జనః.

మోహాంధుఁడు తన పడఁతి చెడునడతను బరికింపఁజాలఁడు.

౩౨౦. ప్రాయేణ సామగ్ర్యవిధౌ గుణానాం పరాఙ్ముఖీ విశ్వసృజః ప్రవృత్తిః.

తఱచుగా బ్రహ్మ గుణసమగ్రతను గూర్చుటయందు విముఖుఁడు.

౩౨౧. ప్రేమ్ణో విచిత్రా గతిః.

ప్రేమయొక్క తీరు విచిత్రమైనది.

౩౨౨. ప్రియేషు సౌభాగ్యఫలాహి చారుతా.

స్త్రీల సౌందర్యము భర్తృమనోహరణార్థమేకదా !

౩౨౩. బకబంధనన్యాయము

కొంగను బట్టుట కొకఁడొక యుపాయమును జెప్పెను. "బకము నీటిలో నిలిచి జపము సేయుచున్నట్లుండఁగా వెన్నముద్దను గొనిపోయి దాని శిరస్సున నుంపవలయును. అది కరఁగి దాని కన్నులలోఁ జొచ్చును. అప్పుడు కన్నులగపడవు. అంత దానినిఁ బట్టవచ్చును" అని.

౩౨౪. బలవదపి శిక్షితానా మాత్మ న్యప్రత్యయం చేతః.

మిక్కిలి శిక్షణఁ బొందిన వారికిని ఆత్మవిశ్వాస ముండదు.

౩౨౫. బలీయసీ కేవల మీశ్వరేచ్ఛా.

ఈశ్వరేచ్ఛ యన్నింటికన్న బలవత్తరము.

**౩౨౬. బహురత్నా వసుంధరా.**

భూమియందు ననేకరత్నములు గలవు. ఇది వాచ్యార్థము గాక "భూమియందనేకులు మహా విద్వాంసులు గలరు" అను వ్యంగ్యార్థమునఁ బ్రయుక్తమైయున్నది.

**౩౨౭. బహ్వారంభో లఘుక్రియా.**

మొదట పెద్దపెట్టునఁ గనబడినను దుదికి సూక్ష్మముగా ముగియుట.

"అజాయుద్ధే ఋషిశ్రాద్ధే ప్రభాతే మేఘడంబరే
దంపత్యోః కలహే చైవ బహ్వారంభో లఘుక్రియా."

**౩౨౮. బాలాదపి సుభాషితమ్.**

బాలుండైనను మంచిమాటలు పలికినచో గ్రహింపవలయును.

**౩౨౯. బాదరాయణసంబంధన్యాయము (స్పష్టము)**

దీని మూల మిది;

"యుష్మాకం బదరీచక్రం మస్మాకం బదరీతరుః
బాదరాయణసంబంధా ద్యూయం యూయం వయం వయం".

(క) కానీ యీ యర్థమున "బాదరసంబంధ" మనవలెను గాని బాదరాయణసంబంధ మనరాదు. ఈ యర్థమున బాదరాయణపదము సాధ్యముగాదు.

**౩౩౦. బీజాంకురన్యాయము.**

దీనినే "చెట్టు ముందా? విత్తు ముందా?" అందురు.

**౩౩౧. బుభుక్షితః కిం న కరోతి పాపమ్?**

ఆకలిగొన్నవాఁ డే పాపమును జేయఁడు?

"ఆఁకలిగొన్న కరణము పాతకవిలె దీసినాఁడు" అని ఆంధ్రజాతీయము.

**౩౩౨. బుభుక్షితః కిం ద్వికరేణ భుంక్తే?**

ఆఁకలిగొన్నవాఁడు రెండుచేతులతోఁ దినునా?

**౩౩౩. బ్రాహ్మణపరివ్రాజకన్యాయము - బ్రాహ్మణశ్రమణన్యాయము.**

బ్రాహ్మణుఁడు గృహస్థధర్మమును విసర్జించి సన్న్యాసమును గ్రహించినను వానికిఁ గులభేదములు లేకున్నను బ్రాహ్మణుఁడనియే వ్యవహరింపఁబడును.

**౩౩౪. బ్రువతే హి ఫలేన సాధవో నతు కంఠేన నిజోపయోగితామ్.**

సాధువులు దమసాయమును గంఠముతోఁ దెలుపక ఫలముతోఁ జూపింతురు.

**౩౩౫. భవితవ్యానాం ద్వారాణి భవంతి సర్వత్ర.**

అవశ్యముగాఁ గావలసినవాని కన్నియును మార్గములే.

**౩౩౬. భవంతి భవ్యేషు హి పక్షపాతాః**

అర్హులయందుఁ బక్షపాతములు గలుగును.

33౭ భాగ్యం ఫలతి సర్వత్ర.
ఎల్లెడలను అదృష్టము ఫలించును. విద్యాపౌరుషములు గావు.

33౮. భార్యా రూపవతీ శత్రుః.
రూపవంతురాలైన భార్య రూపహీనుఁడగు భర్తకు శత్రువు.

33౯. భుజంగ ఏవ జానీతే భుజంగచరణం సఖే !
పాముకాళ్ళు పామున కెఱుక.

3౪౦. భూతాని కాలః పచతి.
కాలము జీవకోటిని నుపచయాపచయములను బొందించును.

3౪౧. భేకోఽపి పాదప్రసారణాయ చేష్టతే.
కప్పయును గాళ్ళుసాఁచుకొనుటకుఁ జూచుచున్నది. అసమర్థుఁడయ్యు సమర్థుల ననుకరింపఁ బోయినపుడు దీని నుపయోగింతురు.

3౪_౨. భ్రమరకీట న్యాయము (రూ) భృంగకీటన్యాయము.
తుమ్మెద యొక పురుగును దెచ్చి గూటఁబెట్టి దానిచుట్టు ఝుమ్మ ఝుమ్మని తిరుగుచుండఁ గొంత కాలమున కా పురుగు తుమ్మెదయగు విధము.

3౪3 మజ్జనోన్మజ్జనన్యాయము.
"మునుఁగుట తేలుట మఱల మునుఁగుట తేలుట"

3౪౪. మతిరేవ బలాద్గరీయసీ.
బలముకన్న బుద్ధియే గొప్పది.

3౪౫. మధ్యేమణిన్యాయము
భూషణమధ్య స్థాపితమగు మణి యిరువలఁకులకును గాంతినిచ్చువట్లు రెండువైపులకును పదము లన్వయించునపుడు దీని నుపయోగింతురు. దేహళీదత్తదీప న్యాయమువంటిది.

3౪౬. మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః.
మనుష్యుని బంధమోక్షములకు మనస్సే కారణము.

3౪౭. మనోరథానా మగతి ర్నవిద్యతే.
మనోరథములకు దూఱరానిచోటు లేదు.

3౪౮. మనోరథానా మతటాః ప్రవాహాః.
మనోరథప్రవాహములకుఁ గట్టులు లేవు.

3౪౯. మనో హి జన్మాంతరసంగతిజ్ఞం.
మనస్సు జన్మాంతరసంబంధమును దెలిసికొనును.
ఇట్టిదే "వక్తి జన్మాంతరప్రీతిం మనస్స్నిగ్ధ్యా దకారణం" అనునదియును.

౩౫౦. మరణాంతాని వైరాణి.

వైరములకు మరణమే యవధి.

౩౫౧. మర్కట కిశోరన్యాయము.

కోతియొక్క నడుమును బిడ్డగట్టిగాఁ బట్టుకొనును. ఏమాత్రము వదలుగాఁ బట్టుకొన్నను బిడ్డజారి పడును. ఇట బిడ్డదే భారము. ఇవ్విధముననే యీశ్వరునిఁ బట్టుకొని జ్ఞాని మోక్షమొందవలయును.

౩౫౨. మర్దనం గుణవర్ధనం.

మందెంత మర్దించిన నంత దానిగుణము హెచ్చును.

౩౫౩. మహతాం నాస్తి పాతకం

పెద్దలకుఁ బాప మంటదు.

౩౫౪. మహాగజాః పలాయంతే మశకానాంతు కాకథా ?

పెద్దపెద్ద యేనుఁగులే పరుగిడుచుండ దోమలమాట చెప్పనేల ?

౩౫౫. మహాజనో యేన గత స్సపంథాః

పెద్దలు నడచినదే త్రోవ.

౩౫౬. మహాన్ మహత్యేవ కరోతి విక్రమం.

గొప్పవాఁడు గొప్పవానినే డీకొనును.

౩౫౭. మహిషీ ప్రసవోన్ముఖీ; మహిషో మదనాతురః.

"గేదె యీననున్నది. దున్నపోతు దానిపై నెక్కనున్నది.

౩౫౮. మార్జాల కిశోరన్యాయము.

పిల్లి తన పిల్లలను దానే నోటఁగఱచుకొని భద్రముగాఁ గొనిపోవును. ఇందు భారమంతయుఁ దల్లిదే. ఈశ్వరుఁడును భక్తునిఁ దద్విధముగనే యుద్ధరించును.

౩౫౯. మార్దవే బహవో దోషాః.

మార్దవమునఁ బెక్కు దోషములు గలవు. "మెత్తనివానినిఁ జూచిన మొత్తబుద్ధి యగు" నని సజాతీయ మగు నాంధ్రలోకోక్తి.

౩౬౦. మాంసం మాంసేన వర్ధతే

మాంసము మాంసముచే వర్ధిల్లును.

౩౬౧. ముఖే ముఖే సరస్వతీ.

"ప్రతివాని ముఖమందును సరస్వతి గలదు" అనఁగా సరస్వతి యొకరిసొత్తు గాదు. ఆమె బ్రహ్మముఖమునమాత్రమే యుండదు. ఎల్లరి ముఖములందును గలదు.

౩౬౨. మునీనాంచ మతిభ్రమః.

మునులకును మతిభ్రమము గలుగును.

౩౬౩. మురారే స్తృతీయః పంథాః.

మురారిది మూఁడవదారి.

౩౬౪. ముసలః కిసలాయతే.

"రోఁకలి చిగిరించినట్లు".

౩౬౫. మూఢః పరప్రత్యయనేయబుద్ధిః.

మూఢుఁడు పరులమాటలందు విశ్వాసము గలవాఁడు. అనఁగా స్వయముగా నాలోచించి నిర్ణయింపఁజాలఁడు.

౩౬౬. మృదు తీక్ష్ణతరం (రూ) మృదు సుతీక్ష్ణః.

మృదువైనది తీక్ష్ణముగా నుండును. (మెత్తనిపులి అన్నట్లు)

౩౬౭ మూలే ఛిన్నే కుత్ర శాఖాప్రరోహః?

వేరు గొట్టివేయఁగా గొమ్మలెట్లు మొలచును?

౩౬౮. మేఘచాతకన్యాయము.

చూ. చాతక జీమూతన్యాయము.

౩౬౯. మేషపుచ్ఛన్యాయము.

గొఱ్ఱెతోఁక యెప్పుడును బెత్తెఁడే. ఎదుగును బొదుగును లేని విధము.

౩౭౦. మౌన మర్ధాంగీకారః (స్పష్టము.) చూ. అప్రతిషిద్ధ మనుమతం భవతి

౩౭౧. మౌనం సర్వత్ర సాధకమ్.

౩౭౨. మౌనం పండిత లక్షణమ్.

సభలోఁ బామరుఁడు వదరును. పండితుఁడు పలుకకుండును. "నిండుకుండ తొణకదు" అని ఆంధ్రభాషీయము.

౩౭౩. మౌనేన కలహో నాస్తి.

మౌనమువలనఁ గలహ మంతరించును.

౩౭౪. యతో ధర్మ స్తతో జయః (స్పష్టము.)

౩౭౫. యత్నే కృతే యది న సిద్ధ్యతి కోఽత్ర దోషః?

ప్రయత్నము చేసినను గార్యము సిద్ధింపకున్న దోషమేమి?

౩౭౬. యత్రాకృతి స్తత్ర గుణా భవంతి, (రూ) నహ్యాకృతి స్సుసదృశం విజహాతి వృత్తం.

అందమున్నచోటఁ జందమును జక్కఁగనే యుండును.

౩౭౭. యత్ర విద్యా న తత్ర శ్రీ ర్యత్ర శ్రీ ర్న సరస్వతీ.

విద్యయున్నచో సిరియుండదు. సిరియున్నచో విద్యయుండదు.

౩౭౮. యథానామ తథాగుణః.

పేరెట్టిదో గుణమును నట్టిదే.

౩౪౯. యథా పితా తథా పుత్రః

తండ్రి యెట్టివాఁడో తనయుఁడును నట్టివాఁడు.

౩౫౦. యథా బీజం తథాంకురం.

విత్తన మెట్టిదో మొలకయు నట్టిదే.

౩౫౧. యథాభావ స్తథా దేవః.

భావ మెట్టిదో దేవుఁడును నట్టివాఁడే.

౩౫౨. యథా రాజా తథా ప్రజాః (స్పష్టము).

౩౫౩. యథార్థవాదీ లోకవిరోధీ.

యథార్థమును బలుకువాఁడు లోకమునకు శత్రువు.

౩౫౪. యథాసంఖ్య న్యాయము (స్పష్టము.)

౩౫౫. యది హృదయ మశుద్ధం తస్య సర్వం విరుద్ధం.

హృదయ మశుద్ధమయ్యేనేని వానికి సర్వమును విరుద్ధముగా నే తోఁచును.

౩౫౬. యద్గతం తద్గతం గతం.

పోయినది పోయినదే. అనఁగాఁ దిరిగి రాదన్న మాట.

౩౫౭. యవాః ప్రకీర్ణా న భవంతి శాలయః.

యవలను జల్లఁగా వరి పండదు. పూర్వజన్మమునఁ బాపము సేసినవాఁడగా నేఁడు తత్ఫలమే కలు గునుగాని పుణ్యఫలము కలుగదు.

౩౫౮. యశో వా మృత్యుర్వా.

కీర్తిగాని మరణముగానీ, "రణానికి పోతే రెంటిలో నొకటి" అని ఆంధ్ర జాతీయము.

౩౫౯. యాచకో యాచకస్య శత్రుః (స్పష్టము).

౩౬౦. యాదృశీ మాతా తాదృశీ పుత్రీ.

తల్లియెట్టిదో బిడ్డయట్టిది. "తల్లి చాలు పిల్లకుఁ దప్పునా?" అని సదృశమైన యాంధ్రజాతీయము.

౩౬౧. యావత్తైలం తావ ద్వ్యాఖ్యానం

దీపమునఁ జము రెంతయున్నదో యంత వ్యాఖ్యానము.

"పిండికొద్ది రొట్టె" అని సదృశమైన ఆంధ్రభాషీయము.

౩౬౧. యుక్తియుక్తం వచో గ్రాహ్యం నతు పురుషగౌరవాత్.

పురుషుని గౌరవమునుబట్టి వానిమాటను గ్రహింపరాదు. అది యుక్తియుక్తముగా నున్నచో గ్రహింపవలెను.

౩౬౨. యేనకేన ప్రకారేణ ప్రసిద్ధః పురుషో భవేత్.

పురుషుఁ డేవిధముగానైనఁ బ్రసిద్ధినిఁ బొందవలెను.

౩౯౩. రత్నం రత్నేన సంగచ్ఛతే.

రత్నము రత్నముతోఁ గలియును.

౩౯౪. రత్నగర్భా వసుంధరా.

భూమి రత్నగర్భ; అనఁగా ననేక శ్రేష్ఠవస్తుసముదాయము గలది. (మా. బహురత్నా వసుంధరా.)

౩౯౫. రత్నం సమాగచ్ఛతు కాంచనేన.

రత్నము బంగారముతోఁ గూడును గాక.

౩౯౬. రత్నాకరే యుజ్యత ఏవ రత్నం

రత్నాకరమున రత్నముండుట యుక్తమే కదా!

౩౯౭. రమ్యాణాం వికృతి రపి శ్రియం తనోతి.

స్వభావముచే నందమైనవారికి వికారముగూడ నందముఁ దెచ్చును.

౩౯౮. రాజ్యాంతే నరకం ధ్రువం.

రాజునకు రాజ్యాంతమున నరకము తప్పదు.

౩౯౯. రామాయ స్వస్తి రావణాయ స్వస్తి.

రామునికిని మేలగుఁగాక; రావణునికిని మేలగుఁగాక. ఇరువురు శత్రువులు పోరాడుకొనుచుండ నే పక్షమునను జేరక యుభయుల క్షేమమును గోరినవాని మాట యిది.

౪౦౦. రామరావణయో ర్యుద్ధం రామరావణయో రివ.

రామరావణయుద్ధము రామరావణయుద్ధము వలెనే యున్నది. దీని పూర్వార్ధము "గగనం గగనాకారం సాగర స్సాగరోపమః".

౪౦౧. రాజా ప్రత్యక్షదేవతా.

రాజే ప్రత్యక్షమగు దైవము.

౪౦౨. రాజా ప్రకృతిరంజనాత్.

ప్రజారంజనము వలననే "రాజు" అనఁబడును.

౪౦౩. రిక్తః సర్వో భవతి హి లఘుః పూర్ణతా గౌరవాయ.

రిక్తుఁడగు ప్రతివాఁడును తేలికగాఁ జూడఁబడును. పూర్ణుఁడు పూజ్యుఁడగును. (మా. గౌరవం లాఘవం చాపి.)

౪౦౪. లంఘనం పరమౌషధం.

భోజన నివృత్తియే మంచిమందు.

౪౦౫. లజ్జా మేకాం పరిత్యజ్య త్రిలోకీ విజయీ భవేత్.

ఒకసిగ్గును విడిచి యనఁగా సిగ్గొక్కటి విడిచెనేని ముల్లోకములను జయించును.

౪౦౬. లలాటలేఖా న పునః ప్రయాతి.

నుదుటి వ్రాఁత చెఱుఁగదు.

౪౦౭. లిఖిత మపి లలాటే ప్రోజ్ఝితుం కః సమర్థః ?

నుదుట వ్రాసిన వ్రాత నెవఁడు తుడిచివేయఁగలఁడు ?

౪౦౮. లోకో భిన్నరుచిః (యా) భిన్నరుచిర్హి లోకః (స్పష్టము).

౪౦౯. లోభః పాపస్యకారణం.

లోభము పాపమునకుఁ గారణము.

౪౧౦. వక్రే విధౌ వద ! కథం వ్యవసాయసిద్ధిః.

విధి వక్రించి యుండఁగాఁ గార్యసిద్ధి యెట్లు ?

౪౧౧. వ్యక్తి జన్మాంతరప్రీతిం మన స్స్నిహ్యా దకారణం.

అకారణముగా మనస్సు దేనియందో స్నిగ్ధమై జన్మాంతరప్రీతిని వచించును.

౪౧౨. వచనే కా దరిద్రతా ?

మాటలలో నెవరికిఁ బేదతనము గలదు ?

౪౧౩. వజ్రం వజ్రేణ భిద్యతే (స్పష్టము).

౪౧౪. వజ్రలేపన్యాయము.

గట్టితనమునకై వజ్రమును (సిమెంటు మొ.) బూసినట్లు యుక్తులపై యుక్తులను దొరలించి దోషాదులను స్థిరీకరించునపుడు దీని నుపయోగింతురు.

౪౧౫. వంధ్యాపుత్రన్యాయము.

బిడ్డలులేని స్త్రీ వంధ్య. వంధ్యకుఁ బుత్రుఁడెక్కడ ? అత్యంతాసంభవ మను నర్థమున నిది వ్యవహరింపఁబడును. — దీనిమూలమిది —

యావజ్జీవ మహం మౌనీ బ్రహ్మచారీ చ మే పితా
మాతాతు మమ వంధ్యైవ పుత్రహీనః పితామహః.

౪౧౬. వర మద్య కపోత శ్శ్వో మయూరాత్ .

రేపులభింపఁబోవు నెమిలికన్న నేఁడు లభించిన పావురము మేలు. అనఁగా భావికాలమున మహాలాభముగలుగునని వర్తమానమున లభించిన యల్పలాభమును విడనాడఁగూడదు. వర్తమానలాభమును వదలినచో భావిలాభము ప్రాప్తింపనిచో నుభయథా నష్టముగదా !

'A bird in the hand is better than two in the bush.' అని ఆంగ్లలోకోక్తి.

౪౧౭. వసంతి హి ప్రేమ్ణి గుణా న వస్తుషు.

గుణములు ప్రేమయందుండునుగానీ వస్తువులం దుండవు.

౪౧౮. వాచః కర్మాతిరిచ్యతే.

వట్టిమాటకన్న గట్టిపని మేలు.

౪౧౯. వికారహేతౌ సతి విక్రియంతే యేషాం న చేతాంసి త ఏవ ధీరాః.

వికారము గలుగుటకుఁ దగిన కారణమున్నను నెవరి మనస్సు వికారమును బొందదో వారే ధీరులు.

౪౨౦. విక్రీతే కరిణి కి మంకుశే వివాదః?

ఏనుఁగు నమ్మిన పిమ్మట నంకుశమునకై వివాదమేల ?

౪౨౧. విద్యావిహీనః పశుః. (స్పష్టము)

౪౨౨. విద్వాన్ సర్వత్ర పూజ్యతే.

౪౨౩. విద్వానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమం.

విద్వాంసుఁడే విద్వాంసుల పరిశ్రమ నెఱుఁగును. దీని యుత్తరార్థ మిది.
"నహి వంధ్యా విజానాతి గుర్వీం ప్రసవవేదనాం."

౪౨౪. విధి రహో బలవా నితి మే మతిః.

అన్నిటికన్న విధియే బలవత్తర మని నాయూహ.

౪౨౫. విధౌ వక్రే మూర్ధ్ని స్థితవతి వయం కే పునరమీ ?

తలపై విధి వక్రించి కూర్చుండఁగా మన మెవ్వరము? వీ రెవ్వరు? అనఁగా నెవ రేమి చేయఁగలరు?

౪౨౬. వినాశకాలే విపరీతబుద్ధిః.

చెడుకాలమునకుఁ జెడుబుద్ధి పుట్టును.

౪౨౭. వినిపాతో౽పి సమః సమున్నతేః.

వినిపాతముకూడ నున్నతికిఁ దగినవిధముగానే యుండును. అనఁగాఁ బైకి నెంతదూర మెగిరిన నంతదూరము క్రిందఁబడవలెను.

౪౨౮. విపది హంత సుధాపి విషాయతే.

ఆపత్కాలమున నమృతమును విషమగును. "కానికాలమునకు గఱ్ఱె పామై కఱచును" అని సజాతీయభాషీయము.

౪౨౯. విప్రవాక్యం జనార్దనః. (ప్రశస్యతే)

జనార్దనుఁడు విప్రవాక్యము మంచి దని ప్రశంసించెను.

౪౩౦. విప్రాః పశ్చిమబుద్ధయః.

బ్రాహ్మణులకు బుద్ధి వెడతలనుండును. బ్రాహ్మణులన వేదజడులని చెప్పవలెను. దీనినే "బుద్ధి జాడ్యజనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్" అని పెద్దన మరొకవిధముగాఁ జెప్పినాఁడు.

౪౩౧. విభూషణం మౌన మపండితానాం.

సభలో మాటాడ కూరకుంటయే మూర్ఖుల కలంకారము.

౪౩౨. వివక్షితం హ్యనుక్త మనుతాపం జనయతి.

చెప్పఁదలఁచినది చెప్పకున్నఁ బశ్చాత్తాపముఁ గలిగించును.

౪౩౩. వివాహశ్చ వివాదశ్చ సమయో రేవ శోభతే.

వివాహమును వివాదమును సమానులగువారికే శోభిల్లును.

౪౩౪. వివేకభ్రష్టానాం భవతి వినిపాతశ్శతముఖః
వివేకభ్రష్టులు శతముఖముల వినిపాతమును బొందుదురు.

౪౩౫. విశుద్ధసత్త్వా విరళాః పునః స్త్రియః.
శుద్ధస్వభావముగల స్త్రీ లరుదు.

౪౩౬ విషక్రిమిన్యాయము.
విషమునఁ బుట్టిన పురుగు విషమువలననే పెరుగును.

౪౩౭. విషస్య విష మౌషధమ్. (స్పష్టము)

౪౩౮. విషవృక్షోఽపి సంవర్ధ్య స్వయం ఛేత్తు మసాంప్రతమ్.
విషవృక్షమునైనను పెంచి తన చేతులతోడనే త్రుంచుట యుచితముగాదు.

౪౩౯. విహంగమన్యాయము.
పక్షి యెగిరిపోయిన విధమునఁ బూర్వజన్మపరిపాకమున సత్వరముగాఁ గర్మబంధమునుండి ముక్తుఁడై యెగిరిపోవును. ఇట్టిచో నిది ప్రయుజ్యమానమగును.

౪౪౦. వృణుతే హి విమృశ్యకారిణం గుణలుబ్ధాః స్వయమేవ సంపదః.
విమర్శించి కార్యమాచరించువానిని సంపదలు వరించును.

౪౪౧. వృద్ధస్య తరుణీ భార్యా ప్రాణేభ్యోఽపి గరీయసీ.
వృద్ధునకుఁ బడుచుపెండ్లాము ప్రాణముల కన్నను నధికము.

౪౪౨. వృద్ధా నారీ పతివ్రతా. (స్పష్టము)

౪౪౩. వృద్ధా వేశ్యా తపస్వినీ. (స్పష్టము)

౪౪౪. వృషభకలహే వత్సపాదభంగః
ఆఁబోతును, ఆఁబోతును గ్రుమ్ములాడఁగా నడిమిని లేగ కాళ్ళు విఱిగినవి.

౪౪౫. వైద్యే మిత్రే నిరంతరా కథా.
వైద్యునితో మిత్రునితోఁ జెప్పుమాటల కంతము లేదు.

౪౪౬. వైశ్యో విశ్వాసఘాతుకః.
కోమటి నమ్మినవానికి ద్రోహము సేయువాఁడు.

౪౪౭. వ్యాసఘట్టము.
గ్రంథములందుఁ గఠినభాగము.

౪౪౮. శతం విహాయ భోక్తవ్యమ్. (స్పష్టము)

**౧౫౦. శతపత్రపత్రశతభేదన్యాయము.**

నూఱు తామరరేకులను బట్టుకొని సూదితో గ్రుచ్చఁగా సూది వానిలోఁ గ్రమముగాఁ బ్రవేశించినను ఆ క్రమము గోచరము గాదు. ఈ న్యాయ మసంలక్ష్యక్రమవ్యంగ్యమున నుపయుక్తము.

**౧౫౧. శతాంధాః కూపం ప్రవిశంతి.**

నూఱుగురు గ్రుడ్డివారు బావిలోఁ బడుచున్నారు.

**౧౫౨. శత్రోరపి గుణా వాచ్యా దోషా వాచ్యా గురోరపి.**

శత్రువుయొక్కయు గుణములను జాటింపవలెను. గురువుయొక్కయు దోషముల నుద్ఘాటింపవలయును.

**౧౫౩. శనైః శనైః క్షిపే త్పాదమ్.**

అడుగు మెల్లమెల్లఁగా నుంచవలెను.

**౧౫౪. శరపురుషీయ న్యాయము.**

శరము వచ్చినది, పురుషుఁడు వచ్చినాఁడు. శరము వానికిఁ దగిలినది. ఇది అజాకృపాణీయము వంటిది.

**౧౫౫. శరీర మాద్యం ఖలు ధర్మసాధనమ్. (స్పష్టము)**

**౧౫౬. శరీరం వ్యాధి మందిరం. ,,**

**౧౫౭. శయనజాగరణ న్యాయము. (స్పష్టము)**

**౧౫౮. శవోద్వర్తన న్యాయము.**

"పీనుఁగునకు నలుఁగు పెట్టుట" "పీనుఁగునకుఁ జేసిన జాతర" అని ఆంధ్రభాషీయము.

**౪౫౯. శశవిషాణన్యాయము.**

"కుందేటికొమ్ము" "గగనారవిందము" వంటిది.

**౪౬౦. శాకాయ వా స్యాత్ లవణాయ వా స్యాత్.**

కూరకో ఉప్పునకో యగును.

**౪౬౧ శాఖాచంక్రమణన్యాయము.**

క్రోఁతి యొకశాఖనుండి మరొకశాఖకును దానినుండి యింకొకశాఖకును దిరుగును. అట్లే యొక విషయము నుపన్యసింపఁ బూని దానినుండి వేరొకదానికి దానినుండి మరొకదానికిఁ బోయి మొదటి విషయము వదలివేయుట.

**౪౬౨. శాఖాచంద్రన్యాయము.**

బాలునకుఁ జెట్టుకొమ్మమీఁదుగాఁ జంద్రునిఁ జూపుట. అనఁగా ముందు చెట్టుకొమ్మను, పిమ్మటఁ జంద్రునిఁ జూపి చెట్టుకొమ్మనువదలి చంద్రునిని మాత్రమే చూడుమని బాలున కుపదేశించినట్లు పంచకోశశూన్యుఁ డగు పరబ్రహ్మను మొదటఁ గోశదృష్టితోఁ జూపి పిమ్మటఁ గోశములను వదలి చూడుమని గురువుపదేశించును.

౪౬౩. శాంతికర్మణి బేతాళోదయః.
బేతాళనాశమునకై శాంతికర్మ చేయఁగా మరల బేతాళుఁడు లేచెను.

౪౬౪. శామ్యే త్ప్రత్యుపకారేణ నోపకారేణ దుర్జనః.
దుర్జనుఁడు ప్రత్యుపకారముచే శాంతిల్లును గానీ యుపకారముచే శాంతిల్లఁడు.

౪౬౫. శాస్త్రా ద్రూఢి ర్బలీయసీ.
శాస్త్రముకన్న రూఢి బలవత్తరము 'యోగాద్రూఢిర్బలీయసీ' అనియు గలదు.

౪౬౬. శిరో నాస్తి శిరోవ్యథా.
మొదలు శిరస్సే లేదు. శిరోవ్యథ యఁట!

౪౬౭. శిలాక్షర న్యాయము.
రాతిపైఁ జెక్కిన యక్షరము (నిలుకడగలది)

౪౬౮. శిష్యాపరాధే గురో ర్దండః.
శిష్యుఁ డపరాధము సేయ గురువును దండింపవలయును.

౪౬౯. శీఘ్రబుద్ధేః పలాయనమ్.
తాను దోషిగా నిర్ణయింపఁబడినట్లును దండింపఁబడునట్లును నిశితబుద్ధిచేఁ దెలిసికొన్నవాని కృత్యము పలాయనము మాత్రము.

౪౭౦. శీతాంశో రమృతార్పణమ్.
అమృతకిరణునకు నమృతము నైవేద్యముగా నర్పించుట.

౪౭౧. శీర్షే సర్పో దేశాంతరే వైద్యః.
తలపైఁ బాము; దవ్వుల వైద్యుఁడు.

౪౭౨ శుచి మనో యద్యస్తి తీర్థేన కిమ్.
మనస్సు శుచిగా నున్నచోఁ దీర్థ మేల?

౪౭౩ శుభస్య శీఘ్రం; అశుభస్య కాలహరణమ్.
శుభమునకుఁ ద్వరగాఁ బూనవలయును అశుభమున కాలస్యము సేయవలెను.

౪౭౪. శృంగగ్రాహికా న్యాయము.
ఆవులమందలోనికిఁ బోయి "నా ఆవేది?" అని యడిగినచో గొల్లవాఁడు దానికొమ్మును బట్టి చూపును. కొమ్మును జూపిన మాత్రమున గోవు తెలిసికొనఁబడిన విధమున స్వల్పలక్షణముచే సర్వమును దెలిసికొనునపు డిది యుపయుక్తమగును.

౪౭౫. శేషం కోపేన పూరయేత్ (స్పష్టము).

౪౭౬. శ్రాద్ధే శాకచతుష్టయమ్.
తద్దినమునాఁడు నాలుగు కూరలు వండవలెను.

౪౭౭. శ్రియ స్సమృద్ధా అపి హంతి దుర్నయః.
చెడ్డతనము సమృద్ధమైన సిరిని హరించును.

౪౭౮. శ్రేయసి కేన తృప్యతే ?
మేళ్ళుచాలునని యెవ్వఁడు తృప్తిపడును.

౪౭౯. శ్రేయాంసి బహువిఘ్నాని భవంతి మహతా మపి.
పెద్దపెద్దలకును శ్రేయములకు విఘ్నములు గలుగును.

౪౮౦. శ్రోత్రియవిట న్యాయము.
ఒక శ్రోత్రియుఁడు భోగము దానివద్దకుఁ బోవ నదియు నాతని యధరపాన మాచరింపరాఁగా నాతఁ డిట్లనెనఁట. "వేదాధ్యయనముచేఁ బవిత్రమగు నా ముఖమును నెంగిలి సేయకుము. నీకంత ప్రీతియున్నచో నా యెడమచెవినిఁ గొఱుకుము" ఎడమచెవి నని యేల చెప్పవలె నన్నఁ గుడిచెవి గాయత్రీమంత్రోపదేశముచేఁ బవిత్రమయినదికదా.
వేదాధ్యయనపూతం మే నోచ్ఛిష్ట మధరే కురు
ఉత్కంఠితాసిచే ద్భద్రే! వామం కర్ణం దశస్వ మే.

౪౮౧. శ్వపుచ్ఛ న్యాయము.
"కుక్కతోఁక ఋజువుగా సాఁగదు.

౪౮౨. షట్కర్ణో భిద్యతే మంత్రః.
ఆఱుచెవులు గల అనఁగా ముగ్గురికిఁ దెలిసిన రహస్యము బ్రద్దలగును.

౪౮౩. సతాం సంగోహి భేషజం.
సజ్జనసహవాసము మందు; అనఁగా మందువలెఁ బనిచేయును.

౪౮౪ సతి కుడ్యే చిత్రం.
గోడయున్నచోఁ జిత్తరువును వ్రాయవచ్చును. "పెంద్రుక లున్నచో నేమువిధియైనను వేయ వచ్చును" అని ఆంధ్రభాషీయము.

౪౮౫. సత్యం వద. (స్పష్టము)

౪౮౬. సత్యేన లోకాన్ జయతి.
సత్యముచే నెల్లలోకములను జయించును.

౪౮౭. సత్రే భుక్తి ర్మఠే నిద్రా. (స్పష్టము)

౪౮౮. సత్సంగతాని నిధనాన్యపి తారయంతి.
మంచివారితోడి మైత్రి మరణమును గూడఁ దప్పించును.

౪౮౯. సభా సప్తాంగలక్షణా.
రాజసభ స్వామ్యమాత్య సుహృత్కోశ రాష్ట్ర దుర్గబలాఢ్యములు గలది; లేక నట విట గణికా: కవి గాయక వేదశాస్త్రవేత్తలను సప్తాంగములు గలది.

౪౯౦. సమానశీలవ్యసనేషు సఖ్యమ్.
సమానశీలము, సమానవ్యసనము గలవారికి సఖ్యము కుదురును.

౪౯౧. సర్వం బలవతః పథ్యమ్.
బలవంతుఁ డేమిచేసినను జెల్లును.

౪౯౨. సర్వ మేకం జగన్నాథే.
"జగన్నాథ క్షేత్రమునఁ గులభేదము లేదు" అను నర్థమున నిది ప్రయుక్తమై యున్నది "జగన్నాథుని సేవయందుఁ గులభేదము" లేదని యభిప్రాయము.

౪౯౩. సర్వస్య గాత్రస్య శిరః ప్రధానమ్.
ఎల్ల శరీరమునకుఁ దల ముఖ్యము.

౪౯౪. సర్వః స్వార్థం సమీహతే.
ప్రతివాఁడును స్వార్థమును గోరును.

౪౯౫. సర్వపథీనాః కవయః.
కవు లన్ని మార్గములను ద్రొక్కినవారై యుందురు.

౪౯౬. సర్వే జనాః కాంచన మాశ్రయంతి.
ఎల్లరును ధనమును (ధనముగలవారిని) ఆశ్రయింతురు.

౪౯౭. సర్వే జనా స్సుఖినో భవంతు. (స్పష్టము)

౪౯౮. సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్.
ఎల్ల యింద్రియములలోఁ గన్ను ప్రధానము.

౪౯౯. సర్వేషు దానే ష్వభయప్రదానమ్.
అన్ని దానములలో నభయ ప్రదానము ప్రధానము.

౫౦౦. సంశయాత్మా వినశ్యతి.
స్థిరమతిలేనివాఁడు చెడిపోవును.

౫౦౧. సంసర్గజా దోషగుణా భవంతి.
దోషములను గుణములును సహవాసమువలనఁ గలుగును.

౫౦౨. సంవాదిన్యోఽమేధావినాం బుద్ధయః.
మేధావంతుల బుద్ధులు (ఆలోచనలు) ఒకే విధముగా సరిపోవును.

౫౦౩. సస్త్రీకో ధర్మ మాచరేత్.
స్త్రీ సహితుఁడై ధర్మ మాచరింపవలయును.

౫౦౪. సహసా విదధీత న క్రియామ్.
ఏ కార్యమునైనను దోఁచినవెంటనే చేయరాదు.

౫౦౫. సాగరం వర్జయిత్వా మహానదీ కుత్ర అవతరతి ?
పెద్దనది సముద్రమును విడిచి యెక్కడఁ బడును ?

౫౦౬. సారళ్యం సరళే కుర్యాత్; శఠే శాఠ్యం సమాచరేత్.
సరళస్వభావునివద్ద సారళ్యమును, శఠునివద్ద శాఠ్యమునుఁ జూపవలెను.

౫౦౭. సాహసే లక్ష్మీః. (స్పష్టము)

౫౦౮. సికతాకూపన్యాయము.
ఇసుకలోఁ దీసిన నూయి యొడ్లు విఱిగి పడిపోవును. బలిష్ఠములైన యుక్తులు లేని వాదమునకు దీనినిఁ బోల్తురు.

౫౦౯. సిద్ధమన్నం పరిత్యజ్య భిక్షా మటతి దుర్మతిః.
సిద్ధాన్నమును విడిచి యవివేకి భిక్షమెత్తును.
"బొట్టుపెట్టి పిలిస్తే భోజనానికి పోక పెంకు పుచ్చుకొని పులుసుకుపోయింది" అని తెలుఁగు సామెత.

౫౧౦. సింహావలోకనన్యాయము. (స్పష్టము)

౫౧౧. సుకవితా యద్యస్తి రాజ్యేన కిమ్ ?
మంచి కవిత్వ మున్నచో రాజ్యమేల ?

౫౧౨. సుఖం హి దుఃఖా న్యనుభూయ శోభతే.
దుఃఖముల ననుభవించిన పిమ్మట కలిగిన సుఖము శోభిల్లును.

౫౧౩. సుందోపసుందన్యాయము.
సుందోపసుందులను రాక్షసులు సోదరులు తిలోత్తమ యను నచ్చరకై తమలోఁ దాము పోరాడుకొని యిరువురును మడిసిరి.

౫౧౪. సుపుత్రః సప్తమో రసః.
సత్పుత్రు డేడవ రసము.

౫౧౫. సుప్తప్రబుద్ధన్యాయము.
నిద్రించి మేలుకొన్నవాఁడు పూర్వస్మృతిచేఁ బూర్వవిషయములను స్మరించిన విధమున యోగులు కల్పాంతమున మరణించియు మరల నుదయించి యదృష్టవిశేషముచేఁ బూర్వస్మృతినిఁ బొంది పూర్వాధీతములయిన వేదాదులను దిరిగి స్మరింతురు. వీరిని జాతిస్మరు లందురు.

౫౧౬. సూచీకటాహన్యాయము.
సూచి = సూది; కటాహము = పెద్దకాఁగు. సూది యల్పతికాలములో ననాయాసముగాఁ జేయఁబడును. కటాహ మనల్పకాలమున నాయాసముచే సాధింపఁబడును. చిన్నపనియును పెద్దపనియును దటస్థపడినప్పుడు చిన్నదానిని ముందొనర్చి పిదపఁ బెద్దదానినిఁ జేయవలెనను నర్థమున నిది యుపయుక్తమగును.

౫౧౭. సేవా శ్వవృత్తిః.
సేవ కుక్క చేయు పనివంటిది.

౫౧౮. స్తనశల్య పరీక్షాన్యాయము.
స్త్రీయొక్క స్తనము లనుభవించి యానందింపఁ దగినవే కాని అచ్చట నెన్ని యెముక లున్నవి? ఎంతెంత యున్నవి? అని పరీక్షింపఁదగినవి కావు. కావ్యమున రసాస్వాదము చేయక తప్పులెన్నుటకుఁ దీనిని బోల్తురు.

౫౧౯. స్త్రీతినామాపి మధురమ్.
"స్త్రీ"యను పేరుగూడ మధురము.

౫౨౦. స్త్రీణాం ప్రియాలోకఫలో హి వేషః.
స్త్రీలు తమవేషమును దమ ప్రియులు చూడవలెనని యభిలషింతురు.

౫౨౧. స్త్రీబుద్ధిః ప్రళయంకరీ (స్పష్టము).

౫౨౨. స్త్రీరత్నం దుష్కులాదపి.
దుష్కులమునుండియు స్త్రీరత్నమును గ్రహింపవచ్చును.

౫౨౩. స్థానస్థితః కాపురుషోఽపి సింహః.
తన యాశ్రయమున నున్న యల్పుఁడును సింహమే.

౫౨౪. స్థాలీపులాకన్యాయము.
"వండిన యన్నములో నొక మెతుకే పట్టిచూతురు"

౫౨౫. స్థితస్య గతి శ్చింతనీయా.
ఉన్నదానికి గతినిఁ గల్పింపవలయును.

౫౨౬. స్థూలారుంధతీన్యాయము.
సప్తర్షులలో వసిష్ఠునిభార్య యరుంధతి. సప్తర్షులును నాకాశమున నక్షత్రరూపమునఁ గలరు. అరుంధతియు వసిష్ఠునిదగ్గర నున్నది. అరుంధతీ నక్షత్రము మినుకుమినుకులాడుచుండును. కావున ముందు పెద్దనక్షత్రమగు వసిష్ఠ నక్షత్రమును జూపి పిమ్మటఁ దత్సమీపస్థమగు నరుంధతీతారను జూపుదురు. మొదట స్థూలమును జూపి పిమ్మట సూక్ష్మమును జూపుపట్ల నిది యుపయుక్తమగును.

౫౨౭. స్ఫటాటోపో భయంకరః.
పాము పడగయొక్క యుద్ధతి భయంకరము. దీనిని "పటాటోపో భయంకరః" అని వ్యవహరింతురు. ఈ వ్యవహారము దుష్టము.

౫౨౮. స్యాలకో గృహనాశాయ సర్వనాశాయ మాతులః.
బావమఱఁది గృహనాశనము సేయును. మేనమామ సర్వనాశనమును జేయును.

౫౨౯. స్రజమపి శిరస్యంధః క్షిప్తాం ధునో త్యహిశంకయా.
గ్రుడ్డివాఁడు మెడలో వేసిన పూలదండనుగూడఁ బామనిశంకించి త్రోసివేయును.

౫౩౦. స్వకుచమర్దన న్యాయము.

ఆత్మశ్లాఘనమునకు దీనినిఁ బోల్తురు.

౫౩౧. స్వజాతి ర్దురతిక్రమా.

తన జాతి విడువ శక్యము గాదు.

౫౩౨. స్వత ఏవ సతాం పరార్థతా.

సత్పురుషులకుఁ బరహితవృత్తి స్వభావసిద్ధము.

౫౩౩. స్వభావ మన్యథాకర్తుం కశ్శక్తో దైవనిర్మితమ్.

ఈశ్వర నిర్మితమగు స్వభావము మార్ప నెవ్వరికి శక్యమగును ?

౫౩౪. స్వభావసుందరం వస్తు న సంస్కార మపేక్షతే.

స్వభావముచే నందమైన వస్తువునకు సంస్కార మక్కఱలేదు.

౫౩౫. స్వభావో దురతిక్రమః.

స్వభావము దాఁటరానిది.

౫౩౬. స్వభావో మూర్ధ్ని వర్తతే.

అన్ని గుణములను మించి స్వభావము తలపై నుండును. అనఁగా నన్ని గుణముల కన్న స్వభావము మిన్న.

౫౩౭. స్వయం తీర్ణః పరాం స్తారయతి.

తా నుత్తీర్ణుడైనవాడు పరులను దరింపఁజేయును.

౫౩౮. స్వాంగుష్ఠమపి చుంబంత మిక్షుదండ మయాచత.

తన వ్రేలు కుడుచుచున్నవానినిఁ జెఱకుముక్క నిమ్మని కోరెనఁట. "దిగంబరుని బట్టడిమ్మని యాచించినట్లు" అని యాంధ్రభాషీయము-

౫౩౯. స్వాభావికాత్ కృత్రిమ మన్యదేవ.

స్వాభావికము స్వాభావికమే; కృత్రిమము కృత్రిమమే.

౫౪౦. స్వామిభృత్య న్యాయము. (స్పష్టము)

౫౪౧. హతః క్రతు రదక్షిణః.

దక్షిణలేని క్రతువు నాశమగును. అనఁగా ఫలహీనమగును. (క్రతువన సర్వవైదికకర్మలు నని యర్థము.

౫౪౨. హసద్భిః క్రియతే కర్మ; రుదద్భి రనుభూయతే.

"నవ్వుతూ చేస్తారు. ఏడుస్తూ అనుభవిస్తారు" అని తెలుఁగు సామెత.

౫౪౩. హస్తకటకః కిం దర్పణేన ఈక్ష్యతే.

ముంజేతి కంకణమునకు అద్దమేల ?

౫౪౪. హంసబకన్యాయము.

హంస హంసయే; బకము బకమే.

హంస శ్శ్వేతో బక శ్శ్వేతః కో భేదో బకహంసయోః,
నీరక్షీరవివక్షాయాం హంసో హంసో బకో బకః.

౫౪౫ హంసక్షీరన్యాయము.

పాలును నీరును గలిపి ముందుంచఁగా హంస నీటిని వదలి పాలుమాత్రమే త్రాగును.

౫౪౬. హేమ్నః సంలక్ష్యతే హ్యగ్నౌ విశుద్ధి శ్శ్యామికాపి వా.

బంగారముయొక్క మంచిచెడ్డగ లగ్నితప్తము గావించినపుడు తెలియును.

౫౪౭ హోతారమపి జుహ్వానం స్పృష్టో దహతి పావకః.

అగ్ని తనయందు హోమము చేసి తనుపు వానినైనను ముట్టుకొన్నఁ గాల్చివేయును.

లౌకికన్యాయప్రకరణము సమాప్తము

తత్సమచంద్రిక సమాప్తము

# సాధుపత్రము

| పుట | పంక్తి | అసాధువు | సాధువు |
|---|---|---|---|
| ౨. | ౩౧ | బలి ష్ఠమైన | బలిష్ఠమైన |
| ౧౧ | ౭ | సుయసన్ | సుయశన్ |
| ౧౮. | ౨౨ | విశ్వోపకారాయ | విశ్వోపకారాయ |
| ౨౩. | ౩౩ | త్రాయితే | త్రాయ్యతే |
| ౨౪. | ౧౩ | సన | స్తన |
| ౨౫. | ౩ | త్రపా | ప్రపా |
| ,, | ౧౨ | అను | అను |
| ౨౭ | ౩౦ | దీయమానదము | దీయమానము |
| ౨౯. | ౧౬ | అకృచ్ఛ్రము | అకృచ్ఛ్రము |
| ౩౦. | ౨౫ | అంతస్ + థా | అంతస్ + ధా |
| ౩౧. | ౪ | దయనము | ధయనము |
| ౩౨. | ౧౬ | (ఎల్ల 'థా' ధాతువులు.) | ఎల్ల 'దా' ధాతువులు. |
| ౩౩. | ౩౧ | అ ధ్యేతృ | అధ్యేతృ |
| ౪౪. | ౩ | ప్రీణుకుఁడు | ప్రీణకుఁడు |
| ౫౧. | ౫ | ప్రణవిష్యత్ | ప్రణవిష్యత్ |
| ౫౨. | ౯ | శ్రుతీ | శ్రుతి |
| ౫౭. | ౧౪ | త్రిసవణము | త్రిషవణము |
| ౫౩. | ౧ | అవ్, అవ్ | అవ్, అవ్ |
| ,, | ౩ | విష్లవము | విప్లవము |
| ౫౯. | ౨౪ | ఖరింతు | ఖరించు |
| ౬౭. | ౧౩ | (శూలముతో వంగిన) | విత్తిదున్నినది (పొలము) |
| ,, | ౧౫ | కర్షణారమున | కర్షణార్థమున |
| ౮౩. | ౨౦ | (సృజతే ఇతి) | (సృజ్యతే ఇతి.) |
| ౧౦౮. | ౩౩ | విద్యతీతి | విద్యతీతి |
| ౧౧౦. | ౨౩ | రాజానం యోధివాన్ | రాజానం యోధితవాన్ |
| ౧౧౨. | ౧౯ | స్వయముగా ఖిన్నమగు | స్వయముగా ఛిన్నమగు |
| ౧౧౩. | ౫ | ప్రజ్విన్నము | ప్రస్విన్నము |
| ౧౨౪. | ౧౬ | యత్తము యతితము (ఆయత్తము) | యత్తము (ఆయత్తము) యతితము |
| ౧౨౩. | ౧౪ | ముక్ | ముత్ |
| ,, | ౨౫ | రోదయిత్వ | రోదయిత్వ |
| ౧౨౮. | ౫ | హర్ధాపకుఁడు | వర్ధాపకుఁడు |
| ,, | ౯ | గృహతే | గృహ్యతే |
| ,, | ౧౨ | పూర్ణిక | పూర్ణక |
| ,, | ౩౧ | వత్ - వదావత్ | వద్ - వదావద్ |
| ౧౩౨. | ౧౬ | హచంయముఁడు. | వాచంయముఁడు. |
| ౧౩౩. | ౧౪ | క్లవ్ | క్వ్ |
| ౧౩౮. | ౨౦ | ,, | ,, |
| ౧౫౧. | ౩ | పిన్ | పివ్ |
| ౧౫౮. | ౨౩ | విమృష్టము | విమృష్టము |
| ౧౩౧. | ౨౯ | స్వాశివము | స్వాశితము |
| ౧౩౨. | ౬ | గ్రహిష్యమాణము | గ్రహీష్యమాణము |
| ,, | ౧౩ | స్పృహ్యము | స్పృహ్యము |
| ౧౩౭. | ౨౫ | బ్రాహ్మః | బ్రాహ్మణః |
| ౧౩౮. | ౧౬ | క్షత్యమాణము | తక్ష్యమాణము |
| ౧౮౨. | ౨౩ | పండితాయితుఁడు | పండితాయితుఁడు |
| ౧౮౩. | ౧౧ | బాష్పాయమానము | బాష్పాయమాణము |

| పుట | పంక్తి | అసాధువు | సాధువు |
|---|---|---|---|
| ౧౮౭. | ౨ | తాడిత్ | తడిత్ |
| ౧౮౯. | ౪ | కష్ణము | శ్లక్ష్ణము |
| ౧౯౨. | ౧౦ | విదునస్కుఁడు | విమనస్కుఁడు |
| ౧౯౫. | ౨ | అపత్యార్థములందు | అపత్యాద్యర్థములందు |
| ౧౯౭. | ౩౦ | వెమాత్రేయుఁడు | వైమాత్రేయుఁడు |
| ,, | ౩౧ | హెడింబుఁడు | హైడింబుఁడు |
| ౧౯౮. | ౨౭ | శోరికేయుఁడు | కైశోరికేయుఁడు |
| ,, | ౨౯ | బాంధవేయుఁడు | వాంధకేయుఁడు |
| ౧౯౯ | ౬ | మాతురుఁడు | ద్వైమాతురుఁడు |
| ,, | ౪ | యుకారము | ఋకారము |
| ౨౦౦. | ౩౧ | దెవ్యము | దైవ్యము |
| ౨౦౧ | ౨౨ | ఇక్ష్వాక | ఐక్ష్వాక |
| ౨౦౨. | ౧౩ | ఽఘూణాం | రఘూణాం |
| ౨౦౩. | ౬ | శతరుత్ర | శతరుద్ర |
| ,, | ౩౪ | క్షేత్రము | క్షైత్రము |
| ౨౦౫. | ౩౦ | అర్క్ | అర్క |
| ౨౦౭. | ౨౩ | నెరుక్తుఁడు | నైరుక్తుఁడు |
| ,, | ౪ | గములు | నైగములు |
| ౨౦౮. | ౪ | బ్రాహ్మణకుఁడు | బ్రాహ్మణికుఁడు |
| ,, | ౩౨ | వాసవదత్తకుఁడు | వాసవదత్తికుఁడు |
| ౨౦౯. | ౩౫ | తత్రత్యులు | తత్రత్యుఁడు |
| ౨౧౦. | ౧౭ | ఈకాన్ | ఈకన్ |
| ౨౧౧ | ౨౨ | సమానగ్రామ - క్ | సమానగ్రామ ,, |
| ౨౧౨. | ౧౭ | హాలిష్యము | హావిష్యము |
| ,, | ౩౯ | రాష్ఠ్రియులు | రాష్ట్రియులు |
| ౨౧౫ | ౫ | నైసికము | నైశికము |
| ,, | ౧౩ | ఉపాదనము | ఉపాతనము |
| ౨౧౬. | ౧౯ | తర్ధమున | సర్ధమున |
| ౨౧౩. | ౧౭ | సుసాతుఁడవా | సుస్నాతుఁడవా |
| ౨౫౨ | ౧౪ | శిరైకాచార్యుఁడు | శిక్షైకాచార్యుఁడు |
| ౨౫౬ | ౧౦ | ఇష | ఇష్ఠ |
| ౨౭౦. | ౨౧ | అముష్య | అముష్య |
| ,, | ౨౨ | ,, | ,, |
| ౨౮౪. | ౨౯ | 'అ' ప్రత్యయాంతము | 'అ' ప్రత్యయాంతము |
| ౨౮౬. | ౧౦ | యతః | యత్ |
| ౨౮౮. | ౫ | 'అ' ప్రత్యయమే | 'అ' ప్రత్యయమే |
| ,, | ౧౦ | కరుణా | కరణా |
| ,, | ౨౮ | వింశత | వింశతి |
| ౨౯౭ | ౨౨ | ముద్రంకరా | మద్రంకరా |
| ౩౦౧. | ౨ | విద్వాన్ | విద్వాన్ |
| ,, | ౪౦ | తలువ | తలున |
| ౩౪౪. | ౩౫ | అపరాహ్నము | అపరాహ్ణము |
| ౩౪౬. | ౩౦ | ఏనల | ఏలన |
| ౩౬౯. | ౩౨ | కులనాసికా | కులనాశికా |
| ౩౭౦. | ౨౩ | ప్రాస్యతే | ప్రాష్యతే |
| ౩౭౩. | ౧౦ | ద్వౌ | ద్వౌ |
| ౩౭౦ . | ౧౦ | ద్విపద | బహుపద |
| ౩౮౪. | ౩ | అనురహాము | అనురహసము |
| ౩౯౧. | ౩౧ | (శేఖర + అన్) | (శిఖర + అన్) |